సమావేశము - VI
వాల్యూం - 1
నెం. 2

వెల : రూ. 470-00
31 ఆగష్టు, 2025
ఆదివారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

I. సభ సమక్షంలో పెట్టే పత్రం. ... 1

II. సభ సమక్షంలో ఉంచే పత్రాలు.

III. సంతాప ప్రతిపాదనలు (సభాపతి స్థానం నుండి). ... 2

IV. ప్రభుత్వ బిల్లులుః ... 2

1. 2025, తెలంగాణ పురపాలక సంఘాల(మూడవ సవరణ) బిల్లు.
2. 2025, తెలంగాణ పంచాయితీరాజ్ (మూడవ సవరణ) బిల్లు.
3. 2025, తెలంగాణ అల్లోపతి ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టమును రద్దు చేయుటకైన బిల్లు.
4. 2025, తెలంగాణ పురపాలక సంఘాల(రెండవ సవరణ) బిల్లు.
5. 2025, తెలంగాణ పంచాయితీరాజ్(రెండవ సవరణ) బిల్లు.

V. వాయిదా ప్రతిపాదనలు ... 62

VI. స్వల్పకాలిక చర్చఃు ... 62

"కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం మరియు సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం - జస్టిస్ పినాకి చంద్రఘోష్ విచారణ కమిషన్ నివేదిక" పై స్వల్పకాలిక చర్చ.

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
అదనపు కార్యదర్శి	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సంయుక్త కార్యదర్శి	:	శ్రీమతి వి.ఎస్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని
సహాయ కార్యదర్శ	:	శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్. రమణయ్య శ్రీ సిహెచ్. నాగరాజు శ్రీ పి. వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఆరవ సమావేశం - రెండవ రోజు)

ఆదివారం, ఆగష్టు 31, 2025

(సభ ఉ.గం. 9.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

MR. SPEAKER:- All the papers are deemed to have been placed / laid on the Table of the House.

PAPER PLACED ON THE TABLE

"A copy of **the Report on the 'Decisions of the Business Advisory Committee'** taken at its meeting held on 30th August, 2025."

PAPERS LAID ON THE TABLE

1) A copy of **the Telangana Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2025 (Telangana Ordinance No.2 of 2025),** as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

2) A copy of **the Telangana Municipalities (Amendment) Ordinance, 2025 (Telangana Ordinance No.3 of 2025),** as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

3) A copy of **the Telangana Panchayat Raj (Amendment) Ordinance, 2025 (Telangana Ordinance No.1 of 2025),** as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

4) A copy of **the Telangana Panchayat Raj (Second Amendment) Ordinance, 2025 (Telangana Ordinance No.4 of 2025),** as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

5) A copy in each of **the Audit Reports of the Samagra Shiksha Telangana (TSS), for the Years, 2021-22 and 2022-23 respectively,** as per Para-6.1.7(h) of Manual on Financial Management and Procurement of Department of School Education & Literacy, Ministry of Human Resource Development, Government of India.

6) A copy of **the 8th Annual Report of the Telangana State Renewable Energy Development Corporation Limited, for the Year, 2021-22,** as required under Section 394 of the Companies Act, 2013.

7) A copy in each of **the 78th, 79th, 80th, 81st, 82nd, 83rd, 84th and 85th Annual Reports of the Nizam Sugars Limited, for the Years, 2015-**

16, 2016-17, 2017-18, 2018-19, 2019-20, 2020-21, 2021-22 and 2022-23, as required under Section 395 of the Companies Act, 2013, along with reasons for delay.

8) A copy in each of **the 1st, 2nd, 3rd and 4th Annual Reports of the Telangana Fiber Grid Corporation Limited, for the Years, 2017-18, 2018-19, 2019-20 and 2020-21,** as required under Section 394 of the Companies Act, 2013, along with reasons for delay.

9) A copy of **the 9th Annual Report of the Telangana State Forest Development Corporation Limited, for the Year, 2023-24,** as required under Section 394(2) of the Companies Act, 2013.

10) A copy of **the Report of Justice Pinaki Chandra Ghose Commission of Inquiry on Construction of Barrages of Medigadda, Annaram and Sundilla of Kaleshwaram Project.**

సంతాప ప్రతిపాదనలు

1. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ బండారి రాజిరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ బండారి రాజిరెడ్డిగారు 2009 నుండి 2014 వరకు ఉప్పల్ శాసనసభ నియోజకవర్గం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు గతంలో కాప్రా మున్సిపాలిటీ ఛైర్మన్‌గా పని చేశారు. 2012లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా కూడా పని చేశారు.

వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2025, మే 8వ తేదీన మరణించారు. వీరి వయస్సు 78 సంవత్సరాలు. నేను కూడా 2014 వరకు శాసనసభలో వీరితో కలిసి పని చేశాను. వారు చాలా గొప్ప వారని సభకు తెలియజేస్తున్నాను.

2. ఖమ్మం జిల్లాలోని వైరా శాసనసభ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు శ్రీ బానోత్ మదన్ లాల్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ బానోత్ మదన్ లాల్ గారు 2014 నుండి 2018 వరకు వైరా శాసనసభ నియోజకవర్గం నుండి తెలంగాణ శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు 1983 నుండి 1985 వరకు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చి 1995లో ఎం.పీ.టీ.సీ.గా గెలిచి, ఈ పదవికి కూడా రాజీనామా చేసి ఈర్లపూడి సర్పంచ్‌గా 1996 నుండి 2001, 2006 నుండి 2011 వరకు రెండుసార్లు పని చేశారు.

వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2025, మే 27వ తేదీన మరణించారు. వీరి వయస్సు 62 సంవత్సరాలు.

శ్రీ బండారి రాజిరెడ్డి మరియు శ్రీ బానోత్ మదన్‌లాల్ గార్ల ఆత్మలకు శాంతి చేకూరేందుకుగాను, రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

9.10 ఉ.

GOVERNMENT BILLS

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister, Minister for Panchayat Raj and Minister for Health to move the Motion.

SRI D.SRIDHAR BABU (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS)(DEPUTIZING THE

HON'BLE CHIEF MINISTER, MINISTER FOR PANCHAYAT RAJ AND MINISTER FOR HEALTH):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Sub-rule (4) of Rule 90 and Rules 97,98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

1. The Telangana Municipalities (Third Amendment) Bill, 2025.

2. The Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025.

3. The Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) (Repeal) Bill, 2025

listed in the Agenda for today, the 31st August, 2025 for its Introduction, Consideration and Passing."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Sub-rule (4) of Rule 90 and Rules 97,98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

"The Telangana Municipalities (Third Amendment) Bill, 2025."

"The Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025."

"The Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) (Repeal) Bill, 2025"

listed in the Agenda for today, the 31st August, 2025 for its Introduction, Consideration and Passing."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it,

The Motion is carried and sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 are suspended for the time being in its application for the aforesaid Bills.

THE TELANGANA MUNICIPALITIES (THIRD AMENDMENT) BILL, 2025

MR. SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for leave to introduce the Telangana Municipalities (Third Amendment) Bill, 2025.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (గౌరవ శాసనవ్యవహారాల శాఖామాత్యులు) :- అధ్యక్షా, ఈ రోజు ప్రధానంగా మా ఆలోచన అంతా కూడా గౌరవ సభ్యులు అడుగుతున్న రెండు మూడు అంశాలు రికార్డులో లేనప్పటికీ ఆర్డినెన్స్ సెషన్‌లో ఉన్నప్పుడు బిల్స్ రూపేణా తీసుకోవాల్సి ఉంటుందని గౌరవ సభ్యులు ప్రశాంత్‌రెడ్డిగారు లెజిస్లేటివ్ మంత్రిగా పని చేశారు కాబట్టి వారికి కూడా తెలుసు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని మాట్లాడుతున్నాను. I took the liberty of explaining it Sir.

SRI D.SRIDHAR BABU (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS)(DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the leave be granted to introduce the Telangana Municipalities (Third Amendment) Bill, 2025."

MR. SPEAKER:- Motion moved. The Question is:

"That leave be granted to introduce the Telangana Municipalities (Third Amendment) Bill, 2025"

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced.

MR. SPEAKER:- I request the Minister for Legislative Affairs to move Motion for taking into Consideration of the Telangana Municipalities (Third Amendment) Bill, 2025."

SRI D.SRIDHAR BABU (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities (Third Amendment) Bill, 2025 be taken into Consideration".

MR. SPEAKER:- Motion moved. Now, discussion on Consideration of the Bill.

శ్రీ డి. శ్రీధర్‌బాబు(గౌరవ శాసనవ్యవహారాల శాఖామాత్యులు): అధ్యక్షా, ఈరోజు తెలంగాణ పురపాలక చట్టం 2019 యొక్క నిబంధనలు ఎన్నుకోబడ్డ సభ్యులు, ఛైర్‌పర్సన్‌లు , మరియు హైదరాబాద్ పురపాలక మేయర్ తోబాటు సహ మేయర్ పదవులలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు మరియు వెనుకబడిన తరగతుల సీట్లను ప్రత్యేకించుటకు అట్టి సీట్లలో మూడవ వంతు మహిళలకు ప్రత్యేకించుటకు పొందుపరచడం జరిగింది. షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ జాతులకు సంబంధించి రిజర్వేషన్‌లు సంబంధిత జనాభా నిష్పత్తికి అనుగుణంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్‌లో శాతం పట్టణ మొత్తం స్థానిక సంస్థలలో మొత్తం సంఖ్యలో 50శాతం మించరాదని షరతులకు లోబడి ఉంది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కుటుంబాల నిడివి యొక్క ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా సమగ్రమైన మరియు శాస్త్రీయమైన డాటాను సైంటిఫిక్‌గా పొందడానికి ఒక విశిష్టమైన ఒక సామాజిక ఆర్థిక విద్య, ఉపాధి మరియు రాజకీయ మరియు కుల సీపెక్స్ సర్వేను చేపట్టింది. తరువాత 2024 నవంబర్‌లో ప్రభుత్వం స్థానిక సంస్థల వారీగా కేటాయింపు రిజర్వేషన్ నిష్పత్తిని వివరంగా వెనుకబడిన తరగతుల పౌరుల వెనుకబాటు తనం యొక్క స్వభావం మరియు వారికి ప్రత్యేకించి స్థానిక సంస్థలలో వారి ప్రాతినిధ్యం గురించి సమకాలీనమైన కచ్చితమైనదిగా నిర్ధారించి విచారణ చేయుటకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసింది. అంతేకాకుండా ప్రభుత్వం ఇతర విషయాలకు సంబంధించి సామాజిక, ఆర్థిక, విద్య మరియు ఆర్థిక వెనుకబాటుతనం గురించి అదేవిధంగా సరియైన ప్రాతినిధ్యం లేకపోవడం ప్రాతిపదికగా చేసుకొని స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్‌లు సిఫారసు చేయడానికి 2024 వ సంవత్సరంలో చేసిన సామాజిక,ఆర్థిక, విద్యా ఉపాధి రాజకీయ మరియు సీఫెక్స్ సర్వేతోబాటు ఇతర సంబంధిత సర్వేలతో వచ్చిన డేటాను లోతుగా అధ్యయనం చేసి ఏకసభ్య కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిషన్ నిర్ధారిత పూర్వకమైన సాక్ష్యం విశ్లేషిస్తూ రాష్ట్రంలోని మొత్తం సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పోలిస్తే వెనుకబడిన తరగతుల వెనుకబాటుతనం ఇంకా కొనసాగుతున్నదని తెలుపుతూ కమిషన్ తమ నివేదికను 2025 మార్చి నెలలో సమర్పించింది. దానికి అనుగుణంగా కమిషన్ వెనుకబడిన తరగతుల విద్య, ఉపాధి మరియు ప్రత్యేకించి స్థానిక సంస్థలలో రాజకీయ ప్రాతినిధ్యం గురించి 42 శాతంకు సిఫారసు చేసింది. ప్రభుత్వం పేర్కొన్న నివేదికను సిఫారస్సులను వెనుకబడిన తరగతుల పౌరుల జనాభా నిష్పత్తిని దృష్టిలో ఉంచుకొని మరియు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా సరియైన ప్రాతినిధ్యం సరిగా లేకపోవడం వాటన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించిన తరువాత స్థానిక సంస్థలలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను వాటి స్థాయిని పెంచడం ప్రాతినిధ్యం అవసరమని భావించి ప్రభుత్వం నిర్ణయించింది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 వ యొక్క క్లాస్ 6 ప్రభుత్వానికి వెనుబడిన తరగతులకు అనుకూలంగా ఏదైనా

పురపాలక సంస్థలలో ఏవైనా సీట్లు లేకున్నా, పురపాలకంలో ఛైర్‌పర్సన్‌లు పదవులు ప్రత్యేకించి నిబంధనలు చేయడానికి వీలు సంకల్పిస్తుంది. పైన చెప్పిన లక్ష్యాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రభుత్వం తెలంగాణ పురపాలికల చట్టం-2019 ను తగువిధంగా సవరించుటకు సంకల్పించింది. ప్రతిపాదిక సవరణ వెనుకబడిన తరగతులకు అనుగుణంగా స్థానిక సంస్థలైన ఎన్నుకోబడ్డ సభ్యులు మరియు ఛైర్‌పర్సన్‌లు మరియు పురపాలక సంస్థలలోని మేయర్ సీట్ల స్థాయిని సముచితంగా కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం వీలు కల్పిస్తూ ఈ బిల్లు విషయంపై నిర్ణయం విషయంలో అమలు చేయడానికి ఉద్దేశించబడింది. ఎన్నడూ లేని విధంగా ఏ రాష్ట్రంలో కూడా తీసుకోని ఒక విప్లవాత్మకమైన నిర్ణయం ప్రభుత్వం బలహీన వర్గాలకు సంబంధించి ఏ ప్రభుత్వం చేయలేని ఎప్పుడూ, ఎక్కడా కనీవినీ ఎరుగని రీతిలో సైంటిఫిక్ డేటాను సమీకరించుకొని ప్లానింగ్ కమిషన్ ఒక పక్షాన, బలహీన వర్గాలకు సంబంధించిన డిపార్ట్‌మెంట్ ఒక పక్షాన రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆధ్వర్యంలో ఈ రోజు ఈ రాష్ట్ర ప్రజలకు మేము ఇచ్చిన హామీల మేరకు 42శాతం ఓబిసీలకు రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచనతో బాటు ఆచరణలో పెట్టాలనే ఒక సంకల్పిత భావంతో మా ప్రభుత్వం బిల్లు రూపేణా 42శాతం మున్సిపల్ పరిధిలో ఉన్న స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు చేయాలని మేము, మా ప్రభుత్వం మా ప్రభుత్వం రాకముందు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఆ రోజు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు సభలో ప్రవేశ పెడుతున్నాము. మా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బిల్లు ఆషామాషీ బిల్లు కాదు. సంవత్సర కాలం పాటు బలహీన వర్గాలకు సంబంధించి ఆర్థిక పరిస్థితులను, బలహీన వర్గాలకు సంబంధించి సామాజిక పరిస్థితులు, విద్యకు సంబంధించిన పరిస్థితులు ప్రత్యేకంగా బలహీన వర్గాల ప్రజలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచనతో రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన అధికారులు, వివిధ స్థాయిలో ఉన్న అధికారులు ప్రతి ఇంటి గడపకు వెళ్లి వారి విషయ సేకరణ డేటా సేకరించడమనేది చిన్న విషయం కాదు. ఏదో ఆషామాషీగా సర్వే చేసి దాన్ని మేము ఉపయోగించుకోవాలని మేము చేయలేదు. ఈరోజు తరతరాలుగా బలహీన వర్గాల అభ్యున్నతికి వారి అభివృద్ధికి సంబంధించి ఎన్ని ఇబ్బందులు వచ్చినా ముందుకు పోవాలనే నిర్ణయంతో మా ముఖ్యమంత్రిగారు అదేవిధంగా మా కేబినెట్‌కు సంబంధించి మంత్రులు ఈ రోజు ప్రభుత్వ పరంగా మా నాయకుడు రాహుల్ గాంధీ గారి నిర్ణయం యావత్ భారతదేశంలోనే బలహీన వర్గాలకు సంబంధించి 42శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరుతామని చెప్పిన మాటకు అనుగుణంగా మా ప్రభుత్వం ఈ బిల్లు చేసి ప్రవేశపెడుతున్నాము. అందరు కూడా బలహీన వర్గాల అభ్యున్నతిని కోరతారని ఆకాంక్షిస్తున్నాము.

9.20 ఉ. అందరు కూడా బలహీన వర్గాలకు సంబంధించిన అభ్యున్నతిని కోరుతారని ఆకాంక్షిస్తున్నాను. బలహీన వర్గాలకు రాజకీయంగా, విద్యా, ఉద్యోగ పరంగా ఈరోజు ఈ బిల్లు ఎంతో ఉపయోగపడుతుందని, వారందరు కూడా మాతో కలిసి వస్తారని తెలియజేస్తున్నాను. OBC Reservationsకి సంబంధించి పటిష్టంగా ప్రతి సభ్యుడి నుండి వారి ఆలోచనలు తీసుకోవాలని, వారి ఓపీనియన్‌ని తీసుకోవాలని, డెమోక్రటిక్ ప్రాసెస్ ద్వారానే చట్టాన్ని చేయడానికి ఆలోచన చేస్తున్నాము. దీనికి అందరు కూడా సహకరిస్తారని, సహకరించాలని, మనందరి బాధ్యతలో భాగంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్స్ కల్పిస్తూ రాబోయే కాలంలో వారి అభ్యున్నతికి మనందరం కూడా కారకులం కావాలని మీ అందరినీ కోరుతున్నాను. గౌరవ సభ్యుల సూచనలు ఇంతకుముందు కూడా తీసుకోవడం జరిగింది. ఇంకా ఏమైనా సూచనలు ఇచ్చేదుంటే కూడా ప్రభుత్వ పరంగా తప్పకుండా ఆలోచన చేస్తామని మీద్వారా వారికి తెలియజేస్తూ, ఇవే మా ఉద్దేశాలని మీద్వారా సభ్యులందరికి తెలియజేస్తున్నాను.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్) :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున గౌరవ శాసనసభ వ్యవహారాల మంత్రి వర్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లు నిజంగా పాస్ అయి, 42శాతం రిజర్వేషన్ అమలై మాయొక్క

వెనకబడిన కులాల జాతులందరు కూడా రాజకీయంగా, ఉద్యోగపరంగా, విద్యాపరంగా 42శాతం రిజర్వేషన్ వస్తే ఎక్కువ సంతోషపడే వ్యక్తుల్లో మొదటి వరుసలో ఉండేటి వ్యక్తి గంగుల కమలాకర్ సార్. ఈ బిల్లు పాస్ అయిన తరువాత న్యాయపరంగా ఎలాంటి చిక్కులు లేకుండా మాకు రాబోయే కాలంలో 42 శాతం రిజర్వేషన్‌తో అటు మున్సిపాలిటీలో గానీ, ఇటు పంచాయతీరాజ్‌లో గానీ మేమెంతో మాకంత వాటాగా ఎన్నికల్లో రిజర్వేషన్లు వస్తే నిజంగా చాలా సంతోషం వ్యక్తం చేస్తాం.

మీరు సూచనలు, సలహాలు ఇవ్వండి, గతంలో కూడా మీరు ఇచ్చారు, ఈసారి కుడా ఇవ్వండని శాసనసభ వ్యవహారాల మంత్రి గారు కూడా ఒకమాట అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ ఉన్నారు. ఆరోజు మార్చిలో బిల్లు-3, బిల్లు-4 పెట్టినప్పుడు కూడా సంపూర్ణంగా స్వాగతించాం. సంపూర్ణంగా ఏకపక్షంగా నిర్ణయం చేసుకొని ఈ బిల్లు పాస్ చేసుకొని ఈ బిల్లు పంపడం జరిగింది. ఆరోజు కూడా మమ్మల్ని సూచనలు అడిగారు. మేము కూడా మా సూచనలు క్లియర్‌గా చెప్పడం జరిగింది. అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. గంగుల కమాలాకర్, శ్రీనివాస్ యాదవ్ మీరంతా రండీ అఖిలపక్షాన్ని తీసుకువెళ్దామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అప్పుడు yes Sir, we will come with you అని మేము చెప్పాం. ఆరోజు మార్చిలో పెట్టిన బిల్లు -3, బిల్లు-4 పంపినప్పుడు కూడా శాస్త్రీయ పరంగా చేయండని మేము చెప్పడం జరిగింది. శాస్త్రీయపరంగా చేస్తే సక్సెస్ అయిన రాష్ట్రం తమిళనాడు. అశాస్త్రీయంగా చేయడం వల్ల ఫెయిల్ అయిన రాష్ట్రాలు బీహార్ గానీ, మధ్యప్రదేశ్ గానీ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు. ఆ రాష్ట్రాలకు కోర్టు మొట్టికాయలు వేయడం వలన ఇది రివర్స్ వచ్చిందని మనం కూడా శాస్త్రీయంగా పోదామని తెలియజేస్తున్నాను. దయచేసి వెనకబడిన కులాలను మోసం చేయవద్దు, శాస్త్రీయంగా వెళదామని ఆరోజు కూడా ఇదే సభలో చెప్పడం జరిగింది. కానీ, ఏరోజు కూడా మా సూచనలు పరిగణలోకి తీసుకోలేదు. మీరు మమ్మల్ని తీసుకువెళ్లలేదు, మమ్మల్ని పట్టించుకోలేదు. మీరు పరిగణనలోకి తీసుకుంటే ఇలాంటి చిక్కులు రాకుండా ఉండేవి. అధ్యక్షా, 42శాతం రిజర్వేషన్ ఇప్పుడు ఇస్తున్నామని చెప్పారు. బిల్లు తీసుకువస్తాం, బిల్లు తరువాత జి.ఓ. తీసుకువస్తామని చెప్పారు.

నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. ఈ రాష్ట్రం యొక్క అసెంబ్లీ తీర్మానం చేసి, బిల్లు పాస్ చేసినాకా జీ.ఓ. ఇవ్వాలంటే మరి ఈ 22 నెలలు ఏమి చేశారు మరి? ప్రభుత్వం ఏర్పడిన తరువాత 6 నెలల్లో ఇస్తామని అప్పుడు కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పారు కదా. అదేరోజు జీ.ఓ. ఇచ్చి ఎన్నికలకు పోవచ్చు కదా. మరి జి.ఓ. ఇవ్వకుండా ఎందుకు సుమారు ఆరు కమిటీలు వేశారు? నిజంగానే ఈరోజు ఈ కార్యక్రమం చేస్తున్న విధంగా అప్పుడే చేస్తే గనుక.. మీరు జి.ఓ.నెంబరు 26 తీసుకువచ్చారు. ఈ జి.ఓను మార్చి 2024లో తీసుకురావడం జరిగింది. బ్యాక్‌వర్డ్ క్లాస్ డిపార్ట్‌మెంట్ నుండి జీ.ఓ.ను విడుదల చేయడం జరిగింది. ఆ జీ.ఓ.లో రిజల్యూషన్ పాస్ చేసినాము, కులగణన సర్వే చేస్తామని క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఈ జీ.ఓ.నెంబరు 26 బి.సి. కమిషన్ ద్వారా వచ్చింది. దాని తరువాత బి.సి. కమిషన్ మాయం అయింది, బిసి కమిషన్ లేదు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా జి.ఓ.నెంబర్-18 తీసుకువచ్చి సర్వే చేస్తామని చెప్పారు. ఆరోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి అధ్యక్షతన కమిటి వేస్తామని చెప్పారు. పది నెలల తరువాత బి.సి. కమిషన్ మాయం అయింది. నేను ఇవన్నీ ఎందుకు కోట్ చేస్తున్నానంటే, సేమ్ ఇదే బీహార్‌లో జరిగింది కాబట్టి చెబుతున్నాను. నేను రాజకీయంగా మాట్లాడటం లేదు. మా సూచనలు పరిగణనలోకి తీసుకుంటే, ఈ బిల్లు పాస్ అయి రాజ్యాంగ పరంగా మనకు చిక్కులు లేకుండా ఉండేవని తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవ సభ్యుడి కన్‌సర్న్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. బలహీన వర్గాలకు సంబంధించి వారు, వారి పార్టీ తెలియజేసిన కన్‌సర్న్‌కి ధన్యవాదాలు

తెలియజేస్తున్నాను. కానీ, బి.సి. కమిషన్ మాయమయిందనో, లేదా జీ.ఓ.నెంబర్ 18 అనో... అది కోర్టులో గౌరవ సభ్యులు వేసిన కేసు ప్రకారంగా ప్రభుత్వం బి.సి. కమిషన్‌ను వేస్తూ వారికి డెడికేషన్ అథారిటీ ఇచ్చినప్పటికీ, స్పెసిఫిక్‌గా కొంతమంది వ్యక్తులు... వాళ్ల ప్రేరేపితం ఉందా, లేదా అనేది నేను ఇప్పుడు మాట్లాడుకోదలచుకోలేదు. కానీ, ఇప్పుడు ఈరోజు మేము వారి సహకారం అడుగుతున్నాం. ఇంత పెద్ద కార్యక్రమం జరుగుతున్నప్పుడు అపశకునాలు మాట్లాడకుండా సహకరించేటువంటి ప్రయత్నం జరగాలి. ఇంత పెద్ద కార్యక్రమం జరుగుతుంది. మొత్తం యావత్ తెలంగాణ ప్రజలు చూస్తున్నారు. పది సంవత్సరాల్లో ఏమి జరిగిందీ, 2018 చట్టం ఏమి చెబుతుందీ... నేను ఎవరినీ విమర్శించదలచుకోలేదు. జీ.ఓ.నెంబర్ 18 కోర్టు ఆదేశాల మేరకు 24 గంటల్లో డెడికేషన్‌గా కమిషన్ వేసి చిత్తశుద్ధితో ఉన్నామనే మాట గౌరవ సభ్యుడికి, సమాజానికి తెలియజేస్తున్నాను. తప్పుడు వార్త పోవద్దనే ఆలోచనతోనే చెబుతున్నాను తప్ప, బి.సి. కమిషన్ మాయం అయిపోయింది, బిసి కమిషన్ లేదు, జీ.ఓ. నెంబర్ 18 తెచ్చారనేటువంటి రాంగ్ మెస్సేజ్ ఇవ్వద్దని కోరుతున్నాను. వారు బలహీన వర్గాల శాఖ మంత్రిగా పని చేశారు. వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. నేను తప్పు చేస్తే మీరు సరి చేయండి. మంత్రి గారికి నిజంగా వాస్తవాలు తెలువయి. వాస్తవాలు తెలియాలి. వాస్తవాలు నేను చెప్పాలి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, వారు మాజీ మంత్రివర్యులు. గౌరవ శాసనసభ్యులు కమలాకర్ గారు చేసే రిమార్క్స్ సరియైనవి కావు. He has to take back his remarks Sir. పూర్తిస్థాయిలో అవగాహనతోనే వారు ఈరోజు ప్రత్యేకించి జీ.ఓ. ఎం.ఎస్.26 గానీ, 18కి సంబంధించిన విషయంలో వివరణ ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, it has to go to the public. వారు చెప్పే ఒక అంశం పబ్లిక్‌కు పోయి, if you are against the OBC Reservation, ఇది రావద్దని అనుకుంటే మీరు చెప్పండి. రావద్దని అనుకుంటే ఊరుకుంటాము. మీకు వద్దు, మీ పార్టీకి వద్దు OBC రిజర్వేషనే వద్దు అనుకొని ఈవిధంగా అవరోధం కలిగిస్తామంటే, ఈరోజు వారు ఈవిధంగా మాట్లాడటం సరికాదు. Please, take back your remarks.

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సభ్యులు కమలాకర్ గారూ, గతంలో మీరు మంత్రిగా పని చేశారు. ఒక మంత్రికి తెలువదు అనడం సమంజసం కాదు. ఆ మాటను మీరు వాపస్ తీసుకోండి.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- అధ్యక్షా, ఆకారంలో పెద్దగా ఉంటే అవగాహన ఎక్కువ ఉంటదనుకుంటే, నాకు తెలియదు అధ్యక్షా. అవగాహన లేదు అంటే, ఆయన కంటే ఎక్కువ చదువుకున్నాను. విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో ఉన్నాను. నాకు ఎక్కువ తెలియదు అంటే, వాళ్ల పార్టీ, వాళ్ల నాయకులు మాట్లాడుతారు గానీ. నేను ఏమని అంటున్నానంటే, ఆకారంలో పెద్దగా ఉంటే, అవగాహన ఎక్కువ ఉంటదనుకుంటే, దయచేసి అర్థం చేసుకోవాలి. ఆ మాటలు వాపస్ తీసుకోవాలి. ఇది పొరపాటు. దయచేసి ఈవిధంగా మాట్లాడితే పొరపాటనే మాట చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- కమలాకర్‌గారూ, వాళ్లు ఆవిధంగా మాట్లాడటానికి అవకాశం ఇవ్వద్దు. మీరు సబ్జెక్టు మీద మాట్లాడండి.

శ్రీ గంగుల కమలాకర్ :- అధ్యక్షా, బాడీ షేమింగ్ గురించి మాట్లాడితే కూడా చాలా కాంట్రవర్సీ అవుతుంది సార్. గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. నేను తప్పు మాట్లాడలేదు. క్లియర్‌గా చెబుతున్నాను. అతనికి అవగాహన ఎందుకు లేదంటే, నేను మళ్లీ చెబుతున్నాను.

SRI D.SRIDHAR BABU :- Sir, this is absolutely.... దయచేసి గౌరవ సభ్యులను నేను మరొక్కసారి కోరుతున్నాను. ఇది చాలా ఇంపార్టెంట్ బిల్లు. ఈ ఇంపార్టెంట్ బిల్లు, చిన్న చిన్న అంశాలను వారు ప్రస్తావన చేయడం. ఒక మంత్రిని పట్టుకొని అవగాహన లేదనేది సరి అయినదేనా? బలహీన వర్గాలకు సంబంధించి జీ.ఓ.లు

తీసుకువచ్చిన వ్యక్తిపై ఆవిధంగా మాట్లాడటం సరికాదు. It is not in the spirit of right discussion. ఈరోజు బలహీన వర్గాలకు చర్చ జరుగుతున్న సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడమని చెబుతున్నాను. గంగుల కమలాకర్ గారికి మరొక్కసారి తెలియజేస్తున్నాను. వారు విత్‌డ్రా చేసుకోవాల్సిందే. రెండోసారి కూడా వారు ఈవిధంగా ప్రస్తావన తీసుకురావడం సరికాదు. సభా సంప్రదాయలకు కూడా చాలా విరుద్ధంగా ఉన్నాయి. ఎందుకంటే వారు మంత్రిగా కూడా పని చేయడం జరిగింది. బలహీన వర్గాలకు సంబంధించిన బాధ, ఇబ్బంది వారికి ఇంకా ఎక్కువ తెలిసి ఉంటుంది. కాబట్టి, తెలిసి ఉన్న సందర్భాన్ని వుపయోగించుకొని సహచరులందరు కూడా ఈవిధవైన ప్రస్తావన తీసుకురాకుండా మంచి కార్యక్రమానికి, మంచి బిల్లుకి, ఒక విప్లవాత్మకమైన బిల్లుకి, మొత్తం చరిత్రలోనే మిగిలిపోయే బిల్లుకి సంబంధించి మనందరం కూడా.. మేమే కాదు, మీరందరు కూడా పాత్రధారులు అవుతున్నారు.

9.30 ఉ. మనందరం కూడా..., మేమే కాదు, మీరందరూ కూడా పాత్రధారులవుతూ ఉన్నారు. ఆ పాత్రను ఏవిధంగా నిర్వహిద్దామనే ఒక ఆలోచన చేసి, ఒక ప్రోగ్రెసివ్‌గా, ఒకవర్‌స్పెక్టివ్‌గా లెజిస్లేషన్ తీసుకురావడానికి మీ సలహాలు, సూచనలూ ఉపయోగకరంగా ఉండాలని, మరేవిధమైన ప్రస్తావనలని తీసుకురాకుండా ఉండాలని వారిని కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- మీరు ప్రవేశపెట్టిన బిల్లు....

మిస్టర్ స్పీకర్:- గంగుల కమలాకర్ గారూ, వన్ మినిట్.... ఎల్.ఏ.మినిస్టరు గారు రెండుసారి మిమ్మల్ని రిక్వెస్ట్ చేశారు. ఆ వర్డ్స్ ఏవైతే ఉన్నాయో, అవి విత్‌డ్రా చేసుకోండి. మీరు కూడా గతంలో మంత్రిగా పనిచేశారు. తెలవదు అనడం సమంజసం కాదు. దయచేసి విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ కె. తారక రామారావు:- (మైకు లేకుండా) సార్, మరి వాళ్ళు మాట్లాడవచ్చా సార్?

మిస్టర్ స్పీకర్:- కేటీఆర్ గారూ, ప్లీజ్... ఇది ఇంపార్టెంట్ బిల్లు కేటీఆర్ గారూ, ఇది ఇంపార్టెంట్ బిల్లు, ప్లీజ్...

శ్రీ గంగుల కమలాకర్:- స్పీకర్ సార్, మీరు కూడా మా హక్కులు కాపాడాలి. అధ్యక్షా, మీరు కూడా మా హక్కులు కాపాడాలి. స్పీకర్ సార్, మీరు మాకు అవకాశమిచ్చారు. మీరు అవకాశమిచ్చినప్పుడు మేము మాట్లాడేటప్పుడు మధ్యలో ఇంటరప్ట్ చేయకుండా చూసుకోవలసిన బాధ్యత మీదే అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు గంగుల కమలాకర్ గారూ, ప్రతి సభ్యుని హక్కును కాపాడే బాధ్యత ఈ చైర్‌కు ఉన్నది. కానీ, మీరు ఏదైతే చేస్తున్నారో..., మీరు అనిపించుకోవడానికేచేస్తున్నారు. అవి చేయకండి. ఇంపార్టెంట్ బిల్లున్నది. దయచేసి మీరు బిల్లు మీదనే మాట్లాడండి. ప్లీజ్...

శ్రీ గంగుల కమలాకర్:- గౌరవ అధ్యక్షుల వారూ, పర్సనల్‌గా మాట్లావద్దని మీరు కూడా గౌరవ మంత్రులకు చెప్పండి. పర్సనల్‌గా మాట్లాడితే...

మిస్టర్ స్పీకర్:- ఆ అవకాశం ఇవ్వకండి. గంగుల కమలాకర్‌గారూ, ఆ అవకాశం ఇవ్వకండి. గౌరవ ముఖ్యమంత్రి గారూ...

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- స్పీకర్ సార్, గౌరవ సభ్యులు 2009, 2014, 2018, 2023... నాలుగుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికైన వ్యక్తిగానే కాకుండా, కరీంనగర్ లోకల్ బాడీస్‌లో మునిసిపల్ కార్పొరేటర్‌గా కూడా వారు పనిచేశారు. స్థానికసంస్థలు ఏవిధంగా పని చేస్తాయి? రిజర్వేషన్లు ఏవిధంగా ఇస్తారు? రిజర్వేషన్లు ఇవ్వాలంటే తీసుకోవలసిన నిర్ణయాలు, సేకరించాల్సిన సమాచారం వట్ల... బీసీ మంత్రిగా కూడా వారు పనిచేశారు. వారికి సంపూర్ణమైన అవగాహన ఉన్నదని నేను భావిస్తున్నాను. అవగాహన లేదని నేననడం లేదు. కానీ, ఈ సభను వేదికగా మార్చుకొని తప్పుడు సమాచారాన్ని బలహీనవర్గాలకు అనుమానం కలిగించేవిధంగా, తెలంగాణ సమాజంలో అపోహలు సృష్టించే విధంగా వాళ్ళ పార్టీ ఆదేశాల మేరకు వారేమైనా మాట్లాడుతున్నారేమో నాకు తెలియదు.

మొట్టమొదట, ఈ మొత్తం వివరాలను సేకరించడానికి సంబంధించి, బీసీ కమిషన్‌కి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఆర్.కృష్ణయ్య గారు రాజ్యసభ సభ్యులు, రిట్ పిటిషన్ నెం.30381/2024, వారు హైకోర్టులో ఒక రిట్ పిటిషన్‌ను ఫైల్ చేసి, ఇది బీసీ కమిషన్ ద్వారా కాదు, డెడికేటెడ్ కమిషన్ ద్వారా ఈ సమాచార సేకరణ మొత్తం జరగాలి. ట్రిపుల్ టెస్ట్ బాధ్యతలను అప్పగించేందుకు డెడికేటెడ్ కమిషన్‌ను వేయండని ఆర్.కృష్ణయ్య గారు హైకోర్టుకు వెళ్ళడం జరిగింది. అధ్యక్షా, వారి పిటిషన్ బేసిస్ మీద హైకోర్ట్ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. (పత్రాలను గౌరవ సభాపతికి చూపిస్తూ) ఇది ఆ కాపీ అధ్యక్షా. దాని ప్రకారం 24 గంటలు తిరిగే లోపల్నే, హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన మరుక్షణం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, బలహీనవర్గాలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి, 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ఆరు నూరైనా, అక్కడి సూర్యుడు ఇక్కడ మొలిసినా, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డమీద నుంచి 2004న శ్రీమతి సోనియాగాంధీ గారు తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్షల్ని నెరవేరుస్తా అని చెప్పి, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, ఎన్ని అడ్డంకులు చేసినా, ఎంతమంది కుట్రలు పన్నినా, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయినా కేంద్రంలో అధికారం కోల్పోయినా, తెలంగాణలో రాజకీయ ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం శ్రీమతి సోనియాగాంధీ గారు ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

అట్లాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ గారు ఈ 42 శాతం బీసీలకు, బలహీనవర్గాలకు భారత్ జోడో యాత్ర సందర్భంగా ఇచ్చిన మాటను అమలు చేయడానికి చిత్తశుద్ధితో అన్ని రకాల ప్రయత్నాలు చేసి, ఎక్కడా కూడా..., వారే చెప్పిన్రు... గతంలో బీహార్‌లో చేస్తే అడ్డంకులొచ్చినయి, రాజస్థాన్‌లో చేస్తే అడ్డంకులొచ్చినయి, ఇతర రాష్ట్రాలలో చేస్తే అడ్డంకులొచ్చినయి, ఆ విధమైన అడ్డంకులు తెలంగాణ రాష్ట్రంలో రాకూడదు బలహీనవర్గాలకు మేలు జరగాలి అన్న ఆలోచనతోటి అధికారుల కమిటీని, కమిషన్‌ని, మంత్రులను కూడా ఆయా రాష్ట్రాలకు పంపించి, అక్కడి మొత్తం సమాచారాన్ని సేకరించి, అక్కడ చట్టపరంగా న్యాయపరంగా ఎదుర్కొన్న సమస్యలను అన్నింటినీ కూడా క్షుణ్ణంగా పరిశీలించి, ఆ తరువాత డెడికేటెడ్ కమిషన్‌ను అపాయింట్ చేయడం జరిగింది.

ఈ మొత్తం ప్రక్రియ ఫిబ్రవరి 4, 2024 నాడు మొదలుపెట్టి, ఫిబ్రవరి 4, 2025... సరిగ్గా 365 రోజులు తిరిగే లోపల పకడ్బందీ చట్టాన్ని చేసి, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బలహీనవర్గాలకు స్థానికసంస్థలు పంచాయతీరాజ్‌లో, స్థానిక సంస్థలు మునిసిపాలిటీస్‌లో 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని చిత్తశుద్ధితో మేము ముందుకు వెళ్ళాము. ఇదే కాదు, ఇదే శాసనసభలో మంత్రివర్గంలో తీర్మానం చేసి, శాసనసభలో ఆమోదింపజేసి, విద్య, ఉద్యోగ అవకాశాలలో 42 శాతం రిజరేషన్ల బిల్లును, అదేవిధంగా స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు రెండు బిల్లులను మేము ఆమోదించి, గవర్నరు గారికి పంపించాం. గవర్నరు గారు వాటిని ఆమోదించకుండా రాష్ట్రపతి గారికి పంపించారు. దాదాపుగా ఐదు నెలల నుంచి ఆ రెండు బిల్లులు రాష్ట్రపతిగారి దగ్గరున్నాయి.

ఈలోపు స్థానికసంస్థలకు ఎన్నికలు నిర్వహించడం లేదు ఆలస్యమైందని కొంత మంది హైకోర్టుకు వెళ్తే, తెలంగాణ హైకోర్టు మాకు ఆదేశాలిచ్చి, సెప్టెంబరు 30 తారీఖు లోపల ఎన్నికలు పూర్తిచేయండని ఆదేశాలిచ్చింది. ఆ ఆదేశాలిచ్చినప్పటి నుండి 30 రోజుల లోపల రిజర్వేషన్లను కూడా నిర్ధారించండనిచెప్పి ఆదేశానివ్వడం జరిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఉన్న పరిస్థితులను, చట్టాలనన్నింటినీ పరిశీలిస్తే, 2018లో చంద్రశేఖర్ రావు గారు తీసుకొచ్చిన పంచాయతీరాజ్ యాక్ట్, గంగుల కమలాకర్ గారు బీసీ మంత్రిగా ఉండుకుంటూ తెచ్చిన చట్టం ఏమంటే, 50 శాతానికి

పరిమితికి లోబడి మాత్రమే ఎన్నికలను నిర్వహించాలి. 50 శాతం రిజర్వేషన్ల పరిమితికి లోబడే పంచాయతీరాజ్‌లో గానీ, 2019లో తెచ్చిన మునిసిపల్ యాక్ట్ ప్రకారం గానీ 50 శాతం పరిమితికి లోబడే రిజర్వేషన్లు ఇవ్వాలని చట్టాలను తీసుకువచ్చింది.... ఒకటి గంగుల కమలాకర్ గారు, రెండవ మునిసిపల్ చట్టం తీసుకువచ్చింది వారి యజమాని.

ఈ రెండు చట్టాలు గుదిబండగా మారి, వారికి గుదిబండగా మారి, అడ్డంకిగా మారడంతోటే ఈ ఎన్నికలు నిర్వహించడానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితోటి వెంటనే ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చి, ఈ అడ్డంకిని తొలగించండి అని మళ్ళీ ఆర్డినెన్స్‌ను గవర్నరు గారికి పంపించినం అధ్యక్షా. గవర్నరు గారు ఆ ఆర్డినెన్స్‌ను కూడా వీళ్ళ మాటలను నమ్మి, ఒకప్పుడు ఆయన ఒక రాష్ట్రానికి ఆర్థిక మంత్రి, ఒకప్పుడు ఈ రాష్ట్రానికి ఆర్థిక మంత్రిగా పనిచేసినాయనకు ఇద్దరి మధ్యలో మిత్తత్వం ఉండి, తెరవెనుక లాబీయింగ్ చేసి, ఇది కూడా రాష్ట్రపతిగారికి పంపించండని చెప్తే, ఈ ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతిగారి దగ్గరకు పోయింది అధ్యక్షా. ఆరోజు ఆర్డినెన్స్‌ను ఎందుకు తెచ్చాం? అధ్యక్షా. అత్యవసరముండి, శాసనసభ నడవడం లేదు కాబట్టి, ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చి పంపించాం. ఈరోజు శాసనసభ ఉన్నది కాబట్టి, ఆర్డినెన్స్ రాష్ట్రపతి నుండి ఆమోదం పొందలేదు, ఎప్పుడైనా అత్యవసరంగా ఆర్డినెన్స్ తెస్తే ఆ తరువాత వచ్చే శాసనసభలో బిల్లు ఆమోదించుకుంటాం. ఇయాల ఆ బిల్లులు తీసుకొచ్చి ఇక్కడ పెట్టి, వీటిని ఆమోదించండి అనంటే, ఏమాత్రం.., ఇప్పుడు గంగుల కమలాకర్ గారు మాట్లాడింది చూడండి అధ్యక్షా, 42 శాతం రిజర్వేషన్లు బలహీనవర్గాలకు వస్తే మొదటివరుసలో గంగుల కమలాకర్ సంతోషంగా ఉంటాడని చెప్పిండు. వాళ్ళ నాయకుడు చంద్రశేఖర్ రావు, వాళ్ళ నాయకుడు తారక రామారావు, వాళ్ళ నాయకుడు హరీష్‌రావు సంతోషంగా ఉంటాడని చెప్పలే.

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యంతరం)

ఆయన స్పష్టంగా చెప్తున్నాడు. వాళ్ళకు సంతోషం లేదు, వాళ్ళకు దుఃఖమున్నది, వాళ్ళకు బాధున్నది. వాళ్ళు కడుపునిండా విషం పెట్టుకొని ఉన్నారని గంగుల కమలాకర్ గారు స్పష్టంగా చెప్పిన్రు. నాకు కూడా తెలుసు గంగుల కమలాకర్ గారు అభినందిస్తారు దీన్ని. కానీ, ఆయన బాధల్లా... ఎనకాల కూసొని నడుపుతున్నాయన, ఆయన సమస్య. అందుకోసమని, ఈరోజు మీరు చెప్తున్న జీవోలు ఏవైతే ఉన్నాయో...

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి తీవ్రస్థాయిలో అభ్యంతరం)

9.40 ఉ. మిస్టర్ స్పీకర్: ప్లీజ్... ప్లీజ్...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి తీవ్రస్థాయిలో అభ్యంతరం కొనసాగింపు)

ప్లీజ్... కౌశిక్‌రెడ్డి గారూ..., ప్లీజ్...

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- అధ్యక్షా, బీసీ కమిషన్‌కు ఇచ్చిన జీవో అయినా, డెడికేటెడ్ కమిషన్‌కు ఇచ్చిన జీవో అయినా, బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నది ప్రభుత్వం యొక్క ఆకాంక్ష, చిత్తశుద్ధి అధ్యక్షా. అందుకోసమనే, ఇప్పటి వరకు కలిసి రాలేదు. అదే విధంగా, గంగుల కమలాకర్‌గారు ఇంకొక మాట అన్నారు. ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకువెళతానన్నారు, మీరు అఖిలపక్షాన్ని తీసుకువెళ్ళలేదని అన్నారు. నేను ఐదు సార్లు ప్రధాన మంత్రికి లేఖ రాశాము. దీనికి సంబంధించి మేము ఢిల్లికి రావలసి ఉంది. మీరు ప్రధాన మంత్రిగా అపాయింట్‌మెంట్ ఇస్తే, అందరం కలిసి వచ్చి మిమ్మల్ని కలిసి విజ్ఞప్తి చేస్తామని.. ప్రధాన మంత్రి మనకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. ప్రధాన మంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే పార్లమెంట్ జరిగేటప్పుడు ప్రధానమంత్రిని, కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావడానికి జంతర్‌మంతర్‌లో మేము దీక్ష పెడితే, జంతర్‌మంతర్‌లో ధర్నా చేస్తే, దాదాపుగా వంద మంది ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పార్లమెంట్ సభ్యులు వచ్చి తెలంగాణ బీసీ రిజర్వేషన్ 42 శాతానికి మద్దతు పలికారు. కానీ, రాజ్యసభలో ఉన్న బీఆర్ఎస్ ఎం.పి.లు మాత్రం అటువైపు కన్ను తిప్పి కూడా చూడలేదు.

(అంతరాయం)

బలహీన వర్గాల తరఫున మాట్లాడుతున్న గంగుల కమలాకర్ కూడా అక్కడికి రాలేదు. అంటే, వాళ్ళ పార్టీ నాయకుడు బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి సిద్ధంగా లేరు.

(అంతరాయం)

వాళ్ళకి చిత్తశుద్ధి లేదు. ఇవాళ కూడా ఈ గందరగోళం సృష్టించి, బలహీన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ల బిల్లు ఆమోదం చెందకుండా, ఒక అబద్ధాల ప్రాతిపదికన ఈరోజు మాట్లాడుతున్నారు. అందుకే, ఇలాంటి వాళ్ళకి కనువిప్పు కలగడానికే ఫిబ్రవరి 4, ప్రతి సంవత్సరం సోషల్ జస్టీస్ డేగా నడుపుకోడానికి ఇదే సభలో మా మిత్రులు పొన్నం ప్రభాకర్‌గారు, తీర్మానం ప్రవేశపెడితే ఆమోదించినాం. ప్రతి సంవత్సరం బలహీన వర్గాలకు న్యాయం చేసేటందుకు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని పెంచడానికి, ఫిబ్రవరి 4 తారీకును సోషల్ జస్టీస్ డే క్రింద జరుపుకోవాలని నిర్ణయించిందే ఈ ప్రభుత్వం, మిత్రుడు పొన్నం ప్రభాకర్‌గారు ప్రవేశపెట్టిన తీర్మానం. ఈ ప్రభుత్వం చిత్తుశుద్ధిని మీరు తప్పులు చేశారు, మీ తప్పులకు ప్రజలు శిక్ష విధించారు, ప్రజలు ఒక తీర్పు ఇచ్చారు, ప్రజలిచ్చిన తీర్పు మేరకు ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డది, ఈ ప్రజా ప్రభుత్వం ప్రజలకిచ్చిన మాట ప్రకారం వాటిని అమలు చేస్తుంది. అమలు చేయడానికి మీరు సహకరించండి. ఒకవేళ మీరు సహకరించము, బుద్ధి మారలేదంటే, మళ్ళీ ప్రజలు మీకు తీర్పు ఇస్తారు. చివరికి ఆ హోదా కూడా మీకు మిగలదు. కాబట్టి దయచేసి, వీళ్ళు రాలేదు, వాళ్ళు రాలేదు, అంతకంటే ముందు రాహుల్ గాంధీగారు ఏం చేశారు, ఏం మాట్లాడారు, ఏం హామీ ఇచ్చారు, ఏ నిర్ణయం మేరకు ముందుకు వెళుతున్నామో వీళ్ళు మాకు నూక్తులు చెప్పాల్సిన అవసరం లేదు. వాళ్ళ నాయకుణ్ణి మొదట సభలో వచ్చి కూర్చోమనండి. రాహుల్ గాంధీ వచ్చిండా, లేదా, రాహుల్ గాంధీ ఆదేశం లేకుంటే రేవంత్ రెడ్డిగారిక్కడ ఈ నిర్ణయాలన్నీ చేస్తారా? ఇంత important చర్చ జరుగుతూ ఉంటే, బలహీనవర్గాలకు న్యాయం చేయాలని వంద సంవత్సరాల నుండి జరగని కులగణన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసినందుకు, ఏది ఏమైనా రాజకీయాలను ప్రక్కన పెట్టి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర్ రావు గారు వచ్చి ఒక మంచి మాట మేము చేయలేని పని, ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ చేసింది, నేను అభినందిస్తున్నానని అంటే, వారి పెద్దరికం పెరిగి ఉండేది కదా. వారేమో రారు, ఇక వచ్చినాయన ఇట్లున్నడు. ఎట్లున్నడో మీకే ఆపైన నుంచి కనిపిస్తున్నది. ఇట్లాంటి వాళ్ళనందరినీ ఇందులోకి తోలి, తాను చెడ్డ కోతి వనమంతా చెరచిందన్నట్లుంది వీళ్ళ వ్యవహారం. కాబట్టి ఇప్పటికైనా మిత్రులు గంగుల కమలాకర్‌గారికి నా సూచన. ఈ ఒక్క విషయంలోనైనా వాళ్ళ ఒత్తిడికి లొంగకు. ఏమైనా మంచి చెడులుంటే నేను చూసుకుంటాను. నువ్వేమి భయపడకు మిత్రమా, మంచి చెడేమైనా ఉంటే నేను ఉన్నా, మనం పాత మిత్రులమే కదా, నీకు తెలువనిదేముంది.. వాళ్ళ ఒత్తిడికి లొంగకు వాళ్ళకు ఇష్టం లేదు. వాళ్ళ పోకడలు దగ్గరకెల్లి నువు చూశావు. కరీంనగర్‌లో నీకైనా, ఎల్.రమణగారికైనా, పొన్నం ప్రభాకర్‌కైనా వాళ్ళ పోకడ ఎట్లా ఉంటదో నీకు తెలువదా. నేను చెప్పాలా. కాబట్టి, దయచేసి..

(అంతరాయం)

నాకు చాలా మంచిగ తెలుసు కాబట్టే ఇక్కడికి వచ్చాను, లేకపోతే ఎలా వస్తాను. నాకు చాలా బాగా తెలుసు కాబట్టే కర్రు కాల్చి వాత పెట్టి ఇక్కడికొచ్చి కూర్చున్నాను. ఇక నా గురించి కాదు చర్చ. దయచేసి అందరికీ నా విజ్ఞప్తి ఒక్కటే. ఇవొక మంచి ఉద్దేశ్యంతోని తీసుకువచ్చిన బిల్లులు. అందుకోసమనే రాజకీయ వివాదాలకు తావు లేకుండా, మీరు ఆరోపణలు చేయకుండా మీరు సూచనలు చేయండి. తప్పకుండా..

(బీఆర్ఎస్ సభ్యులు డా.కె.సంజయ్‌గారితో సహా పలువురు బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

ఆ వెనకాల గట్టిగా అరిచేవారిది కూడా ఆ సోపతే అధ్యక్ష. అందుకే ఆయనకిష్టం లేదు. అది కల్వకుంట్ల కాదు. కలువకుండా ఉంచడం అన్నమాట. ఎవ్వరూ కలువకుండా ఉండాలి. బీసీలు, ఓసీలు కలువద్దు, ఎస్సీలు, ఎస్టీలు కలవద్దు,

మైనారిటీలు హిందువులు కలవద్దు, కలుపకుండా చూసేటి కుటుంబం అది కల్వకుంట్ల కుటుంబం కాదు. కాబట్టి, ఇప్పటికైనా ఈ బిల్లులను చర్చ లేకుండా మన సభ అంతా ఏకగ్రీవంగా ఆమోదించి, చేస్తే, కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావడానికి ఉంటుంది. మేము ధర్నాలు చేసినప్పుడు రాలేదు. మాకెలాగూ మోడీగారు ఈ విషయంలో అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. మిత్రులు పాయల్ శంకర్‌కి ఢిల్లీలో వుంచి ఇన్‌ఫ్లూయన్స్ ఉంది. మోడీ గారి అపాయింట్‌మెంట్ ఇప్పిస్తే మనందరం కలిసి వెళ్ళి, రాష్ట్రపతి గారి దగ్గర పెండింగ్ ఉన్న విద్య, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన బిల్లు, అదే విధంగా స్థానికసంస్థలల్లో రాజకీయ రిజర్వేషన్ల బిల్లు, ఇప్పుడు చంద్రశేఖర్ రావుగారు 50 శాతాన్ని నియంత్రించుకుంటూ ఏదైతే తెచ్చిండో, వారు తెచ్చిన బిల్లు వల్ల పంచాయతీరాజ్‌లో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు తీస్తే దాదాపు 27 శాతం పోతాయి, ఇంకా 23 శాతమే బీసీలకు వచ్చినాయి. అదే విధంగా, మున్సిపాలిటీలలో కూడా ఆ రిజర్వేషన్లు తీస్తే దాదాపు 31 శాతం బీసీలకు మున్సిపాలిటీలలో వస్తున్నాయి. కాబట్టి, ఈ రోజు గుదిబండగా మారిందే, 2018లో టీఆర్ఎస్ పార్టీ తీసుకువచ్చిన 50 శాతం పరిమితి చేసిన రిజర్వేషన్ల చట్టమే గుదిబండగా మారింది స్థానిక సంస్థలలో. అదే విధంగా, మున్సిపాలిటీలలో కూడా ఆ నిబంధననే మనకు అడ్డంకిగా మారింది. ఈ మూడు సవరించిన బిల్లులు కూడా ఆమోదిస్తే, 50 శాతం అడ్డంకి తొలగిపోతే భవిష్యత్ కార్యాచరణ మొత్తం పకడ్బందీగా చేస్తాం. నేను మళ్ళీ ఒకసారి మిత్రునికి సభానాయకుడిగా మాటిస్తున్నాను. చిత్తశుద్ధితోని దీనిని అమలు చేసుకుందాం. దీనిని చిలువలు పలువలు చేసి మిమ్మల్ని మీరే ఒకరిని ఒకరు అవమానించుకోకండి. ఎందుకంటే, వాళ్ళు బాగానే ఉంటారు. గంగుల కమలాకర్ పొన్నం ప్రభాకర్‌ని అవమానించినా, పొన్నం ప్రభాకర్ గంగుల కమలాకర్‌ని అవమానించినా, ఇది బలహీన వర్గాలకు సంబంధించిన ఆత్మగౌరవం. ఈ సభలో ఒకరిని ఒకరు మీరు విమర్శించుకొని ఇతరుల ముందు పలుచన కాకండి. నేను సభా నాయకునిగా వారికి సూచన చేస్తున్నా.. మీరు కూర్చొని మాట్లాడుకోండి. మీకు మంచి జరిగేసమయం వచ్చింది. మంచి జరిగేటప్పుడు కలిసి కట్టుగా ఉండండి. యజమానులను ఒప్పించడానికి, సంతోషపెట్టడానికి, పరుషమైన పదజాలం మంత్రుల మీద ప్రయోగించడం వలన మీరే చులకన అవుతారు, మీకు మంచిది కాదు, ఈ సభా గౌరవానికి కూడా ఇది మంచిది కాదు కాబట్టి, ఇది చర్చలు కూడా చేయాల్సిన అవసరం లేదు. వాళ్ళు చేసిన పాపాలను మేమిక్కడ కూర్చొని కడుగుతున్నాం. 50 శాతం నిబంధనాన్ని తొలగించడానికి పెట్టిన బిల్లులు. దయచేసి, చర్చనే లేకుండా గంగుల కమలాకర్‌గారు ఏకవాక్య తీర్మానం ప్రవేశపెడితే మేము అందరం కూడా మద్దతు పలుకుతాం. గతంలో మీ నాయకులు చేసిన తప్పులను మీరు సరిదిద్దుతున్నారు, ఆ సరిదిద్దే బిల్లులకు మీరు మద్దతు పలకండని అంటే సభ మొత్తం ఏకగ్రీవంగా మద్దతు పలుకుతారు, పాస్ అయిపోతది. దయచేసి ఆ దిశగా తీసుకువెళ్ళమని చెప్పి మిమ్మల్ని కోరుకుంటున్నాం.

(అంతరాయం)

శ్రీ గంగుల కమలాకర్:-గౌరవ ముఖ్యమంత్రిగారన్నారు... మేమెక్కడ కూడా.. బిల్ పాస్ అయ్యి 42 శాతం రిజర్వేషన్ రావాలని కోరుకునే మొట్టమొదటి వ్యక్తిని నేను, నేనే కాదు మా పార్టీ కూడా కోరుతున్నది. నేనొక్కణ్ణి కాదు మాట్లాడింది, గౌరవ ముఖ్యమంత్రి గారన్న పరిస్థితి కాదు, నేను మాట్లాడేది on behalf of the BRS party. నా బీఆర్ఎస్ పార్టీ కోరుకున్నది కాబట్టే ఇది కావాలని నేను కోరుకున్నాను. నేను 18 జీ.ఓ. వరకు వచ్చాను, 18 జీ.ఓ. తరువాత 1992 ఇందిరా సహానీ జడ్జ్‌మెంట్‌లో సుప్రీం కోర్టు ఇచ్చిన డైరెక్షన్స్ ప్రకారమే ఏ కోర్టైనా ముందుకు పోతుంది. 18 జీ.ఓ. తరువాత హైకోర్ట్ ఇందిరా సహానీ జడ్జ్‌మెంట్ ప్రకారం ఒక డెడికేటెడ్ కమిషన్ వేయమని చెప్పి ఇచ్చింది. 27.08.2024న వికాస్ కిషన్ రావు గావలి వర్సస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్రని కోట్ చేసుకుంటూ ఆర్టికల్ 13ను చదువుకోండని అప్పుడు డెడికేటెడ్ కమిషన్ వెయమంటే, అప్పుడు 46 జీ.ఓ. తీసుకురావడం జరిగింది. అప్పుడు భూసాని వెంకటేశ్వర్ ద్వారా డెడికేటెడ్ కమిషన్

జీ.ఓ.నెం.46 ప్రకారం ఇచ్చింది, 18లో కాదు, అదే రెక్టిఫై చేయమని చెబుతున్నాను. మీరు సూచనలివమన్నారు. నా సూచనలను విమర్శలుగా భావించుకోకండి. మీరు మా సూచనలు కన్సిడర్ చేస్తారో, చేయరో అది మీ ఇష్టం. కానీ నేను సూచన చేసిన దాని ప్రకారం, నేను బీసీ మంత్రిగా స్టడీ చేశాను. తమిళనాడు పోయాను, బీహార్ పోయాను.. నా సూచనలు పరిగణనలోకి తీసుకుంటే ఎలాంటి అడ్డంకులు లేకుండా తమిళనాడులో ఎట్లైతే రిజర్వేషన్ పాస్ అయిందో, అదివ్వాలని కోరుకుంటాను, బీహార్‌లో ఎలాగైతే ఫెయిల్ అయ్యాయో అలా కావద్దని నేను కోరుకుంటున్నాను సార్. నేను చెప్పింది అదే. ఇక్కడ జరిగిందదే. బూసాని వెంకటేశ్వరరావు కమిటీని జీ.ఓ.46 తోటి వేశారు. అక్కడ కూడా 13 పేరా చదివినట్లైతే, 13 పేరాలో క్లియర్‌గా ఏమి చెప్పిందంటే డెడికేటెడ్ కమిషన్ వేయండి, అది కూడా ఆర్టికల్ 340 ప్రకారం లేకపోతే Commission of Inquiry Act, 1952, దీనిని ప్లీజ్ మీరు కోట్ చేసుకోండి. Commission of Inquiry Act, 1952 దీని కింది మాత్రమే మీరు డెడికేటెడ్ కమిషన్ వేయాలి.

(అంతరాయం)

9.50 ఉ. దయచేసి సభ కొంచెం వినాలి అధ్యక్షా. ఇందులో "that the triple test condition required to be complied by the State before reserving seats". అంటే దీనిని క్లుప్తంగా చెప్తాను. ఒక డెడికేటెడ్ కమిషన్‌కు అదికూడా according to Article 340, what has stated in the Commissions of Inquiry Act, 1952? కానీ బూసాని వెంకటేశ్వరరావు గారి పేరుమీద ఒక కమిటీ వేశారు. కానీ అది కూడా ఆర్టికల్ 350 ప్రకారం కాదు, కమిషన్ ప్రకారం వేశారు కాబట్టి ఆ రిపోర్టు చెల్లదు. అది మాత్రమే చెప్పే ప్రయత్నం చేస్తున్నాము అధ్యక్షా. ఎల్.ఏ మినిస్టరుగారు దయచేసి వినాలి. మీరు వినడం లేదు. మీరు వినాలి సార్. దాని తరువాత జీ.ఓ.నెం.46.. నేనొక్కటే కోరుతున్నాను. తమిళనాడులో అంబానీ శంకర్ ఒక కమిటీ వేశారు. మనం మొన్న కూడా తీర్మానం చేశాము బిల్ -3, బిల్-4 ప్రకారం ఒక తీర్మానం చేశాము. అది ఇప్పటికీ రాష్ట్రపతి గారి దగ్గర పెండింగులో ఉన్నది అంటున్నారు. బిల్-3 గానీ, బిల్-4 గానీ రాష్ట్రపతి ఆమోదం కావాలి అంటే దానిని తప్పకుండా న్యాయశాఖకు పంపిస్తారు, అక్కడ క్లియరెన్సు తీసుకుని తప్పనిసరిగా కేబినెట్ అప్రూవల్ తీసుకుని పెడతారు అధ్యక్షా. ఎక్కడ చిన్న లోపం ఉన్నా కూడా దాన్ని ఆమోదించే పరిస్థితి ఉండదు.

అదేవిధంగా తమిళనాడులో ఇలాగే 31(సి) క్రింద తీసుకున్నా కూడా మళ్ళీ పి.వి.నర్సింహారావుగారు, జయలలిత గారు వెళ్ళి తప్పకుండా రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ క్రింద దీన్ని చేర్చాలి, అప్పుడే దీనికి శాంక్షిటీ వస్తుందని చెపితే ఆనాడు 1994లో దాన్ని షెడ్యూల్ 9లో పెట్టారు అధ్యక్షా. ఈరోజు మనం బిల్లు పాస్ చేసుకుంటాము, ఈ బిల్లు పాస్ చేశాక జీ.ఓ. ఇస్తారు. ఆ జీ.ఓ.కి ప్రొటెక్షన్ లేకపోతే, ఎవరు కోర్టుకు వెళ్ళినా అది నిలవదు కాబట్టి దయచేసి, దానికి ప్రొటెక్షన్ తీసుకోవాలంటే తప్పకుండా పార్లమెంటులో 9వ షెడ్యూల్‌లో దీనికి అమెండ్‌మెంట్ చేస్తేనే ప్రొటెక్షన్ వస్తుంది. జయలలిత గారి ప్రభుత్వం ఎలాగైతే ప్రొటెక్షన్ తీసుకున్నారో, అలాగే తీసుకువస్తేనే దీనికి శాంటిటీ వస్తుంది. లేకపోతే బీహార్‌లో క్లియరెన్స్ లేకపోవడం వల్ల దానిని కొట్టివేయడం జరిగింది. మధ్యప్రదేశ్‌లో క్లియర్‌గా కొట్టివేయడం జరిగింది.. కాబట్టి నేను ప్రభుత్వాన్ని రిక్వస్టు చేసేది ఒక్కటే. శాస్త్రీయ ప్రకారం చేయాలంటే తప్పకుండా ఈ బిల్లుద్వారా వెళ్ళి 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు మీరు ప్రధానమంత్రిగారి దగ్గరకు వెళ్ళి కూర్చుని కేబినెట్‌లో పెట్టుకుని పార్లమెంటులో బిల్లు పాస్ చేస్తేనే ఈ యొక్క 42 శాతానికి తప్పకుండా ప్రొటెక్షన్ దొరుకుతుంది. లేకపోతే మీరు జీ.ఓ.ఇచ్చిన వెనువెంటనే బి.సిలకు అన్యాయం చేసే అవకాశమున్నది. మీకు నిజంగా బి.సిలమీద చిత్తశుద్ధి ఉంటే మాత్రం ప్రొసిజర్ ప్రకారం మీరు ఒక డెడికేటెడ్ కమిషన్ వేసుకుని దానికి 21 మందిని, ఆరోజు అంబానీ శంకర్‌కు 21 మందిని ఇచ్చారు, ఆయనకు సమన్ చేసే పవర్ ఉన్నది. కానీ ఇక్కడ బూసాని వెంకటేశ్వర్ గారికి సమన్ చేసే పవర్ లేదు. ఒక్కరే ఇచ్చారు. 1982 నుంచి 1985, సుమారు రెండున్నర

సంవత్సరాలు స్టడీ చేశారు. కానీ మన బూసాని వెంకటేశ్వర రావు గారి రిపోర్టు ఏమైందో తెలవదు? ఏమి రిపోర్టు ఇచ్చారో తెలవదు. ఇంతవరకు ఆ రిపోర్టు టేబుల్ చెయ్యలేదు. అందులో ఏమున్నదో మాకు తెలవది. దయచేసి మీరు దాన్ని టేబుల్ చేయండి. ఆ రిపోర్టులో ఏమి ఇచ్చారు? ఎన్ని రోజుల్లో ఇచ్చారు. వాళ్ళు ఎవరికి సమాధానం చెప్పారు. దాని మీద ఎంతమంది మాట్లాడారు? ఎవ్వరికీ సంబంధం లేకుండా మీరు ఆ బిల్లుని డైరెక్టుగా తీసుకుని వెళితే అది న్యాయస్థానంలో నిలబడదు కాబట్టి, తర్వాత అన్యాయానికి గురయ్యేది మేమే కాబట్టి మేము అన్యాయానికి గురికాకుండా దీనిని శాస్త్రీయం చేయమని నేను రిక్వస్టు చేస్తున్నాను అధ్యక్షా.

ఇంకొక విషయం అధ్యక్షా. 42 శాతానికి మేమందరం కూడా చిత్తశుద్ధితో ఉన్నామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. దీనిని బిల్లు చేద్దాము, బిల్లు చేసిన తరువాత రిజర్వేషన్‌కు పోదామని చెప్పారు. ఈ బిల్లు పాస్ 9వ షెడ్యూల్ చేసుకుని రిజర్వేషన్ వస్తే సంతోషపడతాము. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల్లో ఉన్నవి మాత్రం మీరు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నది అధ్యక్షా. మీరు కామారెడ్డి డిక్లరేషన్ క్లియర్‌గా ఇచ్చారు. దీనికి ఎక్కడా ఆమోదం అవసరం లేదు, బిల్లు అవసరం లేదు, గవర్నరుకు పంపాల్సిన అవసరం లేదు, రాష్ట్రపతిగారికి కూడా పంపనవసరం లేదు అధ్యక్షా. ఇది క్లియర్ గా మీ చేతిలోని పనే. ఒక్కసారి గౌరవ ముఖ్యమంత్రిగారు ఇట్లా టిక్ చేస్తే అయిపోతది. 42 శాతం మంత్రివర్గంలో స్థానం ఇస్తామన్నారు. మీ 18 మంత్రులలో 42 శాతం బి.సిలకు మంత్రి పదవులివ్వండి. ఎవరైనా కానీ బి.సిలని మంత్రులను చేయండి. మేము సంతోషపడతాము. ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు బి.సిల కొరకు బడ్జెట్‌లో కేటాయిస్తామన్నారు అధ్యక్షా. లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ మా బి.సిలకు వస్తుందని చూశాము. 20 నెలలు అయింది అధ్యక్షా. 20 పైసలు కూడా మా బి.సిలకు బడ్జెట్‌లో పెట్టలేదు. 20 వేల కోట్లు అంటే ఎక్కడున్నాయి. మీరు పెట్టలేకపోయారు. ఇది మీ చేతిలో ఉన్న పని. దీనికి చట్టం అవసరం లేదు, ఎవరూ అవసరం లేదు.

అధ్యక్షా, ఎం.బి.సి కులాలకు ప్రత్యేక ఎం.బి.సి మంత్రిత్వ శాఖ పెడతామన్నారు. మేము డిమాండు చేస్తున్నాము. మీ చేతిలో ఉన్న పని. ఎం.బి.సికి మంత్రిని ఇవ్వాలని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఏ పనైనా కూడా, అది మునిసిపాలిటీనా, ఇరిగేషనా ఏదైనా కానీ బి.సిల కోసం 42 శాతం కేటాయిస్తారు. ఇంతవరకు తెలంగాణ ప్రభుత్వం ఎన్ని కోట్ల పనులని బి.సిలకు ఇచ్చారు? బి.సిలకు ఎన్ని పనులు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలి? అది మీ చేతులో పని అధ్యక్షా. 42 శాతం ఇస్తే.. మీరు లక్ష కోట్లు విడుదల చేస్తే 42 కోట్ల పనులు మా బి.సి బిడ్డలు చేస్తారు కాబట్టి, మీరు ఎంతవరకు ఇచ్చారో తెలియజేయాలి అధ్యక్షా. కార్పోరేషన్ ఛైర్మన్‌ల పదవులను 42 శాతం మా బి.సిలకు కేటాయించాలని మేము డిమాండు చేస్తున్నాము అధ్యక్షా. మీరు ఇచ్చిందే. మేము కాదు ఇచ్చింది. కామారెడ్డి డిక్లరేషన్ చేయడం వల్ల గంపగుత్తగా బి.సిల ఓట్లు వేసుకుని ఈరోజు మీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారు. బి.సిలను విస్మరించొద్దని మరొక్కసారి కామారెడ్డి డిక్లరేషన్ గురించి మీకు చెప్తున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పుడు చెప్పారు. మీ పార్టీనే కదా ఇచ్చింది అధ్యక్షా. 2014 కన్నా ముందు ఇక్కడ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కిరణ్‌కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం దాన్ని ప్రవేశపెట్టి దాన్ని ఒమిట్ చేస్తే తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు 37 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పంపిస్తే ఆరోజు సుప్రీంకోర్టు డైరెక్షను ఇవ్వడం వలన ఆరోజు మేము దాన్ని వాపసు పంపించాము. కానీ అప్పుడున్న కెసిఆర్ గారు 37 శాతం బి.సిలకు ఇవ్వాలని చెప్పి ఆరోజు దృఢ నిశ్చయంతోని ఉన్నాము కానీ మేము కావాలని చేయలేదని నేను మరొక్కసారి తెలియజేస్తున్నాను అధ్యక్షా.

ఇంకొక విషయం అధ్యక్షా, మా ముదిరాజ్ బిడ్డలను బిసి-డి నుంచి బిసి-ఎకి మూడు నెలల లోపు మారుస్తామని చెప్పారు. ఆ కార్యక్రమం ఏమైందో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ఎందుకంటే అది మీ చేతిలో పని. మత్స్యకారుల హక్కులకు గానీ, గొల్ల కురుమలు...

శ్రీ పొన్నం ప్రభాకర్(గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):-

అధ్యక్షా, అవన్నీ గౌరవ సభ్యులకు, ఆ పార్టీకి గత 18 నెలల నుంచి నెలల నుంచీ చర్చ చేసే అవకాశం ఉండేది. తప్పకుండా వాటన్నిటిపై చర్చ చేయండి. ఈరోజు ఒక్కటే ఒక్క అంశం మీద.. నేను గతంలో ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి అంశం వచ్చినపుడు కోర్టు కూడా ఒక తీర్పు ఇచ్చింది. "As on interior measures, all the parties to the above proceedings are agreeable that the State of Andhra Pradesh Election Commission is to proceed with the elections with the existing system" అని చెప్పారు అధ్యక్షా. అంటే ఇప్పుడు కొత్తగా నేను ఏమి కోరుతున్నానంటే ఎక్కడైనా, ఏ కోర్టు అయినా గానీ mood of the House అనేది పరిగణన లోనికి తీసుకుంటారు. కాబట్టి ఈ సభలో నేను ఒక బలహీన వర్గాల మంత్రిగా ఈ రాజకీయ పక్షాలన్నిటికీ విజ్ఞప్తి చేస్తున్నాను. వారు కూడా మంత్రిగా పనిచేసినారు. మీరేమి చేశారో, మేమేమి చేశామో చర్చ చేద్దాము. మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉండి బి.సిలకు ఏమిచ్చారు? ఎం.బి.సిలకు ఏమిచ్చారు? మేనిఫెస్టోలో ఏమిచ్చారో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. మేము ఏమి చెప్పాము? ఏమి చేశాము. మీరు ఏమి చెప్పారు? ఏమి చేశారు చర్చ చేద్దాము. నేను మళ్ళీ కూడా వినమ్రపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాము. మూడ్ ఆఫ్ ద హౌస్., ఈరోజు సభలో ఏకగ్రీవంగా.. మీరు అడగండి.. మేము కూడా వాటి మీద చర్చ చేస్తాము. బలహీన వర్గాలకు న్యాయం చేయమని అడుగుతున్నారు కాబట్టి బరాబర్.. రాజకీయంగా మేము ఎవరినీ టెంప్ట్ చేయడానికి వేవు ఈరోజు మాట్లాడదలచుకోలేదు. అధ్యక్ష పదవి, శాసనసభ పక్ష పదని, కార్యనిర్వాహక అధ్యక్ష పదవి ఒకటే చోట ఉంటే నేనేమన్నా కాదన్నానా అధ్యక్షా? నాకేమీ సంబంధం లేదు.

10.00 ఉ. దయచేసి ఈరోజు ఒక్కటే అడుగుతున్నాను. సభ యొక్క ఆలోచనా విధానం ఏకగ్రీవంగా ఉండాలని నేను గౌరవ శాసనసభాపతిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం జరుగుతుంది. ఈ చారిత్రాత్మక నిర్ణయంలో అపశకునాలు మాట్లాడుతూ కోర్టులు కొట్టేస్తాయనేటటువంటి ఆలోచనలు ప్రజలకు కలుగజేయవద్దు. ఎవరైనా కొంత మంది అటువంటి ఆలోచన చేస్తున్నా సభ ఏకపక్షంగా ఉంది అని చెప్పేటటువంటి శుభ సూచికతో ఆ డైరెక్షన్‌లో వెళ్లాలి తప్ప ఇందులో ఇతరత్రా చర్చలు చేయకుండా తమరి ద్వారా గౌరవ సభ్యులకు, గౌరవ రాజకీయ పార్టీలకు వినమ్ర పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. సోషల్ జస్టీస్‌కు సంబంధించిన పెద్ద చారిత్రాత్మక నిర్ణయం ఇందాక గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా మా నాయకుడు రాహుల్‌గాంధీగారు, కామారెడ్డిడిక్లరేషన్, ఇంటింటి సర్వే, క్యాబినెట్ మీటింగ్ వంటి అన్ని రకాల కార్యక్రమాలు చేసాము. ఇంకా ఏమన్నా ఉంటే సభ యొక్క తెలంగాణ బిల్లు పెట్టిన రోజు కూడా ప్రిన్సిపల్ అపోజిషన్ నాయకురాలు సుష్మాస్వరాజ్ గారు ఆరోజు చెప్పిందొక్కటే అధికార పక్షం, ప్రతిపక్షం ఏకగ్రీవంగా మూడ్ ఆఫ్ ది హౌస్ అన్నప్పుడు వెల్‌లోకి వస్తే అంతరాయం కలుగుతుందని హెడ్ కౌంట్ నుండి బిల్లును పాస్ చేయడం జరిగింది. ఈరోజు అటువంటి ఒక చారిత్రాత్మక నిర్ణయం జరుగుతుంటే కోడికి వెంట్రుకలు లెక్కగట్టినట్లు అది, ఇది అనేటటువంటి చర్చ వద్దని దయచేసి మీ ద్వారా మరొకసారి గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు అడుగుతున్న అంశాలు ఖచ్చితంగా ఒక రోజు చర్చకు ఎల్.ఏ. మినిస్టర్‌గారు ఏ ప్రొవిజన్‌లో అవకాశం ఇస్తారో ఇస్తే దాని మీద మాట్లాడండి. ఈరోజు మాత్రము సభ ఏకగ్రీవంగా, ఏకాభిప్రాయంతో 42 శాతం రిజర్వేషన్‌కు సంబంధించి ఉన్నదానిని చెప్పే ప్రయత్నం చేయాలి. నేను గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని కూడా కోరుతున్నాను. ఇందులో రకరకాల అభిప్రాయాలు రావద్దని, ఏకగ్రీవంగా రావడానికి మీరు సహకరించి పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- స్పీకర్ సార్. తమరి ఛైర్‌లో మూడుసార్లు... అసెంబ్లీలో మాట్లాడినప్పుడు నేను ఒక్కటే చెప్పాను. మేము స్వాగతిస్తాము. అందులో మొదటి వ్యక్తిని నేనే. నేనేమంటున్నానంటే గతంలో మార్చిలో బిల్లు-3, బిల్లు-6 పంపించాము. ఏమైంది అధ్యక్షా? రాలేదు. ఇది

కూడా ఆ విధంగా కావద్దనే మా సూచనను పరిగణనలోకి తీసుకొమ్మని చెబుతున్నాను. దీని మూలంగా 42 శాతం రిజర్వేషన్ కావాలంటే మా సూచనను తీసుకోవాలని మేము ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము. జీఓ ఇవ్వగానే న్యాయస్థానంలో నిలబడదు కాబట్టి రాజ్యాంగ పరిధిలో 9వ షెడ్యూల్‌లో చేర్చినప్పుడే మీకు సెక్యూరిటీ వస్తుంది కాబట్టి, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయండి, మేము ముందుంటాము, మమ్మల్ని రమ్మంటే వస్తాము, జయలలితగారు ఏరోజు అయితే ప్రొటెక్ట్ చేసుకున్నారో అదేవిధంగా చేద్దామని చెబుతున్నాము తప్ప పిల్లికి శాపనార్థాలు పెట్టడం లేదు. మేము ఈ బిల్లు పాసు కావాలి, జీఓ రావాలి, జీఓ అమలులో న్యాయవ్యవస్థకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవులు జరగాలని కోరుకుంటున్నాము. కావాలంటే ఈ సూత్రం పాటించమని, తమిళనాడు పాస్ చేసుకున్నది, బీహార్ ఫెయిల్ అయినది కాబట్టి బీహార్ దిశగా వెళ్లవద్దని, తమిళనాడు దిశగా వెళ్లాలంటే Dedicated Commission Act 1950 ప్రకారం ఆవిధంగా చేయండి. చేయడానికి ఇంకా సమయం ఉన్నది, ఆ విధంగా చేయాలని, తొందర ఏం లేదని ఆ ప్రకారంగా వెళ్లమని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా గౌరవ ఎల్.ఏ.మినిస్టర్ గారు ఉన్నప్పుడే చెప్పాము. మీరు మొన్న కూడా సుప్రీంకోర్టుకు న్యాయం కోసం వెళ్లడం మేము చూసాము. మన తెలంగాణ బిడ్డ, ఆదిలాబాద్‌కు చెందిన IAS అధికారి రాజేందర్ గారు, GAD లో ఉండగా, వారిని పిలిపించగా వారు కూడా క్లియర్‌గా బీహార్‌లో GAD ద్వారా ఇవ్వడం మూలంగా కోర్టు కొట్టివేసింది. కాబట్టి మనం కూడా Planning ద్వారా ఇవ్వడం వల్ల కోర్టు కొట్టేసే అవకాశం ఉంది కాబట్టి, ఈరోజు Dedicated Commission వేసుకున్న తరువాత ప్రొసీజర్ ప్రకారం వెళితే....., మీరు మొదలే ఈ విషయాల గురించి ఆలోచిస్తే బాగుండేది. ఆదిలాబాద్ IAS ఆఫీసర్లను, GAD అధికారులను పిలిపించుకొని న్యాయవ్యవస్థ మొత్తాన్ని ప్రిపేర్ చేయించుకొని షెడ్యూల్ తయారీకి....., అంతా అయిన తరువాత మీరు ఈరోజు 3వ బిల్లు వస్తలేదని చెబుతున్నారు. Speaker Sir, on behalf of BRS Party ఈరోజు బీఆర్ఎస్ పార్టీ అంటే భారత రాష్ట్ర సమితి కాదు సార్ బహుజన రాష్ట్ర సమితిగా పేదలు అంటున్నారు కాబట్టే, మేమందరం కూడా ఒక్కటే చెప్పేదేమంటే ఈ బిల్లు పాస్ కావాలని, 42 శాతం రిజర్వేషన్ రావాలని, అవి రావాలంటే దయచేసి ఈ సూచనలను పాటించాలని కోరుతున్నాము. కానీ బిల్లు పాసు చేసుకొని, జీఓ ఇచ్చుకొని ఎలక్షన్స్‌కు వెళితే న్యాయవ్యవస్థలో చిక్కువస్తుంది కాబట్టి, అక్కడ చిక్కు రాకుండా ఉండాలంటే మీరు అంబాని శంకర్ గారు ఏ విధంగా చేసారో ఆ విధంగా ఫాలో చేయాలని, మా సూచనలను ఎట్టి పరిస్థితుల్లో విమర్శలు అనుకోకుండా పరిగణనలోకి తీసుకోవాలని, ఈ అభిప్రాయం ఒక్క గంగుల కమలాకర్‌దే కాదని, రెండు కోట్ల బీసీల యొక్క భవిష్యత్తు తరాలదని, మేము తప్పు చేస్తే భవిష్యత్తు తరాలకు తప్పు జరుగుతుంది కాబట్టి, భావితరాలకు అన్యాయం జరగవద్దని, వారికి న్యాయం జరగాలంటే నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఖచ్చితంగా ఈ ప్రొసీజర్‌ను అనుసరించాలని, జీఓ వచ్చిన తరువాత మేము ఏం చేయము న్యాయవ్యవస్థ లో చిక్కులు వచ్చాయని అంటే ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించకతప్పదని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ డి.శ్రీధర్‌బాబు (గౌరవ శాసనవ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, గంగుల కమలాకర్‌గారు చాలా విషయాలను ప్రస్తావనలోకి తీసుకొచ్చిన వాటిలో తమిళనాడులోని అంబాని శంకర్ విషయంలో ఖచ్చితంగా వారి ఉద్దేశం ఏమిటో స్పష్టంగా కనబడుతుంది. ఇప్పుడే సీతక్క గారు కూడా చెబుతున్నారు. ఎన్ని సంవత్సరాలు పట్టింది అధ్యక్షా? ఎన్ని సంవత్సరాలు పట్టింది అధ్యక్షా? పది సంవత్సరాలు పైచిలుకు ఇప్పటివరకు కూడా సుప్రీంకోర్టులో ఆ చర్చ జరుగుతోంది. I am bringing the facts to the Floor of the House అధ్యక్షా, ఉద్దేశం, మూడ్ ఆఫ్ ద హౌస్ గురించి గౌరవ మంత్రిగారు ప్రభాకర్‌గారు చెప్పారు. Mood of the House is important అధ్యక్షా. ప్రస్తావన తీసుకొస్తూ, ఆ పార్టీకి ఇంకొక పది సంవత్సరాలు దీనిని పొడిగించాలనే ఉద్దేశం కనబడుతుంది. ప్రత్యేకంగా 9 షెడ్యూల్ రావాలి, బిల్లు పాస్ కావాలి, గవర్నర్ ఆమోదం పొందాలి,

గవర్నర్ నుండి ప్రెసిడెంట్ గారికి, అక్కడి నుండి ఏ విధంగా ఇప్పటికే ఆర్డినెన్స్ విషయంలో ప్రత్యేకంగా సాక్ష్యంగా చూస్తున్నాము. ఈరోజు మాకు కావలసింది, మనందరికీ కావలసింది ప్రస్తావన, డెడికేటెడ్ కమిషన్‌కి సంబంధించి కూడా హైకోర్టు ప్రస్తావనకు సందర్భం పురస్కరించుకొని వేశాము. ఈరోజు 10 సంవత్సరాలు పట్టాలని, ఇది రావొద్దనే ఉద్దేశాన్ని వారు చెప్పకనే చెప్పారు. ఈరోజు మేము మంచి ఉద్దేశంతో మూడ్ ఆఫ్ ది హౌస్ తీసుకొని వెళ్లి కొట్లాడి తీసుకొస్తామనే నమ్మకంతో ముందుకెళుతున్నాము. దానికి సంబంధించి పది సంవత్సరాలు మీరు ...., అనేక సందర్భాలలో చెప్పారు. అంభాని శంకర్ విషయంలో ఆ విధంగా చేయాలంటే 10 సంవత్సరాలు పడుతుంది. పది సంవత్సరాలు పట్టినా గానీ ఈరోజు సుప్రీంకోర్టు ఫైనల్ జడ్జిమెంట్ ఇంకా రాలేదు. ఈ ప్రస్తావనకు సంబంధించి ఆ విధంగానే వెళ్లాలి అనే ఆలోచన మీకు ఉంటే మేము కూడా దానినే మీ ఒపీనియన్‌గా తీసుకుంటాము.

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):- ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు మీద ఆరోజు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈరోజు కూడా ఈ యొక్క బిల్లుకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కానీ మేము చెప్పేటటువంటి మా ఆలోచనను ఈ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఉన్నటువంటి అనుమానాలను ఈ ప్రభుత్వం ముందుగా నివృత్తి చేయవలసిన అవసరం ఉంది. ఈ 42 శాతం రిజర్వేషన్ మీద చర్చ జరుగుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ మీద మొట్టమొదట ఈ సభలో చర్చ జరగాలి. ఈ రాష్ట్ర బీసీలందరిని కూడా కాంగ్రెస్ పార్టీ ఒక విధమైన మాటలతో కేవలం ఒకే విషయాన్ని తెరమీదకు తెచ్చి మిగతా విషయాలన్నింటిని కూడా కనుమరుగయ్యేవిధంగా ఒక గోబెల్ ప్రచారాన్ని నిర్వహించే పరిస్థితి కనిపిస్తోంది. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. కానీ, దానికన్నా ముందు మీ చేతుల్లో ఏ అధికారం ఉన్నదో ఆ అధికారాన్ని పంచిపెట్టడానికి మీకేమి ఇబ్బంది ఉన్నది?

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలైపోయింది. కామారెడ్డి డిక్లరేషన్ తరువాత గొప్పగా ఈ రాష్ట్రంలోని బీసీలంతా ఆశపడ్డారు. గతంలో కొన్ని పార్టీలు బీసీలను మొసం చేశాయి కానీ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌ను పూర్తిగా ఈ రాష్ట్రంలో అమలు చేస్తదేమో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు నష్టపోయినమేము తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మా భవిష్యత్తులు బాగుపడతాయని గొప్పగా ఆశపడ్డాము. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఏం జరిగింది? ఎవరికి మంచి జరిగింది? ఈ బీసీ వర్గాలైతే గొప్పగా ఆశపడ్డారో, ఏ బీసీ వర్గాలైతే ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యమంలో ముందు వరుసలో ఉన్నామో, మళ్లీ మేము పోరాటాలు మాత్రమే చేయాలా అధ్యక్షా?

అక్కడ ఉన్న కుర్చీలలో ఎంతో మంది అక్కడ కూర్చుంటున్నారు. అధికారంలోకి రావడానికి ముందు మాకు చెప్పేటటువంటి మాటలకు అధికారంలోకి వచ్చిన తరువాత చేసేటటువంటి వ్యవహారాలకు ఎక్కడ కూడా పొంతన లేకుండా పోతుంది అధ్యక్షా. బీసీలలో సమర్థులు లేరా అధ్యక్షా? బీసీలలో నమ్మకస్తులు ప్రభుత్వానికి ఉండేవారు లేరా అధ్యక్షా?

10.10 ఉ. అధ్యక్షా, బీసీల్లో సమర్థులు లేరా అధ్యక్షా? బీసీల్లో ప్రభుత్వానికి నమ్మకస్తులుగా ఉండేవారు లేరా అధ్యక్షా? అధ్యక్షా, ఈ రాష్ట్రంలో దాదాపు 53, 54 శాతం ఉన్న బీసీల్లో ప్రభుత్వంలో ఉన్న పెద్దలు మీరు గుండెల మీద చేయి వేసుకొని ఆలోచించండి, మీ మంత్రివర్గంలో ఉన్న బీసీల సంఖ్య ఎంత, మీరిచ్చిన కార్పొరేషన్లలో ...,

శ్రీ వాకిటి శ్రీహరి (పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసులు, మత్స్య శాఖామాత్యులు):- అధ్యక్షా, వాస్తవంగా కూడా నా సోదరుడు, మేము కూడా ఉహించుకున్నాము, ఖచ్చితంగా బీసీల పట్ల తపనతో మేమేదైతే ప్రయత్నం చేస్తున్నామో నేను కూడా అనుకున్నాను అధ్యక్షా, నా సోదరుడికి ముందర స్థానం దొరుకుతుందేమోనని చాలా ఆశపడ్డా అధ్యక్షా, మంచి మాట కారి, సమర్థుడు, క్రింది నుంచి రాజకీయాన్ని చూసిన వాడు, ఆ స్థానం దొరికితే భవిష్యత్తు బాగుంటుందేమోనని

అనుకున్నాను. మరి తమకేమో తగిన స్థానం దొరకదు, అక్కడ పక్కకు కూర్చున్నారు, వాళ్ళ దగ్గర స్థానం దొరకదు, మేము ఇప్పుడు స్థానం కలిగించాలనే ప్రయత్నం చేస్తుంటే ప్రశ్నించడం ఎంతవరకు సమంజసమో మా సోదరుడే తెలుసుకోవాల్సిన అవసరమున్నది. ధన్యవాదాలు.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను శ్రీహరన్నకు మంత్రిపదవి వచ్చిన వెంటనే గవర్నరు వద్దకు ప్రమాణ స్వీకారానికి వెళ్ళిన తరువాత మొట్టమొదటి వ్యక్తి పుష్పగుచ్ఛమిచ్చి ఆలింగనం చేసుకున్న తరువాత మా అన్నకు ఎన్ని పోర్ట్‌ఫోలియోలు వస్తాయో, ఎంత పెద్ద పెద్ద పోర్ట్‌ఫోలియోలు ఇస్తారోనని చాలా ఆశపడ్డాను. అధ్యక్షా, మా బాధ అంతా కూడా మీరు చెప్పే మాటలకు, చేసే వ్యవహారాలకు పొంతన లేకుండా ఉంటుంది కాబట్టే ఈ రాష్ట్ర బీసీలు అనుమానపడుతున్నారు. అధ్యక్షా, ఎంత గొప్పగా చెప్పారంటే సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాల మా కాల పరిమితిలో లక్ష కోట్లు మీకు టంచన్‌గా ఇచ్చే బాధ్యత మాది అని అన్నారు. 22 నెలలు గడిచింది అధ్యక్షా. ఆ లెక్కన 40వేల కోట్ల రూపాయలు రావాలి. ఈ రోజు సబ్‌ప్లాన్ నిధులు 4పైసలు కూడా రాలేదు.

అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నిధులతో బీసీ కార్పోరేషన్లు కళకళలాడుతుండేవి. ఈ రోజు బీసీ కార్పోరేషన్లకు తాళాలు వేసే పరిస్థితి ఉన్నది. బీసీ కార్పోరేషన్లకు చిల్లిగవ్వ లేదు. బీసీ కార్పోరేషన్ల పరిస్థితి ఆ రకంగా కావడానికి కారకులు ఎవరు. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర బీసీలు మీకు అధికారాన్ని కట్టబెట్టారు. బీసీలు మీకు మద్ధతివ్వకపోతే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదా. ఓట్లు వేసేటప్పుడు బీసీలు కావాలి, మీకు సీట్లు రావడానికి బీసీలు కావాలి కానీ ఈ రాష్ట్ర మంత్రివర్గంలో మాకు అవకాశాలు ఉండవు. పోని మంత్రి వర్గం అయిపోయింది, దాని తరువాత కూడా ఈ రాష్ట్రంలో కార్పోరేషన్లకు ఛైర్మన్లను వేశారు. దానికి కూడా మేము పనికి రామా. పోని కార్పోరేషన్లకు ఛైర్మన్లను వేశారు తరువాత నిన్న గాక మొన్న ఆర్‌టిఐలకు కమిషన్లను వేశారు, మేము కనీసం ప్రభుత్వంలో జరిగే అన్ని వ్యవహారాలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చే ఈ కమిషన్లలో మా వాళ్ళకేమైనా పాత్ర ఉంటుందేమో అనుకున్నాము. అధ్యక్షా, ఎంత అన్యాయమంటే ఆరుగురు కమీషనర్లని అపాయింట్ చేస్తే ఈ రాష్ట్రంలో 60శాతమున్న బీసీలకు ఒక్కరికి అవకాశం రాదా అధ్యక్షా.

అధ్యక్షా, మేము డీజీపీలుగా పనికిరాము, మేము చీఫ్ సెక్రటరీలుగా పనికిరాము, మేము అన్ని శాఖల్లో ప్రధాన కార్యదర్శులుగా పనికిరాము, మేము దేనికి పనికి వస్తం అధ్యక్షా. కేవలం ఓట్లు వెయ్యడానికి మాత్రమేనా, ప్రభుత్వాలు రావడానికి మాత్రమేనా అధ్యక్షా.

శ్రీ వాకిటి శ్రీహరి:- అధ్యక్షా, చాలా సంతోషం. నా సోదరుడు నిజంగా కూడా ఏ మంచి మనస్తత్వంతో ఇదంతా చెబుతున్నాడో, ఒక్కొక్కసారి తథాస్తు దేవతలుంటారు, ఆ తథాస్తు దేవతలు ఆయనకు ఆశీర్వాదమిచ్చి..., అధ్యక్షా, ఒక బీసీ బిడ్డగా నేను చిన్న కౌన్సిలర్ స్థాయి నుండి వచ్చాను. నేను కౌన్సిలర్‌గా, సర్పంచ్‌గా, నా భార్య ఎంపీటీసీగా చేసింది, జెడ్పీటీసీగా చేశాను, నా తమ్ముడు ఉప సర్పంచ్, నా తమ్ముడి భార్య కూడా మక్తల్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్. ఈ లోకల్ బాడీ వ్యవస్థ, విద్య, ఉద్యోగ అవకాశాల్లో ..., అధ్యక్షా, మనస్సులో ఉన్నటువంటి అవకాశాలు, మనలోని భావన చెప్పే ఒక ప్లాట్‌ఫామ్ ఇన్ని సంవత్సరాలకు దొరికింది. ఇటువంటి ఇబ్బందులు బీసీ బిడ్డలు పడవద్దనే ఉద్దేశంతోనే, రాబోయే రోజుల్లో కేవలం స్థానిక సంస్థల్లో కాకుండా అంచెలంచెలుగా ఎదిగి చట్ట సభల్లో కూడా బీసీ బిడ్డలొచ్చి తమ హక్కులు అన్ని విషయాల్లో తీసుకుందామనే ప్రయత్నం జరగాలి. అప్పుడు మాత్రమే బీసీ బిడ్డల భవిష్యత్తు బాగుంటుంది, మన రాబోయే తరాలకు కూడా మంచి ఫ్లాట్‌ఫామ్ ఇచ్చిన వాళ్ళమవ్వుతామనే ఉద్దేశంతోనే, ఆ సంకల్పంతోనే మా నాయకుడు చెప్పిన మాట

اس ملک میں جن کی جتنی آبادی ہے، ان کو اتنی حصہ داری ملنی چاہئے

అనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయానికి ఈ చర్చలు కాదు కదా కావాల్సింది. ముందు మనం చట్ట సభల్లోకి రావాలి,

స్థానిక సంస్థల్లో మనం 42 శాతం తీసుకోవాలి, దానికి సంబంధించి ఇంకా బలోపేతం కావడానికి ఏ నిర్ణయాలు తీసుకోవాలి, ఒక్కసారి మనం బయటపడిన తరువాత ఖచ్చితంగా రాబోయే రోజుల్లో అన్ని విషయాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్ తీసుకోవడానికి అవకాశాలు వస్తాయి. మనం స్థానిక సంస్థల్లో బలపడాలి. ఏ బిడ్డగెలిచినా బీసీ బిడ్డనే కాబట్టి, ఏ బిడ్డ గెలిచినా బీసీ బిడ్డనే గెలుస్తుందనే ఆలోచనతో ముందుకు వచ్చినప్పుడు మాత్రమే, దీన్ని బలపరిచినప్పుడు మాత్రమే మన షెడ్యూల్-9లో, ఆనాడు కూడా జయలలిత గారు పోయి అడిగినప్పుడు..., ఈ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్సే, ఆ 69 శాతం రిజర్వేషన్ యాక్సెప్ట్ చేసింది కూడా ఆ రోజు పి.వి నర్సింహారావు గారే..., కాంగ్రెస్ ఉన్నప్పుడే చేసింది. మేము ఇప్పడు అక్కడ ఉన్న వాళ్ళని మా గంగుల కమలాకర్ అన్న గారిని కోరుతున్నాను. మా చెల్లెళ్ళను కోరుతున్నాను. అక్కడ ఇక్కడ మధ్యలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంది. వాళ్ళు చేయాల్సిన పనిని వాళ్ళు చేయకుండా, అపాయింట్‌మెంట్ ఇప్పియ్యకుండా, అడిగితే కూడా ఇవ్వకుండా ఈ షెడ్యూల్‌లో పెట్టె అవకాశాన్ని దూరం చేసే ప్రయత్నం చేసుకుంటూ నా సోదరుడు మాట్లాడుతున్నాడు. సోదరా, మనం మనం ఇంతకు ముందు మాట్లాడదామంటే ప్రశాంతంగానే పోదామని అనుకున్నాము. మా గంగుల కమలాకర్ అన్నని కోరుతున్నాను, ఒక మాజీ మంత్రి, బీసీ మంత్రి పెట్టుకొని ఈ విధంగా అనడం వల్ల చులకన అయితాము అధ్యక్షా. సభలో కానీ, సభ వెలుపల గానీ మనల్ని మనం అనుకునే ఏదో సామెత 'కులానికి కులం వైరం, నీసుకి నాసు వైరం' అన్నట్లుగా మనం ఆ విధంగా పోకుండా ఖచ్చితంగా ఎంతవరకు ఉన్నా కూడా ఈ 42శాతం రిజర్వేషన్‌ను మనం లోకల్ బాడీస్‌లో, తరవాత తరవాత అన్నింట్లో ముందుకుపోయే విధంగా ఒక బలమైన ప్రయత్నం చేసి మంచి మనస్సుతో సహకరించవల్సిందిగా మా పాయల్ శంకరన్ను, లేదా మా గంగుల కమలాకర్ అన్నను మిగతా బీసీ నాయకులందరిని కోరుతున్నాను.

ఈ చట్ట సభల్లోకి రావడం చాలా కష్టం అధ్యక్షా. ఆ అనుభవంతో చెబుతున్నాను. ఒక బీసీ బిడ్డ ఈ చట్ట సభల్లోకి రావడానికి మళ్ళీ ఒక జన్మ ఎత్తినంత ఇబ్బంది పడవలసి వస్తుంది. రాబోయే తరాల వారికైనా మనం ఒక ఫ్లాట్ ఫామ్ ఇచ్చినవాళ్ళం కావాల్సిందిగా మీ అందరిని రిక్వెస్ట్ చేస్తున్నాను. సభను చర్చలకు ముందుకు పోనివ్వకుండా మనం ఈ బిల్లుకి సంపూర్ణంగా మద్ధతు తెలిపే విధంగా ముందుకు రావాలని రెండు చేతులు జోడించి వినమ్రంగా నమస్కరించి ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి పాయల్ శంకర్ గారు. బిల్లుకు సంబంధించి మాట్లాడి కంక్లూడ్ చేయండి.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా కేవలం ఒక రాజకీయ పార్టీని నిందించాలనో లేదా రాజకీయ వ్యవహారాలు నా నోటి నుంచి నేను మాట్లాడడం లేదు. సామాజిక మార్పు అనేది రావాలని మీరు బలంగా కోరుకుంటున్నామని చెబుతున్నారు కాబట్టి ఈ రాష్ట్రంలో మీ చేతిలో ఉన్న అధికారాన్ని అందరికీ పంచండి, జరుగుతున్నటువంటి అన్యాయాన్ని మాత్రమే ఈ సభ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

అధ్యక్షా, పెద్దలు మంత్రి గారు ఒక మాట మాట్లాడారు. అంతకు ముందు గంగుల కమలాకర్ గారు కూడా ఈ దేశంలో ఏఏ రాష్ట్రాల్లో ఏ రకమైనటువంటి పరిస్థితులు సంభవించాయి, ఏ రాష్ట్రంలో ఏ హైకోర్టు ఏమి చెప్పింది, చివరికి షెడ్యూల్-9లో చేర్చిన అంశం మీద కూడా సుప్రీం కోర్టులో ఏమి చర్చ జరిగింది వంటి విషయాలన్నింటి మీద మాట్లాడాలి. అధ్యక్షా, చట్టాలు చేసే ముందు న్యాయస్థానాల వైపు కూడా ఒక్కసారి చూడాల్సిన అవసరముంది. న్యాయస్థానాలకు కూడా చేసినటువంటి చట్టం మీద ఎక్కడా కూడా ఏ రకమైన కామెంట్ చేసే పరిస్థితి కానీ మిగతా ఇబ్బందులు సృష్టించడానికి అవకాశాలు లేకుండా జాగ్రత్తగా చట్టాలు చేయాల్సిన అవసరం మన మీద ఉంది.

గంగుల కమలాకర్‌గారు కోరుకున్నట్లు ఇది 42శాతం చట్టం కావాలి, అమలు కావాలి, ఆ భగవంతుడి దయతోని

ఎవరూ కూడా కోర్టుకు పోవద్దు, ఎక్కడా ఎటువంటి ఆటంకాలు కలుగకుండా బీసీలకు లబ్ధి జరగాలి. చివరికి, పార్లమెంట్‌లో షెడ్యూల్–9లో జోడించిన అంశం మీద కూడా సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పింది. మీరు షెడ్యూల్–9 చేర్చినంత మాత్రాన మాకు సమీక్షించే అధికారం లేదు అని అనుకోవద్దు, దాన్ని కూడా మేము సమీక్షిస్తామని గౌరవ సుప్రీం కోర్టు చెప్పింది. అధ్యక్షా, ఈ విషయం అయితే మంచిగా జరగాలని కోరుకుంటున్నాము. కానీ ప్రభుత్వం బాధ్యత కాదా. మీరిచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ మీద మీరు కట్టుబడి లేరా. ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్లు ఇస్తామన్నది రెండు....,

10.20 మ. శ్రీ డి. శ్రీధర్ బాబు:- గౌరవ సభ్యులు పూర్తిస్థాయిలో బిల్లుకు సంబంధించిన అంశంలోనే మాట్లాడితే బాగుంటుందని గౌరవ సభ్యులను కోరుతున్నాను. వారు మొత్తం షార్ట్ డిస్కషన్ చర్చలా చేపడుతున్నారు. నేను మళ్లీ ఒకసారి వారిని కోరుతున్నాను. మీ పార్టీకి సంబంధించి మీ వైఖరి ఏంటి? మీ పార్టీ రాష్ట్రంలో ఉంది, కేంద్రంలో కూడా ఉంది. మన పరిధిలో ఉన్న ప్రధానమైన అంశం, గంగుల కమలాకర్‌గారు కోరిందేమిటంటే... షెడ్యూల్డ్ 9లో సవరణ తీసుకువచ్చి పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టుకు సంబంధించిన కొన్ని అంశాలున్నాయి. అవి చేయాల్సింది ఎవరు? కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ చేయాలి. మా నాయకుడు ఏమని చెప్పారు ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా కేంద్రంలో మా పార్టీ అధికారంలోకి వచ్చిన వెను వెంటనే ఆ రోజు రాజ్యాంగాన్ని సవరణ చేసి చట్టాన్ని తీసుకువస్తామని చెప్పారు. ఆ విషయాన్ని వారి నాయకుడు తీసుకువస్తారని ధైర్యంతో చెప్పమని చెప్పండి. ప్రధానమంత్రిగా ఉన్నారు, అపాయింట్‌మెంట్ ఇచ్చి ఈ విధంగా ఇవ్వమని చెప్పండి. వారు గొప్ప భాషన చెబుతున్నారు. ఈ రోజుకు కూడా చెబుతున్నావు, అసలు కావాల్సింది బడ్జెటుకు సంబంధించిన అంశం మాట్లాడుతున్నారు. తప్పకుండా అవన్నీ సవరిస్తాము. ఇంతకుముందే మా సహచర మంత్రిగారు చెప్పారు. జిస్కా ఇత్నా ఆబాదీ, ఉన్కా ఉత్నా హిస్తేదారీ అని చెప్పి ఆ క్రమంలోనే ఈ రాష్ట్రం ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకొని ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసుకొని జనాభా సంఖ్యను తెచ్చుకొని రాజకీయ, విద్య, ఉపాధి సామాజిక పరిస్థితులను బట్టి ఈ రోజు బడ్జెట్ కేటాయింపులు రాబోయే రోజుల్లో జరుగుతాయని ముందుకు పోతున్నాయి. ఈ రోజు చర్చ పెట్టండి, తరువాత షార్ట్ డిస్కషన్ పెడదాము. ఆ విషయాలన్నింటిని ప్రస్తావనకు తీసుకురావడం కాదు, ఈ రోజు బిల్లును మీరు సమర్థిస్తున్నారా? లేరా? స్పష్టంగా బిల్లుకు మేము సమర్థిస్తలేమని చెప్పండి, అంతటితో అయిపోతుంది. మీరు మేము బిల్లును సమర్థిస్తలేమని చెప్పడంలేదు, సమర్థిస్తున్నామని చెప్పడం లేదు. ఎట్టి పరిస్థితుల్లో దీన్ని ఆపివేయాలని ఉద్దేశమే కనిపిస్తోంది. సభ్యులు పాయల్ శంకర్‌గారికి అన్ని విషయాలు తెలుసు, దాన్ని రౌండ్‌గా తిప్పుతూ ఉన్నారు. ఈ రోజు వారి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. చేయాల్సిన బాధ్యత మా కంటే వారిపై ఎక్కువ ఉంది. ఈ రోజు మాకున్న పరిధిలో నూటికి నూరు శాతం శాచ్యురేట్ చేసి ముందుకు వెళుతున్నాము. ఆ విషయాన్ని పక్కన పెట్టండి, వారు చేయాల్సిన పనిని కూడా మా పైన నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన రాష్ట్రానికి కేంద్రం చేయాల్సిన అనేక అంశాలను రాష్ట్ర ప్రభుత్వంపైన నెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. సభ్యులు శంకర్‌గారికి అన్నీ తెలుసు, దయచేసి బిల్లుకు సంబంధించి మాట్లాడండి. నేను స్పీకర్‌గారిని కూడా కోరుతున్నాను. షాట్ డిస్కషన్‌లా కాకుండ ఈ రోజు బిల్లుకు సంబంధించిన అంశాలను గౌరవ సభ్యులు ఏక వచనంతో, ఏక కాలంలో ఏక వాక్యంతో మేమందరం బలపరుస్తున్న బిల్లు అధ్యక్షా, దానిపై చర్చ జరుగుతుంటే దాన్ని ఆపివేయాలని ప్రయత్నం చేయకుండా ఆబిల్లు ముందుకు వెళ్లాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- నేను గౌరవ సభాపతి గారిని కూడా కోరాను. మూడ్ ఆఫ్ ది హౌస్ కూడా చాలా ఎఫెక్ట్ ఉంటుంది కాబట్టి దానికి సంబంధించి మిగతా అన్ని అంశాలను చర్చ చేయడానికి అవకాశం ఉంటుంది.

ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే అధికారం ఉంటుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై ప్రశ్నించే హక్కు ఉంది. వాటన్నింటికి ప్రత్యేకంగా సమయం ఇవ్వండి, ఇది ఒక చారిత్మాకమైన ఒక అడుగు ముందుకు పడుతోంది. కొన్ని ఇబ్బందులు ఉంటే వాటిని ఏ విధంగా తొలగిస్తామో సలహాలు ఇచ్చి ఏ విధంగా ముందుకు వెళదామో చెప్పాలని కోరుతున్నాము. అందులో ఏమి రాజకీయాలు లేవు, మేము మంత్రిగా ఉన్నప్పుడు మీరు వచ్చి సలహాలు ఇవ్వవచ్చు, మీరు మంత్రిగా ఉన్నప్పుడు మేము వచ్చి ఏం చేద్దామో ఆలోచన చేయాలి తప్ప ఇందులో ఎటువంటి భేషజాలకు పోయి ఇంకా ఏదో మాట్లాడకూడదు. జనరల్‌గా నేను శంకర్ గారిని ప్రొవోక్ చేయాలని అనడంలేదు. ముఖ్యమంత్రి అభ్యర్థి చెప్పారు, శాసన సభాపక్ష పదవి ఇవ్వలేకపోయారు. బీసీ అధ్యక్షుడు వేరే వాళ్లు అయ్యారు. ఈ రోజు రాష్ట్రమంతా ఇంత పెద్ద ఎత్తున దేశ మొత్తం మీద నడుస్తుంది. అయిదు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వాల్సి వస్తే ఆ అయిదు కూడా వివిధ వర్గాలను ఇవ్వాల్సి వచ్చింది. మంత్రివర్గ విస్తరణ చేసే టప్పుడు సామాజికవర్గాలకు ఇస్తే అధ్యక్షుడిని మాత్రం వాళ్లు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తిని నియమించారు. ఇవన్నీ ఇంటర్నల్. నేను మరొక్కసారి తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. దయచేసి మూడ్ ఆఫ్ ది హౌస్‌గా ఈ సభలో ప్రవేశ పెట్టిన తీర్మాణం... మీరు హింట్ ఇస్తున్నట్లు అవుతుంది, ఎవరికో హిడెన్ ఎజండా లీక్ అవుతుంది, ఎవరికో హిడెన్ ఎజండా లీక్ అవుతున్నట్లుంది. ఆహా.. సభలో ఈ చర్చ జరగడం వల్ల పొరబాటు ఉందని మైండ్‌లో ఆలోచన వచ్చే విధంగా చర్చ జరుగుతుంది. దాంట్లో ఏమైనా లీకేజీలు ఉంటే మాకు ఇంటర్నల్‌గా నా దగ్గరికి లేదా శాసన వ్యవహారాల మంత్రిగారి దగ్గరికో, ముఖ్యమంత్రిగారి దగ్గరికో, ఉప ముఖ్యమంత్రిగారి దగ్గరికో వెళ్లాలి. ఎందుకు చెబుతున్నానంటే ఇంత రాద్ధాంతం చేయకండి. సిపిఐ సభ్యులను, ఎంఐఎం సభ్యులను, బీజేపీ సభ్యులను, బీఆర్ఎస్ సభ్యులను కోరుతున్నాను. ఒక మార్పు జరుగుతున్నప్పుడు కొంత ఇబ్బందులు ఎదురవుతాయి. సీతాకోక చిలుక బయటకు వస్తున్నప్పుడు చాలా ఇబ్బంది పడుతుంది. ఊరకే తీసేస్తే రాదు, దయచేసి ఇందుకు సంబంధించి కష్టపడి జరగుతున్న ప్రక్రియ. చాలా చట్ట బద్ధంగా జరుగుతుంది. నేను స్వయంగా పర్యవేక్షిస్తున్నాను. జీఓ.46 కావచ్చు, జీఓ.49 కావచ్చు అన్ని జీవోలకు సంబంధించి అన్ని రకాలుగా న్యాయపరమైనటువంటి సలహాల కోసం అడ్వకేట్ జనరల్‌ను కేబినేట్‌లో కూర్చొని చర్చ చేస్తున్నాము తప్ప ఎక్కడా కూడా డీవియేషన్ లేదు. ఇంతకంటే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ఏమైనా మార్గం ఉందని చెబితే గౌరవ మంత్రిగారికి చెప్పండి మేము దాని ప్రకారం వెళతాము. 42 శాతం రిజర్వేషన్‌తో మేము ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనతో మా ప్రభుత్వం ఉంది. దానికి సంబంధించి ఏకాభిప్రాయంతో సభలో తీర్మానం జరగాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- పాయల్ శంకర్‌గారు ప్లీజ్ కంక్లూడ్ చేయండి.

శ్రీ పాయల్ శంకర్:- నేను కేవలం మూడు నిమిషాలు మాత్రమే మాట్లాడాను, నేను మొదలుపెట్టగానే ఇంటరప్షన్ అయింది. దయచేసి మాకు పూర్తిగా మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు 42 శాతం రిజర్వేషన్‌కు మద్ధతిస్తలేమని బీజేపీ పార్టీ మాట వరుసకు కూడా చెప్పలేదు. న్యాయవాద వృత్తిలో ఉన్న ఒక వ్యక్తి, సంపూర్ణంగా అవగాహన ఉన్న వ్యక్తి, సుప్రీంకోర్టు జరిగిన విషయాన్ని ఈ దేశంలో ఉన్న మిగతా వివిధ రాష్ట్రాలలో జరిగిన విషయాలను మాత్రమే పత్రికా మిత్రులతో పంచున్న విషయాన్ని మంత్రిగారు చెప్పారు. ఈ శాసనసభలో మీరు పెట్టిన బిల్లుకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్ధతు ప్రకటించింది. శాసన వ్యవహారాల మంత్రిగారు ఒక మాట మాట్లాడారు, కేంద్రంలో మీ ప్రభుత్వం అధికారంలో ఉంది, చేయాల్సిన బాధ్యత మీదే కదా అని మంత్రిగారు మాట్లాడారు. అధ్యక్షా, ఈ రాష్ట్ర శాసన సభలో 42 శాతం రిజర్వేషన్ మీద జరుగుతున్న చర్చ... ఇటీవల పార్లమెంటు సమావేశాలు జరిగాయి. పార్లమెంటులో దీనిమీద ఎప్పుడైనా చర్చ జరిగినా, అక్కడ భారతీయ జనతా పార్టీ వేరే విధంగా మాట్లాడినా మీరేమైనా మాట్లాడినా దానికి

ఒక అర్థం ఉంటుంది. మేము ఇక్కడ సంపూర్ణంగా మద్ధతు ప్రకటించి అన్ని రకాలుగా బీసీలకు కావాల్సిన రిజర్వేషన్ల మీద ప్రభుత్వానికి స్పష్టంగా సూచనలు సలహాలు ఇస్తే మా మీద నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో కూడా శాసన సభలో చెప్పాము, మీరు ఈ రోజు బిల్లును ప్రవేశ పెడుతూ రాబోయే రోజులలో ఏ ఏ కార్యక్రమాలు చేస్తారో మేము అదే రోజు చెప్పాము. మేము చెప్పినట్లుగానే ప్రభుత్వం చేస్తోంది.

10.30 ఉ. మేము చెప్పినట్లుగానే వీళ్లు చేస్తున్నారు. నెపం వేసి ఢిల్లీలో ధర్నాకు వెళ్తారని మేము చెప్పాం. అదే రకంగా అక్కడికి వెళ్లి ధర్నా చేశారు. అధ్యక్షా, ధర్నాలతోనే చట్టాలు అయిపోతాయా? ధర్నాలతోనే మార్పులు అయిపోతాయా? వీళ్ల ఆలోచన ఏంటిదీ. మేము చేయలేనటువంటి పరిస్థితులల్లో ఈ నెపం మిగతా రాజకీయ పార్టీల మీద పెట్టి తప్పించుకోవాలని. కానీ, అధ్యక్షా, బిసిలు ఆమాత్రం తెలివిలేక లేరు అధ్యక్షా. ఏ వ్యక్తి ఏమి చేస్తున్నడో, ఏ వ్యక్తి ఏ అవసరం కొరకు ఏ మాట మాట్లాడుతున్నాడో ప్రతి విషయాన్ని బిసి సంఘాలంతా క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. అధ్యక్షా, నేను మాట్లాడితే, ఎల్ఏ మంత్రి గారు ఒక మాట ఏమన్నరు. ఇది బీసి సామాజిక వర్గానికి సంబంధించిన భవిష్యత్తు అధ్యక్షా. మీ చేతిలో ఉన్నటువంటి అధికారాన్ని ఎందుకిస్తలేరు. ఇది ఇవ్వడానికి మీకు ఏ షెడ్యూలు అడ్డమొస్తున్నది. ఇది ఇవ్వడానికి మీకు ఏ సుప్రీంకోర్టు జడ్జిమెంట్లు మీకు అడ్డమొస్తున్నాయి? మీ దగ్గరున్నటువంటి అధికారాన్ని మీరు పంచిపెడితే బిసిలు మిమ్మల్ని నమ్మేటువంటి అవకాశం ఉంటది. కానీ, మీ దగ్గరున్నటువంటి 99 అవకాశాల్ని మీ గుప్పెట్లో పెట్టుకొని, కేవలం ఒక్క అంశంమీద చర్చ చేసి, రాజకీయ ప్రయోజనం పొందాలనుకుంటే మీరు చాలా పొరపడుతున్నారు. అధ్యక్షా, మేము స్పష్టంగా ఒక విషయం అడిగాము. మీరు కామారెడ్డి డిక్లరేషన్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అన్నరు. బిల్లు పెట్టినటువంటి దాంట్లో పేజి నెంబర్ 26లో ముస్లింల ఆర్థిక స్థితిగతుల మీద అధ్యయనం చేసి 2016లో రాష్ట్రపతికి పంపినటువంటి మిగతా విషయాలన్నింటినీ దాంట్లో జోడించారు. మేము ఆరోజు అడిగినం. 42శాతం కేవలం బీసిలకు మాత్రమే ఇస్తరా? మిగతా వర్గాలను దీంట్లో చొప్పిస్తరా అని మేము అడిగినం. సభా నాయకుడి నుండి సమాధానం వస్తదేమోనని మేము ఆశించాము. లేదా సంబంధిత మంత్రి సమాధానం ఇస్తడేమోనని ఆశించాము. పది శాతం మీరు మిగతా వర్గాలకు కట్టబెడతామని ఏదైతే ఆశిస్తున్నారో, 42శాతం పూర్తిగా బీసిలకే ఇస్తరా? లేదా దాంట్లోనే పది శాతం మిగతా వర్గాలకు కట్టబెడతారా అని అంటే, ప్రభుత్వం నుండి ఇప్పటివరకు సమాధానం రాదు.

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత బీసిల పరిస్థితి రోజురోజుకు(మైక్ కట్ అయింది)

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు) :- అధ్యక్షా, 42శాతం బిసిలకు మాత్రమే ఇవ్వబడుతది. మత పరమైన రిజర్వేషన్ల ప్రస్తావన గానీ, ఎక్కడ కూడా అటువంటి ఆలోచన, వ్యవస్థ లేదు. మళ్లొక్కసారి గౌరవ సభ్యుడి అనుమానాన్ని నివృత్తి చేస్తూ, 42శాతం బలహీన వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్లు మాత్రమే ఉంటాయనే మాట మరొక్కసారి సభముందు మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పాయల్ శంకర్ :- అధ్యక్షా, సభ్యులడిగినటువంటి ప్రశ్నలకు, మాకున్నటువంటి అనుమానాల్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత, కొంత చెప్పేటువంటి ప్రయత్నం చేస్తున్నారు. మీరు 2025వ సంవత్సరం మూడవ శాసనసభ సమావేశాల్లో పేజి నెంబర్ 26లో స్పష్టంగా ముస్లింల ఆర్థిక స్థితిగతుల మీద అధ్యయనం చేసినం, నాలుగు శాతం నుండి ఆరు శాతం పెంచడానికి ప్రతిపాదనలు 2016లో గత ప్రభుత్వం పంపింది అనే విషయాన్ని మీరు స్పష్టంగా దాంట్లో పెట్టిండ్రు. మేము ఏమడుగుతున్నమూ అంటే, ఆ విషయాన్ని 42శాతానికి, 42శాతం కేవలం బిసిలకు మాత్రమే ఇస్తున్నమని ప్రభుత్వం ఎందుకు ప్రకటన చేస్తలేదు? అదనంగా ముస్లింల స్థితిగతులను అధ్యయనం చేసినటువంటి మేము, అదనంగా ఆరు శాతం ఈ ప్రతిపాదనలు పంపినమూ.....(ఈ సందర్భంలో మైక్ కట్ అయింది)

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్) :- అధ్యక్షా, ఇంతకుముందే మా ఎల్పీ మినిస్టర్ గారు కూడా చెప్పడం జరిగింది. ఇది షార్ట్ డిస్కషన్ కాదు. ఈరోజు బలహీన వర్గాలకు సంబంధించినటువంటి 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సంబంధించినటువంటి బిల్లు సవరణకు సంబంధించినటువంటి అంశంలో మేము మద్దతు తెలియజేస్తున్నాము, లేదు అనే అంశంపై మాట్లాడితే బాగుంటుందీ అనేటువంటిది నా సూచన కూడా. ఇప్పటివరకు వారు మాట్లాడుతున్నటువంటి సందర్భాన్ని నేను బీసి బిడ్డగా బీసి సవూజ పక్షాన సూటిగా అడుగుతున్నాను అధ్యక్షా. ఈరోజు ఈ తెలంగాణ ఇదే శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతోటి, కెబినెట్‌లో కూడా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చెప్పి నిర్ణయం తీసుకున్న తదుపరి, బీసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు బిల్లు ప్రవేశపెట్టడం, చట్టం తయారు చేసుకోవడం. రాజకీయ, విద్య, ఉద్యోగాలకు సంబంధించి షెడ్యూల్ 9లో చేర్చాలని చెప్పి మనం పంపినటువంటిది ఈ తెలంగాణ శాసనసభలో సై అంటూ మీరు కేంద్ర ప్రభుత్వంలో ఎందుకు నై అంటున్నారు దానికి సమాధానం చెప్పాలని సూటిగా ఇదివరకు పలుసార్లు అడిగినం అధ్యక్షా.

ఇప్పుడే మా గౌరవ ముఖ్యమంత్రి గారు ఐదుసార్లు లేఖలు వ్రాసినం, ప్రధానమంత్రి గారి అపాయింట్‌మెంట్ లేకపోవడం వలన వేమము అఖిలపక్షాన్ని తీసుకువెళ్లలేకపోయామనే మాట చెప్పడం జరిగింది. ఈ సభ ద్వారా ఇక్కడేమో, తెలుగు మాట్లాడే వారి ముందరేమో మేం బీసిలకు అనుకూలమని చెబుతున్నరు. హిందీ రాష్ట్రాలకు వెళ్లి నరేంద్రమోడీ దగ్గర మాత్రం ఈ విషయం మాట్లాడటానికి నోరు మెదపడం లేదు ఎందుకూ అని మీద్వారా నేను అడుగుతున్నాను అధ్యక్షా. ఈరోజు నేను మా బీసి సమాజం పక్షాన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి గారికి, మంత్రి వర్గానికి కెబినెట్‌లో కూడా బీసిలకు 42శాతం నిర్ణయించినందుకు, మా బీసి సంక్షేమ శాఖ మంత్రితోపాటు అందరికీ, మా బీసి సమాజం పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇప్పటికైనా మేము 42శాతం రిజర్వేషన్‌తోనే ముందుకు పోతామని చెప్పని కట్టుబడి ఉన్నామని చెప్పడానికోసం చెబుతున్నాను. 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడం కోసం కారణం కూడా చెప్పాం కదా అధ్యక్షా. యాభైశాతం క్యాప్‌ను ఎత్తివేసేటువంటి ప్రయత్నం చేస్తూ ముందుకు పోవాలని చెప్పి చేసే ప్రయత్నం సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. జంతర్‌మంతర్‌లో ధర్నా చేసినప్పుడు బీసి సంఘాలు మమ్మల్ని ఆహ్వానించాయి, బీఆర్ఎస్, బిజిపి వాళ్లను కూడా ఆహ్వానించాయి. వాళ్లు ఎందుకు రాలేదు అధ్యక్షా. మా బీసిల మీద ప్రేమ లేదు. ఆర్డినెన్స్‌ను మంత్రివర్గం కెబినెట్‌లో, ఆ తదుపరి అసెంబ్లీలో సవరణ చేయడానికై బిల్లు తీసుకువచ్చిన దానికి మీరు మద్దతు ఇస్తున్నారా? లేదా చెప్పాలి. బీసి బిడ్డల నోటికాడికి వచ్చిన బుక్కను ఎత్తగొట్టకండీ అంటున్నాను నేను. నేను కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనం పాజిటీవ్ ధృక్పథంతో పోదాం. ఇప్పుడే నెగెటీవ్ ఆలోచన చేయడం ఎందుకు? నెగెటీవ్ గురించి ఎందుకు ఆలోచన చేయడం, పాజిటీవ్ ధృక్పథంతో పోదాం. బీసి సమాజానికిమేలు అయ్యేటువంటి 42శాతం రిజర్వేషన్‌తోని ఎన్నికలు జరిపించాలనే ఆలోచనతో ముందుకు పోవాలి తప్ప, ఇప్పుడే నెగెటీవ్ వద్దు. రాజకీయ పరంగా ఇది మన హక్కు అధ్యక్షా. ఈరోజు బలహీన వర్గాలకు సంబంధించినటువంటి 42శాతం హక్కుగా తెలంగాణ శాసనసభ అవకాశం కల్పిస్తే దీనికి మద్దతు ఇవ్వాల్సింది పోయి, ఎందుకు మీరు కేంద్ర ప్రభుత్వంలో నై అంటున్నారో దానికి సమాధానం చెప్పి ఈరోజు బిల్లుకు మద్దతు ఇస్తున్నారో, లేదో చెప్పాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇప్పుడు ఈ సందర్భం.... గంగుల కమలాకర్ గారు మాట్లాడినప్పుడు మా బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ 42 శాతం రిజర్వేషన్‌కు ఉందని. కానీ, కులగణన జరిగినప్పుడు కెసిఆర్ గారు, కెటిఆర్ గారు వాళ్లు పాల్గొన్నరా అధ్యక్షా? ఆరోజు

కూడా మేము అన్నం కదా. ఈరోజు కపట ప్రేమ వద్దని అంటున్నాము మామీద. ఈరోజు బీసిల మీద కపట ప్రేమ చూపించకండి. సవతి తల్లి ప్రేమ చూపించకండి. ఈరోజు మా రాహుల్‌గాంధీ గారు భారత్ జోడో యాత్రలో భాగంగా ఎవరి ఇస్సా ఎంతో తేలాలని చెప్పి, వారికంతా సమ న్యాయం జరగాలని చెప్పి ఆలోచనతోని ముందుకు పోతున్నటువంటి. స్వతహాగా రేవంత్‌రెడ్డి గారు బీసి బిడ్డ కాకున్నప్పటికీ, ఈరోజు ముందుకు వచ్చి ఈ కార్యక్రమం తీసుకువస్తే బీసి బిడ్డను ముఖ్యమంత్రి చేయమని అంటరు. ప్రతిపక్ష నాయకుడిగా మీరే ఉంటరు. ఇక్కడ రాష్ట్ర అధ్యక్షుడిగా మీరే ఉంటరు. సామాజిక న్యాయం ఏదీ అధ్యక్షా. మా పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారు ఉన్నరు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్ గారు ఉన్నారు. ఈరోజు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అధ్యక్షా. మేము ఈరోజు బీసిలకు సంబంధించి సమ న్యాయం చేసేందుకు చేసే ప్రయత్నంలో మీవంతు సహకారాన్ని అందించి ఈ ఎన్నికల్లో 42శాతం ద్వారా ఈరోజు బీసి బిడ్డలే అయితరు అధ్యక్షా ఏ పార్టీ గెలిచినా. బీసి బిడ్డలకు అవకాశం ఇస్తే, రేపు వారు భవిష్యత్తులో వారు చట్ట సభల్లోకి రావడానికి చక్కటి అవకాశం, మార్గం సుగమం అవుతుందని చెప్పేటువంటి ఆలోచనతో సహకారం చేయాలి తప్ప. ఈరోజు రాజకీయాలు మాట్లాడుతూ..... ఈరోజు కామారెడ్డి డిక్లరేషన్ విషయంలో తప్పనిసరి మేము ముందడుగు వేస్తం అధ్యక్షా. కాకినాడలోని ఒక ఓటు రెండు రాష్ట్రాలు మీరు ఇవ్వలేదు. ఈరోజు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మేము ముందుకు పోతున్నాము. గత ప్రభుత్వం పదేండ్లల్లో లక్ష కోట్లు బీసిలకు పెట్టిందని అన్నది. చారానా కూడా ఖర్చు పెట్టలేదు అధ్యక్షా. బీసి బంధు అన్నరు, బీసి బంధు కూడా ఇవ్వలేదు. ఒబిసి మినిస్టర్‌ను పెడతామని, ఒబిసికి సంబంధించిన కార్పొరేట్ చేసి అణాపైసా ఇవ్వలేదు అధ్యక్షా. ఈవిధమైన రాజకీయాలు మాట్లాడటానికి అవకాశం మా దగ్గర కూడా చిట్టా ఉంటుంది. రాజకీయ కోణంలో మాట్లాడటం కోసం మా దగ్గర కూడా పాయింట్స్ ఉన్నాయి.

ఇప్పుడు ఆ అంశంలోకి పోకుండా ఈరోజు 2018 చట్ట సవరణ బిల్లు ఏదైతే, 2019 మున్సిపల్‌కు సంబంధించినటువంటి చట్ట సవరణ బిల్లుకు సంబంధించి మేము అనుకూలమా, లేదా అని చెప్పి ఈ డిస్కషన్ ముగించి బీసి బిడ్డలకు న్యాయం చేసే విధంగా కేంద్రంలో మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి, సహకారం అందించాలని చెప్పి ఈ సందర్భంగా బీసి సమాజ పక్షాన నేను కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నా సమయమంతా. ఎందుకంటే, నేను మొదటిసారి వచ్చినటువంటి కొత్త శాసన సభ్యుడిని మధ్యమధ్యన నాకు ఆటంకం కలిగించకుంటే, నాకు ఇచ్చినటువంటి సమయాన్ని పూర్తి చేసుకుంటాను. అధ్యక్షా, మేము ఎంత అల్ప సంతోషులం అంటే, మాకు ఎవరైనా ఒక మాట ఇచ్చారంటే అయిపోయింది, అమలైపోయింది అన్నట్టు మేము ఆరకంగా ఆలోచిస్తాము. ఈ శాసనసభలో మొట్టమొదటి రోజు కూడా ఈ 42శాతం మీద చర్చ జరిగినప్పుడు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ బీసిలంతా కూడా పండుగ చేసుకోండి, మిఠాయిలు లేకుంటే మేము మిఠాయిలు పంపిస్తాము, ఇంత గొప్ప అవకాశం వచ్చింది మీకు ఏమి కావాలని అంటే, మావోళ్లు ఊళ్లళ్లా డప్పులు పెట్టి, భాజాలు పెట్టి, మిఠాయిలు పంచుకొని, పటాకులు కొనుక్కొని మాకేదో కుర్చీలు వచ్చినట్టు, కుర్చీలల్లో కూర్చునట్టు, జిల్లా పరిషత్తుకు ఛైర్మన్‌లుగా అయిపోయినట్టు, మున్సిపల్ ఛైర్మన్‌లు అయిపోయినట్టు... ఆ రకమైనటువంటి ఒక వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం చేశారు.

అధ్యక్షా, నేను ఒక విషయం అడుగుతాను. మా ఆది శీనన్న అంటే నాకు చాలా గౌరవం అధ్యక్షా. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి వచ్చినటువంటి మా ఆది శీనన్నకు ముఖ్యమంత్రి స్థాయిలో ఉండేటువంటి గుణాలు ఉన్నాయి. కానీ, మా పరిస్థితి ఈరోజు ఏమైందీ అధ్యక్షా? ముఖ్యమంత్రిగా ఉండి ఈ రాష్ట్రాన్ని నడిపించేటువంటి శక్తి ఉన్నా ఆ మంత్రివర్గంలో మాకు అవకాశం లేకుండా పోయింది.

10.40 ఉ. ఎవరికి చెప్పుకోవాలి అధ్యక్షా, ఈ బాధలు? కాంగ్రెస్ పార్టీలో ఉండి వాళ్ళు చెప్పుకోలేరేమో! కనీసం దూరం నుండి చూస్తున్నటువంటి మేము మీ బాధను అర్థం చేసుకోగలుగుతాము. అధ్యక్షా, ఎన్ని రోజులు? అక్కడి నుండి పరిపాలించాల్సినటువంటి మనం ఎన్ని రోజులు అధ్యక్షా వెనక బెంచిల్లో కూర్చొని మాట్లాడుడు? అక్కడ ఉండి ఈ రాష్ట్రాన్ని, అక్కడ ఉండి ఈ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించ వలసినటువంటి మనం, వెనక బెంచీల్లో ఉండి మద్దతు ఇచ్చేటువంటి విషయంలో కొంత ఆలోచించాలి. అధ్యక్షా, బీసీల పరిస్థితి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో... (మైకు కట్ చేయబడింది)

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- శంకరన్న గారంటే నాక్కూడా మంచి అభిప్రాయముంది. వ్యక్తిగత స్నేహం కూడా ఉంది. అందులో ఏ మాత్రమూ అనుమానం లేదు. నేను వేరే ఉద్దేశ్యంతో అంటలేను. నాపైన మీరు ప్రేమ చూపిస్తున్న సందర్భంలో, మా శ్రీధరన్న గారు కూడా అంటున్న సందర్భం... మీరు ముందు సీట్లో కూర్చుంటే, ప్రతిపక్ష నాయకుడిగా మీరుంటే బాగుంటుందనేది, మావైపు కూడా ఆ ఆలోచన ఉందనేది చెప్పే ప్రయత్నం చేస్తున్నాము.

నేనేమంటున్నా, ఒక్కటే, ఏదైతే మనం పటాకులు కాల్చినవెా, స్వీట్లు పంచుకున్నవెా, సంబరాలు చేసుకున్నమో..., యస్..., బీసీ సమాజం ఇక్కడ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. పేదవారికి సంబంధించిన అనేక సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకుపోతూ మనకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తుంది... అనేటువంటి సంతోషం ఉన్న మాట వాస్తవమే. కానీ, ఆ సంతోషాన్ని అవిరి చేసింది మాత్రం, కేంద్ర ప్రభుత్వం.

నేను మిమ్మల్ని అడుగుతున్నాను. నేనేమంటున్నా..., మీరన్నట్లుగా మన బీసీలందరూ కూడా తెలంగాణలో, ఈ సభలో, రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా సంతోషబడ్డ మాట వాస్తవమే, పటాకులు కాల్చుకున్న మాట వాస్తవమే, స్వీట్లు పంపిణీ చేసుకున్నమాట వాస్తవమే. రేపు మనం చట్టసభల్లోకి అడుగుపెట్టడానికి ముందడుగు స్థానికసంస్థల్లో మనమిప్పుడు వెళ్తున్నాం అనిచెప్పి సంతోషం. కానీ, ఈరోజు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం యు-టర్న్ తీసుకోవడం వల్లనే ఈ సమస్య ఉత్పన్నమైంది కాబట్టి, ఈరోజు బలహీనవర్గాలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత మీపైన ఉందనేటువంటి మాట నేను చెప్పేటువంటి ప్రయత్నం చేస్తున్నాను. షెడ్యూల్-9లో చేర్చేవిధంగా మీరు ఒత్తిడి చేసుంటే, ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదని దయచేసి మీరు గమనించాలని నేను భారతీయ జనతా పార్టీ సభ్యులు, మిత్రులు గౌరవ శంకర్‌గారికి నేను చెప్తున్నాను...

(ఆ సందర్భంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు తమ సీట్లోంచి లేచి వెనుక సీట్లో స్పీచ్ ఇస్తూ నిలబడి ఉన్న బీజేపీ సభ్యులు శ్రీ పాయల్ శంకర్ గారి చెవిలో ఏదో చెప్పడం కనిపించింది)

బీజేపీ మిత్రుడు, ఇప్పుడు ఆ అన్న వచ్చి, మీ చెవిలో చెప్తున్నాడు..., ఆ స్థానంలో మీరు కూర్చోవాలని నేను కోరుకుంటున్నాను.

(ఈ సమయంలో ప్యానెల్ స్పీకర్ శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా, నేను..., నాలుగైదు నిమిషాలయ్యింది అధ్యక్షా. మిగతా సమయమంతా కూడా మంత్రులూ, మిగతా వారే మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, అటు దిక్కు నుండి మాట్లాడుతూ, మాట్లాడుతూ, నెపం భారతీయ జనతా పార్టీ మీద, కేంద్ర ప్రభుత్వం మీద పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, బీసీ బిల్లు మీద ఈ సభలో మాత్రమే చర్చ జరిగింది. దానికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఏ వేదిక మీద భారతీయ జనతా పార్టీ వ్యతిరేకించింది? మీరు మేము వ్యతిరేకించనటువంటి అంశాలను చర్చ చేసి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటూ మీరు ఏదైతే ఆలోచన చేస్తున్నారో, దాన్ని బీసీ సమాజమంతా కూడా ఈరోజు గుర్తిస్తూ ఉంది.

అధ్యక్షా, ఈ అడ్డంకిలు తెలియవా? సుప్రీమ్ కోర్టు జడ్జ్‌మెంట్‌లు తెలియవా? మీకు. షెడ్యూల్-9 తెల్వదా?

తమిళనాడు రాష్ట్రం పడ్డటువంటి కష్టం తెల్వదా? మహారాష్ట్రలో జరిగినటువంటి విషయం తెల్వదా? కామారెడ్డి డిక్లరేషన్‌లో భవిష్యత్తులో ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదన్న విషయం మీకు తెల్వదా? మీకు అన్ని విషయాలు తెలిసీ, ఈ రాష్ట్రంలో కూడా అధికారంలోకి ఎట్లానూ రాను, మాటిస్తే మనదేం పోతున్నదన్నట్టు మీరు మాట్లాడినట్టనిపిస్తోంది. కానీ, అదృష్టం కొద్దీ అధికారంలోకి వచ్చినం. మీరు మిగతా 99 విషయాలు ఎందుకు అమలు చేయరు? దానిమీద ఎందుకు మీరు సమాధానం చెప్పరు?

మేము స్పష్టంగా చెప్పినం. ఖచ్చితంగా ఈరోజు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కావలసిందే. దానికి భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది. ఒక్కడుగు ముందుకేసి ఒక సభలో, ఏదో సభలో ముఖ్యమంత్రిగారుంటే.., మేమెందుకు... గొప్పగా ఆశపడి, తొందరగా నమ్మే సమాజ మేందంటే, బీసీ సమాజం. ఎవరైనా గానీ మాకేదైనా మాటిస్తే, చాలా గొప్పగా నమ్ముతాం. మాటిచ్చినటువంటి వ్యక్తులు మోసం చేయరు అని బలంగా నమ్మేటోళ్ళం. ఆ రకంగా నమ్మినటువంటి మాకు పూర్తిగా నిండు మోసం చేస్తున్నట్లే కనిపిస్తా ఉన్నది. నిధుల విషయంలో మీరెందుకు స్పష్టం చేయరు? మీ దగ్గర లేని అధికారం గురించి మీరు చర్చ చేస్తున్నారు కదా! మీ దగ్గరున్నటువంటి నిధుల గురించి సభలో మీరెందుకు ఈ రాష్ట్ర బీసీలకు సమాధానం చెప్పరు?

అధ్యక్షా. ఆ సభలో... ఇదంతా కూడా అమలైపోయినట్లు పేర్లు కూడా మార్చేసిన్రు అధ్యక్షా, మావాళ్ళు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి మా సోదరులు ఒక సభలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు కాదు, రేపట్నుంచి రేవంత్ గౌడ్‌గా పిలవండని మా ఒక సోదరుడు మాట్లాడిండు. అధ్యక్షా, నేనేమంటున్నా? ఆశల పల్లకీలో ఊరేగిస్తున్నారు. ఆశల పల్లకీలో ఊరేగిస్తున్నారు మనల్ని. ఆ రకంగా ఊహించుకోండి అంటున్నరు. ఇంకా మన చేతిలోకి ఏమీ రాలేదు. ఈ మాటల వల్లనే, ఈ చేష్టల వల్లనే ఇవ్వాల్సినటువంటి, అధికారంలో ఉన్నటువంటి, కుర్చీలల్లో కూర్చున్నోళ్ళు... వాళ్ళ మనసులు కరుగుత లేవు అధ్యక్షా.

అధ్యక్షా, ఈ రాష్ట్రజనాభా 54 శాతముంటే వాస్తవంగా ఈ రాష్ట్రాన్ని బహుజనులు పరిపాలించాలి. మెజారిటీ ఎవరుంటే వాళ్ళే ఈ రాష్ట్రాన్ని పరిపాలించాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాకు అవకాశం రాలేదనుకున్నాం. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 56 శాతం ఉన్నటువంటి బీసీలకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అవకాశం వస్తుందనుకున్నాం. కానీ, ఏం జరిగింది అధ్యక్షా? ఏ రాజకీయ పార్టీ అయినా... ఈరోజు శీనన్న మాట్లాడిండు, మిగతా సభ్యులు మాట్లాడిన్రు, పార్లమెంటుకు రెండు అసెంబ్లీ టికెట్లు కూడా ఇవ్వలేదన్నా కాంగ్రెస్ పార్టీ బీసీలకు. పార్లమెంటులో రెండు బీసీలకు అసెంబ్లీ టికెట్లు కూడా ఇవ్వలేదన్నా. కోటా పూర్తి చేయడానికి హైదరాబాదులో ఇచ్చినటువంటి 7 సీట్లను కలిపి మీకు లెక్క చూపిన్రన్నా. ఇది మీ ఏ.ఐ.సి.సి. ఆఫీసులో ఉన్నదన్నా. కావాలంటే మీకొక కాపీ ఇస్తానన్నా. ఇంత అన్యాయం జరిగినా కూడా లేదు, లేదు మాకు మంచే జరుగుతది మీరేం మాట్లాకండి అనంటే, అటు దిక్కున్నటువంటి మీకు మాట్లాడడానికి మీకు ఇబ్బంది వస్తదేమోమో! కనీసం ఇటు దిక్కున్నటువంటి మేము మాట్లాడే ప్రయత్నం చేస్తున్నప్పుడైనా, సహకరించేటువంటి ప్రయత్నం చేయండన్నా.

అధ్యక్షా, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఈ రాష్ట్ర బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయం మీద మాట్లాడేటప్పుడు, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నా బీసీ సోదరులు కూడా తెలంగాణ అసెంబ్లీ వైపు చూస్తున్నారు. మాగురించేదైనా చర్చ జరుగుతుందేమో! మాగురించేమన్నా మంచి జరుగుతుందేమో! అధ్యక్షా, ఈరోజు సీఎంవో కార్యాలయం చూడండి. అధ్యక్షా, ఈ రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థను చూడండి. ఈ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ వ్యవస్థను చూడండి. దేంట్లో మాకు భాగ స్వామ్యం కల్పించారు అధ్యక్షా? మేము వార్డు మెంబర్లు మాత్రమే కావాల్నా? ఎంపీటీసీలు మాత్రమే కావాల్నా? మండలాలకు ఉపాధ్యక్షులు మాత్రమే కావాల్నా? అధ్యక్షా, మడుగు బంగారం ఒకుక్క ఉంటే, మాసమ్ హుకూమత్ ఇంకొకుక్క మాసమ్ హుకూమత్ అనేది ఒక గ్రామం అధికారం కూడా... వంద కిలోల బంగారాన్ని కొట్టేటువంటి శక్తి అధికారానికి ఉన్నది.

ఆ అధికారం ఇవ్వండి అధ్యక్షా. ఈ సభ నుండి మాట్లాడగ లుగుతానో లేదో నాకు తెలవది. (బెల్)

అధ్యక్షా, కొలీజియంలో హైకోర్టు జడ్జ్‌లుగా సిఫారసుల య్యేవాళ్ళు కూడా ఎవరధ్యక్షా? మీ చుట్టాలే, మీ బంధువులే.

(అధికారపక్ష సభ్యుల నుండి అభ్యంతరం)

మాకు ఈ అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలలో చుట్టాలుండరు. మాకు బంధువులుండరు. ప్రతీ విషయంలో బీసీలకు అన్యాయం జరుగుతూ ఉన్నది. ఈ జరుగుతున్నటు వంటి అన్యాయాన్ని సభ దృష్టికి తీసుకురావడం నా బాధ్యత. సామాజిక న్యాయమంటే కేవలం ఒక్క 42 శాతం మీద చర్చ పెట్టి, మిగతా 99 అంశాలని మేము పట్టించుకోము అనంటే, మీకు ఓటు వేసినటువంటి బీసీలంతా కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

(అధికారపక్ష సభ్యుల నుండి అభ్యంతరం కొనసాగింపు)

అధ్యక్షా, నేను మాట్లాడుతున్నటువంటి మాటలు, ఈ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్నటువంటి అన్యాయం మీదనే మాట్లాడుతున్నా. నేను ఏ ప్రభుత్వాన్నో నిందించాలనో, ఏ రాజకీయ పార్టీనో నిందించాలనో నేను మాట్లాడడం లేదు అధ్యక్షా. (మైకు కట్ చేయబడింది)

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- ఇంతకు ముందు నుంచి మేము, స్వల్పకాలిక చర్చ కాదిది... షార్ట్ డిస్కషన్‌కు వారు పోతున్నారని మొదట్నుంచీ చెప్తున్నాం అధ్యక్షా. వారు మాట్లాడుతున్నప్పుడు హైకోర్టు జడ్జ్‌ల కొలీజియం గురించి మాట్లాడిన్రు అధ్యక్షా. అది కేంద్ర ప్రభుత్వము, వారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేస్తుంది అధ్యక్షా, అందులో అన్యాయము. ఈరోజు మమ్మల్ని అంటే ఎట్లా అధ్యక్షా? వారు మాట్లాడుతూ, మాట్లాడుతూ....

(అధికారపక్ష సభ్యులు– షేమ్ షేమ్ అన్నారు)

బీసీ సమాజానికి అన్యాయం జరుగుతుంది కాబట్టే, మా అధినేత రాహుల్‌గాంధీ గారు భారత్ జోడోలో తీసుకున్న నిర్ణయం ప్రకారమే కులగణన జరిపినం. 56.37 శాతమున్నదని తేలింది. అందులో భాగంగానే 42 శాతం రిజర్వేషన్‌కు ఇక్కడ ముందుకు పోతున్నాం. దానికి మీరు మద్దతివ్వండి.

ఈరోజు మీరన్నటువంటి... రాహుల్‌గాంధీ గారు కూడా అనేక సందర్భాలలో ఈ దేశంలో అనేక కార్పొరేట్లల్లో కూడా దళితులు ఎందరున్నారు? బీసీలు ఎందరున్నారు? వేళ్ళమీద లెక్కబెడితే కూడా కనిపించనంత ఉన్నారనిచెప్పి మా రాహుల్ గాంధీగారి నినాదమే ఈరోజు శంకర్‌గారి నినాదంగా ఈ అసెంబ్లీలో కనిపించింది తప్ప, మరొకటి కాదు అధ్యక్షా. ఈరోజు పక్కన కర్ణాటకలో... మా రామ్మోహన్ రెడ్డి గారు ఇచ్చినటువంటి సందేశం, ఆనాడు యడ్యూరప్పను మీరు ముఖ్యమంత్రిని చేసిన్రు, ఈరోజు మేము సిద్ధరామయ్య గారిని బీసీని ముఖ్యమంత్రిని చేసినం అధ్యక్షా. మాకు అవకాశ మొచ్చినదగ్గరచేసేందుకు కొద్దిగా ప్రయత్నం చేస్తున్నాం అధ్యక్షా.

ఈరోజు మీ చేతిలో ఉన్నటువంటిది యు-టర్న్ తీసుకున్నారు కాబట్టి, ఇదంతా చర్చ జరుగుతూ ఉన్నది. బీసీల పక్షపాతిగా ఈరోజు మా అగ్రనేత రాహుల్ గాంధీగారి ఆలోచనకు అనుగుణంగా తెలంగాణ రోల్‌మోడల్ అయ్యింది అధ్యక్షా, ఈరోజు కులగణనలోగానీ, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ముందుకు పోవడానికి. ఈరోజు మరొక మాటన్నారు. మీ రాహుల్ గాంధీగారు ఎందుకు రాలేదని ఒక మాటన్నారు అధ్యక్షా. రాహుల్ గాంధీ గారు ఒక్కరోజు ముందే ఇందిరాభవన్‌లో... అంతకన్నాముందు తల్కతోరు మీటింగులో కూడా బీసీలకు సంబంధించి తెలంగాణ యొక్క కులగణన తీరుతెన్నులని మెచ్చుకున్నారు అధ్యక్షా. మనయొక్క ఆలోచనా విధానాన్ని దేశవ్యాప్తంగా వారు చేప్పేటువంటి ప్రయత్నం చేస్తున్నటువంటి సందర్భముంది. ఈ రోజు మీరు మా ఆలోచనలు... బీసీలకు మీరు ఏమి చేస్తున్నారనేటువంటి మాటలు సరి కాదు. మీ చేతిలో ఉన్నటువంటిది చేసి చూపెట్టాలని నేను సవినయంగా కోరుతున్నాను అధ్యక్షా.

10.50 ఉ. | మిస్టర్ స్పీకర్:- శంకర్‌గారు.. ప్లీజ్ కంప్లీట్ చేయండి.

శ్రీ పాయల్ శంకర్:- నా సమయాన్నంతా కూడా.. మధ్యలో వాళ్ళే మాట్లాడుతున్నారు తప్పితే నేను ఒక నిముషం మాట్లాడితే, వారు పది నిముషాలు మాట్లాడుతున్నారు. నేను 5 నిముషాలు కూడా ఇప్పటి దాకా మాట్లాడలేదు. ప్రతి అర నిముషంకు వాళ్ళు మధ్యలో వస్తున్నారు.

నేనేవ్మున్నానంటే బీసీలకున్న ఇబ్బందులను తొలగిస్తూ, ఈ సమాజంలో బీసీలను ఒక గొప్ప స్థానాల్లో కూర్చోబెడుతాం, ఇది కాంగ్రెస్ పార్టీ నినాదం, కామారెడ్డి డిక్లరేషన్ విధానం అని చెప్పారు. నేను దానికి కట్టుబడే మాట్లాడుతున్నాను...నేను దానికి కట్టుబడే మాట్లాడుతున్నాన... నేను మిగతా విషయాల ప్రస్తావనకు వెళ్ళను. నేను కేవలం 15 నిముషాలలో మాత్రమే ముగిస్తాను.

(అంతరాయం)

సమయం మీరే చెప్పండి. ఆ సమయంలోపు ముగిస్తాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- 5 నిముషాలలో క్లోజ్ చేయండి.

శ్రీ పాయల్ శంకర్:- పది నిముషాలలో ముగిస్తాను.

MR. PANEL SPEAKER:-5 minutes please.. అరగంట అయింది మీది.

శ్రీ పాయల్ శంకర్:- నేనేమంటున్నాంటే ఈ సభ ద్వారానే తెలంగాణ బీసీలకు న్యాయం జరగాలి. ఈ సభలో ఉన్నటువంటి పెద్దల దగ్గర మాత్రమే న్యాయం చేసే అధికారమున్నది. మాకు జరిగినటువంటి అన్యాయం చెబితేనే కదా మీ దృష్టికి వచ్చేది. మీకు కొన్ని విషయాలపై సమాచారం రాకపోవచ్చు. సంబంధిత వాళ్ళు మీకు సమాచారం ఇవ్వకపోవచ్చు. అందుకే, మాకు తెలిసినటువంటి అన్ని విషయాలని, జరిగిన అన్యాయాల్ని మీ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం. మీరంతా ఓపికతోటి విని ఫలానా సభ్యుడు, ఫలానా సలహాలిచ్చారు, ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇంత అన్యాయం జరుగుతున్నదట, నాకు ఇప్పటివరకు తెలువదని సంబంధిత శాఖ మంత్రులంతా కూడా ప్రధాన కార్యదర్శులతో తెలుసుకొని మీరు ఆరా దీసే అవకాశముంటుంది.

(బెల్)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీరు సబ్జెక్టుకు కన్ఫైన్ అవ్వండి. మాట్లాడినవే మాట్లాడుతానంటే..

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్ష, 42 శాతం బీసీలకు రిజర్వేషన్ గురించి, ఈ సామాజికన్యాయం గురించి ఈ సభలో చర్చ జరుగుతున్నది. 42 శాతం ఎందుకిస్తున్నాం? మేము అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నామనే కదా? మాకు అన్యాయం జరిగిందనే కదా? ఈ 42 శాతం మహార్బానీ ఏందుకైతుందనుకున్నారు? వీళ్ళు ఏమీ చేసుకోలేరు పాపం, వీళ్ళకు చేస్తామని చర్చ జరిగినటువంటి సందర్భంలో ఇది గొప్ప ఆలోచన, 42 శాతం చాలా గొప్ప ఆలోచన, దానితోబాటు మిగతా విషయాలన్నీ కూడా మీ ద్వారా పెద్దల దృష్టికి తీసుకొచ్చేటటువంటి ప్రయత్నం మాత్రమే చేస్తున్నాను.

(అంతరాయం)

నేను ప్రభుత్వానికి చెప్పేటటువంటి విషయాలలో ఇది నిన్న, మొన్న జరిగినవి..పాత రోజులల్లో కాదు..ఆర్.టి.ఐ. కమీషనర్లు కావచ్చు, వీసీలు కావచ్చు, ఈ రాష్ట్రంలో దాదాపు 15 విశ్వవిద్యాలయాలుంటే ఏమాత్రం ప్రాముఖ్యత లేని ఒకటి, రెండు విశ్వవిద్యాలయాలలో మాత్రమే బీసీలు వీసీలవుతున్నారు. మిగతా దాంట్లో అవకాశం రాదు. కనీసం ఇప్పటి నుంచైనా ప్రభుత్వం మారుతుందని నేనీ విషయం చెబుతున్నాను. ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. ప్రభుత్వ ఆలోచన విధానం మారాలని మాత్రమే చెబుతున్నాం. ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దాలని మాత్రమే చెబుతున్నాం.

పదే పదే మంత్రులు లేస్తూ, అనేక సందర్భాలలో మనం, మనం మాట్లాడుకోవద్దు, అధికారం రావాలి, అధికారం కోసమే కదా మనమిదంతా చేస్తున్నామని చెబుతున్నారు, ఇదంతా వాస్తవం. వాస్తవమే.. అధికారం మనకు రావాలి. ఏ అధికారం రావాల, ఏ అధికారం రావాల.. ఈ రాష్ట్రముఖ్యమంత్రి

అధికారం రావాల. ఈ రాష్ట్రంలో 60 శాతం మంత్రులయ్యే అవకాశం రావాల. ఈ రాష్ట్రంలో జరిగేటటువంటి అన్ని విషయాలలో కీలక నిర్ణయాలు తీసుకునే అధికారం రావాల.

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- స్లీజ్ కన్క్లూడ్..

శ్రీ పాయల్ శంకర్:- ఆర్థిక మంత్రిగారు ఇక్కడనే ఉన్నారు కాబట్టి. చాలా విషయాలలో ఆర్థిక మంత్రిగారికి ముడిపడినటువంటి అంశాలు చాలా ఉన్నాయి. ఈరోజు బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ లేక, మిగతా రాజకీయ పదవులు ఎప్పుడిస్తారో, ఎవరిస్తారో అనే సంగతి దేవుడెరుగు కానీ చదువుకు దూరమైన విద్యార్థులు ఈరోజు బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ లేక ఈ విషయాన్ని బీసీలకు సంబంధించిన అంశం కాబట్టి బీసీ విద్యార్థులకు న్యాయం చేసే విధంగా వెంటనే స్కాలర్షిప్లను విడుదల చేయాలని మీ ద్వారా గౌరవ ఆర్థిక మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు..

(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఎల్.ఎ.మినిస్టర్ గారూ..

శ్రీ డి.శ్రీధర్ బాబు:- గౌరవ సభ్యులకి అనేక సందర్భాలలో.. ఇది బిల్లుకు సంబంధించిన అంశం. బిల్లులోని అంశానికి సంబంధించి రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యలను తెలియజేయడానికి ఆయనకు హక్కుంది. Definitely, let him come in some form or the other. మేము కూడా ఈ ఫ్లోర్ ఆఫ్ ది హౌజ్లోనే డిస్కస్ చేస్తాం. ముందుళ్ళాం. ఎప్పుడు అసెంబ్లీ ఉంటే అప్పుడు మాట్లాడుతాం, దానికేముంది.. దానికి మొత్తం ఉన్న సమస్యలన్నీ మాట్లాడుతున్నారు. అవన్నీ సవరణ చేయటానికే కదా మీరొకసారి చూస్తే.. మా రాహుల్ గాంధీగారు ఏమి మాట్లాడారు. చరిత్రలో ఎప్పుడైనా మేము తప్పు చేసి ఉంటే, క్షమాపణ కోరుతున్నామని చెప్పిండు. అంత పెద్ద హృదయంతో మా రాహుల్ గాంధీగారు మాట్లాడుతా ఉంటే, మీ నాయకుడు బలహీన వర్గాల గురించి మాట్లాడాల్సిన అవసరముంది కదా? మీ దగ్గర అవకాశం ఉన్నప్పుడు, రాజ్యాంగ సవరణ చేసి తీసుకువచ్చే అవకాశం వారి చేతిలో ఉన్నప్పుడు ఇంకా ఏదో మాట్లాడుతున్నారు. దయచేసి బిల్లుకు సంబంధించి... ఇప్పటికే చాలా సమయం అయింది. ముఖ్యమైన చర్చలు కూడా ఉన్నాయి.

(15 రోజులు పెట్టండి అంటూ ప్రతిపక్షాల నుండి అంతరాయం)

15 రోజులే కాదు..మేమీరోజు చెబుతా ఉన్నాం. అన్ని సమస్యలను చర్చించడానికి ప్రభుత్వం తరఫున మేం సిద్ధంగా ఉన్నాం. ఎక్కడ కూడా.. ఎన్ని రోజులు పెడితే.. ఆ అవకాశం ఇవ్వాలని, మేము కూడా కోరుతున్నాం, బీఏసీలో నిర్ణయం జరుగుతుంది. మేము చెబుతున్నాం. ఇవేవైనా చర్చలుంటే, తరువాత వారికేమైనా సమస్యలుంటే, ఆ సమస్యల విషయంలో ప్రతి సబ్జెక్ట్మీద మాట్లాడుతాం. బిల్లుకు సంబంధించి Let's all be serious. వారు రాజకీయం నుండి, ఫైనాన్స్ నుండి పోయారు, పది డిపార్ట్మెంట్లకు పోతా ఉన్నారు. ఈరోజు ఇంకా నాలుగు బిల్లులున్నాయి. మీరు బిల్లును ఆమోదం చేయాల్సిందిగా, ఎందుకంటే అందరికీ కావలసిన అంశం ఇది. అందరూ కూడా సమర్థిస్తున్నారని చెప్పిన సందర్భంలో నేను గౌరవ శాసన సభాపతి గారిని కోరుతున్నాము, ఈ బిల్లుకు సంబంధించి మీరు అందరికీ చాలా సమయమిచ్చారు. I request the Hon'ble Speaker, let... బిల్ పాస్ చేయడానికి అవకాశమివ్వాలని కోరుతున్నాను.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم ڈپٹی اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ کہ آپ نے مجھے اس بل پر بات کرنے کا موقع دیا۔ ہم ہماری پارٹی کی جانب سے اس بل کی تائید کرتے ہیں۔ آپ نے بلدیات میں پی بیز کے لئے 42% تحفظات دینے کے لئے اس بل کو لایا ہے۔ ہم اس کی بھرپور تائید کرتے ہیں اور امید کرتے ہیں کہ آپ پی بیز کے ساتھ نہ صرف انصاف کریں گے بلکہ آنے والے وقت میں تمام پی بیز کو تحفظات دیں گے اور تعمل ناڈو کی طرح اپنی ریاست کو دوسری ریاست بنا کر رہیں گے۔ ہماری پارٹی کی جانب سے ہم اس بل کی تائید کرتے ہیں۔ بہت بہت شکریہ۔

11.00 ఉ. **MR. PANEL SPEAKER:-** I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for taking into consideration of the Telangana Municipalities (Third Amendment) Bill, 2025.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move :

"That the Telangana Municipalities (Third Amendment) Bill, 2025 be taken into consideration".

MR. PANEL SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipalities (Third Amendment) Bill, 2025 be taken into consideration".

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. PANEL SPEAKER:- I shall now put clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"That the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

MR. PANEL SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs to move the motion for passing the Bill.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move :

"That the Telangana Municipalities (Third Amendment) Bill, 2025 be passed".

MR. PANEL SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipalities (Third Amendment) Bill, 2025 be passed".

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is passed.

MR. PANEL SPEAKER:- I shall now request the Minister for Panchayat Raj to move the motion for the leave to introduce the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025.

SMT. ANASUYA SEETHAKKA DANSARI (PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Sir, I beg to move:

"That the leave be granted to introduce the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025."

MR. PANEL SPEAKER: The Bill is introduced. The question is:

"That the leave be granted to introduce the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025."

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced.

MR. PANEL SPEAKER:- I shall now request the Minister for Panchayat Raj to move the motion for taking into consideration of the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025.

SMT. ANASUYA SEETHAKKA DANSARI (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT INCLUDING RURAL WATER SUPPLY, WOMEN & CHILD WELFARE):- Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025 be taken into consideration."

MR. PANEL SPEAKER:- Motion moved. Now discussion on consideration of the Bill

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క (గౌరవ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు):- సార్, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తూ పంచాయితీరాజ్ చట్ట సవరణ బిల్లును నేడు ప్రతిపాదిస్తున్నాము. 2018వ సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయితీరాజ్ చట్టంలో రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేస్తూ చట్టం చేయడం జరిగింది. దాంట్లో 285 (ఎ) నిబంధన ప్రకారం 50 శాతం వరకే సీలింగ్ పెట్టడం జరిగింది. ఆ సీలింగ్‌ని ఎత్తివేస్తూ బి.సిలకు స్థానిక సంస్థలలో, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈరోజు ఈ చట్టసవరణ ద్వారా తీసుకురావడం జరుగుతోంది. ఈ బిల్లుపై ఇప్పటివరకు చాలా చర్చను చేశాము.

తెలంగాణలో బీ.సిలు అధికంగా ఉన్న రీత్యా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామని ఆరోజు మా నాయకుడు రాహుల్‌గాంధీగారు 'ఇత్నా ఆబాదీ – ఉత్నా హిస్సేదారి' అనే స్ఫూర్తితో ఒక సామాజిక న్యాయ మూల సిద్ధాంతానికి కట్టుబడ్డారు. ఈరోజు ఇంటింటి సర్వే ద్వారా, ఒక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుచేయడం ద్వారా ఈ బిల్లును సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని వర్గాలతోటి చర్చ చేసుకుని అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది.

గతంలో కూడా రెండు బిల్లులను, ఆర్డినెన్సులను తీసుకురావడం జరిగింది. ఇవన్నీ చాలా రోజులుగా రాష్ట్రపతి గారి దగ్గర పెండింగులో ఉండడం జరిగింది. మళ్ళీ ఈ సమావేశంలో అందరి సమక్షంలో ఈ సవరణ బిల్లును తీసుకువస్తున్నాము. కాబట్టి అన్ని పక్షాలు బీ.సిల ప్రయోజనాలను, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ చట్టసవరణ బిల్లును ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల):- అధ్యక్షా, ముందుగా గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ చట్టసవరణ బిల్లుకు మా బీ.ఆర్.ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాము. తప్పకుండా బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని ప్రభుత్వం చేసిన ఆలోచనను స్వాగతిస్తున్నాము. అయితే మంత్రిగారు మాట్లాడుతూ రాజకీయ, సామాజిక, ఆర్థిక అన్నారు అధ్యక్షా. నాకు తెలిసినంత వరకు ఈ బిల్లులో కేవలం రాజకీయ అవకాశాలకు సంబంధించే ఉంది. ఇందులో సబ్‌ప్లాన్ పెట్టి నిధులు ఇచ్చినట్టు లేదా బీ.సి డిక్లరేషన్‌లో చెప్పినట్లు మిగతా ఆర్థికపరమైన అంశాలు ఏమైనా ఉన్నాయేమో అని చూశాను. బిల్లులో అయితే ఏమీ లేవు. సామాజిక, ఆర్థిక అన్నారు. బీ.సి సబ్‌ప్లాన్ కూడా తొందరలోనే అవసరమైతే సమావేశాలు ముగిసిన తర్వాత బీ.సి సబ్‌ప్లాన్ పెట్టాలని తమరిద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

ఈ సందర్భంగా మా పెద్దలు, గౌరవ మాజీ మంత్రివర్యులు బలహీన వర్గాల సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన గంగుల కమలాకర్ గారు చాలా విషయాలు చెప్పారు. శాస్త్రీయంగా చేయండి, న్యాయపరమైన చిక్కులు లేకుండా చేయండి అని వారు చాలా విషయాలు చెప్పారు. ఇంకా మా పార్టీ తరఫున రెండు, మూడు విషయాలు చెప్పదలచుకున్నాను. ఎందుకంటే మునిసిపల్ చట్టాన్ని సవరిస్తున్నప్పుడు వారు మాట్లాడారు. గతంలో పంచాయితీరాజ్ మంత్రిగా నేను కొంత కాలం పనిచేశాను అధ్యక్షా. కాబట్టి నా అనుభవంతో వారికి కొని సలహాలు, సూచనలు చేయాలనుకుంటున్నాను.

అధ్యక్షా, మా పార్టీ బలహీన వర్గాల సంక్షేమం కోసం ఈరోజు కొత్తగా మాట్లాడడం లేదు. 2004వ సంవత్సరంలో యూపిఏ ప్రభుత్వంలోని కాంగ్రెస్ పార్టీతో మేము పొత్తు పెట్టుకున్నాము. పొత్తు పెట్టుకున్న తరువాత యుపిఏ ప్రభుత్వంలో భాగస్వామిగా దాదాపు సంవత్సరమున్నర కాలం కేంద్ర కేబినెట్ మంత్రిగా కెసిఆర్ గారు పనిచేసినారు. అధ్యక్షా, ఆసమయంలో 2004, డిశంబరు 17వ తేది., నేను డేట్‌తో సహా చెప్తున్నాను. ఆరోజు కెసిఆర్ గారు ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి కార్యాలయానికి ఫోన్ చేసి అపాయింట్‌మెంట్ తీసుకుని సార్ బలహీన వర్గాల సంక్షేమం మీద మాట్లాడాలి, మీరు కొద్దిగా సమయం ఇవ్వండి, ఏదో మెమొరాండం ఇచ్చి ఐదు నిమిషాలలో వెళ్ళడం కాదు మాకు కొంత సమయం కావాలి అంటే, మన్మోహన్ సింగ్ గారు సమయం ఇచ్చారు అధ్యక్షా. దాదాపు 45 నిమిషాలు టైం ఇస్తే గంటన్నర పాటూ సమావేశం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణలో బలహీన వర్గాల సంక్షేమ నాయకులు ఎవరైతే ఉన్నారో బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షునిగా ఉన్న ఆర్.కృష్ణయ్య గారిని, వారి ప్రతినిధి బృందం మొత్తం, బి.సి కమిషన్ మాజీ ఛైర్మన్‌గా ఉన్న వకుళాభరణం కృష్ణమోహన్ రావుగారు కూడా ఆ సమావేశంలో ఉన్నారు.

ఆరోజు కేంద్ర మంత్రి పదవిలో కెసిఆర్‌గారు ప్రధాన మంత్రిగారిని ఏమి డిమాండ్ చేశారంటే, సార్, ప్రతి రాష్ట్రంలో బలహీన వర్గాల సంక్షేమ శాఖ ఉంది. బి.సి వెల్ఫేర్ మినిస్ట్రీ ఉంది. దానికి బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. వాటితో బలహీన వర్గాల సంక్షేమం కోసం భారతదేశంలోని ప్రతీ రాష్ట్రంలో ఏదో ఒక కార్యక్రమం జరుగుతోంది. కానీ కేంద్రంలో ఓబిసి మినిస్ట్రీ లేదు. ఒబిసి వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ లేదు. అది పెడితే చాల బాగుంటుంది. కేంద్రంలో ఉన్న మంత్రిత్వ శాఖలు, రాష్ట్రంలో ఉన్న మంత్రిత్వ శాఖలు అనుసంధానం చేసుకుని కలిసి పనిచేస్తే బి.సిలకు మరింత మేలు చేయొచ్చు. ఒబిసి మంత్రిత్వ శాఖ పెట్టండని మొట్టమొదటిసారిగా భారతదేశంలో ఒక కేంద్ర మంత్రిగా ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళిన నాయకుడు కెసిఆర్ గారని నేను మీకు గుర్తు చేస్తున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, పార్టీ పెట్టిన కొత్తలోనే మా పార్టీ విధానాలలోనే బి.సి పాలసీని తీసుకొచ్చింది కూడా టిఆర్ఎస్ పార్టీనే. రాష్ట్రం ఏర్పడింది. చాలా మంది పెద్దలు చెప్తుంటారు. కెసిఆర్ గారి నాయకత్వంలో ప్రజా ఉద్యమ నిర్మాణం జరిగింది. అందులో అందరం పాల్గొన్నాము. ఈ సభలో ఉన్న వారిలో చాలా మంది అప్పుడు ఉన్నాము. అందులో భాగంగానే ఆనాడు పార్టీలకతీతంగా పోరాడితే అల్టిమేట్‌గా తెలంగాణ సిద్ధించింది.

తెలంగాణ వచ్చిన తరువాత 2014వ సంవత్సరంలో మొట్టమొదటిసారి ఇక్కడ శాసనసభ కొలువు తీరిన తరువాత అధ్యక్షా తమరు కూర్చున్న స్థానంలో అక్కడ కూర్చున్నది సిరికొండ మధుసూధనాచారి గారు బలహీన వర్గాల బిడ్డ స్పీకరుగా ఉన్నారు. కౌన్సిల్‌లో శ్రీ కనకమామిడి స్వామిగౌడ్ గారు ఛైర్మన్‌గా ఉన్నారు. ఇక్కడ మొట్టమొదటి స్పీకరుగా మధుసూధనాచారి గారిని చేసింది ఆనాడు టి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధ్యక్షా. అలాగే మొదటిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇందాక పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ అన్నారు అడ్వకేట్ జనరల్ ఎన్నడూ కాలేదు.

11.10 ఉ. తెలంగాణ శాసన పరిషత్తులో ఛైర్మన్‌గా శ్రీ కనకమామిడి స్వామిగౌడ్‌గారు, తెలంగాణ శాసన సభలో మొట్టమొదటి స్పీకర్‌గా మధుసూధనాచారి గారిని

చేసుకున్నది ఆనాడు టీఆర్ఎస్ ప్రభుత్వం. అలాగే ఇందాక పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ, బీసీల నుంచి అడ్వకేట్ జనరల్ ఎన్నడూ కాలేదని మాట్లాడుతూ అన్నారు. దానిని కూడా మార్చి తిరగరాసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొట్టమొదటిసారి అడ్వకేట్ జనరల్ బలహీన వర్గాల బిడ్డ అయిన బి.ఎస్. ప్రసాద్‌గారిని మొట్టమొదటి ఏ.జీగా నియమించింది కూడా కేసీఆర్‌గారి ప్రభుత్వం. ఇందాక ఇంకొంతమంది మిత్రులు మాట్లాడుతూ ఇంకేదో అన్నారు దాని జోలికి ఎక్కువగా వెళ్లదలుచుకోలేదు. ఈరోజు కూడా ఈరాష్ట్రంలో మా పార్టీకి మూడు ప్రొటోకాల్ పొజిషన్స్ ఉన్నాయి. ఒకటి శాసనసభలో ప్రతిపక్ష నాయకులుగా కేసీఆర్‌గారు, శాసన పరిషత్తులో ప్రతిపక్ష నాయకులుగా మధుసూధనాచారిగారు, శాసన పరిషత్తులో డెప్యూటీ ఛైర్మన్‌గా బండ ప్రకాష్ గారు ఉన్నారు. మూడు ప్రొటోకాల్ పొజిషన్స్ ఉండగా దానిలో రెండింటిని బీసీ బిడ్డలకు ఇచ్చి మా పార్టీ నిబద్ధతను చాటుకున్నామనే మాటను కూడా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శాసన సభలో, శాసన పరిషత్తులో ఏకగ్రీవంగా రెండు తీర్మానాలు చేసి పంపించాము. ఆనాడు కాంగ్రెస్ పార్టీ, శ్రీధర్ బాబుగారు, భట్టి విక్రమార్కగారు కూడా మాకు మద్దతు పలికారు. ఆనాడు ఒక తీర్మానం ఏమి చేసామంటే 2021లో చేయబోయే జనగణనతోబాటు కులగణన కూడా చెయ్యమని మొట్టమొదటిసారి రాహుల్‌గాంధీగారు మాట్లాడేకంటే ముందే కులగణన గురించి మాట్లాడిన మొట్టమొదటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఆనాడు కేసీఆర్‌గారి నాయకత్వంలో జరిగిందన్న మాటను నేను గుర్తుచేస్తున్నాను. తీర్మానం కూడా మీ రికార్డ్‌లో ఉంటుంది. జాతీయస్థాయిలో చేయాలని చెప్పాము. తరువాత ఏం చేసామో కూడా చెబుతాను.

అదే విధంగా చట్టసభలైన శాసన సభలో, శాసన పరిషత్తులో, పార్లమెంటులో కూడా బలహీన వర్గాలకు OBC రిజర్వేషన్లను తీసుకురమ్మని మరొక తీర్మానం చేసి ఇదే సభ నుండి పంపించాము వీటి యొక్క కాపీలు కూడా ఎల్.ఏ. మినిస్టర్ గారి దగ్గర, సెక్రటరీ గారి దగ్గర ఉంటాయి. కావాలంటే చూసుకోవచ్చు.

పెద్దలు మంత్రిగారు మాట్లాడుతూ సీలింగ్ పెట్టారని ఒక మాట అన్నారు. రాజకీయం కోసం దీని గురించి మాట్లాడడం లేదు. కానీ కొన్ని విషయాల్లో ప్రజలను గానీ, సభ్యులను గానీ తప్పు దోవ పట్టించకూడదు. ఆరోజు కమలాకర్‌గారు కొంత మాట మాత్రంగా చెప్పే ప్రయత్నం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలో కిరణ్‌కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పంచాయతీరాజ్ చట్టం, మున్సిపల్ చట్టాన్ని వారు తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కానిస్టిట్యూషనల్ బెంచ్ దీనికి మించింది భారతదేశంలో ఏది లేదు. 2010లో రాజ్యాంగ ధర్మాసనం 50 శాతం సీలింగ్ తీర్పును ఇచ్చింది. దీనిని కేసీఆర్‌గారో, తెలంగాణ ప్రభుత్వమో, బీఆర్ఎస్ పార్టీనో పెట్టింది కాదు. ఈ సీలింగ్‌ను పెట్టింది సుప్రీంకోర్టులోని రాజ్యాంగ ధర్మాసనం. దానిని అతిక్రమించే అధికారం ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వానికి లేదు, రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఉన్నది ఒకే ఒక మార్గం అధ్యక్షా. పార్లమెంటులో అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసి ఈరోజు మెజారిటీ ఉన్నది బీజేపీకి, అక్కడ ప్రతిపక్షంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ మాకైతే లోక్‌సభలో సభ్యులు లేరు, రాజ్యసభలో 4 సభ్యులు ఉన్నారు. కానీ, ఈరోజు బీసీలకు నిజంగా న్యాయం చేయాలనుకుంటే పరిధి అసెంబ్లీ కాదు, ఇక్కడ ఎంత సేపు మనం గట్టిగా మాట్లాడినా, ఒకరి మీద ఒకరు ఎన్ని పంచులేసుకున్నా, పొలిటికల్ డైలాగులు కొట్టినా, నిజంగా న్యాయం జరగాలంటే మాత్రం పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ద్వారా మాత్రమే 9th షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా మాత్రమే ఇది పరిష్కారం అవుతుంది తప్ప వేరే మార్గము లేదు ఇది వాస్తవం. ఈ విషయం ముఖ్యమంత్రిగారికి తెలియదు, క్యాబినెట్‌లో ఉన్న మంత్రులకు తెలియదు అని నేను అనుకోను. వారికి కూడా తెలుసు. కానీ, పాపం వారు ఇరుక్కొనిపోయారు. నేను వేరే ఉద్దేశంతో చెప్పడం లేదు. మీరు ఏం అనుకున్నారు అధ్యక్షా? కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పెట్టారు. పెట్టిన దానిలో నిజానికి పాపం వారు ఏం చెప్పాలి?

మేము కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తే ఈ రకంగా చేస్తామని చెప్పి ఉండాలి. కానీ ఆదరాబాదరగా ఏం చెప్పారు? 6 నెలల్లోనే 42 శాతం రిజర్వేషన్‌ను ఇస్తామని చెప్పారు. చెప్పిన తరువాత ఇక్కడ బీసీ సమాజం నుండి ఒత్తిడి పెరిగింది. పెరిగిన తరువాత ఏం చెయ్యాలి? మరి ఏదోఒకటి చేసినట్లు ఉండాలని ఇది నాలుగో ప్రయత్నం.., మాకు ఆశ్చర్యంగా ఉంది. ఎందుకంటే ఇదే ప్రభుత్వం మొదటిసారి రాజ్యాంగబద్ధంగా సాధిస్తామని చెప్పారు. తరువాత ఆర్డినెన్స్ ద్వారా వస్తామని చెప్పారు. ఒకసారి పార్టీ పరంగా, ఇంకొకసారి రాహుల్‌గాంధీగారు ప్రధానమంత్రి అయిన తరువాత ఇస్తామన్నారు. మరలా ఈరోజు బిల్లు తెస్తున్నారు. అంటే ఒకటే పార్టీ 5 సందర్భాల్లో 5 రకాలుగా మాట్లాడితే ఈరాష్ట్రంలో ఉన్న బీసీ బిడ్డలు చూడడం లేదా అధ్యక్షా? మీ నిజాయితీని, మీ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవడం లేదా? అంటే చిత్తశుద్ధి లేని శివపూజ చేస్తూ, ఈరోజు ప్రతిపక్షం మీద నెపం పెట్టి తప్పించుకుంటామంటే కుదరదు. మేము ఇప్పటికీ కూడా చిత్తశుద్ధితో, సిన్సియర్‌గా చెబుతున్నాము. ఈ బిల్లును సంపూర్ణంగా స్వాగతిస్తాము. మీరే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే సభలో మార్చిలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా 37 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో ఇవ్వాలని చెప్పి, ఇక్కడి నుండి పార్లమెంటుకు బిల్లు పంపించారని, అక్కడ నుండి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా దగ్గరికి వెళ్లిందని, అది ఇంకా అక్కడే పెండింగ్‌లో ఉందని, ఇప్పుడు మనం 42 శాతం సాధించాలంటే 37 శాతం అని పంపిన ఫైల్‌ను వెనక్కి తెప్పిస్తున్నాము, తెప్పించి ఈ 42 శాతం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తామని చెప్పారు. ఆనాడు మేము చిత్తశుద్ధితో ప్రయత్నం చేయలేదా అని నేను అడుగుతున్నాను. మేము 37 శాతం బిల్లు పంపలేదా? ఆనాడు అంత ప్రయత్నం చేసిన మమ్మల్ని పట్టుకొని ఈరోజు నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఇది మంచిదా దయచేసి ఆలోచించండి.

అదే విధంగా ఇంకొక మాట కూడా అడగదలుచుకున్నాను. మాకు రాజ్యసభ సభ్యులు ఈరోజు నలుగురున్నారు. మాపార్టీ ప్రభుత్వంలో ఉన్ననాడు మాకు అవకాశాలు వస్తే పెద్దలు కేశవరావుగారు, పెద్దలు డి. శ్రీనివాస్‌గారు, పెద్దలు బండ ప్రకాష్‌గారు, పెద్దలు లింగయ్య యాదవ్‌గారు, పెద్దలు వద్దిరాజ్ గాయత్రి రవిచంద్రగారు ఐదు గురు బలహీన వర్గాల బిడ్డలను రాజ్యసభకు నామినేట్ చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా? అవకాశం వచ్చినప్పుడు అద్భుతంగా ఇవన్ని మేము చేయలేదా?

అదే విధంగా మరొక మాట కూడా అడగదలుచుకున్నాను. రాహుల్‌గాంధీగారు జిత్నా ఆబాదీ ఉత్నా హిస్సేదారి ఒక నినాదం ఇచ్చారు. ఇది మంచి మాట, మంచి ఆలోచన, ఖచ్చితంగా ఆచరణీయం, అనుసరణీయం తప్పకుండా సాధించాలి. రాహుల్‌గాంధీగారు ఓట్ చోరి గురించి దేశమంతా మాట్లాడుతున్నారు. 42 శాతం రిజర్వేషన్ విషయంలో ఇక్కడ చేసిన ప్రయత్నాన్ని ఎందుకు వారు పార్లమెంటులో లేవనెత్తడం లేదు? కాంగ్రెస్ పార్టీకి అక్కడ 100 మంది ఎంపీలున్నారు. మీరు ఎందుకు గట్టిగా పట్టుబట్టడం లేదు? 42 శాతం రిజర్వేషన్ విషయం గురించి అక్కడ కదా చర్చ జరగాలి? అక్కడ కదా రాజ్యాంగ సవరణ జరగాలి? అక్కడ చేయాల్సిన ప్రయత్నం అక్కడ చేయకుండా ఇక్కడ ఎంత చేసినా కంఠశోష తప్ప ఏం వస్తుంది అధ్యక్షా? అంతిమంగా చేయాల్సినచోట ప్రయత్నం చేయకుండా ఇక్కడ ఉన్న బీసీ బిడ్డలను మభ్యపెట్టడానికి, రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కొంత ప్రయోజనం పొందడానికి ప్రయత్నం చేసినా ఈవేళ మేధావులు జస్టీస్ ఈశ్వరయ్య గౌడ్, మాజీ రిటైర్డ్ అధికారి చిరంజీవిలు గార్లు, బలహీన వర్గాల బిడ్డలు అందరూ కూడా బయట వేదికల మీద రాజ్యాంగ సవరణ చేయాలని మాట్లాడుతున్నారు, కోరుతున్నారు. డిక్లరేషన్ ఒక్కటే సరిపోదు, డెడికేషన్ కూడా ఉండాలి. డెడికేషన్ ఉంటే తప్పకుండా ప్రజలు హర్షిస్తారు, స్వాగతిస్తారు. మిమ్మల్ని కోరేదేమంటే మీరు ప్రయత్నం చేశారు, ఇంటింటి సర్వే చేశారు, దానిపేరు ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి., ఏదో పేరు పెట్టారు. మాట్లాడితే కేసీఆర్ పాల్గొనలేదు, కేటీఆర్ పాల్గొనలేదు, హరీష్‌రావు పాల్గొనలేదు అని అంటారు. సార్ మేము ముగ్గురము ఎలక్షన్ అఫిడవిట్లు ఇచ్చాము. అవి మీదగ్గర, ఎలక్షన్ కమీషన్ దగ్గర ఉన్నాయి. నేను OC నా BC నా మీకు తెలుసు. నేను పాల్గొంటే ఏమిటి?

పాల్గొనకపోతే ఏమిటి? తప్పు చేసింది మీరు. ఈవేళ మీ సర్వేలో 6 శాతం జనాభా తగ్గింది. కేసీఆర్‌గారి ప్రభుత్వం ఇంటింటి సర్వేని నిర్వహించినప్పుడు 52 శాతంగా వచ్చిన బలహీన వర్గాల సంఖ్య 6 శాతం ఏ విధంగా తగ్గింది? అనే ఆలోచన మీరు చేశారా? ఎక్కడన్నా రివ్యూ చేశారా? ఎన్నడన్నా చిత్తశుద్ధితో ఒక్కసారి ప్రయత్నం చేశారా? అది చేయలే. ఎంతసేపు ముగ్గురు పాల్గొనకపోతే 6 శాతం తగ్గుతుందా అధ్యక్షా? నేను, కేసీఆర్‌గారు, హరీష్‌రావుగారు పాల్గొనలేదు సరే, ఎలక్షన్ అఫిడవిట్‌లో మేము OCనా BCనా అనే విషయం గురించి రాష్ట్రమంతటా తెలుసు. తెల్లారి లేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి దెప్పిపొడుస్తూనే ఉంటారు. కాబట్టి, నేనేమంటున్నానంటే మేము పాల్గొనకపోతే 52 శాతం 46 శాతం కాదుగా అధ్యక్షా. మీరు ఈనాడు బలహీనవర్గాలకు చిత్తశుద్ధితో సేవచేయాలనుకుంటే మీరు డిక్లరేషన్ పెట్టినప్పుడే చెప్పి ఉండాలి. కండీషన్స్ అప్లై రాహుల్ గాంధీగారు ప్రధానమంత్రి అయితేనే ఇస్తాము లేకపోతే ఇవ్వమని చెప్పి ఉండాలి, అది మీరు చెప్పలేదు. ఈరోజు మీరు మమ్మల్ని అంటున్నారు. ఇంకొక మాట అడుగుతున్నాను. పొన్నం ప్రభాకర్ అన్న అంటే మాకు గౌరవం. వారు నిజంగా కూడా ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి. మేము చెప్పడం కాదు కేసీఆర్‌గారే కరీంనగర్‌లో మీటింగ్ పెట్టి పార్లమెంట్ సభ్యుడిగా బ్రహ్మాండంగా పోరాడుతున్నాడు మా పొన్నం అన్న అని స్వయంగా చెప్పారు. we stand by that. మీరంటే గౌరవం ఉంది. వారు చెప్పాలని మిమ్మల్ని కోరుతున్నాను. మీరు ఆలోచన చెయ్యండి. బీసీ సబ్ ప్లాన్ అని చెప్పారు. రేపు, ఎల్లుండి లేదా నిమజ్జనం తరువాత సమావేశాలు ఎప్పుడు పెడతారో మీ ఇష్టం. బీసీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకురండి. ఎందుకంటే పదవులతోనే రాజకీయంగా అవకాశాలు ఇవ్వడంతోనే సామాజిక న్యాయం జరగదు. ఆర్థికంగా, రాజకీయంగా అవకాశాలు రావాలంటే....,

శ్రీ పొన్నం ప్రభాకర్:- సార్, గౌరవ సభ్యుడు చెప్పినట్లుగా బీసీ సబ్ ప్లాన్‌కు సంబంధించి పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా ఒకరోజు చర్చ జరగవలసిన అవసరం ఉందని నేను కూడా కోరుతున్నాను. సభాపతిగారు ఒకరోజు నిర్ణయం చేయాలి. వారు మంత్రిగా మరియు ప్రభుత్వంలో కీలక పాత్ర వహించడం వల్ల వారికి ఎక్కువ అనుభవం ఉంది కాబట్టి, ఇంకా లోపాలు ఏమన్నా ఉంటే సరిచేసుకొనే విధంగా మీరు సలహాలు, సూచనలు చెప్పండి కానీ, సభ అభిప్రాయం ఏకగ్రీవంగా మొదటి నుండి అదే మాట చెబుతున్నాను. ఇప్పడు MIM వారు ఈ బిల్లుకు ఏకగ్రీవంగా పూర్తి మద్దతునిస్తున్నామని ప్రకటించి మిగతా అంశాల మీద చర్చ జరగాలని ప్రభుత్వాన్ని కోరి, దానికి సంబంధించిన చర్చ జరగాలని కోరడంలో ఎవరికి వ్యతిరేకత లేదు. చర్చ జరగాలని కోరుతున్నాను. తరువాత వారు అన్నట్లు మీరు పాల్గొనకపోవడం వల్ల మీరు మీరు ఒక పార్టీకి నాయకులు. దాని ప్రభావం క్షేత్రస్థాయిలో పడి ఉండవచ్చు. ఆదర్శంగా ఉండాల్సింది ఉండే. అఫిడవిట్లు తీసుకొని రాసుకునే విధానాన్ని ప్రభుత్వం అవలంభించలేదు. రాష్ట్ర వ్యాప్తంగా సర్వే జరిగినప్పుడు మీరు కూడా పాల్గొని ఉంటే మిమ్మిల్ని అనుసరించేవారు కొంత మంది తప్పకుండా ఉంటారు. వారందరూ కూడా ఇందులో భాగస్వాములు అయ్యి ఉండేవారు. ఆ ఉద్దేశంతోనే మిమ్మల్ని మారుమారు ప్రభుత్వం తరఫున నేను అందరూ అడిగాము మీరు పాల్గొనలేదని చెప్పారు. పాల్గొని ఉంటే బాగుండేదని చెప్పాము. దానికి సంబంధించినది అయిపోయింది. కానీ ఇటువంటి పరిస్థితుల్లో సామాజిక పరమైన అంశాలు జరుగుతున్నప్పుడు రాజకీయాలకు అతీతంగా సామాజిక పరమైన న్యాయం జరిగేందుకు ఆలోచన విధానం ఉండాలని చెబుతున్నాను. గతంలో మీరు చేయలేదని చెప్పడం లేదు, జరుగుతున్న పరిణామాల లోపల ఇప్పుడు ఉన్న ఈ యొక్క ఉద్దేశానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లాలి, ఏకాభిప్రాయం అనేది బయట చాలా విలువనిస్తుంది, అది న్యాయస్థానం కావచ్చు, అది ప్రజాస్వామ్యం కావచ్చు, అది ప్రజల మధ్యలో కావచ్చు. మనం చర్చల ద్వారా ఎక్కడో లొసుగు ఉందని చెప్పే ప్రయత్నం చేస్తారు. ఎప్పుడు కూడా పాజిటివ్, నెగిటివ్ రెండూ ఉంటాయి. పాజిటివ్ ఆలోచన చేస్తే నెగిటివ్ చేసే వాళ్లు కూడా దుకాణం బంద్ చేసుకుంటారు. అలాంటి ఆలోచన బంద్ అవుతుంది కాబట్టి, అందరం పాజిటివ్‌గా ముందుకు వెళ్లాలని బలహీన

వర్గాల శాఖ తరఫున నేను ప్రతి సభ్యుడిని, ప్రతి రాజకీయ పార్టీ వారిని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

11.20 ఉ. **శ్రీ కె. తారక రామారావు :-** అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన దానితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. చట్టాలు మనం సరిగ్గా చేస్తే, లొసుగులు లేకుండా చేస్తే ఏ న్యాయవ్యవస్థ కూడా అడ్డు రాదు. చట్టం సరిగ్గా చేయండి, శాస్త్రీయంగా చేయండని నేను మొదటి నుండి అదే చెబుతున్నాను. మా కమలాకర్ అన్న చెప్పింది కూడా అదే. శాస్త్రీయంగా చేయండి, అధ్యయనం చేయండి, ప్రాసెస్ ఫాలో అవ్వండి, అప్పుడు ఏ జ్యుడీషియల్ రెవ్యూలో కూడా మనకు ఏ ఇబ్బంది రాదు, ఆటోమేటిక్‌గా అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది.

రెండవది, నేను దయచేసి మంత్రిగారిని కోరుతున్నాను. మా పార్టీ అంతా కూడా ఆదర్శంగా తీసుకునేది, తెలంగాణ సిద్ధాంత కర్తగా భావించేది పెద్దలు ప్రొఫెసర్ జయశంకర్ గారిని. జయశంకర్ గారు ఎప్పుడు మనకు భావసారూప్యత లేకపోవచ్చు, కానీ ధ్యేయ సారూప్యత ఉండాలి అని ఒక మాట చెబుతుండేవారు. అంటే తాత్కాలికంగా మనం ఐడియాల విషయంలో విభేదించవచ్చు, కానీ అల్టిమేట్ గోల్ విషయంలో మనకు సారూప్యత ఉండాలి. అది ఉంది. 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే విషయంలో yes, we are sincerely supporting the bill, 100% we are standing by the Government. కానీ తాత్కాలికంగా ఎట్లా చేస్తే బాగుంటుందో చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. ఒక్క మాట నేను చెబుతున్నాను. మంత్రి గారు శ్రీమతి సీతక్క గారు సీలింగ్ అని మాట్లాడారు. వారికి నేను గుర్తు చేస్తున్నాను. ఎక్కడా కూడా చట్టంలో సీలింగ్ అనే పదం లేదు. దయచేసి చూసుకోండి. దయచేసి మంత్రిగారిని తప్పుదోవ పట్టించవద్దని మీ అధికారులను కూడా నేను కోరుతున్నాను. దయచేసి సభ్యులను, రాష్ట్ర ప్రజలను కూడా తప్పుదోవ పట్టించకండి.

కేసీఆర్ గారి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల మీద సీలింగ్ విధించింది అనే మాట శుద్ధ తప్పు. అది 100 శాతం అబద్ధం అన్న మాట కూడా నేను చెబుతున్నాను. దయచేసి సవరించుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. వాస్తవంగా బీసీ రిజర్వేషన్ విషయంలో ఆనాడు ఏమి జరిగింది, కేసీఆర్ గారి ప్రభుత్వం ఏమి చేసింది, ఆ రోజు మరి ఆర్టికల్-243 డి-6, టి-6 ప్రకారం బీసీ రిజర్వేషన్లు రాష్ట్రాలే ఇచ్చుకోవచ్చనే ఆదేశాలు వచ్చాయి. వచ్చిన తరువాత 2018లో, కేసీఆర్ గారి టీఆర్ఎస్ ప్రభుత్వముంటే దాన్ని అనుసరించే మనం కొత్త పంచాయితీ రాజ్ చట్టం తెచ్చాము. స్థానిక సంస్థల్లో మొదలు 34శాతం రిజర్వేషన్ కూడా కల్పించుకున్నాము. జి.ఓ నెం.396, మీ దగ్గర ఈ రోజు ప్రభుత్వంలో ఇవన్నీ కూడా ఉంటాయి, చూసుకోండి. కేసీఆర్ గారి ప్రభుత్వంలో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జి.ఓ నెం.396 ఇచ్చారు.

అయితే వెంటనే ఇక్కడ ఈ విషయం వాస్తవంగా నేను చెప్పొద్దు అనుకున్నాను. కానీ చెప్పక తప్పడం లేదు. ముఖ్యమంత్రి గారు సభ్యులను, రాష్ట్రాన్ని తప్పు దోవ పట్టించినప్పుడు చెప్పక తప్పదు. ఆ రోజు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్‌గారి నాయకత్వంలో జి.ఓ నెం.396 ఇచ్చి, ఆ రోజు మనం స్థానిక సంస్థల్లో బలహీనవర్గాల బిడ్డలకు న్యాయం చేయాలనే ప్రయత్నం చేస్తే మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన గోపాల్ రెడ్డి అనే ఒక వ్యక్తి, హైకోర్టుకు పోయి దీన్ని అడ్డుకున్నారు. ఈ గోపాల్ రెడ్డి గారు ఎవరు అధ్యక్షా. ముఖ్యమంత్రి గారికి సన్నిహిత బంధువు, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆయన ఆ రోజు కోర్టుకు పోయి అడ్డుకున్నారు. అడ్డుకోవడం వల్లనే, కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్వాకం వల్లనే ఇది జరిగింది.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవనీయులు కేటీఆర్ గారిని కోరుతున్నాను. ఇది మేము కూడా ఒకటి అప్పీల్ చేయడం జరిగింది. ఆ మున్సిపల్ బిల్లుకు సంబంధించి, మేము, సీతక్క గారు కూడా అప్పీల్ చేయడం జరిగింది. చాలా ముఖ్యమైన బిల్లుకు సంబంధించి, ఇప్పుడు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేయాలనుకుంటే వేరే డిస్కషన్ ఉంటుంది. ఈ రోజు మేము చెబుతున్నాము. దానికి సంబంధించి మీరు వేరే రూపంలో పోయి దీన్ని ఆపుచేయకుండా ప్రయత్నం చేయాలని అందరిని కోరారు. ఈ రోజు ఈ బిల్లు ప్రవేశపెట్టిన

తరువాత ఏదో రూపంలో పోయి దీనికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు రావద్దు అని ఆలోచన వద్దు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమని కాదు, బలహీనవర్గాలకు సంబంధించింది. దయచేసి ఇంతకు ముందు మా సహచరులు పొన్నం ప్రభాకర్ గారు చెప్పినట్లు మీరు ఆమోదం తెలుపుతున్నారో, లేదో అని రెండు విషయాలను చెప్పి ఈ బిల్లును మనం పాస్ చేసుకుంటే బాగుంటుందని మా అభిప్రాయం. అదే మా సలహా. మీ సూచన కూడా కోరుతున్నాము.

శ్రీ కె.తారక రామారావు :- అధ్యక్షా, సీయం గారు గనుక రాజకీయపరమైన అంశాలు మాట్లాడకపోతే మాకు కూడా మాట్లాడాల్సిన అవసరం లేదు. సభ దృష్టికి, సభ్యుల దృష్టికి, రాష్ట్ర ప్రజల దృష్టికి వాస్తవాలు చెప్పాలి కాబట్టి నేను చెప్పాను కానీ మాకు వేరే ఉద్దేశాలు లేవు. సంపూర్ణంగా ఈ బిల్లును స్వాగతిస్తున్నాము. సహకరిస్తున్నాం, సలహాలు కూడా ఇస్తున్నాము, స్వీకరిస్తారా లేదా అనేది మీ విజ్ఞత, దానికి మేము చేయగలిగింది ఏమి లేదు. కానీ వాస్తవాలు చెప్పాలి కాబట్టి, 2018లో మేము జీ.ఓ తెచ్చిన మాట వాస్తవం, బలహీనవర్గాలకు 34శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సంకల్పించి జీఓ నెం.396 తెచ్చిన మాట వాస్తవం, గోపాల్ రెడ్డి అనే నాయకుడు అడ్డుకున్న మాట వాస్తవం, వారు ముఖ్యమంత్రి గారికి దగ్గర బంధువన్న మాట వాస్తవం, మహబూబ్‌నగర్ జిల్లా అన్నది వాస్తవం, అందులో నేనేమి తప్పు చెప్పడం లేదు, వక్రీకరించడం లేదు.

అట్లాగే ఇంకొక మాట నేను చెప్పాలి. ఒక మాట దయచేసి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మీరు మాట్లాడితే ఇంతకుముందు వేరే ఫామ్‌లో రండి, మరి హౌస్ ఎన్ని రోజులు నడుపుతారో ఇంతవరకు చెప్పలేదు. నిన్న మా హరీష్ రావు గారు, ప్రశాంత్ రెడ్డి గారు ఇద్దరూ బీఏసీలో ఉన్నారు. పదిహేను రోజులు హౌస్ నడుపమని అడిగారు. ఎరువుల కొరత ఉంది, రాష్ట్రంలో వరదలొచ్చి సమస్యలున్నాయి, పదిహేను రోజులు నడపండి, బీసీల సమస్యలు చర్చిద్దాం, బీసీ డిక్లరేషన్‌కు ఒక్క రోజు పెట్టండి, బీసీ డిక్లరేషన్, ఫార్మర్ డిక్లరేషన్, యువజన డిక్లరేషను, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పెట్టండి, పదిహేను రోజులు హౌస్ నడపండి, ప్రభుత్వం పారిపోతుంది అధ్యక్షా, హౌస్ నడపడానికే సిద్ధంగా లేరు, దానికి మేము ఏమి చేస్తాము.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- For this we take a strong objection sir. మేము ఇక్కడే ఉన్నాము, వాళ్ళలాగా పారిపోలేదు. ఈ రోజు స్పష్టంగా మా అభిప్రాయం బీఏసీలో చెప్పడం జరిగింది. ప్రజాసమస్యలపై వారు అనేక విషయాలను ప్రస్తావనకు తెచ్చినప్పుడు అన్ని విషయాలపై డిస్కస్ చేయడానికి మా ప్రభుత్వం తరపున మేము ఓపెన్‌గా ఉన్నాము. We are ready. ఎన్ని రోజులంటే అన్ని రోజులు ఈ సభను నడపడానికి ఎక్కడా కూడా వెనకాడబోము. ఈ రోజు ప్రత్యేక పరిస్థితులు ఉన్న తరుణంలో ఒక పరంగా ఫ్లడ్స్ వచ్చాయి, గణేశ్ ఉత్సవాలు ఉన్న సందర్భాలను దృష్టిలో పెట్టుకొని బీఏసీ నిర్ణయం తీసుకుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాము. కానీ వారు పారి పోయారు. మేము పారిపోలేదు. ఇక్కడే ఉంటాము, మళ్ళీ కూడా వస్తాము, ప్రభుత్వంలో ఉంటాము, మీరు లేవనెత్తిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పే శక్తి ఉంది, యుక్తి ఉంది, తప్పకుండా చెప్తాము అధ్యక్షా.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, ఎల్ఓ మినిస్టర్ గారు మాకు మంచి మిత్రుడు. మా జిల్లా వాసి. కానీ ఎల్ఓ మినిస్టర్ గారు చాలా తెలివిగా పదప్రయోగాలతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు రాత్రో, రేపో హౌస్ వాయిదా వేస్తారని మీకు తెలుసు, మాకు తెలుసు. ప్రభుత్వం పారిపోతుందా, ప్రతిపక్షం పారిపోతుందా ప్రజలే నిర్ణయిస్తారు. మేము పదిహేను రోజులు చర్చ జరగాలని సభా వేదికగా డిమాండ్ చేస్తున్నాము. పెట్టమని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతున్నాము. సహజంగా ప్రభుత్వం ముందుకు వస్తుంది, ముఖ్యమంత్రి గారి కన్సల్టేషన్‌తో ఎల్ఓ మినిస్టర్ గారే డిసైడ్ చేస్తారు. చేస్తారా, చేయరా వారికే వదిలిపెడ్తాము. ఈ రోజు నేను రెండు మూడు ప్రశ్నలు ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మొన్న నేను బీహార్‌లో పత్రికల్లో వచ్చిన కొన్ని ప్రకటనలు చూశాను. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు అమలైపోయాయని బీహార్‌లో ప్రకటనలు ఇచ్చారు. ఇదెక్కడి చోద్యం అధ్యక్షా. ఇక్కడ రిజర్వేషన్ల గురించి చర్చ జరుగుతోంది.

బీహార్‌లోనేమో ఎన్నికల ప్రకటనలో ముఖ్యమంత్రి గారు, డెప్యూటీ సియం గారి ఫోటోలు పెట్టి.., బీహార్‌లో

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మరి.., తెలంగాణ ప్రజల డబ్బంతా తీసుకుపోయి బీహార్‌లో పెడితే ఏమోస్తుందో మాకైతే తెలియదు అధ్యక్షా. తీసుకుపోయి ప్రకటనలు అక్కడ ఇస్తున్నారు, ఇక్కడ రిజర్వేషన్లు పాసే కాలేదు, పాసైపోయినట్లుగా చెబుతుంటే మాకు ఆశ్చర్యంగా ఉంది. అట్లాగే ఇంకొక విషయం, న్యాయ సమీక్షకు నిలబడని జీఓలతో ఎట్లా బీసీల జీవితాలు మార్తుస్తారో ప్రభుత్వమే చెప్పాలి.

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చుకొని, తెలంగాణ ప్రాంత ప్రజలతో పేగు బంధం తెంచుకున్నది ఆ పార్టీ. ఈ రోజు భారతీయ రాష్ట్ర సమితి అని పార్టీ పెట్టి తెలంగాణ సంపదనంతా కూడా ఇతర రాష్ట్రాలకు దోచి పెట్టారు. పంజాబ్ పోయి చెక్కులిచ్చిన చరిత్ర మీది. మీరా మా గురించి మాట్లాడేది? మహారాష్ట్రలో ఒక్కొక్క మీటింగ్‌కోసం వందల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క సర్పంచ్ కూడా గెలవని పరిస్థితి ఆ రోజు బీఆర్ఎస్ పార్టీది. ఈ రోజు తెలంగాణ మీ ఆలోచనల వల్ల అప్పుల కుప్ప రాష్ట్రంగా మారింది. 8లక్షల కోట్ల అప్పులకు తీసుకుపోయిన పరిస్థితి ఉంది. అప్పనంగా ఇన్ని రాష్ట్రాల్లో వేల కోట్లతో భారతీయ రాష్ట్ర సమితికి సంబంధించిన వారు ఇక్కడి కార్యక్రమాలు అక్కడ అమలు చేసినట్లు చూపే కార్యక్రమం చేసి ఈ రాష్ట్ర సంపదను లూఠీ చేసిన వీళ్ళా ఈ రోజు మన గురించి మాట్లాడేది. ఈ రోజు మాది జాతీయ పార్టీ, కాబట్టి అక్కడికి మా నాయకులు, మా ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు వెళ్ళి వచ్చిన సందర్భాన్ని కూడా తప్పు పడితే ఎట్లా. ఈరోజు మన తెలంగాణ సంపద అంతా కూడా ఇతర రాష్ట్రాల్లో పంచి వచ్చింది ఆనాటి ముఖ్యమంత్రి. ఈ రోజు సభ నడుస్తుంది. ఇంతమందిమి ఉన్నాము. సభ పారిపోతుంది అంటున్నారు. ఇరవై నెలలు అయింది. సభకు రానిది ప్రతిపక్ష నాయకుడు కాదా అధ్యక్షా. ఈరోజు ఇంత బీసీలకు సంబంధించిన అంశం కానీ, కాళేశ్వరానికి సంబంధించిన అంశం జరగబోతుంది. వారొచ్చి మాట్లాడాల్సింది ఉంది కదా. ఎస్సీ కేటగీరైజేషన్ అప్పుడు కూడా వారు రాలేదు కదా. వారిదా తప్పు, మాదా తప్పు? ఈ రోజు ప్రతిపక్ష నాయకుడిగా ఉండి సభకు రాకుండా ఫామ్ హౌస్‌లో ఉన్న వారిదా వైఖరి చూస్తున్న ప్రజలు, మేము ఈ రోజు అసెంబ్లీలో ఉండి చేస్తున్న కార్యక్రమాలను కూడా ప్రజలు చూస్తున్నారు. వచ్చే రోజుల్లో కూడా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది, ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. ఇంతకు ముందు మా ముఖ్యమంత్రి అన్నట్లుగా ప్రతిపక్షం కూడా వారి స్థానాలకు పరిమితం కాకుండా ఉంటారు.

11.30 ఉ. **శ్రీ కె. తారక రామారావు :-** జనరల్‌గా మంత్రులు ఇంటర్‌వీన్ అవుతారు కానీ ప్రభుత్వ విప్‌లు కూడా ఇంటర్‌వీన్ అవుతున్నారు. మా శ్రీనన్న కూడా మంత్రి కావాలని కోరుకుంటున్నాను. వారు మా రాజన్న సిరిసిల్ల జిల్లా బిడ్డ. మా లక్ష్మన్న ఈ మధ్యనే మంత్రి అయ్యారు, వారికి నా శుభాకాంక్షలు. మా శ్రీనన్న కూడా మంత్రి కావాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో వారు ముఖ్యమంత్రి కూడా కావాలని నేను కోరుకుంటున్నాను. నేను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా అడిగేదేమంటే పార్లమెంటులో చేయాల్సిన చట్టాన్ని ఇక్కడ చేస్తే ఎలా బీసీలకు న్యాయం చేస్తారనేది చెప్పాలి. రెండవది.. ఈ ప్రభుత్వ పెద్దలే అయిదు గొంతుకలు, అయిదు నాలుకలతో మాట్లాడుతున్నారు. ఒకసారి రాజ్యాంగబద్ధంగా చేస్తామంటారు, ఇంకొకసారి పార్టీ పరంగా ఇస్తామంటారు, ఒకసారి ఆర్డినెన్స్ అంటారు, ఒకసారేమో బిల్లు అని చెప్పి మార్చి నెలలో బిల్లు పాస్ చేశారు, ఇప్పుడేమో జీ.ఓ. ద్వారా చేస్తామంటున్నారు. ఇంకొక చిన్న ప్రశ్నకు శాసన వ్యవహారాల శాఖ మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇప్పుడు మనం బిల్లు పాస్ చేస్తాం, అంటే సభలో అందరం సపోర్టు చేస్తున్నాం కాబట్టి బిల్లు తప్పకుండా పాస్ అవుతుంది కానీ ఆర్డినెన్స్ మీద సంతకం పెట్టని గవర్నర్ దీని మీద మాత్రం ఎలా సంతకం పెడతారని నేను అడుగుతున్నాను. ఆర్డినెన్స్, ఇప్పుడు సభలో పెడుతున్న బిల్లు.. రెండూ ఒకటే కదా. గవర్నర్ గారు ఆర్డినెన్స్

మీద సంతకం పెట్టలేదు. బిల్లు మీద మాత్రం గవర్నర్ గారు ఏ రకంగా సంతకం పెడతారని అనుకుంటున్నారు? సెప్టెంబర్ 30లోపల ఎన్నికలు ఎలా పూర్తి చేస్తారు, రిజర్వేషన్‌లు ఎలా ఇస్తారు, గవర్నర్ గారి సంతకం ఎలా పెట్టిస్తారు, వారి చెయ్యి పట్టుకుని బలవంతంగా ఏమైనా సంతకం పెట్టిస్తారా, ఏం చేస్తారు? ఎలా చేస్తారనేది దయచేసి ప్రభుత్వం చెప్పాలని కోరుతున్నాను. ఆర్డినెన్స్‌ను కేబినెట్ ఆమోదంతో గవర్నర్ గారికి పంపితే వారు సంతకం చెయ్యకుండా అభ్యంతరం చెబితే దానికి ఈ ప్రభుత్వం ఏం సమాధానం చెప్పిందో తెలియదు. మళ్లీ ఈరోజు బిల్లు అంటున్నారు. ఎవరిని మోసం చేయడానికి, ఎందుకు మోసం చేయడానికి ఈ రకంగా చేస్తున్నారనేది ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు – వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, వారికి కూడా అన్ని అంశాలు తెలుసు. ఎప్పుడైనా సెషన్ లేనప్పుడు బిల్లు తీసుకురాలేని సందర్భంలో ఆర్డినెన్స్‌ను తీసుకొస్తాం, ఎప్పుడైతే అసెంబ్లీ సెషన్ ఉంటుందో అప్పుడు బిల్లు రూపంలో సభలో పెడతామనే విషయం ఇక్కడున్న సభ్యులందరికీ తెలుసు. బిల్లుకు సంబంధించి మేము చేస్తున్న పోరాటం గురించి వారు పైన పైన మాట్లాడుతున్నారు గాని మా పోరాటంలో వారిని పిలిచినా ఎప్పుడూ వచ్చి పాల్గొనలేదు. ఈరోజు మేం గవర్నర్ గారికి పంపించి మరొక్కసారి ప్రస్తావన తీసుకొస్తాం, వారి మనసు మారుతుందనే ఒక ఆలోచనతో, పాజిటివ్ దృక్పథంతో ముందుకు పోతున్నాం.

రెండవది .. గవర్నర్, ప్రెసిడెంట్ గారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన బిల్లు వారికి సమర్పించినప్పుడు సమయం ఎంత తీసుకోవాలనే సందర్భాన్ని పురస్కరించుకొని..... మొన్న తమిళనాడు కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు ఒక నిర్ణయం తీసుకున్నది. దాని తదుపరి ఈరోజు సుప్రీం కోర్టులో డివిజన్ బెంచ్‌లో ఆర్గ్యుమెంట్లు జరుగుతున్నాయి కాబట్టి అతి త్వరలో డెసిషన్ రాబోతున్నది. We are expecting a decision very soon. 9వ తారీఖునాడు కంక్లూజన్ వస్తున్నది. మేం ఈ విధంగా పాజిటివ్‌గా ముందుకు పోతుంటే వారు ప్రతిపక్షంలో కూర్చుని ఎప్పుడూ నెగటివ్ ఆలోచన చేయొద్దని మా మిత్రులకు సూచిస్తున్నాను. ఈ మధ్యనే ప్రతిపక్షంలో కూర్చున్నారు, ఇంకా నెగటివ్‌గా ఆలోచిస్తే ఇంకా అక్కడే ఉంటారు. సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ నుంచి ఒక పాజిటివ్ దృక్పథంతో నిర్ణయం వస్తుంది, గవర్నర్ గారు కూడా అదే విధమైన ఆలోచనతో.. ఈరోజు బిల్లు ప్రవేశపెట్టిన తరువాత మూడ్ ఆఫ్ ద హౌస్ అని ప్రభాకర్ గారు అనేక సందర్భాలలో ఎందుకు చెబుతున్నారంటే, గవర్నర్ గారు మూడ్ ఆఫ్ ద హౌస్ చూడాల్సిందే. ఈ ప్రతిపక్ష పార్టీ సభ్యులు ఈ విధంగా గవర్నర్ గారిని మాట్లాడుతుంటే కొన్ని నెగటివ్ సైన్స్ ఇస్తున్నట్లుగా కనబడుతున్నది కాబట్టి ఆ విధంగా కనబడొద్దని ఇప్పటికే పాస్నం ప్రభాకర్ గారు నాలుగు సార్లు చెప్పారు. ప్రభాకర్ గారు చెప్పినట్లుగా మూడ్ ఆఫ్ ద హౌస్ చూసి గవర్నర్ గారు కూడా దీంట్లో యావత్ ప్రజానీకానికి సంబంధించి అందరు శాసనసభ్యులు కోరుతున్న సందర్భాన్ని దృష్టలో పెట్టుకొని తప్పకుండా బిల్లు సంతకం చేస్తారనే నమ్మకం మీద ముందుకు పోతుంటే ఈ ప్రతిపక్ష పార్టీ సభ్యులేమో గవర్నర్ గారు బిల్లు పాస్ చెయ్యరు అనే నెగటివ్ ఆలోచనతో ఉండకుండా పాజిటివ్ దృక్పథంతో బలహీనవర్గాలకు మేలు జరగాలనే ఒక కాంక్ష, చిత్తశుద్ధి ఉండాలి, ఇది వారి మనసులో నిజంగా ఉంటే తప్పకుండా ఇవ్వాళ కాకపోతే రేపైనా అయిపోతుంది.

బలహీనవర్గాలకు సంబంధించి కేసీఆర్ గారు మాట్లాడారు, నేను కాదనడం లేదు. అదే విధంగా బీ.సి సబ్‌ప్లాన్ గురించి 2014లో రెండు, మూడు మార్లు మాట్లాడారు. అప్పుడు నేను ఈ సభలో లేకపోవచ్చు కానీ మా భట్టి విక్రమార్క గారు అప్పుడు ఈ సభలో ఉన్నారు. 2014లో బి.సి సబ్‌ప్లాన్ పెడతామని ఇదే శాసనసభలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మాట్లాడటం జరిగింది.

ఈరోజు మేము సైంటిఫిక్‌గా ఎంపరికల్ డేటాను కలెక్ట్ చేసుకొని ముందు పోతున్న సందర్భాన్ని....ఇవ్వాళ కాకుంటే రేపో, ఎల్లుండో దానిని తప్పకుండా చేసి తీరుతాము. మేం చేసిన ఒక కార్యాచరణ, ఒక ప్రణాళిక ప్రకారం సైంటిఫిక్ ఎంపరికల్ డేటాను తీసుకెళ్లి ఎవరూ ఆపలేనట్లుగా 42శాతం రిజర్వేషన్‌ను అమలు చేసి తీరుతాము.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చాలాసార్లు బయట మాట్లాడుతూ ఎంతసేపయ్యా ఛాయ్ తాగేలోపల కొన్ని నిర్ణయాలు పాస్ అవుతాయి అని చెబుతుంటారు. ఇది ఎలాంటి సమస్య అంటే మనం ఇంకొక పది రోజులు ఇక్కడ చర్చ చేసినా ఇది తేలదు, తెగదు. ఎందుకంటే సభ్యులందరం ఒకటే అభిప్రాయంతో ఉన్నాం కానీ తేలాల్సింది ఎక్కడంటే మోదీ గారు, రాహుల్ గాంధీ గారు ఛాయ్ తాగుతూ డిసైడ్ చేసుకుంటే అరగంటలో ఒడిసిపోతుంది, బిల్లు పాస్ అయి రాజ్యాంగ సవరణ జరిగిపోతుంది తప్ప ఇంకొకటేం లేదు కాబట్టి ఈ ప్రభుత్వం ఇంకా పది రోజులు సభ నడిపి చర్చ పెట్టినా లాభం ఉండదు. మా బీఆర్ఎస్ పార్టీ తరఫున అడిగేదేమంటే మార్చి నెలలో పాస్ చేసిన బిల్లుకు ఇప్పుడు పాస్ చేసుకోవడానికి పెట్టిన బిల్లుకు తేడా ఏంటి? ఆరోజు ప్రెసిడెంట్‌గారి దగ్గరకు పంపారు. ప్రెసిడెంట్‌గారు సంతకం పెట్టకుండానే మళ్లీ పంపడం వల్ల దీనికి ఎట్లా రిలీఫ్ వస్తుందనేది తెలియజేయాలి. మంత్రులు రిప్లై ఇచ్చే సమయంలో వారిని చెప్పమనండి, మంత్రులు ఇంటర్‌వీన్ కాకుండా మీరు చూసుకోండి. మనం చట్టాలు సరిగ్గా చేస్తే ఏ కోర్టులు కూడా మనల్ని ఏమి చేయలేవు. మన చట్టాల్లో లొసుగులు ఉంటేనే కోర్టులైనా ఇంకొకటైనా కానిస్టిట్యూషన్‌కి అనుగుణంగా లేకపోతే కోర్టు ఇంట్రవీన్ అవుతుంది తప్ప కోర్టుకు పోవద్దు అనే మాట మాత్రం కరెక్ట్ కాదు. ఎందుకంటే ఎవరైనా సరే కోర్టుకు ఎప్పుడు వెళుతారంటే, ప్రభుత్వాలే చట్టాలకు తూట్లు పొడిస్తే, ప్రభుత్వాలే చట్టాలకు లోబడి పని చేయకపోతే కోర్టుకు పోతారు. జుడీషియల్ రెవ్యూ ఉంటుంది. పోవద్దు అనే మాట తప్పు, తప్పకుండా ప్రజలు ..

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, ఎవరూ కూడా కోర్టుకు వెళ్లద్దని అనడం లేదు. మాకు న్యాయస్థానాల పట్ల గౌరవం ఉంది. కానీ వారి మాటలు కోర్టుకు పోవాలనే సంకేతాన్ని ఇచ్చే విధంగా ఉన్నాయి. వారే పోతారనే విధంగా సంకేతం ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నది. ఇంతకంటే వారన్నట్లుగా నరేంద్ర మోడీ గారు, ప్రధానప్రతిపక్షంగా రాహుల్‌గాంధీ గారు కూర్చుంటే షెడ్యూల్-9 ప్రకారంగా వస్తుంది. కానీ నేడు రాజ్యాంగంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని తమిళనాడు ప్రభుత్వానికి సంబంధించిన నివేదికల మీద చర్చించింది. నేను ఈరోజు మీ ద్వారా కోరుతున్నదేమంటే, పార్టీ పరంగా మాకు సంబంధించిన కొందరు గౌరవ మంత్రులు, సిపిఐ నాయకులు కూనంనేని సాంబశివరావుగారు, ఎమ్ఐఎమ్, బీజేపీ పార్టీ సంబంధించిన వారు, టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మీరు, మాజీ బలహీనవర్గాల మంత్రి కమలాకర్‌గారు రండి. రేపు గవర్నర్‌గారిని కలిసి మూడ్ ఆఫ్ ది హౌస్‌కు సంబంధించి వివరిద్దాము. దీనికి సంబంధించి ముందుకు పోయే ప్రయత్నం చేద్దాము. ఎవరైనా అటువంటి ప్రయత్నాలను ఆపడానికి ప్రయత్నిస్తే అడుగుదాము. ఇది కాక ఏ మార్గాన్ని చెబుతారో చెప్పండి, తప్పకుండా దాని ప్రకారం చేద్దాము.

42 శాతం బీసీలకు స్థానిక సంస్థలలో వాటా ఇస్తూ ఎన్నికలు నిర్వహించాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం. దీనికి రాజ్యాంగపరమైన అంశాలకు సంబంధించి ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే. దాన్ని ఏ విధంగా ఓవర్‌కమ్ అవుతామోదానికి సంబంధించి అన్ని రకాల ప్రయత్నం జరుగుతున్నది కాబట్టే చేస్తా ఉన్నాము. నేడు ఆర్డినెన్స్‌లు తొలగించడానికి సంబంధించి, తొలగించిన తరువాతనే మేము పెట్టిన 42శాతానికి సంబంధించి గత మార్చిలో తెచ్చిన తర్వాత గవర్నర్‌గారి దగ్గర నుంచి రాష్ట్రపతి గారి దగ్గరకు పోయిన మాట వారికి తెలియదా? తమిళనాడు ప్రభుత్వానికి సుప్రీమ్‌కోర్టు ఎటువంటి ఊరట ఇచ్చిందో వారికి తెలియదా? ఇవన్నీ తెలిసిన తర్వాత కూడా నెగిటివ్‌గా కోర్టుకు పోవద్దా

అంటున్నారు. మాకు కోర్టుల పట్ల అపారమైన విశ్వాసం ఉన్నది. కానీ కోర్టుకు పొమ్మని ప్రొవోక్ చేసే విధానం మంచిది కాదు. దయచేసి నేను మళ్లీ చెబుతున్నాను. బీఆర్ఎస్‌పార్టీగా..... గౌరవ పాత కాంగ్రెస్ నాయకుడు పోయిండని వారు ఎట్లా చెబుతున్నారో భవిష్యత్తులో అటువంటి కళంకం తెచ్చుకునే చర్చ చేసే అవకాశం లేకుండా ఉండండి. నేడు దీనికి సంబంధించి క్షుణ్ణంగా తెలంగాణ వ్యాప్తంగా బలహీనవర్గాలకు సంబంధించి .. మొన్న మేము ఢిల్లీలో సభ పెడితే ప్రాంతాలతో సంబంధం లేకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి స్పందన వచ్చింది. నేడు గ్రామీణ ప్రాంతాలలో భావజాల వ్యాప్తి జరిగి చర్చ జరుగుతున్నది. ఈ చర్చలు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న కోర్టు ఇతర ప్రస్తావనలన్నీ క్షేత్రస్థాయిలో గమనిస్తూ ఉన్నారు. దయచేసి పార్టీ స్టాండ్ స్పష్టంగా చెప్పి ఏకాభిప్రాయంగా తీర్మానం చేసుకొంటే రేపు ఉదయం గవర్నర్‌గారి టైమ్ తీసుకుంటాము. ఎలాగూ ప్రధానమంత్రిగారి సమయాన్ని పాయల్ శంకర్‌గారు, మహేశ్వరరెడ్డిగారు ఇప్పియలేకపోవచ్చు. తప్పకుండా గవర్నర్‌గారికి విజ్ఞప్తి చేస్తాము. గవర్నర్‌గారి దగ్గరకు వెళ్లి రెప్రజెంటేషన్ ఇచ్చి వద్దాము, రమ్మని చెప్పి కోరుతున్నాము. దీనికి సంబంధించి అపశకునంగా మాట్లాడకుండా ఉండే విధంగా ఈ సభ ఉండాలని గౌరవ నాయకులకు, పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, ఇన్నిసార్లు ఇంట్రవీన్ అయితే ఎలా? వారు రిప్లైలో చెప్పవచ్చు కదా. వారు కొత్తగా ఏమీ చెప్పలేదు. రిప్లైలో చెబితే చాలు. నేను సుమారు పది నిమిషాల్లో పూర్తి చేస్తాను. గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, మాకు కోర్టులంటే సుప్రీంకోర్టు, హైకోర్టులన్నా చాలా గౌరవం ఉందని అన్నారు, చాలా సంతోషం. ఎందుకంటే సుప్రీంకోర్టు మొన్న తీర్పు ఇచ్చింది. పదిమంది ఎమ్మెల్యేలు ఎవరైతే పార్టీ మారారో వారిది కూడా స్పీకర్‌గారి పరిధిలో ఉంది. వారి విషయంలో కూడా స్పీకర్‌గారు నిర్ణయం తీసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:- కేటీఆర్ గారూ, దయచేసి డైవర్ట్ చేయకండి.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, కోర్టుల మీద గౌరవం ఉందన్నారు కదా అందుకే చెబుతున్నాను. అలాగే వారన్నారు, ఢిల్లీలో ధర్నా చేసాము, మేము రాలేదని అన్నారు. మేము ధర్నాకు రాలేదు, సరే, రాహుల్‌గాంధీగారు, మల్లిఖార్జున ఖర్గేగారు కూడా రాలేదు కదా. వాళ్లు కూడా ఇది ధర్నాకాదు, డ్రామా అనుకున్నారా? ఎందుకు రాలేదు? నిజంగా చెప్పాలంటే డిక్లరేషన్లు కాదు, డెడికేషన్ కావాలి. మేము ఒకటే అంటున్నాము. ఒకటే గవర్నమెంటు అయిదు గొంతులతో మాట్లాడితే కరెక్ట్ కాదు. మీరు కన్ఫ్యూజ్ అయి అందరిని కన్ఫ్యూజ్ చేసే ప్రయత్నం కరెక్ట్‌కాదు. డెడికేషన్‌తో పని చేయండి. శాస్త్రీయంగా పని చేయండి. మేము సిన్సియర్‌గా ఒకటే కోరుతున్నాము. ప్రధానమంత్రిగారు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు, ఇక్కడున్న ఎమ్మెల్యేగారు ఇప్పియాలంటున్నారు. దేశంలో ఎక్కడైనా ప్రధానమంత్రిగారి అపాయింట్‌మెంట్ ఎమ్మెల్యేగారు ఇప్పిస్తారా? ఇది మాకు తెలియదా?

11.40 ఉ. 20 నెలల్లో 52 సార్లు ఢిల్లీకి పోయినారు ముఖ్యమంత్రి గారు. ఇది రికార్డు సార్. 52సార్లు పోయి ప్రధానమంత్రి గారిని చాలాసార్లు కలుస్తారు. మొన్ననే చీఫ్ సెక్రటరీ గారిది.... (ఈ సందర్భంలో మైక్ కట్ అయింది).

మిస్టర్ ప్యానెల్ స్పీకర్ :- మీరు రిపీట్ చేస్తుంటే నేను ఏమి చేయాలి? అది కాదండీ, మీరు రిపీట్, రిపీట్ చేసుకొంటూ అవే మాటలు మాట్లాడుతున్నారు. మీరు రెండు, మూడు సూచనలు అన్నారు. ఒక సూచన చేసి మొత్తం ఇష్యూని డైవర్ట్ చేస్తున్నారు. ఫ్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ కె. తారక రామారావు :- సార్, ఈ సమస్య తేలాలంటే రెండే రెండు మార్గాలున్నాయి. ముఖ్యమంత్రి గారిని ప్రధానమంత్రి గారి దగ్గరికి అఖిలపక్షం తీసుకువెళ్లమనండి. మా పార్టీ నుండి కూడా వస్తాం. తప్పకుండా మా పార్టీ స్టాండ్ ఇక్కడక్లియర్‌గా చెబుతున్నాము. We are in support of this Bill అని చెబుతున్నాము.

రెండవది – సార్, ఏదైనా పని చేయాలంటే డెడికేషన్ ఉండాలి, ఉత్త డిక్లరేషన్‌తో కాదు. ఆరోజు కెసిఆర్ గారు నేను ఆంధ్రప్రదేశ్ నుండి పోతున్న ఢిల్లీకి, తిరిగి తెలంగాణలోనే

కాలు పెడతా అని చెప్పి పోయిండు, సాధించిండు. ఈవాళ ముఖ్యమంత్రి గారికి కూడా చిత్తశుద్ధి ఉంటే సార్, వారు కూడా డెసిషన్ తీసుకోవాల, చెప్పాల. మరి బి.సి. బిల్లు సాధించుడో, లేకపోతే నేను ఢిల్లీకెల్లి హైదరాబాద్‌కు రానని అక్కడే కూర్చోమనండి. జంతర్‌మంతర్‌లో ఆమరణ దీక్ష చేయమనండి. మేము వద్దని అంటున్నామా సార్. కూర్చోమనండి గట్టిగా.....

శ్రీమతి దనసరి అనసూయ :- అధ్యక్షా, ఈ సీలింగ్‌కు సంబంధించి ఏదైతే ఉందో, 2018 పంచాయతీరాజ్ చట్టం సవరించుటకై మేము ఈ బిల్లు పెట్టాం అధ్యక్షా.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్ :- మినిష్టర్ గారు ఒక్క నిమిషం. వారు కన్‌క్లూడ్ చేస్తారంటా.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, నేనేమి తప్పు మాట్లాడుతున్నానా, అన్ పార్లమెంట్ మాట్లాడుతున్నానా, డెడికేషన్ ఉండాలి ప్రభుత్వానికి అని చెబుతున్నాను. వినే ఓపిక లేకపోతే ఎట్ల సార్.? ఇంత ముఖ్యమైన బిల్లు. హక్కులు సాధించాలంటే ముఖ్యమంత్రి గారిని ఆమరణ దీక్ష చేయండని చెబుతున్నాను, తప్పేముంది సార్. వారు ఇదివరకు వందలసార్లు అన్నారు. అట్లాగే చివరికీ ఒకటే మాట సార్. ప్రధానమంత్రి గారు అపాయింట్‌మెంట్ ఇస్తలేడని అంటున్నారు ముఖ్యమంత్రి గారు. ఎందుకిస్తలేడు సార్ అపాయింట్‌మెంట్? ఒకటే కారణం.. ముఖ్యమంత్రి గారే స్వయంగా చెబుతున్నారు బహిరంగ వేదికల మీద. ఢిల్లీలో అపాయింట్‌మెంట్లు ఇస్తలేరు, [1]*** అంటున్నారు. ఇక ఇట్ల మాట్లాడినాకా అపాయింట్‌మెంట్లు వస్తాయా సార్? [2] *** , మా పార్టీ ఈ బిల్లుకు సపోర్ట్ తెలియజేస్తా ఉంది.

శ్రీ వాకిటి శ్రీహరి (పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసులు, మత్స్య శాఖామాత్యులు):- అధ్యక్షా, డెడికేషన్ ఉంది కాబట్టే, ఒకే మార్గం ఎంచుకొని ఆ మార్గం విఫలమైతే వెనకకి తిరగలేదు. ఒక మార్గం కాదు, రెండు మార్గాలు కాదు, ఐదు మార్గాలు కాదు. ఇంకొక మార్గం ఏదైనా ఉంటే చూద్దాం. ఆ మార్గం చెప్పమని చెప్పడానికే మళ్లొక్కసారి ప్రయత్నం చేస్తున్నాము. ప్రతిసారి కన్‌క్లూడ్ చేసి, లేదా ఈ ప్రయత్నానికి ఒక మంచి సూచన ఇచ్చేవిధంగా ముందుకు పోవాలి తప్ప. ప్రతి దానికి కాంట్రవర్సీ చేసే విధంగా తూలనాడడం, దానికి మేము జవాబు చెప్పే విధంగా ముందుకు పోయి. ఎక్కడికి తిరిగి కన్‌ప్యూజన్ చేసేది మేము కాదు. మా ఐడియాలజీలో నిండు మనసుతో ముఖ్యమంత్రి గారికి ఉంది, మా సభ్యులందరికీ ఉంది. ఏందీ అంటే, ఏ ప్రయత్నం చేసైనా 42శాతంతోనే ఎలక్షన్స్‌కి పోదామనే సంకల్పం ఉంది కాబట్టే ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతిసారీ కామెంట్ చేసి దానిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరి అయినది కాదు అధ్యక్షా. ధన్యవాదాలు.

శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్) :- అధ్యక్షా, మా గౌరవ ముఖ్యమంత్రి గారిని పట్టుకొని వారు మాట్లాడిన మాటల్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారికి రాహుల్ గాంధీ గారి అపాయింట్‌మెంట్ ప్రతి సందర్భంలో దొరుకుతుంది. ప్రతి సందర్భంలో కలిసి వస్తున్న సందర్భం కూడా బయటి ప్రపంచానికి తెలుసు. ఇటీవలనే అటు ప్రియాంక, ఇటు రాహుల్ గాంధీ గారి మధ్యలో రేవంత్ రెడ్డి గారు, తెలంగాణ ముఖ్యమంత్రి గారికి అరుదైన గౌరవం దక్కింది అనేదానికి ఫోటోలు కూడా మనకు కనిపిస్తున్నాయి. ఇందిరా భవన్‌లో తెలంగాణలోని బి.సి. బిల్లుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన రోజు కూడా వారు అభినందించారు. ఆ తరువాత పార్లమెంట్ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన డిన్నర్‌కి రాహుల్‌గాంధీ గారు ప్రత్యేకంగా రేవంత్ రెడ్డిగారిని, ఉప ముఖ్యమంత్రి గారిని కూడా పిలిచారు. Talkatora Stadiumలో ఆల్ ఇండియా ఓబీసీ సమావేశంలో కూడా కులగణనకు సంబంధించి రేవంత్ రెడ్డిగారి పనితీరును, రాష్ట్రమంత్రి వర్గ పనితీరును మెచ్చుకున్నారు. దేశం మొత్తానికి సంబంధించి తెలంగాణ రోల్ మోడల్ అని చెప్పడం జరిగింది. ఈరోజు వాళ్లు మా నాయకులకు, మా నాయకులకు మధ్య

1*** Expunged as ordered by the Chair
2*** Expunged as ordered by the Chair

విభజన సృష్టించేందుకు చేసే ప్రయత్నం కరెక్ట్ కాదు. 52 సార్లు మా ముఖ్యమంత్రి గారు పోయారు. మా నాయకుడు 52సార్లు వెళ్లింది కూడా ఈ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే వెళ్లడం జరిగింది. మాకు భేషజాలు లేవు అధ్యక్షా. వాళ్లలాగా భేషజాలకు వెళ్లి రాష్ట్రానికి ఇబ్బంది జరిగినటువంటిది వారి నాయకత్వంలోనే అని తెలియజేస్తున్నాను. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గౌరవం ఉన్నది. రాహుల్ గాంధీ వద్ద గానీ, శ్రీమతి సోనియా గాంధీ వద్ద గానీ, మల్లికార్జున ఖర్గే వద్ద గానీ గౌరవం ఉంది. మాది జాతీయ పార్టీ. సందర్భం వచ్చినప్పుడు కలిసి పని చేస్తాం, కలిసి ముందుకు పోతాం. ఈ విధంగా అనుచిత వ్యాఖ్యలు.. వాళ్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అంటేనే కళ్లల్లో నిప్పులు పోసుకుంటారు. ఎందుకో మా రేవంత్ రెడ్డి గారంటే ఇంత ఈర్ష్య, ద్వేషం ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన మూడు రోజుల నుండి కూలిపోవాలని కోరుకుంటున్నారు. 20 మాసాలు దాటింది. బ్రహ్మాండంగా మా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులందరు కూడా బ్రహ్మాండంగా ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తుంటే చూస్తూ ఓర్వలేని సందర్భం.

ఈరోజు బీ.సి.లకు సంబంధించి ఒకటే విషయం, యాభై శాతం క్యాప్ ఎత్తివేయడం కోసం ఆర్డినెన్స్‌పై జరుగుతున్నటువంటి సవరణ బిల్లుపై చర్చ. ఆల్‌రెడీ 42శాతం బిల్లు ఆమోదం పొందింది, కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. బీఆర్ఎస్ ప్రభత్వం యాభై శాతం క్యాప్ వేసినటువంటి దానిని ఎత్తివేయడం కోసం. ఆరోజు యాభై శాతం లిమిట్‌కే వాళ్లు పరిమితమయ్యారు. 2018లో సుప్రీంకోర్టుకి ఏమి ఇచ్చారు అధ్యక్షా. ఈసారే ఈ చట్టానికి అవకాశం ఇవ్వండి, యాభై శాతం పరిమితిలో చేస్తామన్నారు. ఒకవేళ ఈసారి గనుక కులగణన గనుక జరిగి ఉండకపోతే, ఈ ప్రభుత్వం డెడికేషన్‌తో ముందుకు పోయి ఉండి ఉండకపోతే ఈసారి కూడా బిసిలకు అసలు రిజర్వేషన్ పోయేటువంటి పరిస్థితి ఉండేది. మిగతాది అంత కూడా జనరల్‌గా పోయేటువంటి పరిస్థితి ఉండేది. ఈరోజు కులగణన జరగడం వలన ఈ అవకాశం వచ్చింది గనుక బీసి బిడ్డలకు 42 శాతం రిజర్వేషన్ అని ప్రయత్నం చేస్తున్నాము. అర్థం ఉన్నప్పటికీ కూడా ఆలోచించకుండా ఈరోజు అభాండాలు వేసేటువంటి ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరి అయినది కాదని మీద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్ :- అట్లాగే, [3]*** అని ఏదైతే పదం ఉందో దానిని రికార్డుల నుండి డిలీట్ చేస్తున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం) :- అధ్యక్షా, ఈరోజు అసెంబ్లీలో చర్చ చేస్తా ఉంటే, అసలు ఎవరేమి మాట్లాడుతున్నారు, అనుకూలమా, వ్యతిరేకమా అర్థం కావడం లేదు. డొంక తిరుగుడు అంటారు. beating around bush. డొంక తిరుగుడు మాటలతో అసలు సమస్యను పక్కదారి పట్టిస్తున్నారు. ఇది చాలా విచిత్రంగా ఉంది. ఇటువంటి భాషా అక్కడ బయట ఉన్నటువంటి వాళ్లు, ప్రజలు వింటే అందరి మీద నమ్మకాలు పోతయి అధ్యక్షా. ఎమ్మెల్యేలంటే ఇట్లా అబద్ధాలు ఆడాలేమో, ఎమ్మెల్యేలంటే ఇలా మోసం చేయాలేమో, ఎమ్యెల్యేలంటే ఇలా మోసపూరిత మాటలు చెప్పాలేమో, రోజుకోమాట మార్చాలేమో., ఇటువంటి వారే ఎమ్మెల్యేలు అవుతారేమో.. అని ప్రజల్లో ఇటువంటి ఒక చులకన భావం వచ్చేటువంటి అవకాశం కనబడుతుంది.

ఎందువల్లనంటే, ఒకవైపేమో 9th scheduleలో లేనిదే అవదు అని అంటారు. మరోవైపేమో మేము సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని అంటారు. సంపూర్ణంగా మద్దతు ఇస్తూ, 9th scheduleలో ఉండే విధంగా కలిసి పోరాటం చేస్తామని ఎందుకు అనడం లేదనేది నేను మీద్వారా వారిని అడుగుతున్నాను. కేంద్రం, రాష్ట్రానికి మధ్యన ఉన్నటువంటి పని విభజన, లేకపోతే అధికారాల విభజనకు సంబంధించి మనం, మన చేతుల్లో ఏమి లేదు కేంద్ర ప్రభుత్వంలో ఉంది, కేంద్రమే చేయాలి అంటే, కేంద్రం చేయాలంటే మన నుంచి ముందు మన డిమాండ్ బయటకు రావాలి. మన గొంతు

3*** Expunged as ordered by the Chair

వినబడాలి, మన పోరాటం సాగాలి. ఆనాడు ఎన్.టి. రామారావు గారిని చూశాం కదా. మనం అసలు పోరాటమే చేయందే సాధ్యం అవుతుందా? తమిళనాడులో కూడా అప్పుడున్నటువంటి ప్రభుత్వం జయలలిత గారు పోరాటం చేయబట్టే పి.వి. నర్సింహారావు గారు అంగీకరించారు. మరీ ఇప్పుడు నరేంద్ర మోదీ గారు కూడా అంగీకరించవచ్చు కదా.

బీజెపి మిత్రులు మాట్లాడినప్పుడు నాకు ఆశ్చర్యం వేసింది. బీసీ వర్గాలకు అన్యాయం చేస్తున్నారు, అన్యాయం చేస్తున్నారని అన్నారు. నాకు అర్థం కాలేదు. బీసీ వర్గాలకు కేంద్రంలో ఉన్న వారు అన్యాయం చేస్తున్నారా? రాష్ట్రంలో ఉన్నవారు అన్యాయం చేస్తున్నారా? ఇప్పుడు ఎక్కడ ఆగుతుంది? పంచాయతీ అక్కడ వచ్చింది. ఇక్కడ నుండి బిల్లు అయిపోయింది. బిల్లు అయిన దానిని ఆపుతున్న వారు ఎవరు? ఆపేవాళ్లు ఆపి అన్యాయం చేసినట్లా? రాష్ట్రం వాళ్లు అన్యాయం చేసినట్లా? విచిత్రం, విచిత్రంగా వినబడుతుంది. రకరకాలుగా కుంటి సాకులు. రకరకాలుగా అన్నీ, సినిమాల్లో ఆరోజుల్లో నాగభూషణం గారు, ఇటువంటి వాళ్లు ఉండే వాళ్లు. వాళ్లు గుర్తుకు వస్తున్నారు. ఇది సరి అయిన పద్ధతి కాదు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, నేనేమీ అధికార పార్టీకి సపోర్ట్, లేకపోతే ఇంకొకరికి సపోర్ట్ అని నేను మాట్లాడటం లేదు. నేను స్పష్టమైనటువంటి అవగాహనతో మాట్లాడుతున్నాను. మా పార్టీలో కూడా ఈరోజు ఉదయం మా జనరల్ సెక్రటరీ రాజా గారు కూడా అభినందనలు చెప్పి వెళ్లారు. మీ రాష్ట్రప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ తీసుకురావడం మంచిగ చేసిందని, దానిమీద మంచిగా ఫైట్ చేయండని అభినందించడం జరిగింది. ఆనాడు ఎస్సీ వర్గీకరణ కూడా రాష్ట్ర ప్రభుత్వం చేసింది. నాకు తెలిసి it is a revolutionary step forward. ఇంతవరకు ఏ రాష్ట్రంలో కూడా చేయలేదు. దీనిపైన మనం తీసుకొని ముందుకు వెళదాం. ఈవాళ్ళ మీ మంత్రులు ఎంతమంది ఉన్నారు. లేకపోతే ముఖ్యమంత్రి ఏమిటి,ఆ ముఖ్యమంత్రి ఏంటి, ఈ ముఖ్యమంత్రి ఏంటి.. ఇవీ వెనకటినుండి వస్తున్నటువంటి వరుస క్రమంలో కొన్ని చేర్పులు, మార్పులు జరుగుతూ ఉంటాయి. ముందు ఇది అయితే, అన్నీ ఆటోమేటిక్‌గా అన్ని ఆర్డర్‌లో పడతాయి.

11.50 ఉ. మేము అందుకనే సీపీఐగా స్పష్టంగా చెప్తున్నాం. మనమందరం చిత్తశుద్ధితో కలుద్దాం. ఇందాక ప్రభాకర్ గారు చెప్పినట్లుగా మూడ్ ఆఫ్ ద హౌస్..., అంటే, అల్టిమేట్‌గా... నాకు తెలిసి, నోబడీ విల్ అపోజ్ ఇట్. కానీ, మనం ఎన్ని శాపనార్థాలు.., ఎన్ని రకాలుగా మాట్లాడినా, ఫైనల్‌గా పాసింగ్ ఆఫ్.... చెప్పినప్పుడు అందరం చేతులెత్తాల్సిందే. మరి అందరం చేతులెత్తినప్పుడు, అంటే, మూడ్ ఆఫ్ ద హౌస్ యునానిమస్‌గా అయినప్పుడు గవర్నరు గారి బాధ్యత కూడా ఉంది. గవర్నరు గారు దీనిని మరలా పైకి పంపియ్యడమంటే, ఇది అన్యాయం. అంటే, గవర్నరు వ్యవస్థను అడ్డం పెట్టుకొని దుర్వినియోగం చేస్తున్నట్లుగానే భావించవలసినటువంటి అవసరముంటుంది. అందువల్ల, ఏకగ్రీవంగా తీర్మానం చేసినా, ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించినా కూడా... దానికి కూడా ఆమోదం లేకపోవడమనేది మంచి పద్ధతి కాదు. అది చేయాలని నేను కోరుతున్నాను.

అదేవిధంగా మోదీ గారిని..., మన బీజేపీ మిత్రులు అక్కడికి వెళ్ళాలి. వెళ్ళి, పీవీ నర్సింహారావు గారు అంగీకరించినప్పుడు మీరు ఎందుకు అంగీకరించరు? మీరెందుకు....రాహుల్‌గాంధీ పోరాటం చేశారా?... రాహుల్‌గాంధీ గారి చేతిలో అధికారం లేదుకదా! రాహుల్‌గాంధీ కాదు కదా చేయాల్సింది! రాహుల్‌గాంధీ ఏం చేస్తారు?

(ప్రతిపక్ష బీజేపీ సభ్యులు హామీ ఇచ్చారు కదా అనడిగారు)

హామీ ఇస్తారండీ. ఫైట్ చేస్తాం. ఫైట్ చేయాలి వాళ్ళైనా. హామీ ఇవ్వకుండా ఎలా ఉంటారు? హామీ ఇచ్చే కదా ఫైట్ చేస్తోంది. పట్టువదలని విక్రమార్కుడిలాగా ఇది నాలుగోసారి కూడా పెడతానే ఉన్నారు. మరి ఎక్కడో ఒక చోట ఫైట్ జరగాల్సిందే కదా! మీరు హామీ ఇచ్చారు కాబట్టి, మీరు చావండని వదిలేస్తారా? అడుగుతారు, రాష్ట్రప్రభుత్వం వారు మా హక్కు ఇది, లేకపోతే బీసీల తరపున మేమడుగుతున్నాం అని చెప్తారు. చెప్పినప్పుడు దానిని అంగీకరించి, అంగీకరింపజేయవలసిన బాధ్యత పైనుండే వాళ్ళకుంటుంది.

వాళ్ళకు సపోర్టు ఉండేటువంటి వాళ్ళకి, ఇక్కడుండే వాళ్ళకి ఉంటుంది.

అధ్యక్షా, ఇవి ఎన్ని చెప్పినా, ఇవన్నీ కుంటి సాకుల్లాగా కనబడుతున్నాయి. ఇవన్నీ కుంటి సాకులే. వాళ్ళ ప్రయత్నం వాళ్ళు చేశారు. మన ప్రయత్నమేదో మనం చేద్దాం. మనమందరం ఏకగ్రీవంగా తీసుకెళ్దాం. ఆ విధంగా చేయడం ద్వారా ఇవాళ మన ప్రజలకి మీరు అవున్నా, కాదన్నా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలలో ఇవాళ చైతన్యం వచ్చేసింది. ఎవరు ఆపాలన్నా ఆపలేరు. తాత్కాలికంగా ఆపగలుగుతారు తప్పితే, ఎవరు ఆపాలన్నా ఆపలేరు. ఒకవేళ ఓసీలలో ఎవరైనా బాగా యాక్టివ్‌గా ఉండి, ఒకళ్ళిద్దరికి అవకాశముంటుందేమో తప్పితే, కాలమంతా మారిపోతోంది. ఇవాళ కూడా మనం చూస్తున్నాం అధ్యక్షా, పంచాయతీలలో గానీ, లేకపోతే మండలాలలో గానీ, ఓసీ సీట్లలో కూడా బీసీలనే పెడుతున్నాం. ఓసీ సీట్లలో కూడా బీసీలనే పెడుతున్నామెందుకంటే, వాళ్ళ శక్తిసామర్థ్యాలను ఇవాళ ప్రజలు కూడా గుర్తిస్తున్నారు. ఇతర అవకాశాలను గుర్తిస్తున్నారు. అందువల్ల, పక్కదారి పట్టించకుండా....

ఇవాళ ఇంకో సమస్యవచ్చింది. మతం. ముస్లిం మతం. మతం అనే పేరు ఎక్కడుంది అధ్యక్షా? ఇందులో. ముస్లిం.. విశ్వాసం. ఆ విశ్వాసాన్ని పాటించే వాళ్ళలో కులాలున్నాయా? లేవా? అందులో వెనకబడిన కులాలున్నాయా? లేవా? కేంద్రంలో కూడా ఇచ్చారు కదా! కేంద్రంలో కూడా దూదేకులు వంటి కులాలకు రిజర్వేషన్ ఇచ్చారు కదా! హిందువుల్లో కూడా పలు కులాలున్నాయి. హిందువుల్లో కూడా ఉన్నాయి కదా అధ్యక్షా. అంటే, హిందువులందరూ ఒకే కులం కిందకు రారు కదా! ముస్లింలలో కూడా కులాలున్నాయి. అందులో వెనకబడిన కులాలున్నాయి. గుర్తించి ఇస్తే నష్టమేముంది? దానికి మతం అనే రంగు ఎందుకు పులుముతారు? దానికి రంగు పులిమితే హిందువులకు కూడా రంగు పులమాల్సి వస్తుంది కదా? అందువల్ల ఇటువంటి అనవసరమైనటువంటి వాదోపవాదనలు, అనవసరమైనటువంటి విమర్శలు పక్కనబెట్టి, ఈ హక్కులను మనం సాధించుకోవడం కోసం అందరూ కలిసి ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదింపజేయాలి. ఈ బిల్లు ఆమోదం అయిన తరువాత, మన గవర్నరు గారు కూడా ఈ బిల్లుకు సంపూర్ణంగా ఆయన అస్సెంట్ ఇచ్చి అంగీకరించాలని నేను మీద్వారా కోరుతూ, నమస్కారం.

డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి (పరిగి):- అధ్యక్షా, ఇంతకు ముందు కె.టి.రామారావు గారు మాట్లాడుతూ బీసీ బిల్లులకు వ్యతిరేకంగా గతంలో గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి, గౌరవ ముఖ్యమంత్రిగారి బంధువు కోర్టులో కేసు వేశారని చెప్పారు. దానిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా సభ తరఫున మీకు విన్నవిస్తున్నాను. గతంలో కేసీఆర్ గారు.... అప్పుడు నేను 14వ శాసనసభలో ఉన్నాను. అప్పుడు సభ అంతా కూడా బీసీలపైన మనం ఒక బిల్లు తీసుకురావాలంటే తెస్తామని చెప్పి కూడా ఆ ప్రభుత్వం ప్రయత్నం కూడా చేయలేదన్న విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- గౌరవ కేటీఆర్ గారు గౌరవ ముఖ్యమంత్రిపై చేసిన సత్యదూరమైన వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) స్పీకర్ సార్, ముఖ్యమంత్రి గారు కూడా మాట్లాడారు కదా! ఆ వ్యాఖ్యలు తీసేయండి. స్పీకర్ సార్, మైకివ్వండి సార్... ఏం బుల్డోజింగ్ సార్?

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క (గౌరవ పంచాయతీరాజ్ శాఖామాత్యులు):- అధ్యక్షా, కేటీఆర్ గారు మాట్లాడుతూ ఇంకెన్నిసార్లు ఈ బిల్లులు పెడతారని వ్యాఖ్యానించడం జరిగింది. వాళ్ళు 2018లో తీసుకొచ్చినటువంటి పంచాయతీరాజ్ చట్టంలో 50 శాతం మాత్రమే రిజర్వేషన్ ఉండాలి అని చెప్పారు. ఏ రాష్ట్రంలో కూడా చట్టాలు అట్లా లేవు సార్. సీలింగ్, క్యాప్ గతంలో వాళ్లు రాష్ట్రంలో పెట్టడం జరిగింది కాబట్టి, దానిని సవరించడం కోసం ఈరోజు సవరణ బిల్లుని పెట్టడం జరిగింది సార్.

అదేకాకుండా ఆర్థికంగా ఏదో చేస్తారన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలున్నాయి కాబట్టే, ఆర్థిక సర్వే చేయించడం జరిగింది. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఎడ్యుకేషన్ అవకాశాలు, తరువాత

వాళ్ళ జీవన ప్రమాణాలు పెరగాలి అనే ఉద్దేశ్యంతోటే ఈరోజు ఈ సర్వేని కూడా చేయడం జరిగింది సార్. దానిలో 42 శాతం స్థానికసంస్థలకు సంబంధించినది ఉంది. తరువాత ఎంప్లాయ్‌మెంట్, ఎడ్యుకేషన్‌కు సంబంధించింది కూడా ఉంది. ఆ ఆర్థిక అసమానతలు తొలగిపోవాలంటే ఉపాధి కూడా ఉండాలి సార్. అందుకోసం ఎకనామికల్ సర్వే కూడా చేయడం జరిగింది సార్.

అదేకాకుండా ఆరోజు 50 శాతం సీలింగును మేము పెట్టలేదు, సుప్రీమ్ కోర్టు పెట్టడం మూలంగా మేము అక్కడికే పరిమితమైనాం అని అన్నరు సార్. మేము ఈరోజు ఫైట్ చేస్తున్నాము. మరి మీరు ఆరోజు ఆ కోర్టు తీర్పుని సవాలు చేస్తూ, లేదా వేరే రకంగా యాజిటేషన్ ఏమైనా చేసినటువంటి దాఖలాలున్నాయా? అనంటే, ఏదీ జరగలేదు సార్. కాబట్టి, వాళ్ళ ఉద్దేశ్యం ఎట్లున్నదంటే, ఈ బిల్లు రాకూడదని మనసులో ఉంది, ఈ రిజర్వేషన్ జరగకూడదనేది. అందుకనే వాళ్ళు కనీసం కులగణనలో పాల్గొని వివరాలు ముఖాముఖి ఇవ్వలేకపోయారు. మరి మేము...., అక్కడున్నాయి చూసుకోండి అంటే..., అందరూ రాష్ట్రంలో ఉండేవాళ్ళందరూ అట్లనే చూసుకోండనంటే కులగణన జరిగేదా సార్? కాబట్టి, అవి బాధ్యతారాహిత్యమైనటువంటి పదాలు సార్.

అదేవిధంగా, సీఎం గారి బంధువులెవరో ఉన్నారన్నారు. కేసీఆర్ గారి కుటుంబంలో వాళ్ళ బంధువులు, వాళ్ళ చుట్టాలు బీజేపీలో ఉన్నారు, కాంగ్రెస్‌లో ఉన్నారు, ఎక్కడెక్కడో ఉన్నారు. ఎవరో బంధువులు ఎక్కడో ఏదో చేసిన్రని దాన్ని పార్టీ సిద్ధాంతాలకు, పార్టీ విధానాలకు అంటగట్టడం... ఇది సరైనది కాదు సార్. ఇది తప్పు.

SRI T. HARISH RAO (Without Mike):- He is a Member of the Congress Party Sir.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క (గౌరవ పంచాయతీరాజ్ శాఖామాత్యులు):– అదే కాకుండా ఇంకొక కామెంట్ ఏమి చేస్తారంటే? మేము, మా నాయకుడు చిత్తశుద్ధితో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఒప్పుకున్నడు. మనకూ, సెంట్రల్ ఎలక్షన్లకూ మధ్య 6 నెలలే సమయముండె. ఖచ్చితంగా గవర్నమెంట్ వస్తుంది, మనవైనా చేసుకోగలుగుతామని ఆశ. సేమ్ టైమ్‌లో బీజేపీలో కూడా మరి బీసీ ప్రధాని అని చెప్పుకుంటున్నారు. ఆయనైనా చేస్తాడేమోనని ఆశతోటి మేము ఇన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాం.

ఆరోజు వీళ్ళు కూడా 12 శాతం రిజర్వేషన్స్ ఫర్ ముస్లిమ్స్ అని చెప్పడం జరిగింది. కేవలం ఇక్కడ తీర్మానం చేసి అక్కడికి పంపించారు. అంతేతప్ప, దానిమీదేమైనా ఫైట్ చేశారా? మరి వీళ్ళేమైనా కేంద్రంలో అధికారంలోకి వస్తారనే ఆలోచన ఉండేనా? ఆరోజు. మాకైనా ఆశ ఉంది. మాది జాతీయ పార్టీ కాబట్టి, మా నాయకుడు చిత్తశుద్ధితో ఉన్నాడు కాబట్టి, మాకు అలయన్స్ పార్టీలున్నాయి కాబట్టి, ఖచ్చితంగా మేము చేయాలనేటువంటి దృక్పథంతోటి మేము చేస్తున్నాము. కానీ ఇట్లా, ప్రతీ దాన్నీ ఇది తప్పు, ఇది తప్పు అంటే...., తమిళనాడులో కూడా ఎంజీఆర్ గారు తీసుకొస్తే, తరువాత కూడా జయలలిత గారు మైనారిటీ ప్రభుత్వం ఆనాడుండె. ఆరోజు మరి మన తెలుగు బిడ్డ డాక్టర్ పీవీ నరసింహారావు గారి ఆధ్వర్యంలో ఈ రిజర్వేషన్ 50 శాతం పెంచి, 9వ షెడ్యూల్‌లో చేర్చి, ప్రొటెక్షన్ తీసుకొచ్చి, 69 శాతం రావడం జరిగింది. అంటే, జనవరి 24, 1980లో అప్పటి తమిళనాడు సీఎం ఎంజీ రామచంద్రన్ గారి నాయకత్వంలో ఈ రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభమైతే, సెప్టెంబరు 25, 1991 కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వముంది, జయలలిత గారు ఆరోజు మన ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి, మరి ఆనాడు మన ప్రభుత్వం కూడా ఇట్లాంటివన్నీ కూడా సానుకూలంగా ఆలోచించింది. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా చేయడం జరిగింది సార్.

ఇప్పుడు కూడా మేమందరం ఒకటే కోరుతున్నాం. కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం, ఇక్కడున్నటువంటి 8 మంది ఎంపీలు..., మాకు ఎనిమిదిమందినిచ్చిన్రు, వాళ్ళకు ఎనిమిదిమందినిచ్చిన్రు. హాఫ్. కాబట్టి, ఇది రావలసింది కూడా ఎక్కడుంది? కేంద్రం దగ్గరుంది. కాబట్టి, ఇక్కడున్నటువంటి 8 మంది ఎంపీలు, దానిలో ఇద్దరు కేంద్రమంత్రులున్నారు. ఇక్కడ ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్నారు... సేమ్ టైమ్‌లో. అందరికీ తెలుసు, కేంద్రం దగ్గర ఆగింది. కేంద్రం మీద ఒత్తిడి

రావాలి. రాష్ట్రపతి దగ్గర కూడా ఆగింది కాబట్టి, గతంలో తమిళనాడులో ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా రాష్ట్రపతి గారికి, అదేవిధంగా గవర్నరు గారికి కూడా సుప్రీమ్ కోర్టు... మన బిల్లుని ఆమోదించమనే తీర్మానాన్ని గైడ్ చేసే విధంగా రావాలని ఆశిస్తున్నాం సార్.

మేమేదో బీసీలను మోసం చేయాలనుకునో, ఇంకోటో అనుకుంటే ఇన్నిసార్లు తీసుకొచ్చేవాళ్ళమే కాదు. వాస్తవానికి మన గవర్నమెంట్ డిసెంబరు 2023లో అధికారంలోకి వచ్చింది. మరి ఆ ఫిబ్రవరిలో లోకల్‌బాడీ ఎలక్షన్స్ టైమ్ అయిపోయింది సార్. మేమట్లా దాటవేయాలంటే అప్పుడే ఎలక్షన్స్ పెట్టి, తరువాత చూసుకుందామనుకునేటోళ్ళం. కానీ, ఈరోజు వరకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్న దృష్ట్యా, దయచేసి ఎలాంటి భేషజాలకు వెళ్ళకుండా, బీసీల యొక్క ప్రయోజనాలను అట్టడుగువర్గాల యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లుకి అందరూ మద్దతు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

12.00 మ. **MR. SPEAKER**:- Discussion is over. The question is:

"That the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025 be taken into consideration."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

CLAUSE-2, CLAUSE-1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clause-2, Clause-1 enacting formula and long title and they are before the House.

The question is:

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"That Clause 2 Clause-1, enacting formula and long title do stand part of the Bill".

Now, I request the Minister for Panchyat Raj to move the Motion for passing the Bill.

SMT. ANASUYA SEETHAKKA DANASARI (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025 be passed."

MR.SPEAKER:- Motion moved.

"That the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2025 be passed."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is passed.

THE TELANGANA ALLOPATHIC PRIVATE MEDICAL CARE ESTABLISHMENTS (REGISTRATION AND REGULATION) (REPEAL) BILL, 2025.

MR.SPEAKER:- Now, I request the Minister for Health, Medical and Family to move the motion for leave to introduce the Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) (Repeal) Bill, 2025.

SRI C.DAMODAR RAJANARASIMHA (HON'BLE MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the leave be granted to introduce the Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) (Repeal) Bill, 2025."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) (Repeal) Bill, 2025" be introduced.

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced.

MR. SPEAKER:- Now, I request the Minister for Health, Medical and Family Welfare to move the Motion for taking into consideration of the "Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) (Repeal) Bill, 2025."

SRI C.DAMODAR RAJANARASIMHA (HON'BLE MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) (Repeal) Bill, 2025" be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. Now, discussion for consideration of the Bill. I request the Minister for Health, Medical & Family Welfare may explain the salient features of the Bill.

SRI C.DAMODAR RAJANARASIMHA (HON'BLE MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE):- Hon'ble Speaker Sir, the statement of objects and reasons of the Bill.

"The erstwhile Andhra Pradesh Government enacted the Andhra Pradesh Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) Act, 2002 to provide for the registration and regulation of private medical care establishments in the State of Andhra Pradesh and for the matters connected therewith. The said Act was in force in the combined State of Andhra Pradesh as on 2-6-2014 and has been adapted to the State of Telangana under Section 101 of the Andhra Pradesh Re-organization Act, vide notification issued in G.O.Ms. No.111, Health, Medical and Family Welfare Department, dated 29-12-2015.

Government of Telangana have adopted the Clinical Establishments Act, (Registration and Regulation) 2010 (Central Act No.23 of 2010) in its application to the State of Telangana, by passing a resolution in the Legilsative Assembly on 25-3-2017 and in the Legislative council on 27-3-2017 under Clause (1) of Article 252 of the Constitution of Inida and the same has been informed to the Government of India vide letter dated 5-2-2022.

Subsequent to the adoption of Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Central Act NO.23 of 2010) to the State of Telangana, the purpose of the Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) Act, 2002 (Act No.13 of 2002) has become obsolete.

Therefore, the Government have decided to repeal the Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) Act, 2002 (Act No.13 of 2002) in its application to the State of Telangana so as to apply the provisions of the Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Central Act No.23 of 2010) to the State of Telangana.

This Bill seeks to give effect to the above decision Sir."

డా.కల్వకుంట్ల సంజయ్ (కోరుట్ల):- ధన్యవాదాలు అధ్యక్ష. ఎప్పుడూ మా ఆరోగ్య శాఖా మంత్రిగారు ఏ బిల్లు తీసుకువచ్చినా, ఏ యాక్ట్ తీసుకువచ్చినా, మా పార్టీవైపు నుంచి ఎప్పుడూ వారికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతునే ఉన్నాం. కానీ, ఇవాళ బాధతో చెబుతున్నాను. పొద్దున నుండి ఆరోగ్య శ్రీ సేవలు బంద్ అయిపోయాయి, మంత్రిగారికి ఆ విషయం తెలుసు. ఆరోజు ఆరోగ్యశ్రీకి 5 లక్షల రూపాయలది, పది లక్షలు చేశాం, అని చెప్పి పెద్ద పెద్ద మాటలు ఈ అసెంబ్లీలో కూడా మాట్లాడాము. కానీ, 5 లక్షలది కోటి రూపాయలు

చేసినామా, 5 లక్షలది 20 కోట్లు చేసినామా, అన్నది కాదు, కనీస బిల్లు ఇవ్వట్లేదు. ఆరోగ్య శాఖా మంత్రిగారు నేను ఎప్పుడు పోయినా, ఏ విషయంలోనైనా సంపూర్ణంగా నాకు మద్దతిస్తారు, డాక్టర్ సంజయ్‌గారు చెప్పిన సమస్య వెంటనే తీర్చాలని చెబుతా ఉంటారు. మరి ఎక్కడి నుండి ప్రాబ్లం వస్తోందో నాకు అర్థం అవడం లేదు. ఇవాళ మనం Private Medical Care Establishment Act గురించి చర్చిస్తున్నాం. లా రిపీల్ చేస్తున్నాం. సమస్య ఏమిటంటే అన్ని ప్రైవేటు మెడికల్ ఆసుపత్రులలో అసలు ట్రీట్‌మెంట్ ఇవ్వడం బంద్ చేసిన తరువాత ఇక్కడ కూర్చొని ఏం మాట్లాడుతున్నాం? కనీసం వాళ్ళు బిల్లులు ఇవ్వలేదు, హాస్పిటల్స్ ఎలాగో సర్వ్ చేయడం లేదు. సర్వ్ చేయనప్పుడు what are we talking about? మళ్ళీ ఇంతకు ముందు కూడా చాలా సార్లు చెప్పాము, చిన్న చిన్న సమస్యలు కూడా మా హాస్పిటల్స్‌గానీ, నా కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లిలో కానీ.. దేని గురించి మాట్లాడినా ఒక్కటి కూడా నెరవేరలేదు. ఇదే సమస్య నేను డే వన్, ఈ అసెంబ్లీలో కాలు పెట్టినప్పుడు చెప్పిన సమస్యలు, ఇవాళ 22 నెలల తరువాత కూడా సిమిలర్ సమస్యలున్నాయి.

ఇవాళ ఎంత బాధాకరం అంటే, ఈ మధ్యనే చాలా ఏండ్ల తరువాత 'మంచం పట్టిన మాన్యం' అని న్యూస్ చదివాను. ఆ న్యూస్ గురించి మా చినప్పుడు చెప్పేవారు. ఇన్ని సంవత్సరాలు పోయింది. ఎక్కడ ఈ ప్రాబ్లం వస్తా ఉంది? ఎందుకంటే, నాకు తెలిసి ఆరోగ్య శాఖ మంత్రిగారు అన్ని విషయాలలో ముందు, ముందుకు పరిగెడుతా ఉంటారు. మరి తనని ఎవరైనా ఆపుతున్నారా? సంబంధిత బిల్లులు ఇవ్వడం లేదా? తనకి సంబంధించిన ఫైనాన్షియల్ బిల్స్ ఆపేస్తున్నారా? ఆరోగ్య శాఖామంత్రిగారిని ముందుకు వెళ్ళనీయకుండా చేస్తున్నారా అని నాకు డౌట్ వస్తోంది. ఎందుకంటే, నేను నా స్వంత నియోజకవర్గంలో స్టాఫ్ గురించి గానీ, మా మెట్‌పల్లి హాస్పిటల్ కూలిపోయే పరిస్థితిలో ఉందంటే ఆరోగ్య శాఖామంత్రిగారు వెంటనే రెస్పాండ్ అయి, సంబంధించిన అధికార్లకు కూడా ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకోండని, అక్కడ కొత్త హాస్పిటల్ 75 శాతం అయిపోయింది, వెంటనే బిల్లులు చెల్లించి ఆసుపత్రిని పూర్తి చేయండని చెప్పి ఆయన నా ముందరే అందరికీ ఫోన్ చేశారు. మూడు, నాలుగు సార్లు ఫోన్ చేశారు. అయినా కూడా ఒక్క ఇటుకపెల్లు పేర్చలేదంటే, ఏమి జరుగుతా ఉందో దయచేసి స్పీకర్‌గారు మీరు ఇందులో జోక్యం చేసుకోవాలని చెప్పి, మీరు పెద్దలు.. ఏది చూసినా మానవీయ కోణంలో చూస్తారని చెప్పి, నాకు స్పీకర్‌గారి గురించి కూడా బాగా తెలుసు, మీరు కూడా ఈ విషయంలో ఇన్‌వాల్వ్‌మెంట్ తీసుకొని, సంబంధిత ఆరోగ్య శాఖా మంత్రిగారిని, అదే విధంగా ఫైనాన్స్ మంత్రిగారిని కూడా కోరుతున్నా.. మనం అందరం మీటింగ్ పెట్టి దయచేసి ఇది కొంచెం చూడాలి.. ఇంకొక విషయం.. మళ్ళీ మొన్న నేనిక్కడికి వస్తా ఉంటే, మా ఆశా వర్కర్లందరూ నా ఇళ్ళు చుట్టు ముట్టినారు. ఇవాళ కూడా అరెస్టులు చేశారని న్యూస్ వస్తా ఉంది.

12.10 మ. అధ్యక్షా నేను ఇక్కడికి వస్తుంటే మా ఆశా వర్కర్లు అందరూ నా ఇంటిని చుట్టుముట్టారు. ఇవాళ కూడా అరెస్టులు చేశారని ఇప్పుడు న్యూస్ వచ్చింది. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రెండున్నరవేల జీతాన్ని పదివేల రూపాయలకు పెంచాము. మీరు ఆ రూ.10,000లను రూ.18,000లకు పెంచుతామని చెప్పారు. మీరు చెప్పారు. మీరు పెంచలేదని నేను చెప్పడం లేదు. మనం ఈరోజు ప్రతీ ఒక్క పనినీ గ్రౌండ్ లెవెల్లో ఆశా వర్కర్లతో చేపిస్తున్నాము. కాబట్టే వాళ్ళు జీతాలు పెంచమని అడుగుతున్నారు. They deserve for it Sir. మీరు పెంచుతామన్నారు. మీరు మీ మేనిఫెస్టోలో పెట్టినవి చాలా చేయలేదు. మేము అది అడగము. ఈరోజు ఏ పని జరిగినా ఆశా వర్కర్లతోనే ఈ ప్రభుత్వం చేపిస్తావుంది. ఫీల్డ్ విజిట్స్ కానీ, ఫీవర్ విజిట్స్ కానీ అన్నీ కూడా ఆశా వర్కర్లతోనే చేపిస్తున్నారు. ఇక్కడ ఫైనాన్స్ మినిస్టరుగారు ఉన్నారు. వారిని కూడా రిక్వస్టు చేస్తున్నాను. వెంటనే ఆరోగ్య శ్రీ బిల్లులు ఇప్పించి, పేషెంట్లకు కష్టం కాకుండా.. అన్ని ఆసుపత్రులలో

ఈరోజు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేసే పరిస్థితికి వచ్చిందంటే మీరు అర్థం చేసుకోవాలి అధ్యక్షా.

అదేవిధంగా ఆశా వర్కర్ల జీతాలు. అధ్యక్షా, ఇది ఆరోగ్యశాఖ మంత్రిగారికి. కొన్ని ఆసుపత్రులలో.. చాలా మందికి తెలిసే ఉంటుంది టెల్మా అంటే బిపికి వేసుకునే సామాన్యమైన గోలి. ఆ గోలి కూడా ఆసుపత్రులలో అందుబాటులో లేవు అధ్యక్షా. ఒక చిన్న విషయం అధ్యక్షా. జనగాంలో సి.టి. స్కాన్ మెషిన్ పెట్టి మూడు నెలలు అవుతుంది. ఇప్పటివరకు ఆ మెషిన్ ఇన్‌స్టాలేషన్ చేసి స్టార్ట్ చెయ్యలేదు. మూడు నెలలు అయిపోయింది. ఆరోగ్యశాఖ మంత్రిగారిని ఇండిపెండెంట్‌గా పెట్టి వారు ఈ పనులనీ వెంటనే జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇప్పుడు వైరల్ ఫీవర్లు స్టార్ట్ అయ్యాయి. సీజనల్ వ్యాధులు స్టార్ట్ అవుతాయి. వర్షాలు పడ్డాయి, వరదలు వచ్చాయి. వందకు వంద శాతం సీజనల్ వ్యాధులు స్టార్ట్ అయ్యాయి. ఆసుపత్రుల్లో మందులు లేవు. కనీస సౌకర్యాలు లేవు. మా కోరుట్లలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభించి రెండు సంవత్సరాలు అయింది. అక్కడ సిబ్బంది లేక ఆసుపత్రి ఖాళీగా పడి వుంది. ఒక్క స్టాఫ్ లేరు. దానిగురించి నేను చాలా సార్లు రిక్వస్టు చేశాను. ఇప్పుడు సీజనల్ వ్యాధులు వస్తున్నాయి.

మనం ప్రైవేటు ఆసుపత్రుల బిల్లుల గురించి మనం మాట్లాడుతున్నాము. కానీ మన ప్రభుత్వ ఆసుపత్రులను మాత్రం బలోపేతం చేసుకోవడం లేదు. 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించి రెండు సంవత్సరాలు అయింది. అందులో ఇప్పటివరకు సిబ్బందిని నియమించే పరిస్థితి లేదు. ప్రజలు మళ్ళీ ప్రైవేటు ఆసుపత్రుల వైపు వెళుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే పరిస్థితి ఎలా ఉంటుందో మీకు తెలుసు. గత మూడు నెలల నుంచి రాష్ట్రం డిప్లియేషన్‌లో ఉంది. రాష్ట్రంలో ఆదాయం పడిపోయింది. ప్రజల దగ్గర డబ్బులు లేవు. మళ్ళీ వాళ్లందరినీ మనం ప్రవేటు ఆసుపత్రులకు పంపించే పరిస్థితి రాకూడదు అధ్యక్షా. దయచేసి వెంటనే గవర్నమెంటు దీనిమీద యాక్షన్ తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా.

Dr. PALVAI HARISH BABU (SIRPUR):- The Telangana Allopathic Private Medical Care Establishments Act of 2002 by repealing the Clinical Establishment Act of 2010, the Central Act, 2010. దీన్ని అమలుచేస్తున్న మంత్రిగారికి, 2002 యాక్ట్‌ని రిపీల్ చేస్తూ ఈ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌ని తెలంగాణ వ్యాప్తంగా అమలుచేయడానికి బిల్‌ని రిపీల్ చేయడానికి ఏదైతే చట్టం తీసుకువస్తున్నారో అందుకు మంత్రిగారికి మద్దతు తెలుపుతూ రెండు అంశాలు మాట్లాడతాను.

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ వలన చాలా advantages ఉన్నాయి. వైద్య సంస్థలు, డాక్టర్ల మీద పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్న దాఖలాలు కూడా మనం చూస్తున్నాము. ప్రైవేటు వైద్య సంస్థలు కానీయండి, ప్రభుత్వ వైద్య సంస్థలు కానీయండి. వీటిని మాత్రం మనం సహించవలసిన అవసరం లేదు. చాలా మంది పేషెంట్లను టెర్మినల్ స్టేజ్‌కు తీసుకువచ్చి, పేషెంటుకి ఏమైనా అయితే అక్కడున్న డాక్టర్లని, వ్యవస్థలో ఉన్న భాగస్వాములని, స్టేక్ హోల్డర్స్‌ని కూడా నిందించే కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతోంది. దీన్ని అరికట్టాల్సిన అవసరం ఉంది. I request the Hon'ble Minister to implement this Clinical Establishment Act, in a letter and spirit Sir.

అలాగే ఒక వారం రోజుల క్రితం కాగజ్‌నగర్‌లోని కమ్యూనిటీ హాల్ సెంటరుకి వెళితే అక్కడ క్లాస్ -4 అవుట్ సోర్సింగ్ ఎంప్లాయూస్ అటెండర్లు, స్వీపర్లు, స్కావెంజర్లు.. వాళ్ళకి ఆరు నుంచి ఎనిమిది నెలలుగా అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ వాళ్ళు జీతాలు ఇవ్వడం లేదు. ఈఎస్ఐ, పిఎఫ్ కూడా ఇవ్వడం లేదు. వాళ్ళని చాలా ఇబ్బందులు పెడుతున్నారు. అప్పుడు తెలంగాణ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ గారు అక్కడకి రావడంతో వారికి కూడా కంప్లెయింట్ చేయడం జరిగింది. ఇంతవరకు ఏ చర్యలు తీసుకోలేదు అధ్యక్షా. వారు కేవల రూ. 10 వేలు, రూ. 12 వేల రూపాయల జీతంతోనే జీవనం

సాగించాలి. వాళ్ళు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నారు కాబట్టి, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని వారందరికి నెల మొదటి వారంలో లేదా చివరి వారంలో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ(గౌరవ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు డా. సంజయ్ గారు, హరీష్ గారు జనరల్‌గా ఆరోగ్యశాఖలో ఉన్న సమస్యలు, ప్రత్యేకంగా ఈ ఆరోగ్యశ్రీకి సంబంధించిన సమ్మె, ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలు నిలిపివేయడం, దాన్ని తక్షణమే ప్రారంభించాలని, పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని ప్రభుత్వానికి తెలియజేసారు.

ప్రైవేటు హాస్పిటల్ ఆర్గనైజేషన్స్‌తోని చర్చలు జరిపాము, వారికి అస్సూరెన్సు ఇచ్చాము. పేమెంట్ పెంచి ప్రతీ నెలా ఆరు నుంచి ఏడు వాయిదాలలో ఈ పేమెంట్లు అన్నీ క్లియరు చేయాలని వారితో మేము మాట్లాడాము, చర్చించాము. మళ్ళీ ఈరోజు ఒకసారి చర్చించి ఈ అంశాన్ని ముగిస్తామనే విషయాన్ని నేను తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రధానంగా ఆరోగ్య శాఖలో ఉన్న సమస్యలు.. 1) Infrastructure, 2. H.R. ఇది చాలా ప్రధానమైనది. అంచెలంచలుగా infra ని consolidate చేసుకుంటూ H.R ని fill-up చేసుకుంటూ ముందుకుపోతున్నాము. ఉదాహరణకు వారు కోరుట్లలోని 100 పడకల ఆసుపత్రి గురించి చెప్పారు. అది ప్రారంభించినా మాకు H.R లోపం ఉందని చెప్పారు. Very shortly we will take a call as I promised you Sir.

క్లాస్-4 ఉద్యోగుల పేమెంట్లు పెండింగులో ఉన్నాయన్నారు. మా కమిషనర్ అక్కడ విజిట్ చేశారు. చాలా మటుకు we are trying to fulfill whatever commitment is there దానితో పాటూ అందరికి జీతభత్యాలు సమయానికి పేమెంట్ చేసే దిశగా మేము కృషి చేస్తున్నాము అధ్యక్షా. కానీ ఈ శాఖకు సంబంధించి ప్రధానంగా రాబోయే ఆరు నెలలు లేదా సంవత్సరంలో మెడికల్ ఎడ్యుకేషన్, వైద్యవిధాన పరిషత్. జిజిహెచ్ఎ, ప్రైమరీ హెల్త్ సెంటర్లు వీటన్నిటినీ మార్చే విధంగా ఇన్ఫ్రా ఉండాలి, దానికనుగుణంగా హెచ్.ఆర్ ఉండాలి. ఈరోజు డ్రగ్ ఇన్స్యూ రిజాల్వ్ అయింది. చాలా మటుకు డ్రగ్స్ లేవనే కనిపిస్తుంది. కంప్లెయింట్ లేదు. కానీ మనం ఎంత చేసినా we are directly communicated to the common man. మనం చేసుకుంటూ పోవాలి. సరే కొన్ని జాగలల్లో లోపాలు ఉంటాయి. We have to accept it and at the same time మనం ఆ సేవలను, శాఖలను consolidate చేసుకుంటూ, బలోపేతం చేసుకుంటూ ముందుకుపోవాలి. గౌరవ సభ్యులు తీసుకువచ్చిన ఈ అన్ని అంశాలను త్వరగా పరిష్కరించే దిశగా మా కృషి ఉంటుందనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను అధ్యక్షా. థాంక్యు.

MR.SPEAKER:- Now, the discussion is over.

The question is:

"That the Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) (Repeal) Bill, 2025 be taken into consideration."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

12.20 మ. **MR.SPEAKER:-** I shall now put the Clauses to vote. There are no amendments to Clause-2, Clause-1 enacting formula and long title and they are before the House.

CLAUSE-2, CLAUSE-1, ENACTING FORMULA AND LONG TITLE

The question is:

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"That Clause 2 Clause-1, enacting formula and long title do stand part of the Bill".

MR.SPEAKER:- Now, I request the Minister for Health, Medical & Family Welfare to move the Motion for passing the Bill.

SRI C.DAMODARA RAJANARASIMHA (HON'BLE MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE):- I beg to move:

"That the Telangana Allopathic Private Medical Care Establishments (Registration and Regulation) (Repeal) Bill, 2025" be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is passed.

THE TELANGANA MUNICIPALITIES (SECOND AMENDMENT) BILL, 2025

MR.SPEAKER:- Now, I request the Minister for Legislative Affairs on behalf of the Hon'ble Chief Minister to move the motion.

SRI D.SRIDHAR BABU:- (HON'BLE MINISTER FOR INFORMATION TECHNO-LOGY, ELECTRO- NICS & COMMUNI-CATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) :- Hon'ble Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister.

"That The Telangana Municipalities (Second Amendment) Bill, 2025

"That sub-rule(4) of Rule 90 and the Rules of 97,98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to "the Telangana Municipalities (Second Amendment) Bill, 2025" listed for Agenda today, the 31st August, 2025 for Introduction, Consideration and Passing."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the sub-rule(4) of Rule 90 and the Rules of 97,98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

The Telangana Municipalities (Second Amendment) Bill, 2025 listed in the Agenda for today, the 31st August, 2025 for its Introduction, Consideration and Passing."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the sub-rule (4) of Rule 90 and the Rules of 97,98 and Second Proviso to 99 are suspended for the time being in its application for the aforesaid Bill.

MR. SPEAKER: - Now, I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for leave to introduce the Telangana Municipalities (Second Amendment) Bill, 2025.

SRI D.SRIDHAR BABU (HON'BLE MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Deputising the CM Hon'ble Speaker Sir, I beg to move:

"That the Leave be granted to introduce the Telangana Municipalities (Second Amendment) Bill, 2025."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipalities (Second Amendment) Bill, 2025" be introduced.

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced.

MR. SPEAKER:- Now, I request the Minister for Legislative Affairs to move the motion for taking into consideration of the Telangana Municipalities (Second Amendment) Bill, 2025.

SRI D.SRIDHAR BABU (HON'BLE MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities (Second Amendment) Bill, 2025, be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. Now, discussion on consideration of the Bill.

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ శాసన వ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, ప్రధానమైన ఉద్దేశం ఆర్డినెన్స్‌కు సంబంధించి ఈరోజు బిల్లు రూపంలో వస్తున్న సందర్భంలో సంగారెడ్డి జిల్లాలోని ఇస్నాపూర్ పురపాలికలో రెండు గ్రామాలను కలిపి దాని అధికార పరిధిని విస్తరింపచేయడానికి ఇంద్రేశం మరియు జిన్నారంలను కొత్త పురపాలికలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ నుండిప్రతిపాదనలు వచ్చాయి. ఈ విషయం గురించి అవసరమైన రిమార్కుల గురించి సంబంధిత పురపాలక కమిషనర్ మరియు డైరెక్టర్ గారు ఆ జిల్లా కలెక్టర్ గారికి తెలియజేసి వారి దగ్గర నుండి కూడా ఇంద్రేశానికి సంబంధించి అదే విధంగా సంగారెడ్డి జిల్లాలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీకి సంబంధించి ఏర్పాటు చేయడానికి కార్యచరణ మొదలుపెట్టాము. ఇస్నాపూర్ పురపాలిక, జిన్నారం మరియు ఇంద్రేశం పురపాలికల చుట్టూ ప్రాంతాలు వేగంగా పట్టణీకరణ చెందుతున్న సందర్భంలో జిల్లా కలెక్టర్‌గారు కూడా ప్రస్తావన చేయడం మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేయాలని వారి దగ్గర నుండి ప్రతిపాదనలు రావడం రుద్రారం మరియు లక్డారం గ్రామాలకు ఇస్నాపూర్ మున్సిపాలిటీ సమీపంలో ఉన్నాయని గణనీయమైన జనాభాతో వేగవంతంగా అభివృద్ధి చెందడం కనబడుతుంది. జాతీయ రహదారికి సంబంధించి రహదారి - 65 మరియు అనుసంధానం చేసే ఇస్నాపూర్ ఒక బలమైన ఆర్థిక బంధాన్ని కలిగి ఉందని అక్కడ ఉన్న కలెక్టర్‌గారు కూడా ప్రతిపాదనలు చేయడం, ఇస్నాపూర్ సమీపంలోగల రుద్రారం మరియు లక్డారం గ్రామ పంచాయతీలకు సంబంధించి వాణిజ్య కార్యకలాపాలను కూడా మరియు నివాస గృహాలు కూడా పెరిగి ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయమని అక్కడున్న ప్రజల అభిప్రాయాలను తీసుకొని కలెక్టర్‌గారు ప్రతిపాదన చేయడం జరిగింది.

జిన్నారం, కోడక్‌చాయ్, ఊట్ల, శివనగర్, సోలక్‌పల్లి, నల్తూర్, రాళ్లకట్వా, అమ్దూర్, జంగంపేట్, మంగంపేట్ గ్రామ పంచాయతీలను విలీనం చేయడం ద్వారా జిన్నారం అనే కొత్త మున్సిపాలిటి ఏర్పాటు చేయడానికి కూడా ప్రతిపాదన చేయడం 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ గ్రామాల్లో 15,252 మంది జనాభాతో పట్టణ లక్షణాలను కలిగి ఉన్నాయి కనుక, దీనిని మున్సిపాలిటీ చేయాలని ఆలోచన చేస్తున్న సందర్భం.

అదే విధంగా ఇంద్రేశం, బాచుగూడెం, రామేశ్వరం బండ, రెండ్లగడ్డ జనాభా తగ్గింది. చిన్న కంజెర్ల, ఐనోలు మరియు పెద్ద కంజెర్ల గ్రామ పంచాయతీలను విలీనం చేయడం ద్వారా ఇంద్రేశం అను కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించడం జరిగింది. ఈ కొత్త మున్సిపాలిటి 2011 జనాభా లెక్కల ప్రకారం 10,173 జనాభాతో రహదారితో అనుసంధానం కలిగి ఉండడం, భవిష్యత్తులో కూడా పట్టణ కేంద్రాలకు సంబంధించి వృద్ధి చెందడానికి పెద్దెత్తున prospects ఉండడం, ఇంద్రేశం మరియు జిన్నారం వీటిని కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తూ, అదే విధంగా అభివృద్ధి చెందగల ప్రాంతాలన్నింటిని కూడా దీనిలో విలీనం చేసి సేవలు అందించడానికి ఉపయోగకరంగా ఉంటుందని ఒక ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని చేపట్టాలనే ఆలోచన చేసి ముందుకు వెళుతున్నారు.

హైదరాబాద్ పురపాలక పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ సంగారెడ్డి జిల్లాలతో జిన్నారం మరియు ఇంద్రేశం అనే కొత్త మున్సిపాలిటి ఏర్పాటు చేయడం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ అధికార పరిధిని పెంచి ఈ ప్రాంతాలను సూచించే MAP ల నిర్ణయం నమూనాలో సభ ముందు ఉంచడం జరిగింది. ఈరోజు ఈ ప్రతిపాదనలను మరియు స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈరెండు మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తూ, విస్తీర్ణం పెంచుతూ నిర్ణయం చేయడం జరిగింది. దానిపరంగా అప్పుడు రాష్ట్ర శాసన సభకు సంబంధించి మనము ఈ ఇస్నాపూర్ పురపాలిక రుద్రారం మరియు లక్డారం గ్రామ పంచాయతీల చేర్పుల విషయం వెంటనే అమలు పరచాలనే నిర్ణయం చేసిన సందర్భంలో ఆనాడు రాష్ట్ర శాసన మండలి సమావేశంలో లేనందున, వాయిదా పడినందున, వెంటనే చర్య తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయని నిర్ణయించినా తెలంగాణ గవర్నర్ భారత రాజ్యాంగం లోని 213 ఆర్టికల్ క్రింద ఇవ్వబడిన అధికారం దృష్టిలో పెట్టుకొని ఈరోజు తెలంగాణ గెజిట్‌లో ప్రచురణ చేయడానికి మరియు బిల్లు రూపేణా రేపు గవర్నర్ గారి దగ్గరికి వెళ్లి తద్వారా బిల్లుకు సంబంధించిన అంశాల విషయంలో ఈరోజు శాసన సభ గౌరవ సభ్యుల దృష్టికి తీసుకెళుతున్నాము. దీని మీద చర్చలు చాలా సందర్భాలలో జరిగాయి. ఇది చాలా సింపుల్ బిల్లు. ఈ బిల్లుకు సంబంధించి నేను గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. వారందరూ కూడా దీనిలో ఏకాభిప్రాయంతో ఉంటారని మా ఆలోచన. పెద్ద హృదయంతో చర్చ లేకుండానే ఎందుకంటే కొత్తమున్సిపాలిటీ ఏర్పాటు, దానికిసంబంధించి కూడా వారు ఇవ్వాలని కోరుతున్నాను.

12.30 మ. శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి గారు ముఖ్యమంత్రి గారి తరుపున వారు కొత్త మున్సిపాలీటీలను ఏర్పాటు చేస్తూ, కొన్ని మున్సిపాలీటీల్లో గ్రామ పంచాయితీలను చేర్చుతూ ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలో గతంలో ఇచ్చిన ఆర్డినెన్స్‌ను సభ ఆమోదానికి తీసుకురావడం జరిగింది. ఆ బిల్లును మేము పూర్తిగా సమర్థిస్తున్నాము. ఆ బిల్లుకు సపోర్టు చేస్తున్నాము. అయితే నేను మంత్రిగారిని అడగాల్సి ఉంది, ఎందుకంటే ముఖ్యమంత్రి గారి దగ్గరే ఈ శాఖ ఉంది. ఈ ప్రభుత్వమొచ్చి ఇరవై రెండు నెలలైపోయింది. పరిస్థితి ఏంటంటే ఎన్ని మున్సిపాలిటీలు ఏర్పాటు చేశామన్నది ముఖ్యం కాదు, మున్సిపాలిటీలను ఎంతమేరకు అభివృద్ధి చేశాము, మున్సిపాలిటీలకు ఏమైనా నిధులిస్తున్నారా లేదా, ఈ రోజు మున్సిపాలిటీల పరిస్థితి ఏంటంటే, ఇక్కడ చాలా మంది ఎమ్మెల్యేలు మున్సిపాలిటీలు ఉన్న వారే ఉన్నారు.

నా సిద్ధిపేట దగ్గర కూడా మున్సిపాలిటీ ఉంది, దాదాపు 1లక్ష 20వేల ఓట్లు ఉంటాయి. అక్కడ ఫాగింగ్‌కు కూడా డబ్బులు లేని పరిస్థితి వచ్చింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వమున్నప్పుడు నెల నెల పట్టణ ప్రగతి క్రింద ప్రతి నెల మున్సిపాలిటీలకు డబ్బులిచ్చేవాళ్ళము. కానీ ఈ ప్రభుత్వమొచ్చిన తరువాత పట్టణ ప్రగతి నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. ఎన్నికలు జరగలేదని అటు ఫైనాన్స్ కమిషన్ డబ్బులు రావడం లేదు. పైగా ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి గతంలో మీరే మా మీద ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల నుండి డబ్బులు వసూలు చేస్తుంది, రక్తమాంసాలు పీలుస్తున్నారు, కాంగ్రెస్ వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తాం, ఫ్రీగా చేస్తాం, ఆ రోజేమో No LRS, No BRS అన్నారు. కానీ ఈ రోజు మాత్రం బరాబర్ పైసలు కట్టాల్సిందే అని ప్రజల దగ్గర వసూలు చేశారు. మరి అదే ప్రజలు రేపు ఏమంటారు No LRS, No Congress అనే పరిస్థితి కూడా వస్తుంది.

అయితే, నేను ఎల్ఆర్ఎస్ గురించి ఎందుకు మాట్లాడుతున్నానంటే, ఆ రోజు మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ జీఓ తెచ్చాము. జీఓలో చాలా స్పష్టంగా ఏమి చెప్పామంటే certain amount of money, ఆ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేటాయించడం జరుగుతుంది. Certain amount of money ఆ Urban Development Authority కోసం కేటాయించడం జరుగుతుంది. మరి ఎల్ఆర్ఎస్ మీద

వచ్చిన డబ్బులెన్ని, దాన్ని ఎప్పటిలోగా మున్సిపాలిటీలకు అందిస్తారు, ఆయా పట్టణాభివృద్ధి సంస్థలకు అందిస్తారో దయచేసి మంత్రిగారు చెప్పాలని నేను కోరుతున్నాను. వచ్చిన డబ్బు ఎంత, వాటిని మున్సిపాలిటీలకు, పట్టణాభివృద్ధి సంస్థలకు ఎప్పటిలోగా ఇస్తారు. ఎందుకంటే ఒకవైపు మీరు పట్టణప్రగతి బందుచేశారు, కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్ బంద్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుండి మున్సిపాలిటీలకు నయాపైసా ఇవ్వడం లేదు. ఒక్క రూపాయి లేకుండా మున్సిపాలిటీలు ఎలా కొనసాగాలి? కనీసం మా పట్టణం అభివృద్ధి చెందుతుందని ప్రజలు కట్టిన డబ్బు ఆయా మున్సిపాలిటీలకు చట్టంలోనే ఉంది, ఆనాడు ఇచ్చిన జీఓలోనే ఉంది, ఎప్పటిలోగా చెల్లిస్తారో ఈ సభకు చెప్పాలని నేను శ్రీధర్ బాబు గారిని కోరుతున్నాను.

మీకు కూడా మంథని మున్సిపాలిటీ ఉంది, మీకు కూడా డబ్బులొస్తాయి, అసలు ఇస్తారా, ఇవ్వరా. Stamps and Registration ద్వారా ఆ మున్సిపాలిటీలో ఎన్ని రిజిస్ట్రేషన్లు అయినా దానిలో కొంత శాతం ఆ పట్టణాభివృద్ధి సంస్థకు ఇవ్వాలి. అది బందు చేశారు, Stamps and Registration డబ్బులు ఇవ్వరు, ఎల్ఆర్ఎస్ ఇవ్వరు, తరువాత పట్టణప్రగతి ఇవ్వరు, మరి మున్సిపాలిటీలు ఎట్లా నడవాలి. మేము ఇన్ని మున్సిపాలిటీలు ఏర్పాటు చేశాము, కొత్త మున్సిపాలిటీలు పెట్టామని చెప్పి చెప్పడం కాదు కదా, మున్సిపాలిటీల పరిస్థితి ఏంటి, ఈ రోజు మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు చాలా చోట్ల లేరు, సానిటరీ ఇన్స్పెక్టర్లు లేరు, అదే విధంగా మున్సిపాలిటీల్లో ఇంజనీర్లు లేరు, అంతా అయోమయం, స్టాఫ్ లేరు, ప్లానింగ్ లేదు ఏర్పాటు చేసుకుంటూపోతున్నారు.

కొత్త మున్సిపాలిటీలు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారో దానికి అనుగుణంగా ఇంజనీర్లను, సానిటరీ ఇన్స్పెక్టర్లను, కమిషనర్లను, సిబ్బంది నియామక ప్రక్రియను కూడా చేపట్టండి. పోస్టులు కూడా శాంక్షన్ చేయండి, నా టౌన్లో ముగ్గురు సానిటరీ ఇన్స్పెక్టర్లు ఉండాలి, కానీ ఒక్క సింగిల్ సానిటరీ ఇన్స్పెక్టర్ లేడు. మూడుకుమూడు ఖాళీ. మీరు ఈ రకంగా ఉంటే ఎట్లా. మీరింక కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేస్తున్నారు. దానికి అనుగుణంగా ఉద్యోగ నియామాకాలు జరుగుతున్నాయా, పోస్టులు శాంక్షన్ చేస్తున్నారా. ఆ ప్రక్రియ కూడా చేపట్టాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం కూడా ప్రభుత్వం దృష్టికి తేవాలనుకుంటున్నాను. మీరు సంగారెడ్డి జిల్లా గురించి చెప్పారు కాబట్టి చెబుతున్నాను. గతంలో కేసీఆర్ గారు ఉన్నప్పుడు ఆ సంగారెడ్డి జిల్లాకు కేసీఆర్ గారు ఇదే మీరు చెప్పిన పటాన్చెరు నియోజకవర్గానికి, సంగారెడ్డి నియోజకవర్గానికి, జహీరాబాద్ నియోజకవర్గానికి 50,50 కోట్లు ఎస్డిఎఫ్ నిధులు మంజూరు చేశారు. రాష్ట్రంలో చాలా మున్సిపాలిటీలకు ఇచ్చారు. మా సబితక్క చెబుతుంది. మీ ప్రభుత్వం రాగానే ఆ డబ్బులన్నీ రద్దు చేశారు. ఆ రద్దు కూడా ఎలా ఉందంటే పక్కనే మా దామోదర్ అన్న ఉంటాడు. దానికి కూడా ఆంథోల్ మున్సిపాలిటీకి కేసీఆర్ గారు ఎస్డిఎఫ్ ఇచ్చారు. ఆంథోల్ మున్సిపాలిటీ డబ్బులు మాత్రం ఉంచుకున్నారు, పని చేసుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచిన పటాన్చెరు, సంగారెడ్డి, జహీరాబాద్ రద్దుచేసి పడేశారు. ఇది ఏమి పద్ధతి. అంటే ప్రభుత్వం అనేది it is for all అంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు కనుక మీ ఎస్డిఎఫ్ రద్దు, ఆంథోల్లో కాంగ్రెస్ ఉన్నారు కాబట్టి అక్కడ ఎస్డిఎఫ్ ఉంటుంది అంటే, ఆ పద్ధతి కరెక్ట్ కాదు. జహీరాబాద్ ప్రజలైన, సంగారెడ్డి ప్రజలైన, పటాన్చెరు ప్రజలైన వాళ్ళు తెలంగాణ ప్రజలే కదా. వాళ్ళు పన్నులు కడుతున్నారు కదా. వాళ్ళకెందుకు రద్దు చేశారు. దయచేసి ఈ మూడు నియోజకవర్గాలే కాదు రాష్ట్రంలో ఎక్కడెక్కడైతే గత ప్రభుత్వం ఎస్డిఎఫ్ నిధులిచ్చిందో ఆ పనులు చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఇకపోతే TUFIDC, దానిలో కూడా చాలా నిధులు శాంక్షన్ చేశారు. సరే దానికి మీరు బడ్జెట్ అరెంజ్ చేసుకోండి, కొత్తగా బ్యాంకుల నుండి తెస్తారా, బడ్జెట్ నుండి ఇస్తారా ప్లాన్ చేయండి. కానీ TUFIDC కూడా క్యాన్సిల్ చేశారు. ఎక్కడెక్కడైతే ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్నారో, మా జిల్లాదే చెబుతున్నాను. ఆంథోల్లో మంత్రి గారు ఉంటే TUFIDC మా ప్రభుత్వం శాంక్షన్ చేసిన పనులు అవుతున్నాయి. పక్కన జహీరాబాద్

బంద్, సంగారెడ్డి బంద్, సదాశివపేట బంద్, పటాన్‌చెరు బంద్, దుబ్బాక బంద్ రాష్ట్రంలో మా బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్నచోట TUFIDC బంద్ చేశారు. మా పొన్నం అన్న దగ్గర కూడా TUFIDC నడుస్తుంది.

అదే మా సిద్ధిపేట జిల్లాలో సిద్ధిపేట బంద్, దుబ్బాక బంద్, గజ్వేల్ బంద్, చేర్యాల బంద్ ఒక్క పొన్నమన్న దగ్గర మాత్రం TUFIDC నడుస్తుంది. ఎందుకంటే అక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యే కాబట్టి. ఇది కరెక్ట్ కాదు. దయచేసి మా సబ్మిషన్ మీతోని ఎంటంటే, ఎల్ఆర్ఎస్ డబ్బులు విడుదల చేయండి, Stamps and Registration డబ్బులు విడుదల చేయండి, పట్టణప్రగతి డబ్బులు విడుదల చేయండి, ఎన్ని మున్సిపాలిటీలు ఏర్పాటు చేశామన్నది ముఖ్యం కాదు, ఆ మున్సిపాలిటీల్లో అభివృద్ధి జరుగుతుందా, సిబ్బంది ఉన్నారా అన్న విషయాన్ని కూడా మీరు గమనంలోకి తీసుకోవాలని స్పష్టంగా ఎల్ఆర్ఎస్ డబ్బులు ఎప్పుడిస్తారు, అదేవిధంగా, గత ప్రభుత్వం మంజూరు చేసిన TUFIDC, SDF పనులు కొనసాగించాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, ప్రతి సందర్భంలో హరీష్‌రావుగారు బిల్లు ఒకటి ఉంటే వేరే విషయాలు మాట్లాడుతారు. వారికున్న అనుభవం ద్వారా ప్రజలను, సభను పక్కదారి పట్టించే కార్యక్రమం చేస్తున్నారు. ఈరోజు మేము చెప్పెదేమంటే అన్ని విషయాలలో మొదటి నుండి అభివృద్ధి, సిద్ధిపేటలో ఫాగింగ్‌కు సంబంధించి, LRSకి సంబంధించి, SDFకి సంబంధించి, TUFIDCకి సంబంధించిన అన్ని అంశాలను లేవనెత్తారు. నేను ఇంతకుపూర్వం కూడా అవకాశం వచ్చినప్పుడు ఒక షార్ట్ నోటీస్ ద్వారా రమ్మని చెప్పాను. రండి, మాట్లాడుదాము, మేము చర్చకి సిద్ధము.

ఈరోజు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌కు సంబంధించిన అభివృద్ధి విషయంలో ఎక్కడా కూడా నిధుల పరంగా ఇబ్బంది లేకుండా కనీస అవసరాలు తీర్చే ఒక కార్యాచరణ తీసుకొని ఆనాడు ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉందో మీరు ఇచ్చిపోయారు. దానిని సరిచేసే కార్యక్రమంలో, కార్యచరణలో ఉంటూ కూడా ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా ఈరోజు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాము. మీరు 33 జిల్లాలకు సంబంధించిన కొత్త కలెక్టరేట్ల గురించి ఏదో చెప్పారు. చెప్పిన తరువాత అక్కడ సిబ్బందే లేరు. కాంట్రాక్టర్లకు డబ్బులు కూడా ఇవ్వలేదు. కలెక్టరేట్లను అట్లా కట్టి వదిలేసారు. మేము మీ లెగసిని తీసుకోవలసి వస్తది, తీసుకున్నాము. డబ్బులు కట్టెసినాము. సిబ్బందికి సంబంధించి, ఈరోజు గ్రూప్ –1, గ్రూప్ –2, గ్రూప్ –4 నియామకాలను మేము పూర్తి స్థాయిలో దాదాపు 65 వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి కొత్త ఉద్యోగాలను ఇచ్చి నింపుతున్నాము. వారు చెప్తున్నట్లు ఈరోజు ....., మేము సానుకూలంగా తీసుకుంటాము.

ఇప్పుడు ఎక్కడెక్కడైతే శానిటరీ ఇన్స్పెక్టర్లు లేరో ఆ సమాచారాన్ని మొత్తం తీసుకుంటాము. సిద్ధిపేటలో శానిటరీ ఇన్స్పెక్టర్లు పనిచేయడం లేదని వారు చెబుతున్నారు. ఆ సమాచారాన్ని తీసుకుంటాము. అవసరం ఉన్న చోట తప్పకుండా ఇచ్చే కార్యాచరణ చేస్తున్నాము. మేము చేస్తూ ఉన్నాము కనుక, వారు అడుగుతున్నారు. వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు వారు చేయలేదు కనుక, వారు పెట్టలేకపోయారు. ఈరోజు కూడా చెప్పేదేమంటే SDF, TUFIDCకి సంబంధించి ఎక్కడా టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అని లేదు వాళ్ల లాగా. ఈరోజు ఎక్కడైతే అవసరాల నిమిత్తం సైంటిఫిక్‌గా పనులు ఇక్కడ అవసరం ఉంటాయంటే..., ఆరోజు ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా వారి శాసన సభ్యులు ఇచ్చిన దగ్గరే పెట్టుకునే కార్యక్రమం చేశారు. కార్యచరణ తీసుకున్నారు. మేము ఆవిధంగా పెట్టుకోలేదు. సైంటిఫిక్‌గా ఈ ఫలానా ఆంథోల్ నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా మున్సిపాలిటీ నిధులు ఇవ్వలేదు అంటే తిరిగి అక్కడ నిధులు ఇవ్వవలసిన బాధ్యత మాపై ఉంటుంది. ఆ విధమైన కార్యాచరణ, సైంటిఫిక్‌గా మున్సిపాలిటీకి సంబంధించిన విషయంలో ఒక డెసిషన్ తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

12.40 మ. ప్రతి మున్సిపాలిటీలకు సంబంధించి, అభివృద్ధికి సంబంధించిన అంశం విషయంలో, ప్రతి మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి త్రాగు నీరు, సీవరేజ్ సిస్టమ్

అక్కడున్న ప్రజలకు సంబంధించి కనీస అవసరాలు తీర్చడానికి వారు ప్రణాళిక లేకుండా, ఒక సైంటిఫిక్ అప్రోచ్ లేకుండా కొత్త మున్సిపాలిటీలను గత ప్రభుత్వం ప్రకటన చేసి గ్రామ పంచాయితీలు ఏవిధంగా ఉండెనో అదే దుస్థితిలో ఉన్నాయి. వాటన్నింటిని కూడా అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. ఈ బిల్లుకు సంబంధించి, సంగారెడ్డి జిల్లాకు సంబంధించి కొత్త మున్సిపాలిటీలకు సంబంధించిన అంశం విషయంలో కొన్ని గ్రామాలను కలుపుతూ పరిధిని పెంచే కార్యక్రమంలో ఈ విషయానికిసంబంధించి మీరు సలహాలు, సూచనలు ఏమి ఇవ్వలేదు. మిగతా అంశాల విషయంలో మాత్రమే చెప్పడం జరిగింది. ప్రతిపక్ష సభ్యులు వారికి కేటాయించిన పది నిమిషాల సమయాన్ని వినియోగించుకోలేదు కాబట్టి, సభా సమయాన్ని వృధా చేయకుండా ఈ బిల్లుకు ఆమోదము చేయాల్సిందిగా గౌరవ సభ్యులను మీ ద్వారా కోరుతున్నాను.

డా. పాల్వాయి హరీష్ బాబు:-అధ్యక్షా, మున్సిపాలిటీలకు సంబంధించిన బిల్లు పై చర్చ సందర్భంగా, I take strong objection to the Hon'ble Minister's statement Sir. గ్రామ పంచాయితీలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో, కేంద్రప్రభుత్వ సహకారంతో కొంత సి.సి రోడ్లు డ్రెయిన్ అవుతున్నాయి. ప్రస్తుతం మున్సిపాలిటీలు పూర్తిగా కునారిల్లుతున్నాయి. మా కాగజ్‌నగర్ మునిసిపాలిటీ తీసుకున్నట్లయితే.. గత ఇరవై రెండు నెలలుగా మా కాగజ్‌నగర్ మునిసిపాలిటీకి ఒక ఇరవై రెండు రూపాయలు కూడా ఇవ్వలేదు. ఈ విషయాన్ని నేను ఘంటాపథంగా ప్రూవ్ చేయగల్గుతాను. ఎందుకంటే మున్సిపల్ సానిటేషన్ వర్కర్లకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ఈ రోజు మున్సిపల్ డిపార్టుమెంటు ఉంది. నిధుల లేమితో పూర్తిగా నిర్వీర్యం అయినది. డ్రెయిన్స్, రోడ్లు ఏమైనా పాడైతే రిపేరు చేసే పరిస్థితి లేదు. మా దగ్గర వివక్ష ఏవిధంగా ఉందంటే ఇప్పుడే మాజీ మంత్రి గారు చెప్పినట్లు మేము కూడా ప్రతిపక్ష సభ్యులమే కాబట్టి గతంలో మంజూరు చేసిన TUFIDC నిధులను పనులు మొదలు పెట్టలేదని క్యాన్సిల్ చేశారు. అదేవిధంగా SDF నిధులు, పాత వర్క్‌లు మొదలు పెట్టలేదు, కొత్తగా నిధులు మంజూరు చేసి రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ విధంగా ఉంటే ఏమి అభివృద్ధి జరుగుతుంది. మునిసిపాలిటీలు చెత్త కుప్పల్లాగా మారిపోయాయి. కాబట్టి, దయచేసి మున్సిపాలిటీలలో ఎక్కడైతే నిధులు వెచ్చించాల్సి ఉందో అక్కడ నిధులు సక్రమంగా వినియోగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా వేడుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Municipalities (Second Amendment) Bill, 2025 be taken into consideration."

Those who are for the Motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs to move the motion for passing the Bill.

SRI D.SRIDHAR BABU (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND

LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities (Second Amendment) Bill, 2025 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipalities (Second Amendment) Bill, 2025 be passed."

Those who are for the motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The motion is carried and the Bill is passed.

THE TELANGANA PANCHAYAT RAJ (SECOND AMENDMENT) BILL, 2025

MR. SPEAKER:- I request the Minister for Panchayat Raj Affairs to move the motion for leave to introduce the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2025.

SMT. ANASUYA SEETHAKKA DANSARI (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the leave be granted to introduce the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2025."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2025."

Those who are for the Motion,

please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced.

MR. SPEAKER:- I request the Minister for Panchayat Raj to move Motion for taking into Consideration of the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2025."

SMT. ANASUYA SEETHAKKA DANSARI (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT(INCLUDING RURAL WATER SUPPLY), WOMEN & CHILD WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2025 be taken into Consideration".

MR. SPEAKER:- Motion moved. Now, discussion on Consideration of the Bill.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క (గౌరవ పంచాయతీరాజ్ శాఖామాత్యులు):- అధ్యక్షా, ఇస్నాపూర్ మునిసిపాలిటి విస్తరణ అదేవిధంగా ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు కోసం 2025 తెలంగాణ పంచాయితీ రాజ్ సవరణ ఆర్డినెన్స్ జారీచేయడం కోసం దారి తీసినటువంటి పరిస్థితులు అదేవిధంగా అక్కడి పబ్లిక్ యొక్క డిమాండును బట్టి ఈ రోజు ఈ ఆర్డినెన్స్ జారీ చేయడం జరుగుతుంది. రుద్రారం, లక్డారం అనే రెండు గ్రామాలను చేర్చడం ద్వారా ఇస్నాపూర్ మున్సిపాలిటి పరిధిని విస్తరించడానికి, సంగారెడ్డి జిల్లాలో 18 వార్డులతో ఇంద్రేశం, బాచుగూడెం, రామేశ్వరం, బండ్లగడ్డ, రెండ్లగడ్డజనాభా తగ్గింపు మినహా చిన్న కంజర్ల, పెద్ద కంజర్ల, ఐనవోలు అనే ఆరు గ్రామ పంచాయితీలను విలీనం చేయడం ద్వారా ఇంద్రేశం మున్సిపాలిటిని ఏర్పాటు చేయడం జరుగుతుంది. 20 వార్డులతో జిన్నారం, కొడకంచి, ఓట్ల, శివనగర్, సోలక్‌పల్లి, నల్తూరు, రాళ్లకట్వా, అమ్మార్, జంగంపేట్, మంగంపేట్ అనే పది గ్రామ పంచాయితీలను విలీనం చేయడం ద్వారా జిన్నారం మున్సిపాలిటీని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందాయి. తదుపరి ఆర్డినెన్సుకు 10.07.2025న మంత్రి మండలి తీర్మానం చేసి G.O. 33/2025 ఎజెండా అంశం 3 ద్వారా మంత్రిమండలి ఆమోదం

తెలిపింది. ఆ సమయంలో రాష్ట్రశాసనమండలి సమావేశంలో లేనందున ఈ విషయంలో అత్యవసరమైనందున సదరు నిర్ణయాన్ని వెనువెంటనే అమలులోకి తేవాలని నిర్ణయించడమైనది. అందువల్ల 2025 తెలంగాణ పంచాయత్ రాజ్ సవరణ ఆర్డినెన్స్‌ను 2025లోని 1 ఆర్డినెన్స్, 2025 జులై 17వతేదిన గవర్నర్ గారు జారీ చేసిన దాన్ని 2025 జులై 17 వ తేదిన తెలంగాణ గెజిట్ అసాధారణ సంచికలో ప్రచురించడం జరిగింది. మున్సిపాలిటీల నుండి కొన్ని గ్రామ పంచాయితీలకు కొన్ని గ్రామ పంచాయితీల పరిధిలో ఉన్నవి మున్సిపాలిటిలోకి తీసుకురావడం కోసం ఈ ఆర్డినెన్స్‌ను తీసుకురావడం జరిగింది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- ధన్యవాదాలు అధ్యక్షా, పంచాయతీ శాఖా మంత్రివర్యులు సీతక్క గారు కొన్ని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలలో విలీనం చేయడానికి ప్రతిపాదిస్తూ బిల్లు పెట్టారు. దాన్ని మేము సమర్థిస్తున్నాము. కానీ ఈరోజు గ్రామ పంచాయతీల పరిస్థితి ఏవిధంగా ఉందంటే ఇది నా ఒక్క సభ్యునికి సంబంధించిన సమస్య కాదు, పార్టీకి సంబంధించిన సమస్య కాదు మనందరిది. ఈ రాష్ట్రానికి సంబంధించిన విషయం. నేను ఇది విమర్శ కోసం చేయడం లేదు, ఉన్న వాస్తవ పరిస్థితులు మాట్లాడుతూ ఈ వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, ఆ గ్రామ పంచాయితీలలో అభివృద్ధికి దోహదం చేసేందుకు ఉపయోగపడుతుందనే ఆలోచనతో నేను కొన్ని విషయాలను మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకురాదల్చుకున్నాను.

12.50 మ. అధ్యక్షా, మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు పల్లె ప్రగతి అనే ఒక కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది, అది అందరికీ తెలుసు. అయితే దేశంలోనే మొట్టమొదటిసారిగా కెసిఆర్ గారు గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోటి అప్పటి వరకు సెంట్రల్ కమిషన్ నుండి గ్రామాలకు ఏవైతే నిధులు వస్తుండెనో, ఆ నిధులు గ్రామ పంచాయితీల మెయింటనెన్స్‌కే సరిపోతున్నది. జీతాలకు, చిన్న చిన్న పనులకే సరిపోతున్నాయి. అభివృద్ధికి సరిపోవడం లేదనే ఉద్దేశంతోటి సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ నుండి గ్రామ పంచాయతీకి ఎంత అయితే నిధులు వస్తున్నాయో, దానికి ఈక్వెల్ అమౌంట్‌కెసిఆర్ గారు ఆరోజు రాష్ట్రప్రభుత్వం నుండి కూడా నిధులు సమకూర్చినారు. ఇదేదో నేనొక్కడిని చెప్పడం కాదు. గ్రామ, గ్రామాల్లో అప్పుడు బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగింది. కానీ, గత 20 నెలలుగా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగకపోవడం మూలంగా, గ్రామ పంచాయతీ కార్యవర్గం లేకపోవడం మూలంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ నుండి నిధులు రావడం లేదు. దాంతోపాటు రాష్ట్రప్రభుత్వం నుండి కూడా నిధులు సరిగ్గా రావడం లేదు. దీనివల్ల ఇవాళ్ల గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడి పోవడమే కాదు, ఎటువంటి పరిస్థితి ఉన్నదంటే. ఆరోజు కెసిఆర్ గారు గ్రామ పంచాయతీల్లో చెత్తను తీయడానికి ట్రాక్టర్లు సమకూర్చినారు.

శ్రీ పొన్నం ప్రభాకర్ (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, ప్రొద్దున లేస్తే గతంలో పని చేసిన సర్పంచ్‌లు మంగళసూత్రాలు అమ్ముకున్నామని వారు ప్రతిపాదించిన పనులు చేసి, ఎక్కడ బిల్లులు ఇవ్వలేదనేటువంటి ఆలోచనతోటి చాలా ఇబ్బంది పడుతున్నటువంటి మాట వాస్తవం. అది చేశాం, ఇది చేశామని చాలా చెబుతున్నారు. కానీ పేమెంట్స్ మాత్రం చేయలేదు కదా. వీలైనంత వరకు గ్రామాల్లో స్వయంగా పనులు చేసే ప్రయత్నం చేస్తున్నాము. వాళ్లు చేసినా కూడా, పాత సర్పంచ్‌లకు సంబంధించిన బిల్లులు కూడా ఇవ్వాలనే మేము కూడా కోరుతున్నాము. మా ఫైనాన్స్ మంత్రి గారు ఇక్కడనే ఉన్నారు. అందులో ఇష్యూ ఏమీ లేదు. వాళ్లు చేసిన నిర్వాహకం ఏవిధంగా ఉందనే విషయం చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. మేము ఇది చేసినాము, మేము అది చేసినాము అంటే. ఊపర్ శర్వాణి, అందర్ పరేశాని అంటారు కదా. ఊపర్ శర్వాణి, అందర్ పరేశాని లెక్క సర్పంచ్‌లు పాపం. మొన్న నేను ఒక గ్రామానికి పోతే బిల్లులు రాలేదని దీక్ష చేసే ప్రయత్నం చేస్తున్నాడు. కట్టినటువంటి కొన్నింటికి తాళాలు వేసి పెట్టుకున్నారు. వీళ్ల పరిస్థితి ఆవిధంగా ఉందని చెప్పడం కొరకు ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, ఇందులో దాస్తే దాగేది ఏమి లేదు. కేవలం పల్లె ప్రగతి ద్వారా ఆరోజు కెసిఆర్ గారు ఏదైతే స్టేట్ గవర్నమెంట్ నుంచి మ్యాచింగ్ గ్రాంట్... సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ నుండి ఎంతైతే డబ్బు వస్తుందో, అంత డబ్బు స్టేట్ గవర్నమెంట్ ఇవ్వడం మూలంగా ఆరోజు గ్రామాల్లో అభివృద్ధి జరిగింది. కాబట్టే, 30శాతం జాతీయ అవార్డులు, గ్రామ పంచాయితీలకు మేము కాదు, సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన అవార్డులు మన రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు వచ్చాయి. సార్, ఇది మీరు వెరిఫై చేసుకోవచ్చు. సార్, ఆరోజు మేము ఉన్నంత మటుకు స్టేట్ గవర్నమెంట్ నుండి ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ డబ్బులు ఇచ్చి ఉన్నాం. తరువాత కాన్సీక్వెంట్‌గా వర్క్స్ జరిగినప్పుడు బిల్స్ రెయిజ్ అవుతాయి సార్. ఈ 22 నెలల కాలంలో బిల్స్ రాకపోవడం మూలంగా సర్పంచ్‌లకు ఇబ్బంది జరుగుతా ఉన్నది.

అట్లాగే ఈరోజు పరిస్థితి సార్. ఇవాళ్ల ట్రాక్టర్‌కు డీజిల్ పోయడానికి కూడా ఇబ్బంది ఉన్నది సార్ గ్రామ పంచాయతీల్లో. లైట్లు పోతే కొత్త లైట్లు పెట్టడానికి కూడా ఇబ్బంది ఉన్నది. పాపం పంచాయతీ సెక్రటరీల, మీద గ్రామాల్లో ప్రెజర్ ఉంటది కాబట్టి, ఎందుకంటే సర్పంచ్‌లు లేరు. గ్రామ పంచాయతీ సెక్రటరీని అడుగుతారు. కాబట్టి, వాళ్లు స్వంతంగా డబ్బులు పెట్టుకొని ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నది సార్. కాబట్టి, మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం నుంచి మేము ఉన్నప్పుడు ఎట్లనైతే సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ ఎంత అయితే డబ్బు ఇచ్చిందో, అంత ఈక్వెల్ డబ్బు మేము ఇచ్చామో, ఆ డబ్బును ఇవ్వండి. ఇచ్చామా, లేదా మీరు వెరిఫై చేసుకుంటే, మీకే తెలుస్తుంది. ఇవ్వాలని కోరుతున్నాను. గ్రామాల అభివృద్ధి కుంటుపడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెప్పి నేను మీకు గుర్తు చేస్తున్నాను. ఈ బిల్లుని నేను సమర్థిస్తున్నాను.

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):- స్పీకర్ సార్. మున్సిపాలిటీల్లో గ్రామ పంచాయితీలను కలుపుతున్నప్పుడు ఆయా గ్రామ పంచాయతీ ప్రజలకు ఏమనిపిస్తుందని అంటే, గ్రామ పంచాయతీ ఉన్న స్థితికన్నా మున్సిపాలిటీలో కలిసిన తరువాత మెరుగైనటువంటి సౌకర్యాలన్నీ వస్తాయని సహజంగా ప్రజలు భావిస్తారు. గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడు MGNREGS ద్వారా అక్కడ ఉపాధి అవకాశాలు దొరుకుతుండేది. మా ఆదిలాబాద్ మున్సిపాలిటీలో కూడా.. నేను ఉదాహరణ మాత్రమే చెబుతున్నాను. ఆదిలాబాద్ మున్సిపాలిటీని ఆనుకొని ఒక అనుకుంటా అనే గ్రామం ఉంటుండే సార్. అక్కడ దాదాపు 95శాతం కూలీలు ఉండేవారు. వాళ్లకు తెలువదు. మీ ఊరును మున్సిపాలిటీలో కలుపుతున్నామంటే, చాలా సంతోషపడ్డారు. మీకు రోడ్లు వస్తాయి, నాలాలు వస్తాయి, మున్సిపాలిటీ చూస్తరు కదా, అందమైన బిటి రోడ్లు ఉంటాయి అంటే, సరే అంత మంచే జరుగుతది కదా మాకేమి అభ్యంతరం లేదనే విధంగా అక్కడి గ్రామ పంచాయతీ తీర్మానం చేసింది. గ్రామ పంచాయతీ మున్సిపాలిటీలో కలిసిన తరువాత ఆ నరకమనేది ఎట్లుంటదో తెలువలే, చూల్లేదు ఎవరు. మొన్న వరదలు వచ్చినప్పుడు నేను అక్కడికి వెళితే మేము గ్రామ పంచాయతీలో ఉన్నప్పుడే బాగుంటిమి. మాకు ఉపాధి హామీ కూలీ పాయే. చేద్దామంటే పని దొరకడం లేదు. మిగతా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు వస్తలేవు కానీ, ఇప్పుడు మేము నరకం అనుభవిస్తున్నామని అక్కడి ప్రజలు అంటున్నారు. అందుకు మీద్వారా ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఉపాధిహామీ ద్వారా ఏ కూలీలైతే ఉపాధి చేసుకొంటూ అక్కడ బ్రతుకుతుండెనో వాళ్లకు ప్రత్యామ్నాయంగా ఒక కార్యక్రమాన్ని కూడా ఆలోచించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కొత్త ప్రభాకర్‌రెడ్డి (దుబ్బాక):- ధన్యవాదాలు అధ్యక్షా. ఇప్పుడు గ్రామ పంచాయతీలు గానీ, మున్సిపాలిటీల గురించి గానీ గౌరవ సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. నిన్న, మొన్న రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో వరదలు రావడం జరిగింది. గ్రామ పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో చాలా రోడ్లు డ్యామేజ్ అయ్యాయి. పంచాయతీలకు

సంబంధించిన రోడ్లకనెక్టివిటీస్ మొత్తం కట్ అయిపోయాయి. వాటికి మరమ్మతులు చేయడానికైకలెక్టర్లకు విన్నవించుకుంటే, వారు ఫండ్స్ లేవని చెప్పడం జరుగుతున్నది. తాత్కాలికంగానైనా రిపేరు చేయడానికి నిధులు ఎలా కేటాయిస్తారనేది ప్రశ్నార్థకంగా ఉన్నది. మా దగ్గర నాలుగైదు మండలాలల్లో పంచాయతీ రోడ్లు, మున్సిపాలిటీ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లన్నీ పూర్తిగా డ్యామేజ్ అయ్యాయి. ఎలక్ట్రికల్ పోల్స్ కూడా డ్యామేజ్ అయ్యాయి. వీటిని ఏవిధంగా పునరుద్ధరిస్తారో మాకు అర్థం కావడం లేదు. ఏ గ్రామానికి పోయినా ఇవే సమస్యలున్నాయి. ఏ డిపార్ట్‌మెంట్ అధికారులను అడిగినా కూడా మాకు ఫండ్స్ రాలేదని అంటున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డ్ వాళ్లను అడిగితే, మా దగ్గర డబ్బులు లేవు సార్ ఎలక్ట్రిసిటీ పోల్స్ నిలబెట్టడానికి అని అంటున్నారు. పంచాయతీరాజ్‌కు సంబంధించిన అధికారులకు ఫోన్ చేస్తే మాకు డబ్బులు మంజూరు కాలేదు, అప్పటిదాకా వెయిట్ చేయాలని అంటున్నారు. రోడ్లకనెక్టివిటీ బంద్ అయిపోయి చాలా గ్రామాల ప్రజలు ఇబ్బందుల పాలు అవుతున్నారు. శాశ్వతంగా కాకపోయినా, కనీసం తాత్కాలికంగానైనా ఏవైనా పనులు చేయడానికి, ప్రస్తుతానికి మట్టితోటి అయినా పూడ్చడానికి నిధులు మంజూరు చేయాలని మీద్వారా సంబంధిత మంత్రివర్యులకు విన్నవించుకుంటున్నాను.

MR. SPEAKER:- Now the discussion is over. The question is:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2025 be taken into consideration."

Those who are for the Motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Panchayat Raj to move the motion for passing the Bill

1.00 మ. **శ్రీమతి దనసరి అనసూయ సీతక్క (గౌరవ పంచాయతీరాజ్ శాఖామాత్యులు):-** అధ్యక్షా, పెద్దలు ప్రశాంత్ రెడ్డి గారికి అన్నీ తెలుసు. అయినా కూడా వారు ఇందాకసంబంధం లేని అంశాన్ని తీసుకొచ్చి ఈ బిల్లుకు సంబంధించి మాట్లాడడమైతే సరైనది కాదు. వారు మంత్రిగా కూడా పనిచేశారు. స్థానికసంస్థలకు ఎన్నికలు జరగకపోవడం మూలంగా రాష్ట్రానికి దాదాపుగా మూడువేల కోట్ల రూపాయలు రాక ఇబ్బంది పడుతున్నటువంటి విషయం కూడా వారికి తెలుసు. రాష్ట్రం నుంచి 2024-25కు లోకల్‌గా రూ.611 కోట్లను ఇప్పటివరకు కేటాయించడం జరిగింది. 2025-26కు గాను రూ.149 కేటాయించడం జరిగింది. వారి సమాచారం కొరకు ఇది పెట్టడం జరుగుతోంది. కాబట్టి, ఇవ్వాళంతా కూడా ఆ సబ్జెక్టే..., లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో 42 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన అంశంపైనే మనమంతా చర్చించడం జరిగింది. అది జరిగితే గ్రామాలన్నీ కూడా అభివృద్ధి పథంలోకి వస్తాయని తెలియజేస్తున్నాను.

SMT. D. ANASUYA SEETHAKKA, (HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ & RURAL WATER SUPPLY WOMEN & CHILD WELFARE) :- Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2025 be passed".

MR.SPEAKER:- Motion moved. The question is that :

"That the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2025 be passed".

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes have it,

The Motion is carried and the Bill is passed.

వాయిదా ప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:- వాయిదా ప్రతిపాదనలు..

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి మరియు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు గార్లు... కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్‌డ్‌గా ప్రకటించిన జీవో నెంబరు 49 గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనని తిరస్కరించడమైనది.

శ్రీ కూనంనేని సాంబశివరావు గారు... రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత నివారణకై కేంద్ర ప్రభుత్వంపై తగు ఒత్తిడి ద్వారా అవసరమైన యూరియాను సాధించడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనని తిరస్కరించడమైనది.

MR.SPEAKER:- Now, the House is adjourned for lunch break

(The House then adjourned for lunch break at 1.03 P.M.)

4.50 సా. **(The House re-assembled at 4.52 P.M with the Hon'ble Speaker in the Chair)**

MR.SPEAKER:- Short discussion on construction of Barrages of Medigadda, Annaram and Sundilla of Kaleshwaram Project - Report of Justice Pinaki Chandra Ghose, Commission of Inquiry. Sri Uttam Kumar Reddy, Hon'ble Minister for irrigation....

SRI N. UTTAM KUMAR REDDY (HON'BLE MINISTER FOR IRRIGATION):- Hon'ble Speaker Sir, as you are aware, the Inquiry Report on construction of Barrages of Medigadda, Annaram and Sundilla of Kaleshwaram Project by Justice Pinaki Chandra Ghose, Commission of Inquiry has been laid on the table of the House this morning. దాని మీద short discussion కు అనుమతించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, it's a very sad day for the State of Telangana. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత అతి పెద్ద ప్రాజెక్ట్‌గా మొదలు పెట్టి కేవలం కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద రూ.87,449 కోట్లు డ్రా చేసి కట్టిన ప్రాజెక్టు, మరి దాని హార్ట్ ఆఫ్ ది ప్రాజెక్ట్ కొలాప్స్ అవ్వడం, ఒకరూ.21 వేల కోట్ల వరకు కట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంప్ హౌజులు పూర్తిగా 20 నెలల నుంచి నిరుపయోగంగా ఉండడం, ఇది అత్యంత దురదృష్టకరం, very sad issue. ముందుగా ఒకనోట్ ప్రవేశపెడుతున్నాను. This is basically summary of the Inquiry Report and కొంత factual position నేను మీ ద్వారా సభ ముందు ప్రవేశపెడుతున్నా.

Construction of Barrages of Medigadda, Annaram and Sundilla of Kaleshwaram Project - Report of the Justice Pinaki Chandra Ghose Commission of Inquiry:

Telangana State was formed by the Congress Party to fulfil the aspirations of the

Telangana public. Even before, during its 10 year rule from 2004 - 2014, the then, Congress Party initiated and took forward many irrigation projects in Telangana. These projects include Dr. B.R Ambedkar Pranahitha-Chevella Sujala Sravanthi Scheme (PCSS), the Mahatma Jyotiba Phule Dummugudem Tail Pond Scheme (for transferring surplus water from Godavari to Nagarjuna Sagar), the Jawaharlal Nehru Nettampadu Lift Irrigation Scheme, the Rajiv Bheema Lift Irrigation Scheme, the Kalwakurthy Lift Irrigation Scheme and the J. Chokka Rao Devadula Lift Irrigation Scheme (JCRDLIS) among others.

As far back as 2006, the Congress Government, under the then Prime Minister Dr. Manmohan Singh, announced a special package for the erstwhile state of Andhra Pradesh, Karnataka and Maharashtra. The Dr. B.R. Ambedkar Pranahitha Chevella Sujala Sravanthi was one of these projects and it, along with some others, was made part of the Accelerated Irrigation Benefits Program (AIBP) under the Prime Minister's Relief Package (PMRP) to ensure substantial central funding for PCSS under the AIBP. The Dr. B.R. Ambedkar Pranahitha Chevella Sravanthi Project was launched in 2009. A little history about Dr. B.R. Ambedkar Pranahitha Chevella Sujala Sravanthi Project - which was re-engineered later into the Kaleshwaram Project -is necessary to understand the grave damage caused not only to the project but to the newly formed state of Telangana by the then TRS Government.

Interstate agreements existed between the then Andhra Pradesh and Maharashtra with both the States agreeing to have one or more Barrages across the Pranahitha river at suitable sites so that they may provide irrigation facilities in their areas. The Joint Project / Projects for such Barrages are to be taken up after reaching separate agreement / agreements for them either for the benefit of both the States or one State.

The PCSS Project was grounded in 2009 and work began including obtaining statutory clearances from the Central Water Commission (CWC) to get it funded under the AIBP and to secure National Project status. Statutory clearances viz., In-Principal Hydrological, CGWB, Ministry of Agriculture and Interstate matter clearances had been obtained.

Due to consistent efforts of the successive Congress Governments, PCSS Project (listed at serial number 19 of the Annexure-1 of eligible projects) was identified by Government of India in October 2013 for completion under the Prime Minister's Package For Distressed Districts of erstwhile Andhra Pradesh.

An agreement between the then Chief Minister of Andhra Pradesh, Sri Kiran Kumar Reddy and the then Chief Minister of Maharashtra, Sri Prithviraj Chauhan in May 2012 entrusted the task of finalising the barrage parameters to form a Joint Committee viz., Interstate Board. This Committee met twice before the State's bifurcation. Andhra Pradesh was insisting on a barrage level of 152 meters while Maharashtra insisted on 148 meters to reduce submergence in its territory. it was finally resolved that submergence studies would be carried out by the Central Water And Power Research Station (CWPRS) Pune for levels 148, 150 and 152 meters. A final decision on the barrage height would then be taken to ensure Andhra Pradesh could draw the required water with minimum or optimal submergence in Maharashtra. The CWPRS Report was submitted after the bifurcation of the State and was discussed again by the Committee of Interstate Board. However, later the then TRS

Government decided to unilaterally rewrite the earlier agreement inserting a new barrage at Medigadda at 100 meters.

The then Chief Minister of Telangana wrote three letters to the then Prime Minister on 07.06.2014, 06.09.2014 and 11.02.2016 requesting the Hon'ble Prime Minister for declaring Pranahitha Chevella Project as a National Project pending investment clearance duly stating that this project is covered under the Prime Minister's Relief Package for Distressed Districts.

Another development is that the then Minister for Water Resources, River Development and Ganga Rejuvenation Smt. Uma Bharti on 13.03.2015 wrote a letter to Sri T. Harish Rao, the then Minister for Irrigation, Telangana Government and clearly stated that the Hydrology of the Pranahita Chevella Project was cleared on 24.10.2014.

Interstate agreement was concluded on 08.03.2016 for constitution of Interstate Board for undertaking joint projects of Dr. BRAPCSS and Kaleshwaram comprising of barrage sites at Tummiddihetti on river Pranahitha and Medigadda on river Godavari. Interstate Board Meeting on 23.08.2016 attended by both the then Chief Minister's of Telangana and Maharashtra States resolved to undertake Tummiddihetti Barrage (FRL +148 m) and Medigadda Barrage (FRL +100 m). At the time of State formation, the expenditure incurred on the Pranahita Chevella Project was Rs.6,157 crore and after the formation of the State another Rs.5,523 crores was expended. That means the total expenditure on the project was Rs.11,679 crore which was approximately 30% of the estimated project cost of Rs. 38,500 crore.

5.00 సా. Why I am giving the historical background means after the then government's had made significant progress for the reasons best known the then the TRS Government after an expenditure of 11,600 crores abanding the Pranahitha Chevella Project totally. There Government constitued a committee of retired engineers dated 24.01.2015 with retired engineers whom the Chief Minister described in the floor of the house that the very respected and distinguished experts. "The committee report at page no.4 it is mentioned that "The Hon'ble Chief Minister desired to study an alternative location on Main River Godavari River near Medigadda (V) Mahadevpur (M) Karimnagar District upto Mid Manair." Further, the committee report at page no. 6 it is mentioned that the Hon'ble Chief Minister has ordered the irrigation department to explore the possibilities of constructing Barrage on Godavari River near Medigadda(V). This committee is set up by their government ఫైనల్ రికమెండేషన్‌లో ఏముందంటే The proposal of construction of barrrage on main Godavari near Medigadda (V) and lifting 160 TMC of water to Mid Manair reservoir is not desirable due to its prohibitive cost and time consumption. ENC General submitted a letter to the Judicial Commission that this committee was given to the then Irrigation Minister. The report of Irrigation engineers committee, that concluded that Barrage at Medigadda, was taken into account while planning the Medigadda Barrage. The initial techno-commercial offer of the WAPCOS with the DPR did not mentioned the proposal of building a barrage at Medigadda. However, the orders were issued vide GO No. 212 dated 13.04.2015 with the approve of the then Chief Minister specifically WAPCOS was asked to take up the study and prepare DPR especially Lift Irrigation Scheme in Karimnagar District to Mid-Manair Reservoir Scheme. It is clear చాలా స్పష్టంగా ఆ ప్రభుత్వం మేడిగడ్డ దగ్గర బ్యారేజీ కట్టే నిర్ణయం

WAPCOS రాకముందే తీసుకుందనే విషయం చాలా స్పష్టంగా రికార్డు ద్వారా అందరికీ తెలుస్తుందన్న విషయం మీకు మనవి చేస్తున్నాను. The WAPCOS gave their detailed project report on 17.01.2016న -- వ్యాప్‌కోస్ రిపోర్టు ఇస్తే, ఆనాటి ముఖ్యమంత్రి అదేరోజు వ్యాప్‌కోస్ డి.పి.ఆర్ ఇచ్చిన రోజే మేడిగడ్డ దగ్గర బ్యారేజీ కట్టడానికి detailed estimates చెయ్యమని ఇతర ఆదేశాలు అధికారులకు ఇవ్వడం జరిగింది. There was no examination technically or scrutiny or vetted by Irrigation Department of the WAPCOS DPR before the then Hon'ble CM gave instructions to go on with the DPR in the cost estimates. Accordingly the then Chief Minister approved GO No. 231, dated 01.03.2016 for the Medigadda Barrage and this for a project to be started at about Rs.600 crores and later went Rs.4500 crores did not have the approval of the cabinet. Today the consequential of this are for all the people of Telangana to see in the collapse of the Medigadda Barrage and the massive financial burden that has been created in the resources of this new state, severely limiting its efforts to develop and bring prosperity to its citizen. Then the government constructed three barrages at Medigadda, Annaram and Sundilla with an enormous increase in the project cost ప్రాణహిత–చేవెళ్ళ కాస్టు రూ.38,500 కోట్లు అయితే, తరువాత ఆనాటి టి.ఆర్.ఎస్ ప్రభుత్వం రూ.80,000 కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కొరకు పనులు మొదలు పెట్టింది. సి.ఎ.జి రిపోర్టు 2022లో ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు రూ.1లక్ష 27 వేల కోట్లకు దాటవచ్చని ఫిగర్స్ ఇవ్వడం జరిగింది. ఆ తరువాత అంచనాలలో కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కాస్టు రూ.1 లక్ష 47 వేల కోట్లు అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంటే రూ.38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టుని అకారణంగా without any rational, logical reason that then government, then Chief Minister changed the decision and venting for the costly and non viable Kaleshwaram Project which is now likely to costs a state Rs. 1,47,000 crores. ఇప్పుడు జరిగిన సంఘటనకు వస్తే అక్టోబరు 21, 2023న అంటే ఆనాడు రాష్ట్రంలో టి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది -- six piers of Block 7 of Medigadda Barrage collapsed. The concerned Assistant Engineer filed an FIR in Mahadevpur Police Station on 22.10.2023. ఆ బ్యారేజీ కొలాప్స్ అయ్యేనాటికి, ఆ మూడు బ్యారేజీల వల్ల ఈ రాష్ట్రానికి ఎంత ప్రయోజనం జరిగిందో, ఎంత లిమిటెడ్ ప్రయోజనం జరిగిందో కొంత లెక్కల ద్వారా మీద్వారా సభకి, యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియజేస్తాను అధ్యక్షా.

కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినపుడు సంవత్సరానికి 195 టిఎంసిల నీళ్లను లిఫ్ట్ చేస్తామని గత ప్రభుత్వంలో ఉన్న పెద్దమనుషులు పదేపదే ప్రకటించారు. 195 TMC per year. వాస్తవంగా ఎంత లిఫ్ట్ చేశారు? ప్రాజెక్టు ఇనాగురేషన్ 2019 నుంచి ప్రాజెక్టు కొలాప్స్ అయ్యే అక్టోబరు 21, 2023 వరకు మొత్తం ఐదేళ్ళలో సంవత్సరానికి 195 టిఎంసిలు లిఫ్ట్ చేస్తామన్న ప్రాజెక్టులో ఐదేళ్ళు కలిపి మొత్తం లిఫ్ట్ చేసింది 162 టి.ఎం.సిలు. 162 టి.ఎం.సిలలో 32 టి.ఎం.సిలు మళ్ళీ సముద్రంలోకి వదిలిపెట్టారు. So balance left for irrigation was 130 TMC for five years. అందులో నార్మల్ లెక్కల ప్రకారం 10 శాతం ఎవాపరేషన్ లాస్ ఉంటే net water available in five years from Kaleshwaram Project was 514 TMC. Sir, these are the official figures drawn from the Irrigation Department records. ఇందులో మళ్ళీ 13 టి.ఎం.సిలు కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్‌లో స్టోరేజీగా ఉన్నాయి. అంటే మొత్తం ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ

రాష్ట్రానికి ఉపయోగపడ్డ నీళ్ళు 101 టి.ఎం.సి. అంటే సంవత్సరానికి..

SRI T. HARISH RAO:- (without mike) Sir, Fake...., he is misleading the House.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా 38 వేల కోట్ల రూపాయలతో పూర్తయ్యే ప్రాణహిత – చేవెళ్ళ ప్రాజెక్టు ప్రక్కన పెట్టి, రూ. 1 లక్ష 47 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును మొదలు పెట్టి, లక్ష కోట్లు ఖర్చు పెట్టిన తరువాత ఐదేళ్ల ప్రాజెక్టులో సంవత్సరానికి 195 టి.ఎం.సిలు వస్తాయని, 34 లక్షల ఎకరాలకు సాగునీరు, 18 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 16 లక్షల ఎకరాలు స్టెబిలైజ్ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది.

5.10 సా. వాస్తవంగా 5 ఏండ్లపాటు వచ్చిన నీళ్లు 101 టిఎంసీ అంటే సంవత్సరానికి 20.2 టిఎంసీలు అంటే అన్ని లెక్కపెట్టి .....,

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్‌రావుగారూ, మీకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- అంటే లక్ష కోట్లు ఖర్చు పెట్టి No..No.. Speaker Sir, I am not yielding. కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా రాలేదు. స్టెబిలైజేషన్ ఇంకొక లక్ష ఎకరాలంటే మొత్తం కలిపి లక్ష కోట్లు ఖర్చు పెట్టి రెండు లక్షల ఎకరాలకు కూడా నీళ్లు సరిగ్గా ఇవ్వలేకపోయారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రాజెక్టు నాలుగు సంవత్సరాల్లో కూలిపోయింది. స్వతంత్ర్య భారతదేశంలో ఇంత పెద్ద manmade disaster, financial disaster ఏ రాష్ట్రంలో కూడా జరగలేదని చెప్పి నేను మనవి చేస్తున్నాను. 21.10.2023లో మేడిగడ్డ బ్యారేజ్ కొలాప్స్ అయినప్పుడు వాళ్లు అధికారంలో ఉన్నారు. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. బ్యారేజ్ కొలాప్స్ అయిన రోజు 21.10.2023లో NDSA – National Dam Safety Authority వాళ్లు వచ్చి Inspect చేశారు. NDSA వాళ్లు అంటే అడ్డగోలుగా మాట్లాడుతున్నారు మన మిత్రులు. National Dam Safety Authority is created by an Act of Parliament. ఆ చట్టం పార్లమెంటులో వచ్చినప్పుడు మద్దతు తెలిపింది టిఆర్ఎస్ పార్టీవారే. ఆ చట్టం ప్రకారం NDSA క్రియేట్ చేయబడింది. భారతదేశంలో డ్యామ్‌లు మరియు బ్యారేజీల మీద అత్యంత నాలెడ్జ్, స్కిల్ అనుభవం ఉన్నవాళ్లు NDSA మెంబర్స్. వాళ్లు NDSA inspected the Medigadda barrage on 24.10.2023 ఆరోజు ప్రభుత్వంలో ఉన్నది ఎవరు అధ్యక్షా? టిఆర్ఎస్ పార్టీ వారు. దీనికి వాళ్లు పాయింట్ అవుట్ చేసినదేమంటే ఈ మేడిగడ్డ బ్యారేజ్ and components of Kaleshwaram project 2019లో ఇనాగురేషన్‌తో మొదలుపెట్టిన కొన్ని రోజులకే project developed serious problems like piping అంటే బ్యారేజ్ క్రింద నుండి ఇటునుండి అటువరకు నీళ్లు, ఇసుక వెళ్లడం వల్ల బ్యారేజ్ పౌండేషన్ weak అయిపోయింది. 2019 నుండే వాళ్ల అధికారులు రాసిన రికార్డ్ ప్రకారమే all the three barrages were showing serious problems ఇంకొక విషయం ఏమిటంటే అసలు బ్యారేజీకి, డ్యామ్‌కు తేడా లేకుండా బ్యారేజ్ కట్టి డ్యామ్ లాగా ఉపయోగించుకోవడం వల్ల ఈ మేడిగడ్డ బ్యారేజ్ కొలాప్స్ అయినదని NDSA రిపోర్ట్‌లో ఉంది. ప్రపంచ వ్యాప్తంగా barrages are meant to store less water 2 to 3 TMC at the most దవళేశ్వరం లాంటి ప్రాజెక్టులలో కూడా రెండు, మూడు టిఎంసీలు స్టోరేజ్ చేస్తారు. ఈ మేడిగడ్డ బ్యారేజ్ ఈ బ్యారేజ్‌లలో full capacity కి స్టోర్ చేసి అధికారులు హెచ్చరించినా ఆన్ రికార్డ్ ఇది ఇంత స్టోరేజ్ చేయకూడదు, నీళ్లు తగ్గించాలని, రిపేర్ చేయాలని చెప్పినా ఆనాటి ప్రభుత్వంలో పెద్దమనుషులు లెక్కచేయలేదు. దాని పర్యవసానమే మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయిందని చెప్పి లిఖితపూర్వకంగా మీ ప్రభుత్వంలో మీ అధికారులే తెలియజేసారు.

14. 04. 2022 ఆనాటి ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్‌రావుగారు.. వాళ్లు ఏమన్నారంటే Immediate గా ఈ బ్యారేజీకి మరమ్మత్తులు చేపట్టాలి లేకపోతే futureలో ప్రమాదమని చెప్పినా ఆనాటి పెద్దలు అసలు లెక్కచేయలేదు. ఆ బ్యారేజీలు నింపిపెట్టారు. అది కూలిపోయింది. అదే విధంగా NDSA Expert Committee ఎవరైతే ఈ మేడిగడ్డ బ్యారేజ్ కొలాప్స్ ఇచ్చారో అనేకసందర్భాలలో వారితో నేను ఇంటరాక్ట్ అయ్యాను. Undoubtedly they are the country's experts on Dams and Barrages మరి వాళ్లు మాజీ సెంట్రల్ వాటర్ కమీషన్ ఛైర్మన్ కాకుండా IIT Professors, Soil Research, Material Research నైపుణ్యం ఉన్నవాళ్లు, నాలెడ్జ్ ఉన్నవాళ్లు, టెక్నికల్‌లో ఉన్నవాళ్లు ఈ కమిటీ మెంబర్స్. వాళ్లు ఏమన్నారంటే Medigadda Barrage has sunk due to a combination of issues involving poor planning, poor design, poor quality control and no Operation and maintenance. The primary reason for the failure is the settlement of the barrage raft. The piers, being monolith with it, have also settled, moved and cracked. This could occur due to several possible reasons i.e. piping అంటే బ్యారేజ్ క్రింది నుండి నీళ్లు, ఇసుక వెళ్లి ఫౌండేషన్ వీక్ అయిపోయింది. wherein transportation of foundation material has occurred, inadequate bearing capacity of foundation material (sand) failure of upstream secant piles due to barrage load. There appears to be construction deficiency due to a lack of stringent quality control during the construction of sub-surface contiguous secant piles రిపోర్టులో ఉన్నది ఉన్నట్లుగా చదువుతున్నాను and plinth connection between the raft and cut-offs. Appears to be many areas where compliance with Dam Safety Act 2021 provisions the were not followed. This is a serious matter as the Barrage has a high-risk potential for life and the economy. The distress condition developed in one block of the Medigadda barrage is adversely affecting the functionality of the barrage. ఇది NDFC Report Sir, The barrage under the present condition is rendered useless until fully rehabilitated. The damaged block may have to be structurally restored to make it functional. Considering the commonalities, the likelihood of the failure of other blocks resulting in a similar mode exists. This would warrant rehabilitating the whole barrage.

అదే విధంగా National Dam Safety Authority వాళ్లు ఇచ్చిన Filling the reservoir in the present condition would worsen the barrage's health and should not be resorted to. మేము NDSA వారి అభిప్రాయం మేరకు 21.10.2023 నాడు బ్యారేజ్ కొలాప్స్ అయింది. మేము అధికారంలోకి వచ్చింది డిసెంబర్ 2023. మేము వచ్చిన తరువాత మూడు బ్యారేజీల్లో నీటి నిల్వ చేయలేదు. చెయ్యకపోయినా దయచేసి సభ్యులందరూ గమనించాలి. వాళ్లు మాట్లాడితే కాళేశ్వరం నీళ్లు, కాళేశ్వరం నీళ్లు అంటారు. మేము మేడిగడ్డ, అన్నారం – సుందిళ్ల చుక్క నీళ్లు నిల్వ చేయకున్నా కాళేశ్వరం నీళ్లు ఉపయోగించకున్నా highest ever kharif crop was last kharif రికార్డ్ స్థాయిలో పంట పండింది. రికార్డ్ స్థాయిలో వ్యవసాయం క్రింద ఎక్కువ వచ్చింది. అంతకు ముందు మీరు అబద్ధాలు చెప్పారు కాబట్టి.....,

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కేటీఆర్‌గారు ప్లీజ్.....మీరు నోట్ చేసుకొని మీకు అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి. మంత్రిగారూ మాట్లాడండి.

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- ఇంత సీరియస్ ఇష్యూని, వాళ్ల రెస్పాన్స్‌ను రాష్ట్రంలోని ప్రజలందరూ గమనిస్తున్నారు. మీ వల్ల మీ హయాంలో డిజైన్ చేశారు, మీరు

ప్రాజెక్టు కట్టారు. మీ హయాంలో ప్రాజెక్టు కూలిపోయింది. అసలు ప్రాజెక్ట్ మాకు తెలియదంటే....., అవును వాళ్ల హయాంలోనే ప్రాజెక్ట్ కట్టారు, వాళ్ల హయాంలోనే ప్రాజెక్ట్ కూలిపోయింది. అది కూలిపోయిన తరువాత ఖరీఫ్ పంటలో యాసంగి పంటలో రికార్డ్ స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో highest ever agricultural acerage, highest ever paddy production.

5.20 సా. భారత ప్రభుత్వం నుంచి, తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో నెం.1 ప్యాడీ ప్రొడ్యూసింగ్ స్టేట్ అని మేడిగడ్డ బ్యారేజ్ కొలాప్స్ అయిన తరువాత వచ్చిందని నేను మనవి చేస్తున్నాను.

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

Vigilance Commissioner regarding Medigadda enquiry, noted that:

"There is no IS (Indian Standard) code existing for the Secant pile cut off. (there are IS codes for "Z" type sheet piles, RCC diaphragm cutoffs for structures originally proposed in DPR) డిపిఆర్‌లో ఒక ఫౌండేషన్ ప్రపోజ్ చేస్తే వీళ్ళు వేరే ఫౌండేషన్‌తో కట్టారు. ఇది విజిలెన్స్ కమిషన్ రిపోర్ట్. "During course of execution of works, if any new item of work (s) are required, they shall be awarded to the work executing contractor duly checking the contractor's competency in execution of such similar works. The previous work experience of agency in executing similar work was not verified. Vigilance & Enforcement is already submitted to the Commission of Inquiry." ఈ నిర్ణయం ఎట్లా జరిగింది. ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ మొదలైన తరువాత 09, జనవరి 2017న ఆనాటి ఇరిగేషన్ మంత్రి ఛైర్ చేసిన మీటింగ్‌లో the decision was taken that led to replacement of the originally proposed diaphragm walls / Z- type sheet piles with secant pile cut-offs. మరి మా ప్రభుత్వం వచ్చిన తరువాత, ఇంత పెద్ద నష్టం జరిగిన తరువాత, లక్ష కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్ట్ నిరుపయోగంగా ఉంది, రూ. 21వేల కోట్లైతే straight away నష్టం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు, ఆ కట్టడానికైన ఖర్చు, అలాగే వాటి పంప్ హౌస్‌లకి 21వేల కోట్ల రూపాయలయ్యాయి. అది ఇప్పుడు పూర్తిగా ఉపయోగంలో లేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తిగా ఈ విషయాన్ని పారదర్శకంగా ఒక ప్రజాస్వామ్య పద్ధతిలో నిజం తెలుసుకోవాలనే ఉద్దేశంతో మా ప్రభుత్వం Justice Sri Pinaki Chandra Ghose, Former Judge of West Bengal High Court, Former Chief Justice of Andhra Pradesh High court, Former Judge of Supreme Court, First Lokpal of India, one of the most distinguished Judges in India. We requested him and we appointed him as a Commissioner of Inquiry (COI) to conduct Judicial Inquiry on certain allegations of irregularities and embezzlement of public funds by corrupt practices in constructing the barrages of Medigadda, Annaram and Sundilla of Kaleshwaram Projects. This G.O. was issued by us in March, 2024.

The terms of reference given to the judgement

i. To enquire into the negligence, irregularities, and lacunae in planning, designing and constructing of Medigadda, Annaram, and Sundilla barrrages.

ii. To enquire into the manner of award and execution of contract including but not limited to deviations in the contract and following of the strict financial discipline in the execution of such contract.

iii. To enquire into the negligence and lacunae in Operation & Maintenance of three projects by the agencies concerned and the Department, thereby leading to major damage to the structure.

iv. To enquire into the Quality Control and Monitoring aspects, negligence and other

malpractices by the agencies/ contractors and the Department.

v. To enquire, identify and fix up responsibilities for any authority political or executive official who extended undue favours to the Agencies / contractors in terms of allowing unjustified extension of time, wrong completion of work certificates, premature releasing of Bank Guarantees, and such other matter.

vi. The Commisson shall fix responsibilities to the lapses identified by it during its enquiry into the above matters and financial implications on the lapses identified.

This judicial commission headed by Supreme Court Judge. వాళ్ళు చాలా పారదర్శకంగా following the due judicial processes, they have called about doing this enquiry. They have advertised continuously both in State and National newspapers. ఈ ప్రాజెక్ట్ గురించి ఈ విషయమై ఎంక్వైరీ చేస్తున్నాము. ఎవరైనా నరే ఈ ప్రాజెక్ట్ గురించి ఏమైనా చెప్పదలచుకుంటే మాకు స్టేట్‌మెంట్ ఇవ్వండని చాలా పారదర్శంగా they went forward. The Commission has also visited the Medigadda barrage, Annaram barrage and Sundilla barrage. Pursuant to such public notice, Affidavits have been filed by nearly 110 members including the general public, NGOs and Officials. Total number of people examined was nearly 119 including the then Chief Minister Sri K. Chandrasekhar Rao garu, the then Irrigation Minister Sri. T. Harish Rao and the then Finance Minister Sri. Etela Rajendar.

After giving everybody a fair chance, giving a fair enquiry, a transparent enquiry, the Commission of Inquiry has submitted report on 31st july, 2025 to the Government. Our govt on receving the report, immediately form the committee of three Senior IAS officers to study the commission's report and submitted the Summary to the Cabinet. The matter was placed before the Cabinet on 4th August, 2025. The cabinet has resolved. దయచేసి ఈ సభలోని సభ్యులందరూ గమనించాలి, రాష్ట్రప్రజలు గమనించాలి. అసలు మేము ఏ మాత్రం కక్ష సాధింపు ధోరణితో పోలేదు. పారదర్శకంగా నిజం తెలియాలనే ఉద్దేశంతో ముందుకు పోయాము. జరిగిన తప్పులు, జరిగిన నష్టం గురించి నిజం తెలియాలనే ఉద్దేశంతో మా ప్రభుత్వం ముందుకుపోయింది. కేబినెట్‌లో కూడా మేమేమి ఈ కమిషన్ రిపోర్ట్‌లో వెంటనే చర్యలపై ఏమి మాట్లాడకుండా, కేబినెట్‌లో డిస్కస్ చేసి ఆ తరువాత శాసనసభలో ఈ కమిషన్ రిపోర్ట్ పెట్టి, ఈ శాసన సభలో అందరి అభిప్రాయం విని we will take the next course of action, the next way forward. అని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఒక Supreme Court Judge led Commission of Inquiryకి ప్రతిపక్షంలో ఉన్న పెద్ద మనుషులు చేసిన తప్పు సరిపోనట్లుగా ఒక Supreme Court Judge led Commission of Inquiryని , Congress Commission అంటారా మీరు? ఏమి మాట్లాడుతున్నారు మీరు?

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

మీ వల్ల రాష్ట్రానికి శాశ్వతంగా నష్టం జరిగింది. Speaker Sir, the cabinet resolved. అంటే ఏ మాత్రం కక్షసాధింపు అనే ధోరణి లేకుండా ఒక డెమోక్రటిక్ వేలో, పారదర్శకంగా fair and neutral wayగా కేబినెట్ చేసిన తీర్మానం ఏంటంటే "Resolved to accept the Report of the Commission of Inquiry. Further, resolved to place the same before the Assembly for discussion." మేమేమో పూర్తి రిపోర్ట్ అసెంబ్లీలో పెట్టి చర్చించాలంటే ఈ పెద్ద మనుషులు కోర్టుకు పోయి ఆ రిపోర్టు మీద స్టే అడిగారు, అసెంబ్లీలో రిపోర్ట్ పెట్టవద్దని అడిగారు, ఎవరు దాచి పెడుతున్నారో ఒక్కసారి మీరు ఆలోచించండి.

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

Speaker Sir, let me finish. In pursuant to the above Cabinet Resolution, the report of the Commission of Inquiry is herewith placed before the Legislative Assembly. The Summary of Findings of the Commission of Inquiry, as contained in pages 563 to 630 of the Report, is laid on the table of the House. The conclusions on the Terms of Reference of the Commission of Inquiry as contained in pages 630 to 645 are reproduced verbatim below for ready reference.

5.30 సా. This Supreme Court Judge led Commission of Inquiry has said as a summary అంటే మాకు ఏమాత్రం కక్ష సాధింపు చర్యలు లేవు. ఒక పద్ధతి ప్రకారం, ఒక ప్రొసీజర్ ప్రకారం, ఒక డెమోక్రటిక్‌గా ప్రజల ముందుకు పోయే విషయం ఈ కమిషన్ ఆఫ్ ఇన్‌క్వైరీ ఏవిధంగా ఫంక్షన్ అయ్యిందో, ఏవిధంగా అందరికి అవకాశం ఇచ్చిందో తెలంగాణ ప్రజలందరూ గమనిస్తారు. The Judicial commission has stated, it is the then Chief Minister who can be directly and also vicariously made accountable for the irregularties and the illegalities in planning, construction, completion, operation and maintenance of the three barrages. ఆనాటి ముఖ్యమంత్రి ఎకౌంట్‌బుల్ అని చెప్పి the Judicial Commission of Inquiry has given this report. ఇది మా మాట కాదు, నేను ఒక్కమాట కూడా సొంతంగా చెప్పడం లేదు. రిపోర్టులో ఉన్న మాట యథాతథంగా చెబుతున్నాను. It is for the government to examine and to take action against them in accordance with law. స్పీకర్ సార్, మీద్వారా తెలంగాణ యావత్ ప్రజానీకానికి తెలియజేస్తున్నాము. ఈ ప్రభుత్వం ఏ మాత్రం కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని మీరు గమనించాలి. కేబినెట్‌లో రెయిజ్ చేశాము, చర్చించాము శాసనసభలో అందరు చర్చించడానికి అవకాశం ఇస్తామని చెప్పాము. ఆ తరువాతనే చర్యలు ఉంటాయని చెప్పాము. ఇంతకంటే పారదర్శకంగా, డెమోక్రటిక్‌గా, ఏ ప్రభుత్వమైనా ఉందా? కమిషన్ రిపోర్టులోని కొన్ని ముఖ్యమైన పాయింట్స్‌ను నేను ఉన్నది ఉన్నట్లుగా చదువుతాను. ఇది నేను సొంతంగా చెప్పేది కాదు. సుప్రీంకోర్టు జడ్జి లిఖితపూర్వకంగా ఇచ్చిన అభిప్రాయం. To enquire into the negligence, irregularities, lacunae in Planning, Designing and Construction of Medigadda, Annaram and Sundilla Barrages... and stated that it is held that there is wrong and, in fact, in some cases, no planning in construction and completion of the three barrages in respect of preparation of estimates and granting administrative approvals and in applying for and obtaining necessary permissions / approvals from the Central Water Commission. స్పీకర్ సార్ మీద్వారా యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి ఎందుకు ఆత్రుత ఉందో , ఏం మతలబు ఉందో కానీ CWC నుండి DPR అప్రూవల్ కాకముందే టెండర్లకు పిలిచి కాంట్రాక్టర్లను మాట్లాడుకొని పనులు మొదలు పెట్టారు Without any approval from CWC. ఈ దేశంలో, ఈ ప్రపంచంలో ఎక్కడా ఈవిధంగా జరిగి ఉండదు. అదేవిధంగా వారే నియమించిన ఎక్స్‌పర్ట్ కమిటి ఎవరు గురించైతే మాజీ ముఖ్యమంత్రిగారు శాసనసభలో గొప్ప మేధావులని, నైపుణ్యం ఉన్నవారని, అనుభవం ఉన్నవారమని మేము కమిటి పెట్టి దాని ప్రకారం పోతామని అన్నారో ఆ కమిటీ కూడా మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టవద్దని స్పష్టంగా ఇచ్చారు. తుమ్మిడిహట్టి దగ్గర నీళ్లు లేవు అందుకే మేడిగడ్డ దగ్గర కడుతున్నామని ఆరు నెలల తరువాత అన్నారు. జ్యుడీషియల్ డిపార్ట్‌మెంట్ అన్ని పరిశీలించి the alleged non-availability of water at Tummidihetti is not the correct and genuine reason for construction of barrage at Medigadda. అంటే మీరు మేడిగడ్డ దగ్గర నీళ్లు లేవని తుమ్మిడిగడ్డకు ఇచ్చారు. ఇది కరెక్టు కాదు తుమ్మిడిహట్టి దగ్గర కూడా నీళ్లు ఉన్నాయి. మీరు అబద్ధం చెప్పారని జ్యుడీషియల్ డిపార్ట్‌మెంట్

లిఖితపూర్వకంగా పేర్కొంది. I am reading exactly the Judicial Commission Report. The decision of construction of barrage at Medigadda and also at Annaram and Sundilla is solely of the then Chief Minister. ఇవి జ్యుడీషియల్ వ్యాఖ్యాలు. The second is, to enquire into the manner of award and execution of Contract including but not limited to deviations in the contract and following the strict financial discipline in the execution of such Contract. కంట్రాక్ట్‌పద్ధతి, టెండర్లపక్రియ, అన్ని విషయాలు all norms have been violated జ్యుడీషియల్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. అసలు టెండర్ పెట్టిన పద్ధతే కాళేశ్వరం ఇరిగేషన్ కార్పోరేషన్ పెట్టిన తరువాత మీరు పెట్టిన ఫాలో అయిన ప్రొసీజర్ మొత్తం ఇల్లీగల్ అని చెప్పడం జరిగింది. ఇల్లీగల్ ప్రొసీజర్ ఫాలో చేస్తూ లక్షల కోట్లు ఖర్చు పెట్టి , అంత ఖర్చు పెట్టిన తరువాత కూలిపోయిన తరువాత ప్రభుత్వం ఏం చేయాలో ఈ సభలోని సభ్యులందరూ వారి అభిప్రాయాలను తెలియజేయాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా for Revised Estimates-I and Revised Estimates-II, project cost have been kept increasing. పెంచుకుంటూ పోయారు. ప్రాణహిత, చేవెళ్ల దగ్గర కట్టి ఉంటే ఎప్పుడో 38 వేల 500 కోట్ల రూపాయలతో పూర్తయి ప్రాణహిత నుండి చేవెళ్ల వరకు లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చి 60 వేల కోట్ల రూపాయలు ఇప్పటికే సేవ్ అయి ఆ సొమ్ముతో పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టంపాడు, బీమా, ఎస్ఎల్‌బీసీ, డిండి, దేవాదుల, సీతారామం సాగర్ ప్రాజెక్టులు అన్నీ కూడా ఆ అమౌంట్‌లో పూర్తయ్యేవి. ఆవిధంగా కాకుండా అమూల్యమైన ప్రజాసొమ్ము ఈ విధంగా దుర్వినియోగం జరిగింది. To enquire into the negligence and lacunae in Operation & Maintenance of three barrages by the agencies concerned and the Department, thereby leading to major damage to the structure. According to Judicial Commission Report, there is absolutely no operation and maintenance of the three barrages. There is no agreed Operation and Maintenance Manual even అని సుప్రీంకోర్టు జడ్జిగారు గమనించిన విషయం. జరిగిన విషయమేమిటంటే ఇనాగురేషన్ జరిగిన వెంటనే ఆ బ్యారేజీలో నుండి నీళ్లు లీకైనవి. దానికి సంబంధించి ఇంజనీర్లే మొత్తుకుంటున్నారు. ఆ నీళ్లు తీసేసి రిపేరు చేయాలని కానీ ఆ నీళ్లను తీసే స్వేచ్ఛ అప్పుడున్న ఇంజనీర్లకు గానీ, అధికారులకు గానీ లేదు. అప్పుడున్న ముఖ్యమంత్రిగారు, అధికారంలో ఉన్న ఇరిగేషన్ మంత్రి గారు ఎలా చేయకుండా నీళ్లు అదేవిధంగా స్టోరేజ్ పెట్టారు. రాంగ్ ప్రొసీజర్‌తో కట్టారు. ఆ బ్యారేజ్ కూలిపోయింది. These are the words of the Judicial Commission. It is held that there are defects in designs and drawings, defects in construction and defects in quality control. In fact, in the manner the construction work of these three barrages is taken up and done, there appeared to have no scope to check and ensure quality control. అదేవిధంగా అనేక ప్రొసీజరల్ ఇష్యూస్‌లో కూడా Judicial Commission has pointed out. ప్రాజెక్టు కంప్లీట్ కాకముందే కంప్లీషన్ సర్టిఫికేట్ ఇచ్చారు, అదేవిధంగా ప్రాజెక్టు కంప్లీట్ కాకముందే బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారు. అదేవిధంగా no justification for Revised Estimates and no justification for Extension of Time ఇవన్నీంట్లో కూడా ప్రొసీజర్స్ వాయిలెట్ చేసి కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా ఆనాటి ప్రభుత్వంలో పెద్ద మనుషులు ఎవరు ఇచ్చారనే విషయం జ్యుడీషియల్ కమిషన్ రిపోర్టులో చాలా స్పష్టంగా పేర్కొంది. The Commission shall fix responsibilities for the lapses identified by it during its enquiry into the above matters and financial implications on the lapses identified. దాంట్లో కమిషన్ ఆనాటి పొలిటికల్ ఎగ్జిక్యూటివ్‌తో సహా అధికారులందరి పేరు పెట్టి ఎవరు దీనికి లైవ్ అని చాలా స్పష్టంగా పేర్లు తెలియజేయడం జరిగింది. ఇప్పుడు ఆ పేర్లన్నీ నేను చదివి మీ సమయం వృధా చేయను. The Report

already is placed in the House. All the Engineers, IAS officers, and the political executive all their names are there in this Judicial Commission Report, the then Chief Minister has been directly held accountable and responsible for the collapse of the Medigadda Barrage, then Irrigation Minister has also been held responsible for lapses and then Finance Minister also held responsible for the lapses. ప్రభుత్వం ఈ విషయాన్ని ఇంత పారదర్శకంగా 660 పేజీల రిపోర్టు మీ అందరి ముందుకు తీసుకువచ్చింది. This Legislative Assembly represents the State. నాలుగు కోట్ల ప్రజలయొక్క ప్రతిబింబం అయిన ఈ సభలో కమిషన్ రిపోర్టు ప్లేస్ చేసి way forward, next step తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

5.40 సా. అధ్యక్షా, వాళ్లు మాటి మాటికి పదే, పదే కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల నీళ్లు వచ్చాయి, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల నీళ్లు వచ్చాయని చెప్పి పదేండ్లపాటు అబద్ధపు ప్రచారం చేసుకున్నారు. ఇది పచ్చి అబద్ధం. నేను మీకు ఫిగర్స్ చెబుతాను. These figures are in the records of Government of India and also with the Government of Telangana including the note file. మేడిగడ్డ బ్యారేజీ నుంచి నీళ్లు లిఫ్ట్ చేసుకున్నప్పుడు ఎంత ఎకరేజ్, ఎంత ప్యాడీ ప్రొడక్షన్. కొలాప్స్ అయిన తరువాత ఎంత అని. 2021-22లో ఖరీఫ్ పంటలో 58 లక్షల ఎకరాలు, రబీ పంటలో 31లక్షల ఎకరాలు. మొత్తం కలిపి 90లక్షల ఎకరాలు. 2022-23లో 115 లక్షల ఎకరాలు 2023-24లో 115 లక్షల ఎకరాలు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నుండి ఒక్కచుక్కనీళ్లు ఉపయోగించకుండా మా హయాంలో ఖరీఫ్ అండ్ యాసంగి కలిపి 121లక్షల ఎకరాల్లో వరి పండిందని చెప్పి నేను చాలా సంతృప్తితో మనవి చేస్తున్నాను.

అదేవిధంగా, the amount of Paddy production before Medigadda Barrage collapse. మేడిగడ్డ నుంచి మేము నీళ్లు తీసుకువచ్చి అక్కడి నుంచి ఇక్కడి వరకు మొత్తం కాళేశ్వరం నీళ్లు నింపేస్తామని చెప్పి చెప్పారు. మేడిగడ్డ కూలిపోయి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల 20 నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. నిరుపయోగంగా ఉండంగా ఎంత వరి పండిందో నేను లెక్కలు చెబుతాను. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు 2021-22లో 186లక్షల మెట్రిక్ టన్నులు. 2022-23లో 228లక్షల మెట్రిక్ టన్నులు. 2023-24లో 253లక్షల మెట్రిక్ టన్నులు. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోయిన తరువాత. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నుంచి ఒక్క చుక్క నీళ్లు ఉపయోగించకుండా మా ప్రభుత్వ హయాంలో ఖరీఫ్ అండ్ యాసంగి కలిపి ఈ రాష్ట్రంలో వరి పండించింది 261లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం. ఇది భారతదేశంలోనే రికార్డు, తెలంగాణలో రికార్డు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు. 29 రాష్ట్రాల్లో ఇంత వరి పంట ఒక్క సంవత్సరంలో ఎన్నడూ పండలేదనే విషయం కూడా నేను మనవి చేస్తున్నాను.

అదేవిధంగా, మనం ప్రభుత్వంలో ఉన్నప్పుడు we are holding the people's mandate for 5 years. ఖర్చు పెట్టే ప్రతి పైసా చాలా బాధ్యతతో చేయాలి. వాళ్లు పూర్తిగా బాధ్యతారహితంగా జుడీషియల్ కమిషన్ ముందు అబద్దాలు చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకి ప్రాజెక్టును షిఫ్టు చేయడం జరిగింది. అప్పుడు కూడా ఏమన్నరు, తుమ్మిడిహట్టి దగ్గర కూడా కడతామని చెప్పారు, కట్టలేదు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టలే, మేడిగడ్డ దగ్గర కట్టిండ్రు, అది కూలిపోయింది. The decision to shift from Thummidihetti to Medigadda. ఈ రాష్ట్రానికి శాశ్వతంగా నష్టం చేసే విధంగా వాళ్ల నిర్ణయాలు, వాళ్ల యాక్షన్స్ ఉన్నాయనే విషయం యావత్ తెలంగాణ ప్రజలు గమనించారు. తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకి షిఫ్టు చేయడంలో వాళ్లు చెప్పిన ఏ కారణం కూడా, ఏది కూడా it is not a logical thing Sir. అగ్రికల్చర్ ప్రొడక్షన్ గురించి చెప్పాను.

అదేవిధంగా, ఈ రెండు ప్రాజెక్టులకు కొంత కంపారిజన్ ఇవ్వాలి. ప్రాణహిత-చేవెళ్లలో ప్రాజెక్టు కట్టి ఉంటే, ఆల్‌రడీ

రూ.38,000కోట్లలో రూ.11,000కోట్లు ఖర్చు అయ్యాయి, 30శాతం పని అయింది. ఇంకొక 66శాతం పని అయితే ఈరోజు 16.5లక్షల ఎకరాలకు ప్రాణహిత నుండి చేవెళ్ల వరకు వ్యవసాయానికి నీళ్లు వచ్చేవి. హైదరాబాద్‌కి డ్రింకింగ్ వాటర్ వచ్చేది, పరిశ్రమల కొరకు నీళ్లు వచ్చేవి. అది వాళ్లు వదిలిపెట్టేశారు. అధ్యక్షా, కొన్ని విషయాలు చెప్పాలి. అధ్యక్షా, మీద్వారా యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలవాలే. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో 70 కిలోమీటర్లు గ్రావిటీతో వచ్చిన తరువాత కేవలం 19 మీటర్ల లిఫ్టు ఉన్నది.

శ్రీ టి. హరీష్ రావు(మైకు లేకుండా) :- నో.....38.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- టోటల్ పవర్ డిమాండ్. అధ్యక్షా, సాధారణంగా ఎవరైనా తప్పు చేస్తే దానికి సిగ్గు పడతారు. తప్పు చేసిండ్రు, మీవల్ల కూలిపోయింది, మీరే దబాయించుడు. ఇది విచిత్రంగా ఉంది. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్‌కి పూర్తిగా పవర్ డిమాండ్ ఉండేది 3,400మెగావాట్లు. వీళ్లు డిజైన్ చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకి పూర్తిగా పవర్ రిక్వైర్‌మెంట్ 8,450మెగావాట్లు. అదేవిధంగా ఆ ప్రాజెక్ట్‌కు ఎంత ఖర్చు అవుతుందో చెప్పాను. రూ.38,000కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకి ఇప్పుడు రూ.1,47,000కోట్లకు తీసుకువచ్చారు. అదేవిధంగా, వాళ్ల హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నడపడానికి ఎంత కాస్ట్‌లీ ఉంటుందంటే మీకు చెబుతున్నాను. అసలు ఆగిపోయింది ఇప్పుడు. ఆగిపోయిన ప్రాజెక్ట్‌లో కూడా ఇప్పుడున్న పవర్ డ్యూస్. అంటే, నడిపించిన పంపులకి పవర్ డ్యూస్. కాళేశ్వరం ప్రాజెక్టుకి ఇప్పుడు.... ఇరిగేషన్ శాఖ కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు లిఫ్టు చేసినందుకు ఇరిగేషన్ శాఖ ఎలక్ట్రిసిటీ శాఖకి కట్టాల్సిన అమౌంట్ రూ.9,735కోట్లు. సభ్యులు మాట్లాడిన తరువాత వారికి సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నాను. ఈ విషయంలో ఈ రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యంత దురదృష్టమైన సంఘటన. స్వతంత్ర్య భారతదేశంలో ఇటువంటి man made accident, ఇటువంటి financial disaster, ఇటువంటి catastrophe ఏ రాష్ట్రంలో జరగలేదనే విషయాన్ని వినవి చేస్తున్నాను. Justice Pinaki Chandra Ghosh Commission of Inquiry పై చాలా స్పష్టంగా అందరికి కూడా మేము ఆ full report కూడా ఇవ్వడం జరిగింది. మీ అభిప్రాయాలన్నీ విన్న తరువాత ముఖ్యమంత్రి గారు ముందస్తు కార్యచరణ యాక్షన్ ప్లాన్ కూడా ప్రకటిస్తారని నేను మనవి చేస్తున్నాను. ధన్యవాదాలు. నేనేమి గొప్పగా చెప్పుకోవడం కాదు గానీ. అధ్యక్షా, నేను ఎలెక్టెడ్ రిప్రజెంటేటీవ్‌గా ఏడుసార్లు గెలిచాను. ఇంత పారదర్శకంగా, ఇంత ట్రాన్సఫరెంట్‌గా, ఇంత డెమోక్రటిక్‌గా ఏ ప్రభుత్వం ఉండదు. మీ అభిప్రాయం కూడా తెలియజేయండి. మొత్తం డిబేట్ తరువాత ప్రభుత్వం యొక్క way forward, action plan ప్రకటిస్తాము.

మిస్టర్ స్పీకర్ :- శ్రీ హరీష్ రావు గారూ.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట) :- ఫస్ట్ మాకే ఇస్తున్నారు ఈసారి, థాంక్యూ సార్.

మిస్టర్ స్పీకర్ :- 30 నిమిషాల టైం. ప్రతి పార్టీ నుండి ఒక్కరికి అవకాశం, 30 నిమిషాలు టైం.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, మినిమం రెండు గంటల సమయం నాకు అవసరం. Because...

(అధికార పక్షం సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, ఎందుకంత భయం సార్. వేం మాట్లాడుతామంటే ఎందుకంత భయం. If I am wrong. నేను ఏదైనా తప్పు చెబితే మీరు అన్సర్ చేయండి.

(ఈ విషయంపై ప్రతిపక్ష నాయకుడు వచ్చి మాట్లాడితే బాగుంటుందని అధికార పక్షం సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, మేము అడిగేది ఒక్కటే విషయం. రాష్ట్రంలో వరదలతో ప్రజలు అతలాకుతలం అవుతా ఉన్నారు. రాష్ట్రంలో యూరియా దొరకక రైతులు ఆగమవుతా ఉన్నారు.

(అధికార పక్షం సభ్యుల నుండి అంతరాయం)

ఈ పరిస్థితుల్లో, అసలు నేను మాట్లాడాలా, వద్దా. వాళ్లని మాట్లాడమనండి సార్.

మిస్టర్ స్పీకర్ :- హరీష్ రావు గారూ, డీవియేషన్ కాకండి, సబ్జెక్ట్ ఏం ఉన్నదో అది మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, మీరు సభ ఆర్డర్‌లో పెడితే మాట్లాడుతా. లేదూ, వాళ్లు మాట్లాడతామంటే వారికి మైక్ ఇవ్వండి. వాళ్లు మాట్లాడినాకా నేను మాట్లాడుతా.

మిస్టర్ స్పీకర్ :- హరీష్ రావు గారూ, మంత్రిగారు మాట్లాడుతుంటుంటేనే మీరు రన్నింగ్ కామెంటరీ చేస్తిరి. మీరేమో సబ్జెక్ట్ డైవర్ట్ చేస్తున్నారు, కాకండి.

శ్రీ టి. హరీష్ రావు :- స్పీకర్ సార్. ఈ సబ్జెక్ట్‌పైన నాలుగు రోజులైనా మాట్లాడటానికి నేను ప్రిపేర్డ్‌గా ఉన్నా. రేపు, ఎల్లుండి, ఆవలెల్లుండి రాత్రి ఒంటి గంట దాకా మాట్లాడుదాం. వాస్తవాలు ప్రజలకు తెలవాల్సిన అవసరం ఉంది. నిజానిజాలు ప్రజలకు తెలవాల్సిన అవసరం ఉంది.

5.50 సా. ఒకవేళ ప్రభుత్వం ఇవాళ కాదు, రేపు మాట్లాడదామన్నా నేను రెడీ. నాకు అభ్యంతరం లేదు. ఇవాళ ఒంటిగంట అయినా మాట్లాడతాను. కానీ, అరగంట సమయంలో మాట్లాడమంటే, మీరు ఇష్టమున్నన్ని ఆరోపణలు మామీద చేసి, నిజాలు మేము చెప్పద్దంటే ఇది కరెక్టు కాదు. ఒకటి, రెండు...

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

రెండు, అధ్యక్షా, నేను పి.పి.టి. అడిగినాను. ఇంకా క్లియర్‌గా చెబ్దామనుకున్నా. విజువల్‌గా చూపించి, మీ సభ్యులకు, రాష్ట్రప్రజలకు అర్థమయ్యేవిధంగా సభలో పి.పి.టి. పెట్టి ఎక్స్‌ప్లెయిన్ చేస్తామంటే మీరు అవకాశమివ్వలేదు. ఓ.కే. మూడు, నిన్న బీ.ఏ.సి. మీటింగులో... మనకు రాష్ట్రంలో ఎరువులు దొరకక రైతులు అల్లాడుతున్నారు...

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

రాష్ట్రంలో వరదతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దానిమీద మాట్లాడమంటే, లే.. లే... అది మాకు ఇంపార్టెంటు కాదు. వరదలు తరువాత, ఎరువులు తరువాత, బురద రాజకీయాల మీద మాట్లాడుదామని పెట్టారు. ఓ.కే. దీని మీదనే మాట్లాడతా. కానీ..., (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్:- ఎల్.ఏ. మినిస్టరు గారూ...

శ్రీ డి. శ్రీధర్‌బాబు (గౌరవ శాసనవ్యవహారాల శాఖామాత్యులు):- గౌరవ సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి గారు, హరీష్ రావు గారు.... వారికి మీరు సమయమిచ్చారు అధ్యక్షా. ప్రభుత్వపరంగా మొట్టమొదటిసారి మీరు మా సభ్యులకు అవకాశమివ్వకుండా, నేరుగా ఈ సబ్జెక్టు సీరియస్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకొని, మీరు అపోజిషన్‌కు సంబంధించిన వారికి అవకాశమిచ్చారు. దానిని వారు ఉపయోగించుకోవాలి. హాఫెన్ అవర్‌లో.... మేము ఏమి చెప్పినప్పటికీ, మీరు హాఫ్‌న్ అవర్‌లో తిరిగి రిప్లై చేయాల్సిన శక్తిమీలో ఉంది. దాన్ని మళ్ళా 3 గంటలు చెప్పొచ్చు, 6 గంటలు చెప్పొచ్చు, 9 గంటలు చెప్పొచ్చు, 12 గంటలు చెప్పొచ్చు, మా మంత్రిగారు కూడా 12 గంటలు మాట్లాడొచ్చు, మా మంత్రిగారు కూడా 24 గంటలు మాట్లాడొచ్చు, ఎల్లుండి వరకు కూడా కంటిన్యూగా నడపాలంటే కూడా మాకు శక్తి ఉంది, యుక్తి ఉంది.

దయచేసి, నేను గౌరవ సభ్యులు హరీష్‌రావు గారికి తెలియజేస్తున్నాను. మీకు ఇచ్చిన సమయంలో... ఎందుకంటే, స్పీకర్ గారు నిర్ణయం చేశారు, సమయం. ఆ సమయంలో తప్పకుండా మీరు చెప్పదలచుకున్నది చెప్పండి. మేము వింటాం. తప్పకుండా నోట్ చేసుకుంటాం. ఇంతకుముందే ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చెప్పారు. దానికి తప్పకుండా సమాధానం చెప్తాం. వెనకకు కూడా పోము.

(ఆ సమయంలో గౌరవ ప్యానెల్ స్పీకర్ శ్రీ బాలూ నాయక్ గారు అధ్యక్షస్థానం వహించారు)

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, ఆరు వందల యాభై పేజీల రిపోర్టు ఇస్తిరి. బయటనేమో తొడలు గొడ్తిరి, సవాళ్ళు విసిరితిరి. యే...మాట్లాడదాం రండి కాళేశ్వరం మీద అంటిరి. మాట్లాడదామయ్యా అనంటే నువ్వు అర్ధగంటలో ముగించు అనబడ్తిరి. ఇదేంది అర్ధగంటలో ముగించుడు? ఇంకొకటి, మా ఎల్.ఏ. మినిస్టరు గారేమో పెద్ద ఫేవర్ చేసినా, మొదలు మీకిచ్చినా అంటున్నారు. నాకేం ఫేవర్ అక్కర్లేదు. మీరే మాట్లాడండి. మీ తరువాతే నేను మాట్లాడతాను. I don't want any favour.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- ఎల్.ఏ. మినిస్టరు గారూ..

శ్రీ డి. శ్రీధర్‌బాబు (గౌరవ శాసనవ్యవహారాల శాఖామాత్యులు):- సార్, ఇప్పుడు, మా మంత్రిగారు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు స్పష్టంగా చెప్పడం జరిగింది. వాళ్ళ దగ్గర సబ్జెక్ట్ ఉంటే మాట్లాడమనండి సార్. లేకుంటే మా వాళ్ళు మాట్లాడతారు. మేం నిర్ణయం తీసుకుంటాం.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- మాకేదో పెద్ద ఫేవర్ చేసినా, మాది మీకిస్తున్నా అంటే, ఆ ఫేవర్‌లు అక్కరలేదు, మీరు మాట్లాడతానంటే మీరు మాట్లాడుకోండి అని చెప్పినా నేను. I don't want any favour. ఒకటి.

అధ్యక్షా, ఇప్పుడూ..., 650 పేజీల రిపోర్టు. మంత్రిగారు మాట్లాడుతూ, ఘోష్ రిపోర్టు ఇచ్చాము, విజిలెన్స్ కమిషన్ గురించి మాట్లాడారు, ఎన్.డి.ఎస్.ఏ. గురించి మాట్లాడారు, తాను కూడా కొన్ని ఆరోపణలు చేశారు. I should speak on everything. 650 పేజీల్లో ఉన్న ఒక్కొక్క పేజీకీ, ఒక్కొక్క అక్షరానికీ నేను సమాధానం చెప్తాను.

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేయబడింది)

We are prepared Sir. ఇదంతా కూడా బురదజల్లే కార్యక్రమం. దయచేసి మాకు అన్ ఇంటరప్టెడ్‌గా... నేను స్టార్ట్ చేయకముందే రెండుసార్లు మంత్రిగారు లేచారు. My submission with the Hon'ble Speaker is that రెండు చేతులూ జోడించి మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. డిస్టర్బ్ చేయకండి, మధ్య మధ్యలో మంత్రులకు ఇవ్వొద్దు. నాకు కనీసం రెండు గంటల సమయాన్ని ఇవ్వాలని మిమ్మల్ని సవినయంగా కోరుతున్నాను.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- ముందు మాట్లాడండి, సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, సరే... ఈరోజు సభలో రాష్ట్రప్రజలందరూ మనం ఎరువుల మీద మాట్లాడతామేమో, మాకేదైనా డైరెక్షన్ ఇస్తారేమో...

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఎస్... ఎస్... (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, హరీష్‌రావు గారూ,

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

హరీష్‌రావు గారూ, మీకు ఇచ్చిన సబ్జెక్ట్... కాళేశ్వరం మీద మాట్లాడమని. మీరు ఆ సబ్జెక్టుకు పొండి. వేరేదుంటే వేరేలెన్లో మాట్లాడదాం, ముందు మీరు ఇది మాట్లాడండి. మీ టైమ్ అంతా ఇట్లాగే పోగొట్టి, ఇంకా సమయమివ్వండని తరువాత అడిగితే ఎట్లా? దీన్ని మాట్లాడండి. మీరు సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- అంటే ఏంది సార్? మమ్మల్ని మాట్లాడనియ్యరా మీరు? అసలు ఒక్క నిమిషమన్నా మాట్లాడిననా? ఎన్నిసార్లు మైకు కట్ చేస్తారు సార్?

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మీకు సమయమిచ్చినా మాట్లాడడం లేదు కాదా!

శ్రీ టి. హరీష్ రావు:- స్టార్టే చేయకపోతిని, రెండుసార్లు మంత్రిగారు లేస్తిరి, నాలుగుసార్లు మైకు కట్ చేస్తిరి. ఇదేం పద్ధతి సార్?

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మీరు మాట్లాడండి. ముందు సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, ఇవాళ ఒక విషయమైతే అర్థమయ్యింది అధ్యక్షా. ఈ ప్రభుత్వం ఇంత ఆదరబాదరగా ఆదివారంనాడు అసెంబ్లీ పెట్టి, కాళేశ్వరం రిపోర్టును సభలో పెట్టడమంటేనే వీళ్ళ బురద రాజకీయం అర్థమవుతోంది అధ్యక్షా. ఎందుకంటే,

(ఎందుకు పోయింది అంటూ కొందరు అధికారపక్ష సభ్యులు ప్రశ్నించారు)

ఎందుకు పోయిందో చెప్తా, నేను అన్నీ చెప్తాను. Don't worry. I will answer to each and every question. Be patient. కమిషన్ అఫ్ ఎంక్వైరీ యాక్ట్ 1952 ప్రకారం 8బి, 8సి ఇవ్వకుండా, నిబంధనలు అనుసరించలేదని మేము కోర్టుకు వెళ్ళాము. అది ఫండమెంటల్ రైట్. కాన్స్టిట్యూషన్ ఇచ్చిన రైట్. శ్రీమతి ఇందిరాగాంధీ గారు కూడా వెళ్ళారు. ఎల్.కె.అద్వానీ గారు కూడా వెళ్ళారు. ఇందిరాగాంధీ వెళ్తే ఒప్పు, మేమెళ్తే తప్పా? ఎల్.కె.అద్వానీ గారు వెళ్తే ఒప్పు, మేమెళ్తే తప్పా? I will explain all those things. Don't worry.

అయితే అధ్యక్షా, సరే, ఆ విషయం కోర్టులో ఉంది. ప్రభుత్వం 3 వారాలలో కౌంటర్ వేస్తామని చెప్పింది. మేమెక్కడ సుప్రీమ్ కోర్టుకు వెళ్తామో? ఎక్కడ ఈ కమిషన్ రిపోర్టు క్వాష్ అయిపోతుందో? దీనిలో సత్తా లేదు. దీనిలో నియమనిబంధనలు పాటించలేదనే విషయం ముఖ్యమంత్రి గారికి బాగా అర్థమయ్యింది. అందుకే ముఖ్యమంత్రి గారు సుప్రీం కోర్టులో కే-విట్ వేసిన్రు. కోర్టులో కూడా రేపో, మాపో మళ్ళీ డిస్మిస్‌కు వస్తది కదా? ఈలోపు అది స్టే వస్తే క్వాష్ అయిపోతదేమో అని చెప్పి, ఆదరబాదరగా ఆదివారం నాడు రిపోర్టు పెట్టిండ్రంటేనే మీ కుట్ర ఏమిటో అనేది స్పష్టంగా రాష్ట్ర ప్రజలకి అర్థమైతా ఉంది.

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేయబడింది)

అధ్యక్షా,

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఇప్పుడూ... విషయాలు వెరీ క్లియర్. ఇదంతా పొలిటికల్‌గా మీరు చేస్తున్న కథ. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రిలిమినరీ రిపోర్టు. పార్లమెంట్ ఎన్నికల ముందు మధ్యంతర నివేదిక. మా సిల్వర్ జూబ్లీ జరుపుకుంటే ఫైనల్ రిపోర్టు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు రేపో, మాపో నోటిఫికేషన్ వస్తది కనుక ఇప్పుడు ఘోష్ రిపోర్టు. It is all a political drama Sir. అధ్యక్షా, వీళ్ళు ప్రభుత్వం నడుపుతున్నరా? సర్కస్ కంపెనీ నడుపుతున్నరా? నాకైతే తెల్వదు అధ్యక్షా. It is all a political drama Sir.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ...,

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యంతరాలు)

హరీష్‌రావు గారూ, మీకు ఇచ్చిన సమయాన్ని మీరు సద్వినియోగం చేసుకోండి. మీరు తరువాత మళ్ళీ మాకు సమయమివ్వలేదనే దానికంటే... మంత్రిగారు చాలా స్పష్టంగా మాట్లాడినారు, సబ్జెక్ట్ డైవర్షన్ కాకుండా మాట్లాడినారు. మీరు సబ్జెక్ట్ మాట్లాడండి, పొలిటికల్ లైన్లో ఎందుకు మాట్లాడతారు? మీరు సబ్జెక్ట్ మాట్లాడండి...,

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యంతరాలు)

మీరు సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- నాకంటే ఎక్కువ మీరే మాట్లాడుతున్నారు స్పీకర్ గారూ.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- నేను మాట్లాడాలి హరీష్‌రావు గారూ..., నాకా రైట్ ఉంది.

శ్రీ టి. హరీష్ రావు:- కమిషన్ రిపోర్టు గురించి చర్చించేముందు సహజ న్యాయానికీ, ప్రజాస్వామ్యానికీ సంబంధించినటువంటి మౌలిక అంశాల గురించి ముందు నేను మాట్లాడదలచుకున్నాను అధ్యక్షా. పి.సి.ఘోష్ కమిషన్ విచారణ చట్టబద్ధంగా, విధివిధానాలను పాటిస్తూ జరిగిందా? లేదా? అనేటువంటిది చర్చించాల్సిన అవసరముంది. నేను

చెప్తున్న విషయాలు సాంకేతికపరమైనవి కాదు అధ్యక్షా. సహజ న్యాయానికి, ప్రజాస్వామ్యానికి సంబంధించిన మౌలిక అంశాలు. రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి నేను మాట్లాడుతున్నాను అధ్యక్షా. చర్చ వ్యక్తుల గురించి కాదు. Fairness under the Commission of Inquiries Act, 1952 ప్రకారం నిష్పాక్షికంగా విచారణ జరిగిందా? లేదా? అనేదాని గురించి నేను మాట్లాడుతున్నాను అధ్యక్షా. అట్లా జరగని పక్షంలో ఆ విచారణకు విలువ ఉండదు. ఆ విచారణ రిపోర్టు చిత్తుకాగితంతో సమానమని గతంలో సుప్రీమ్ కోర్టు, హైకోర్టులు అనేక సందర్భాలలో చెప్పారు.

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి బల్లలు చరిచారు)

అధ్యక్షా, విచారణ ఎదుర్కొనేటువంటి... విచారణ విషయంలో కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్–1952 కింద వేశారు. ఇదేంది? గత ప్రభుత్వాల మీద, సంబంధిత అంశాల మీద విచారణ చేసే హక్కు ప్రభుత్వానికి ఎంత ఉందో, విచారణ ఎదుర్కొనేటువంటి పౌరులు, అధికారులు, నాయకులు ఎవరైనా సరే, వారికి కూడా తమను తాము రక్షించుకునేందుకు 1952 ఎంక్వైరీ యాక్ట్ స్పష్టమైనటువంటి హక్కులను, రక్షణలని కల్పించడం జరిగింది. సెక్షన్–5 ప్రకారం విచారణ కమిషన్‌కు సాక్షులను పిలిచే అధికారముంది. విచారణ వల్ల ఎవరి ప్రతిష్టకైతే భంగం వాటిల్లుతుందో వారు తమ ప్రతివాదనలు వినిపించడానికి అదే చట్టంలో సెక్షన్–8బి ప్రకారం నోటీసులివ్వాలి. వాళ్ళను వాళ్ళు డిఫెండ్ చేసుకోవడానికి కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్‌లో స్పష్టంగా చెప్పారు. This is an Act Sir. అధ్యక్షా, పార్లమెంట్ యాక్ట్ ఇది. యాక్ట్‌లో కూడా 8బి, 8సి చదివి వినిపించమంటే వినిపిస్తా, this is there and it is very clear Sir. ఒక సభ్యుడి మీద ఏదైనా ఆరోపణలు చేయాలనుకుంటే,ఆ సభ్యుడికి ఏ విషయంలో ఆరోపణలు చేస్తున్నారో దానికి సంబంధించిన పూర్తి వివరాలిచ్చి 8బి, 8సి కింద నోటీసు ఇస్తేనే అది చెల్లుతది, లేకపోతే అది చెల్లదు.

6.00 సా. అయితే ఘోష్‌గారు ఇవాళ affected people అయిన మా హక్కులను కాలరాశారు. మాకు 8బి క్రింద నోటీసులు ఇవ్వలేదు. మా మీద చేయబోతున్నటువంటి ఆరోపణల గురించి ఆ వివరాలు మాకు చెప్పి దాని మీద మా వివరణ తీసుకోవాల్సిన బాధ్యత ఆయన మీదుంది, that he has not followed. నాకు గానీ, గౌరవ మాజీ ముఖ్యమంత్రిగారు కేసీఆర్‌కు గానీ, అదే విధంగా ఇంకా వారు పిలిచిన ఇతర నాయకులు, అధికారులు ఎవ్వరికీ కూడా నాకు తెలిసినంత వరకు 8బి కింద నోటీసులు ఇవ్వలేదు. Cross-examinationకు అవకాశం ఇవ్వలేదు. This enquiry is conducted with procedural lapses, అనేది సుస్పష్టమైనటువంటిది. ఎందుకంటే, ఇవాళ కాంగ్రెస్ పార్టీ అసలు మేడిగడ్డ వద్ద లోపం ఏర్పడక ముందే కాళేశ్వరం మీద దుష్ప్రచారాన్ని వాళ్ళు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో కూడా మేము సిట్టింగ్ జడ్జితో ఇన్‌క్వైరీ చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ ముందే మ్యానిఫెస్టోలో పెట్టింది. కాంగ్రెస్ పార్టీ ముందు నుంచి కూడా ఈ ప్రాజెక్టు కడితే కేసీఆర్‌గారికి, బీఆర్ఎస్ పార్టీకి ఎక్కడ పేరొస్తుందోనని కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారు. భూ సేకరణను అడ్డుకున్నారు. అనేక ఆరోపణలు చేస్తూ వచ్చారు. ఇవాళ దాంట్లో భాగంగానే ఈ ఘోష్ కమిషన్ వేసి రాజకీయమైనటువంటి కక్ష సాధింపుకు ఈ ప్రభుత్వం దిగుతా ఉంది.

ఈరోజు మేము చెప్పేది ఒకటే విషయం. ఆ వాస్తవాలు పరిశోధనకు లోబడి, చట్టానికి లోబడి ఉండాలి. ఘోష్ కమిషన్ రిపోర్ట్‌లో ఎక్కడా లేదు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన అవుతుంది. దీనికి ఒక రెండు, మూడు ఉదాహరణలు చెబుతాను. చాలా డిటైల్స్ ఉన్నాయి కానీ, I will quote 2 to 3 examples. 8బి ప్రకారం నోటీసు ఇవ్వకుండా గతంలో విచారణ కమిషన్ల నివేదికలేమైనాయో ఒకసారి మనం అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం. 1958లో సుప్రీం కోర్టు Ram Krishna Dalmia Vs. Justice S.R.Tendolkar కేసులో విచారణ కమిషన్‌ను

political weaponగా వాడుకోవద్దని సుప్రీం కోర్టు చెప్పింది. కాళేశ్వరం మీద కూడా మీరు మొదటి నుంచి చెబుతూ వస్తున్న గోబెల్స్ చరిత్రను చూస్తే ఈ కమిషన్ రిపోర్టును మీరు political weaponగా వాడుతున్నారన్నది సుస్పష్టంగా అర్థమవుతూ ఉంది. ఇదే కేసులో సుప్రీం కోర్టు ఏం చెప్పిందంటే విచారణ కమిషన్ అయినా విచారణ సందర్భంలో 1952 చట్టాన్ని మీరకూడదు, చట్టం పరిధిలో నిష్పాక్షికంగా విచారణ జరుపాలని కుండ బద్దలు కొట్టినట్లు సుప్రీం కోర్టు చెప్పింది. ఘోష్ కమిషన్ 8బి కింద మాకు నోటీసులు ఇవ్వలేదు. విచారణ నిష్పాక్షికంగా జరుపలేదు. అందుకే this enquiry is unfair, illogical and politically motivated అని నేను చెప్పదలచుకున్నాను. అదే విధంగా 1989లో Kiranbedi Vs Committee of Inquiry లో 8 బి కింద నోటీసులు ఇవ్వకుండా విచారణ చేస్తే, ఆరోజు కోర్టు ఏం చెప్పిందంటే.. this report should be declared null and void. It is illegal and must be ignored, అని ఎవరు చెప్పిన్రు, సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు చెప్పింది. ఈ రిపోర్టు చెల్లదు, ఈ రిపోర్టు న్యాయబద్ధం కాదు, ఈ రిపోర్టు లెక్కకు రాదు అని సుప్రీం కోర్టే కుండ బద్దలు కొట్టినట్లు చెప్పింది. ఇకపోతే L.K.Advani Vs. State of Bihar, L.K.Advani గారి మీద కూడా Commission of Enquiry వేస్తే, 8బి కింద నోటీసు ఇవ్వనందుకు 2003లో L.K.Advani గారు బీహార్‌లో, పాట్నా హైకోర్టులో కేసు వేస్తే, నన్ను 8బి కింద విచారించలేదు, ఇది తప్పు అన్నప్పుడు బీహార్‌లోని పాట్నా హైకోర్టు ఆ కేసును కొట్టి వేసింది. అప్పుడు బీహార్ రాష్ట్రం సుప్రీం కోర్టుకు అప్పీల్‌కు పోతే సుప్రీం కోర్టు కూడా 8బి కింద నోటీసులివ్వకపోతే ఈ ఇన్‌క్వైరీ రిపోర్ట్ చెల్లదని చెప్పి సుప్రీం కోర్టు కూడా కొట్టి వేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అదే విధంగా, జయలలితగారి మీద తమిళనాడులో 1997లో Jayalalitha Vs. State of Tamilnadu లో కూడా 8బి కింద నోటీసు ఇవ్వకపోతే మద్రాసు హై కోర్టు కూడా ఇది చెల్లదు, ఇది చిత్తు కాగితంతో సమానమని ఆ రిపోర్టును కొట్టి వేసింది గుర్తు చేస్తున్నాను.

మీరు ఇందిరమ్మ రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం అంటారు కదా..ఇందిరమ్మ మీద వేసిన కమిషన్ కూడా ఒకటుంది. ఆనాడు ఇందిరాగాంధీగారు 1975లో దేశంలో ఎమర్జెన్సీ విధిస్తే, అప్పుడు అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం ఇందిరాగాంధీగారి మీద షాహ్ కమిషన్ వేసింది. షాహ్ ఎవరూ? సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి. వారు ఉత్తమ్‌గారంటున్నారు... అరే, సుప్రీం కోర్టు న్యాయమూర్తి తీర్పునే తప్పుపడ్తారా.. సుప్రీం కోర్టు న్యాయమూర్తిని మీరు బిసిసి రిపోర్ట్ అంటారా అన్నారు. ఆరోజు కాంగ్రెస్ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు, షా కమిషన్ కక్షపూరితమైనది, రాజకీయ ప్రేరితమైనదని దేశమంతా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వ్యతిరేకంగా మీరు ధర్నాలు చేస్తే ఒప్పు, ఈ చెత్త రిపోర్టు తప్పంటే మాది తప్పవుతదా అని నేను అడుగుతా ఉన్నా. అధ్యక్షా, అయితే ఆరోజు...

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- సార్ ఇప్పుడూ.. గౌరవ శాసన సభ్యుడు హరీష్ రావుగారు వారు కోర్టులో వ్యాజ్యం వేశారు. నిజంగా చెబుతా ఉన్నా.. ఈరోజు వారి వాదనలు వింటా ఉంటే, సుప్రీం కోర్టు అడ్వకేటుకు సంబంధించి, వారు పాపం సీనియర్ కౌన్సిల్‌ను హైర్ చేసి తీసుకువచ్చారు. వారే స్వయాన పోయి వాదిస్తే బాగుంటుండే.. మీ వ్యాజ్యానికి సంబంధించి.. అన్ని అంశాలు కూడా.. రేపు హైకోర్టు ముంగటుంది.. హైకోర్టు ముంగిట మీరు అన్ని అంశాలు కూడా పెట్టారు. మీ అఫిడావిట్‌లో అన్ని అంశాలు పెట్టడం జరిగింది. సో మళ్ళా తిరిగి ఇక్కడ టెక్నికల్ యాస్పెక్ట్స్‌కు సంబంధించిన అంశం ఒకటి మీరు చెప్పినా కానీ ఈరోజు మేము చెబుతా ఉన్నాం..మీరు చెబుతా ఉన్నారు.. fairness of enquiry అని, సార్‌మేమీరోజు Commission of Enquiry Act కింద 1952 సంవత్సరానికి సంబంధించి ఎక్కడ procedural lapses.. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి technical lapses, execution

lapses, maintenance lalpses'కు సంబంధించి గౌరవ మంత్రిగారు చెప్పారు. నేనేమి చెబుతున్నానంటే అఫిడావిట్‌కు సంబంధించి ఈ అంశాలన్నీ కోర్టు ఇవాల్నో, రేపో తేలుస్తది. మీకేమి రిలీఫ్ రాలేదు. ఆ రిలీఫ్‌కు సంబంధించి మీరు వెయిట్ చేస్తా ఉన్నారు. ఆ రిలీఫ్ మీరిచ్చేది లేదు, ఇక్కడ మేము ఇచ్చేది లేదు. మీరు టెక్నికల్ అంశాల విషయంలో రిలీఫ్ కోరుతా ఉన్నారు. మీకున్న హక్కు, legal right ద్వారా కోరుతా ఉన్నారు. ఆ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈరోజు మేము అడిగేదేందంటే అవన్నీ కూడా ఈరోజు కోర్టు ముంగటున్నాయి. మీరడిగిన టెక్నికల్ అంశాలలో, 8బి కానీ 8సికి సంబంధించిన అంశాలలో.. అవి రేపు పొద్దున హైకోర్టు తేలుస్తది. Then we will proceed according to the law. మేమేమి అడుగుతా ఉన్నాం. ఇప్పుడే ఇరిగేషన్ మంత్రిగారు అన్ని విషయాలు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎందుకు, ఏవిధంగా కమిషన్‌కు సంబంధించి ల్యాప్సెస్ వారు చూపెట్టడం జరిగింది? స్పష్టంగా క్లాజ్ బై క్లాజ్ వారు చెప్పడం జరిగింది. Exact'గా precise'గా ఒక అరగంటో పూర్తి స్థాయిలో తెలియజేయడం జరిగింది. వారిని నేను కోరుతా ఉన్నాను. Lets not into the technicalities, టెక్నికాలిటీస్ విషయంలో వ్యాజ్యం మీరు వేశారు. మేము కూడా చెబుతా ఉన్నాం. ఈరోజు ఇక్కడికి సంబంధించి .. మరి వారు ప్రతి సందర్భంలో కమిషన్‌నే కాంగ్రెస్ పార్టీ కమిషన్ అంటా ఉన్నారు. మీరు ఈరోజుకు సంబంధించి మీ సీనియర్ కౌన్సిల్‌గా ఉన్న హరెన్ రావల్‌గారిని మీరు హైర్ చేసుకుని ఉంటారు. అతనెవరు AICC కి సంబంధించిన సీనియర్ సభ్యులు.. సీనియర్ కౌన్సిల్‌గా వ్యాజ్యాలని తీసుకొని, వీరు కౌన్సిల్‌ను కూడా ఏర్పాటు చేసుకొంటూ ఉంటారు. Legal profession అది, highest respectable post ను హోల్డ్ చేసి first Lok-pal Chairman'గా గుర్తింపు పొందిన ఆయన findings ని మీరు తప్పుపడితే పట్టొచ్చు కానీ ఇష్టారాజ్యంగా, అడ్డగోలుగా, పార్టీపరంగా మాట్లాడడం సరికాదు. ఇది ఖచ్చితంగా చెబుతా ఉన్నాం. నిష్పక్షపాతంగా ఈరోజు వారు findings ఇవ్వడం జరిగింది. మా బాధ్యతలో భాగంగానే ఈరోజు నేను సభలో పెట్టడం జరిగింది. దానిపైన మీకేమైనా అభ్యంతరాలుంటే ఆ విధంగా చేసే కార్యక్రమం చేయండి కానీ వారు లేచి, పార్టీ పరంగా మాట్లాడుతామంటారు. ఆరోజు ఇందిరాగాంధీకి సంబంధించి ఆరోజు కక్షపూరితంగా..ఇంతకు ముందే చెప్పినారు కక్ష పూరితంగా చేస్తే రెండవ రోజే, ప్రభుత్వం వచ్చిన రెండవ రోజే రాజకీయ కక్ష మొదలవుతా ఉండే. రాజకీయ కక్షతో కాకుండా ప్రజాస్వామికంగా ముందుకు పోవాలని, పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే మేమొకసారి విజిలెన్స్ కమిషన్ అడిగాం. దానితోబాటు ఇన్‌క్వైరీ కమిషన్, Commission of Enquiry Act, ప్రకారం ఇన్‌క్వైరీ వేయటం జరిగింది. ఎవ్వరి పరంగా రాజకీయంగా మేము పూర్తి స్థాయిలో కక్ష సాధించాలనే ఉద్దేశ్యంతో లేము, కానీ, వాస్తవాలు తెలిపే ప్రయత్నంలో.. ఇంతకు ముందు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చెప్పారు, వాస్తవాలు ప్రజలకు తెలిసే కార్యక్రమం, కార్యాచరణ తీసుకుంటాం. దయచేసి దానిని రిస్ట్రిక్ట్ చేసి, ఇది కాదు అని చెప్పండికానీ, ఎప్పుడో షాహ్ కమిషన్‌కు సంబంధించి, లేకుంటే ఇతర కమిషన్లకు సంబంధించిన అంశం కాదు. ఇగ ఆరోజు రాజకీయ కక్షతోని ఆనాటి ప్రభుత్వాలు చేస్తే, ఈరోజు మేము ఆ విధంగా చేపట్టలేం. చేపడితే రెండు సంవత్సరాలెందుకు, ఎందుకంత రెండు సంవత్సరాలు?

6.10 సా. శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్.. వావ్ ఏం చెప్పారు శ్రీధరన్నా. డబుల్ స్టాండర్డ్స్ అంటే మీ కాంగ్రెస్ పార్టీకి, మీకే వస్తది శ్రీధర్ బాబు గారు. అంటే ఇందిరా గాంధీగారి మీద ఆనాడు షా కమిషన్ వేస్తే కాంగ్రెస్ పార్టీ దేశమంతా గగ్గోలు చేయొచ్చు. ధర్నాలు చేయొచ్చు. షా కమిషన్‌ను వ్యతిరేకిస్తూ ర్యాలీలు తీయొచ్చు. ఆరోజు షా కమిషన్‌ను మీరు ఏ రకంగా తిట్టారో మొత్తం కటింగ్స్ ఉన్నాయి. చదవమంటే చదువుతా. మొత్తం తెచ్చినా. కానీ

సమయం లేదని నేను పోవడం లేదు. ఆరోజు షా కమిషన్ ప్రణబ్ ముఖర్జీ, ఇందిరాగాంధీ గారి మీద వేస్తే, దేశం మొత్తం కాంగ్రెస్ నాయకులు ఏమేమి మాట్లాడారో, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఏ రకంగా దుర్భాషలాడారో చదవమంటే చదివి వినిపిస్తాను. కానీ నేను సబ్జెక్టులోకి పోదలచుకున్నాను. నేను ఒక రెండు విషయాలు చెప్పి సబ్జెక్టులోకి పోతాను అధ్యక్షా. ఆరోజు షా కమిషన్ వేసింది దేనిమీద అధ్యక్షా? ఎమర్జెన్సీ పాలన మీద విచారణ జరపడానికి. విచారణ జరిపింది ఎవరు అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- మీరు సబ్జెక్టు మాట్లాడండి. మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. మళ్లీ మీరు అవన్నీ మాట్లాడితే సమయం వృధా అవుతుంది. మాట్లాడండి., మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, ఈరోజు మీరు అజెండాలో పెట్టిందే ఘోష్ కమిషన్ నివేదిక గురించి. That's why I am talking on the Commission. ఇది సబ్జెక్టు కాకపోతే ఏంటి? ఆనాడు విచారణ జరిపింది దేనిమీద ఎమర్జెన్సీ పాలన మీద. చేసింది ఎవరు? సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షా. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారిచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ ఆరోజు తప్పుపట్టింది. వాళ్ళు చేస్తే రైట్ అట. మరి ఈరోజు చేసింది ఏంటి? తెలంగాణ రైతుల కష్టాలు తీర్చే కాళేశ్వరం ప్రాజెక్టు మీద కుట్రపూరితంగా వేసిన కమిషన్. విధివిధానాలను కాలరాస్తూ, చట్టాన్ని తుంగలో తొక్కుతూ ప్రతివాదనలకు అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా ఇచ్చిన రిపోర్టును మేము తప్పుపట్టడం కరెక్టు కాదని శ్రీధర్‌బాబుగారు మాకు సుద్దులు చెప్తున్నారు. మీ పై వేసిన కమిషన్లు మీరు వ్యతిరేకిస్తే తప్పు కాదు కానీ, మేము వ్యతిరేకిస్తే తప్పా. ఈ రకంగా చెప్పుకుంటూ పోతే ఆ షా కమిషన్ ఆరోజు ఇందిరాగాంధీ గారికి 8 (బి) క్రింద నోటీసు ఇచ్చింది. కానీ ఆ ప్రొసీజర్‌లో లాప్సెస్ ఉన్నాయని ఢిల్లీ హైకోర్టుకు ఆనాడు ఇందిరాగాంధీగారు వెళితే నవంబరు, 7వ తేది, 1978 నాడు ఢిల్లీ హైకోర్టు 8 (బి) ప్రొసిజర్ లాప్సెస్ ఉందని షా కమిషన్ రిపోర్టును రద్దు చేసింది, కొట్టివేయడం జరిగింది.

సరే, కాంగ్రెస్ పార్టీ గురించి, ఇందిరాగాంధీ గారి గురించి చెప్పాను. మా బిజెపి మిత్రులది కూడా చెప్పాలి. ఎల్.కె అద్వానిగారి మీద ఆరోజు బాబ్రీ మసీదు కూలిపోయినపుడు డిశంబరు, 16వ తేది, 1992 నాడు పి.వి.నర్సింహారావుగారు ప్రధాన మంత్రిగా లిబర్‌హాన్ కమిషన్ వేయడం జరిగింది. ఆరోజు అద్వానీ గారి మీద, మురళీమనోహర్ జోషిగారి మీద పి.వి నర్శింహారావు గారి ప్రభుత్వం లిబర్‌హాన్ కమిషన్‌ను వేస్తే, ఇది భారతదేశంలో ఒక రికార్డు, ఈ కమిషన్ 17 సంవత్సరాలు నడిచింది. 48 సార్లు ఈ కమిషన్‌కు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. 17 సంవత్సరాలు శోధించి, శోధించి రిపోర్టు ఇచ్చారు. 17 ఏళ్ళ తరువాత రిపోర్టు ఇస్తే ఆనాడు వాళ్ళ మీద కమిషన్ వేస్తే బిజెపి నాయకులు ఇది అన్యాయం మామీద కమిషన్ వేస్తారా, ఇది రాజకీయ కక్ష సాధింపు, ఇది కుట్ర అని ఆరోజు బిజెపి కూడా దేశ వ్యాప్తంగా ధర్నాలు చేసింది. ఇందిరాగాంధీగారి మీద వేస్తే కాంగ్రెస్ ఇది కుట్ర, ఇది రాజకీయ ప్రేరేపితం అన్నారు. బిజెపి మీద వేస్తే ఇది కుట్ర, రాజకీయ ప్రేరేపితము అన్నారు. మరి మామీద వేసింది కూడా ఇది రాజకీయ ప్రేరేపితం, ఇది కుట్ర మాత్రమే.

అధ్యక్షా, ఫైనల్ గా ఏమి జరిగింది? ఆరోజు లిబర్‌హాస్ కమిషన్ కూడా ఇది డెఫినెట్‌గా కోర్టుకు ఎప్పుడైతే 8 (బి), 8 (సి) ఇవ్వలేదని అర్థం అవుతుందో.. మైక్ కట్..

మిస్టర్ స్పీకర్:- వెంకట రెడ్డి గారూ..

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి(గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు):-స్పీకర్ సార్, గౌరవ సీనియర్ శాసన సభ్యులు హరీష్‌రావు గారు కోర్టు కేసుల గురించి ఇప్పుడు మాట్లాడటం కాదు. మీరు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు., దాని ద్వారా రాష్ట్రానికి లక్షకోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి అక్రమాలకు, అవినీతికి పాల్పడి ఈరోజు దానిమీద చర్చ జరుగుతున్నప్పుడు ఈ కేసుల విషయాలు ఇవన్నీ ఎందుకు? అంటే నువ్వు కోర్టు పరంగా కోర్టుకు పోయి స్టే తెచ్చుకోనో, ఘోష్ కమిషన్‌ని రద్దు చేసో నువ్వు శిక్ష తప్పించుకోవాలనో ఏదో చూస్తున్నట్టు, నువ్వు

మాట్లాడుతున్నట్లు నాకు అర్థం అయింది. నేనొకటే రిక్వెస్టు చేస్తున్నాను. మీరు మేడిగడ్డ దగ్గర ఎక్స్‌పర్టులు చెప్పిన దానిని కాదని, తుమ్మిడిహట్టి దగ్గర మొదలు పెట్టిన ప్రాజెక్టు.. ఎప్పుడో పూర్తయ్యే ప్రాజెక్టు అది. కాంగ్రెస్ గవర్నమెంటులో మొదలుపెట్టి ఇప్పటివరకల్లా చేవెళ్ళ వరకు నీళ్ళొచ్చి పచ్చగా పారే ప్రాజెక్టు అది. దాన్ని ఆపి మీరు కమీషన్ల కోసం క్రిందికి పోయి మూడు లిఫ్టులు తీసుకొచ్చి మళ్ళీ క్రిందకి నీళ్ళు వదిలిపెట్టాలి. నేనొక ఉదాహరణ చెపుతున్నాను. పొరపాటో, గ్రహపాటో మరొక్కసారి ఈ టి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోలవరం దాకా క్రింద మూడు లిఫ్టులు పెట్టి మళ్ళో లక్ష కోట్లు దోచుకుంటుండె వీళ్ళు.

మీరు క్లియర్‌గా ఈ సబ్జెక్టు మీద రండి. మళ్ళీ తరువాత జరగబోయే సెషన్లలో ఈ ఘోష్ కమిషన్లు, ఏ ఏ కేసులు జరిగాయి, 1975లో ఏమి జరిగాయి? అవన్నీ తరువాత మాట్లాడదాం. ఇప్పుడు దీంట్లో అవినీతి జరిగింది, మేడిగడ్డ క్రుంగిందా లేదా? ఎన్.డి.ఎస్.ఎ రిపోర్టు ఏమి ఇచ్చింది. మిగిలిన రెండింటికి కూడా మేము గ్యారెంటీ ఇవ్వలేము, ఇప్పుడు తెరవలేమని క్లియర్‌గా రిపోర్టు ఇచ్చింది. దానిమీద మాట్లాడటానికి, ఇంత సీరియస్ సబ్జెక్టుని ఎక్కడకో తీసుకెళ్ళి, డైవర్టు చేసి తప్పించుకోలేరు మీరు. మీరు ఘోష్ కమిటీ కాదు కదా.. ప్రజలు మిమ్మల్ని శిక్షించారు. ఎన్నికల ముందు జరిగిన .. కాళేశ్వరం ప్రాజెక్టు మీద జరిగిన అక్రమాలకు ప్రజలు శిక్షించారు, మీరు అనుభవిస్తున్నారు, అప్పుల పాలు చేశారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి మీరు శిక్ష అనుభవించారు అప్పుడే. లోపల అనుభవిస్తున్నారు కదా! కొత్త రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి మీరు శిక్ష అనుభవిస్తున్నారు. మీరు దానిమీద మాట్లాడాలి. దానిమీద మాట్లాడమనే హరీష్‌రావు గారిని రిక్వెస్టు చేస్తున్నాను. మీరు సబ్జెక్టుకు రండి. ఈ ఘోష్ కమిషన్లు, పాత రిపోర్టులన్నీ 1947 సంవత్సరం నుంచి జరిగిన జడ్జిమెంట్లు, మీరు ఘోష్ కమిషన్‌ని రద్దు చేపించుకోవాలి.. మీరు తప్పు చేశారు కాబట్టే .. మీరు తప్పు చేశారు కాబట్టే ఇవన్నీ మీరు మాట్లాడుతున్నారు. మేడిగడ్డ, కాళేశ్వరం, అన్నారం ప్రాజెక్టులను మీరు ఏవిధంగా చేశారు? మీరు ఆ ప్రాజెక్టులను నిరుపయోగంగా చేసి ఈరోజు 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, మా చేవెళ్ళ, రంగారెడ్డి ప్రజల నోటికాడ ముద్దని లాక్కుని, మీ కమీషన్ల కోసం ప్రాజెక్టులను తుంగబెట్టి ఈరోజు దాని గురించి మాట్లాడకుండా .. మీరు ఒక సీనియర్ సభ్యులు నేరుగా కాళేశ్వరం సబ్జెక్టు గురించి మాట్లాడండి. మాది తప్పింది, మా నాయకుడికి ఎదురుచెప్పే వాడు లేరు..

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

ఆయనే సి.ఎం, ఆయనే ఛీఫ్ ఇంజనీర్, ప్రపంచంలో వింతగ కట్టిండు, వింతగ కట్టినట్టే కట్టిండు, టూరిస్టులను తీసుకపోయిండు, అది కూలిపోవడం కూడా జరిగింది. మీరే కట్టారు, మీరే కూలగొట్టారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును పాలమూరు కూలీలు బండలను భుజాల మీద మోసుకొచ్చి బండలను పగలగొట్టి కడితే ఇప్పటికీ ఒక్కదగ్గర క్రాక్ రాకుండా.. ఆరోజు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ గారు అలాంటి ప్రాజెక్టులు కట్టిన చరిత్ర ఉంది. నువ్వు ఆదరాబాదరా ఎందుకు కట్టావు? మూడేళ్ళు కాకపోతే ఐదేళ్ళు పడతది. తొందరేముంది నీకు? ప్రాజెక్టు ఎట్లా కట్టాలో నీకు తెలవదు. ఇంజనీర్లు వద్దు అన్నారు. వద్దు అన్న దగ్గర మేడిగడ్డ కట్టావు. కూలగొట్టావు. దాన్ని ఏమి చేయాలో మాకు అర్థం కాక, ఆలోచించుకుంటూ ఈ రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకెళ్ళాలో చూస్తున్నాము. అందుకని ఏదిపడితే అది మాట్లాడకుండా నేరుగా సబ్జెక్టులోకి రావాలని గౌరవ హరీష్‌రావు గారికి రిక్వెస్టు చేస్తున్నాను. మీరు ఇరిగేషన్ మినిస్టరుగా పనిచేశారు.. ఆ తరువాత ఇరిగేషన్ మినిస్టరు లేరు ఈ రాష్ట్రానికి. ఐదేళ్ళు సి.ఎం గారే ఇరిగేషన్ మినిస్టరు. ఐదేళ్ళు మీరు ఇరిగేషన్ మినిస్టరుగా ఉన్నారు కదా! దానిమీద మీరు స్ట్రెయిట్‌గా మాట్లాడమని నా రిక్వెస్టు. మీరు కోర్టు కేసులు గురించి మాట్లాడదామంటే తరువాత మాట్లాడదాం. తరువాత సెషన్లో మాట్లాడదాం.

6.20 సా. **శ్రీ టి. హరీష్‌రావు:-** అధ్యక్షా, కోర్టు కేసు గురించి మాట్లాడవద్దు అని అంటున్నారు. మరి కోర్టుకు ఇందిరాగాంధీగారు ఎందుకు వెళ్లారు? ప్రణబ్‌ముఖర్జీగారు ఎందుకు వెళ్లారు? ఎవరైనా తన సహజ న్యాయాన్ని పాటించనప్పుడు, తన హక్కులకు భంగం వాటిల్లినప్పుడు వెళ్లేటటువంటి అవకాశం ఎవరికైనా ఉంటుంది. ఉత్తమ్‌గారు మాట్లాడుతూ, అసెంబ్లీలో చర్చించవద్దని కోర్టుకు వెళ్లారని అన్నారు. We never said that. మేము ఈ రిపోర్ట్‌ను quash చెయ్యమని వెళ్లామే తప్ప, అసెంబ్లీలో చర్చించవద్దనే విషయాన్ని.....,

(అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- అధ్యక్షా, మీరు వేసిన specific issue మేము క్యాబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో చర్చించి way forward పోతామని అన్నాము. మీరు ఏమన్నారు? అసలు Interim Stay అడిగారు. శాసన సభలో చర్చ ఉండకూడదు అని మీరు కోర్టులో అప్పీలు చేసుకున్నారు.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, ఉత్తమ్‌గారు సరిగా ప్రిపేర్ కానట్లు ఉన్నారు. Let him check the Report. మీ అడ్వకేట్ జనరల్‌కి ఫోన్ చేసి నా పిటీషన్ తెప్పించుకోని చదువుకోండి. Come prepared. మీరు చెప్పినవన్ని కూడా చాలా అబద్ధాలున్నాయి. I will come to you. గౌరవనీయులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, హరీష్‌రావుగారు సబ్జెక్ట్ మాట్లాడండి. మాట మార్చవద్దు అన్నారు. మాట మార్చుడు కోమటిరెడ్డి వెంకన్నకు అలవాటు ఉంటుంది తప్ప నాకు ఉండదు. మీరు అనుమతి ఇస్తే కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు కాళేశ్వరం ప్రాజెక్టు మీద మాట్లాడిన వీడియో తెచ్చాను ఒక్క నిమిషం దానిని చూపిస్తాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఇది కరెక్ట్ కాదు కదా !

శ్రీ టి. హరీష్‌రావు:- ఇదే కోమటిరెడ్డిగారు ఈ చరిత్రలో కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టు లేనేలేదని మాట్లాడారు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీకు వీడియో ప్రదర్శన రూల్ ఏం ఉంది? వీడియోలు ప్రదర్శిస్తే ఎట్లా? సబ్జెక్ట్ మాట్లాడమని చెప్పాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి(గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు):- తెలంగాణ ఉద్యమం కోసం నేను రాజీనామా చేసి నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు కేసీఆర్‌గారు, హరీష్‌రావుగారు, రామన్నగారు, ఇతర శాసన సభ్యులు వచ్చి తెలంగాణ గురించి నేను చేసిన వాటన్నింటి గురించి చెప్పారు. తెలంగాణ ఏ విధంగా వచ్చిందో దానికి కాంగ్రెస్ పార్టీ ఏవిధంగా ఇచ్చిందో కూడా చెప్పారు. కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా మొదటిసభలో ఇక్కడే కూర్చొని ఎవరు చెప్పినా, చెప్పకపోయినా సోనియాగాంధీ తెలంగాణ దేవత, సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ ఎప్పటికీ వచ్చేది కాదని, అంతకు ముందు వీళ్ల కుటుంబసభ్యులు 14 మంది హరీష్‌రావుగారిని తీసుకుపోలేదు. మా నాయకురాలు సోనియాగాంధీగారిని కలిసి కాళ్లు మొక్కి మీరు తెలంగాణ దేవత అని చెప్పి అన్నది మీరు కాదా? అలాంటి వీడియోలు చూపించమంటావా? ఆ తరువాత సోనియా గాంధీ బలిదేవత అని మాట్లాడారు. వీడియోలు, ఎలక్ట్రానిక్స్ కాదు, మీరు సమయం వృధా చేయకుండా ఇప్పటికే లక్ష కోట్ల రూపాయలు.., 6 లక్షల కోట్లు అప్పులు చేసి దాని వడ్డీలకే 6 వేల కోట్లు కడుతూ, ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి? అప్పుడు మొదలుపెట్టిన ప్రాజెక్టులను ఏ విధంగా పూర్తి చేయాలి? అప్పులు ఎట్లా తీర్చాలి? తెలంగాణ ఇచ్చిన పార్టీగా మీకంటే మాకు బాధ్యత ఎక్కువ ఉన్నది. మీకు బాధ్యత లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మీ పాత్ర లేదు. ఉంటే ఈరోజు కాళేశ్వరం గురించి చర్చ జరుగుతుంటే కేసీఆర్‌గారు ఎందుకు రారు? బీసీల గురించి ఇంత పెద్ద సమస్య ఉంటే కాళేశ్వరం కట్టిన నాయకులు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు, పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వారు మీరు సభకు వచ్చి, కాళేశ్వరంలో మీ పాత్ర ఏమిటో సభకు చెప్పాలని మీద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో అధికార పక్షానికి ఎంత

బాధ్యత ఉంటుందో అంతకంటే ఎక్కువగా ప్రధాన పతిపక్షానికి ఉంటుంది. మా భట్టిగారికి ఐదుగురు ఎంఎల్ఏలకు 5 సంవత్సరాలు మీరు మైకు ఇచ్చినా, ఇవ్వకపోయినా కొట్లాడారా? లేదా? ఈరోజు డెప్యూటి సిఎం గా ఉన్న భట్టిగారిని ఉదాహరణగా తీసుకోండి. కడియంగారు అధికారంలో 44 మంది సభ్యులున్నా మాకు ప్రతిపక్ష హోదా రాలేదు. లోక్‌సభలో పోయినసారి అదిర్ రంజన్‌గారు, నేను, గౌరుసిఎంగారు, ఉత్తమ్ గారు ఎంపీగా ఉండేవాళ్లం. అధికార పక్షం లేకున్నా ప్రతిరోజూ ప్రజా సమస్యల మీద దేశంలో సమస్యల మీద కొట్లాడాము.

ఈరోజు 29 మంది సభ్యులున్నప్పటికీ ప్రధాన ప్రతిపక్షంవారు రాకపోవడం, మీరా తెలంగాణ గురించి మాట్లాడేది? ప్రధాన ప్రతిపక్షం ఫామ్‌హౌజ్‌లో కూర్చుంటారు, మీరు వచ్చి పెద్దాయన గురించి మాట్లాడడం మంచి పద్ధతి కాదు. ఈనాడు కేసీఆర్‌గారు ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉండి సభకు రాకుండా ఉండి ప్రజలను అవమానపరుస్తున్నాడు. అంత పెద్ద బాధ్యత పెట్టుకొని.., ఈరోజు హరీష్‌రావుకు ఏం పోస్ట్ ఉంది? డెప్యూటీ లీడరా? సిఎల్‌పి సెక్రటరీనా? మీకు కార్యవర్గం ఉందా? మీరు ఏం మాట్లాడుతున్నారు? మీద్వారా కేసీఆర్‌కు మరొక్కసారి రిక్వెస్ట్ చేసేదేమంటే సభకు వచ్చి నాది తప్పు అయ్యింది, మేడిగడ్డనా సొంత నిర్ణయం క్షమించండి అని తెలంగాణ ప్రజలను కోరమని చెప్పండి. అంతేతప్ప ఏది పడితే అది మీరు మాట్లాడి వీడియోలు ఉన్నాయంటే, నా దగ్గరకూడా ఉన్నాయి. సోనియాగాంధీ దేవత, సోనియాగాంధీ పుణ్యం వల్లే తెలంగాణ వచ్చింది. అందుకే ఆమె కాళ్లు మొక్కాము, ఇలాంటివి చాలా చూపిస్తాను.

శ్రీ టి. హరీష్‌రావు:- మీరు అనుమతి ఇస్తే నేను వీడియో చూపిస్తాను అని అన్నాను గానీ వీడియో చూపించే ప్రయత్నం చేయలేదు. I seek your permission. ఇదే కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు ఆనాడు కేసీఆర్‌గారు అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు మీద ప్రజెంటేషన్ ఇస్తే మా ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు....,

(అంతరాయం)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్‌రావుగారూ, మీరు మీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నా రిక్వెస్ట్. మీకిచ్చిన సమయంలో సబ్జెక్ట్ మాట్లాడండి. డీవియేషన్ కావడం వల్ల సెబ్జెక్ట్‌పోతుంది. ఎందుకు డీవియేషన్ అవుతున్నారు? సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ టి. హరీష్‌రావు:- సబ్జెక్ట్ గురించే మాట్లాడుతున్నాను. మంత్రిగారు నాగురించి 20 నిమిషాలు చెబితే నేను 2 నిమిషాలన్నా చెప్పుకోవాలి కదా. ఇప్పటికే నాకు 5 సార్లు అంతరాయం కలిగింది. ఇదే వెంకటరెడ్డిగారు కేసీఆర్‌గారు ఆనాడు కాళేశ్వరం ప్రజెంటేషన్ ఇస్తే మా ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ప్రిపేర్ అయి రాలేదని పోయిండు. ఇది కరెక్ట్ కాదు. మాట్లాడేది ఉండే. కేసీఆర్ అద్భుతంగా పనిచేసిండు. కాళేశ్వరం ప్రాజెక్టు చాలా.....,

(అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- హరీష్‌రావుగారు హద్దు దాటుతున్నాడు. మీ లిమిట్స్‌లో ఉండండి. జరగలేని సంఘటన అట్ల జరగలేదు..., సిగ్గుండాలి. లక్ష కోట్ల ప్రాజెక్టు నాశనం చేసి ఇంకా నవ్వుతున్నారు. ఇంకా నవ్వుతున్నావు, సిగ్గుండాలి.

(బీఆర్ఎస్ సభ్యులైన హరీష్‌రావు మరియు ఇతరులు నవ్వసాగారు. సభకు అంతరాయం కలిగింది.)

శ్రీ టి. హరీష్‌రావు:- Any way Sir, పాపం దొరికిపోయారు. ఇబ్బంది పడుతున్నారు. ఆ frustration కనపడుతుంది. జవాబు లేదు. frustration లోకి పోతుండు మా ఉత్తమ్ అన్న. I can understand his frustration. Anyway, I will leave it to them. వాళ్ల frustration కళ్ల ముందు కనబడింది. ప్రజలు కూడా చూసారు. విషయం ఏమిటంటే అధ్యక్షా, Now, I will come to the subject. చరిత్ర, కాలం అన్ని విషయాలను తేలుస్తుంది. ఈ రిపోర్ట్ కోర్టు ముందు ఎట్లైనా నిలబడదు, ఈ రిపోర్ట్ ఎంత డొల్ల రిపోర్ట్, ఎంత చెత్త రిపోర్టో చెప్పే ప్రయత్నం చేస్తాను.

రిపోర్టులో ఏం చెప్పారంటే *"The construction of Barrage is shifted from Tammidihatti to Medigadda does not appear to be sincere and honest".* అనే పదాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు చదివి వినిపించారు. కమిషన్ చెప్పిందని చెప్పారు. ఇది చెత్త రిపోర్ట్ అని ఎందుకు చెబుతున్నానో I will explain now how trash it is. అయితే హైడ్రాలజీ విభాగం చెప్పిన లెక్కల ప్రకారంగా మీరు తీసుకోవాలనుకుంటున్న 165 టిఎంసీల నీరు అక్కడ లేవని కేంద్ర జల సంఘం చెప్పింది. I will read out the letter of Central Water Commission's letter dated 18.02.2015. ఇది నాది కాదు సెంట్రల్ వాటర్ కమిషన్ కేంద్రం ఇచ్చిన రిపోర్ట్. 18.2.2015లో ఈ లెటర్‌లో ఏం చెప్పారంటే

" In case, there arises a need for release of ecological flows as one of the conditions in general being imposed now a days by MoEF wherein 30% monsoon flows, 25% non - monsoon, 20% in lean season corresponding to 75% dependability year being advocated to be released. Under such circumstances the proposed diversion of 160 TMC of water may not be available for utilization. The strategy to meet out planned utilizations under such circumstances may be clearly brought out".

అంటే ఇది ఫిబ్రవరి 18, 2015. మా ప్రభుత్వం ఏర్పడింది జూన్ 2014. ఆ 8 నెలల కాలంలో నీళ్ల మంత్రిగా నేను మహారాష్ట్రకు వెళ్లి ఆనాటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రి ముషరఫ్ గారిని కలిసి అయ్యా, మాకు తెలంగాణ వచ్చింది ప్రాణహిత కట్టుకుంటాము మాకు అనుమతి ఇవ్వండి అని నేను మాట్లాడాను. దానికి వారు మీరు మర్చిపోండి ఆనాడు ఢిల్లీలో కాంగ్రెస్, ఏపీలో కాంగ్రెస్ , మహారాష్ట్రలో కాంగ్రెస్, మావాళ్లు కాంగ్రెస్, వాళ్లు ఉన్నప్పుడే 7 సంవత్సరాలు అడిగితేనే మేము దీనికి అనుమతి ఇవ్వలేదు.

6.30 సా. సరే ఎలక్షన్స్ అయ్యాయి. ఆరు నెలల తరువాత కొత్త ప్రభుత్వం వచ్చింది. ఆ కొత్త బిజేపీ ప్రభుత్వం ఏర్పడితే నాటి ఇరిగేషన్ బీజేపి మంత్రి దగ్గరకు కూడా నేను వెళ్ళాను. అయ్యా మేము ఇక్కడ కట్టుకుంటాము, కొత్త రాష్ట్రం, నీళ్ళ కోసం ఉద్యమం జరిగింది, దయచేసి మాకు 182 మీటర్లలో అనుమతివ్వండంటే ఆయన కూడా సమస్యే లేదు, మేము ఒప్పుకునే ప్రశ్నే లేదన్నారు. అప్పుడు కేసీఆర్ గారు స్వయంగా మహారాష్ట్రకి వెళ్ళి, మహారాష్ట్రముఖ్యమంత్రిని కలిసి అన్ని రకాల ప్రయత్నం చేసినా, ఆనాటి గవర్నర్ విద్యాసాగర్ రావు గారి సమక్షంలో ఎన్ని ప్రయత్నాలు చేసినా, నేను దీని మీద పోరాటం చేశాను, అరెస్ట్ అయ్యాము, మేము ఒప్పుకునే ప్రశ్నే లేదని చెప్పి మహారాష్ట్ర తెల్చి చెప్పింది. చెప్పడమే కాదు లెటర్ కూడా రాశారు, I will read out the letter, so ఒక వైపు మహారాష్ట్ర ఒప్పుకోలేదు, మరొక వైపు ....,

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- శాసన సభ్యులు ఈ సభలో అసంపూర్తి సమాచారాన్ని ప్రస్తావించడం ద్వారా సభనే కాదు, తెలంగాణ సమాజాన్ని అంతా తప్పు దోవ పట్టించాలనే ప్రయత్నం వారి మాటల్లో కనిపిస్తుంది. వారు ఏదైతే లేఖల గురించి మాట్లాడుతున్నారో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నీటి కేటాయింపులు ఉన్నాయి, లేవు అని ఏదైతో చెప్పారో 13 మార్చి, 2015 శ్రీమతి ఉమాభారతి గారు తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి రాసిన లేఖను నేను చదివి వినిపిస్తాను అధ్యక్షా. స్పష్టంగా ప్రాణహిత–చేవెళ్ళలో నీళ్ళు అందుబాటులో ఉన్నాయి, మీకు హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చాము, దీని ప్రకారం మీరు ముందుకు వెళ్ళండి అని ఆనాటి జలశక్తి మినిస్టర్ ఉమాభారతి గారు రాశారు. ఆ లెటర్‌ని ఆనాటి సాగునీటి పారుదల శాఖా మంత్రి హరీష్‌రావు గారు స్వయంగా ఎన్డార్స్ చేసిన లెటర్ తమరికి నేను చెప్పి వినిపిస్తాను.

Letter dated 13.03.2015 - Planning Aspects Status - Hydrology…

"The hydrology of the project was cleared on 24.10.2014.

ఈ డేట్ నాడు మీకు క్లియర్‌గా హైడ్రాలజీ క్లియరెన్స్ ఉన్నది.

However, Project authorities vide their letter dated 24.11.2014 have submitted the modified hydrological surveys for approval. Complaints of the observation of Hydrology was received on 16.02.2015 and are under examination in CWC".

వారు ఏదైతే లెటర్ రిఫర్ చేశారో 24.10.2014, ఆ లెటర్‌లో ఏమున్నదంటే 24.10.2014 లెటర్‌లో

"The 75% dependable net availability works out as 5826.41 cumecs i.e 205.8 TMC. Attempts may be made upto surveys beyond year 2004".

స్పష్టంగా 205 టియంసీల వాటర్ అందుబాటులో ఉంది, మీరు ఈ ప్రాజెక్టును కట్టుకోండి అని చెప్పి ఉమాభారతి గారు లెటర్ రాస్తే, ఈనాటి శాసనసభ్యులు, ఆనాటి ఇరిగేషన్ శాఖామంత్రి హరీష్‌రావు గారు దీని మీద ఎండార్స్ చేశారు

"CE, Pranahitha: Please study the items and take appropriate action and submit report".

అని హరీష్‌రావు గారు ఎండార్స్ చేసిన లేఖ ఇది అధ్యక్షా. వీళ్ళు స్పష్టంగా 24.10.2014 నాడే నీరు అందుబాటులో ఉంది, మీకు అనుమతిలివ్వడం జరిగింది, ప్రాజెక్టును నిర్మించుకోండి అని ఉమాభారతి గారు లేఖ రాస్తే, వీళ్ళ ఉద్దేశము, వీళ్ళ ఆలోచన, వీళ్ళ తప్పుడు విధానాలు దోపిడి చేయాలన్న దురాశ, మళ్ళీ తిరిగి ఉన్నయా లేదా అని ఇంకొక సారి మళ్ళీ ఎగ్జామిన్ చేయండి అని లేఖ రాసి, అక్కడికి పోయి కూర్చొని నీళ్ళు ఉన్నాయా లేదా అని మరొకసారి ఎగ్జామిన్ చేయండి అని, ఒక్కసారి మీకు అనుమతి వచ్చి, ఒక్కసారి మీరు ఎమ్మెల్యేగా గెలిచి, సభలోకి వచ్చిన తరువాత, సర్టిఫికెట్ తీసుకున్న తరువాత ఇక్కడ ఓత్ చేసిన తరువాత, మళ్ళీ పోయి ప్రజలను నేను ఎమ్మెల్యేను అయ్యానా లేదా అని అడుగుతామా అధ్యక్షా. కేంద్ర మంత్రి ఉమాభారతి గారు స్పష్టంగా 205 టియంసీల నీరు అందుబాటులో ఉంది, మీకు 24.10.2014 నాడే అనుమతులిచ్చామని ఉమాభారతి గారు లేఖ రాస్తే, ఈ లేఖను హరీష్‌రావు గారు ఎగ్జామిన్ చేయమని సీ.ఈకి రాసి,ఈ లేఖ వివరాలు, నీటి కేటాయింపులను, వీళ్ళు ఏదైతే కమిటి అపాయింట్ చేశారో, అదే కాదు అధ్యక్షా, 2009లో కూడా మనకు అనుమతులున్నాయి. ఆ Letter of erstwhile Andhra Pradesh Government No.CE/DRBRAPPCS/HydrologyClearance/ AEE/..... dated 18.07.2009

దీనిలో స్పష్టంగా మొత్తం ప్రాజెక్ట్ ప్రపోజల్స్ అన్ని రాసుకుంటూ వచ్చి వారు ఏమి చెప్పారు అధ్యక్షా,

"As per the Studies, the yield at 75% dependability has been estimated as 273.02 TMC and after accounting for the upstream utilisation and other committed utilisations, the net yield at 75% dependability has been established as 236.5 TMC".

2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే స్పష్టంగా Central Water Commission, Hydrology, South Directorate ఈ లేఖ 2009లోనే మనకు నీళ్ళు అందుబాటులో ఉన్నాయి, మీరు కట్టుకోండి అని చెప్పి స్పష్టంగా ఆనాటి ప్రభుత్వాలు లేఖ రాసి 236.5 టియంసీల నీరు అందుబాటులో ఉన్నాయని రాసిన రికార్డులు ఉన్నాయి.

ఈ రికార్డులన్నింటిని తొక్కిపెట్టి, ఈ రికార్డులను వేటిని కూడా చూపించకుండా వీళ్ళు డైరక్ట్‌గా ప్రాజెక్టులు మార్చడంతోటి ఏదైతే కమిషన్ పిసి ఘోష్ గారి మీద వాళ్ళ అక్కసు, ఆ కమిషన్ ఆయన ఇంటిగ్రిటి మీద, మీరు రిపోర్టును ఎన్ని రకాలుగైనా విమర్శించవచ్చు, కానీ you cannot criticize as a person. అతన్ని వ్యక్తిగతంగా దూషించడానికి ఏ చట్టంలో, న్యాయంలో అవకాశం లేదు,

మీ కుటుంబమంతా కలిసి వారిని ఏవిధంగా విమర్శిస్తున్నారో ప్రజలు చూస్తున్నారు. వారు ఏమన్నారు Letter dated 13.03.2015 from MoWR, RD & GR, Government of India further Ms. Uma Bharathi, the then Minister for Water Resources, River Development & Ganga Rejuvenation, Government of India addressed letter dated 31.05.2008 with reference PR/CE dated 13.03.2005 అని చెప్పి దీనిలో relevant extract చేసుకుంటూ వచ్చి క్లియర్‌గా *"as per photocopy of the said letter dated 13.03.2005 shows that the Minister of irrigation, Marketing, Mines and Geology, Legislative Affairs, Government of Telangana, made an endorsement on the said letter on 20.03.2015 as under:*

CE Pranahita: Please study the items and take appropriate action and report".

So, when the Central Water Commission cleared Hydrology of the Dr. B.R.Ambedkar Pranahita Chevella Sujala Sravanthi Project as back as on 24.10.2014, the reason for the Project Authorities to submit modified hydrological surveys for approval of Central Water Commission is not forthcoming.

ఇవన్నీ లెటర్ల ప్రాతిపదికన సంబంధిత నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ టి.హరీష్ రావు గారు మొత్తం వ్యవస్థలను తప్పు పట్టిండని చెప్పి పేజీ నెం.98లో (ఈ సమయంలో సభకు ఒక పుస్తకాన్ని చూపించారు) స్పష్టంగా హరీష్ రావు గారు తప్పు చేసిండు, ఈ తప్పుకు కారణం హరీష్‌రావు గారని చెప్పి కమిషన్ క్లియర్‌గా ఈ పేజీలో రాసింది. ఎందుకు ఈ కమిషన్‌ను తప్పు బడుతున్నారు. ఈ పుస్తకంలో పి.సి ఘోష్, సుప్రీం కోర్టు జడ్జ్, లోక్‌పాల్‌కు పని చేసిన అతను స్పష్టంగా 665 పేజీల రిపోర్టులో హరీష్ రావు గారిని పిన్ పాయింట్ చేసి ఇచ్చిన రిపోర్ట్‌లో వాస్తవాలను బయట పెట్టిండు కాబట్టి, ఈ రోజు వారి అక్కసు వారు విషం చిమ్ముతున్నారు అధ్యక్షా. ఈ రోజు స్పష్టంగా ఇన్ని ఆధారాలు, ఈ ఆధారాల ప్రాతిపదికన పి.సి ఘోష్‌గారు ఈ నివేదిక ఇచ్చారు. పేజీ నెం. 98 నేను మీకు read out చేసి వినిపించాను అధ్యక్షా. దయచేసి తప్పుడు వివరాలను ఈ సభలో ప్రస్తావించడం ద్వారా మొత్తం చర్చను తప్పుదోవపట్టించి తెలంగాణ సమాజాన్ని ఇంకా మసిపూసి మారేడు కాయ చేయాలనే ప్రయత్నం వారు మానుకోవాలి. వారి వాదన ఏమన్నా ఉంటే చెప్పండి, మీరు ఏమి విచారణ కోరుకుంటున్నారో అది చెప్పండి, మీరు నీతిపరులు, నిజాయితీపరులు, సత్యహరిశ్చంద్ర నీతితోని జీవనం చేసిన వాళ్ళు, వారి కుటుంబంలో సభ్యులు, మిమ్మల్ని అప్రిషియేట్ చేయడానికి ఏమి విచారణ కావాలి మీకు. ఈడి కావాలా, ఇన్‌కమ్ ట్యాక్స్ కావాలా, సిబిఐ కావాలా లేకపోతే సిట్ కావాలా, ఏసిబి కావాలా, సిబిసిఐడి కావాలా, ఏ విచారణ కావాలో అది చెప్పకుండా మళ్ళీ తప్పు దోవ పట్టించే మాటలు మాట్లాడుతున్నారు అధ్యక్షా. దయచేసి వారి తప్పుడు సమచారాన్ని రికార్డుల నుంచి తొలగించాల్సిందిగా నేను కోరుకుంటున్నాను.

6.40 సా. శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మసిపూసి మారేడుకాయచేయడంలో ఆయన సిద్ధహస్తుడు. నేను అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారూ.. ఉమాభారతి గారి రిపోర్టులో పేజీ నంబరు 3 ఓపెన్ చేయండి, దాన్ని చదవండి. ముఖ్యమంత్రిగారు ఏమన్నారు... ఉమాభారతిగారు లెటర్ రాశారు, హరీష్‌రావుగారు ఎండార్స్ చేశారు, నీళ్లు ఇచ్చేశారు, అనుమతి వచ్చేసిందని అన్నారు. ఉమాభారతిగారు రాసిన లెటర్ ఇది (లెటర్ చూపిస్తూ) నాదగ్గర కూడా ఉంది. పేజీ నంబరు ఒకటిని మీరు చదివారు, పేజీ నంబరు మూడును నేను చదువుతాను, మీరు చదువుకోండి. పేజీ నంబరు 3, పేరాగ్రాఫ్ 3. ఇది ఉమాభారతిగారు రాసిన లెటర్ ఇది, వారి సంతకం ఉంది, ఎంబ్లమ్ కూడా ఉంది. In case there arises a need for release of ecological flows as one of the condition in general being imposed now a days by MOEF wherein 30% monsoon flows, 25% non monsoon, 20% lean season corresponding to 75% dependable year

is being advocated to be released under such circumstances the proposed diversion of 160 TMC of water may not be available for utilization the strategy to meet out plan utilizations under such circumstances need to be clarified. ఉమాభారతిగారు రాసిన లెటర్‌లోని మొదటి పేజీని కమిషన్ చదివింది కానీ మూడవ పేజీ చదవలేదు గనుకనే ఆ కమిషన్ తప్పుడు రిపోర్టు ఇచ్చిందని నేను చెబుతున్నాను.

(ఈ దశలో బీఆర్ఎస్ పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అంటూ నినాదాలు చేశారు)

ముఖ్యమంత్రిగారు కూడా మూడవ పేజీ చదవకుండా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిగారు క్షమాపణ చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఇంకొక మాట అన్నారు. ఎమ్మెల్యేలు గెలిచిన తరువాత మరొక్కసారి అడుగుతరా అని అన్నారు, అది కూడా చెబుతాను. I am well prepared CM Sir, నేను ఊరకే రాలేదు. Don't worry. గెలిచిన తరువాత మళ్లీ అడుగుతారా అని అన్నారు. 24-10-2014 నాడు మనకు సిడబ్ల్యూసి నుంచి వచ్చిన లెటర్. ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఆ లెటర్‌లో మనకు సిడబ్ల్యూసి ఏం రాసింది. మీరు 2004వ సంవత్సరం వరకు మాత్రమే వాటర్ సిరీస్‌ను పంపారు, దాన్ని అప్‌డేట్ చేయండి. The 75% dependable net available works out to be 5821 205 TMC attempts may be made to update the series beyond year 2004 సిడబ్ల్యూసి మనకు డైరక్షన్ ఇచ్చింది. దాని మీద 2013వ సంవత్సరానికి అప్‌డేట్ చేస్తూ 24-11-2014 ఒక నెల రోజుల తరువాత అప్‌డేటెడ్ సిరీస్‌తో సిడబ్ల్యూసి ఆదేశాల మేరకు వారికి తిరిగి పంపించడం జరిగింది. దాని మీద సిడబ్ల్యూసి ఏం ఇచ్చింది? 04-03-2015న.. ఇది సెంట్రల్ వాటర్ కమిషన్ లెటర్. ఈ లెటర్లనన్నింటిని ఘోష్ కమిషన్‌కు సమర్పించాను. ఆయనకు సందేహం వస్తే సిడబ్ల్యూసి వారిని పిలిచి క్లారిఫికేషన్ అడిగాలి కదా. సిడబ్ల్యూసి ఈ లెటర్‌ను మీరే ఇచ్చారా, నీళ్లు లేవని ఎందుకు ఇచ్చారు, సిడబ్ల్యూసిని ఘోష్‌గారు అడగాలా, వద్దా, ఈ లెటర్‌ను ఘోష్ కమిషన్‌కు అందించి రిసీవ్డ్ కాపీ కూడా తెచ్చుకున్నాను, ఆ కాపీ నా దగ్గర ఉంది. 04-03-2015న సెంట్రల్ వాటర్ కమిషన్ ఏం చెప్పిందో నేను చదివి వినిపిస్తాను. దీంట్లో చాలా ఉంది, చాలా వివరంగా ఇస్తూ ఇందులో ఏమన్నారంటే, As evident, the detailed water availability studies carried out by the project authorities and this office in last few years the net water availability at the barrage location is about 165 TMC at 75% dependability which includes perceived surpluses from the state of upper riparian states of 63 TMC 165 టిఎంసిలలో 63 టిఎంసిలు పై రాష్ట్రాలు వాడుకున్న నీళ్లు కూడా ఉన్నాయి, అవి పోతే మీకున్నవి 102 టిఎంసిలు మాత్రమే అని చెబుతూ.. As such the availability of surpluses from upper riparian states as estimated at barrage site may not be reliably available in future. The projects are advised to review the quantum of divertible flows from Pranahita Barrage etc.. నీళ్లు లేవని చాలా స్పష్టంగా ఒక్కసారి కాదు మూడు చెప్పారు. ఉమాభారతిగారి ఉత్తరంలో వచ్చింది, ఫిబ్రవరి ఉత్తరంలో వచ్చింది, మార్చి ఉత్తరంలో వచ్చింది. ఇది ఒకవైపు. రెండవ వైపు ఆనాటి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారు మనకు రాసిన లేఖ. మాజీ ముఖ్యమంత్రిగారికి ఏమని రాశారంటే తేది.15-10-2013న at this full reservoir level 152 metres above 2099 hectares and twenty two villages in Chandrapur District. It is also requested that Andhra Pradesh Government should not proceed with unilaterally decided layouts and control levels as it may lead to unfruitful expenditure అంటే మీరు పెట్టే ఖర్చు వృధా అవుతుంది. మీరు 152 మీటర్ల ఎత్తులో మేము ఒప్పుకోము అని చెబితే కిరణ్‌కుమార్ రెడ్డిగారు రిప్లై కూడా ఇచ్చారు. ఆయన కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీఎం. అంటే మీరు ఆనాడు నీరు లేని చోట ప్రాజెక్టును కడితే, మీరు చేసిన

ఖర్చు వృధా అయితే ఆ వృధా కాకుండా నీళ్లు లేని చోటు నుంచి నీళ్లు ఉన్న చోటుకు ప్రాజెక్టును మార్చి మీరు చేసిన తప్పును సవరించింది. ఈనాటి బీఆర్ఎస్ పార్టీ.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- మాజీ మంత్రిగారు చెప్పిన అబద్ధాన్నే మళ్లీ మళ్లీ చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. గతంలో మంత్రిగా పని చేశానని ఈనాడు కూడా మంత్రిగానే భావించి మళ్లీ ఆ తప్పుడు సమాచారాన్ని చెబుతున్నారు. 2009, 2014 సంవత్సరాల్లో మీకు రెండుసార్లు అనుమతులున్న తరువాత మళ్లీ ఎగ్జామిన్ చేయమని రాయాల్సిన అవసరమే లేదు, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత It is clear. 14-10-2014వ సంవత్సరంలో క్యాటగారికల్‌గా మీకు డీటేల్ రిపోర్టు ఇచ్చి, మీకు అనుమతిచ్చిన తరువాత ప్రాణహిత-చేవెళ్ల సృజల స్రవంతి ప్రాజెక్టు మీద మీకు క్లియర్‌గా 2009వ సంవత్సరంలో ఒకసారి, 2014వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మరొక్కసారి నీరు అందుబాటులో ఉన్నాయని చెప్పిన తరువాత, మళ్లీ మీరు నీళ్లు అందుబాటులో ఉన్నాయా లేవా అని వెళ్లి అడుగుతున్నామంటేనే.. 2009వ సంవత్సరంలో ఇచ్చిన లేఖ ప్రకారం నీరు అందుబాటులో ఉన్నాయి. 2014వ సంవత్సరంలో ఇచ్చిన లేఖ ప్రకారం నీరు అందుబాటులో ఉన్నాయి. మేము తుమ్మడిహట్టి దగ్గరనే ప్రాజెక్టును నిర్మించుకుంటామని వాదించిన వీళ్లు ఆ పని చేయకుండా, వీళ్లు అక్కడి నుంచి ఊరు మార్చి, పేరు మార్చి, అంచనాలు మార్చి, తెలంగాణ ప్రజల సొమ్ము లక్ష కోట్ల రూపాయలను కొళ్లగొట్టాలన్న ఆలోచన చేసి, తప్పుడు పనులు చేసి తెలంగాణలో దోపిడీకి పాల్పడి మళ్లీ తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

నేను స్పష్టంగా అడుగుతున్నాను. 2009వ సంవత్సరంలో మీకు అనుమతి ఉంది, 14-10-2014న మీకు అనుమతి ఉందని ఉమాభారతిగారు 13-03-2015న లెటర్ రాశారు. తెలంగాణ 02-06-2014లో వస్తే తెలంగాణకు స్పష్టంగా 14-10-2014 నాడు మీకు నీళ్లు అందుబాటులో ఉన్నాయి, మీరు ప్రాజెక్టును కట్టుకోండి అని ఇచ్చారు. 13-03-2015న ఉమాభారతిగారు రాసిన లెటర్ వచ్చిన దాదాపుగా అయిదారు నెలలు తరువాత మేము దీన్ని ఎగ్జామిన్ చేశామని వారు చెబుతున్నారు. ఈ రోజు తెలంగాణ వచ్చిన తరువాత హరీష్ రావుగారు, విద్యాసాగర్ రావుగారు మహారాష్ట్ర ప్రభుత్వంతో కూర్చొని చర్చించుకున్నప్పుడు... చర్చంతా ఎక్కడ వచ్చింది? నీళ్లు అందుబాటులో ఉన్నాయా లేవా అని కాదు, చర్చ జరిగింది.. గతంలో 1975వ సంవత్సరంలో ఎస్.బి. చవాన్, వెంగళ్‌రావుగారి మధ్య జరిగిన ఒప్పందం నుంచి మొదలు పెడితే డా.వైఎస్.రాజశేఖర్ రెడ్డిగారు మొదలు పెట్టిన ప్రాణహిత-చేవెళ్ల వరకు 148 మీటర్ల ఎత్తులో కట్టుకోవాలా, 152 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు కట్టుకోవాలా అనేది చర్చ. మహారాష్ట్ర వాళ్లు 148 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టును కట్టుకోండి, దాని వల్ల మా భూమి ముంపు తక్కువ ఉంటుందని వాళ్లు అన్నారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గాని, తెలంగాణ రాష్ట్రపెద్దలు గాని ఏమన్నారంటే.. 152 మీటర్ల ఎత్తులో కట్టుకుంటే మేము 160 టిఎంసిల నీళ్లు తీసుకోడానికి అవకాశం ఉంటుంది, మేము 160 టిఎంసిల నీళ్లు తీసుకోవడానికి అనుమతించండి అని చర్చ జరిగింది. ఈ చర్చల సందర్భంగాఈ రోజు విద్యాసాగర్ రావుగారు బ్రతికిలేరు. ఈ అబద్దాలను చూస్తే వారు అదే కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీలో దూకి ఆత్మాహత్య చేసుకొని ఉండేవాడు. తెలంగాణ ఉద్యమ సందర్భంలో టిఎంసిలు అంటే ఏంది, క్యూసెక్కులు అంటే ఏంది, వాళ్లతో సహా వాళ్లనాయకుడికి సాగునీటి నిపుణుడిగా చదువు చెప్పిన వ్యక్తి విద్యాసాగర్‌గారు సాగునీటి ప్రాజెక్టుకు సలహాదారుడిగా ఉండి హరీష్‌రావుగారితో సహా మహారాష్ట్రప్రభుత్వంతో చర్చలో కూర్చున్నప్పుడు చర్చల సారాంశం ఏదయ్యా అంటే.. వాళ్లు అనుమతి ఇవ్వమని చెప్పలేదు. వాళ్లు ఏమన్నారంటే... మీరు ఇక్కడ కట్టుకోండి, మీరు ఇక్కడ కట్టుకోండి అంటే ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ ఒపీనియన్ తీసుకొని పూణెకు చెందిన ఒక సంస్థను నియమించి, ఆ పూణె సంస్థ ఇచ్చిన రిపోర్టు మీద మనం 148 మీటర్ల ఎత్తులో కట్టాలా, 150 మీటర్ల ఎత్తులో కట్టాలా, 152 మీటర్ల ఎత్తులో కట్టాలా

150 మీటర్ల ఎత్తులో కట్టాలా, 152 మీటర్ల ఎత్తులో కట్టాలా అనేది ఆ రోజు నిర్ణయం జరిగింది. అక్కడ ప్రాజెక్టు కట్టకూడదని మహారాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అభ్యంతరం పెట్టలేదు.

6.50 సా. వాళ్ళకున్న అభ్యంతరం అల్లా 152 మీటర్ల ఎత్తున కడితే మాకు ఎక్కువ భూమి ముంపునకు గురవుతుంది కాబట్టి, కొంత తగ్గించుకోమని వాళ్లు అడిగారు. ఇద్దరి చర్చల తరువాత పూణెకు సంబంధించిన సంస్థను అపాయింట్ చేసి నివేదిక తెప్పించుకున్నాక ముందుకు వెళదామని చెప్పారు. మరీ ఈ లోపల 80వేల పుస్తకాలు చదివిన మేధావికి మెదడులో ఏమి పురుగు తొలిచిందో నాకు తెలువదు. కుటుంబం నుంచి ఏమి ఒత్తిడి వచ్చిందో తెలువదు. ఆనాడు నిజాం, ప్రపంచంలోనే ఆగర్భ శ్రీమంతుడని విన్నం. నిజాం కంటే కూడా శ్రీమంతుడు కావాలన్న ధనాశ, దురాశ ఏమి కలిగిందో తెలువదు. దాంతోని వెంబడే వీళ్లు ప్రాజెక్టును పిప్పు చేయడానికి ఒక కమిటీని అపాయింట్ చేశారు. ఎవరూ, రిటైర్డ్ ఇంజనీర్స్ కమిటీ. తెలంగాణ మేధావులు అని వాళ్లే చెప్పిన రిటైర్డ్ ఇంజనీర్స్ కమిటీని వీళ్లే అపాయింట్ చేశారు అనంతరాములు కమిటీ. ఈ అనంతరాములు కమిటీకి వీళ్లు ఏమి వివరాలు ఇవ్వలేదు అధ్యక్షా. ఏదీ నీటి కేటాయింపులు అందుబాటులో ఉన్నాయని గానీ. ఇట్ల ఉన్నవి మేము ఏమి చేయాలని అడగలే. వీళ్లే డైరెక్ట్‌గా చీఫ్ మినిస్టర్ గారు, హరీష్ రావు గారు కలిసి G.O.Rt.No.28 Dt.21.01.2015 రిటైర్డ్ ఇంజనీర్స్, తెలంగాణ మేధావులు అనంతరాములు, వెంకట రామారావు గారు, చంద్రమౌళి గారు, దామోదర్ రెడ్డి గారు, శ్యాంప్రసాద్ రెడ్డి గారిని అపాయింట్ చేసుకొంటూ ఒక జి.ఓ. ఇచ్చారు. వాళ్లను అపాయింట్ చేస్తే వాళ్లు ఏమి చెప్పారు అధ్యక్షా. అప్పటికే వీళ్లు డిసైడ్ అయిపోయారు. ఎవరూ కెసిఆర్ గారు, హరీష్ రావు గారు. ఏమనీ, మేడిగడ్డ దగ్గర కట్టాలని. కానీ, వాళ్లు ఒక ప్రపోజల్ ఏమి ఇచ్చారు అధ్యక్షా. పేజి నెంబర్ 2/14. అది కూడా హరీష్ రావు దగ్గర ఉంటుంది. అది వారు చూడాలి. నేను చదివి వినిపిస్తాను. Last but one paragraph, then the Institution of Engineers (India) after formulation of the scheme presented to the leaders of the all political parties of Telangana on 25.02.2005 and explained in length about the scheme. Leaders of all political parties of Telangana including TRS appreciated the proposal and endorsed the scheme unequivocally. మేము 2005లోనే ఉమ్మడి రాష్ట్రంలో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహట్టిలో మొదలుపెట్టి కట్టాలనుకుంటున్న దానిని ఆనాడు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని మమ్మల్ని అభినందించారని వారు ప్రియాంబుల్‌లో వ్రాసుకొంటూ. అదేవిధంగా, except hydrology cost appreciated the clearance CWC or obtained at the present location of Pranahita Chevella Scheme. Honourable Chief Minister desired to study an alternative location on main river Godavari near Medigadda Village, Mahadevpur Mandal, Karimnagar District upto Mid Manair. ఈ కమిటీని అపాయింట్ చేసినప్పుడే వీళ్ల ఆలోచన మేడిగడ్డ దగ్గర కట్టాలని ఉన్నదని ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశాలు ఇచ్చారని వీళ్లు చెప్పారు అధ్యక్షా ఇదే రిపోర్టులో. చివరిగా వాళ్లు ఏమి రికమెండ్ చేశారు అధ్యక్షా. పేజి నెంబర్–13, The proposal of construction of a barrage on main Godavari near Medigadda Village and lifting 160 TMC of water at Mid Manair reservoir is not desirable due to its prohibitive cost and time consumption. వాళ్లు మేధావులు అని నియమించుకున్న ఐదు మంది ఇంజనీర్లు, మీరు exactగా మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టాలనుకుంటున్నారని ముఖ్యమంత్రి గారు చెబితే కూడా చిత్తశుద్ధి కలిగిన తెలంగాణ ఇంజనీర్లు– మీరు అసలు కట్టడానికే వీలు లేదు. అక్కడ కడితే, కుదరదు. ధరలు పెరగడమే కాకుండా, సమయం

కూడా పోద్దీ, ఎందుకు పనికి రాదని రిపోర్ట్ ఇచ్చారు. ఈ రిపోర్టు వీళ్లకు నచ్చనట్టు, వీళ్లకు కావాల్సినట్టు ఇవ్వలేదు కాబట్టి, ఈ నివేదికను హరీష్ రావు గారు, అధికారులు కలిసి తొక్కిపెట్టి, ఈ రిపోర్టును నివేదికల్లో లేకుండా మాయం చేస్తే, ఈ కమిషన్ క్లియర్‌గా మీరు ఈ నివేదికను తొక్కిపెట్టించ్రడు. మీరు కమిషన్‌ను తప్పుదోవ పట్టించారు. మిమ్మల్నందర్నీ శిక్షించాలని చెప్పి ఈ నివేదికలో వ్రాసించ్రడు అధ్యక్షా. ఇదీ వీళ్ల నీతీ, వీళ్ల జాతీ.

మళ్లీ తప్పుల మీద తప్పులు. అబద్దాల మీద అబద్దాలు అధ్యక్షా. వీళ్లు పోయి కలిసిన దాంట్లో కూడా Hari Ram, Chief Engineer Dr B.R. Ambedkar Pranahita Chevella, 24.11.2014 in respect of non monsoon flows, the Government of Telangana State requested for the inclusion of non monsoons flows in the hydrological studies in the reference second sighted and the above has also been discussed with Chairman CWC by the Advisor of Telangana State. వీటన్నింటినీ హరిరామ్ చీఫ్ ఇంజనీర్ క్లియర్‌గా వ్రాసిండు అధ్యక్షా. వీళ్లు అన్ని రకాలుగా, వీళ్ల ఉద్దేశమే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు తరలించాలి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టాలి. లిఫ్టులు, పంపులు పెట్టాలి, తద్వారా లక్ష కోట్లు కొల్లగొట్టాలని ప్రణాళిక వేసుకున్నారు. వీళ్ల ప్రణాళికకు ఆదిలోనే రిటైర్డ్ ఇంజనీర్స్ కమిటీ తూట్లు పొడిస్తే, తప్పు అని చెబితే ఈ నివేదికను ఎక్కడ కూడా కనిపించకుండా సిస్టమ్‌లకెళ్లి మాయం చేసించ్రడు అధ్యక్షా. మళ్లీ నేను ఈ నివేదికను పోయినసారి అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు బయటపెట్టి వీళ్ల బండారం బయట పెట్టినప్పుడు ఇంజనీర్స్‌కు సంబంధించిన నివేదిక బయటకు వచ్చింది. వాస్తవాలు ఇట్లుంటే, నీరు అందుబాటులో ఉంటే, ఈరోజు ఇంకా కాయితాలు తీసి చూపిస్తా అధ్యక్షా. ఏ తుమ్మిడిహట్టి దగ్గర కాషన్ వ్రాసించ్రడో. మన సిగరేట్ ప్యాకెట్ల మీద ఒకటి వ్రాస్తరు అధ్యక్షా. సిగరేట్లు అమ్ముతారు. Smoking is injurious to health అని వ్రాస్తరు. ఎందుకూ అంటే, నీవు ముందు జాగ్రత్త తీసుకో అని చెప్పి. అట్లనే సేమ్ మీకు తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు కట్టినప్పుడు కూడా కాషన్ వ్రాసించ్రడు. నువ్వు మేడిగడ్డ వద్దకు తరలించినప్పుడు కూడా as it is caution. వీళ్లకు ఏదైతే మేడిగడ్డ దగ్గర నీరు అందుబాటులో ఉందని చెప్పించ్రడో అక్కడ కూడా as it is CWC letter dated 04.03.2015 on Tummidi Hatti PCS Project as such the availability of surplus from under section states has estimated to barrage site may not be reliable availability in future. The Project Authorities are advised to review the quantum of their divertible flows from Pranahita Barrage site considering the overall availability at the location of requirement of environmental flows, capacity of pumping, storage of barrage enroot and command area storages etc., అని ఇప్పుడు హరీష్ రావు గారు చదివించ్రడు కదా అధ్యక్షా. సేమ్, సేమ్. హరీష్ రావు గారు ఇంకొక లెటర్ ఉంటుంది, మీరు మేడిగడ్డ దగ్గర తెచ్చింది. CWC letter dated 05.04.2017 on Kaleshwaram Project as the availability of surplus from under section states has estimated to project site may not be reliably available in future. The Project Authorities are advised to review the quantum of divertible flows from project site on 10 daily basis considering the overall availability at the location requirement of environmental flows, capacity of pumping, storage at all barrages, enroot and command area storages etc. సిగరేట్ల మీద ఎట్లైతే Smoking is injurious to Health అంటరో, సి.డబ్ల్యు.సి. ఏదిచ్చినా, నువ్వు కట్టుకునే ప్రాజెక్టును మళ్లొక్కసారి సరి చూసుకొని నువ్వు ముందుకు వెళ్లమని చెప్తది అధ్యక్షా. ఈయాళ్ల తుమ్మిడిహట్టి దగ్గర ఏదైతే వార్నింగ్ ఉందో, ఈ వార్నింగ్‌తోని మేము మేడిగడ్డకు మారినమని చెప్తుండ్రో, ఇదే warning clause మేడిగడ్డ దగ్గర కూడా పెట్టారు. మరి మేడిగడ్డ దగ్గర ఎట్ల కట్టించ్రడు అధ్యక్షా. దీనికి వీళ్లను ఉరి తీయాలి కదా అధ్యక్షా, ఒకవేళ ఉరి తీయాల్సి

వస్తే. వింటున్నరు కదా అని అదే విషయాన్ని కమిషన్ Page No. 72, it is basing upon the observations of the Central Water Commission in its letter dated 04.03.2015, the barrage at Tummidi Hatti could not be taken up. The same reason holds good for construction of barrage at Medigadda also. ఈ కమిషన్ రిపోర్టులో 72వ పేజీలో స్పష్టంగా.....

7.00 రా. సేమ్, యాజ్ ఇట్ ఈజ్... ఇందులో, పెద్ద లెటర్స్, బోల్డ్ లెటర్స్‌లో. 72వ పేజీలో కమిషన్ ఏమిన్నదంటే, మళ్ళొక్కసారి చదివి వినిపిస్తా... వారికి అర్థం కావడానికి. ఎందుకంటే వారు అర్థమైనా అర్థంకానట్టు నటిస్తున్నారు. నిద్రపోయిన వాడిని లేపొచ్చు అధ్యక్షా, నిద్రపోయినట్టు నటించెటోణ్ణి లేపలేము అధ్యక్షా ఈ సమాజంలో. అయినా కూడా లేపే తెలివితేటలు నాకున్నాయి అధ్యక్షా.

On Page No. 72 in P. C. Ghose Commission Report, if basing upon on the observations of the Central Water Commission in its letter dated. 04.03.2015, the barrage at Tummidihatti could not be taken up. The same reason holds put for the construction of barrage at Medigadda also.

నువ్వు ఏ రీజన్‌తోనైతే తుమ్మిడిహట్టి దగ్గర నేను బ్యారేజ్ కట్టను, ప్రాజెక్టును నేను మేడిగడ్డకు తరలిస్తున్నానని చెప్పినవో, సేమ్ రీజన్స్ మేడిగడ్డ బ్యారేజ్ దగ్గర ఉన్నాయి. కాబట్టి, అక్కడ నువ్వు చెప్పిన రీజన్ సహేతుకం కాదు. సమయానుకూలంగా నువ్వు చేయాల్సిన తప్పులకు ఒక ముసుగు తొడుక్కుంటున్నావని ఈ రిపోర్టు ఇచ్చింది. అందుకే, ఈ రిపోర్టు మీద వాళ్ళకంత కక్ష, ద్వేషం, పగ అధ్యక్షా. అందుకే అట్లా మాట్లాడుతున్నారు అధ్యక్షా.

హరీష్‌రావు గారూ, ఈ వాస్తవాలను కమిషన్ రిపోర్టు ఇచ్చింది. మీరు న్యాయస్థానం ముందర మీకు కావలసిన అన్ని వాదనలూ చేస్తున్నారు. ఇక్కడ మీరు ఏ వాదన చేసినా నాకేమీ అభ్యంతరం లేదు. కాకపోతే ఈ సభను మీరు తప్పుదోవ పట్టించకండి, దయచేసి. ఈ సభలో శాశ్వతంగా ఉండే రికార్డు ఇది. ఈ రికార్డును భవిష్యత్తు తరాల్లో వచ్చే ఎమ్మెల్యేలుగానీ, వచ్చే ప్రభుత్వాలుగానీ మీరిచ్చే తప్పుడు సమాచారం చదివి, ఇదే నిజం కాబోలు అనుకొని వాళ్ళు భ్రాంతికి లోనయ్యే అవకాశం ఉంది కాబట్టి, దయచేసి హరీష్‌రావు గారూ, వాస్తవాలన్నీ ఇక్కడున్నాయి. కమిషన్ వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుంది. దయచేసి మీరు వాస్తవాలేమైనా మీరు చెప్పండి. అది ప్రజలకు కూడా ఒక అవగాహన వస్తది.

శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి (గౌరవ రెవెన్యూ శాఖామాత్యులు):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదైతే మాట్లాడారో, ఇన్ కంటిన్యుయేషన్ ఇంకొక్కటి కూడా ఉంది అధ్యక్షా.

ఏదైతే, తుమ్మిడిహట్టి దగ్గర, ఆనాడు, 2009–2014లో క్లియరెన్స్ ఇచ్చింది, వాటర్ అవైలబిలిటీ ఉందని సి.డబ్ల్యూ.సి. ఇచ్చిన దానిమీద, ఆనాటి ప్రభుత్వాలు ఆ తుమ్మిడిహట్టి దగ్గర బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ళ సుజల స్రవంతి ప్రాజెక్టుని స్టార్ట్ చేసినప్పుడు ఆ ప్రభుత్వం రూ.5500 కోట్ల చిల్లర ఖర్చు పెట్టింది. 2014 తరువాత ఏదైతే, ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత...

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారిచే సభకు అంతరాయం)

వాట్లాడతా, నీ చరిత్ర తీస్తా. ఎందుకు రెచ్చిపోతుండాయన? తప్పకుండా తీస్తా. 2014 తరువాత, ఆనాటి ఇరిగేషన్ శాఖామంత్రిగా హరీష్‌రావు గారూ, ఆనాటి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు ఉన్నప్పుడు అదే ప్రాజెక్టు మీద, అదే ప్రాజెక్టు మీద రూ.6100 కోట్లు ఖర్చు పెట్టారు అధ్యక్షా. అంతకు ముందు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు రూ.5500 కోట్లు ఖర్చు పెడితే, రూ.6100 కోట్లు రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆ ప్రభుత్వం ఖర్చు పెట్టింది అధ్యక్షా. ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టినా, ఆ ప్రభుత్వం ఖర్చు పెట్టినా, ఇక్కడ ప్రజల సొమ్ము అధ్యక్షా.

ఇక్కడ గమనించాల్సింది, మీరు ఎక్స్‌పర్ట్ కమిటీతో... అనుభవజ్ఞులైన మీకు నచ్చిన ఎక్స్‌పర్ట్ కమిటీతో ఒక రిపోర్టు కాల్‌ఫర్ చేశారు. కాల్‌ఫర్ ఎందుకు చేశారు? దానిని అవాయిడ్ చేయించడం కోసం, ఏదైతే తుమ్మిడిహట్టి దగ్గర కట్టిన..., ఇందాక గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక జీవోలు కోట్ చేసి పి.సి.ఘోష్ గారు ఆ నివేదికలో ఇచ్చిన చర్చ సందర్భంగా ఆ నివేదికను ఎక్స్‌ప్లెయిన్ చేసేటప్పుడు, దానికి సంబంధించింది ఎక్స్‌ప్లెయిన్ చేస్తూ, ఏదైతే ఆ తుమ్మిడిహట్టి దగ్గర కట్టేదానిని గురించి వివరించినప్పుడు, ఆ ఉన్న ఫీజిబిలిటీని కాదు, మాకు కన్వీనియంట్‌గా ఉండాలి అని మేడిగడ్డ దగ్గర బ్యారేజ్‌కి ఈ ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక ఇస్తుందనీ, ఆ మేడిగడ్డ దగ్గర రీడిజైన్ పేరుతో ఒక కొత్త కాన్సెప్ట్ తీసుకురాకపోతే మాకు రావల్సింది రాదు అని ఒక మంచి ఆలోచనతో మీరు ప్లాన్ చేశారు. మీరు రూ.6100 కోట్లు ఖర్చు పెట్టినప్పుడు మీ ఆలోచన ఎందుకు లేదు? కనీసం రిపోర్టు ఇచ్చిన దాకా అయినా ఆగకుండా ఎందుకు ఖర్చు పెట్టారు? అదే మేడిగడ్డ దగ్గర సంబంధించిన మూడు బ్యారేజీలు కట్టేటప్పుడు విత్ ఇన్ 25 డేస్‌లో వ్యాప్కోస్‌కు పర్మిషన్ ఇచ్చేసి డి.పి.ఆర్. చేయమన్నారు, ఎస్టిమేట్ చేశారు, రాత్రికి రాత్రే జీవోలు ఇచ్చారు, టెండర్లు పిలిచారు, ఫౌండేషన్లు వేశారు, ఇరవై ఇరవై ఐదు రోజుల్లోనే ఈ మూడు ప్రాజెక్టులు కట్టారు. మీరు అక్కడ ఎక్స్‌పర్ట్ కమిటీ ఇచ్చిన రిపోర్టుని పక్కన పెట్టారు. రూ.6100 కోట్లు ఎట్లా ఖర్చుపెట్టారనేది ఒక అంశం అధ్యక్షా.

రెండవది. మేము భేషజానికి పోలే. అక్కడ ఫీజిబిలిటీ వాటర్ ఉందని చెప్పినా కూడా దాన్ని ప్రక్కనబెట్టారు. మీరు సీతారామా ప్రాజెక్టు..., ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న భట్టి విక్రమార్క గారు అనేక సందర్భాలలో..., రాజీవ్‌సాగర్ ఇందిరాసాగర్‌కు సంబంధించినవి మీరు తుంగలో తొక్కి సీతారామా ప్రాజెక్టుని తీసుకొచ్చి, ఏదైతే రూ.2800 కోట్లయ్యేది, రూ.9000 కోట్లు, మళ్ళీ వచ్చే సరికే మా నెత్తిన రూ.18000 కోట్లకి రెడీగా ఆర్.ఈ.లు పెడితే, దాన్ని మేము రాజీవ్‌సాగర్ ఇందిరాసాగర్‌కు మళ్ళీ సీతారామా ప్రాజెక్టుని వైండప్ చేసి మేము పోలేదు అధ్యక్షా. భేషజానికి పోలే. కానీ, డబ్బు అన్ని కోట్లు ఖర్చు పెట్టారు. ఆ ప్రాజెక్టుని కంప్లీట్ చేయాలని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. మీరు కేవలం మీ స్వార్థం కోసం, మీ స్వలాభం కోసం అక్కడ రాజీవ్‌సాగర్ ఇందిరాసాగర్‌ని రీడిజైన్ పేరుతో దాన్నెత్తి సీతారామా ప్రాజెక్టుని తీసుకొచ్చారు. ఇక్కడ తుమ్మిడి హట్టి దగ్గర ఈ ప్రాజెక్టుని ఎత్తి మేడిగడ్డకాళేశ్వరం పేరుతో ఈ ప్రాజెక్టుని తీసుకొచ్చి, టోటల్‌గా ఒకే ఒక కాన్సెప్ట్‌తో, ఎట్లా లక్ష కోట్లు మనం కొల్లగొట్టాలనే కాన్సెప్ట్‌తోనే ఈ ప్రాజెక్టు చేశారు అనేదే ఆ కమిషన్ పూర్తి నివేదికలో ఇచ్చిందనేది తమరి ద్వారా గౌరవ సభ్యులకి, రాష్ట్ర ప్రజలకి కూడా తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు :- థ్యాంక్యూ అధ్యక్షా. గౌరవనీయులు, అంటే ముఖ్యమంత్రిగారికి పోయేముందు పొంగులేటి గారిది కంప్లీట్ చేసి అటెళ్తాను, పెద్దాయన కదా! సార్, ఇప్పుడు సీతారామా ప్రాజెక్టు గురించి మాట్లాడారు. సీతారామా ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసినప్పుడు కేసీఆర్ గారి పక్కనే ఉన్నారు కదా వారు! He was very much presence in that meeting. So, (mike cut)

శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి :- మాయ మాటలు, మాయ కథ, రోజుకొక డ్రామా చేసే స్వభావం కాదు. మీరు విజువల్స్ తీసుకోండి. మీరు సీతారామా ప్రాజెక్టు చేసినప్పుడు మీ పార్టీలోనే నేను లేదు. ఏం మాట్లాడుతున్నారు? మళ్ళీ చెప్తున్నా. మీరు ఏ ప్రాజెక్టు కట్టినా, మీరు గుండెమీద చెయ్యేసుకొని చెప్పండి హరీష్‌రావు గారూ, ఏదైతే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, అక్కడేదైతే కంప్యూటర్ ఆపరేటర్ చూపించే బొమ్మని, గూగుల్‌ని చూపించి మీరు డిజైన్లు చేశారే తప్ప, తెలంగాణ ప్రజల కష్టాలు, తెలంగాణ ప్రజల సొత్తుని కాపాడాలనే ఉద్దేశం గానీ..., మీరు కూడా మాట్లాడే అవకాశం ఆరోజు మీకే లేదు. నేనేడున్నా? మీపార్టీలో సీతారామా చేసేనాడు. గుర్తు తెచ్చుకోండి. అపోజిషన్ లీడర్‌గా ఉండి, మీరు ఏదైతే ఖమ్మం జిల్లాలో ఫౌండేషన్ వేసేటప్పుడు,

రోళ్ళపాడు దగ్గర, నేను పార్లమెంటు సభ్యుడిగా ఐఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నా. గుర్తు తెచ్చుకోండి.

శ్రీ టి. హరీష్‌రావు:- సార్, తొమ్మిదేళ్ళు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు కదా! సీతారామా ప్రాజెక్టుని నిర్మించేటప్పుడు ఏరోజైనా, ఏరోజు కూడా మీరు వ్యతిరేకించలేదు కదా! ఆరోజు కూడా వ్యతిరేకించలేదు. ఎనీ వే, అయితే బీఆర్ఎస్ ఉంటే ఒప్పు, కాంగ్రెస్‌లో ఉంటే తప్పు అయితదా సార్? ఎనీ వే, పొంగులేటిగారిని ఒక విషయంలో... ఐ అప్రీషియేట్, వారికి ధన్యవాదాలు కూడా చెప్పాలి. ఒక మాట ఏమన్నారంటే? 2014 కంటే ముందు ఐదు వేల ఐదు వందలు ఖర్చు పెట్టాం, సరే, ఆ ఐదు వేల ఐదు వందలలో మొబిలైజేషన్ అడ్వాన్స్ ఎంత? అది కథ వేరే, తరువాత చెప్తా. సరే, తరువాతేమన్నారంటే, ఆరు వేల ఒక వంద బీఆర్ఎస్ పార్టీ ఖర్చు పెట్టిందని చెప్పినందుకు నేను థ్యాంక్స్ చెప్పాలి. ఎందుకు ఈ థ్యాంక్స్ చెప్తున్నానంటే అధ్యక్షా, that shows our sincerity. మేము 2014 జూన్ 2, అధికారంలోకి వచ్చిన తరువాత ఏడెనిమిది నెలలపాటు యథావిధిగా ప్రాణహితను కట్టాలని అన్ని ప్రయత్నాలూ చేశాము, ప్రాజెక్టుని కొనసాగించాము. ఆ తరువాత, వరుసగా మహారాష్ట్రతో ఐదారు మీటింగులు పెట్టడం, వాళ్ళు నసేమిరా అనడం, ఆ తరువాత సీడబ్ల్యూసీ నీళ్ళు లేవనడము, తుమ్మిడిహట్టి దగ్గర చాప్రాల్ వైల్డ్ లైఫ్ ప్రాజెక్టు ఉందన్న తరువాత, ఇక లాభం లేదు అనిచెప్పి మేము ఎనిమిది నెలల తరువాత నిర్ణయం తీసుకున్నాం.

7.10 రా. మేము ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు pre-determined గా లేము. అన్ని ప్రయత్నాలు చేసిన తరువాత మహారాష్ట్ర ఒప్పుకోలేదు. ఇదొకటి.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (గౌరవ రెవెన్యూ శాఖామాత్యులు):- మీరు తుమ్మిడి హట్టి దగ్గర, గౌరవ మాజీ మంత్రిగారేదైతే అంటున్నారో తుమ్మిడి హట్టి దగ్గర 8 నెలలు ఓపిక పట్టి.. మేము మీలాగా పొద్దున లేగిస్తే అబద్ధాలు చెప్పం. మీరు రూ.6100 కోట్లు ఖర్చు పెట్టారన్నది అది మీ ఇంట్లో సొమ్ము కాదు, మా ఇంట్లో సొమ్ము కాదు, ప్రజల సొమ్మది. మీరు ఖర్చు పెట్టిన దాన్ని బేఫికర్‌గా ఖర్చు పెట్టారని చెబుతున్నాం, అది మిమ్మల్ని అభినందించామా, మీ చిత్తశుద్ధి గురించి కాదు. అంత ఖర్చు పెట్టిన మీరు ఆ ప్రాజెక్టుని వైండ్ అప్ చేసేటప్పుడు సుమారు రూ.11 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టాం కదా, ఎందుకని మీకా ఆలోచన రాలేదని మరొక్కసారి వారిని అడుగుతున్నాను. మీరు తుమ్మిడి హట్టి దగ్గర కట్టడం కోసం 8 నెలలు ఆలోచించినప్పుడు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు మూడు కట్టేటప్పుడు ఒక నెల రోజుల్లోనే మీరు డీపీఆర్‌లు, ఎస్టిమేట్‌లు, టెండర్లు, ఫౌండేషన్లు, ఏమి ఆతృత వచ్చింది? అర్ధరాత్రి కట్టాలన్న ఆలోచన ఎందుకొచ్చింది? గౌరవ సభ్యులు ఆదివారం నాడు సభ పెడితే, ఏదో చేయడానికి పెట్టారంటున్నారు. ఏమి, అర్ధరాత్రి సువారు రూ.1,47,000 కోట్ల ప్రాజెక్టు కట్టేటప్పుడు 25 రోజుల్లో మీరు ఎలా ఫైనల్ చేయడం, అవన్నీ నిర్ణయాలు తీసుకున్నారు? అక్కడైతే 8 నెలలు ఆగినారంటున్నారు, ఇక్కడ 25 రోజుల్లో తొందరపడి నిర్ణయం తీసుకోవలసిన అవసరమేమొచ్చింది? ఒక్కసారి గుమ్మడికాయల దొంగంటే.. దీని వెనుక మీ స్వార్థం, ఎలా మనం కొల్లగొట్టాలి, ఏం చేయాలి, ఈ కొల్లగొట్టే దాన్ని ఆలోచనతో మీ తాపత్రయం తప్ప తెలంగాణ ప్రజల కోసం మీ తాపత్రయం ఏమిటన్నది ఆ కమీషన్ రిపోర్ట్ చెబుతుంది.

శ్రీ టి. హరీష్ రావు:- పొంగులేటి గారు చెప్పింది పూర్తిగా సత్యదూరం. 25 రోజులన్నారు. WAPCOS took more than 6 months to give the report. WAPCOS రిపోర్ట్ వచ్చిన తరువాత మళ్ళీ టెండర్స్ పిలువడానికి కూడా subject to correction రెండు, మూడు నెలలు పట్టింది. 25 రోజుల్లో రాత్రికి రాత్రి తీసుకున్న నిర్ణయం కాదు. Let him correct. ఒకటిది.

రెండవది, మేము ఆ రూ.11 వేల కోట్లు వృథా అయిందనేది కూడా తప్పు. ఆ వృథాను ఆదా చేసే

ప్రయత్నం చేసినాం. It is not just Tummidihatti. ప్యాకేజ్ 6,7,8 ఎక్కడెక్కడ దాకనో మీరు తవ్వి పెట్టినారు. వాటన్నింటినీ సద్వినియోగం చేయడానికి నీళ్ళు లేని చోట నుంచి నీళ్ళు ఉన్న చోటకు ప్రాజెక్టును మార్చడం జరిగింది. సోర్స్ ఒక్కటే మారింది తప్ప వేరే ఏమీ మారలేదు. ఇకపోతే గౌరవ ముఖ్యమంత్రిగారు, పొంగులేటి గారు కూడా అదే చెప్పారు, ఇద్దరికీ కలిపి నేను సమాధానం చెప్తాను. విషయమేమిటంటే 2009లోనే హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చిందని ముఖ్యమంత్రిగారు, ఇటు మిత్రులు పొంగులేటి గారు చెప్పారు. 2009 నుంచి 2014 దాకా ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది ఎవరు? మంత్రులుగా ఉన్నది మీరే కదా ఆరోజు కూడా? ఐదేండ్లు అధికారంలో ఉంటే తమ్మడిహట్టి దగ్గర తట్టెడు మట్టి ఎందుకు తవ్వలేదు అని అడుగుతా ఉన్నా. It is all false, what you are talking is false.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- మొత్తానికి మొత్తం మనమే చేయగలిగినది ఉంటే తెలంగాణ ఎందుకు అడగాల్సి వస్తుండే అధ్యక్ష.. ఆంధ్రా వాళ్ళు ముఖ్యమంత్రులున్నారు కాబట్టి, తెలంగాణకు అన్యాయం చేస్తున్నారు కాబట్టే, తెలంగాణ రాష్ట్రం కావాలి, ఇలా ఉంటే దశాబ్దాల కొద్ది వాయిదాలు పడ్తది, వాళ్ళు ప్రాజెక్టులు ప్రారంభించినా చిత్తశుద్ధి వాళ్ళ లోపల లోపించిందనే కదా తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది. అందుకోసమే కదా ఈరోజు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మీరేం చేశారు ఏనుగులను తినేటోడు పోయిండంటే పీనుగులు తినేటోడు వచ్చిండని వాళ్ళు పోయారు వాళ్ళతోబాటు పీనుగులను తినేటోల్లు వచ్చిర్రు. నేను హరీష్ రావుగారికి ఇంకా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఇంకా కూడా వారు మొండి వాదన మంకుపట్టు వదుల్తలేరు. ఇదే కమిషన్‌లో క్లియర్‌గా పేజి నెం.62,63లో..వారు చదువుకోవాలి..

(అంతరాయం)

పేజి నెం.34లో ఏం చెప్పింన్రు..నేను వారికి చదివి వినిపించదలచుకున్నాను. The reason that there is no availability of water at Tummidihatti, the construction of barrage is shifted from Tummidihatti to Medigadda does not appear to be sincere and honest. It is stated in the same line that it has to be held that the Government of Telangana has not exercised due-diligence and propriety in deciding to shift the location of the Barrage from Tummidihatti to Medigadda.

ఇది పేజి నెం.34.. పేజి నెం.62, 63లో..

(అంతరాయం)

ఎందుకంటే, వారు మరి రిపోర్టు ఎవరూ చదవరనుకుంటున్నారో, చదివినా ఎవరిని చెప్పనివ్వకుండా అల్లరి చేద్దామనుకుంటున్నారో నాకు తెలువదు. పేజి నెం.64లో క్లియర్‌గా..63,64లో.. 63లో అధ్యక్ష..

"It is abundantly clear that the Government has not considered the Report of Experts Committee consisted under G.O.Rt. No. 28, Dated 21/01/15."

అంటే దీన్లో నియమించిన రిటైర్డ్ ఇంజనీర్స్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌ను వీళ్ళు ఎక్కడా కూడా పట్టించుకోలేదని చెప్పడమే కాకుండా..

"Thus by suppressing this report, they facilitated to construct barrage at Medigadda and they indulged in this malicious act at the cost of huge public money, and putting the economy of the State at stake."

అంటే దురుద్దేశపూర్వకంగా, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఖజానాను వీళ్ళు కొల్లగొట్టిండ్రు అని చెప్పిన్రు. అదే కాకుండా, "The ommission to consider the report of the Experts Committee cannot be inadvertent or accidental also for the reason of the power point presentation made by the then Chief Minister on 31.03.2016 to the Assembly on the Irrigation Project of the State."

వీరి గురించి 65వ పేజిలో ఒక మాట చెప్పారు. చాలా మంచి మాట చెప్పిండు. తెలంగాణలో ఒక సామెత ఉంది. సొ బక్కా ఏక్ లిక్కా అని..ఏం చెప్పిండు, Sri T.Harish Rao

has not denied in his evidence the submission of the report by Expert Committee on 07.04.2015 to the Government.

కమిషన్ హరీష్‌రావుగారిని examine చేసి ప్రశ్నించినప్పుడు ఈ ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్ట్ మీద మాట్లాడినప్పుడు ఏమన్నాడు అధ్యక్ష.. హరీష్‌రావుగారు కూడా వినాలి..రామారావుగారు కూడా వినాలి..మీ బావగారు లోపల ఏం చెప్పి వచ్చారో ఇక్కడున్నది. Sri T.Harish Rao has not denied in his evidence the submission of the report by Expert Committee on 07.04.2015 to the Government.

స్పష్టంగా హరీష్‌రావుగారు కూడా ఈ నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక వచ్చింది. కానీ, మా మామ, మా బావమరిదిగారు, ఈ దోపిడీకి పాల్పడాలని చేశారు, నేనేమి చేయలేనని నిస్సహాయతను పరోక్షంగా ఒప్పుకున్నాడని కమిషన్ రాసింది. అందుకేవారు ఆందోళన చెందుతున్నారు. ఆతృతగున్నాడు ఈ రిపోర్ట్ చర్చ జరగొద్దని. ఎట్లా జరగదు ఇంత పెద్ద 665 పేజీల రిపోర్టు.. వీళ్ళ గొప్పతనం గురించి మహాభారతం, రామాయణం అదే ఇన్నిన్ని పేజీలల్లో ఉంటాయి, ఇక మిగిలినది వీళ్ళ కథనే..కాళేశ్వరం కథలే 665 పేజీల రిపోర్ట్ ఉంది. హరీష్‌రావుగారు మీరు ఎంత అబద్ధాలు చెప్పాలని ప్రయత్నం చేస్తే అంత నిజాలు బయటకు వస్తాయి, చర్చకు వస్తాయి. దయచేసి సింపుల్ పదాలలో ఏ విధమైన విచారణ ముందుకు వెళితే బాగుంటదో అన్ని, అన్ని, అన్ని రకాల అభిప్రాయాలు తీసుకున్న తరువాతనే ఘోష్ కమిషన్ ఒక రిపోర్ట్ ఇచ్చింది. దీని మీద ఏ రకమైన విచారణకెళ్దామో మీరు సూచన చేస్తే బాగుంటదని నేను విజ్ఞప్తి చేస్తున్నా.

(అంతరాయం)

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్ష, ముఖ్యమంత్రిగారొక మాట ఏమన్నారంటే..చర్చ జరగద్దని అంటున్నానన్నారు. I am prepared. రాత్రి రెండైనా, ఎర్లీ మార్నింగ్ దాకా నేను మాట్లాడడానికి రెడీగా ఉన్నా. మైక్ కట్ చేయకండి. I will answer all your questions. Don't cut my mike. ఇప్పుడేమైంది స్పీకర్ సార్ శ్రీధర్ బాబు గారు మూడు సార్లు లేసిన్రు. వెంకట్ రెడ్డిగారు రెండు సార్లు లేసిన్రు, ముఖ్యమంత్రిగారు నాలుగు సార్లు లేసిన్రు, పొంగులేటిగారు మూడు సార్లు లేసిన్రు, ఉత్తమ్‌గారు ఒకసారి లేసిన్రు. ఇప్పటికే ఇంతమంది లేసిన్రు నేను పావలా కూడా పూర్తి చేయలేదు. వాళ్ళ ప్రశ్నలకు సమాధానం చెప్పాలా, నా సబ్జెక్ట్ మాట్లాడాలా? ఇది నాకొచ్చిన సమస్య. ఒకటిది..

ఇక రెండవది, ముఖ్యమంత్రిగారొక మాట అన్నారు తెలంగాణ ఎందుకు తెచ్చుకున్నాం? సరే ఒకటి ఒప్పుకున్నారు. ఆనాడు మాకు చేతకాలేదు. మంత్రులం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేయలేకపోయినామన్నారు, ఒ.కె..మరి తెలంగాణ వచ్చి.. మీరు వచ్చి కూడా 2 సంవత్సరాలైంది కదా, ఇప్పటికీ తమ్మిడిహట్టి దగ్గర తట్టెడు మట్టి ఎందుకు తవ్వలేదు? గ్రావిటీ ద్వారా నీళ్ళెందుకు తేలే? రెండేండ్లు అయింది కదా? రెండేండ్లైంది కదా what are you doing?

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ శాసనవ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, ఇప్పుడు తమ్మిడిహట్టికి సంబంధించి మేమెంత కమిట్‌మెంట్‌గా ఉన్నామో, ఎంత చిత్తశుద్ధిగా ఉన్నామో.. ఈ కథ తేలినాక మా చిత్తశుద్ధి ఈరోజు ముఖ్యమంత్రిగారు కానీ మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు తలంచిన డా.బాబా సాహెబ్ అంబేద్కర్ సుజల శ్రవంతి ప్రాజెక్టును చేపడ్తాం, ముందుకు కూడా తీసుకు వెళ్తాం. దాంట్లో అనుమానం కూడా పెట్టుకోవద్దు. దయచేసి హరీష్‌రావుగారిని కోరుతా ఉన్నాం... please, constrain to your subject. సబ్జెక్ట్ పరంగానే ఉండండి. మొత్తం మీరు వాదోపవాదనలు చేస్తా ఉన్నారు. అందుకనే చెప్పాను.. హైకోర్టులో ఎక్కడి నుంచో సీనియర్ కౌన్సిల్‌ను తెచ్చుకునే బదులు వారంతకు వారే వాదనలు వినిపిస్తే తప్పకుండా ఆర్డర్ వస్తుండేనేమో ఈరోజువరకూ కూడా..

(అంతరాయం)

శ్రీ జూపల్లి కృష్ణారావు(గౌరవ మద్యనిషేధ మరియు ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు):- అధ్యక్షా, నేనొకటే గౌరవసభ్యులు హరీష్‌రావుగారిని అడుగుతా ఉన్నా. నేను CWC అకౌంట్స్ లెక్కలకు పోవట్లేదు. నాకున్నటువంటి అవగాహన మేరకు తుమ్మడిహట్టి.. ఇది గోదావరి మెయిన్ స్ట్రీమ్, ఇక ప్రాణహిత వచ్చి..తుమ్మడిహట్టికి ఇచ్చేది కూడా ప్రాణహిత. ప్రాణహిత వచ్చి గోదావరి మెయిన్ స్ట్రీమ్‌లో కలిసే మేడిగడ్డ దగ్గర అదనపు నీరు ఎక్కడికెళ్ళి వస్తది, ఏదైనా ఉపనది అందులో కలుస్తా ఉందా? వస్తే ఎంత వస్తుంది? అంటే, తుమ్మిడిహట్టి దగ్గర ఏ వాటర్ ఉందో, తుమ్మిడిహట్టి దగ్గర ఎంతైతే వాటర్ ఉందో ప్రాణహిత ద్వారా, మేడిగడ్డ కాడ కూడా అంతే వాటర్ ఉంది. ఒకవేళ అదనంగా వాటర్ వస్తే ఏయే ఉప నది వచ్చి కలస్తదో దాని వివరణ ఇస్తే చాలు అధ్యక్షా.

(అంతరాయం)

7.20 రా. **శ్రీ టి. హరీష్‌రావు:-** అధ్యక్షా, ఎట్లా సార్, నన్ను మాట్లాడనిస్తలేరు. ఏం పరేషాన్ పెడుతున్నారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు పోతున్నప్పుడు నీళ్ళెట్లా వచ్చాయి అన్నారు. సరే చెప్తాను. ఆ నిర్ణయం తీసుకున్నప్పుడు దాని కేబినెట్ మీటింగ్ పెట్టినపుడు అందులో జూపల్లి కృష్ణారావుగారు కూడా మినిస్టరుగా ఉన్నారు. This is the minutes of the Cabinet Meeting Sir. డేట్ చెప్తాను ఒక్కనిమిషం తొందరపడకండి. ఇది proceedings of the 23rd meeting of the Council of Ministers at 12-00 Noon on Friday the 3rd June, 2016 which was held in the Council Hall of the Secretariat. ఇందులో ఎవరు పాల్గొన్నారంటే మహమూద్‌అలీ, కడియం శ్రీహరి, నాయిని నర్సింహారెడ్డి, ఈటెల రాజేందర్, పోచారం శ్రీనివాస రెడ్డి, హరీష్‌రావు, పద్మారావు గౌడ్, జోగురామన్న, జగదీష్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జూపల్లి కృష్ణారావు, చందూలాల్, లక్ష్మారెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు. ఇందులో ఆరోజు వ్యాప్కోస్‌కు మేము తమ్మిడి హెట్టి నుంచి మేడిగడ్డకు మారుస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో ఆరోజు జూపల్లి కృష్ణారావుగారు కూడా భాగమే, ఈ ప్రశ్న ఆరోజు ఎందుకు అడగలేదు.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- సార్, నేనడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పమన్నాను. దాటేయడం కాదు. నేనేమడుగుతున్నా. ఎక్కడైతే తమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహిత పైననే తమ్మిడిహెట్టి కట్టారు. తమ్మిడి హెట్టి వచ్చి గోదావరిలో కలుస్తుంది, గోదావరి దగ్గర మేడిగడ్డ. కాబట్టి అదనంగా నీరు ఏ ఉపనది ద్వారా వచ్చి అదనంగా నీళ్ళు వస్తున్నాయి, ఎన్ని నీళ్ళు వస్తున్నాయో చెప్పమంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, హరీష్‌రావుగారికి తెలుసు. ప్రశాంత్‌రెడ్డిగారు కూడా మంత్రిగా చేశారు. పాపం వాళ్ళ వాయిసే అక్కడ వినిపించకపోతుండే సార్. ఏమి చేస్తున్నారు వీళ్ళు? వాళ్ళు డెమోక్రిటిక్ రైట్‌గా వాళ్ళ వాయిస్ వినిపించాలని అక్కడ నుంచి ఇక్కడకు వచ్చారు సార్. తప్పులేదు దాంట్లో. అక్కడ డెమోక్రసీ లేదు. ఇక్కడ డెమోక్రసీ ఉంది. పాపం హరీష్ రావు గారి వాయిస్ కూడా వినలేదు అక్కడ.

శ్రీ టి. హరీష్ రావు:- సార్, నన్ను ఏమి మాట్లాడ నిస్తున్నారు? ఇన్ని ప్రశ్నలు వేస్తున్నారు. గమ్మత్తు ఉన్నది ఇది. రాష్ట్రప్రజలు కూడా గమనిస్తున్నారు. What is happening in the State? What is happening in the Assembly Sir? అధ్యక్షా, గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు, మా పొంగులేటి గారు ఇద్దరు కూడా ఒక విషయం మీద మాట్లాడారు. ఏం మాట్లాడారు? ఘోష్ కమిషన్ రిపోర్టు అంతా తీసి రేవంత్ రెడ్డి గారు..

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నేను అడిగిన దానికి సమాధానం చెప్పలేదు.

శ్రీ టి. హరీష్ రావు:- అది సి.డబ్యు.సిని అడుగు. లేకపోతే నీ పక్కన ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డిని అడుగు.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- మేడిగడ్డ ద్వారా ఎంత నీరు వచ్చింది? ఏ ఉపనది నుంచి వస్తున్నాయి నీళ్ళు చెప్పమని అంటున్నాను. నాకు తెలవదు కాబట్టి అడుగుతున్నా. ఇంత చర్చ ఎందుకు. అదనంగా నీళ్లు వచ్చాయి కాబట్టి మేడిగడ్డ మీద కట్టామని మీరంటున్నారు. ఆ మేడిగడ్డకు ఏ ఉపనది వచ్చి కలిసింది ప్రాణహిత క్రింద. ఏ ఉపనది లేదు. మేడిగడ్డ దగ్గర ఎంత నీరు ఉందో తుమ్మిడి హెట్టి దగ్గర అంతే నీరు ఉంది అనేది నా వాదన. కాదంటే ఎలాగో చెప్పమని అంటున్నా.

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- సార్, ఇందాక వ్యాప్కోస్ ఇచ్చిన దానిమీద మాజీమంత్రివర్యులు చెప్పారు కదా! ఇప్పుడే నాకు రిపోర్టు వచ్చింది. వ్యాప్కోస్ రిపోర్టు అంటే వ్యాప్కోస్ డిపిఆర్ ఎప్పుడిచ్చిందంటే ది.17.02.2016 నాడు డిపిఆర్ ఇచ్చింది అధ్యక్షా. ది.17.02.2016 నాడు వ్యాప్కోస్ రిపోర్టు ఇచ్చింది. శాంక్షను ది.01.03.2016, కరెక్టుగా 12 రోజుల్లో వ్యాప్కోస్ ఇచ్చిన రిపోర్టును 12 రోజుల్లో డిపిఆర్ అప్రూవ్ చేసుకుని టెండర్ కాల్ ఫర్ చేశారు. ఎనిమిది నెలలు ఓపిక పట్టారట.. ఏదైతే ఒక లక్షా నలభైఏడువేల కోట్ల ప్రాజెక్టుని 11 రోజుల్లో డిపిఆర్ అప్రూవ్ చేసుకున్నారు.

శ్రీ టి. హరీష్ రావు:- సార్, గౌరవనీయులు జూపల్లి కృష్ణారావు గారు మేడిగడ్డ దగ్గర నీళ్ళెట్లా వచ్చాయి అని నన్ను ప్రశ్న అడిగారు. అధ్యక్షా, డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కాళేశ్వరం ప్రాజెక్టు సెంట్రల్ వాటర్ కమిషన్. మేడిగడ్డ దగ్గర ది.12.09.2017, 284 టిఎంసిల నీటి లభ్యత ఉందని ఏ సిరీస్ ద్వారా, ఏ ఉపనది ద్వారా ఎన్ని నీళ్ళు వస్తాయి, గోదావరి దగ్గరకు ఈ నీళ్ళు ఎట్లా వస్తున్నాయి అని మేడిగడ్డ దగ్గర 284 టిఎంసి నీళ్ళు ఉన్నాయి, ఈ నీళ్ళు ఎక్కడెక్కడ నుంచి వస్తాయి, ఎక్కడ యాడ్ అవుతాయి, ప్రాణహిత నుంచి ఎంత, పెన్‌గంగ నుంచి ఎంత, వేన్‌గంగ నుంచి ఎంత మరి తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డ ప్రాంతంలో ఎంత క్యాచ్‌మెంట్ ఉంది, దాని నుంచి ఎన్ని నీళ్లు వస్తాయి మొత్తంగా 284 టిఎంసి నీరు ఉందని సెంట్రల్ వాటర్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును చదువుకోమని మీద్వారా మంత్రిగారికి పంపుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నా ప్రశ్న వెరీ సింపుల్. నేను సెంట్రల్ వాటర్ కమిషన్ లెక్కల జోలికి నేను పోవడం లేదు. సింపుల్‌గా తుమ్మిడిహెట్టి, ప్రాణహిత వచ్చి ఇక్కడ మిడ్‌మానేరు దగ్గర కలుస్తావుంది. ఈ లెన్త్ అనేది it is hardly not even 30 to 40 K.Ms. ఏఒక్క ఉపనది వచ్చి కూడా ఇక్కడ కలవడం లేదు. ఎక్కడ నుంచి నీళ్ళు వస్తాయి? అసలు పాయింట్‌కు రమ్మని చెప్తున్నా.

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్. జూపల్లి కృష్ణారావు గారు..

(అంతరాయం)

డా. పాల్వాయి హరీష్ బాబు:- అధ్యక్షా, నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి. ఈ విషయం మీద నాకు కొంత అవగాహన ఉంది.

శ్రీ టి. హరీష్ రావు:- సార్, జూపల్లి కృష్ణారావు గారు...

డా. పాల్వాయి హరీష్ బాబు:- అధ్యక్షా, మంత్రిగారు వేసిన ప్రశ్న మీద సమాధానం చెప్పాల్సిన శాసన సభ్యులు డొంక తిరుగుడు సమాధానం చెప్తున్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర నుంచి మా మేడిగడ్డ మధ్యలో వాటర్ అవైలబులిటీని పెంచే ఏ ఉపనదులూ లేవు. కేవలం ఒక పెద్ద వాగు మాత్రమే ఉన్నది. పెద్దవాగులో 13,4 10 టిఎంసిల నీళ్ళు కూడా లేవు. ఎర్రవాగులో ఒక టిఎంసి నీరు ఉంది, ర్యాలీవాగులో ఒక టిఎంసి ఉంది. Literally, there is no difference in water availability at Tummidihetti and Medigadda. వారు చెప్తున్న నివేదిక ఏదైతే ఉందో దాన్ని చదమని విజ్ఞప్తి చేస్తున్నాను. మేడిగడ్డ దగ్గర అదనంగా నీరు వచ్చే అవకాశమే లేదు. ప్రాణహితను బేస్ చేసుకునే ప్రాజెక్టు కట్టాలి. అప్పుడు తుమ్మిడి హెట్టి దగ్గర ఉన్న నీళ్ళు

మేడిగడ్డ దగ్గర ఉంటాయి. దీనికి సమాధానం చెప్పలేక డొంకతిరుగుడు సమాధానం చెప్తున్నారు అధ్యక్షా.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- సార్ మాట్లాడతాను. ఒక్కటి సార్, మీరు కూడా సభాసాంప్రదాయాలను గౌరవించాలి. ఒక సభ్యుడు మాట్లాడుతుంటే ఇంత డిస్టబెన్స్ ఉంటే కష్టం. ఎప్పుడైనా ఒక మంత్రి మధ్యలో కలగజేసుకుని మాట్లాడతారు గానీ ఇంకొక పార్టీ కలగజేసుకుని మాట్లాడే కొత్త సాంప్రదాయాన్ని సభలో తీసుకొచ్చారు. I am sorry. I will answer for everything. సరే జూపల్లి కృష్ణారావు గారికి చెప్తాను, సి.ఎం గారికి చెప్తాను, తరువాత పొంగులేటి గారికి చెప్తాను. అధ్యక్షా జూపల్లి గారు నీళ్ళు ఎట్లా వచ్చాయి అన్నారు..

(అంతరాయం)

నీళ్ళు ఎట్లా వచ్చాయి అంటూ మళ్ళీ ఏమన్నారు, తమ్మిడి హెట్టి నుంచి మేడిగడ్డ అంతా 20,30 కిలోమీటర్లే ఉంటది అన్నారు. పాపం వారికి ఐడియా ఉండకపోవచ్చు. తమ్మిడి హెట్టి నుంచి మేడిగడ్డకు 116 కిలోమీటర్లు. It is not 30 K.Ms, No.1. point. No.2. నీళ్ళెట్లా వస్తాయి అన్నారు. మహారాష్ట్ర టెరిటరీ నుంచి ఉన్న క్యాచ్‌మెంట్ తరువాత తెలంగాణ నుంచి ఉన్న క్యాచ్‌మెంట్ చదివి వినిపిస్తాను రాసుకోండి. మహారాష్ట్రనుంచి చాంకేడి వాగు, మట్టాపూర్ వాగు, ఆహిది వాగు, అగనపల్లి వాగు, కొల్లపల్లి వాగు, వట్రాల్‌వాగు, లంకచెరువు వాగు, పోచంపల్లి వాగు, వయంపల్లి వాగు, మేడారం వాగు, కృష్ణాపూర్ వాగు, పెంటిపాక వాగు, తుమ్మాపూర్ వాగు, ఆపెట్ట వాగు, వడ్డెం వాగు, కూకట్‌పల్లి వాగు ఈ 16 వాగులు మహారాష్ట్రనుంచి వస్తాయి. ఇక తెలంగాణ నుంచి రైట్ సైడ్ నుంచి పెద్దవాగు, ఎర్రవాగు, నీల్వాయి వాగు, పట్టివాగు, చెల్మడవాగు, గొల్లవాగు, ర్యాలీ వాగు, జైపూర్ వాగు. ఈ అన్ని వాగులు కలిపి, అన్ని వాగులు కలిపి 120 టిఎంసిలు అదనంగా మేడిగడ్డ దగ్గరకు రావడం జరుగుతుంది.

ఇక నెక్స్ట్ స్పీకర్ సార్, గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ..

(అంతరాయం)

ప్లీజ్ మాట్లాడనీయండి. In the interest of the State మాట్లాడదాం. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, సార్ గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు మాకు చదివి వినిపించారు. థాంక్యు ముఖ్యమంత్రిగారు. అయితే ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టుల్లో ఏమున్నది? అసలు ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ఏమి చెప్పింది. ఎక్స్‌పర్ట్స్ కమిటీ మాట మేము పట్టించుకోలేదా? ఘోష్ కమిషన్ పట్టించుకోలేదా? ఒక్కసారి మాట్లాడుకుందాము. I will give you the examples. Don't worry. అధ్యక్షా, ఇది ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు. ఇది ముఖ్యమంత్రిగారి దగ్గర కూడా ఉంది. అయితే ఎక్స్‌పర్ట్ కమిటీని ఆనాడు బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏమి అడిగింది? మేము అడిగింది మేడిగడ్డ నుంచి నేరుగా మిడ్‌మానేరుకు నీళ్లు తీసుకుపోవడానికి మీయొక్క సలహాలు, సూచనలు ఇవ్వమని అడిగాము.

7.30 ప్రా. Page No. 6, Paragraph No.3, the Barrage site on main River Godavari near Medigadda of Mahadevpur Mandal, Karimnagar District – "The Hon'ble Chief Minister has ordered the Irrigation Department to explore the possibilities of construction of the Barrage on Godavari River near Medigadda, Mahadevpur to store 5 TMC of water in the river margin and to examine as to whether 160 TMC of water can be directly lifted and taken to Mid Manair." మేడిగడ్డ నుండి నేరుగా మిడ్‌మానేరుకు తీసుకుపోవడానికి పాజిబులిటీ ఉందా పరిశీలించండి. The site of the Barrage was examined during the aerial survey and proposed site and construction of the Barrage is feasible in view of less width of Godavari River as per the

topographical studies the FRL of the Barrage fixed at about 105 Meters without submerging the patta lands in Maharashtra site. Mediggada is feasible. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు బ్యారేజ్ కట్టవచ్చని Experts Committee Report ఇది. ఇందులో వారు ఏమన్నారంటే డైరెక్ట్‌గా the proposed alignment of Tunnel and the gravity tunnel are passing through Tadicherla coal block, Singerani opencast mines due to the presence of the coal belt area in the alignment, the execution of either tunnels or gravity canals may not be possible. అని ఏమన్నారు మేడిగడ్డ feasible గానీ మేడిగడ్డ నుండి మిడ్‌మానేరు వరకు నేరుగా నీళ్లు తీసుకుపోవడం సాధ్యం కాదని రిపోర్ట్ చెప్పింది. అయితే అధ్యక్షా, now I am coming to the interesting point. ఇదే ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఘోష్‌కమిషన్ కూడా పిలిచి ఆనాడు మీరు చెప్పారని రిటైర్డ్ ఇంజనీర్లను అడుగగా వారు చెప్పారు. అప్పుడు వారు మాట చెప్పడం కాదు వ్రాత పూర్వకంగా ఇవ్వమంటే ఇది ఘోష్ కమిషన్‌కు వ్రాత పూర్వకంగా రిటైర్డ్ ఇంజనీర్లు ఇచ్చిన కాపీ. నేను ఘోష్‌కమిషన్‌కు నాకు ఒక కాపీ కావాలని లెటర్ పెడితే వారు నా పేరు మీద రాసి పంపిన అఫిడవిట్ ఇది. దీనిలో వారు చెప్పారో చదివి వినిపిస్తాను. దీనిలో పేజీ పేజీకి సంతకాలు కూడా ఉన్నాయి. పేజీ నెం. 5 in our report dated 7-4-2015 the Barrages of Gadavari and Pranahita Rivers, we have recommended the Barrages on the main Godavari River near Medigadda and lifting 160 TMC of water directly to the Mid Manair reservoir is not desirable due to prohibitive cost and time consumption and also pass through the coal belt. అంటే మొదట రిపోర్ట్‌లో చెప్పిన విషయమే ఘోష్ కమిషన్ కూడా సెకండ్ రిపోర్ట్‌లో చెప్పారు. తదుపరి పేరా after submission of our report the Government of Telangana has dropped the proposal of taking water directly from Medigadda Barrage to Mid Manair reservoir and now is being taken to Sripada-Yellampalli Project following Gadavari River by utilizing all the packages from 6,7,8 except 1 to 5 packages approved by the erstwhile State of Andhra Pradesh. మా సూచన మేరకే డైరెక్టగా తీసుకుపోవడం మానుకొని గోదావరి నదిని ఉపయోగించి నీళ్లు తీసుకుపోతున్నారు అనే విషయాన్ని చాలా స్పష్టంగా వాళ్లు చెప్పారు. అంతేకాకుండా ఇదే రిపోర్ట్‌లో చాలా స్పష్టంగా వాళ్లు ఏమన్నారంటే it is at page No.4 after formation of Telangana Statewood in the year 2nd June, 2014, the Director CWC Mr.Pramod Narayan dated 14-12-2014 addressed to the Chief Engineer, Pranitha - clarified that the water availability at the Barriage location is about 165 TMC dependability, which includes perceived utilization of upper riparian State 63 TMC of water but ఉండేవి 102 మాత్రమే అని చెబుతూ, మా ఆలోచన మేరకు, మా సూచన మేరకే అన్నారం, సుందిళ్ల మరో రెండు బ్యారేజీలు కట్టి ఎల్లంపల్లి ద్వారా గోదావరి నీళ్లు తేవడం జరిగిందని ఘోష్‌కమిషన్‌కు చాలా స్పష్టంగా రిటైర్డ్ ఇంజనీర్లు ఇచ్చిన నివేదిక. ఇప్పుడు చెప్పండి రిటైర్డ్ ఇంజనీర్ల నివేదికను ఘోష్‌పట్టించుకోలేదా? .....,

(అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి (గౌరవ నీటిపారుదల శాఖామాత్యులు):- అధ్యక్షా, ఇప్పుడు జరుగుతున్న చర్చ విషయంలో తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డకు షిఫ్ట్ కావడంలో హరీష్‌రావుగారు కొన్ని చెబుతున్న విషయాలు, రికార్డులు ఎక్కడా లేవు. ఐదుగురు సభ్యులు గల రిటైర్డ్ ఇంజనీర్లు ముందు ఇచ్చిన రిపోర్ట్‌లో ఇట్ల చెప్పలేదు, అట్ల చెప్పలేదు అనేవి ఏమీ లేవు. నా అభిప్రాయంలో వాళ్లు ఇచ్చిన తరువాత వీళ్లు ఏమన్నా పిలిచి ఒత్తిడి చేసి ఘోష్ కమిషన్‌కు ఇచ్చారేమో? కానీ ముందు ఇచ్చిన రిపోర్ట్‌లో అయితే అవి లేవని చాలా స్పష్టంగా చెబుతున్నాను.

రెండవ విషయం, మొత్తం జరిగిన విషయాల్లో కుట్ర పూరితంగా తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డకు షిఫ్ట్ చేయడం జరిగింది. 63 టిఎంసీలు తుమ్మడిహట్టికి చెబితే, మేడిగడ్డ గురించి ఎవరు చెప్పారు?ఆ విషయాలు చెప్పడం లేదు. మీరు ఏ విధంగా అయితే upper riparian States ఎక్కువ వాడుకుంటే తుమ్మడిహట్టి దగ్గర తగ్గొచ్చు అనే ప్రమాద హెచ్చరిక ఇచ్చిన విధంగానే మేడిగడ్డలో కూడా చెప్పారు. ఈ ప్రాజెక్టు తుమ్మడి హట్టి నుండి మేడిగడ్డకు ఎందుకు షిఫ్టింగ్ చేసారనే విషయం గురించే ఒక సుప్రీంకోర్టు జడ్జి సంవత్సరంన్నర కాలం పాటు 38వేల కోట్లతో అయ్యే ప్రాజెక్టు 1లక్షా 47కోట్లకు ఎందుకు పెంచారు అని వారు రీసెర్చ్‌లో 50శాతం వర్క్ దీనిమీదనే చేశారు. ఆయన జడ్జిమెంట్ ప్రకారం వీళ్లు కుట్రతో, అవినీతి కోసం, దోచుకోవడానికి తుమ్మడి హట్టి నుండి మేడిగడ్డకు షిఫ్ట్ చేశారు అని ఇచ్చారు. ఆయన ఆ విధంగా జడ్జిమెంట్ ఇచ్చాడు కాబట్టి, చెత్త రిపోర్ట్, ఇదేం రిపోర్ట్ అని మాట్లాడితే ఎలా? Mr.T.Harish Rao has directly indited the former Chief Minister. His shifting of the project from Thummidihatti to Medigadda is a wrong decision, it is not an honest decision and it is also not a sincere decision అని సుప్రీంకోర్టు జడ్జి గారి రిపోర్ట్‌లో వందల పేజీలు, వందల మందితో మాట్లాడి written affidavit తీసుకొని ఇచ్చారు. అన్ని విషయాలు మాట్లాడిన హరీష్‌రావు గారు భారత ప్రభుత్వానికి సలహాదారుడైన శ్రీరామ్ వెదిరె అఫిడవిట్ గురించి మాట్లాడారేమిటి? ఖచ్చితంగా ఆయన కమిషన్‌కు.. వీళ్లు అబద్ధాలు చెబుతున్నారు, అక్కడి నుండి షిఫ్ట్ చేయడానికి కుట్ర జరిగింది,తుమ్మడిహట్టి దగ్గర ఎన్ని నీళ్లు ఉన్నాయో అంత నీటికి upper riparian States వాడితే కొంత తగ్గవచ్చు, మేడిగడ్డలో కూడా అదే ప్రమాద హెచ్చరిక ఇచ్చారు. తుమ్మడిహట్టిలోనే కడితే బెటర్ అని అఫిడవిట్ ఇచ్చారు ఆయన. ఆయన గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి అడ్వైజర్. ఆయన ఇచ్చిన విషయం కూడా మీకందరికీ తెలుసు. ఆ విషయం గురించి మాట్లాడడం లేదు. ఈ మొత్తం రిపోర్ట్‌లో చర్చలో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ షిఫ్ట్ చేసి శాశ్వతంగా తెలంగాణ నష్టపోయింది. తుమ్మడిహట్టి దగ్గర already AIBP లో (Accelerated Irrigation Benefit Programme) the Government of Indiaలో include అయినది. దానిని తీసివేసి మేడిగడ్డకు షిఫ్ట్ చేయడంలో ఇది కుట్ర పూరితంగా తెలంగాణ రాష్ట్రానికి నష్టం చేయడానికి, ఖజానాను దోపిడి చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాల్గొన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, ఉత్తమ్ గారు మీరు ప్రశ్నలు వేసుకుంటూ పోతుంటే నా సబ్జెక్ట్ కూడా మాట్లాడాలి కదా! ఇట్లా ప్రశ్నలు వేసుకుంటూ పోతుంటే నేను సమాధానాలు ఇస్తుంటే I am not able to deliver my subject. ఉత్తమ్‌గారు ఏమన్నారంటే.., అన్ని చెబుతాను Don't worry. లెటర్ ఎట్లా వచ్చిందో కూడా సమయం ఉంది అంటే ఒకసారి చదివి వినిపిస్తాను. ఘోష్ కమిషన్‌కు నేను లెటర్ పెట్టి రిటైర్డ్ ఇంజనీర్ల రిపోర్ట్ కావాలంటే నాపేరు మీద లెటర్ రాసి వారు ఇచ్చారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- ఇది irrelavent అసలు ఆ ఐదుగురు ఇంజనీర్లు సభ్యులు గల కమిటీలో original Report లో ఆయన చెప్పిన విషయాలు ఏమీ లేవు. చాలా స్పష్టంగా మేడిగడ్డ దగ్గర కడితే it is a prohibitively expensive and also time consuming ఇది రికమండ్ చేయడమే తప్పితే ఇటు పోతే బాగానే ఉంటది,అటు పోతే బాగానే ఉంటది అనేవి అందులో ఏమీ లేవు.

శ్రీ టి. హరీష్ రావు:- సార్, గౌరవనీయులైన ఉత్తమన్నగారికి రిటైర్డ్ ఇంజనీర్ల మొదటి, రెండవ రిపోర్ట్‌లను పంపిస్తాను దానిలో ఉన్నవా? లేవా? చదువుకోమనండి. మీద్వారా I am sending the report let him read Sir. నేను ఆ విధంగా అబద్ధం చెప్పవలసిన అవసరం లేదు. ఘోష్

కమిటీ రిపోర్ట్‌లో కూడా హరీష్‌రావుగారు అడిగితే రిటైర్డ్ ఇంజనీర్ల రిపోర్ట్ ఇచ్చానని మీరు ఇచ్చిన 650 పేజీల రిపోర్ట్‌లో కూడా mention చేయబడింది.

7.40 రా. ఇకపోతే రెండవది, రిటైర్ట్ ఇంజనీర్లు రిపోర్ట్‌నెక్కడ తొక్కి పెట్టలేదు. రిటైర్డ్ ఇంజనీర్లు అదే విషయాన్ని మా సూచనతోనే గోదావరి నది ద్వారా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ కట్టి నీళ్ళు తీసుకుపోయారని స్పష్టంగా కమిషన్‌కు అఫిడవిట్ ఇచ్చారు. Now it is very clear, ముఖ్యమంత్రి గారు, I think ఉత్తమ్ గారు ఈ తప్పుడు ప్రచారాన్ని ఆపాలని కోరుతూ, ముఖ్యమంత్రి గారు నా మీద ఇంకొక ఆరోపణ చేశారు. కాళేశ్వరం కమిషన్ హరీష్‌రావు గారిని అడిగింది, అడిగితే ఆయన కూడా అదే విషయాన్ని కమిషన్‌కు చెప్పారు అని కూడా అన్నారు. సో కమిషన్‌కు నేనిచ్చిన questions and answers, ఇది కమిషనే సంతకం పెట్టి ఇచ్చింది. నన్ను పిలిచినప్పుడు ఏమేమి ప్రశ్నలు అడిగారు, వాటికి నేనేమి సమాధానాలు చెప్పాను. I will read out. కమిషన్ నాకు వేసిన క్వశ్చన్ చదువుతున్నాను. నేనిచ్చిన ఆన్సర్. The Expert Committee under G.O. 28, do you wish to say anything? ఇది నన్ను అడిగారు. The Expert Committee was given the responsibility to take the water from Medigadda to Midmanair. The Committee said that it is not possible and that water cannot be taken directly from Medigadda to Mid Manair. I request to refer, to para 3 on page 6 of the Report of Expert Committee under G.O. 28 అని ఆ రిపోర్టు కాపీని కూడా వారికి అందజేసిన దాన్ని XC-391 క్రింద జత చేయడం జరిగింది. నేను చాలా స్పష్టంగా ఘోష్ కమిషన్‌కు నా సమాధానం చెప్పాను. వాళ్ళు మేడిగడ్డ దగ్గర ఫీజిబుల్ అని చెప్పారు, మేడిగడ్డ నుంచి మిడ్‌మానేర్ డైరక్ట్‌గా సాధ్యం కాదని చెప్పారు, ఆ రిపోర్ట్ కాపీని కూడా ఇస్తూ, ఘోష్ కమిషన్‌కు వాళ్ళిచ్చిన అఫిడవిట్ మీరే నాకిచ్చారు. అఫిడవిట్‌లో కూడా మా సూచన రాష్ట్రప్రభుత్వం పాటించింది, నీళ్ళు లేకపోవడం వల్లనే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారు అని ఎక్స్‌పర్ట్ కమిటీ స్పష్టంగా ఘోష్ కమిషన్‌కు చెప్పింది. దురదృష్టం ఏంటంటే ఘోష్ కమిషన్ దాన్ని పట్టించుకోకుండా, అందుకే దాన్ని పిసిసి కమిటీ అంటున్నాము. మీరు చెప్పిన వాదన మాత్రమే వినిపించింది.

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- ఇది చాలా సీరియస్ ఇష్యూ, ఎందుకంటే, ఇందులో కొన్ని రికార్డ్స్ వీళ్లు fudge చేశారని నా అనుమానం.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేశారు)

నో, నో, మీ ఇఎన్‌సి మురళీధర్‌రావు గారు, ప్రియ మిత్రుడు, మీ బంధువు, ఘోష్ కమిషన్‌కు లెటర్ ఇచ్చారు, మేము Five Men Experts Committee Report on record తీసుకోలేదు, అసలు మా దగ్గర ప్రభుత్వంలో ఎక్కడా కూడా ఇది పరిధిలోకి తీసుకోలేదన్నారు. ఎందుకు తీసుకోలేదంటే నాకు తెలియదు అని అన్నారు ఆయన. ఈయన వచ్చి అంటారు ఆ రిపోర్టుకు కొన్ని పేజీలు ఉన్నాయి, ఇట్లా రాశారు అని అంటారు. నా అనుమానం వాళ్ళు First Report consider చేసుంటే వీళ్ళు ఏదో రాయించి ఉంటారు.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యుల నవ్వులు)

శ్రీ టి.హరీష్‌రావు :- ఉత్తమన్నా, నీకు అనుకూల ముంటే ఒక తీరు, నీకు అనుకూలంగా లేకపోతే మీరు రాయించారనే స్వీపింగ్ రిమార్క్స్ ఒక బాధ్యాతయుతమైన మంత్రిగా ఉండి మీరు చేయవచ్చా అన్నా. It is un-fare.

అధ్యక్షా, ఇకపోతే రిటైర్డ్ ఇంజనీర్ల గురించి మాట్లాడుకున్నాము. Minutes of the Commission Enquiry Copy and Expert Committee Affidavit ఇప్పడే చెప్పాను. ఎందుకంటే, Expert Committee చాలా స్పష్టంగా చెప్పింది, మా సూచన రాష్ట్రప్రభుత్వం పాటించింది, మా సూచనతోనే మార్చింది, అయినా కూడా కమిషన్ దాన్ని పట్టించుకోలేదంటే ఇది ఎంత pre-conceived, pre-determined report అనేది మనం ఈ రోజు

ఆలోచించాల్సిన అవసరమున్నది. ఇప్పడు స్పష్టంగా అర్థమయ్యింది, నేను చెప్పింది కరెక్టు, ఈ రోజు రిటైర్డ్ ఇంజనీర్లు, నేను చెప్పింది ఒకటే. ఒక్క రేవంత్ రెడ్డి గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాత్రమే ఈ సభను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేశారు.

సరే అధ్యక్షా, ఇంతే కాదు అప్రూవల్స్ గురించి కూడా చెప్పారు. ఈ రోజు వ్యాప్కోస్ అప్రూవల్‌కి సంబంధించి ముఖ్యమంత్రి గారే నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు రిపోర్టు విషయంలో చర్చ జరగలేదని చెప్పి సొంతంగా తీసుకున్నారు, ఇది సమిష్టి నిర్ణయం కాదన్నారు. ఆనాడు వ్యాప్కోస్‌కి ఇచ్చేటప్పుడే ఇందాకనే చదివి వినిపించాను. ఎందుకంటే, ఆ రోజు కేబినెట్‌లో చర్చ జరిగింది. తుమ్మిడిహట్టి దగ్గర ఇప్పడు సమస్య ఏంటి? 152 మీటర్ల దగ్గర వాళ్ళు నసేమీరా అన్నారు. మహారాష్ట్రాలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, ఢిల్లీలో కాంగ్రెస్ ఏడు సంవత్సరాలు, ఉంది. మూడు చోట్ల కాంగ్రెస్ ప్రభుత్వమున్నా 2007-08లో టెండర్లు పిలిచారు. ఇంతకుముందు ఉత్తమ్ గారు చాలా గొప్పగా చెప్పారు, డిపిఆర్ లేకుండా టెండర్లు పిలుస్తారా, పనులు చేస్తారా అని అన్నారు. ఆనాడు మీరు కూడా మంత్రిగా ఉన్నారు. 2007-08లో కోమటిరెడ్డి వెంకన్న కూడా మంత్రిగా ఉండి ఉండవచ్చు,subject to correction. 2007-08లో ప్రాణహిత-చేవెళ్ళకు 28 ప్యాకేజీలకుగా టెండర్లు పిలిచింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే కదా. అసలు ప్రాణహితకు డిపిఆర్ 2010లో వచ్చింది. 2007-08లో టెండర్లు పిలిచారు, 2010లో ప్రాణహిత డిపిఆర్ వచ్చింది. సుదర్శన్ అన్నగారు కూడా ఇక్కడ ఉన్నారు. 2010లో డిపిఆర్ వచ్చింది. డిపిఆర్ లేకుండా, మహారాష్ట్ర అనుమతి లేకుండా 28 ప్యాకేజీలకు టెండర్లు పిలిచి, మొబిలైజేషన్ అడ్వాన్స్‌చ్చి సమయాన్ని వృధా చేసింది మీరు. నిన్న గాక మొన్న నారాయణపేట్, కొడంగల్ లిఫ్టు ఇరిగేషన్‌కు ఏ డిపీఆర్ లేకుండా, ఏ సిడబ్ల్యూసి అనుమతి లేకుండా టెండర్లు పిలిచింది కూడా మీరేకదా. అలా చెప్పుకుంటూ పోతే జలయజ్ఞంలో మీరు పిలిచిన టెండర్లకు ఏ ఒక్కదానికి కూడా సిడబ్ల్యూసి అనుమతి లేదు. ఏ ఒక్కదానికి డిపిఆర్ లేకుండా ఆ రోజు టెండర్లు పిలిచారు, ఆ విషయాన్ని కాగ్ కూడా తప్పు పట్టింది. అందులోకి పోతే సబ్జెక్ట్ పెద్దది. నేను అందులోకి పోను.

ఈ రోజు మా అన్నగారు చెప్పారు. ఈ రోజు పొంగులేటి అన్నగారిది ఇప్పుడే ఎవరో పంపించారు. ఆనాడు ఫుల్‌పేజీ యాడ్ ఇచ్చారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి కేసీఆర్ గారి కోసం ఫుల్‌పేజీ యాడ్ పొంగులేటి గారు ఇచ్చింది కూడా నేను చదివి వినిపిస్తాను.

(ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు)

శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, మీరు సీతారామ ఫౌండేషన్ అన్న రోజు మీ పార్టీలో లేను అన్నాను. అసలు ఆ యాడ్ ఎప్పుడిచ్చామో, అసలు మీరిచ్చి నా మీద చూపిస్తున్నారా? అంటే తడిబట్టతో గొంతు కోసే స్టైల్ కాదు, మీరు ఎంత తక్కువ మాట్లాడితే, ఎంత మూసుకోని ఉంటే అంత మంచిగా ఉంటది. తడిబట్టతో గొంతు కోసే క్యారక్టర్ మాది కాదు. మీరు మాయ మాటలు చెప్పే బ్యాచ్. మాట్లాడటానికి జ్ఞానం ఉండాలి. జ్ఞానం ఉండాలి అధ్యక్షా. తడిబట్టతో గొంతు కోసే బ్యాచ్ మీది. దానికి పనిష్మెంట్ అనుభవిస్తున్నారు. అనుభవించేది సరిపోవడం లేదా. పేపర్ యాడ్ అట, వీళ్ళదో గొప్ప చరిత్ర. కాళేశ్వరం కడితే ఎట్లా ఉందో, మరేదో సీతారామ ప్రాజెక్టు కడితే అద్భుతమని పేపర్ యాడ్ ఇచ్చానని చూపిస్తున్నారు. మీ చరిత్ర ఒక్కొక్కటి తీస్తే బయటకు తెలుస్తుంది కదా. వక్కా తీస్తున్నాము కదా. ఒక్కొక్కటి తీస్తున్నాం. తీస్తం. ఇప్పుడు ఈ సభలోనే గౌరవ అధ్యక్షులు తీర్మానం చేస్తారు. పేపర్ యాడ్ వచ్చిందంట, దాని మీద మాట్లాడుతున్నారు. పేపర్ యాడ్ ఎవరిచ్చారో దాని మీద కూడా ఎంక్వైరీ చేద్దాం.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్ రావు గారు మీరు మాట్లాడి ఇప్పటికి ఒక గంట అయింది. సమయం కూడా అయిపోయింది. మీరింక సబ్జెక్ట్ డివియేషట్ అవుతున్నారు.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, చిన్న కరెక్షన్. పొంగులేటి గారితో చిన్న కరెక్షన్. ఇది అడ్వర్టైజ్‌మెంట్ కాదు, ట్విట్టర్ అకౌంట్ నుంచి పొంగులేటి గారు పెట్టిన ట్వీట్ ఇది. ఏముంది ట్వీట్‌లో అంటే 'అపర భగీరథుడు, తెలంగాణ సాధకుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో అనేక రికార్డులు సృష్టిస్తూ చరిత్ర తిరగరాసిన మన కాళేశ్వరం ప్రాజెక్ట్ రేపే ప్రారంభం' ఇది అన్నగారు తన ట్విట్టర్ అకౌంట్‌లో నుంచి పెట్టింది.

(ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు)

శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, మిడి మిడి జ్ఞానంతో, సగం చదివి ఇంతకుముందు సీతారామ ప్రాజెక్ట్ అప్పుడు పేపర్ యాడ్ అన్నారు. ఇప్పుడు ట్విట్టర్‌లోనట కాళేశ్వరం అద్భుతంగా కట్టారు, హరీష్ రావు గారు కాదు, కాళేశ్వర రావు గారు అని చెప్పారు అని అన్నారు కదా. ఈ స్టోరీలు పుక్కటి పురాణాలు చెప్పి తడిబట్టతో తెలంగాణ ప్రజల గొంతు కోసి నానారకాలుగా లక్షకోట్లు ఎలా దోచుకున్నారో మా వెంకన్నను అడిగితే చెప్తారు. అంటే ఒకదానికి ఒకటి సంబంధం లేకుండా, ఇందాక సీతారామ ప్రాజెక్ట్ అన్నారు, ఇప్పుడు కాళేశ్వరం ఓపెనింగ్ అన్నారు, లేకపోతే మీరు మా పార్టీలో ఫౌండేషన్ స్టోన్ రోజు అన్నారు, మీ పార్టీ ఎంటో, మీ చరిత్ర ఎంటో, మీ కథ ఎంటో, మీరు గూగుల్‌లో మ్యాప్‌లు తీసి లక్షలాది కోట్ల ప్రాజెక్ట్‌ల డ్రాయింగ్‌లేంటో, లక్ష కోట్లు ఎట్లా కొల్ల గొట్టాలో మీ స్కెచ్ ఎంటో, కమిషన్ చెప్పింది, NDSA చెప్పింది, విజిలెన్స్ రిపోర్ట్ చెప్పింది, ఇంకా రాబోయే రోజుల్లో చరిత్ర కూడా ఉంటుంది అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా NDSA గురించి మాట్లాడారు, I will go into that sir, next I will talk on NDSA. Before I go to NDSA ఒక విషయం నేను సభకు, సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సింది ఎంటంటే అత్యంత పారదర్శకంగా ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసింది. ఇప్పటి దాకా మేము చెప్పిన అన్ని విషయాలు, ఉమాభారతి గారు రాసిన లెటర్‌లో మూడవ పేజీలో నీళ్ళు లేవని వచ్చింది. ఫిబ్రవరి, 18న సిడబ్ల్యూసిలో నీళ్ళు లేవని చెప్పారు (కొన్ని పేపర్స్ సభకు చూపిస్తూ) 04.03.2015 నీళ్ళు లేవని చెప్పారు. Now, I will come to the DPR. కాళేశ్వరం డిపీఆర్ మేము Central Water Commission కు ఇచ్చాము. ఇది డిపిఆర్‌లో వాల్యూమ్ నెం.5లో ఉంది. మేము ఎక్కడా దాచిపెట్టలేదు. ఎంత స్పష్టంగా చెప్పామో కూడా చదివి వినిపిస్తాను. In the Kaleshwaram DPR, volume No.5 page No. 2, there have been reservations of CWC about the availability of 160 tmc of water at earlier proposed diversions at Tummidi Hetti, and hence the success of the scheme in meeting its water demand was questioned by them.

7.50 రా. **మిస్టర్ ప్యానల్ స్పీకర్:-** ఇప్పటికే మీకు కేటాయించిన సమయం కంటే ఎక్కువ సమయం ఇచ్చాము.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నా సమయమంతా ముఖ్యమంత్రిగారికి, మంత్రులకు సమాధానం చెప్పడానికే సరిపోయింది.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, త్వరగా ముగించండి.

శ్రీ టి. హరీష్ రావు:- ఉత్తమ్‌గారు లేచి ఇది మీరు ఇచ్చారా, వారు ఇచ్చారా అని అడిగారు. ఉత్తమ్ అన్నా..... డిపిఆర్ అనేది మనం ఇస్తాము. మనము ఇచ్చిన డిపిఆర్‌ను పరిశీలించి వాళ్లు అనుమతులిస్తారు.

(కొంతమంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

డిపిఆర్ తప్పు ఉంటే అనుమతులు రావు కదా. ఆ డిపిఆర్‌లో మేము ఏం రాశామంటే పేజి నెం.2 further, it may be worthwhile to mention the Central Water Commission has cautioned that the net water availability of 165 tmc may not be available at Tummidi Hetti. In that scenario, the maximum quantity that can be diverted will reduce from 130 tmc to 67 tmc even for 150 days pumping. As such, Pranahitha Barrage will not be in a position to provide the entire 160 tmc of water on its own, and the inter-state issue will remain unresolved. The bottleneck can be avoided by reducing the Pranahitha Barrage level with a mutually acceptable pond level and shifting this barrage location with sufficient storage is available for regulated release during low and fluctuating flows in monsoon seasons. In that scenario, Medigadda was found to be the most suitable location to achieve the twin objectives, because it has been found that about 280- tmc of water is available. సరే, ఇది ఇంకా చాలా ఉంది.. డిపిఆర్ మేము రాశాము. మేము రాసిన తర్వాత.....

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్‌రావుగారూ, కంక్లూడ్ చేయండి. మీకు ఇప్పటికే ఇవ్వాల్సిన సమయంకంటే ఎక్కువ సమయం ఇచ్చాము.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నేను మాట్లాడాల్సింది చాలా ఉంది. నేను ప్రిపేర్ అయివచ్చాను. ఇవన్నీ నేను ఎప్పుడు మాట్లాడాలి అధ్యక్షా?

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీకు ఇప్పటికే ఎక్కువ సమయం ఇచ్చాము. త్వరగా ముగించండి.

(కొంతమంది అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు:- నిజాలు చెబితే ఇంత భయమెందుకు? అసత్యాలైతే లేచి చెప్పండి, క్లారిఫై చేయండి. మా డిపిఆర్ మీద ఇన్ని అనుమతులు కేంద్రప్రభుత్వం ఇచ్చింది. అంటే మేము ఎక్కడ దాయలేదు. తమ్మిడిహట్టి దగ్గర నీళ్లు లేవని మీరు చెప్పారు. అందుకే మారుస్తున్నామని రాస్తే దాన్ని ఆమోదించి ఒక్కసంవత్సరంలో 11 అనుమతులు కేంద్రప్రభుత్వం నుంచి తెచ్చాము.

శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, భారతదేశంలో ఒక పవర్‌ఫైనాన్స్ కార్పోరేషన్ ఉన్నది. అప్పుడు నేను ఎంపీగా ఉన్నాను. భారతదేశం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పవర్‌ఫైనాన్స్ కార్పోరేషన్ ఎవరికి ఇరిగేషన్ లోన్లు ఇవ్వలేదు.

(కొంతమంది బీఆర్ఎస్‌పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఒక్క నిమిషం, ఎందుకంటే ఏదో మేనేజ్ చేసుకొని గొప్పతనం అనుకుంటే Power Finance Corporation has never lent outside power sector, you have taken very high cost short term loans by managing those people. This was investigated by the Parliament. భారతదేశంలోనే ఒక పవర్ కార్పోరేషన్ ఇరిగేషన్..... కాళేశ్వరం కార్పోరేషన్‌కు లోన్లు 11శాతం ఇంట్రెస్ట్‌తో ఇచ్చింది. ఇక షార్ట్‌టర్మ్ లోన్లు .. అదేదో మేనేజ్ చేసుకొని గొప్పతనం అనుకుంటే ..

(కొంతమంది బీఆర్ఎస్‌పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ ప్యానల్ స్పీకర్: హరీష్‌రావుగారూ, మీకు చాలా ఎక్కువ సమయం ఇచ్చాము. రెండు నిమిషాలలో మీరు కంక్లూడ్ చేయండి. మీకు గంట కంటే ఎక్కువ సమయం ఇచ్చాము.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, నాకు మీరు ఎన్ని నిమిషాల సమయం ఇచ్చారు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్: మీరు 5.40నిమిషాలకు మొదలుపెట్టారు. ఇప్పటికీ 59 నిమిషాలు మాట్లాడారు.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా,59 నిమిషాలు ..... మంత్రులు ఎంతసేపు మాట్లాడారు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- వాళ్లు మాట్లాడిన సమయం తీసి వేసే మీకు లెక్క చెప్పాను.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, మా గొంతు నొక్కకండి.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మాట్లాడండి. త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, దయచేసి కాళేశ్వరం ప్రాజెక్టు మీద మాట్లాడటానికి కనీసం రెండు గంటల సమయం ఇవ్వండి. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియాలి.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాల్సి ఉన్నది. దయచేసి పూర్తి చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, మీకు దండం పెడతాను ఇంకొక గంట సమయం నాకు మాట్లాడేందుకు ఇవ్వండి. మీరు మా గొంతు నొక్కొద్దు సార్.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, తొందరగా కంప్లీట్ చేయండి.

శ్రీ టి. హరీష్‌రావు:- ఎల్.ఏ మినిస్టర్ గారూ, ఎందుకు మా గొంతు నొక్కుతున్నారు. మేం మాట్లాడితే మీకెందుకంత భయం? Why are you not allowing me to speak? Kindly give me the mike.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు మాట్లాడిన 12 అంశాలన్నింటిని రాసుకున్నాను, వాటికి కూడా సమాధానం చెబుతాను. Now, I will go to NDSA. NDSA గురించి ఇందాక మా ఉత్తమన్న ఏం మాట్లాడారంటే they are the masters, experts, ప్రపంచంలోనే అంత గొప్ప ఎక్స్‌పర్ట్స్ ఎవరూ లేరు, వాళ్లకు ఉన్నంత నాలెడ్జ్, తెలివితేటలు ఎవరికి ఉండవని NDSA గురించి చెప్పారు. Now, I will speak on NDSA. NDSA గురించి గొప్పగా చెప్పారు most highly qualified, technical, expert, super అని చెప్పారు. ఇదే ఉత్తమన్న ఆరోజు ఎంపీగా ఉన్నప్పుడు ఈ NDSA బిల్లు పార్లమెంటులో వచ్చిన సందర్భంలో లోక్‌సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు లేచి it is un-constitutional, encroaching into the State subject అని ఆరోజు ఆ బిల్లును వ్యతిరేకించారు. కానీ ఈరోజు అదే NDSA చాలా గొప్పదని చెబుతున్నారు, I will leave it to him. వారు మాట మార్చొచ్చు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్ రావు గారూ, మీరు వాళ్లను కామెంట్ చేయకుండా దయచేసి త్వరగా కంప్లీట్ చేయండి. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాల్సి ఉంది. మీరు రెండు నిమిషాల్లో కంప్లీట్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, ఇవ్వాళ మమ్మల్ని మూడు గంటలు ఖాళీగా ఎందుకు కూర్చోబెట్టారు? ఎల్.ఎ.మినిస్టర్ గారూ, మా గొంతు నొక్కకండి సార్. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అంశం కాబట్టి దయచేసి రెండు గంటల సమయం నాకు ఇవ్వండి. నేను నా స్పీచ్‌ను ప్రారంభించి 50 నిమిషాలు అయితే అందులో మంత్రుల ఇంటరప్షనే ఎక్కువగా ఉన్నది.

NDSA గురించి మాట్లాడేటప్పుడు ఈ దేశంలో పార్లమెంటు ద్వారా ఏర్పడిన సంస్థ కాబట్టి అది అత్యున్నత సంస్థ అని చెప్పారు. మరి పార్లమెంటు ద్వారా ఏర్పడిన సంస్థ దేశం మొత్తానికి ఒకనీతి ఉంటుందా లేదంటే రాష్ట్రానికొక నీతి ఉంటుందా? ఇప్పుడు ఇదే గోదావరి నది మీద మన మేడిగడ్డ దిగువన పోలవరం ప్రాజెక్టు కడితే ఆ పోలవరం ప్రాజెక్టు ఇవ్వాల్టికి పదిసార్లు కూలిపోయింది. అయినప్పటికీ ఇప్పటివరకు NDSA అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు, ఎందుకు చూడలేదని అడుగుతున్నాను. నచ్చితే ఒక నీతి, నచ్చకపోతే ఒక నీతి ఉంటుందా?

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్ రావు గారూ, మీరు కంక్లూడ్ చేయకపోతే .....

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఒకవేళ గౌరవ సభ్యుడికి మీరు గంటల సమయం ఇచ్చినా కూడా వారు రిపోర్టుకు సంబంధించి కాకుండా రాజకీయం గురించే ఎక్కువ

మాట్లాడుతున్నారు. అయినప్పటికీ వారు వెంటనే కంక్లూడ్ చేస్తానంటే ఒక్క నిమిషంలో కంక్లూడ్ చేయమనండి.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- హరీష్ రావు గారూ, మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, వాస్తవానికి నేను ఎల్.ఎ మినిస్టర్ గారికి ఫోన్ చేసి చెప్పిందేమంటే నా బిడ్డ ఎడ్యుకేషన్ గురించి యూకేలో డ్రాప్ చేయడానికి నేను వెళ్లాలని 28వ తారీఖునాటికి నేను ఫ్లైట్ టికెట్లు కూడా బుక్ చేసుకున్నాను. కానీ శాసనసభలో ఇంత ముఖ్యమైన అంశం మీద చర్చ పెట్టారని నా టికెట్‌ను రేపు ఉదయం 4.00 గంటలకు వెళ్లడానికి మార్చుకున్నాను.

8.00 రా. అధ్యక్షా, నేను నా బిడ్డను, నా డాటర్‌ను కూడా కాలేజీలో జాయిన్ చేయడానికి వెళ్లకుండా, ఇది రాష్ట్రానికి సంబంధించిన అత్యంత ముఖ్యమైనటువంటి సబ్జెక్ట్ అని చెప్పి నా ట్రావెల్‌ను పోస్ట్‌పోన్ చేసుకొని నేను ఇంత నిజాయితీగా మాట్లాడే ప్రయత్నం చేస్తే ఈ రకంగా అడ్డుకోవచ్చా అధ్యక్షా, it's not fair.

అధ్యక్షా, ఎన్‌డిఎస్‌ఏ గురించి మాట్లాడారు. 2019 నుండి 2025 వరకు పోలవరం ప్రాజెక్ట్ కింద డయాఫ్రమ్ వాల్ ఒకసారి కొట్టుకుపోయింది. కాఫర్ డ్యాం ఒకసారి కొట్టుకుపోయింది. గైడ్‌బండ్ ఒకసారి కొట్టుకుపోయింది. మొత్తం ఎన్నిసార్లు కొట్టుకుపోయింది ఉత్తమున్నకు పంపిస్తాను. ఇది రిపేరు చేయాలంటే, దీని కాస్ట్ కనీసం రూ.7,000కోట్లు అవుతుంది. ఒక important point, please note. ఇక్కడ ఇంపార్టెంట్ పాయింట్ ఏందంటే, ఎవరైతే ఈ పోలవరం ప్రాజెక్టును కట్టారో ఏ చంద్రశేఖర్ అయ్యర్ అయితే పోలవరం ప్రాజెక్టుకు చీఫ్ ఇంజనీర్‌గా, ప్రాజెక్ట్ అథారిటీగా పని చేసిండో, ఎవరు పోలవరం ప్రాజెక్ట్ కడితే, ఎవరి హయాంలో అయితే కూలిపోయిందో ఆ చంద్రశేఖర్ అయ్యర్ వచ్చి మేడిగడ్డ మీద రిపోర్ట్ ఇస్తడట. ఇక ఆయన తీస్‌మార్ ఖాన్, ఆయన గొప్పోడని ఉత్తమ్‌కుమార్ చెప్పుతడు.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి :- హరీష్‌రావు గారు ఇటువంటి రూమర్స్, ఇటువంటి ఫాల్స్ ప్రాపగాండ, మీ రాజకీయం మొత్తం కూడా ఈ ఫాల్స్ ప్రాపగాండ మీద. Chandrasekhar Iyer is a very distinguished Engineer. He was the Chairman of Central Water Commission. అధ్యక్షా, వాళ్లకు ఇష్టం లేకుంటే జస్టిస్ ఘోష్ మంచోడు కాదు. చంద్రశేఖర్ అయ్యర్ మంచోడు కాదు. ఇంకొకరు మంచోడు కాదు. మీ హయాంలో, మీరు కట్టిన మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయింది దానిగురించి మాట్లాడమంటే, తతిమ్మవన్నీ మాట్లాడుతారేమి మీరు? అయితే ఇది చాలా అన్యాయమైన విషయం. నాకు చంద్రశేఖర్ అయ్యర్ పరిచయం లేదు, ఏమిలేదు. కానీ, అతను National Dam Safety Authority. అధ్యక్షా, National Dam Safety Authority is a very reputed institution with respectable Engineers.చాలా రెస్పెక్టెడ్ ఇంజనీర్స్. ఈవిధంగా వాళ్లకు వ్యతిరేకంగా వచ్చిందని అడ్డగోలుగా మాట్లాడటం మాత్రం ఇది కరెక్ట్ కాదు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- హరీష్ రావు గారు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, నాకు మినిమమ్ ఒక వన్ అవర్ అవసరముంది. ఎట్‌లీస్ట్ సగం కట్ చేస్తాను. ఒక అరగంట ఇవ్వండి. దయచేసి ఒక అర్ధగంటలో పూర్తి చేస్తాను. మిగతా సగం బయట చెప్పుకుంటాను. ఒక్కసగమైనా ఇక్కడ చెబుతాను. ఎలాగూ మీరు టైం ఇవ్వడం లేదు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- రెండు నిమిషాల్లో కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, ఎలా మీరు సమయమే ఇవ్వడం లేదు. ఉత్తమన్నా, నీవు ఒక మాట అన్నావు. ఏమన్నవు, ఆయన చాలా గొప్పోడూ, ఆయన మీద మీరు తప్పు చెబుతున్నారని. పోలవరం ప్రాజెక్టులో చంద్రశేఖర్ అయ్యర్ 28.11.2019లో చేరి, 30.11.2022 దాకా పని చేసిండు. ఆయన కట్టినప్పుడే ఐదుసార్లు ..... (ఈ సందర్భంలో మైక్ కట్ అయింది)

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- డిప్యూటీ సిఎం గారు.

(సార్, సార్ అంటూ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, సుధీర్ఘంగా జస్టీస్ ఘోష్ గారు ఇచ్చినటువంటి రిపోర్టు పైన శాసనసభలో చర్చించి...

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- ఒక్క నిమిషం సార్. హరీష్ రావు గారు వినండి. మీకు ఇచ్చిన సమయం కంటే చాలా ఎక్కువ మాట్లాడారు. గంటకు పైన మాట్లాడారు. డిస్టబెన్స్ వదిలిపెడితే మీరు గంటకుపైన మాట్లాడారు. డిప్యూటి సిఎం గారు మాట్లాడండి.

(సార్, సార్ అంటూ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నదే నీళ్ల కోసం, తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్ట్....

(సార్, సార్. అధ్యక్షా, ఇది అన్యాయం అంటూ బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.జగదీష్ రెడ్డి, శ్రీ గంగుల కమలాకర్, శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి తదితరులు వెల్‌లోకి వచ్చి సార్, సార్ అంటూ మైకివ్వాలని కోరడం జరిగింది)

హరీష్‌రావు గారు మీకు ఏమాత్రం ప్రజాస్వామ్యం పైన లేకపోతే జడీషియల్ ఎంక్వైరీ కమిషన్ రిపోర్టు పైన ట్రాన్సఫరెంట్‌గా చర్చ జరగాలని భావిస్తే దయచేసి కూర్చోండి. ఇప్పటివరకు మీరు చెప్పిందంతా విన్నాం. జగదీశ్ రెడ్డి గారు మీరు ఇప్పటిదాకా మాట్లాడారు. ఎవరు ఇంటరప్ట్ చేయలేదు. దయచేసి కూర్చోండి.

(బీఆర్ఎస్ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

వాళ్లు చెప్పాల్సిందంతా చెప్పేసి, తొండి చేస్తాం, సభ నడమనీయమంటే ఇది కరెక్ట్‌కాదు జగదీశ్ రెడ్డిగారు. దయచేసి వెళ్లాలి, కూర్చోవాలి, it is not correct. గౌరవ సభాపతి గారు మీకు ఎన్నిసార్లు మైకు ఇచ్చారండీ. పదే పదే రెక్వెస్ట్ చేస్తున్నారు. దయచేసి కన్‌క్లూడ్ చేయమనండి. ఎన్నిసార్లు ఇచ్చినా గానీ సబ్జెక్ట్ వదిలిపెట్టి మీరు ఏదో మాట్లాడుతామంటే ఎట్లా. ఒక్క నిమిషం ఇవ్వండి. ఒక్క నిమిషంలో కన్‌క్లూడ్ చేయమని చెప్పండి.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- ప్రశాంత్ రెడ్డి గారు, మిగతా మీ సభ్యులు ముందు వెళ్లి కూర్చోండి. ఎందుకంటే, మీకు రావాల్సిన సమయం కంటే రెండు వంతులు అధికంగా ఇచ్చాము. అయినా కూడా మీ సమయాన్ని మీరు వృథా చేసుకున్నారు. మీరు కూర్చోండి. హరీష్‌రావు గారు గంటా పదిహేను నిమిషాలు మాట్లాడారు హరీష్ రావు గారు. మీ సభ్యుల సంఖ్య ప్రకారం మీకు 30 నిమిషాల కంటే ఎక్కువ రాదు. అయినా కూడా గంటా 15 నిమిషాలు ఇచ్చాను. ప్లీజ్ మీరు కూర్చోండి. తరువాత ఇస్తాను. డిప్యూటీ సిఎం గారు మాట్లాడండీ.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- జగదీశ్ రెడ్డి గారు, హరీష్ రావు గారు, ప్రశాంత్ రెడ్డి గారు.. సభను మేము నిర్దేశిస్తాం, శాసిస్తామంటే కరెక్ట్ కాదు. సభను శాసించడం కరెక్ట్ కాదు. మైక్ ఇచ్చారు, స్పీకర్ గారు కన్‌క్లూడ్ చేయమని చెప్పారు. అయినా అది వదిలిపెట్టి ఎదో చేస్తామంటే ఎట్లా అండీ. కన్‌క్లూడ్ చేయండి.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- ముందు మీరు మీ సీట్లల్లోకి వెళ్లి కూర్చోండి(బిఆర్ఎస్ ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి). ముందు మీరు మీ సీట్లల్లోకి వెళ్లి కూర్చోండి. ముందు మీరు మీ సీట్లల్లో కూర్చోండి. ముందు మీరు మీ సీట్లల్లో కూర్చోండి. ముందు మీరు మీ సీట్లల్లో కూర్చోండి. ప్రశాంత్ రెడ్డి గారు ముందు మీరు కూర్చోండి. జగదీశ్ రెడ్డి గారు ముందు కూర్చోండి మీరు.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- దయచేసి గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. Let House be in order. మేము మరొక్కసారి రెక్వెస్ట్ చేస్తున్నాము. ఎందుకంటే, ఈ చర్చ చాలా ముఖ్యమైనది. అధ్యక్షా, అనుకోకుండా మీరు చాలా అవకాశం వారికి ఇచ్చారు. వారు మాట్లాడినప్పుడు ఖచ్చితంగా మంత్రివర్గ సహచరులు మాట్లాడాల్సిన అవసరం ఉంటుంది. దయచేసి కన్‌క్లూడ్ చేయాలని హరీష్ రావు గారిని కోరుతున్నాను. రెండు, మూడు నిమిషాల్లో కన్‌క్లూడ్ చేయమనండి సార్.

(శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (మైకు లేకుండా):- సార్ పార్టీకి ఇద్దరికీ ఇస్తున్నారు కదా.

ప్రతి పార్టీ నుండి ఒక్కరే మాట్లాడాలని స్పీకర్ గారు నిర్ణయం చేశారు. మాదాంట్లో నుండి కూడా మా సభ్యులు ఎవ్వరం మాట్లాడటం లేదు. దయచేసి వారిని కన్‌క్లూడ్ చేయమని కోరుతున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్ :- ముందు, సభ్యులందరూ మీ, మీ సీట్లల్లో కూర్చోండి.

(బీఆర్ఎస్ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మీకు చాలాసార్లు చెప్పాను. నేను మీకు చెప్పాను, మీ సమయాన్ని వృథా చేయకుండా సబ్జెక్ట్ మాట్లాడమని చెప్పాను. అట్లా కూడా మంత్రులు మాట్లాడిన సమయాన్ని తీసివేసినా కూడా మీకు గంట పదిహేను నిమిషాలు అవకాశం ఇచ్చాను. అయినా కూడా సమయం ఇస్తున్నాను. దయచేసి కూర్చోని ఐదు నిమిషాల్లో కన్‌క్లూడ్ చేయండి. ఎందుకంటే అన్ని రాజకీయాల పక్షాన అందరు సభ్యులు మాట్లాడావలసి ఉంది. చాలా సబ్జెక్ట్ ఉంది కాబట్టి, దయచేసి ఐదు నిమిషాల్లో కన్‌క్లూడ్ చేయండి.

8.10 రా. **శ్రీ టి. హరీష్ రావు :-** స్పీకర్ సార్, అక్కడ కమిషన్ ముందు మాకు న్యాయం చేయలేదు. ఇక్కడ మీరు కూడా చేయకపోతే ఎట్ల సార్? ఒక్కటే రిక్వెస్ట్ స్పీకర్ సార్. ఇదిగో, 650 పేజీల రిపోర్ట్ ఇచ్చారు. 650 పేజీల రిపోర్ట్ మీద గంటసేపు అంటే ఎట్ల పూర్తయితది సార్? ఇంకోటి సార్, స్పీకర్ సార్, 28 సార్లు నాకు ఇంటరప్షన్ అయింది సార్, 28 సార్లు. ఉత్తమ్ గారు 8సార్లు, వెంకట్‌రెడ్డి గారు 2సార్లు, శ్రీధర్‌బాబుగారు 5 సార్లు, పొంగులేటి గారు 6 సార్లు, ముఖ్యమంత్రి గారు 5 సార్లు, జూపల్లిగారు 2సార్లు....

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్ రావు గారూ, అన్నీ తీసేయగానే మీరు గంట పదిహేను నిమిషాలు మాట్లాడినారు. దాన్ని మరలా మీరు ఎందుకు తీస్తారు? మీరు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- మై సబ్మిషన్ విత్ యు సర్, ఒక్క హాఫ్ యాన్ అవరివ్వండి ఇక్కడ, ఒక హాఫ్ యాన్ అవర్ బయట చెప్పుకుంటాను... ఒక్క హాఫ్ యాన్ అవర్ సర్...

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:-మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, ఈరోజు పోలవరం గురించి చెప్తూ వచ్చాను. ఎందుకు? పోలవరం పేరు తేవాల్సిన అవసరం లేదు. ఎందుకు తేవాల్సి వచ్చిందంటే, ఎవరైతే పోలవరం ప్రాజెక్టు కట్టినో, ఆయన నాయకత్వంలోనే ఐదుసార్లు అది కూలిపోయింది. ఆయనను తెచ్చి మేడిగడ్డ బ్యారేజ్‌కు ఎన్.డి.ఎస్.ఏ. ఛైర్మన్‌గా రిపోర్టిస్తే, ఆ రిపోర్టుకున్న శాంక్టిటీ ఏంది? అని నేనడుగుతున్నా. ఆ రిపోర్టుకు ఏమి శాంక్టిటీ ఉంటది అని అడుగుతా ఉన్నా అధ్యక్షా. ఇకపోతే అధ్యక్షా, మరి అదే పోలవరం విషయంలో పోలేదు. మరి మన రాష్ట్రంలో కూడా అధ్యక్షా, ఎస్.ఎల్.బి.సి. కుప్పకూలింది, ఆడకెందుకు ఎన్.డి.ఎస్.ఏ. రాదు? సుంకిశాల కూలింది, ఎందుకు రాదు? మన వట్టెం పంప్‌హౌస్ మునిగిపోయింది, ఎందుకు రాదు? పెద్దవాగు ప్రాజెక్టు కొట్టుకుపోయింది, ఆడికి ఎన్.డి.ఎస్.ఏ. ఎందుకు రాదు? దానిమీద ఎందుకు కమిషన్లు వేయరు? ఒక్క మేడిగడ్డ మీద మాత్రమే ఎందుకింత కక్ష అని చెప్పి, ఈ రాజకీయమైన కక్ష అని నేనడుగుతున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, ఈరోజు ఒక విషయాన్ని మీరు చెప్పాలి. ఇవాళ ఉత్తమన్న కూడా అసెంబ్లీలో మాట్లాడుతూ ఒక ఆన్సర్ ఇచ్చారు అధ్యక్షా. (ఒక కాగితపు ప్రతిని సభకు చూపిస్తూ) ఇది ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు అసెంబ్లీలో ఇచ్చిన ఆన్సర్. (ఆ సందర్భంలో బీఆర్ఎస్ శాసనసభ్యులు శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి

గారు "కౌన్సిల్" అంటూ తెలిపారు) ...కౌన్సిల్‌లో ఇచ్చిన ఆన్సర్. కోదండరామ్ గారు అడిగారు, ఏమని? *"Whether it is a fact that experts opinion that Sundilla and Annaram barrages may also collapse as Medigadda Barrage.* ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి ఆన్సర్... నో సార్. అంటే... అన్నారం, సుందిళ్ళ పర్ఫెక్ట్‌గా ఉన్నాయి అని స్పష్టంగా చెప్పారు. That answer was given in the Council . నాది కాదు. ఇకపోతే అధ్యక్షా, ఎన్.డి.ఎస్.ఏ. ఏమి చెప్పింది? ఎన్.డి.ఎస్.ఏ. పేజ్ నెంబర్ 22లో ఏమి చెప్పిందంటే *"After obtaining the results from various investigations and an opinion of Expert Committee, the restoration of Block 7 of Medigadda will be taken up and the Barrage will be under operation."* స్పష్టంగా చెప్పింది ఎన్.డి.ఎస్.ఏ., సెవెన్త్ బ్లాక్‌ను మీరు నిర్మించి దానిని ఆపరేషన్‌లోకి తెచ్చుకోండి అని చెప్పింది.

అధ్యక్షా, లక్ష కోట్లు లక్ష కోట్లు అంటారధ్యక్షా. ఇయాల వాస్తవానికి కాళేశ్వరం అంటే ఏంది? అధ్యక్షా. 3 బ్యారేజీలు, 225 గేట్లు, 228 పియర్లు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కిలోమీటర్ల టన్నెలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల నీటి వినియోగం. వీటన్నింటిలో..., వీటన్నింటిలో అధ్యక్షా, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ పర్ఫెక్ట్ ఉంది. 203 కిలోమీటర్ల టన్నెలు పర్ఫెక్ట్ ఉంది. 21 పంప్‌హౌస్‌లు పర్ఫెక్ట్ ఉన్నాయి. 19 సబ్‌స్టేషన్లు పర్ఫెక్ట్ ఉన్నాయి. 15 రిజర్వాయర్లు పర్ఫెక్ట్ ఉన్నాయి. మూడు బ్యారేజీలలో అన్నారం, సుందిళ్ళ పర్ఫెక్ట్ ఉన్నాయి. మేడిగడ్డ బ్యారేజీలో 85 పియర్స్‌లో మూడో నాలుగో పిల్లర్లు కుంగినయి. మేడిగడ్డ బ్యారేజీకు మనం పెట్టిన ఖర్చెంత? నాలుగు....(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- మినిస్టర్ గారూ,

శ్రీ ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి:- (గౌరవ నీటిపారుదల శాఖామాత్యులు):– అధ్యక్షా, హరీష్‌రావుగారు చెప్పినదానికి... నీళ్ళు లేకుండా ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంటదా? మీరు ఎన్ని టన్నెల్స్ కట్టుకొని, ఎన్ని పైప్‌లైన్స్ వేసుకొని, ఎన్ని సబ్‌స్టేషన్స్ వేసుకున్నా... నీళ్ళు లేకుండా అయితే ఇరిగేషన్ ప్రాజెక్టు ఉండదు. వాళ్ళే అప్పుడు చాలాసార్లు అన్నారు, మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయ అని. మీ గుండెకాయ పగిలిపోయింది.

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యంతరం)

తరువాత, తతిమావన్నీ పనిచేస్తున్నాయంటే... ఒకటే, ఇప్పుడు మేము కూడా ఎల్లంపల్లి నుండి ప్రాజెక్టు మిడ్‌మానేరు... పైన ప్రాజెక్టు.... ఇది ఇదివరకున్న మిడ్‌మానేరే ఇదివరకున్న ఎల్లంపల్లే... అన్నీ పనిచేస్తున్నాయి. మీరు కట్టిన... వాటర్ సోర్స్ కోసం కట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్‌ల విషయంలో మీరు ఎక్కడ్నో ఒక లైను తీసుకొచ్చి మధ్యలో చదివినట్టుంది గానీ, చాలా స్పష్టంగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ... మీరేమనుకున్నా సరే, మీకు ఇష్టం లేకుంటే సుప్రీమ్ కోర్టు జడ్జ్ మంచోడు కాదు, ఎన్.డి.ఎస్.ఏ. మంచిది కాదు, ఇంకోళ్ళు మంచోళ్ళు కారంటే అది అట్ల కుదరదు. భారతదేశంలో కొన్ని సంస్థలున్నాయి. కొన్ని కాన్‌స్టిట్యూషనల్ బాడీస్ ఉన్నాయి. These are Statutory Bodies formed by the Acts of Parliament. అది మీకు వ్యతిరేకంగా ఇస్తే, వాళ్ళ మీద వ్యక్తిగత అభాండాలు వేసి, అసలు వాళ్ళ క్రెడిబిలిటీ తగ్గించే ప్రయత్నం చాలా తప్పుడు విషయం.

మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో చాలా స్పష్టంగా మీరు ఏదైతే ఫౌండేషన్‌కు వాడిన secant pile technology... ఇది సస్పెక్ట్ ఉన్నది. ఇది అనుమానం ఉన్నది. ఇది మీరు చేయకుండా ఉండాల్సింది. అదేవిధంగా మీరు ముందు డీపీఆర్‌లో ఒక ఫౌండేషన్ టెక్నాలజీ వాడతామనిచెప్పి, వేరే ఫౌండేషన్ టెక్నాలజీ వాడిన్రు. ఇది సరిగ్గా నిర్మాణం చేయలేదు. ఇది ఇక్కడైతే కూరుకుపోయింది. కుంగిపోయింది.

తతిమా అన్ని బ్లాకులు కూడా they are suspect. You have to go through the foundation of the whole thing.

అదేవిధంగా అన్నారం, సుందిళ్ళ విషయంలో కూడా ఇదే టెక్నాలజీ వాడిన్రు కాబట్టి, మీరు డీటెయిల్డ్ టెస్టింగ్ చేయందే..., ఇది ఉపయోగించలేరు. ప్రస్తుతానికి నీటి నిల్వ చేయకూడదు అని చాలా స్పష్టంగా ఇచ్చిన్రు. How is it called as an irrigation project when it cannot store water? ఇది హరీష్‌రావు గారు సభని, యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మళ్ళీ నేను రిపీట్ చేస్తున్నాను. ప్రాజెక్టుని డిజైన్ చేసింది మీరే. కన్‌స్ట్రక్ట్ చేసింది మీరే, కూలిపోయిందీ మీ టైమ్ లోనే. మరి అంతా మీ టైమ్ లోనే జరిగి ఇంకెవరిదో పొరపాటంటే ఎట్లా? కూలిపోయింది మీ టైమ్‌లోనేనా? కాదా?

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యంతరం)

ఇంకోటి మేము స్పెసిఫిక్‌గా ఎన్.డి.ఎస్.ఏ.ని అడిగినాం. ఆ బ్యారేజెస్‌లో మేము పార్షియల్ వాటర్ స్టోరేజ్ చేసి ఉపయోగించవచ్చా అని... నేనే అడిగాను. I called for a meeting and asked them. వాళ్ళేమన్నారంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో అది వాటర్ స్టోర్ చేస్తే కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. కొట్టుకుపోతే కిందున్న ఊర్లు, భద్రాచలం టౌన్, సమ్మక్క సారక్క బ్యారేజ్‌లు కొట్టుకుపోతాయి. *"We do not advise water storage in any of these 3 Barrages because basic technology is wrong".* అరే, మీరు అది యాక్సెప్ట్ చేసి, మీ వల్ల పొరపాటు జరిగింది అని యాక్సెప్ట్ చేసే బదులు తతివావాళ్ళందరూ తప్పుచేసినట్టు మీరు మాట్లాడితే అది కరెక్టు కాదు హరీష్‌రావు గారూ. అదేవిధంగా ఎల్లంపల్లి మీరు కట్టలేదు కదా? మిడ్‌మానేరు మీరు కట్టలేదు కదా! మరి అవన్నింటికీ మీరు క్రెడిట్ తీసుకుంటే ఎట్లా?

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, కంక్లూడ్ చేయండి. డిప్యూటీ సీఎం గారి స్పీచ్ ఉంది, ఇంకా చాలామంది సభ్యులున్నారు.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, ఇప్పుడు... అదెక్కడ్నుంచో వచ్చిందన్నారు. (కొన్ని పత్రాలను సభకు చూపిస్తూ) This is from NDSA Report: మీకు పంపిస్తా, మీ దగ్గర కాపీ లేకపోతే. నేను అందులోకెల్లే చెప్పున్నా, వేరే దానిలోకెల్లి చెప్తలేను. ఎన్.డి.ఎస్.ఏ. రిపోర్టులోనే చాలా స్పష్టంగా *" After obtaining the results from various investigations and on opinion of the Experts Committee, the restoration of the Block – 7 of Medigadda Barrage will be taken up and the Barrage will be under operation"* - Page No. 22 of NDSA Report.

సో, అధ్యక్షా, కాళేశ్వరం ప్రాజెక్టులో వంద కాంపొనెంట్లలో ఒకటి మేడిగడ్డ. ఆ మేడిగడ్డలో 85 పియర్స్, 7 బ్లాకులున్నాయి. ఏడో బ్లాకును పునర్నిర్మించడం ద్వారా ఈ ప్రాజెక్టును operationalize చేయొచ్చని ఎన్.డి.ఎస్.ఏ. చెప్పింది.

8.20 రా. మొత్తం మేడిగడ్డ బ్యారేజ్‌కి అయిన ఖర్చెంత? ఒక నాలుగు వేల కోట్ల రూపాయలు. దాంట్లో 20 శాతం జి.ఎస్.టి., సీనరేజ్ ఛార్జెస్, ఐ.టి. ఇవి పోతే వెయ్యి కోట్ల రూపాయలు దానికే పోతది. గేట్లకు ఒక 700, 800, వెయ్యి కోట్లు పోతది. ల్యాండ్ అక్విజిషన్‌కు రెండు, మూడు వందల కోట్లు పోతది. ఇంకో నాలుగైదు వందల కోట్లతోని నదికి ప్రొటెక్షన్ వాల్స్ కట్టాం. మొత్తంగా కాంక్రీట్‌కు, బ్యారేజ్‌కు అయితే రూ.1500 కోట్లో, రూ.2 వేల కోట్లో కావచ్చు. దానిలో ఏడు బ్లాకులు. ఇంకొక బ్లాకు తీసి కట్టాలంటే మహా అంటే మూడు, నాలుగు వందలో, ఐదు వందల కోట్లో ఖర్చవుతది. మూడు నాలుగు వందల కోట్లతోని రిపేర్ చేసి ప్రజలకి నీళ్ళిచ్చే అవకాశముంటే, ఇంత రాజకీయం ఎందుకు? ఇంత రాద్ధాంతం ఎందుకు? రెండవ పాయింట్, అసలు కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యూటీ ఏమిటంటే, we have three sources అన్నా ప్లీజ్ పూర్తి చేయనియండి.. ప్లీజ్..

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- గౌరవ మాజీ ఇరిగేషన్ శాఖా మంత్రి హరీష్ రావుగారు NDSA కు సంబంధించిన రిపోర్ట్ గురించి మాట్లాడినప్పుడు మా ఇరిగేషన్ శాఖా

మంత్రివర్యులు కొంత వివరించారు. ప్రధానంగా మేడిగడ్డకి సంబంధించిన ఏడవ బ్లాక్ ఒక్కటే కూలిపోయింది. ఆ ఏడవ బ్లాక్ re-construction చేసి, దానిని మనం దానితోబాటు మిగిలిన అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు, మేడిగడ్డ ప్రాజెక్టుకు కూడా వాటర్ నింపవచ్చనేది గౌరవ మాజీ ఇరిగేషన్ శాఖా మంత్రివర్యులు చెబుతున్నారు.

(అంతరాయం)

సరే వారంటున్నారు. ఇక్కడ ప్రధానంగా మీరు గమనించాల్సింది అసలీ ప్రాజెక్టు ఏడవ బ్లాక్‌లో ఏదైతే డ్యామేజ్ జరిగిందో, ఏడవ బ్లాక్‌లో సపరేట్ టెక్నాలజీ ఏమీ వాడలేదు. ఒక మేడిగడ్డలోనే ఆ టెక్నాలజీ వాడలేదు. ఆ మూడు బ్యారేజిలకు సంబంధించిన దాంట్లో ఒకటే టెక్నాలజీ వాడడం జరిగింది. ప్రధానంగా ఈ డ్యాంలో, ఈ డ్యాంలకు గానీ, మిగతా డ్యాంలకు గానీ ప్రమాదపు అంచనా ఉండటానికి కారణం ఒక్కటే.. ఏదైతే ఆనాడు WAPCOSలో వాళ్ళు డీపీఆర్ తీసుకువచ్చి ఆ డీపీఆర్‌ని టెండర్ కాల్ ఫర్ చేసినప్పుడు, ఆ టెండర్ కండిషన్‌లో upstream, downstream లో ఏదైతే cut off walls, diaphragm walls concrete తో ఏవైతే వాల్స్ కట్టాలని ఉందో, ఆ diaphragm wallని concrete తో కట్టని కారణంగా ఏదైతే highest code లో కానీ ఎక్కడా లేని ఒక secant pile.. ఈ secant pile ని మేము ఏర్పాటు చేస్తాం. ఈ secant pile ని ఏర్పాటు చేస్తే నాకు వెంబటే పూర్తవుతదనేది ఆనాటి ఇరిగేషన్ శాఖా మంత్రివర్యులు కేవలం మామగారు చెప్పారు, అల్లుడు గారు implementation చేశారు. చాలా స్పష్టంగా ఆ మూడు ఏజెన్సీలేవైతే ఉన్నాయో L&T, Afcons, Navayuga గానీ, ఈ మూడు ఏజెన్సీలకు సంబంధించిన దాంట్లో మీరు ఒరిజినల్ షెడ్యూల్‌లో ఉన్న దాన్ని, original scope of work లో ఉన్న diaphragm wall, concrete wallని మీరెందుకు తీసేసి secant pile wallగా change చేశారు.

(అంతరాయం)

దానికి హరీష్ రావుగారు మీటింగ్ పెట్టినప్పుడు హరీష్ రావుగారి ఆదేశాలనుసారం.. అదే హరీష్ రావుగారు ఆనాటి ఇరిగేషన్ శాఖా మంత్రివర్యులు హరీష్ రావుగారి ఆదేశానుసారం.. మేమిది కనవర్ట్ చేస్తున్నామని ఆనాటి ...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కౌషిక్ రెడ్డిగారు...

శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (గౌరవ రెవెన్యూ శాఖామాత్యులు):- హరీష్ రావుగారు దాన్ని secant pile గా change చేయమని చెబితే, change చేయండని Afcons Company వాళ్ళు Chief Engineerకి ఆనాడు లెటర్ పెట్టింది. దాని బేస్ చేసుకొని ఏదైతే diaphragm wall ఉందో, ఏదైతే concrete diaphragm wall ఉందో, ఆ concrete diaphragm wall కట్టని కారణంగానే ఏదైతే ర్యాఫ్ట్ 5, 5 1/2 మీటర్లు కట్టి రెండు వైపుల diaphragm wall కాంక్రీట్‌తో కట్టి ఉండి ఉంటే ఈనాడు ఈ కాళేశ్వరం కానీ, మూడు డ్యాంలకి ఈ ప్రమాదం ఉండి ఉండేది కాదు..దీనిని ఎవరి సొత్తు అనుకుని, ఎవరి సొత్తు అనుకుని.. దీనిని ఇలా కట్టడానికి ఎవరు ఆదేశాలిచ్చారన్నది కూడా ఒకసారి మీరు ఆలోచించాల్సిన అవసరముంటది.

(అంతరాయం)

రెండవది ఆ diaphragm wallకు సంబంధించి.. secant pile కు సంబంధించిన దాంట్లో ప్రధానంగా ఆనాటి మంత్రివర్యులు తప్పకుండా వీరే బాధ్యులు.. ఆ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌లో ఇవ్వడం జరిగింది. ఈ secant pile అనేది ఈ పెద్ద రివర్స్ ఏవైతే ఉన్నాయో, ఈ బ్యారేజిలు ఏవైతే ఉన్నాయో, ఈ బ్యారేజిల్లో ఈ రాష్ట్రంలోనే కాదు ఈ దేశంలో ఇంత పెద్దయెత్తున ఈ secant piles తో కట్టిన డ్యాంలు కానీ, బ్యారేజీలు కూడా లేవు. ఏ టెక్నాలజీ లేదో ఆనాడు ఆ మీటింగ్ పెట్టినప్పుడు ఆ శాఖ మంత్రివర్యులుగా ఉన్న హరీష్ రావుగారు, ఆనాడు సీడిఓగా ఉన్న వాళ్ళని, ఇతరత్ర ఇతరత్ర ఏమి జరిగిందో, వారు ప్రత్యక్షంగా ఘోష్ కమిషన్ ముందు చెప్పటం జరిగింది. ఆనాడు అధికారులు కానీ, ఆనాడు

కాంట్రాక్టర్లు కానీ, ఎవరిదీ ఏమీ ఉండదు, మామగారు చెప్పారు అల్లుడుగారు implement చేస్తారు.

(అంతరాయం)

ఈ రెండిటిని తప్ప ఆ డ్యాం మిగులుద్దా, అసలు మనకు టెక్నికల్‌గా ఏముంది? అధికార్లు, ఇంజనీర్లు టెక్నికల్‌గా చెప్పేదాన్ని మనం ఎందుకు ఆచరించట్లేదనేది మిస్ అయింది. మీరు చూశారు..ఈ మేడిగడ్డ బ్యారేజీ దగ్గర కూడా ఏదైతే 7వ బ్లాక్ కూలిందన్న దగ్గర కేసీఆర్‌గారి ఫామ్ హౌజ్‌లో ఒక పెద్ద బావి ఉంటది, రెండు ఎకరాల్లో.. అంత పెద్ద పిట్, అంత పెద్దపిట్ ఎక్కడా పడదు.. అంత పెద్దగా మొత్తం ర్యాఫ్ట్ కిందున్న sand అంతా వాషౌట్ అయి, downstreamలో వేలాది ఇసుక లారీలు, upstreamది అంతా downstreamకి వచ్చింది. దాని కారణంగానే ఒక్క మేడిగడ్డలోని ఏడవ బ్లాక్ కాదు, ఈ మూడు బారేజీలకు సంబంధించిన మొత్తం ఏ టెక్నాలజీతోనైతే వాళ్ళు కట్టారో, ఆ టెక్నాలజీ మీదనే NDSA ప్రశ్నించడం జరిగింది. దాన్ని మా ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు పదే పదే చెప్పినా, దాన్ని పట్టించుకోకుండా మేము కట్టింది కరెక్ట్, ఈ మూడు బ్యారేజీలే కాదు మిగతావన్నీ ఉన్నవి కదా, దీనికి దానికి సభను తప్పుదారి పట్టించే కార్యక్రమాన్ని గౌరవ ఆనాటి మంత్రివర్యులు చేయటం అనేది దురదృష్టకరం, బాధాకరం. ఇప్పటికైనా ఘోష్‌కమిషన్ ఇచ్చింది కానీ NDSA రిపోర్ట్‌కానీ, విజిలెన్స్ ఈ మూడు కూడా సిమిలర్‌గా ఉన్నాయి. దీనికి కారణం ఒక్కటే, నిజంగా ఆనాడు తప్పు జరిగింది కాబట్టి, ఏదైతే ఆ diaphragm wall కాంక్రీట్‌తో కట్టి ఉండి ఉంటే, ఈనాడు ఆ ప్రాజెక్టులకి ఆ ప్రమాదం వచ్చేది కాదు, ఆ diaphragm wall కట్టింది మార్చిన దాంట్లో వారి మామగారిది, వారి అల్లుడుగారే బాధ్యులని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకి, ఈ సభకి నేను తెలియజేయదలచుకున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- గౌరవ మంత్రివర్యులు పొలిటికల్ కామెంట్స్, అల్లుడు, మామ వాళ్ళ నోటికి వచ్చినవి మాట్లాడవచ్చు. మేము ఒక్క మాట మాట్లాడితే మా మైక్ కట్ చేస్తారు, మా గొంతు కట్ చేసారు, మావి రికార్డుల నుంచి తొలగిస్తారు. వారేమన్నా కాళేశ్వరం గురించి మాట్లాడిండా, అన్ని unparliamentary అసందర్భమైన మాటలు మాట్లాడిండ్రు. మీ విజ్ఞతకే వదిలేస్తా. మీరు ఆలోచించి తొలగిస్తే, మీ విజ్ఞత సభ గౌరవం. లేదంటే కూడా we will leave it to the wisdom of the people and you Sir. ఆయనకిప్పుడు సమాధానం చెప్పాలంటే మరో 20 నిముషాలు పడుతుంది. మీరేమో నాకు మైక్ ఇవ్వరు. నేనేమి చేయాలి?

ఈరోజు డ్యాం ఫెయిల్యూర్స్ మాట్లాడుతున్నారు. వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్టులో వంద కాంపొనెంట్లలో మేడిగడ్డ ఒకటి. ఆ మేడిగడ్డలో 85 పిల్లర్లలో మూడు పిల్లర్లు పోయినయి, మిగతావన్నీ intact ఉన్నాయి. ఉత్తమన్న గమనించాల్సిందేందంటే, నేను అసెంబ్లీలో చెప్పిన విషయమే చెబుతున్నా Kaleshwaram is a beautiful project ఎట్లా అంటే మంచి కాలమై మంచి వర్షాలొస్తే SRSP నుంచి మిడ్ మానేర్‌కు నీళ్ళొస్తాయి. We will operate Kaleshwaram motors only from Mid Manair average rainfall వస్తే we will operate pumps from Yellampalli, distress condition ఉండి, కాలం కానప్పుడు వర్షాలు పడనప్పుడు, ఎక్కడా నీళ్ళు లేనప్పుడు కూడా తప్పకుండా నీళ్ళుండేది మేడిగడ్డ, then only we will operate pumps from Medigadda. ఇవాళ మంత్రిగారు మాట్లాడుతూ మేడిగడ్డ వాడకుండా కాళేశ్వరం ద్వారా నీళ్ళిచ్చినమూ అంటాడు. ఎట్లిచ్చిండు అవి గాలిలో వచ్చాయా? ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేర్‌కు వచ్చినాయంటే అవి కాళేశ్వరం మోటార్లే కదా? మిడ్ మానేర్ నుంచి ఈరోజు గలగల నీరు అన్నపూర్ణ రిజర్వాయర్‌లో పారుతున్నాయంటే అవి కాళేశ్వరం ప్రాజెక్టుతోనే కదా? అక్కడి నుంచి ఇవాళ రంగనాయక్‌సాగర్‌లో నీళ్ళు పడుతున్నాయంటే కాళేశ్వరంతోనే కదా? రంగనాయక్‌సాగర్ నుంచి మల్లన్న సాగర్, మల్లన్న సాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్ ఇవన్నీ నింపుతున్నామంటే అవి కాళేశ్వరం మోటర్లు, కాళేశ్వరంలో కట్టిన రిజర్వాయర్లు. వాస్తవానికి ఇవాళ ప్రభుత్వం కాళేశ్వరం కూలింది, లక్ష కోట్లు పోయిందని ఒక

వైపు చెబుతారు. ఇంకొక వైపు హైదరాబాదుకు కాళేశ్వరం నీళ్ళు తెస్తామని రూ.7000 కోట్లతో టెండర్లు పిలిచారు, ఇవాళ అగ్రిమెంట్లు చేశారు.

8.30 రా. కాళేశ్వరం కూలింది, లక్ష కోట్లు పాయ్యాయి అని ఒకవైపు చెప్తారు. ఇంకొకవైపు హైద్రాబాదుకు కాళేశ్వరం నీళ్ళు తెస్తామని 7000 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచారు, అగ్రిమెంట్లు చేశారు. మరి కాళేశ్వరం కూలిపోతే 7000 కోట్లు హైద్రాబాదుకు మంచినీళ్ళు, మూసీలో గోదావరి నీళ్ళు పోసేది ఏడికెల్లి వస్తున్నాయి? అవి కాళేశ్వరం నీళ్లు కావా? రెండవది .. ముఖ్యమంత్రిగారు ఈ మధ్య గందమల్ల వెళ్ళి గందమల్ల రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేశారు. గందమల్లకు నీళ్లు ఎక్కడ నుంచి పోతాయి? అవి కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్నసాగర్ నుంచే పోతాయి కదా!

అధ్యక్షా, నేననేది ఒకవేళ మీరు ఒప్పుకుంటే అందరం కలిసి జర్నలిస్టులు, ప్రజాసంఘాలు, మీరు, మేము అందరం కలిసి వెళ్ళి రంగనాయక్‌సాగర్‌లో నీళ్ళు పడుతున్నాయా? లేదా? కాళేశ్వరంలో నీళ్ళు పడుతున్నాయా? లేదా, మల్లన్న సాగర్‌లో నీళ్ళు వస్తున్నాయా? లేదా? అందరం పోయి చూద్దాం పదండి. ఈరోజు అనవసరంగా రాద్ధాంతం చేయొద్దు. కాలం మంచిగయింది, వర్షాలు బాగా పడ్డాయి కనుక మనం ఎస్.ఆర్.ఎస్.పి, ఎల్లంపల్లి నుంచి మోటర్లు ఆన్ చేశాము, నీళ్ళని వాడుకున్నాము. ఉత్తమ్‌గారు సభను ప్రక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఏమని? మేడిగడ్డ నుంచి గిన్నే నీళ్ళు తెచ్చినాము అన్నారు. In good year, we don't use Medigadda, we will operate pumps from Mid Manair. అక్కడ నుంచి లెక్క పెట్టండి ఎన్ని నీళ్ళు ఇచ్చామో. In a average year will operate pumps from only Yellampalli, we don't operate always Medigadda మీరు ఓన్లీ మేడిగడ్డ లెక్క చెప్పి తక్కువ నీళ్ళు వాడారని సభను త్రప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఇంకొకటి అధ్యక్షా, అసలు కాళేశ్వరంలో కూలింది మూడు పియర్స్ మాత్రమే. దాన్ని రిపేరు చేస్తే అయిపోయే పని. మరి నేనడుగుతున్నాను గతంలో ఎన్ని ప్రాజెక్టులు మన రాష్ట్రంలో కూలాయి. మన రాష్ట్రంలో కానీ.. ఇంకొక మాట ఉత్తమ్ గారు మాట్లాడుతూ, మిడ్‌మానేరు మీరే కట్టారు, ఎల్లంపల్లి మీరే కట్టారు అన్నారు. అయ్యా తెలంగాణ వచ్చిన తరువాత ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద రూ.2052 కోట్లు ఖర్చు పెట్టింది బీఆర్ఎస్. మిడ్‌మానేరు మీద రూ.1586 కోట్లు ఖర్చు పెట్టి దాన్ని పూర్తి చేసి నీళ్ళు నింపింది బీఆర్ఎస్. ఈ విషయాన్ని కూడా గౌరవనీయులు ఉత్తమ్‌గారు గమనించాలి.

ఇక బ్యారేజీల విషయంలో ప్రపంచంలో ఎక్కడా జరగలేదు. ఇక్కడనే జరిగింది. వాస్తవానికి అది కూలలేదు, క్రుంగింది. కానీ మొత్తం కాళేశ్వరం కూలిందని మీరు ప్రచారం చేశారు. అధ్యక్షా, మీరు కట్టిన శ్రీపాద..

(బెల్)

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారు.. హరీష్‌రావు గారు. మీరు గంటా 25 నిమిషాలు మాట్లాడారు.

శ్రీ టి. హరీష్ రావు:- సార్, మధ్యలో మంత్రులు చాలా డిస్టర్బ్ చేశారు.

మిస్టర్ స్పీకర్:- మాట్లాడండి. ఐదు నిమిషాలలో ముగించండి.

శ్రీ టి. హరీష్ రావు:- ఏమైతది సార్ అంటే 30 సార్లు వాళ్ళు లేచినపుడు దానికి సమాధానం ఇవ్వకపోతే నేను తప్పులో పడతా. ఆన్సర్ చేస్తే నా సబ్జెక్టు చెప్పుకోలేక పోతున్నాను. వీళ్ళు కేబినెట్‌లో అనుకున్నట్లున్నారు. మాటిమాటికి లేవాలి హరీష్ రావును మాట్లాడనీయొద్దు అనుకున్నట్లున్నారు. లేస్తున్నారు, అడ్డంతగులుతున్నారు, లేస్తున్నారు అడ్డం తగులుతున్నారు. నా సబ్జెక్టు పోతుంది. అధ్యక్షా, శ్రీపాద ఎల్లంపల్లి వీళ్ళు 2005లో మొదలుపెడితే 2009లో right side homogeneous earthbund was washed away అదేవిధంగా పాలెంవాగు, జలయజ్ఞంలో చేపట్టిన పాలెంవాగు ఇది వరంగల్ జిల్లాలో ఉంటుంది.

2008లో పాలెం వాగు కొట్టుకునిపోయింది. 2009లో కూడా పాలెంవాగు కొట్టుకునిపోయింది. కడెం ప్రాజెక్టు, మీరు కట్టిన కడెం ప్రాజెక్టు 1958లో మొదటి సంవత్సరమే కడెం ప్రాజెక్టు కూడా కొట్టుకపొయింది. ఇప్పుడు మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్.ఎల్.బి.సి కుప్పకూలింది, సుంకిశాల కూలిపోయింది, పెద్దవాగు కొట్టుకపోయింది అదేవిధంగా వట్టెం పంప్ హౌస్ మునిగిపోయింది. ఇట్లా చెప్పుకుంటూపోతే చాలా ఉన్నాయి. మహారాష్ట్రలో తివారీ డ్యాం, మధ్యప్రదేశ్‌లో కరెం డ్యాం ఇట్లా చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో 80 డ్యాంలు దెబ్బతిన్నాయి. అయితే నేను చెప్పే పాయింట్ ఏమిటంటే ఎల్లంపల్లి, పాలెంవాగు, కడెంవాగు ఈ కాంగ్రెస్ హయాంలోనే కట్టారు, కాంగ్రెస్ హయాంలోనే కూలిపోయాయి. కానీ మా విజ్ఞత ఏమిటంటే మీ హయాంలో కూలిపోయిన పాలెంవాగును బీఆర్ఎస్ గవర్నమెంటు వచ్చిన తరువాత మేము మీలెక్క కమిషన్లు ఇవ్వలేదు, మీలెక్క ఆగమాగం చెయ్యలేదు. రాష్ట్రము, రైతులు, ప్రజల ప్రయోజనాలతో ఆ పాలెం వాగుని పునరుద్ధరించినాము, 2017లో రాష్ట్ర ప్రజలకు మేము నీళ్ళు అందించినాము.

అధ్యక్షా, గౌరవనీయులు ఉత్తమన్న గారు మాట్లాడుతూ బ్యారేజీలలో ప్రపంచ వ్యాప్తంగా మా అంటే రెండు మూడు టిఎంసిలు నింపుతారు, వీళ్ళు అసలు ఈ బ్యారేజీలలో ఇన్నిన్ని నీళ్ళు ఎట్లా నింపుతారు అని మాట్లాడుతున్నారు. పాపం ఇంజనీర్లు మా ఉత్తమన్నని సరిగా గైడ్ చేయడం లేదు. ఇబ్బంది అయితది. ఉత్తమన్న మంచోడు, ఆయన క్రెడిబిలిటీ దెబ్బతీస్తున్నారు. ఫరక్కా బ్యారేజీ.. ఆయనేమో ప్రపంచం గురించి చెపుతున్నాడు, నేను మన దేశం ముచ్చట్లే చెప్తా. ఫరక్కా బ్యారేజీ, 30 టిఎంసిల సామర్థ్యం. ఉత్తర్ ప్రదేశ్ గంగా బ్యారేజీ 13 టిఎంసిల సామర్థ్యం, ఉత్తరాఖాండ్ తెహ్రీ హరీ బ్యారేజీ 11 టిఎంసిలు, గుజరాత్ కర్కాపూర్ బ్యారేజీ 8.6 టిఎంసి, బెంగాల్ దుర్గాపూర్ బ్యారేజీ 20 టిఎంసిలు, అస్సాం సంకోష్ బ్యారేజీ 16 టిఎంసిలు... ఇట్లా అనేక బ్యారేజీలు దేశ వ్యాప్తంగా ఉన్నాయి అధ్యక్షా.

(సబ్జెక్టు మాట్లాడమనండి అంటూ పాలక పక్ష సభ్యుల కామెంట్లు)

సబ్జెక్టే మాట్లాడుతున్నాను. ఉత్తమ్ కుమార్ గారు చెప్పిందే మాట్లాడుతున్నాను. ఇకపోతే కాళేశ్వరం ద్వారా ఆయకట్టు రాలేదు, ఆయకట్టు రాలేదు అంటున్నారు. మీ ఇంజనీర్లే మీకు ఇచ్చిన పిపిటిలో కొత్త ఆయకట్టు మరియు స్టేబిలైజేషన్ కలిపి 20 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్ళు అందించింది. అధ్యక్షా ప్రాణహితకు, కాళేశ్వరంకు పదేపదే కంపేర్ చేస్తున్నారు. ప్రాణహితకు కాళేశ్వరంకు చాలా తేడా ఉంది. మీరు నీళ్ళు లేని చోట ప్రాజెక్టు కట్టి, మీరు చెప్పినట్లే ప్రాజెక్టు కట్టి ఉంటే monument అయిపోతుండె అది. పిల్లలు ఎక్స్‌కర్షన్‌కు వెళ్ళ చూసేటందుకు తప్ప ఎందుకూ పనికిరాకపోవు. కానీ మేము నీళ్ళు వచ్చేటట్లు చేశాము.

అధ్యక్షా, ప్రాణహిత – చేవెళ్ళలో జలాశయాల సామర్థ్యం 16 టిఎంసిలు. అదే కాళేశ్వరంలో 141 టిఎంసిల సామర్థ్యం కలిగిన 15 రిజర్వాయర్లు కట్టాము. 141 టిఎంసిల రిజర్వాయర్లు కట్టాలంటే ఖర్చు పెరుగుతదా? పెరగదా. అదేవిధంగా నీటి వినియోగం అక్కడ 160 టిఎంసిలు, ఇక్కడ 240 టిఎంసిలు. అక్కడ ఆయకట్టు 16 లక్షలు, ఇక్కడ 37 లక్షలు. అక్కడ పంపింగ్ సామర్థ్యం 1.8 టిఎంసి, ఇక్కడ పంపింగ్ సామర్థ్యం more than double 3 TMC మీరు ప్రాణహితలో ల్యాండ్ ఎక్విజిషన్‌కు ఎకరం రెండులక్షల రూపాయలు పెడితే, మేము 11 లక్షలకు ఎకరం పెట్టాము. అయితే ఉత్తమ్ గారు ఒక విషయం ఆలోచించాలి. ఏ ప్రాజెక్టు కట్టినా..

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారు, కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- ఏ ప్రాజెక్టు కట్టినా, సార్ దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా మొదటి సంవత్సరం ఆయకట్టు రాదు. మీరు ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు 1963లో నెహ్రూగారు శంకుస్థాపన చేస్తే, 1977లో ఇందిరాగాంధీ గారు ఇనాగురేషన్ చేశారు. మొట్టమొదలు 9 లక్షల ఎకరాలకు నీళ్ళు ఇవ్వాల్సిన ఎస్.ఆర్.ఎస్.పిలో ఇందిరా గాంధీ గారు ఇనాగురేషన్ చేసిన

తరువాత ఇచ్చింది 25 వేల ఎకరాలు మాత్రమే. అంటే 15 ఏళ్ళ తరువాత పూర్తి ఆయకట్టు వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారు. కాళేశ్వరం మీద చర్చ నడుస్తుంది. సబ్జెక్టు డీవియేట్ కాకండి. ప్లీజ్. కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు. మన ఎడమ కాలువకు ఐదున్నర, ఆరులక్షలకు నీరు రావాలి. ఇనాగురేషన్ చేస్తే వచ్చింది 90 వేల ఎకరాలకు మాత్రమే. పూర్తి ఆయకట్టు రావడానికి ఐదుపదేళ్ళు పట్టింది అధ్యక్షా.

(సబ్జెక్టు మాట్లాడ మనండి అని పాలక పక్షం సభ్యులచే స్వల్ప అంతరాయం)

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- మేమేమీ మామా, అల్లుళ్ళు అని మాట్లాడట్లేదు. ప్రాజెక్ట్స్ గురించే మాట్లాడుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారు, కంక్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, మీ హయాంలో ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్–2 కాలువలో తుమ్మలు మొలిచినాయి. బీ.ఆర్.ఎస్ వచ్చినంకనే ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్–2 కాలువలని పూర్తి చేసి కాళేశ్వరం నీళ్లతోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ దాకా నీళ్ళు ఇచ్చింది నిజమా? కాదా? ఆయకట్టు భూములను మీరు.... (మైక్ కట్)

(మైక్ కట్ చేయడంపై బీ.ఆర్.ఎస్ సభ్యులు వెల్ వద్దకు వచ్చి మైకు ఇవ్వాలని అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- డెప్యూటి సి.ఎం గారు..

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, సుదీర్ఘంగా హరీష్ రావు గారు మాట్లాడినటువంటి అంశాలన్నీ కూడా సభలో ఏ అంశం పై అయితే మనం షార్ట్ డిస్కషన్ పెట్టుకున్నామో, అది కాకుండా అన్నీ మాట్లాడారు. ఈరోజు షార్ట్ డిస్కషన్ మనకి report of Hon'ble Justice Pinaki Chandra Ghose, Former Judge Supreme Court of India, Former Chairman Lokpal of India, Commissioner of Enquiry on Construction of Barrages at Medigadda, Annaram and Sindilla of Kaleshwaram Project. అధ్యక్షా, అసలు మనం ఎందుకు ఈరోజు దీనిమీద ఈ రిపోర్టు మీద ఇంతగా మాట్లాడుకోవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది ఈ రాష్ట్రంలో అని ఒకసారి ఆలోచన చేస్తే, ఈదేశంలో నీళ్లకోసం పెద్దఎత్తున పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాలలో తెలంగాణ రాష్ట్రం కూడా పెద్ద ఎత్తున నీళ్ల కోసమే పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నాము.

8.40 రా. (బీఆర్ఎస్ సభ్యులు తమకు మైకు ఇవ్వమని స్పీకర్ పోడియంను చుట్టుముట్టె ప్రయత్నం చేయగా మార్షల్స్ అడ్డుకున్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభకు తీవ్ర అంతరాయం కలిగించారు.)

దయచేసి అధ్యక్షా, వాళ్లు కేవలం సభని ఈ రాష్ట్రప్రజలను తప్పు దోవ పట్టించడం కోసం చేసే ప్రయత్నంలో భాగంగానే ఇటువంటి కార్యక్రమం చేస్తున్నారు. వాళ్లు మాట్లాడాల్సింది అంతా మాట్లాడారు. వాస్తవాలు ఈరోజు సభలో చర్చకు వస్తుంటే అల్లరి చేసి కార్యక్రమం జరగకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- దయచేసి సీట్లల్లో కూర్చోండి ప్లీజ్.

(ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం....., పోలీస్ రాజ్యం , పోలీస్ రాజ్యం అంటూ బీఆర్ఎస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- యావత్తు తెలంగాణ ప్రజానీకం, సమాజం, భారతదేశం కూడా ఈరోజు లక్షకోట్లకు పైబడి కట్టిన కాళేశ్వరం తెలంగాణ రాష్ట్రంలో కూలిపోతే దానిపైన ఈ రాష్ట్ర ప్రభుత్వం వేసినటువంటి కమిషన్ రిపోర్ట్‌కు సంబంధించి ఏం వచ్చింది? ఏం చెప్పింది? ఈ ప్రభుత్వం

ఏం చేయాలనుకుంటుంది? ప్రజల సొమ్ముకు ఏ రకంగా జవాబుదారితనంగా ఉండాలనే ఆలోచన చేస్తుందని తెలంగాణ సమాజం మొత్తం కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం వైపు, ఈ సభ వైపు చూస్తున్నారు. ఈరోజు జరిగేటటువంటి చర్చలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మనం మాట్లాడుకునే ముందు.., వారు అదేదో ఆషామాషీ వ్యవహారం లాగా వారు మాట్లాడడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. అది ఆషామాషీ వ్యవహారం కాదు. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన సొమ్ము. ఈరాష్ట్రం కొట్లాడి నీళ్ల కోసం తెచ్చుకున్న ప్రాజెక్టుల పైన కట్టాల్సిన ప్రాజెక్టులకు సంబంధించిన అంశం అది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టులను ఈ తెలంగాణ ప్రాంత ప్రజల కోసం మొదలు పెట్టిన ఆ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసుకొని ఈరాష్ట్రానికి నీళ్లు అందించి ఉంటే ఈ రాష్ట్రంలో ఇప్పటికే అతి తక్కువ డబ్బుతో అంటే ఉదాహరణకు మనందరికీ తెలిసిన అంశమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత చేవేళ్లకు సంబంధించి ప్రాజెక్టు 2007లో శాంక్షన్ చేయగా 2009లో మొదలు పెడితే దాదాపు 16 లక్షల 40 వేల ఎకరాలకు ఆయకట్టుకు నీళ్లు ఇచ్చేటట్లుగా 10 టిఎంసీల నీళ్లతో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతంలోని ఏడు జిల్లాలకు త్రాగునీరు అందించేటట్లు హైదరాబాద్ జంట నగరాలకు సంబంధించిన 30 టిఎంసీల త్రాగునీరు ఇచ్చేటట్లు, హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలన్నింటికి కూడా 16 టిఎంసీలను industrial purpose కోసం నీళ్లు ఇచ్చేవిధంగా డిజైన్ చేసి ఈ రాష్ట్రంలో అందించిన ప్రాజెక్టు కాస్ట్ కేవలం 38వేల 5వందల కోట్ల రూపాయలు మాత్రమే. కేవలం 38వేల 5వందల కోట్ల రూపాయలు మాత్రమే. ఇది కాకుండా వారు ఇంకోటి కలిపారు. మిషన్ భగీరథ అని దానికి ఒక 52 వేల కోట్ల రూపాయలు అంటే దాదాపు 42 వేల కోట్ల రూపాయలు కూడా ఖర్చు పెట్టకుండా ఉపయోగపడి కేవలం 38 వేల 5 వందల కోట్ల రూపాయలతో పూర్తి కావలసిన ప్రాజెక్టుకు సంబంధించి దాన్ని పెంచీ, పెంచీ రూ. 1 లక్షా 27 వేల కోట్లకు పెంచి ఈ రాష్ట్రం పైన పడి, దాదాపు లక్ష కోట్ల దోపిడీకి గురై అది కడితే కూలిపోతే కూలిపోయిన ప్రాజెక్టు పైన ఈరోజు ఏం చేయాలని సభలో మనందరం చర్చిస్తున్నాము.

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను తప్పనిసరిగా సభకు, సమాజానికి కూడా ఈ దేశానికి కూడా ఈ విషయాలు తెలియాలి.

(ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం....., పోలీస్ రాజ్యం, పోలీస్ రాజ్యం అంటూ బీఆర్ఎస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు.)

ప్రాజెక్టులంటే ఆధునిక దేవాలయాలు. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ దేశంలో 62 సంవత్సరాల క్రింతం భాక్రానంగల్ ప్రాజెక్టు కట్టారు. Pong dam was built on Beas river about 51 years ago. Ranjit Sagar dam on Raavi river was built about 24 years ago. The Tehri dam was built on the Bhagirathi river. హీరాకుడ్ మహానంది ఒడిస్సా రాష్ట్రంలో 68 సంవత్సరాల క్రితం కట్టారు. The Maithon dam was built in Jharkhand about 68 years ago. చివరికి ఈ రాష్ట్రంలోకి వస్తే కృష్ణా నది పైన జూరాల ప్రాజెక్టు కొన్ని దశాబ్దాల క్రితం కట్టారు. శ్రీ శైలం ప్రాజెక్టు కొన్ని దశాబ్దాల క్రితం కట్టారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కొన్ని దశాబ్దాల క్రితం కట్టారు. గోదావరి నది పైన ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు కొన్ని దశాబ్దాల క్రితం కట్టారు. అదే గోదావరి పైన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును కూడా నిర్మించారు. ఇన్ని ప్రాజెక్టుల గురించి నేను ఎందుకు ఉదహరిస్తున్నానంటే ఈ రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ఆనాటి ప్రభుత్వాలు కట్టిన ప్రాజెక్టులు దశాబ్దాల పాటు నీళ్లు అందిస్తూ, విద్యుచ్ఛక్తిని అందిస్తూ, ఈ రాష్ట్రానికి దేశానికి పెద్ద ఎత్తున ఉపయోగపడుతున్న సంగతిని మనం మరిచిపోకూడదు.

అంతేకాదు స్వాతంత్ర్యం రాకముందు ఈ కాళేశ్వరం ప్రాజెక్టు.., ఈ రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వాలు కట్టిన అనేక

మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. నిన్న గాక మొన్న వచ్చినటువంటి వరదల్లో పోచంపాడు, ఇతరత్రా నిజాం సాగర్ ప్రాజెక్టులు తట్టుకొని నిలబడి ఈరోజు నీళ్లు అందించే కార్యక్రమాన్ని చూస్తున్నాము. ఆ రోజుల్లో ఆ ప్రాజెక్టులు కట్టిన సమయంలో ఇటువంటి టెక్నాలజీ ఏం లేదు. అయినప్పటికీ కూడా అవన్నీ తట్టుకొని నిలబడి నీళ్లు అందిస్తుంటే ఇదే కాళేశ్వరం లక్ష కోట్లకు పైబడి రీ–డిజైన్ చేసి 38500 కోట్లతో పూర్తి అయ్యే ప్రాజెక్టును 1 లక్షా 27 వేల కోట్లకు పెంచి ఆధునిక సదుపాయాలతో అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీ ఉన్న ఈ సమయంలో కట్టి పట్టుమని 10 రోజులు కూడా నిలబడకుండా కుంగి కూలిపోతూంటే గుండె పగిలి ఈ రాష్ట్ర ప్రజలంతా ఏం ఆలోచన చేస్తున్నారు, మా సొమ్ము లక్ష కోట్లు ఏ రకంగా దుర్వినియోగం అయ్యాయనే బాధతో ఆవేదన చెందుతుంటే ఈరోజు మనందరం చర్చిస్తున్నాము. హరీష్‌రావుగారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడిన ఆధ్యంతం నేను రాసుకున్నాను.

(బీఆర్ఎస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు.)

ఇవి కాంగ్రెస్ పార్టీ మాట్లాడే మాటలు కాదు. ఈరోజు మనం మాట్లాడేది సభలో మన మంత్రిగారు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు చెప్పినా, లేక శ్రీనివాస్ రెడ్డిగారు చెప్పినా లేక సభానాయకుడు శ్రీ రేవంత్ రెడ్డిగారు చెప్పినా శ్రీధర్ బాబుగారు చెప్పినా మేము మా పార్టీ వాదనను ఇక్కడ వినిపించడం లేదు. ప్రభుత్వం యొక్క వాదనను కూడా వినిపించడం లేదు. ఈరోజు సభలో చెప్పిన ప్రతి అంశం ఈదేశంలో అత్యున్నతమైనటువంటి గౌరవం సంపాదించుకున్న జస్టీస్ ఘోష్‌గారు ఇచ్చిన రిపోర్టునే అందులో ఉన్న అంశాలను మాత్రమే సభలో మాట్లాడారు తప్ప ఎటువంటి రాజకీయ ప్రస్తావనలు గానీ కక్ష సాధింపు దోరణుల గురించి గానీ మాట్లాడలేదు.

(బీఆర్ఎస్ సభ్యులైన హరీష్‌రావుగారు మైకు ఇవ్వమని ప్యానల్ స్పీకర్‌గారిని రిక్వెస్ట్ చేశారు.)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీరు కూర్చుంటే ఇస్తాను. డెప్యూటీ సిఎంగారు మాట్లాడగానే ఇస్తాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- జస్టిస్ ఘోష్ గారు రిపోర్టును ఇస్తే దానిని ప్రజలముందు ఉంచాలా? లేక రిపోర్టును దాచి ఉంచాలా? లేక మేము దాచి ఉంచి దురుద్దేశపూర్వకంగా రాజకీయ పరమైన ఆరోపణలు చేయాలా? అనే ఆలోచన వచ్చినప్పుడు రాజకీయ పరమైన, దురుద్దేశపూర్వకమైన ఆలోచన ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చాలా transparentగా ఘోష్‌గారు ఇచ్చిన అంశాలను సభ ముందు ఉంచి సభలో చర్చించి అంతిమంగా mood of the House సభ ఏం చెబుతుందో విని ఈ రిపోర్ట్ పైన, జరిగిన దోపిడి పైన, జరిగిన నష్టంపైన సభ ఏం చెబితే దానికి అనుగుణంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేద్దామని అత్యంత ప్రజాస్వామ్యయుతంగా ఈ రిపోర్ట్ సభలో పెట్టడం జరిగింది.

సభలో పెట్టిన రిపోర్ట్‌లో ఉన్న అంశాల గురించి హరీష్‌రావుగారు మాట్లాడకుండా అనేక అంశాల గురించి మాట్లాడారు. చివరికి ఏ స్థాయికి వెళ్లారంటే రకరకాల అపవాదులను జస్టీస్ ఘోష్‌గారికి ఆపాదించారు. ఎన్‌డిఎస్‌ఎ రిపోర్టుకు సంబంధించిన అధికారుల పైన కూడా అనేక రకాల అపవాదులను ఆపాదించారు. వారిని అడిగేదేమంటే కాంగ్రెస్ పార్టీ మాట్లాడితే రాజకీయం అన్నారు. ప్రభుత్వం మాట్లాడితే కక్ష సాధింపు దోరణి అన్నారు. NDSA రిపోర్ట్ ఇస్తే ఆ అధికారులు, మీరు కుమ్మక్కు అయ్యారన్నారు. చివరికి జుడిషీయల్ ఎంక్వైరీ రిపోర్ట్ ఇస్తే ఇది ఒక చెత్త రిపోర్ట్ అని మాట్లాడుతున్నారు. అంటే మీరు దేనికి ఒప్పుకుంటారు ఈ దేశంలో అని అడుగుతున్నాను. మీరు అందరూ ఏమన్నా అతీతులా? దేనికి మీరు సమాధానం చెబుతారు? లేక మీరు ఏమన్నా దైవాంశసంభూతుని అనుకుంటున్నారా? ఈ రాష్ట్రంలో దోపిడీకి సంబంధించిన సమాచారం ఈరోజు సభ

ముందు పెడితే దాని గురించి మాట్లాడకుండా ఇవన్ని మాట్లాడిన, చెప్పిన ప్రతి అంశానికి ఏదో ఒకటి ఆపాదించి తప్పుడుగా మీరు ప్రయత్నం చేసే కార్యక్రమం ఇది. ఇది సరైనది కాదని స్పష్టంగా చెప్పదలుచుకున్నాను.

8.50 రా. అధ్యక్షా, హరీష్‌రావు గారు ఒక పది సంవత్సరాలు సభ్యత కలిగిన మంత్రిగా పని చేశారు. వారు ఘోష్ రిపోర్ట్ గురించి మాట్లాడుతూ, ఇది ఒక పొలిటికల్ డ్రామా, సర్కస్ నడుపుతున్నారని అంటున్నారు. ఇదేనా మీరు మాట్లాడాల్సింది? కాళేశ్వరంలో జరిగిన అన్యాయం, దోపిడి క్రుంగిపోయిన దాన్ని ఈ రోజు రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. అది కళ్ళకు కనబడేదే కదా అధ్యక్షా. అదేమి కనికట్టు చేసి, మీ లాగా ఉన్నది లేన్నట్టు, లేనిది ఉన్నట్టు భ్రమలు కల్పించి క్రుంగిపోతుందని రాష్ట్ర ప్రజలందరికీ భ్రమలేమి కల్పించలేదు కదా. మీ సమయంలోనే, మీరే అధికారంలో ఉన్నప్పుడే, మీ టర్మ్‌లోనే అది క్రుంగిపోతుంటే, మేము కాదు..,

(ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం..., మార్వల్స్ రాజ్యం, దోపిడి రాజ్యం అంటూ బీఆర్ఎస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు)

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మీడియా సంస్థలు వాస్తవాన్ని బయటికి తీసుకొచ్చి చూపించారు. వాస్తవాల్ని బయటికి తీసుకొచ్చి చూపిస్తే ఆ తరువాత మిగతా పార్టీలకు సంబంధించిన నాయకులంతా అక్కడికి వెళ్ళి చూసి విని దాన్ని బయటకి తీసుకొచ్చి అంతిమంగా జరుగుతున్న నష్టంపైన ఆలోచన చేశారు.

ఘోష్ రిపోర్ట్‌కు సంబంధించి న్యాయంగా విచారణ జరగలేదని అంటున్నారు. మీకందరికీ తెలియనిది కాదు, ఘోష్ గారు అత్యంత పారదర్శకంగా, చివరికి పేపర్‌లో నోటిఫికేషన్ కూడా ఇచ్చి, ఆ నోటిఫికేషన్‌లో ఎవరైనా దీనికి సంబంధించిన సమాచారం వచ్చి నేరుగా మీరందరూ అందించవచ్చు, అఫిడవిట్‌తో సహా అందించవచ్చని అంటే వారు ఆ నోటిఫికేషన్ ఇచ్చి మీ అందరిని పిలిచారు కాబట్టే కదా, మీకందరికి పిలుపు వచ్చింది కాబట్టే కదా, మీరెళ్ళి వారి ముందు హాజరై, ఆ హాజరై కాగితాలు సమర్పించి ఆ ఎంక్వైరీ రిపోర్టులో పాల్గొన్నది. ఒకవేళ వాళ్ళు పిలవకుండా ఉంటే మీరు వెళ్ళే వాళ్ళే కాదు, మీరు వెళ్ళకపోతే కాగితాలు ఇచ్చే వాళ్ళే కాదు, ఇవన్నీ వార్తలు బయటకు వచ్చేవే కాదు. అంటే వారు పిలిచారు, మీరు వెళ్ళారు, మీకు చెప్పాల్సింది అంతా న్యాయబద్ధంగా వాదించాల్సింది అంతా వారి ముందు వాదించారు, మీరు కావాల్సిన కాగితాలన్నీ చూపించారు. అన్నింటినీ చూసిన తరువాతనే, అందరితో మాట్లాడిన తరువాతనే అంతిమంగా ఈ రిపోర్టుని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ఘోష్ కమిటి వారిచ్చారు. అంటే అడుగడుగునా ప్రతి పదంలో కూడా సత్యదూరమైన మాటలతో సభను పక్క దోవ పట్టిస్తూ, ఈ సమజాన్ని కూడా పక్కదోవ పట్టించడానికి హరీష్‌రావు గారు చేస్తున్న వాటలు సరైనవి కాదని నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

(ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం....., పోలీస్ రాజ్యం , పోలీస్ రాజ్యం అని బీఆర్ఎస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు.)

అలాగే వారు ఇంకొక మాట కూడా అన్నారు. Political motivesతో మాట్లాడుతున్నారన్నారు. Political motivesతో ఏమి మాట్లాడుతున్నారు? Political motivesతో మాట్లాడేవాళ్ళమైతే కుంగిపోగానే, అది కుంగిపోగానే అందరిని తీసుకుపోయి చూపించాము, భౌతికంగా అందరికి కనబడింది, ఈ దేశం కూడా ఆశ్చర్యపోయింది. అప్పుడే ఈ కక్షసాధింపు ధోరణి ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో ఏమి చేయాలో అది చేసేది. కానీ అటువంటి పని ఏమి చేయలేదే. అత్యంత ప్రజాస్వామికంగా జ్యూడీషియల్ కమిషన్ వేశాము. వారిచ్చిన రిపోర్టుని కేబినెట్‌లో చర్చించిన తరువాత, సభలో పెట్టి, సభలో చర్చించిన తరువాత రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలనే అంశాన్ని మీ ముందు పెట్టాము.

(బీఆర్ఎస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు.)

దీన్ని కూడా వద్దని, రిపోర్టు సభలో పెట్టవద్దు, చర్చలు పెట్టవద్దు, దాని మీద ఎటువంటి చర్యలు ఉండవద్దని కోర్టుకు పోయి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశారు. నిజంగా, మీరు తప్పు చేసి ఉండకపోతే, ఘోష్ కమిషన్‌లో మీ ఫైడింగ్స్ అన్నీ ఉన్నాయనే వాస్తవాలు మీరు తెలుసుకొని బయపడే ఈ రోజు కోర్టుకు వెళ్ళి ఆపటం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఎంతకాలం సభని, ప్రజల్ని మభ్య పెట్టాలని ప్రయత్నం చేస్తారు అధ్యక్షా. ఇది కరెక్ట్ కాదని నేను స్పష్టంగా చెబుతున్నాను.

(నహీ చలేగా, నహీ చలేగా, తానా షాపీ నహీ చలేగా ..., అంటూ బీఆర్ఎస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు.)

హరీష్ రావు గారు, చాలా బాగా వాదిస్తున్నామని వారు ఏదో ప్రయత్నం చేయబోతున్నారు. నేను వారికి ఒకటే చెప్పదలచుకున్నాను. ఇక్కడ వాదించడానికి మనం రాలేదు. ఈ రిపోర్టులో ఉన్న అంశాలన్ని వాస్తవమా, కాదా ? ఇచ్చిన రిపోర్టును బేస్ చేసుకొని ఏమి చేయాలి. ఆ కమిషన్ వారు ఇచ్చిన రిపోర్ట్‌ను బేస్ చేసుకొని అంతిమంగా రాష్ట్రప్రభుత్వం ఏమి నిర్ణయం చేస్తే ఈ రాష్ట్ర ప్రజలకు, ఈ రాష్ట్ర ఖజానాని కాపాడటానికి న్యాయం చేసినట్లు అవుతుందని చెప్పి ఈ సభ ముందుంచి సభ ఆలోచనలని తీసుకొని ముందుకు పోవాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది.

అధ్యక్షా, వీరు ఎప్పుడూ కూడా ఒకటే ఆలోచన. వీరి ఆలోచనంతా అన్ని పాత్రలు వారే చేయాలని అనుకుంటారు. అక్కడే ప్రమాదం వచ్చింది. ప్రమాదం అంతా అక్కడే వచ్చింది. ప్రాజెక్టులు కడతా ఉంటే ఇంజనీర్లు, నిపుణులు ప్రాజెక్టులు డిజైన్ చేస్తారు. మరి వీరు ఇంజనీర్లని కానీ, నిపుణులు గానీ ఎవరూ అవసరం లేదు, నేను డిజైన్ చేస్తా, నువ్వు ఎగ్జిక్యూట్ చేయమని హరీష్ రావు గారికి అప్పజెప్పారు. అందుకే ఈ రోజు కాళేశ్వరం కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి ప్రమాదాల వల్లే రాష్ట్రం అంతా ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితి మీ అందరికి తెలుసు. నేను ఇంకొక విషయం కూడా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. కమిషన్ రిపోర్ట్ సభ ముందుంచి మీరిచ్చిన ఆదేశాలని, సభలో ఉన్నటువంటి మూడ్‌ని తీసుకొని అంతిమంగా నిర్ణయాలు జరుగుతాయి తప్ప, ఇలా అల్లరి చేసో, సభని తప్పు దోవ పట్టిస్తునో, లేదా సభలో మాట్లాడే అంశాలు ఎవరికి పోకుండా ఉండాలనే చేసే ఈ యాగీ, అంటే వీరికి సభన్న, ప్రజస్వామ్యమన్న, ప్రజలన్న, ప్రజల సొమ్మన్న ఎంత బాధ్యత ఉంటుందో మీరు చేసే కార్యక్రమం ద్వారానే అర్థమవుతుంది.

(బీఆర్ఎస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు)

నేను ఇంకొక మాట కూడా చెప్పదలచుకున్నాను. వారు శ్రీనివాస రెడ్డి గారు మాట్లాడేటప్పుడు ఒక మాట చెప్పారు. ఏమి చెప్పారంటే మీకు ధన్యవాదాలు చెప్తావున్నాము, బాబా సాహెబ్ అంబెద్కర్ ప్రాణహిత–చేవెళ్ళ కట్టేటప్పుడు ఈ రాష్ట్రం ఏర్పడక ముందే దాదాపు కొంత డబ్బు 6వేల 157కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారు. ఆ తరువాత 5వేల 523కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, మొత్తంగా 11వేల 680కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. మొత్తంగా 11వేల 680కోట్ల రూపాయలంటే 38వేల 500కోట్ల రూపాయలతో అయ్యే ప్రాజెక్టుకు సంబంధించి ఇపిసి కాంట్రాక్ట్, హరీష్ రావు గారు కూడా అన్నారు. దాని గురించి కూడా చెప్పాలి. 11వేల 680కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారంటే 38వేల 500కోట్ల రూపాయల్లో మైనస్ చేస్తే ఎంత అంటే దాదాపు 27వేల కోట్ల రూపాయలకు వస్తుంది. అంటే 38వేల 500కోట్ల రూపాయలు కూడా కాదు మన ప్రభుత్వం కేవలం ఇంకొక 27వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే డా.బాబా సాహెబ్ అంబెద్కర్ ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టుకు సంబంధించి 16లక్షల 50వేల ఎకరాలకి, ఏడు జిల్లాలకు మంచినీళ్ళు, కంబైన్డ్ జిల్లాలైన హైదరాబాద్‌కు మంచినీళ్ళు, ఇండిస్ట్రీయల్ పర్పస్‌కు అయిపోయే ఆ 27వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టకుండా లక్ష 27వేల కోట్లు అంటే 1లక్ష కోట్ల రూపాయలు దాని మీద పెంచారు. కేవలం ఆ 27వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే

అయిపోయేది. లక్ష 27వేల కోట్లు పెంచి ప్రాజెక్టును ముందుకు తీసుకొని పోతే అది కూలిపోయింది. క్రుంగిపోయి కూలిపోతుంటే ఇంకా వారు ఎన్డిఎస్ఏ రిపోర్ట్ ఇచ్చారు, రిపేర్ చేయలేదు అని మాట్లాడుతున్నారు. మాట్లాడుతూ మొదట ఇచ్చిన డబ్బులు ఇసిసి కాంట్రాక్ట్‌కి మొబలైజేషన్ అడ్వాన్స్ అంట. రైట్, మొబలైజేషన్ అడ్వాన్స్ దేనికి ఇస్తారు అధ్యక్షా, కాంట్రాక్టర్‌కి పని మొదలు పెట్టడానికి ఇస్తారు. ఆ మొబలైజేషన్ అడ్వాన్స్ కూడా ఆ కాంట్రాక్ట్ ఖర్చులోనే, మీరు ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరికైతే మొబలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చారో వాళ్ళతో ఆ పని పూర్తి చేయించి కేవలం 27వేల కోట్ల రూపాయలతో డా.బాబా సాహెబ్ అంబెద్కర్ ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ఉంటే ఈ రాష్ట్రానికి చాలా మేలు జరిగేది కదా. మీరు ఎందుకు చేయలేదు. మొబలైజేషన్ అడ్వాన్స్ తీసుకున్న కాంట్రాక్టర్లు, మీరు కుమ్మక్కై లక్ష 27వేల కోట్లకు పెంచి, అక్కడ నుంచి 152 మీటర్ల ఎత్తులో కట్టాల్సిన ప్రాజెక్టుని, 100 మీటర్లకి తీసుకొని వచ్చి ఇక్కడ కట్టి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ, సుందిళ్ళ నుంచి శ్రీపాద ఎల్లంపల్లిలోకి లిఫ్ట్ చేయాలని, మీరు ఈ మూడు నాలుగు సంవత్సరాల్లో లిఫ్ట్ చేసిన నీళ్ళ కంటే క్రిందకి వదిలిన నీళ్ళు చాలా ఎక్కువ ఉన్నాయి. మీరు ఏమి సాధించారు? ఏమి సాధించారు? ఏమి సాధించారండి? మీరు సాధించిందల్లా ఒకటే, ప్రజల సొమ్ముని, అట్లాగే సంవత్సరం, సంవత్సరం పవర్ కాస్ట్ క్రింద 12వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రం మీద భారమేయ్యడం తప్ప మీరు సాధించింది ఏమీ లేదు.

9.00 రా. ఇంత దోపిడీ చేసి ఇంత అన్యాయం చేసి బ్రహ్మాండంగా చేసినట్లు ఇంకా మాట్లాడుతున్నారు. నేను ఇంకా చాలా చెప్పదల్చుకున్నదేమంటే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు మీద ఈ ప్రాజెక్టు ఉంది ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారుమొదలు పెట్టిన ప్రాజెక్టుకు బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాల్సి వస్తుందని ప్రాజెక్టు కంటిన్యూ చేయకుండా ఉండాలనేది వారి ఆలోచన. దీన్ని అదే విధంగా కంటిన్యూ చేస్తే రీడిజైన్ చేసుకొని ఎస్కలేట్ చేసుకొనే అవకాశం ఉండదు కాబట్టి ఎస్కలేట్ చేసుకోవడానికి ఏ మార్గాలున్నాయని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచన చేసి ప్రయత్నం చేస్తే ఆ ప్రయత్నం కూడా సఫలం ఎందుకు కాలేదంటే ఇంతకు ముందు మా ముఖ్యమంత్రి గారు మరియు మా మంత్రిగారు చెప్పారు వ్యాప్కోస్ సంస్థను అడ్డం పెట్టుకొని అక్కడ నీళ్లు అందుబాటులో లేవు బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్టుకు తుమ్మిడిహెట్టి దగ్గర నీళ్లు లేవు మేడిగడ్డ దగ్గర కట్టడానికి కావలసిన నీళ్లు ఉన్నాయని వ్యాప్కోస్ రిపోర్టు ఇచ్చింది కాబట్టి మేము ఇక్కడ కడుతున్నామని గత పాలకులు ఈ రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పించారు. కానీ వ్యాప్కోస్‌కు సంబంధించిన రిపోర్టు, CWCకి సంబంధించిన రిపోర్టును ఈరోజు ముఖ్యమంత్రి గారు, మా మంత్రి గారు సభలో పెట్టారు. కానీ ఆ రిపోర్టులు చూస్తే అక్కడ అదే రిపోర్ట్ ఇక్కడ అదే రిపోర్టు, అక్కడ నీళ్లున్నాయి, ఇక్కడ నీళ్లున్నాయి. తక్కువ ఖర్చుతో ప్రాజెక్టు పూర్తయ్యే దగ్గర వదిలేసి వాళ్ల స్వార్థం కోసం ఇక్కడ కట్టారు తప్ప రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కట్టలేదు.

అదే విధంగా ఇంకొక ఆలోచన చేశారు. రిటైర్డ్ ఇంజనీర్లు ఒక రిపోర్ట్ వేసి వాళ్లు ఏమైనా చెబుతారేమోనని చూస్తే వాళ్లు చాలా స్పష్టంగా రిపోర్టు ఇచ్చారు. అనంతరాములు గారు, వెంకట్రామారావు గారు, చంద్రమౌలి గారు, దామోదర్ రెడ్డి గారు, శ్యాం ప్రసాద్‌రెడ్డి గారు కలిసి.. ఇప్పుడు హరీష్‌రావు గారు చదివి వినిపించేటప్పుడు దాన్ని కూడా మిస్‌గైడ్ చేశారు. ఆసమయంలో వారిచ్చిన రిపోర్టు చాలా స్పష్టంగా చెబుతూ కమిషన్ ముందు మేము చెప్పిన రిపోర్టు ప్రకారం జరగలేదు మిగతాది మాత్రమే జరుగుతుంది అని కమిషన్లు చెబుతుంటే దాన్ని కూడా రిపోర్టు ఇచ్చినట్లుగా చదివి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. The proposal of construction of Barrage on main Godavari River at Medigadda

and lifting of 160 TMC of water to Mid-Manair Reservoir is not desirable due to its prohibitive cost and time consumption. అంతవరకే వారు ఇచ్చిన రిపోర్టు. కానీ కమిషన్ దగ్గరకు పోయినప్పుడు ఈ రకంగా రిపోర్టు మేము ఇచ్చాము కాని వారు ఈ రకంగా కాకుండా మేడిగడ్డ నుండి అన్నారంకు, అన్నారం నుండి సుందిళ్లకు, సుందిళ్ల నుండి శ్రీపాద ఎల్లంపల్లికి లిఫ్ట్ చేస్తున్నారని అని వాళ్లు చెప్పారు. ఆచెప్పింది తప్పనే కదా కమిషన్ చెప్పేది, అందరు చెప్పేది. మీరు వారు మొదట చెప్పిన వాస్తవాన్ని దీన్ని కలిపి చెబుతూ వారు ఒప్పుకున్నారనే విధంగా మాట్లాడుతూ సభను, ఈ తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు ఈవిధంగా చేయడం కరెక్టు కాదని మీ ద్వారా బీఆర్ఎస్ పార్టీ సభ్యులకు తెలియజేస్తున్నాను. చాలా సందర్భాలలో లోపల బయట అన్ని చోట్ల ఈ ప్రాజెక్టు కట్టడానికి సంబంధించి పూర్తిగా అప్రూవల్ ఉందని ఈ సమాజాన్ని ఈ రాష్ట్రాన్ని, ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. చాలా స్పష్టంగా on perusal of the material available on record, it is to state that the proposal for according the administrative approval to Medigadda Barrage in the G.O.Rt.No. 231 dated 1-3-2016 was not placed before the Council of Ministers. కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్ ముందు కేబినేట్ అప్రూవల్ లేదనే విషయాన్ని చాలా స్పష్టంగా తప్పుదోవ పట్టిస్తూ కేబినేట్ అప్రూవల్ ఉందని ప్రచారం చేస్తున్నారు.

NDSA గురించి చెప్పాలంటే NDSA రిపోర్ట్ ఇవ్వవచ్చు కదా అని అంటున్నారు, NDSA మా ప్రభుత్వం అధికారంలోకి రాకమునుందే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోకముందే మీ ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. వారు ఇచ్చిన సలహాలను కూడా గత పాలకులు పట్టించుకోలేదు. ఆరోజే NDSA చెప్పింది పట్టించుకుంటే ఈ ప్రమాదం వచ్చేదే కాదు. The NDSA (National Dam Safety Authority) vide its letter dated 22-10-2023 has Constituted a Committee to examine the reasons for sinking of the Medigadda Barrage and NDSA Committee has inspected the Barrage on 24-10-2023 and communicated the report to the Government of Telangana on 1-11-2023. ఎలక్షన్‌లో వారు రిపోర్టు చేశారు. evenafter the receipt of the report the then Government has not acted upon and the recommendations of the Member, a panel expert and the then Engineer-in-Chief, dated 14-4-2022 to takeup the request of all the three Barrages of Kaleswaram Project were ignored. ఇదంతా ఏం చెబుతుంది అంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే NDSA మంచిగా ఒక రిపోర్టు ఇచ్చి దానికి సంబంధించి ఈ విధంగా చేయమని చెబితే దాన్ని కూడా గత ప్రభుత్వం లెక్కచేయకుండా వారిచ్చిన సజెషన్స్ పక్కన పెట్టి ప్రాజెక్టు కట్టేటప్పుడు కేసిఆర్ గారు చెప్పారు, హరీష్‌రావు గారు కట్టారు వీరిద్దరే ఇంజనీర్లుగా చేశారు. మనం ఊరిలో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికే ఒక ఇంజనీర్ దగ్గరనో, ఒక ఆర్కిటెక్చర్ దగ్గర ఒక ప్లాన్ వేసి ఎస్టిమేషన్ వేపించి కట్టిస్తాము. ఇదే విధంగా మన ఇళ్లను కూడా కట్టించుకుంటాము. లక్షల కోట్లు పెట్టి కట్టే బ్యారేజికి ఇంజనీరు లేకుండా ఆనాటి ముఖ్యమంత్రి గారు, హరీష్ రావు గారు కట్టిస్తారంట. కాబట్టి మనమందరం ఒక ఆలోచన చేయాలి. బీఆర్ఎస్ పార్టీ వారు మేమంతా బ్రహ్మాండంగా చేశాము, అద్భుతాలు చేశామని మనందరిని తప్పుదోవ పట్టిస్తున్నారు. మేము ఇప్పటికి కూడా చెప్పేదేమంటే కమిషన్ రిపోర్టుకు సంబంధించి చాలా అంశాలు సభకు, మన రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. మేము అద్భుతాలు చేశామని మనందరిని తప్పుదోవ పట్టిస్తున్నారు. మేము ఇప్పటికి కూడా చెప్పేదేమంటే కమిషన్ రిపోర్టుకు సంబంధించి చాలా అంశాలు సభకు, మన రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. "However, at the execution stage, in the meeting on 9-1-2017 chaired by the then Minister for Irrigation Sri T.Harish Rao, the decision was taken that led to replacement of the originally proposed diaphragm walls/Z-type sheet piles with secant pile cut-offs — Annexure-

22." ఇప్పుడే శ్రీనివాస్‌రెడ్డి గారు చెప్పారు ఈ డిజైన్స్ అన్నీ టెక్నికల్ కమిటీ ఇంజనీరింగ్ వ్యవస్థలో డిజైన్స్ చేసే వాళ్లు ఇచ్చినటువంటి దాన్ని మార్చేసి హరీష్‌రావు గారే ఇంజనీర్‌లా వాటన్నింటిని మార్చడం వల్ల మన రాష్ట్రానికి ఈ ప్రమాదమంతా ముంచుకొచ్చింది. ఈ ప్రమాదం ముంచుకొచ్చిందంటే ఏమైనా చిన్న విషయమా? మన రాష్ట్రానికి సంబంధించిన లక్షా ఎనభై ఏడువేల కోట్ల రూపాయలకు సంబంధించింది, ఇదొక చిన్న అంశం కాదు. అంతేకాకుండా పబ్లిక్ హియరింగ్ మాకు ఇవ్వలేదని అబద్ధం చెప్పారు, దానికి సంబంధించి కూడా నేను చెబుతాను. మాకేమి నోటీసులు ఇవ్వలేదు, మమ్మల్ని అసలు పిలువలేదు, మాతో అసలు మాట్లాడలేదని మొదట్లోనే చెప్పారు. నేను చాలా స్పష్టంగా చెబుతాను, the public notice was issued on 27-4-2024. అంటే ఇంత స్పష్టంగా గత ప్రభుత్వాన్ని పిలవడమే కాకుండా ఓపెన్ న్యూస్‌లో ప్రకటన ఇచ్చి, పిలిచి మాట్లాడి, ఎంక్వయిరి చేస్తే ఇంత జరిగితే, వారు అసలు మమ్మల్ని పిలవలేదు, వారు మాకు అంత అవకాశమే ఇవ్వలేదని మాట్లాడుతున్నారు.

9.10 రా. వాళ్లు మమ్మల్ని పిలవనే లేదు. మాకు అవకాశమే ఇవ్వలేదు. ఎంక్వైరీ కమిషన్ రిపోర్టు ప్రకారం, ఇట్లా ఉంది. ఇవన్నీ చేయలేదు కాబట్టే మేము కోర్టుకు పోయామని అంటున్నారు. కోర్టుకు వారు దేనికి పోయారు అధ్యక్షా. కాళేశ్వరం రిపోర్టు వచ్చిన సంగతి అందులో ఉన్నటువంటి అంశాలన్నీ మీకు తెలిసిన తరువాత, అది సభ ముందు పెడితే, లేకపోతే రాష్ట్ర ప్రజలకు తెలిస్తే, మేము ఎక్కడకు పోవాలా, మా మొఖం ఎక్కడ పెట్టుకోవాలా అని ఆందోళన చెంది, అది బయటకు రానివ్వకుండా ఉండటం కోసం, ఆ రిపోర్టును ఆపండని చెప్పి కోర్టుకు వెళ్లారు అధ్యక్షా. ఇదెక్కడి అన్యాయం. పోయింది కాక, మా మంత్రి గారిని, మిగతా వారందరినీ దబాయిస్తున్నారు. మీరు కోర్టుకు పోయింది అందరికీ తెలుసు, పేపర్లో కూడా వచ్చింది. వాస్తవాలు ఇవి.

(గౌరవ సభ్యులు శ్రీ కె.టి. రామారావు గారి నుండి అంతరాయం)

అధ్యక్షా, వారిని ఇప్పుడు నేను అడుగుతున్నాను. వారు కోర్టుకు ఎందుకు పోయారు. నిజంగా ఇది ఉంటే కోర్టుకు ఎందుకు పోయారు. అధ్యక్షా, ఇందాక నీళ్లు లేవనే అంశానికి సంబంధించినటువంటి విషయాలు మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చదివి వినిపించారు కూడా ఉమాభారతి గారి లెటర్. అట్లాగే మా మంత్రి గారు కూడా చదివి వినిపించారు. ఈ రెండు అంశాలు కూడా టెక్నికల్ అంశాలే. ఆ రెండు అంశాలకు సంబంధించిన విషయాల జోలికి నేను పోకుండా మిగతా అంశాలు, పొలిటికల్‌గా లేవనెత్తిన అంశాలపైనే నేను స్పష్టంగా సమాధానం చెప్పాలని అనుకుంటున్నాను హరీష్‌రావు గారితో. హరీష్‌రావు గారు, మీరు అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి, 2014 నుంచి చెబుతున్నాను. రెండు నదుల మధ్యనున్నటువంటి దక్కన్ పీఠ భూమి మనది. ఇటు పక్కన గోదావరి నది, అటుపక్కన కృష్ణా నది.

అధ్యక్షా, ఆనాటి ప్రభుత్వాలు గోదావరి నది పైనా, పైన ప్రాణహిత–చేవెళ్ల తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని ఎంత డబ్బులు ఖర్చు పెట్టారో ఇప్పుడు నేను లెక్కలతో సహా చెప్పాను. ఎన్ని ప్రాంతాలకు ఉపయోగపడుతుందో కూడా చెప్పాను నేను. అక్కడి నుండి మొదలు పెడితే ఖమ్మం ప్రాంతం గుండా చివరికి ఆంధ్రాలోకి వెళుతుంది. అక్కడివరకు ఉన్నటువంటి ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ వరకి, ఆ తరువాత వీటి మధ్యలో ఉన్నటువంటి కాంతానపల్లి, తుపాకులగూడెం వరకు కూడా వీళ్లు ఏ ఒక్కదాన్ని వదిలిపెట్టలేదు. ప్రతి ప్రాజెక్టుని చీల్చి చెండాడారు. ఆనాటి వరకు ఉన్నటువంటి ప్రతి ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో అయ్యే దానిని రీడిజైన్ పేరు మీద వేల కోట్లు పెంచేశారు. మొట్టమొదట కాళేశ్వరం, ఆ తరువాత కింద ఉన్నటువంటి తుపాకుల గూడెం, ఆ తరువాత దాని కింద ఉన్నటువంటి రాజీవ్‌సాగర్ దుమ్ముగూడెం, ఆ తరువాత ఉన్నటువంటి ఇందిరాసాగర్. అధ్యక్షా, ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్‌లో కూడా ఇట్లాగే చేశారు. కేవలం రూ.1,450 కోట్లతో అయ్యేదానిని, రూ.1,950 కోట్లకు పెంచారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు : నహీ చెలేగా, నహీ చెలేగా.... తానాషాహీ నహీ చెలేగా అంటూ నినాదాలు చేయసాగారు.)

అదీ కాకుండా దానికోసం బ్యారేజీ కట్టాలని చెప్పి సీతమ్మసాగర్ అని దానికి ఇంకో రూ.5,000కోట్లు. మొత్తం కలిపి దానిని ఒక రూ.25,000కోట్లకు పెంచారు. అంటే, కేవలం రూ.1,450కోట్లతో అయ్యేటువంటి ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టుని రూ.25,000కోట్లకు పెంచి దానిని ఆ రకంగా చేశారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు : నహీ చెలేగా, నహీ చెలేగా.... తానాషాహీ నహీ చెలేగా, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అంటూ నినాదాలు చేయసాగారు.)

వీటన్నింటినీ పెంచి గోదావరి నది నుండి తెలంగాణ ప్రాంతానికి ఒక ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా అంటే, అధ్యక్షా, ఏం నీళ్లు లేవు. కాళేశ్వరం ప్రాజెక్టు అని చెప్పేటువంటి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లనేమో ఆగిపోయింది. ఇప్పుడు నీళ్లు పారేయి అన్నీ కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టినటువంటి శ్రీపాద–ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి. ఎల్లంపల్లి నుండి మిడ్ మానేర్‌కి, మిడ్ మానేర్ నుండి, లేకపోతే మధ్యలో ఉన్నటువంటి ఎస్ఆర్ఎస్పికి సంబంధించినటువంటి కాకతీయ కెనాల్ నుంచి నీళ్లు పారుతూ, తెలంగాణ ప్రాంతానికి నీళ్లు వస్తున్నాయి. ఇవన్నీ కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టినవి తప్ప, వీళ్లు కట్టినవి లేవు. వీళ్లు కట్టక, కట్టక కట్టింది మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మొత్తం పనికిరాకుండా పోయింది. పోనీ కింది డిజైన్ చేసిన రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ నుండి ఏమైనా నీళ్లు ఇచ్చారా అంటే, దానికి కూడా దాదాపు రూ.8,500కోట్ల దాకా ఖర్చు పెట్టారు. అక్కడి నుండి ఒక్కచుక్కనీరు కూడా వచ్చే పరిస్థితి లేదు. మేము వచ్చిన తరువాత కొంత ఆలోచన చేసి, దీనికి అడ్డంగోలుగా నిధులు పెంచి ఖర్చు పెట్టారు. దీనిని ఏదోరకంగా ఉపయోగంలోకి తీసుకొని వద్దామని చెప్పి ఒక రాజీవ్ కెనాల్‌ను తీసుకువచ్చి, ఒక వంద కోట్లు సాంక్షన్ చేసి కెనాల్ తీసి దానిని లెఫ్ట్ కెనాల్‌కు కలిపి కొంత నీళ్లు ఇవ్వడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పాలించి, లక్షల కోట్ల రూపాయలు ఇరిగేషన్ మీద ఖర్చు పెట్టి ఈ రాష్ట్రంలో ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వకుండా పాలన చేసిన, ఒక దుర్మార్గపు పాలన ఏదైనా ఈ భారతదేశ చరిత్రలో ఉందా అని అంటే, ఆ టీఆర్ఎస్ ప్రభుత్వం తప్ప ఇంకోటి ఏది లేదు. ఇది వాస్తవం, లెక్కలతో సహా మనందరం చూడాల్సినటువంటి అవసరం ఉంది. ఇటువంటి పాలన అందించినటువంటి పెద్ద మనుషులు ఇంకా తగుదునమ్మా అని చెప్పి మాట్లాడుతూనే ఉన్నారు.

అధ్యక్షా, హరీష్‌రావు గారు పది సంవత్సరాలు మంత్రిగా పని చేశారు. వారికి ఇంకో పేరు కూడా ఉంది. కాళేశ్వర రావు గారని అప్పట్లో ఒక పేరు పెట్టారు. ఎందుకంటే, వారు దగ్గరుండి కట్టిస్తున్నారని వీరే కాళేశ్వర రావు గారని వీరికో పేరు పెట్టారు ఆనాడు గవర్నర్‌గా ఉన్నటువంటి పెద్ద మనిషి కాళేశ్వర రావు గారు పాపం ఈరోజు ఆ కాళేశ్వరం లాగానే కుంగిపోతూ, కూలిపోతూ ఇవాళ్ల హరీష్‌రావు గారు నిటారుగా నిలబడలేక కాళేశ్వరం లాగా కుంగిపోతూ, కూలిపోతూ వాస్తవాల్ని చెప్పలేక అటూ, ఇటూ ఇబ్బంది పడతా ఉన్నటువంటి పరిస్థితి కనిపిస్తోంది. ఇది ఈనాటి హరీష్ రావు గారి పరిస్థితి. అధ్యక్షా, ఈ వాస్తవాల్ని మీరందరు చూశారు. అంతిమంగా ఈ రాష్ట్రంలో నదీజలాలపైన రాష్ట్ర ప్రజలకు పది సంవత్సరాలుగా జరగాల్సిన న్యాయం జరగకపోగా, నీళ్లు రాకపోగా దానిపేరుమీద పెట్టినటువంటి వేల కోట్ల దోపిడి జరిగినప్పుడు ఈ రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రజాపాలనా, ప్రజాప్రభుత్వం పేరుమీద వచ్చినటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పైన, రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైన, మాపైన, మా అందరిపైనా, కేబినెట్ సహచరులు, మా ప్రభుత్వంపైన బాధ్యత ఉన్నది కాబట్టే, ఈ రోజు వాస్తవాల్ని వాస్తవాలుగా మీముందు పెట్టి కక్ష సాధింపు ధోరణిలో పోకుండా రాష్ట్ర ప్రజలకు న్యాయం

జరగాలనే ఆలోచనతోనే రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఎంక్వైరీ వేసి సిఐడినో, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్ నిర్ణయం చేయకుండా ఒక ఇండిపెండెంట్ జుడీషియల్ కమిషన్‌ను వేసి, ఆ ఇండిపెండెంట్ జుడీషియల్ కమిషన్ అది కూడా చాలా ట్రాన్సఫరెంట్‌గా చాలా గొప్ప పేరున్నటువంటి వ్యక్తిని వేసి ఆయన ద్వారా రిపోర్టు తీసుకొని, ఆ రిపోర్టు సభ ముందు పెట్టి, సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ తెలియజెప్పి, ఈ వాస్తవాలు ఈ రకంగా ఉన్నాయి. ఏమి చేయమంటారని చెప్పి సభని, రాష్ట్ర ప్రజలను అడిగి నిర్ణయం చేయడం కోసమే ఈరోజు చాలా ప్రజాస్వామ్య యుతంగా ఈసభలో ఈ రిపోర్టు పెట్టడం జరిగింది.

దురదృష్టం, ఇంత డెమోక్రటిక్‌గా ఈ రిపోర్ట్‌ని సభలో పెట్టి చర్చిస్తా ఉంటే కూడా అక్కడ నిలబడి దీనిపైన, ఈ రిపోర్టు పైన, ఆ జస్టీస్ పైన, ఈ ప్రభుత్వం పైన లేనివి ఉన్నట్టు, ఉన్నవి లేనట్టు అపవాదులు వేస్తూ, అభాండాలు వేస్తూ మాట్లాడటం అనేది సరి అయినది కాదు అని నేను భావిస్తున్నాను.

అంతేకాదు అధ్యక్షా, ఈ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ కోసం డిజైన్ చేసినటువంటి ఆనాటి పెద్దమనిషి, ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారు ఈరోజు సభకు వచ్చి ఈ రిపోర్టు పైన వారు కూడా మాట్లాడి వాస్తవాల్ని సభ ముందు ఉంచి ఉంటే, చాలా హుందాగా గౌరవంగా ఉండేది.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి మైక్ ఇస్తే కదా అంటూ అంతరాయం)

మాకు మైకు ఇవ్వకపోయినా పది సంవత్సరాలు ఆడ కూర్చోని అరచి, అరచి అలిసిపోయాం గానీ, సభ నుండి ఎప్పుడూ బయటకు పోలేదే. అరచి, అరచి అలసిపోయి అట్లనే కూర్చోని ఉన్నాం. కానీ, సభ నుండి మేము ఎప్పుడూ బయటకు పోలేదు. ఎందుకంటే, సభ అంటే మాకు ఆ గౌరవం ఉండేది. మాకు ఐదుగురు సభ్యులుంటే, ఆ సభ్యులతో అరచి, అరచి... మూడు, మూడున్నర గంటలు మైకు ఇస్తే, మూడున్నర గంటలు కమిషన్ రిపోర్ట్ వదిలేసి దేశ రాజకీయాలన్ని మాట్లాడే కార్యక్రమం చేసి సభా సమయాన్ని వృథా చేసి తప్పుదోవ పట్టించడం కోసం ప్రయత్నం చేశారు తప్ప, మీరు సభ కోసం ఎటువంటి కార్యక్రమాలు చేయలేదు. వాస్తవాల్ని బయటకు రానివ్వలేదు.

అధ్యక్షా, నేను ఇప్పటి కూడా చెబుతున్నాను. ఇప్పటికైనా ఆనాటి ముఖ్యమంత్రి గారు సభకు వచ్చి వాస్తవాలపైన మాట్లాడి ఉంటే చాలా బాగుంటుంది. ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా వారిపై ఉన్నదని చాలా స్పష్టంగా నమ్ముతున్నాను. హరీష్ రావు గారు, మీరు ఎప్పుడు చర్చ జరిగినా వాస్తవాల్ని మాట్లాడరు. సాధ్యమైనంత వరకు సభను తప్పుదోవ పట్టించడం కోసం అన్నీ లేనివి ఉన్నట్టు, ఉన్నవి లేనట్టు కాగితాల కూడా సృష్టించి మాట్లాడే కార్యక్రమాలు చేస్తా ఉన్నారు. ఇది కరెక్ట్ కాదు. సభను గౌరవించాల్సిన బాధ్యత మీపైన, మాపైన, మనందరిపైన ఉందని చాలా స్పష్టంగా చెబుతున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

నేను ఇప్పటివరకు చెప్పినవన్నీ వాస్తవాలే కదా అధ్యక్షా. ఇప్పటివరకు చెప్పినవన్నీ అవే కదా. నేను ఒక్కొక్కటి చదివి వినిపించాను కదా. మీకు ఇంకా తృప్తి కాకపోతే మళ్లీ చదివి వినిపిస్తాను. నేను చదివినవన్నీ రిపోర్టులో ఉన్నటువంటి అంశాలే. నేను ముందు నుంచీ చాలా స్పష్టంగా చెప్పుకొంటూ వచ్చాను. అధ్యక్షా, నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడే నేను చాలా స్పష్టంగా చెప్పాను. నేను మాట్లాడే అంశాలు కాంగ్రెస్ రాజకీయ పార్టీకి సంబంధించిన అంశాలు కాదు. నేను మాట్లాడే అంశాలు ఈ రాష్ట్రప్రభుత్వం యొక్క అభియోగాలు అంతకంటే కాదు. నేను మాట్లాడే ప్రతి అంశం ఇండిపెండెంట్ జుడీషియల్ ఎంక్వైరీ కమిషన్ ఘోష్ గారు ఇచ్చినటువంటి రిపోర్టుకు సంబంధించినటువంటి అంశాల్ని పేజీలతో సహా నేను చదివి ఈ సభలో పెట్టడం కోసం ప్రయత్నం చేశాను.

9.20 ఆర్. ఇది మా వ్యక్తిగతమైనటువంటి ఆరోపణ కాదు. మాకెవరికీ కక్షసాధింపు ధోరణి చేయాలనే ఆలోచన

కూడా లేదు. కానీ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన సొమ్ము దోపిడీకి గురైనప్పుడు, రాష్ట్రప్రజలకు రావాల్సిన నదీ జలాలు రానప్పుడు తప్పనిసరిగా ఈ రాష్ట్రంలో చర్చ జరగాల్సిందే అధ్యక్షా.

అధ్యక్షా, ఎంత నష్టమంటే, ఒక పక్కన నీళ్ళు పోయినయి. ఇంకొక పక్కన డబ్బులూ పోయినయి. ఇంకొక పక్కన వీళ్ళు ఆలస్యం చేయబట్టి, కింద ఇంకొక నీటికి సంబంధించిన రాజకీయాలు నడిచేటువంటి కార్యక్రమం మొదలయ్యింది. ఇవాళ బనకచర్ల, బనకచర్ల అని ఆ కింద ఉన్నటువంటి ఆ ఫ్లడ్‌వాటర్‌ని మేము వాడుకుంటాం అని చెప్పేటువంటి పరిస్థితి రావడానికి... కేవలం, కేవలం మీ వల్లనే, ఒకవేళ ఆ పది సంవత్సరాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు మొదలుపెట్టినటువంటి ప్రాజెక్టులు కంప్లీట్ చేసి ఉండి ఉంటే, అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ళ పూర్తయినా, దేవాదుల పూర్తయినా, లేకపోతే కాంతానపల్లి పూర్తయినా, లేకపోతే ఇందిరాసాగర్ పూర్తయినా, రాజీవ్‌సాగర్ పూర్తయినా, ప్రాజెక్టులలో నీళ్ళు మనమందరం వాడుకునేటువంటి పరిస్థితి ఉండేది.

ఇవాళ ఫ్లడ్‌వాటర్ గురించి ఈ ప్రాజెక్టులేవీ మనం పూర్తి చేయలేదు కాబట్టే, నీళ్ళు ఆడ పోతుంటే, వృధాగా సముద్రంలోకి పోయే నీళ్ళేగా మేము కట్టుకుంటాం అంటున్నారు. ఎవరు దానికి కారణం? మీరే కదా! మీ వల్లనే కదా అది ఉత్పన్నమైంది. అది పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితే ఉత్పన్నమయ్యేది కాదు కదా! ఇన్ని తప్పులు చేసి ఇంకా మా మీద, లేకపోతే ఈ ప్రభుత్వం మీద అభియోగాలు మోపడం కోసమే మీరు ప్రయత్నం చేస్తూ ఉన్నారు. ఇది సరియైనది కాదని నేను హరీష్‌రావుగారితో మాట్లాడుతూ, సభలో ఉన్నటువంటి సభ్యులని, మంత్రులని, మిగతా వాళ్ళందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏం చేద్దాం? ఏం చేద్దాం? ఈ రిపోర్టు... ఏం చేద్దాం? ఇది వ్యక్తిగతంగా కక్షసాధింపు ధోరణిలో పోకుండా...

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) మమ్మల్ని కంక్లూడ్ చేయనివ్వండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- వారి స్పీచ్‌లో హరీష్ రావుగారు చెప్పాల్సినవన్నీ కూడా చెప్పారు. కానీ, ఏం చేద్దాం? అనేది మాత్రం చెప్పలేదు. అందుకే నేను అడుగుతున్నాను సభని, ఏం చేద్దామని. ఏదో ఒకటి చేయాలి కదా! ఏమీ చేయకుండా అయితే...

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు – చెత్తబుట్టలో వేద్దాం, చెత్తబుట్టలో వేద్దాం అని నినాదాలు చేశారు.)

నేను ముందే చెప్పాను కదా! చెత్తబుట్ట... అంటే ప్రజలు ఇప్పటికే మనకి... మిమ్మల్ని ఎక్కడేశారో చెప్పారిప్పటికే.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) ఇందిరాగాంధీ గారి మీద షా కమిటీ ఏమయ్యింది?

శ్రీ కె. తారక రామారావు:- (మైకు లేకుండా) 2014 నుంచి కాంగ్రెస్ ఓడిపోతోంది... చెత్తబుట్టలో వేశారా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మనం మాట్లాడుకునేది ఈ రాష్ట్రానికి సంబంధించిన లక్ష కోట్లు దుర్వినియోగంపైన, కాళేశ్వరంపైన, నీళ్ళు రానటువంటి విధానంపైన మాట్లాడుకుంటున్నాం. అదంతా వదిలేసి.. దేశంలో ఏదో... మాట్లాడితే ఎట్లా అండీ..! మనం ఏం చేద్దాం? నేను ఇప్పుడు సభలో ఉన్నటువంటి పెద్దలందర్నీ... నా తరువాత కూడా చాలామంది మాట్లాడేటువంటి వాళ్ళున్నారు. వాళ్ళు కూడా ఆలోచన చేసి ఈ రిపోర్టుపై ఏమి చేయాలనేటువంటి అంశాన్ని సభ దృష్టికి తీసుకొని రావలసిందిగా నేను వారందరికీ విజ్ఞప్తి చేస్తూ, హరీష్‌రావు గారికి మరొకటి కూడా నేను విజ్ఞప్తి చేయదలచుకున్నాను. మీరు దయచేసి మాట్లాడిన ప్రతి సందర్భంలో, ఏ అంశం తీసుకున్నా, ఆ అంశాన్ని వదిలేసి మిగతా అంశాలన్నీ మాట్లాడుతున్నారు. సభ..., మీరు పది సంవత్సరాలు మంత్రిగా పనిచేశారు కాబట్టి, కొంత గౌరవమిచ్చి మీరు సబ్జెక్ట్ వదిలేసి మాట్లాడుతుంటే కూడా మీకు పదే పదే అవకాశాలిస్తా ఉంది. ఇచ్చినటువంటి అవకాశాలన్నింటినీ

కూడా మీరు సభ సమయాన్ని వినియోగించుకొనే... ఆ రకంగానే చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, అధ్యక్షా, నా తరువాత కూడా చాలా మంది సభ్యులు మాట్లాడేవారున్నారు. వాళ్ళకి కూడా విలువైన సమయాన్ని ఇవ్వవలసిందిగా కోరుతూ, ఈ కమిషన్‌పైన ఒక నిర్దిష్టమైన నిర్ణయం ఈరోజు జరగాలని కోరుతూ నేను ముగిస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలంటూ ఒక్కసారిగా అరుస్తూండడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

మిస్టర్ స్పీకర్:- శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారూ, శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారూ...,

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) స్పీకర్ సార్, నా పేరు తీసుకున్నారు సార్, ఒక్కసారి సార్.

మిస్టర్ స్పీకర్:- లాస్ట్‌కిస్తా.

శ్రీ కె. తారక రామారావు:- (మైకు లేకుండా) ఇలా మహిళలను అడ్డం పెట్టుకొని నడుపుతున్నారు... ఏం పద్ధతండీ ఇది?

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి (బీజేపీ ఫ్లోర్ లీడర్):- థ్యాంక్యూ అధ్యక్షా, కాళేశ్వరం కమిషన్ నివేదిక మీద నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అసలు ఈ కాళేశ్వర కమిషన్ నివేదిక ఇంత హడావిడిగా, అసెంబ్లీలో చర్చించాలన్న ఆలోచనకు మతలబేమిటో అర్థం కావడం లేదు అధ్యక్షా. ఇంత హడావిడిగా సమావేశాలు ఏర్పాటు చేసి కాళేశ్వరం కమిషన్ రిపోర్టుని చర్చించడానికి ప్రధానకారణం ఏమిటో ఒకసారి ముఖ్యమంత్రి గారు చెప్తే బాగుంటుంది. మరి, ఎన్నడూ లేనివిధంగా ఒకేరోజు అదికూడా ఆదివారం రోజు ఈ చర్చ పెట్టి, దాదాపు 665 పేజీలు ఈరోజు మాకిచ్చి, దానిమీద చర్చ చేయాలనిచెప్పి మీరు ఈరోజు, ఈ రాత్రిపూట ఆదివారం రోజు పెట్టడానికి కారణమేందో ఒకసారి తెలియజేస్తే, బాగుంటుంది అధ్యక్షా.

ఎందుకంటే, ఈ నివేదిక చెల్లదని బీఆర్ఎస్ కోర్టుకి పోవడం, మరి జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఇచ్చిన 665 పేజీల నివేదిక సారాంశం ప్రభుత్వం 60 పేజీల డాక్యుమెంట్‌గా కుదించి, ఆగష్టు 4వ తేదీన మీడియాకు విడుదల చేసింది. కమిషన్ రిపోర్టుపై చర్చించి తదుపరి కార్యాచరణ ఖరారు చేసేందుకు ఆగష్టు రెండవ వారంలో అసెంబ్లీ సమావేశం పెడతామని మీడియాకు లీకిచ్చిన రేవంత్‌రెడ్డిగారి సర్కార్, తీరిగ్గా బీఆర్ఎస్ కోర్టుకు వెళ్ళేంత వరకు ఎందుకు వేచి చూసింది? హైకోర్టులో ఈ కేసుని టేకప్ చేసి...

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలంటూ కోరసాగడంతో సభకు అంతరాయం కలుగసాగింది)

అయినప్పటికీ ఈ అంశాన్ని చర్చించే అధికారం అసెంబ్లీకి ఉన్నది. అసెంబ్లీలో ఏ అంశాన్ని చర్చించాలన్నది కోర్టులు చెప్పలేవు. మరి ఇంతకీ, ప్రభుత్వం ఆగష్టు రెండవ వారానికి బదులుగా, ఇరవై రోజుల ఆలస్యంగా, ఇప్పుడు ఉన్నఫళంగా సభలో చర్చకు పెట్టడానికి..., దోషుల్ని శిక్షించాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉన్నట్లుగా కనబడడం లేదు అధ్యక్షా. కేవలం రాజకీయ ఉద్దేశ్యంతోటి మాత్రమే ఈ చర్చ పెట్టినట్టు అగుపడుతోంది తప్ప, ఈ చర్చ దేనికోసమని ఇంత హడావిడిగా ఆదివారం రోజు రాత్రి పెట్టవలసిన అవసరం ఏమున్నదో ఈ సభకు తెలియజేయవలసిందిగా అడుగుతున్నాను.

అధ్యక్షా, కాళేశ్వరం విలన్ కేసీఆర్ అని కమిషన్ తేల్చిందని కాంగ్రెస్, నివేదిక అంతా కాంగ్రెస్ ఆత్మఘోష అంటూ బీఆర్ఎస్ కౌంటర్ ఇవ్వడం మనం చూశాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ బ్రహ్మాండాన్ని బద్దలు కొట్టిందనీ, కాళేశ్వరం అక్రమాలన్నింటికీ ఆనాటి సీ.ఎం. కేసీఆర్ గారు బాధ్యుడని తేల్చిందంటూ అధికార కాంగ్రెస్ చెప్పుకుంటుంది. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాల ఎపిసోడ్‌లో విలన్‌గా ఆరోపణలు ఎదుర్కొంటున్నటువంటి బీఆర్ఎస్ మాత్రం, కమిషన్ విచారణ

ప్రక్రియ నిబంధనల మేరకు జరగలేదని, మాజీ సీ.ఎం. కేసీఆర్‌ని సాక్షిగా పిలిచి దోషిగా ఎలా తేలుస్తారని అంటా ఉన్నది. అందుకు కమిషన్ నివేదిక చెల్లుబాటు కాదంటూ కోర్టుకెక్కింది. కాంగ్రెస్ చేసిన ఆరోపణలు కమిషన్ తన రిపోర్టుగా ఇచ్చిందనేది బీఆర్ఎస్ విమర్శ. స్థూలంగా ఇది కాళేశ్వరం కమిషన్ నివేదిక అని కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల వర్షన్ అధ్యక్షా.

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి నహీ చలేగా నహీ చలేగా తానాషాహీ నహీ చలేగా అనే నినాదాలతో సభకు అంతరాయం కొనసాగుతోంది.)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఈ రిపోర్టు వచ్చి, ఇంత దుర్మార్గం చేసి, వీళ్ళు రాష్ట్రానికి ఇంత అన్యాయం చేసిన తరువాత కూడా, ఆ రిపోర్టు సభలో పెట్టి అంతా చర్చిస్తా ఉంటే కూడా, ఇంకా వాళ్ళకి కనీసం జ్ఞానం లేకుండా, ఇంకా సభను తప్పుదోవ పట్టిస్తూ, ప్రజలని చికాకు చేయాలని చేసే ఈ ధోరణిని చూస్తా ఉంటే, నిజంగా రాష్ట్ర ప్రభుత్వం మంచిది కాబట్టి, ఇంత అన్యాయం జరిగితే కూడా, ఈ రిపోర్టు వచ్చిన తరువాత తీసుకోవలసిన చర్యలు, ఎటువంటి నిర్ణయాలు చేయకుండా మీ అందర్నీ ఇంకా వదిలేయడం... నిజంగా ఈ రాష్ట్రప్రభుత్వం తప్పు చేస్తుందేమో అనేటువంటి భావం కూడా కలుగుతోంది. ఇది కరెక్టు కాదు.

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి సభకు అంతరాయం కొనసాగింపు)

9.30 రా. మీ లాగా కక్ష సాధింపు ధోరణిలో ఉంటే, మేము రాగానే సంవత్సరానికి మిమ్మల్ని పంపించే వాళ్ళం. కానీ, మేమలా లేం కదా. మేము అత్యంత ప్రజాస్వామికంగా ఉండాలని మేము చర్చించి, మీరు చర్చించి అంతిమంగా ప్రజలకు న్యాయం చేయాలని ప్రయత్నం చేస్తా ఉంటే, ఈ కాగితాలు చింపటం ఏమిటి? ఈ అల్లరి చేయటం ఏమిటి? ఘోష్ రిపోర్టును చెత్త రిపోర్ట్ అనడం ఏమిటి? ఘోష్ కమీషన్‌ను ఇన్‌క్వైరీ రిపోర్ట్ అబద్ధమని చెప్పడం ఏంటి? WAPCOS ఇచ్చిన రిపోర్ట్‌కూడా తప్పుగా మీరు సభలో పెట్టడం ఏంటి? NDSA రిపోర్ట్ తప్పని చెప్పడం ఏంటి? ముఖ్యమంత్రిగారు చదివిన రిపోర్ట్, మంత్రిగారు చదివిన రిపోర్ట్ అన్నీ తప్పులని మాట్లాడటం ఏంటి? ఎంత కాలం ఈ రాష్ట్రాన్ని ఇంకా ఈ రకంగా తప్పుదోవ పట్టిస్తూ ముందుకుపోతారు, this is not correct.

(నహీ చలేగా నహీ చలేగా, తానాషాహీ నహీ చలేగా అంటూ బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం. అదే సమయంలో వారికి మాట్లాడే అవకాశం ఇవ్వనందున బీఆర్ఎస్ సభ్యులు పేపర్లను చింపి పైకి ఎగర వేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలుగజేయసాగారు)

మీరు వారందరినీ let them resume their chairs. దయచేసి కూర్చోండి. కాగితాలు చింపి విసిరేయటం అనేది సభా సాంప్రదాయానికి విరుద్ధం. మీరంతా సీనియర్ సభ్యులు.. మనం గమనించి సభలో నియమ-నిబంధనల ప్రకారం ప్రవర్తిస్తే సభా సాంప్రదాయాలు గౌరవించినట్లుగా ఉంటుంది. దయచేసి అందరూ కూర్చోండి. గౌరవ సభ్యులు మాట్లాడుతా ఉన్నారు. మీరు మాట్లాడినట్లే వారు కూడా మాట్లాడాలి. వాళ్ళకు కూడా, they also have their own right to speak and express. You have to allow them. Please sit down. ఇవాల్సినంత టైం ఇచ్చాం.

(అంతరాయం)

శ్రీ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి:- మీరు ఆర్డర్‌లో పెట్టండి అధ్యక్షా. మాట్లాడలేకపోతున్నాం. వారు మాట్లాడినప్పుడు మేము చాలా డిసిప్లీన్డ్‌గా ఉన్నాం, ఇప్పుడు మేము మాట్లాడుతుంటే ఎట్లా సర్ ఇది?

(తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడండి..

(అంతరాయం)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- కాళేశ్వరం కమిషన్ నివేదిక కాదు, ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ఇచ్చిన నివేదికగా

అగుపడతా ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక కాంగ్రెస్ నివేదిక అని బీఆర్ఎస్ ఆరోపిస్తా ఉన్నది, అది కాదు అని చెప్పి వీరు ఆరోపిస్తా ఉన్నారు. మేమొక్కటే అడుగుతా ఉన్నాం. ఇందులో కేసీఆర్, హరీష్‌రావుగారి అవినీతి గురించి ప్రస్తావన లేకపోవడం అందుకు నిదర్శనం అని చెప్పి మేము తెలియజేస్తా ఉన్నాం. ఎక్కడ కూడా ఈ అంశంలో అవినీతి గురించి ఎందుకు ప్రస్తావన చేయలేదు? ఈ కమిషన్ దేని కోసం వేశారని చెప్పి భారతీయ జనతా పార్టీ అడుగుతా ఉంది. మీరు ఒక్కసారి చూసినట్లయితే, మీరిచ్చినటువంటి ఈ రిపోర్ట్‌లో...

(అంతరాయం)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- గౌరవ సభ్యులు పేపర్లు అట్లా చింపేసి విసిరేయడం మంచి సాంప్రదాయం కాదు, ఏం పద్ధతది, ఏం పద్ధతులవి? మీరు సీనియర్ సభ్యులు.. కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ వుల్లు భట్టి విక్రమార్క:- రిపోర్ట్ ప్రజల్లోకి వెళ్ళకుండా ఉండడం కోసం తప్పుదోవ పట్టించి అల్లరి చేసి, రభస చేసి బయటకు పోవడం కోసం ప్రయత్నం చేస్తా ఉన్నారు. కాని ఈ రిపోర్టు తప్పనిసరిగా.. సభలో సంపూర్ణంగా చర్చ జరుగుతది, ప్రజలందరికీ తెలుస్తది, అంతిమంగా ప్రజలు ఈ సభ ఏం కోరుకుంటదో ఆ తీర్పు కూడా అలాగే ఉంటది.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు సభ నుండి నిష్క్రమించారు)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఇది చూస్తా ఉంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ కంబైన్డ్ క్రియేషన్స్ సమర్పించు కాళేశ్వరం మాయ లాగుంది. ఒకసారి ఆలోచన చేస్తే, ఎక్కడా కూడా ఈ కమిషన్‌కి మీరు పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చినట్లుగా కనపడుత లేదు. ఈ కమిషన్ ఎక్కడ కూడా కమిషన్‌కి ఇచ్చినటువంటి గైడ్‌లైన్స్‌లో ఎక్కడా కూడా కరప్షన్ మీద ఇన్‌క్వైరీ చేయమని చెప్పినట్లుగా మరి అక్కడ లేదు. ఎందుకంటే, మీరిచ్చినటువంటి Commission appointment Terms of Reference and Scope, ఒకసారి మీరు చూస్తే Commission appointment లో Appointment by Telangana Government, vide G.O.Ms.No.6, dated 14.3.2024, Justice P.C.Ghose, Former Judge of Supreme Court of India, as Commission of Inquiry to conduct Judicial Inquiry on certain allegations of irregularities and embezzlement of public funds by corrupt practices in constructing the barrages. This is the Commission appointment. ఇది మీరొకసారి చూసినట్లయితే..Terms of Reference లో స్పష్టంగా వీరిచ్చినటువంటి ఏడు కండీషన్లలో ఎక్కడా కూడా కరప్షన్ ప్రాక్టీసెస్ మీద ఇన్‌క్వైరీ చేయమని చెప్పి ప్రభుత్వం చెప్పలేదంటే ఈ ప్రభుత్వానికి దీని మీద ఇన్‌క్వైరీ చేసే చిత్తశుద్ధి లేదని చెప్పి చాలా స్పష్టమైతా ఉంది. ఇదంతా కూడా మ్యాచ్ ఫిక్సింగ్ లాగున్నది. ఇదంతా ఐ-వాష్ కోసం కమిషన్ వేశారు కానీ ఈ కమిషన్‌లో ఎక్కడా కూడా మీరిచ్చిన Article 52 ప్రకారం మీరివ్వాల్సిన స్కోప్ ఎక్కడా కూడా వీళ్ళకిక్కడ Terms of Reference లో ఎక్కడా కూడా ఇది మెన్షన్ చేయలేదు. మీరిక్కడ..

i. To enquire into the negligence, irregularities and lacunae in Planning, Designing and Construction of Medigadda, Andaram and Sundilla Barrages.

ii. To enquire into the manner of award and execution of the contract.

iii. To enquire into the negligence and lacunae in Operation & Maintenance.

iv. To enquire into the quality and control and monitoring aspects.

SRI AKBARUDDIN OWAISI:- Sir, I am not abusing you.

SRI A. REVANTH REDDY (HON'BLE CHIEF MINISTER):- If you are giving suggestions, I would not have come here from my room so early.

SRI AKBARUDDIN OWAISI:- Sir, I have only told you that they did not consider the documents submitted to them.

SRI A. REVANTH REDDY (HON'BLE CHIEF MINISTER):- Akbar saheb, that is the reason why we wanted to take action against them for their lapses. Further, out of your experience you suggest me as to what you exactly want. What is your suggestion. Even the NDSA Report was given to the Commission on 10.04.2025. We have given them everything. We do not intend to say anything false as we only have constituted the Inquiry Commission. You tell us as to why we would not give the Reports to the Commission. There is nothing to hide. Someone had strived hard to take the Commission on a wrong path. The then Chief Minister and the then Minister for Irrigation went there. I would like to tell you one thing here that how these people are striving to take people on a wrong path. Akbar saheb, I will tell you about it. What is the allegation of these people viz. KCR saheb and Harish Rao saheb who have gone to the Court? Under Section 8B and 8C ...

అధ్యక్షా, కెసిఆర్ గారు, హరీష్ రావు గారు under section 8B, 8Cలో మాకు నోటీస్ ఇవ్వలేదు, మాకు అవకాశం ఇవ్వలేదు కాబట్టి, మొత్తం రిపోర్ట్ చెల్లదని కోర్టుకు వెళ్లారు. సేమ్ ఇదే చంద్రశేఖర్ రావు గారు. Government of Telangana has appointed one more Commission. Government of Telangana issued G.O.Ms. No.9, Energy Department, dated 14.03.2024 appointing Justice L.Narasimha Reddy, retired Chief Justice of Patna High Court as Commission of Inquiry to inquire into the irregularities relating

to procurement of Power from Chattisgarh by Telangana DISCOMs and construction of Thermal Power Plants at Bhadradri, Manuguru and Yadadri. On 24.06.2024, Sri K. Chandrasekhar Rao filed Writ Petition No.16588/2024 in the Hon'ble High Court of Telangana. Respodents in the Writ Petition were the State of Telangana, the Commission of Inquiry and Justice L. Narasimha Reddy. What was their prayer? The issuance of letter dated 19.06.2024 directing the Petitioners to appear before the second Respondent to produce evidence against the witness etc. by exercising the power under Section 8B and Section 8C of the Act as arbitrary, illegal, ultra vires and also contrary to the provisions of the Act, 1952. By a judgment and order dated 1st July, 2024, the Hon'ble High Court was pleased to dismiss the Writ Petition. Aggrieved by the dismissal of the Writ Petition, they filed SLP bearing No. 14727 of 2024 before Hon'ble Supreme Court of India. Justice Narasimha Reddy communicated to the Supreme Court that he doesn't intend to continue as One Man Commission of Inquiry.

ఈరోజు ఈ కాళేశ్వరం ఎంక్వైరీ మీద పి.సి.ఘోష్ మాకు under section 8B, 8C నోటీస్ ఇవ్వలేదు కాబట్టి, ఈ కమీషన్ రిపోర్ట్ చెల్లదని ఇప్పుడు వేశారు. ఇంతకంటెముందు విద్యుత్ కొనుగోలు, విద్యుత్ ఉత్పత్తి చేసే సంస్థల నిర్మాణానికి కమీషన్ వేస్తే 8B, 8Cలో మాకు నోటీస్ ఇచ్చిండ్రు కాబట్టి, ఇది చెల్లదని కోర్టుకు పోయిండ్రు అధ్యక్షా. జస్టీస్ ఎల్. నరసింహా రెడ్డి తెలంగాణ సమాజంలో గొప్ప వ్యక్తి. నిఖార్సైన వ్యక్తి. తెలంగాణ బిడ్డ, తెలంగాణ హైకోర్టు జడ్జీగా ఉండుకొంటూ తెలంగాణ ఉద్యమానికి ప్రత్యక్షంగా మద్దతు పలికి శ్రీకృష్ణ కమీషన్ ఇచ్చిన రిపోర్ట్‌లో సీక్రెట్ డాక్యుమెంట్ సెక్షన్ 8 కింద ఇస్తే, ఆ రిపోర్ట్ మొత్తం బయట పెట్టి తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సింది అని హైకోర్టు జడ్జీగా వాదించి తెలంగాణకు అనుకూలంగా నిలబడ్డ జస్టీస్ నరసింహా రెడ్డి తెలంగాణ వాదిని కమీషన్ ఎంక్వైరీ మీద వేస్తే, అతను ఉండడానికి వీలు లేదు, అతను 8బి, 8సి కింద నోటీస్ ఇస్తే ఇది చెల్లదు అని హైకోర్టుకు పోయిండ్రు కొట్టేశారు. సుప్రీంకోర్టుకు పోయిండ్రు. అప్పుడు జస్టీస్ నరసింహా రెడ్డి గారు నేను ఈ కమీషన్‌లో కొనసాగనని చెప్పి వారు ఈ కమీషన్ నుంచి తప్పుకున్నారు.

ఈరోజు నేను తమరి ద్వారా అడుగుతున్నాను అధ్యక్షా. 8బి, 8సి ప్రకారం కమీషన్ నోటీస్ ఇస్తే అది చెల్లదని హైకోర్టుకు పోయిండ్రు. ఇవాళ్ల పి.సి. ఘోష్ 8బి, 8సిలో మాకు నోటీస్ ఇవ్వలేదు కాబట్టి, ఈ రిపోర్ట్ చెల్లదని కోర్టుకు పోయిండ్రు. ఏది చేసినా తప్పు అని తప్పు బట్టిచ్చి తప్పించుకోవాలని చూస్తున్న వాళ్ల తరఫున ఎవరు వకాల్తా పుచ్చుకున్నా ఈ తెలంగాణ సమాజానికి నష్టం జరుగుతుంది. అందుకే నేను further గా, ఇంకా detailed గా ఎంత సేపైనా డిస్‌కషన్ చేస్తా అధ్యక్షా. అక్బర్ గారికి ఎంత ఎనర్జీ ఉందో అంత లేకపోయినా, కనీసం వారు అడిగిన ప్రశ్నలకు, వారు లేవనెత్తిన సవాళ్లకు సమాధానం చెప్పే శక్తి అయితే నాకు ఉంది అధ్యక్షా.

I would like to only request Akbar saheb that whatever the questions that he may put forth, I have so much of energy that I try to reply each and every Member. It is your wish whether to accept the reply or not. Out of your experience as a senior most Legislator, for the benefit of the Government you suggest me as to how to proceed further this inquiry. Shall we constitute a Special Investigation Team CB CID Enforcement Directorate Inquiry or shall refer it to the Income Tax Department or CBI. We have taken into consideration the Reports of NDSA, Vigilance & Enforcement and CAG. The Inquiry Commission has also submitted its Report. For criminal prosecution and recovery, we have to find out a way forward. If you intend to extend your support, it would be fine. But if you do not intend to extend your support, Government will ultimately take a decision as we are discussing the issue here even till midnight. Today, we will take a

decision. We will not move from here without taking a decision. Speaker Sir, I have already taken a decision. I will take a decision. I shall not spare anyone. However, there is a procedure for it. Our elders have stated that if you want to throw something in the sea, you should count it before throwing it in the sea so as to have some account of it. Hence, we are taking up this discussion so that everyone should know the facts as to how the precious and valuable public sentiment has been looted. The Nizam of Hyderabad was the most wealthiest person in the world. The earlier Government had tried to seek wealth surpassing even the Nizam of Hyderabad and also Adani and Ambani. Speaker Sir, we would not allow them to succeed. This is the reason why we are discussing this issue here. We will depart from here only after taking a decision.

11.40 రా. **SRI AKBAR UDDIN OWAISI:-** Hon'ble Speaker Sir, in the heat of the moment the Hon'ble Chief Minister Saheb might have not understood what I was trying to say. I am not saying that you have not submitted anything to Justice P.C.Ghose Commission. What I am saying is that the Commission did not review the CAG Report, Vigilance Report, NDSA Report and the Expert Committee Report saying that the same are not in their Terms of Reference. In spite of submitting the same to the Commission, they never reviewed the said Reports and in this Report what you have submitted is not there Sir. I am not saying that these Reports were not shared. You have shared them but they did not study these Reports. Now, my suggestion is that we can have some Experts to Justice Pinaki Chandra Ghose Report, Vigilance Report, CAG Report and various other Reports incorporate together and a strict action can be taken against all those corrupt people. Let they be big, let they be small, let he be the Ex-Chief Minister, let he be any Ex-Minister, whoever he may be. This is what I am saying Sir. You have submitted all the Reports Sir but they said that the same are not under their purview. One more thing is that when you wanted us to give a suggestion but I do not have the Vigilance Enforcement Report. I have the CAG Report. I neither have the Expert Committee Report nor I have the other Reports with me. Sir, I need a copy of the Reports. Then I can give you a suggestion in the matter. But, the only thing which I would like to say is that it is the money of the State and it is the money of the poor people. Whoever has looted that money, he should be given the punishment howsoever great a leader he might be, howsoever great that Contractor might be. On account of this looting, today our students, farmers and patients getting treatment under Aaarogyasree are facing hardship. So, the people who have looted the money should be given the punishment. You please, give them the punishment.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం):- థ్యాంక్యూ సార్. ఈరోజు జరిగినటువంటి చర్చలో, అంతా హీట్ హీట్‌గా జరిగినటువంటి ఈ డిస్కషన్‌లో అసలు అంశం ప్రక్కకుపోయి, అసలు మనం దేనికోసం ఈ అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసుకున్నామో అది ప్రక్కకుపోయి, సమస్యలన్నీ డైల్యూట్ అయిపోయి, వాళ్ళు ఏది కోరుకుంటున్నారు... ఒక సామెత ఉన్నది కదా! రోగి కోరుకున్నదీ డాక్టరు కోరిందీ రెండూ ఒక్కటేలాగా... అయిపోయే ప్రమాదం నాకు కనబడుతోంది అధ్యక్షా. అందువల్ల, ఇవాళ కొద్దిగా నాక్కూడా ఒక 20 నిమిషాల టైమ్ ఇవ్వమని నేను కోరుతున్నాను.

వాస్తవంగా ఏ రాష్ట్రంలో కూడా... ఇంతకుముందు నేను... బీహార్, యు.పి. అటువంటి రాష్ట్రాల్లో ఈ అరాచకత్వం గురించి వినేవాళ్ళం. ఇవాళ మన దురదృష్టం.. తెలుగు రాష్ట్రాల్లో ఈ అరాచకత్వం... గత పదేళ్ళ నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో, లేకపోతే అంతకుముందు కొద్ది కాలం నుంచి ఇవాళ మనం చూస్తూ ఉన్నాం. దీనిలో దురదృష్టకరమైనటువంటి బాధాకరమైనటువంటి విషయమేమంటే ఒక్క రాజకీయ నాయకులకే ఇది పరిమితం కావడం లేదు. సీనియర్ ఐఏఎస్

ఆఫీసర్స్, సీనియర్ ఎగ్జిక్యూటివ్స్... అందరూ... తిలాపాపం తలాపిడికెడు లాగా... అందరి పాత్ర అందులో ఉండడమనేది చాలా విచారకరం. అంటే, అటువంటి స్వేచ్ఛ లేదు. వారి అభిప్రాయాలు చెప్పడానికి, వినడానికి... చెప్పడానికి స్వేచ్ఛ లేదు, వినడానికి ఓపిక లేదు. అంటే, ఎట్లా వచ్చిందంటే, పేరుకి ఒక డెమోక్రాటిక్ సిస్టమ్ ఇది. కానీ, ఆచరణలో... ఒక సామెత ఉంది... ఎక్కడైతే నిరకుశత్వం పడగ విప్పుతుంటే, అక్కడ వాస్తవం అణచివేయబడుతుంది.

అదేవిధంగా ఈ నేపథ్యంలో ఇంతకుముందు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి గురించి చెప్పారు. మీరు పొగిడారు కదా అని. ఇంకా శ్రీనివాస రెడ్డి గారి గురించి చెప్పారు. మీరు పొగిడారు కదా అని. ఆరోజు అసల వాస్తవం బయటికి వచ్చిందా? బయటికి రానిచ్చారా? మొత్తం గందరగోళం గందరగోళంగా... ఇంతకంటే గొప్ప వరం మరొకటి లేదు. కాళేశ్వరం అనేది సర్వ సమస్యలకూ అది విముక్తి, సంజీవని లాంటిది అని ఒక హెలికాప్టర్ నుంచి ఫోటోలు తీస్తూ, ఆ నేలని చూపెడుతూ... ఇంతకంటే ఒక సజీవ స్రవంతి ఇంకెక్కడుంటుంది? ఇటువంటి...

(బస్సుల్లో తీసుకెళ్ళారంటూ అధికారపక్ష సభ్యులు గుర్తుచేశారు)

ఆ... బస్సులు పెట్టి తీసుకెళ్ళి... ఆవిధంగా చేశారధ్యక్షా. దానివల్ల సహజంగా, ఎవ్వరికైనా కూడా లోతుకెళితేనే గానీ తెలుస్తుంది. లోతుకెళ్ళకుండా పూర్తిగా తెల్వదు. అది చూసి... ఇప్పుడు లోతుకెళ్తే ఏం తెలుస్తుంది? అసలు అంత నీళ్ళు ఎలా నిలవున్నాయి? బ్యారేజ్‌కీ, డ్యామ్‌కీ, రిజర్వాయర్‌కీ తేడా ఉన్నదా? లేదా? ఇంతకుముందు మన మాజీ మంత్రివర్యులు చెప్పారు, అక్కడ ఆ బ్యారేజ్‌లో అన్ని టీఎంసీలున్నాయి, ఇక్కడ బ్యారేజ్‌లో ఇన్ని టీఎంసీలున్నాయి... నాకు తెలిసి వారిని మరలా... అసలు బ్యారేజ్ అంటే ఏమిటి? డ్యామ్ అంటే ఏమిటి? రిజర్వాయర్ అంటే ఏమిటి? చదివితే బాగుంటుందనేది నా కోరిక.

ఎందుకనంటే, ఏ బ్యారేజ్ అయినా సరే, 2 టీఎంసీలు, ఒకటిన్నర, మ్యాగ్జిమమ్ అయితే రెండున్నర టీఎంసీల కంటే ఎక్కువ ఉండవు అధ్యక్షా. ధవళేశ్వరం గానీ, ప్రకాశం బ్యారేజ్ గానీ, ఇంకా అనేక బ్యారేజ్‌లు... అందుకే అవి వందేళ్ళైనా సరే సజీవంగా ఉన్నాయి. నువ్వు శక్తికి మించినటువంటి నీళ్ళను అక్కడ నిల్వ చేయడంతో, సహజంగానే... అది ఎందుకు నిల్వ చేశారంటే, ఇది ఈ షో-అఫ్ కోసం. ఇదంతా కూడా అద్భుతంగా జరుగుతుందని తెలియజెప్పడం కోసం. అంటే, మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం ఆ విధంగా షో-అఫ్ యాక్టివిటీస్‌కు పాల్పడడమనేది ఈ తెలంగాణ ప్రజలకు చేసిన ద్రోహమా? కాదా? వాళ్ళొక్కసారి ఆలోచన చేసుకోవాల్సిన అవసరమున్నది అధ్యక్షా.

ఈ సందర్భంగా, కొసరాజు గారు రాసిన... ఆరోజుల్లో రాముడు-భీముడు అనే సినిమా వచ్చింది అధ్యక్షా. రాముడు-భీముడు సినిమా... ఎన్టీరామారావు గారు అందులో హీరో. అప్పుడే నాగార్జునసాగర్‌కు నెహ్రూ గారు శంఖుస్థాపన చేస్తూ, ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని చెప్పడం, ఆ సందర్భంగా దాన్ని పిక్చరైజేషన్ చేస్తూ నాగార్జునసాగర్ ప్రాంతంలో ఒకపాటను చిత్రీకరించారు. అందులో, "దేశమ్ము మారిందోయ్ కాలమ్ము మారిందోయ్ కొండలను కొట్టి కొట్టి డ్యామ్‌లు కట్టి కట్టి నేలను మలిపి మలిపి చేలను తడిపి తడిపి కష్టాలు తీరేనోయ్ సుఖాలు నీవేనోయ్, ప్రతి కష్టజీవి రక్తబొట్టుకు..." అది, అప్పుడు వాళ్ళూహించిందేమంటే ఇక మనకు స్వాతంత్ర్యం వచ్చింది, ప్రాజెక్టులొస్తున్నాయి, ఇక అంతా మంచే జరుగుతుంది అనేటువంటి ఒక ఫీల్‌గుడ్ నేపథ్యంలో అటువంటి పాట రాయడం జరిగింది అధ్యక్షా.

ఇవాళ ఏమి జరుగుతున్నాయి? ఇవాళ ప్రాజెక్టులంటేనే ఏ.టి.ఎం.లుగా ముద్రించబడ్డాయి. దానిలో దురదృష్టమేందంటే అధికారులు కూడా భాగస్వాములవుతున్నారు. అధికారులకు ఇష్టం లేకపోతే, వాళ్ళకేదో ఉంటది కదా... ఒక లెటర్... వాళ్ళ డిస్సెంటో... లేకపోతే వాళ్ళకు సంబంధించిన

ఒక ఫైల్, లెటర్ పెట్టడడమో, లేకపోతే వాళ్ళ భిన్నమైన అభిప్రాయం పెట్టడమో జరగాలి. కానీ, చెప్పే ధైర్యం లేదు, చేసే పరిస్థితి లేదు. వాళ్ళను కూడా ఈ ముగ్గులోకి దించేస్తున్నారు. మొన్న ముగ్గురు అయిపోయారు. మురళీధరన్ గారు... ఇంకా... పేర్లు చెప్పకూడదు, అనుసరం. ముగ్గురు ఇప్పటికీ కూడా జైల్లో ఉన్నట్లున్నారు. అదేవిధంగా సీనియర్ ఐఏఎస్ పేర్లు కూడా దానిలో మెన్షన్ చేసి, వాళ్ళపైన కూడా యాక్షన్ తీసుకోవాలని రిపోర్టులో ఉంది అధ్యక్షా. అంటే, ఇది మనం ఒకసారి... అధికారులు కూడా.... వారికి స్వేచ్ఛ ఇవ్వాలి. మన సిస్టమ్ లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడీషియరీ. దేనికి దానికి విడివిడిగా ఫంక్షన్ చేయాలి. కానీ, ఇవాళ అలా జరగడం లేదు అధ్యక్షా. లెజిస్లేచర్‌ని, జుడీషియరీని అలాగే ఎగ్జిక్యూటివ్‌ని అన్నింటినీ కంబైన్ చేసేసి ఒకళ్ళ థంబ్ ఇంప్రెషన్‌తో, లేకపోతే ఒక థంబ్ రూల్ ద్వారా పరిపాలన చేయాలనుకున్నప్పుడు ఈ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి.

ఆరోజుల్లో శంకరన్ లాంటి వాళ్ళు, జయభారత్ రెడ్డి గారు లాంటి వాళ్ళు లేకపోతే ఇప్పుడు కూడా మనకున్న జయప్రకాశ్ నారాయణ్ లాంటివాళ్ళు... అనేకమంది అధ్యక్షా, ఆరోజుల్లో ఐ.ఏ.ఎస్.లంటే ఇలా ఉండాలి అని ఆదర్శంగా ఉండేవాళ్ళు.

11.50 రా. నేను అందరు IASలను అనడం లేదు. కానీ, ఎప్పుడైతే ప్రెషర్స్‌కు లొంగుతారో అటువంటి వారు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటది. ఎందుకంటే, మీరు 30 ఏండ్లుండాలి. అధికారంలో ఉన్నప్పుడు వారితో ఐదేండ్లు, ప్రజలు అదే అధికారానికి అవకాశమిస్తే ఇంకొంత కాలం ఉంటారు. కానీ, ఇవాళ ఆ విధంగా లేదు. ఇంజనీరింగ్ కూడా చూస్తే సర్ ఆర్థర్ కాటన్ లేకపోతే మోక్షగుండం విశ్వేశ్వరయ్య వంటి మహానుభావులు ఆరోజుల్లో గుర్రాలెక్కి తిరుగుతూ ఎక్కడేది అవసరమున్నా తిరుగుతూ ఆ విధంగా చివరికి సర్ ఆర్థర్ కాటన్ దుమ్ముగూడెం ప్రాంతం వచ్చినాక.. అది ఇచ్చంపల్లి ప్రాంతంలో.. చివరికీ ఆ దోమలకి బలై మరణించారు.. సర్ ఆర్థర్ కాటన్.. అది అంకిత భావం. కానీ, ఇవాళ అదేమీ కనపడట్లేదు. అందువల్ల, ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని దీనిపైన చర్చిస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం.

దీనిలో భాగంగా కొంతమంది అంటున్నారు మేడిగడ్డ ఒక్కటే కదా పోయింది, దానిని విడగొట్టి చూస్తే ఇంతే కదా దాని ఖర్చు... ఇది కరెక్ట్ కాదు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, విడగొట్టి చూస్తే ఖర్చు తక్కువే. కానీ, మొత్తం కాళేశ్వరంగా చూస్తే ఎంత ఖర్చు ఉంటుంది? వాళ్ళు అనొచ్చు ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్ కానీ లేకపోతే కొండపోచమ్మ సాగర్‌గానీ అవి ఎప్పుడైనా ఉపయోగంలో ఉంటాయి. అవన్నీ తీసేస్తే ఇదింతే కదా అని. అసలు అవి తీసేసి...ఎల్లంపల్లి రాజశేఖర్ రెడ్డిగారి కాలంలో, మిడ్ మానేర్ పి.వి.నరసింహా రావుగారి కాలంలో కట్టారు. ఆ విధంగా అవన్నీ కూడా వాళ్ళ ఖాతాలో వేసుకున్నారు, మల్లన్నసాగర్‌లో ఒక టి.ఎం.సి. ఉండేది దాన్ని పెంచారు. ఈ విధంగా చేసి తద్వారా వీటన్నింటిలో ప్రాజెక్ట్ expenditure, escalation ఎంత పెరిగింది? అది మనం చూడాల్సిన అవసరముంది. మేడిగడ్డ ఎంతుంది, ఇదని కాదు.. దానిలో ఆనాడు ప్రాణాహిత అయితే రూ.37 వేల కోట్లు, మొదట్లో రూ.10 వేల కోట్లు, తరువాత రూ.37 వేల కోట్లకి రీ–ఎస్టిమేషన్‌లో వచ్చింది. దానిని మార్చటం వల్ల రూ.80 వేల కోట్లు చిల్లర వచ్చింది. తరువాత లక్షకోట్లయింది. ఇప్పుడు ప్రజంట్ వ్యాల్యూలో లక్ష నలభై వేల కోట్లు ఆ ప్రాజెక్ట్ అని చెప్పి ఇందులోనే కాగ్ రిపోర్ట్‌లో పొందుపరచడం జరిగింది. అందువల్ల మరి అంత డబ్బు ఎవరు కట్టాలి, ఎటు పోతుంది, ఎవరికీ తెలియదంటే.. అంతా శివ భక్తులే తట్టలో చేపలు మాత్రం ఉండవు. ఎవరికీ తెలియకుండా, ఎక్కడా అన్యాయం జరుగకుండా, ఎక్కడా కరప్షన్ లేకుండా ఏం జరుగుతుంది? ఇది మనం సీరియస్‌గా ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఒక చిన్న తప్పే కదా అంటారు. చిన్న తప్పు... ఒక్క పియరే కదా, లేదా ఒక బ్లాక్‌లో రెండు, మూడు పియర్సే కదా అని అంటారు. నాకు అర్థం కావట్లేదు.. వంద మంది తప్పులు చేయొచ్చు కానీ డాక్టర్ తప్పు చేయకూడదు. డాక్టర్ తప్పుచేస్తే

మనిషి ప్రాణానికే ప్రమాదం. డాక్టర్ తప్పు చేయద్దు. ఇది మనకి ఆక్సిజన్ లాంటిది, గుండెకాయ లాంటిది ఇరిగేషన్ ప్రాజెక్ట్. అక్కడ తప్పు చేసి, చిన్న తప్పే కదా, సరిదిద్దచ్చు కదా. అసలా తప్పుకు ఎందుకు అవకాశమిచ్చారు. అది ఎంత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముంది. అది మనం అర్థం చేసుకోవాలి. To err is human.. But, in sensitive projects like Kaleshwaram, this proverb cannot be applied. Here, to err is fatal. ఇటువంటి వాటిల్లో తప్పు చేయడం అన్నది మరణంతో సమానం. అందువల్ల దీనిపైన సీరియస్‌గా ప్రభుత్వం ఆలోచన చేయాలని చెప్పి నేను కోరుతా ఉన్నాను.

రేవంత్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న ఈ ప్రభుత్వం బాగా డెమాక్రెటిక్‌గా ఆలోచన చేస్తున్నట్లుగా ఉంది. ఇంతకు ముందు చూశాం...ఎక్కడ తప్పు జరిగినా ఇమీడియట్‌గా కేసులు పెట్టడం, లోపల వేయడం అది వాళ్ళు అడ్వాన్‌టేజ్ తీసుకుంటారనే ఆలోచనో ఏమిటో కానీ కొద్దిగ జాగ్రత్తగా ఆలోచన చేస్తున్నట్లున్నారు. Ultimateగా రిపోర్ట్‌లో ఏముందో చివర్లో ఏముందో నేను చెబుతాను దానిని బట్టి చేస్తే బాగుంటది అధ్యక్ష.

అ తరువాత, ఇక్కడ అన్నీ తప్పులే, ఒక తప్పు కాదు. మేడిగడ్డకు ఎంపిక చేసిన స్థలం ఏమిటి? అది ఇసుక ప్రాంతం. దానిలో చేయటానికి వీలు లేదు. బ్యారేజ్ అయితే తప్పనిసరిగా చేయచ్చుగానీ దానిలో కూడా కొద్దిగ టెక్నికల్ ప్రాబ్లం వస్తే అది కూడా చెడిపోద్ది. అది against the Experts opinion they proceeded further అట్లే దానికింద స్యాండ్ స్టోన్స్ ఇవన్నీ ఉన్నాయి. అది వాళ్ళు వినలేదు. అలాగే, Quality Control Measures, procedures కానీ చేపట్టలేదు. బ్లాక్ 7 మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోడానికి కారణం ఏమిటంటే టైంలీగా 2019లో గ్రావిటీ బయటపడితే, 2022 వరకు కూడా దానిని పట్టించుకోలేదంటే ఎంత నిర్లక్ష్యం జరిగిందో వాళ్ళ ఫోకస్ దేని మీద ఉందో మనకి అర్థమవుతుంది.

ఆ విధంగా ప్రాజెక్టులు అంటే ప్రధానంగా నాలుగు అంశాలు.. మ్యూచ్యువల్ కనెక్టెడ్‌గా ఉంటాయి. ఒకటి డిజైన్, రెండవది క్వాలిటీ, మూడవది ఒ యండ్ ఎం, నాలుగవది కన్‌స్ట్రక్షన్. ఇక్కడ క్వాలిటీలో.. డిజైన్ ఎంతమేరకు అది కరెక్టా కాదా అనేది ఎక్స్‌పర్ట్స్ చెబుతారు. క్వాలిటీలో ఖచ్చితంగా కాంప్రొమైజ్ అయ్యారు. ఒ యండ్ ఎం – ఆపరేషన్ యండ్ మెయింటెనెన్స్ అందులో ఫెయిల్ అయ్యారు. అదే విధంగా, కన్స్‌ట్రక్షన్ ఎల్ యండ్ టి కంపెనీకి సంబంధించి..వాళ్ళు కూడా జాగ్రత్తగా చూసుకోవాలి పెద్ద ప్రస్టీజియస్ కంపెనీ అది. వాళ్ళందరూ ఫెయిల్ అయ్యారు. అందువలన వీటన్నింటి పైన ఫిక్స్ చేయాల్సినటువంటి అవసరముందని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, అంతకు ముందు హనుమంతరావుగారని ఉండేవారు.. శివరామకృష్ణయ్యగారు, హనుమంతరావుగారు.. వాళ్ళు బాగా expertised engineers. ఆయన చెప్పాడు ఇంత పెద్దవి పనికి రావు, ఇంత అవసరం లేదు...కొన్ని సందర్భాలలో కొన్ని పెట్టొచ్చు కానీ ఇక్కడ పనికి రాదు.. ఇది stable order లో చిన్న చిన్న బ్యారేజీలు కట్టుకోవాలని చెప్పారు. అలాగే ఆయనొక కమిటీ వేశారు పాత ప్రభుత్వం. ఇది ఇంతకు ముందు కూడా చర్చకు వచ్చింది. ఆ కమిటీ వారు చెప్పింది కూడా దానిని వారు పెడచెవిన పెట్టి వారేమనుకున్నారో అది చేశారు. అప్పటి ప్రభుత్వం దానికేం చెప్పారంటే, అప్పుడు కూడా అబద్ధం చేప్పారు.. బ్యారేజీ నిర్మాణం కొరకు అని చూపెట్టారు. అది ఈ కాగ్ రిపోర్ట్‌లో పొందుపరిచారు. బ్యారేజి కోసం అని చూపెట్టి అక్కడ రిజర్వాయర్ లాగా నీళ్ల నిలబెట్టారు. అది ఎంత మోసమో, రాష్ట్రానికి జరిగే ఎంత ప్రమాదమో ఆలోచన చేయవలసినటువంటి అవసరముంది. కాస్ట్ బెనిఫిట్ రేషియో కూడా చూసుకోవాలి. కాస్ట్ బెనిఫిట్ రేషియోలో తుమ్మిడిహట్టి నుంచి అక్కడికి మార్చాలి. తుమ్మిడిహటి అయితో ఒకచోట ప్యాకేజి 5లో 20 లీటర్లు లిఫ్ట్ ఒక్కటి పెట్టిస్తే మిగిలినదంతా

గ్రావిటీ ద్వారా నడుస్తుంది.. అందువల్ల... నీళ్ళు తగ్గుతాయి, ఇవన్నీ అబద్ధపు మాటలు. WAPCOS వాళ్ళు వీళ్ళకీ ప్రాణహిత దగ్గరే నడుస్తుందని చెప్పారు, వాళ్ళకు కూడా నడుస్తుందన్నారు. నాకు ఇళ్ళు కట్టుకోవాలి నాకీ డిజైన్లు కావాలంటే రాసిస్తాను. రాజశేఖర్ రెడ్డిగారున్నప్పుడా WAPCOS ఇది పనికొస్తుందని చెప్పారు. రాజశేఖర్ రెడ్డిగారి తరువాత కేసీఆర్‌గారు అడిగారు కాబట్టి పనికిరాదని చెప్పారు. కానీ, ప్రాక్టికల్‌గా అది కాదు, అందరికీ తెలుసు 148 మీటర్ల ఎత్తులో పెట్టుకుంటే లేక ఇంకొద్దిగ ముందుకు వస్తే 152 మీటర్ల ఎత్తులో ఎల్లంపల్లి ప్రాంతంలో దేవునిపల్లి అని ఉంటది, అక్కడ పెట్టుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆ విధంగా చేస్తే, ల్యాండ్, దానికి దీనికి సాగయ్యేది కొద్దిగ వేరియేషన్ మాత్రమే ఉంటుంది.

అదే విధంగా, ఇక్కడ మొత్తం యూనిట్ ద్వారా, విద్యుత్‌కు సంబంధించి, ఒక టిఎంసికి ప్రాణహిత అయితే ఒక కోటి ముప్పై మూడు లక్షలు అప్పటి రేటులో. కాళేశ్వరానికి 8 కోట్ల 61 లక్ష రూపాయలు ఒక్క యూనిట్‌కి. కాళేశ్వరం ప్రాజెక్టు కిందున్న లిఫ్ట్‌కు మొత్తం 8459 మెగా వాట్ల విద్యుత్తు అవసరం. ఇది రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మొత్తం స్థాపిత సామర్థ్యంలో దాదాపు 50 శాతం. మనకు ఉత్పత్తయేటటువంటి విద్యుత్‌లో సగం కాళేశ్వరానికే పోయే ప్రమాదం కనబడుతా ఉంది. ఇది ప్రాజెక్టు పూర్తయిన తరువాత, యుటిలిటీకి వచ్చిన తరువాత, ప్రతి ఏటా మొత్తం ఇప్పుడు 8459మెగా వాట్లుండగా, అది 14,344 మెగా వాట్లు యునిట్‌కి పెరిగే ప్రమాదముంది. ఈ విధంగా ప్రతి ఏటా ఇప్పుడున్న రేట్ల ప్రకారంగా విద్యుత్ ఛార్జీల కోసం రూ.10,374 కోట్లు ఖర్చవుతుంది. వార్షికంగా చూస్తే అదనంగా విద్యుత్ మీద దాదాపు 258 కోట్లు కాగా రూ.10647.26 కోట్లు ఖర్చవుతుంది. దీనికి సంబంధించి బెనిఫిట్ కాస్ట్ రేషియో – బిసిఆర్ ప్రకారం ప్రాజెక్టుపై వెచ్చించే ప్రతి రూపాయికి కేవలం 52 పైసల ప్రయోజనం మాత్రమే ఉంటుందని కాగ్ రిపోర్ట్‌లో స్పష్టంగా మెన్షన్ చేశారు. అలాగే, ఇక్కడ చాలా సాగుచేసే వారున్నారు. If I am wrong I may be corrected. నేను చదివిన దానికి సంబంధించి టోటల్‌గా 18.26 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు లక్ష్యంగా ఈ కాళేశ్వరం పెట్టారు.

12.00 రా. అందులో 14 లక్షల 830 ఎకరాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థ అభివృద్ధి పనులు పూర్తయినాయి. ఇంతవరకు వాస్తవంగా కల్పించిన ఆయకట్టు 2020-22 మార్చి నెల నాటికి కేవలం 40 వేల 880 ఎకరాలు మాత్రమే. ఇది ఎంత వరకు కరెక్టో నాకు తెలవదు. మీరు చదివిందే రాసుకుని చెప్తున్నాను. వారు చెప్పిన లెక్క ఏంటో, అంటే డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, ఇవన్నీ కలిపి చెప్తున్నారా? వీటన్నిటి మీద మరొకసారి క్లారిటీ ఇవ్వాలని నేను కోరుతున్నాను అధ్యక్షా.

ఏదైనా సరే. ఇది కాదు అని లేదా, ఇది కరెక్టు కాదు అని చెపితే.. వాళ్ళకి ఇదొక అలవాటు అయిపోయింది. ఈ మధ్య కాళేశ్వరానికి సంబంధించి నేను ఒక మీటింగులో అదొక వైట్ ఎలిఫెంటు లాగా ఉంది. దానిలో సంవత్సరానికి ఇంతింత భారం పడతా ఉంటే రాష్ట్రానికి చాలా ప్రమాదం ముంచుకొస్తుంటది. దానిపట్ల ఆలోచన చేయాలని అంటే ఈయనకేమీ తెలవదు అని నాపైన వీడియోలపైన వీడియోలు ఇస్యూ చేశారు. అంటే ఎవరైనా ఇది కాదు అని సలహా ఇస్తే ఈయనకేమీ తెలవదు అంటారు. అంటే వాళ్ళే పుట్టుకతోనే అన్నీ నేర్చుకుని పుట్టిన విద్యావంతుల్లాగా మాట్లాడటం కరెక్టు కాదు అధ్యక్షా.

ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుత విలువ రూ.1,47,427.47 కోట్లు అధ్యక్షా. దీన్ని ఏమి చేయాలి అనేది ఈరోజు సీరియస్‌గా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో ఇంకో మోసం కూడా జరిగింది. మెట్ట ప్రాంతంలో 10 వేల ఎకరాలకి ఒక టిఎంసి, మాగాణి ప్రాంతం అయితే ఆరువేల ఎకరాలకు సాగుకు ఉపయోగపడుతుంది. ఇక్కడకి వచ్చేసరికి మొత్తం ప్రాజెక్టుల క్రింద దాదాపు మెట్ట ప్రాంతమే ఉంటుంది. వారు 17,668 ఎకరాలు ఒక టిఎంసికి

చూపించారు. చూపించి దాన్ని ఎస్కలేట్ చేశారు. ఇది ఇంత సాగుకు వస్తుందని ఆ విధంగా ఎస్కలేట్ చేశారు.

ప్రాణహిత నుంచి మైలారం వరకు 71 కిలోమీటర్ల ఆయకట్టు నిర్మాణం జరిగింది. మరొక 42 కిలోమీటర్ల కాలువ త్రవ్వితే ఎల్లంపల్లిలో కలుస్తుంది. ఇది అప్పుడే జరిగింది. వాళ్ళేమంటున్నారు, ఇందాక వాళ్ళు మాట్లాడేటప్పుడు నేను జాగ్రత్తగా విన్నాను. మేడిగడ్డ ప్రాక్టికల్‌గా కాదు అంటున్నారు. మేడిగడ్డ, కాళేశ్వరం కూడా టేకప్ చేస్తామన్నారు. మేడిగడ్డ ప్రాక్టికల్ కాదు అంటే కాళేశ్వరంతో పాటూ ప్రాణహిత కూడా ఎందుకు టేకప్ చేస్తామని చెప్పారు? అంటే నిమిషానికి ఒక మాట మారుస్తున్నారు అధ్యక్షా. ఇలా ఇంకా అనేక పాయింట్లు ఉన్నాయి.

ఇప్పుడు మీరిచ్చినటువంటి రిపోర్టులో దానికి సంబంధించి వారి అంశాలు క్రిస్టల్‌క్లియర్‌గా రాశారు. ఏమని రాశారంటే. ఇప్పుడు అక్బర్ గారు చెప్పారు. అవన్నీ కూడా మీరు ఇవ్వందే, విజిలెన్స్ కానీ లేదా అదర్ రిపోర్టులు కానీ ఇస్తేనే వాటిని బేస్ చేసుకునే ఘోష్ కమిషన్ వాళ్ళు ఒక కంక్లూజన్‌కి వచ్చినట్లు నాకు అర్థం అవుతుంది.

ఇందులో ఏమని ఉందంటే It should be, and it is hereby conclusively held that the involvement and the directions of the then Chief Minister, minutely towards Planning, Construction and Operation of these three barrages are the cause and result of the irregularities and the distress caused to these three barrages. అంటే ఆయన సూచనల ప్రకారంగానే, ముఖ్యమంత్రిగారి డైరెక్షన్లు ఇందులో ఇన్వాల్వ్ అవబట్టే ఇంత విపత్తు జరిగింది. రెండవ పేరాలో the then Minister for Irrigation, the then Minister for Finance and the then Chief Minister took the stand before this Commission that it is for the Executive to implement the policy of the Government. నాకేమీ సంబంధం లేదు. గవర్నమెంటు పాలసీని అమలుచేయవలసిన బాధ్యత ఎగ్జిక్యూటివ్‌దని చెప్పి వాళ్ళమీద పెట్టి తప్పించుకోవడం జరిగింది. It may be true. However, in the present case, the shifting of location of barrage to Medigadda on the alleged ground of availability of water is the decision of the then Chief Minister and this decision is taken suppressing the report of the Expert Committee under G.O.Rt. No. 28. అంటే అది వాస్తవం అయినప్పటికీ కూడా ఇది షిఫ్ట్ చేయడంలో మొత్తం కూడ ఆయనదే పాత్ర ఉంది. ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ మీదకి ఆయన నెట్టేస్తున్నాడనేది ఇందులో ఉంది అధ్యక్షా. The then Minister for Finance and Planning remained as a tacit perpetrator అంటే దోషికి సహాయం చేసేటువంటి, మౌనంగా సహాయం చేసేటువంటి పాత్ర వహించారు, and the then Minister for Irrigation allowed the then Chief Minister to fulfil his desire. ఆయన ముఖ్యమంత్రి ఏది చెపితే దానికి అంగీకారం చేయడం జరిగింది. In fact the then Chief Minister being the political executive, functioned, as the Administrative Executive also in implementing the policy of the Government, and the manner of planning and execution caused huge loss to the State public exchequer. అంటే ముఖ్యమంత్రి చేసినటువంటి దానివల్ల తీవ్రమైనటువంటి నష్టం మన ఖజానాకి కలిగింది. Therefore, the Government is at liberty to take appropriate action against the then Chief Minister in accordance with law. ఇందులో స్పెసిఫిక్‌గా జనరలైజ్‌డ్ గా లేదు. Specifically it is mentioned that taking any action against the then Chief Minister is at the liberty of this Government. ఇంకా అంతకంటే వాళ్ళు.. ఇంక ఇది చాలు మనకి అన్నట్లు ఇక ఇంజనీర్లకు సంబంధించి చాలా మంది పేర్లు కూడా మెన్షన్ చేశారు. చివరికి the then Minister for Irrigation gave instructions at random and the Minister for Finance & Planning conducted himself apathetical towards the financial and economic situation of the State. The then Chief Minister,

who can be directly and also vicariously made accountable for the irregularities and illegalities in planning, construction, ఇక్కడ అన్నీ వచ్చాయి అధ్యక్షా, completion, operation and maintenance of the three barrages. దీనిమీద పూర్తి బాధ్యత అప్పటి ముఖ్యమంత్రిది. However, it is for the Government to examine and to take action against them, if any, in accordance with law. అయినప్పటికీ ఈ ప్రభుత్వం లా ప్రకారంగా బాధ్యత తీసుకోవాలని ఇందులో ఉంది.

చివరిగా దీనికి సంబంధించి, ఏదో ఒకటి మేము చెపితేనే మీరు నిర్ణయాలు చేస్తారని కాదు. సభ పెట్టారు. ఎవరి అభిప్రాయాలు వాళ్ళు ఇప్పుడు చెప్పకపోతే ఇబ్బంది కూడా అవుతది. మా ఆలోచన ఏమిటంటే కాళేశ్వరానికి సంబంధించి మరొకసారి ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటు చేసి to continue it or not? ఇప్పుడు ఎన్.ఎస్.డి.ఏ.నే కాకుండా డిఫరెంట్ ప్లాట్‌ఫాంల ద్వారా చేసి అప్పుడు దాని కంటిన్యూ చేస్తే బాగుంటుందేమో అని నా అభిప్రాయం. ఎందుకంటే అమ్మో ఇంత నష్టం జరిగిందా అని చాలా మందికి ఉంటుంది. నాకు తెలిసి నష్టమేమీ జరగదు. ఎందుకంటే ఎల్లంపల్లి నుంచి మిగిలినవన్నీ మామూలుగానే ఉంటాయి. కానీ అక్కడ విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఎల్లంపల్లి నుంచి దీనికి కూడా అంతే ఉంటుంది. అంత పెద్ద భారం రాష్ట్రం మీద పడొచ్చా, లేదా? భవిష్యత్తు ఎలా ఉంటుంది? ఇంతకు ముందు చదివాను అధ్యక్షా. రాను రాను ఇంకా పెరిగిపోతా ఉంటుంది. దానికి సంబంధించి ఒక మంచి నిర్ణయం చేస్తే బాగుంటుందని ఈ నిండు వేదికపై ముందు నుంచీ చెపుతున్నాను. I don't want to say and suggest that it must be destructed, but I request and suggest the Government to form a Committee, an Expert Committee again whether to continue it or not to continue. Basing on that report, it will be better to proceed further. This is my humble submission.

దీనికి సంబంధించి స్పెసిఫిక్‌గా వీళ్ళు ఇంత తిన్నారు, వాళ్ళు ఇంత తిన్నారు, అట్లా లేదు కానీ, వీరిపైన action according to the law తీసుకోవాలని ఇందులో ఉంది. దీనిపైన కూడా లీగల్ ఒపీనియన్ తీసుకుని, ఎందుకంటే మీరొక్కళ్ళే అయినా కూడా ఇబ్బంది అవుతుంది. మనమేమీ we are not experts in legality. అందువల్ల లీగల్ ఒపీనియన్ తీసుకుని, వాళ్ళు ఏంటంటే they have finalised it. What went wrong, those things they have on paper. Basing on that Report, how should you proceed further, అనేది మళ్ళీ మీరు ఒక లీగల్ ఒపీనియన్ తీసుకుని I request you not to leave anybody. It must be an eye opener for the coming generations, and for the officials/people who are working now. కానీ ఇంత పెద్ద అంశాలలో పొలిటికల్‌గా కూడా కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి. ఇది ప్రాజెక్టుకు సంబంధించింది, జీవన్మరణానికి సంబంధించింది. అందులో మనం తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్ళు, నియామకాలు, నిధులు గురించి.

12.10 రా. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాలు కోసం. నీళ్లు దగా, నియామకాలు దగా అదే విధంగా నిధులు అంతకన్నా దగా. దీనిని మళ్లీ రీస్టోర్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తూ ఇప్పటికే most democratic గానే ఉన్నారు. ఇంకా ఎక్కువ డెమోక్రటిక్‌గా ఉంటే ఇష్యూ డైల్యూట్ అయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకని మంచి ఆలోచన చేసి మంచి నిర్ణయం చేయాలని కోరుతూ, ఈ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

డా. పాల్వాయి హరీష్‌బాబు: కాళేశ్వరం కుంభకోణం పై అర్ధరాత్రి తరువాత ప్రసంగించడానికి సమయం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు. జస్టీస్ పిసి ఘోష్‌గారు కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ 14 మార్చి, 2024లో వేస్తే, వేసిన 16 నెలల్లో మనకు రిపోర్ట్ వచ్చింది. మీరు మాజీ సుప్రీంకోర్టు జడ్జి legal luminary, న్యాయకోవిదులు మాజీ లోకాపాల్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. అంతకన్నా ముందు మనకు ఇదే కాళేశ్వరం

కుంభకోణం మీద NDSA Report, CAG Report and Vigilance and Enforcement Report మూడు రిపోర్టులు వచ్చాయి. అంటే simultaneously, ఇవన్నీ వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు మనం Commission of Enquiry, మీద చర్చ చేసుకుంటున్నాము. నేను ఈ కుంభకోణం అనే పదం వాడుతుంటే, దీని మీద హోంవర్క్ కూడా చేశాను. ఈ పదం ఎక్కడ నుండి వచ్చిందంటే తమిళనాడులో కుంభకోణం అనే ఒక పట్టణం ఉన్నది. కుంభం అంటే ఒక కుండ. కలశం లాగా ఉంటుంది. కోణం అంటే దానికి ఒక పార్శం అంటే కోణం అన్నమాట. బ్రహ్మదేవుడు ప్రళయకాలమున జీవరాశులందరినీ ఒక కుంభంలో చేర్చి హిమాలయం పర్వతం మీద పెట్టాడు. ప్రళయం వచ్చినప్పుడు అదంతా కొట్టుకొచ్చి ఆ కుంభకోణంలో ఆగింది. ఆగితే, ఆ కుంభం పగిలి అందులో నుండి జీవరాశులన్ని పుడితే మనందరం ఆ తరువాత కలియుగంలో మనుషుల్లాగా, వివిధ జీవరాశుల్లాగా పుట్టాము. Confusion ఏమిటంటే ఏ పార్శము నుండి ఏం వచ్చింది అనేది Confusion. అందుకని ఆ ప్రాంతానికి కుంభకోణం అనే పేరు వచ్చింది. మలయాళంలో కూడా కుంభకోణం అంటే scam అనే అర్థం. కాబట్టి, ఆవేళ ఒకప్పుడు కాళేశ్వరం అంటే గోదావరి నదికి, కాళేశ్వర–ముక్తేశ్వర స్వామికి ప్రసిద్ధి చెందింది. ఈవేళ ప్రాజెక్టు పేరిట ఒక కుంభకోణానికి ప్రసిద్ధి చెందింది. ఎందుకంటే ఇక్కడ ప్రజాధనం దుర్వినియోగం అయినది. మనం ఒక చిన్న అగ్గిపెట్టె కొన్నా, సబ్బు బిళ్ల కొన్నా జీఎస్టీ ఉంటుంది. ఇవన్నీ కలిసి ఈ రోజు ఖజానా నిండితే ఆ ఖజానా ద్వారా ఖర్చు చేయవలసిన ప్రజాధనాన్ని, నిధులను ఈరోజు ఇంత దారుణంగా వాటిని దుర్వినియోగం చేశారనేది మనందరం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

ఈరోజు నేను వస్తూ వస్తూ ఈనాడు దినపత్రిక చదివితే, 2వ పేజీలో జస్టిస్ ఘోష్ నివేదిక పై అసెంబ్లీలో చర్చించినా చర్యలొద్దని ఆదేశించండి అని ఉంది. కేసీఆర్‌గారు, హరీష్‌రావుగారు నిన్న Lunch Motion Petition వేసారు. దానిక్కూ ముందు అసలు చర్చ జరగవద్దు, అసెంబ్లీలో ప్రవేశపెట్టవద్దని ఒక పిటీషన్ వేశారు. ఎంత దారుణం అధ్యక్షా. వాళ్లు నిజంగానే దీనిమీద చర్చలు చేయాలనుకుంటే, వాస్తవాలు బయటికి రావాలనుకుంటే ఇట్ల పిటీషన్లు వేసి అడ్డుకోవలసిన అవసరం ఏముంది అధ్యక్షా. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు చేస్తున్నారు. అసహనానికి గురవుతున్నారు. Restlessness. ఇప్పుడే మనం చూసాము. అయితే కుంభకోణానికి ముందే పర్యవసానాల గురించి ఆలోచించాల్సింది గానీ, వాళ్లు 'అడుసుతొక్కనేల కాలు కడగనేల' అన్న విధానంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎంత దారుణమంటే ఈ రిపోర్టు ఒక రకంగా P.C.Ghosh Commission of Inquiry కేసీఆర్‌గారిని, అప్పటి ఇరిగేషన్ మంత్రిగారిని అభిశంసించింది. అప్పటి ముఖ్యమంత్రి, KCR is directly accountable for the irregularities and illegalities in planning, construction, completion and operation & maintenance for the three barrages. His involvement and directions, even in minute details, are the cause.

అంటే ప్రతిచిన్న అంశంలో ఆయన తలదూర్చాడు. అందుకే ఈ విపత్కర పరిస్థితి అని ఈ కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చెప్పడం జరిగింది. మాకే అన్నీ తెలుసు అనుకుంటే చాలా ఇబ్బంది, తెలుగులో ఒక సామెత ఉన్నట్లు 'అన్ని తెలిసిన అమ్మ అమావాస్యనాడు చనిపోతే, ఏమీ తెలియని అమ్మ ఏకాదశినాడు చనిపోయి పుణ్యం కట్టుకుందంట' అట్లా ఉంది వీళ్ల పరిస్థితి. అన్ని తెలుసు అనుకుంటే ఎట్లా అధ్యక్షా. ఇంజనీర్లు చేసే పని వాళ్లే చేయాలి. Technical persons చేసే పని వాళ్లే చేయాలి. అటు ఫైనాన్స్‌కు సంబంధించిన అంశాలలో వాళ్లే తలదూర్చాలి. కర్త, కర్మ, క్రియ అన్ని కూడా కేసీఆర్ అని అప్పుడు చెప్పుకున్నారు. ఇప్పుడేమో చర్యల సమయం వచ్చేటప్పటికీ మాకేమీ బాధ్యత లేదంటున్నారు. this is not a decision of the Government, but of the individuals, అని కమిషన్ చెప్పింది. అంటే వ్యక్తుల

whims and fancies కోసం ఈ ప్రాజెక్టు పూర్తిగా బలి అయిపోయింది.

మా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు జిల్లాలైతే పూర్తిగా ఎడారిగా మారిపోయాయి. తుమ్మిడిహట్టి నుండి మేడిగడ్డకు ఈ ప్రాజెక్టు తరలించడంతో ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్, మాకైతే చుక్కనీరు వచ్చే పరిస్థితి లేదు. మాకు ఎటుచూసినా తలాపున నీరే. అంటే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాలు అంటే పది నియోజకవర్గాలు అనుకుందాము. కాబట్టి నేను చెప్పేదేమంటే మా తలాపున ఒకవైపు పెన్‌గంగ, ఇంకోవైపు వార్ధానది, ఇంకోవైపు వేన్‌గంగ ఇవన్నీ కలిసి ప్రాణహితగా ఉద్భవిస్తాయి. క్రింద ఇటు చిన్న చిన్న నదుల గురించి చెబుతున్నారు. 1టిఎంసి, 2 టిఎంసీలు, పెద్దవాగు, ఎర్రవాగు, మీద నిల్వాయివాగు, వారి దగ్గర ఉన్న మిగిలిన ర్యాలివాగు, ఇవన్ని వాగులు కలిస్తే ఈవేళ చాలా తక్కువగా.., తుమ్మిడిహట్టి దగ్గర నీళ్లు లేవు గానీ మేడిగడ్డ దగ్గర నీళ్లు ఉన్నాయని ఇంతకుముందు ఉన్న శాసనసభ్యులు చెబుతుండెవారు. అది శుద్ధ అబద్ధం. ఎందుకంటే మధ్యలో పెద్ద క్యాచ్‌మెంట్ ఏరియా కూడా లేదు. 100 కి.మీ.ల దూరం ఉండవచ్చు. పెద్ద క్యాచ్‌మెంట్ ఏరియా ఏది లేదు. అక్కడ మిగతా నీళ్లు వచ్చే అవకాశం కూడా లేదు. అన్నీ చిన్న చిన్న ఉపనదులే. అక్కడ riverlets ఉన్నాయి, rivers కూడా లేవు. కాబట్టి, ఈ రిపోర్టులో చదువుతుంటే The then Chief Minister was predetermined and bent upon the construction of barrage at Medigadda. ఇంతకు ముందే ఫిక్స్ అయ్యారు. He had a preconceived idea that the barrage should be built at Medigadda.

వారు ముందే డిసైడ్ అయిపోయి WAPCOSకు DPR కోసం వారికి డబ్బులిచ్చేసి, వాళ్లకు కాంట్రాక్ట్ ఇచ్చేసి, అక్కడే కట్టాలని డిసైడ్ చేశారు. ఎందుకు డిసైడ్ చేశారనేది మనందరం ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, తుమ్మిడిహట్టి దగ్గర కడితే అప్పటికే వారు 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. కాంట్రాక్టర్లు already assign అయిపోయారు. ఇక్కడ కడితే పేరు రాదని, ఇక్కడ కడితే కొత్తగా కాంట్రాక్టర్లను అసైన్ చేయలేమని, ఇక్కడైతే కమీషన్లు రావనే దురాశతో మేడిగడ్డకు తీసుకుపోయారనేది మనందరికీ ఇప్పుడు తేటతెల్లమవ్వాల్సిన విషయం అధ్యక్షా.

Failure in operations and maintenanceలో role of Chief Minister గురించి ఉటంకిస్తూ, the The then Chief Minister directed the authorities to store water in barrages to the full capacity, he has given such orders. The barrages are supposed to be only diverting mechanism or diverting structures for diverting water. డైవర్ట్ చేయవలసిన బ్యారేజీని ఈరోజు ఫుల్ స్టోరేజ్‌కి తీసుకొచ్చి అవి క్రుంగిపోవడానికి, కుశించిపోవడానికి, ఈవేళ breach కావడానికి ఆస్కారం ఏర్పడింది. అప్పటి ఇరిగేషన్ మినిస్టర్ intentionally he did not consider the Report of Expert Committee. అదే మనం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటి అనుకున్నాము. The Irrigation Minister allowed the then Chief Minister to fulfil his desire. అంటే, మామ కళ్లలో ఆనందం చూడడానికి అల్లుడుగారు తాపత్రయపడ్డారు. అడ్డదారులు తొక్కారనేది అందరికీ అర్థమైన విషయం. So It is a clear impeachment of the then Chief Minster as well as the Irrigation Minister. The Irrigation Minister has instructed the adoption of the secant pile technology in the meeting without proper preparation. కాంట్రాక్టర్లు lumpsum ఇచ్చారు termకి ఇవ్వలేదు. CWC రికమండేషన్ పక్కన పెట్టారు. అసలు అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లు ఎక్కడ కట్టాలి? WAPCOS చెప్పినదానికి, వాళ్లు కట్టిన దానికి చాలా వ్యత్యాసం ఉంది. అసలు WAPCOS రిపోర్టు మీద బేస్ చేసుకున్నాము అంటున్నారు కదా ! మేడిగడ్డ అంటే వాళ్లు Location చెప్పారు గానీ అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ విషయంలో అసలు వాళ్లు చెప్పిన లొకేషన్‌కు వీళ్లు కట్టిన బ్యారేజీ లొకేషన్‌కు చాలా వ్యత్యాసం ఉన్నది. దానిలో కూడా మతలబు ఉన్నది. అసలు O&M activity లేదు. Barrages were used as

reservoirs, ఇందులో పొలిటికల్ లీడర్స్ బాధ్యత ఎంత ఉంది అనేది ఒకసారి ఆలోచన చేయండి. దానితోబాటు IAS Officers, Engineers, ENC, C.E, SE, EE., అందరి పేర్లు ఇందులో ఉటంకించడం జరిగింది. కాంట్రాక్ట్ సంస్థలు L & T, WAPCOS, Navayuga...,

12.20 రా. నేను ఒక్కటే ఏమి చెబుతున్నానంటే, చిన్న రాష్ట్రం, కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం, అప్పుడే బాలారిష్టాలు దాటుతున్న రాష్ట్రం, బాల్యం నుంచి కౌమార దశకు పోతుంటే ఇంత పెద్ద ఎత్తున 87వేల 500కోట్ల రూపాయలు అప్పు చేసి ఈ ప్రాజెక్టును రెండు మూడు సంవత్సరాల్లోనే పూర్తి చేయాలనే దురాశతో ముందుకు పోవడంతో ఈ రోజు నష్టాన్ని ఎవరూ పూడ్చలేని పరిస్థితి వచ్చింది. కాబట్టి నష్టాన్ని ఎవరి నుంచి రికవరీ చేయాలన్నది మనం ఆలోచన చేయాలి. ఏజెన్సీ నుంచి రికవరీ చేయాలా లేక అవినీతికి పాల్పడ్డకేసీఆర్ కుటుంబం నుంచి మనం రికవరీ చేయాలా అనేది స్థూలంగా మనం ఒక ఆలోచనకు రావాల్సిన అవసరమున్నది. అట్లానే I am going to conclude. ఇప్పుడు NDSA reportలో లోపాలు బయటపడ్డాయి. ఈ CAG reportలో financial irregularities బయటపడ్డాయి. Vigilance and Enforcement reportలో Engineering officials దానితోబాటు ఎవరెవరు తప్పు చేశారని.., నేను ఒక్కటే అడుగుతున్నాను. ACB ride చేస్తే అప్పటి ఈ.ఈ. గారు శ్రీధర్ గారి ఇంట్లో 200కోట్ల రూపాయల అక్రమాస్తులు దొరికాయి. కేవలం ఒక్క ఈఈ గారి ఇంట్లో 200కోట్ల అక్రమాస్తులు దొరికితే, అప్పటి ఈఈ అవినీతి పరుడవుతాడు, ముఖ్యమంత్రి నీతిమంతుడు ఎట్లా అవుతాడు అనేది ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరమున్నది అధ్యక్షా.

అప్పటి ఈ.ఎన్.సి గారు హరిరామ్ గారి ఇంట్లో 400 కోట్ల disproportionate assets దొరికితే అప్పటి ముఖ్యమంత్రి గారికి సంబంధం లేదా అధ్యక్షా. వారు ఎట్లా నీతిమంతులవుతారో ఒకసారి ఆలోచన చేయండి. ఇవాళ rampant and brazen procedural lapses and financial irregularities, colossal waste of public money వ్యక్తిగత నిర్ణయాల వల్ల ఈ ప్రాజెక్ట్ గుదిబండగా మారిందని నుస్పష్టంగా ఈ కమిషన్ చెప్పడం జరిగింది. నేడు ఇవన్నీ ఒక ఎత్తైతే దీనికి ప్రత్యామ్నాయం ఏంటి అనేది మనం ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరమున్నది.

ఈ రోజు తుమ్మిడిహట్టి దగ్గర నీళ్ళు లేవని చెప్పడం శుద్ధ అబద్ధం. The reason that there is no availability of water at Tummidihatti, for that reason the construction of barrage was shifted from Tummidihatti to Medigadda does not appear to be sincere and honest. దానిలో చిత్తశుద్ధి లేదు, నిబద్ధత లేదు, మీరు కావాలనే ఈ ప్రాజెక్టును మేడిగడ్డలో కడుతున్నారని ఈ రిపోర్టు తెలపడం జరిగింది.

ఈ సంవత్సరం ప్రాణహిత ద్వారా గోదావరిలో కలిసిన నీళ్ళు ఎన్నో తెలుసా అధ్యక్షా. చాలామంది తుమ్మిడిహట్టి దగ్గర నీళ్ళు లేవని అంటారు. మేము లెక్కవేశాము. గోదావరిలో మేడిగడ్డ దగ్గర ఇటువైపు ఎగువ గోదావరిలో వరదనే రాలేదు, మొన్ననే వరద వచ్చింది, దిగువ గోదావరిలో చాలా నీళ్ళు ఉన్నాయి. ఎక్కడ నుంచి వచ్చినట్టు, మొత్తం ప్రాణహిత నీళ్ళే కదా. ఈ సంవత్సరం 300 టియంసీలు ప్రాణహిత ద్వారా గోదావరిలో కలిశాయి. ఈ సంవత్సరం వచ్చిన వరద 300 టియంసీలు. మనం దేని గురించి మాట్లాడుకుంటున్నాము. 100,120,150 టియంసీల గురించి మాట్లాడుకుంటున్నాము. అసలు వాళ్ళ ఐదు సంవత్సరాల్లో వాళ్ళు లిఫ్ట చేసిన వాటరే 160 టీయంసీలు. మనకు ఒక్క సంవత్సరం వచ్చిన వరద 300 టియంసీలు. నీళ్ళు లేవని ఏవరైనా చెబితే నమ్మడం ఎట్లా అధ్యక్షా. కాబట్టి నేను ఒక్కటి చెబుతున్నాను. ఈ రోజు తుమ్మిడిహట్టి డిపిఆర్ విషయంలో ప్రభుత్వం ముందుకు పోవాల్సిన అవసరమున్నది. ఈ మేడిగడ్డ బ్యారేజీ defunct అయిపోయింది. మరి దాన్ని రిపేర్ చేస్తే అగుతుందా లేదా,

సుందిళ్ళ, అన్నారాన్ని ఎట్లా చేయాలి, దానిలో కూడా ఎట్లా there are leakages అని చెబుతున్నారు. కాబట్టి దానికి ప్రత్యామ్నాయం చూడాలి.

ఎందుకంటే, తుమ్మిడిహట్టి నుండి ఎల్లంపల్లి వరకు కొంతవరకు కెనాల్ అయిపోయింది. ఇంకా రెండు నెలలు అయిపోతే ఈ ప్రభుత్వానికి రెండు సంవత్సరాలు పూర్తవుతాయి. ఇప్పటికే ఇరవై రెండు నెలలు అయిపోయింది. కనీసం మనం డిపిఆర్ కూడా సిద్ధం చేయలేదంటే ప్రజలకు ప్రాపర్ మెసేజ్ ఇవ్వడం లేదనేది నా ఆలోచన. కాబట్టి What is the way forward? The way forward is I think it's either వార్దా నది మీద కడతారా, ప్రాణహిత నది మీద కడతారా, ఎల్లంపల్లి వరకు గ్రావిటీ ద్వారా ఎట్లా తీసుకువస్తారనేది మనం స్థూలంగా ఆలోచించాల్సిన అవసరమున్నది. దీనితో పాటు కమిషన్ ఆఫ్ ఇంక్వైరీ (సియుఐ) రిపోర్టుతోబాటు Action Taken Report కూడా జోడిస్తే..., మనకు ఒక నెల రోజులు టైం ఉంది. ఈ కమిషన్ రిపోర్ట్ వచ్చిన తరువాత టేబుల్ చేయడానికి నెల రోజుల మధ్య సమయం ఉండేది. దానితోబాటు ATR కూడా ఫైల్ చేస్తే బాగుండేదనేది నా అభిప్రాయం. ఎందుకంటే, అందరూ ప్రజలు There should be a stringent action అని కోరుకుంటున్నారు. తెలంగాణ సమాజానికి ఒక ప్రాపర్ మెసేజ్ ఇవ్వాల్సిన అవసరమున్నది. జరిగింది జరిగిపోయింది. కానీ భవిష్యత్తులో ఇట్లా పొలిటికల్ కరప్షన్‌ను ఎవరూ సహించలేరు. ఎవరైనా పొలిటికల్ కరప్షన్‌కు పాల్పడితే, అడ్డగోలుగా వ్యవహరిస్తే తగిన శిక్ష ఉంటుంది. ఎట్లైనా ప్రజలు వాళ్ళను శిక్షించారు. కానీ దాన్ని మించి చట్ట ప్రకారం వాళ్ళను శిక్షిస్తామనే ఒక బలమైన మెసేజ్ తెలంగాణ సమాజంలో ప్రవేశ పెట్టాల్సిన అవసరమున్నది. Action Taken Report విషయంలో మీరు కొంత హోమ్ వర్క్ చేసి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా stringent action possible, చట్ట పరిధిలో ఎంత stringent action possible అయితే ఆ శిక్ష వారికి పడుతుందని ఆశిస్తూ, ప్రజాధనం దుర్వినియోగం అయింది, భవిష్యత్తులో ఈ ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి మిగతా వాళ్ళు, భవిష్యత్తులో వచ్చే నాయకులు భయపడి తీరాలి. కాబట్టి ఆ మెసేజ్ కోసమైనా మనం స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకోవాలని నేను సభను కోరుతూ, అలాగే ముఖ్యమంత్రి గారిని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్యూ.

శ్రీ జి. వివేక్ వెంకటస్వామి (గనులు, కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, అందరూ మాట్లాడారు, two facts. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు actually, there is a Chief Engineer-Designs, ఈ కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ వారు పిలిచి మాట్లాడినప్పుడు Chief Engineer గారు రాష్ట్ర ప్రభుత్వం వారి సలహా అసలే తీసుకోలేదని క్లియర్‌గా deny చేశారు. ఇది కేవలం కేసీఆర్ గారు 80,000 పుస్తకాలు చదివానని చెప్పి ఆయనే డిజైన్ చేసి ఈ ప్రాజెక్ట్‌ని ఇట్లా చేయడం జరిగింది. ఈ కాళేశ్వరం ప్రాజెక్టు వలన, ఇంతకు ముందు మీకు తెలుసు, మా నాన్నగారు కాకా వెంకటస్వామి గారు ప్రాణహిత–చేవెళ్ళ రావాలని అప్పుడు రాజశేఖర రెడ్డి గారితో కొట్లాడి ఆ ప్రాజెక్టుని శాంక్షన్ చేయించడం జరిగింది, 11,000 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని మంత్రి గారు ఇప్పుడే చెప్పారు.

దీనిలో మెయిన్ సెట్ బ్యాక్ ఏదైనా నియోజకవర్గం ఎఫెక్ట్ అయిందంటే అది చెన్నూరు, because of back waters. బ్యాక్ వాటర్స్ వలన మా చెన్నూరు నియోజకవర్గం, ఇప్పుడు కూడా గత మూడు నాలుగు రోజుల్లో సుమారు 40,000 ఎకరాలు ఎఫెక్ట్ కావడం జరిగింది. So, last year కూడా State government was kind enough, నష్టపరిహారం ఇచ్చారు. కానీ ప్రతి సంవత్సరం ఇలానే అవుతుంది. దీనిలో ఫ్లడ్ బ్యాంక్స్ కడతారా, ఏమి చేస్తారో, Some solution should be provided అని నేను ఇరిగేషన్ మంత్రిగారిని కోరడం జరిగింది. లేకపోతే ఎప్పుడూ ఎంతోమంది రైతులు ఇలాగే నష్టపోతారు. Most important point as some of the speakers said ఈ డీపీఆర్‌లో ఏదైతే డిజైన్స్ చేయమని

చెప్పి వ్యాప్కోస్ వారు ఇచ్చారో ప్రభుత్వం దాని ప్రకారంగా కట్టలేదు. వారి వారి సొంత డిజైన్స్ పెట్టుకొని కట్టారు. So, definitely, Commission Report ఏదైతే ఇచ్చిందో ఎవరు నిర్ణయాలు తీసుకున్నారో వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పి నేను కూడా కోరుతున్నాను. థ్యాంక్ యూ అధ్యక్షా.

12.30 రా. **SRI A. REVANTH REDDY (HON'BLE CHIEF MINISTER):-** Hon'ble Speaker Sir, Telangana State Government has tabled a Note on construction of Barrages of Medigadda, Annaram and Sundilla of Kaleshwaram Project - Report of the Justice Pinaki Chandra Ghose Commission of Inquiry.

రాష్ట్ర ప్రభుత్వం టేబుల్ చేసిన కమిషన్ ఆఫ్ ఇంక్వైరీ రిపోర్ట్ మీద సుదీర్ఘమైన చర్చ జరిగి, చర్చలో శ్రీ భట్టి విక్రమార్క గారు, శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, శ్రీధర్ బాబు గారు, జూపల్లి కృష్ణారావు గారు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు, శ్రీ హరీష్ రావు గారు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, పాల్వాయి హరీష్ బాబు గారు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు, కూనంనేని సాంబశివ రావు గారు ఈ చర్చలో పాల్గొని చాలా అంశాలను, నివేదికలో ఉన్న అంశాలతోబాటు వారికి అందుబాటులో ఉన్న సమాచారాన్ని వీలైనంత మేరకు చర్చ జరిగింది.

చర్చలో పాల్గొన్న ప్రతి సభ్యుడికి వారు ఆశించిన దాని కంటే కూడా తమరు ఎక్కువనే సమయమిచ్చారు. ఎందుకంటే, కాళేశ్వరం ప్రాజెక్టుకి, గోదావరి జలాలకి జస్టిస్ శ్రీ పి.సి ఘోష్ కమిషన్ సబ్మిట్ చేసిన రిపోర్ట్‌కు ఉన్న ప్రాధాన్యతతో తమరు గొప్ప మనస్సు చేసుకొని రాత్రి 12.30 అయినా కూడా, ఓపికతో చర్చకి అవకాశమిచ్చి ప్రజలకి ఈ సభ పట్ల, ఈ ప్రభుత్వం పట్ల, సభలో ఉన్న సభ్యుల పట్ల ఒక గౌరవాన్ని పెంచే విధంగా ఈ చర్చను మీరు ముందుకు తీసుకెళ్ళారు. మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

గతంలో మనం చాలా సందర్భాలలో చూశాము. ప్రభుత్వం ఏదనుకుంటే అది సభ్యులకు చర్చలో పాల్గొనే అవకాశం లేకుండా, అభిప్రాయం చెప్పనీయకుండా గొంతునొక్కి, ప్రభుత్వం కావలసిన నిర్ణయం తీసుకుని సభను వాయిదా వేసుకొని పోయేది. అనాడు తమరి కుర్చీలో కూర్చున్న పెద్దలు ఎడమవైపు చూసేవాళ్ళే కాదు. అటువైపు ప్రతిపక్షం ఉంటది, వాళ్ళని చూడాలన్న ఆలోచన కూడా చేసే వాళ్ళు కాదు. ఎంతసేపున్నా ట్రెజరీ బెంచెస్ వైపే చూసి, అటువైపు చూడకుండానే చర్చను ముగించి, ఇటువైపు నుంచి ఏమి చెప్తారో దాంతోనే చర్చ ముగిసేది. కానీ తమరు ప్రతిపక్షానికి వీలైనంత మేరకు అవకాశం ఇచ్చి వాళ్ళ అభిప్రాయాలను చెప్పడానికి అవకాశం ఇచ్చారు. సరే వాళ్ళు సద్వినియోగం చేసుకున్నారా చేసుకోలేదా, వాళ్ళు ఏ విధంగా దుర్వినియోగం చేశారు అనేది వారి విజ్ఞతకే నేను వదిలేస్తున్నాను. ఈరోజు పినాకి చంద్ర ఘోష్.. ఈ కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీకి బాధ్యత తీసుకున్న వ్యక్తి, Judge of Kolkata High Court, Chief Justice of Andhra Pradesh High Court, Judge - Supreme Court of India, Member-National Human Rights Commission, 1st Lokpal of India.. ఈవిధంగా వివిధ హోదాలలో వీరు పని చేయడమే కాకుండా, వారి అత్యంత కీలకమైన తీర్పులు, చరిత్రలో నిలిచిపోయిన తీర్పులు ఇచ్చారు అధ్యక్షా. వారు ఇచ్చిన తీర్పులలో ప్రధానంగా Disproportionate assets case of Smt. V.K. Sashikala ... మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన అక్రమ ఆస్తుల కేసులలో వి.కె.శశికళను దోషిగా తేల్చారు. ప్రజాజీవితంలో జవాబుదారీ విధానాన్ని బలపరిచే తీర్పు అది.

అదే విధంగా 498-ఎ ఐపిసి గైడ్‌లైన్స్ 2014.. డౌరీ రిలేటెడ్ కంప్లైంట్లలో ఆటోమేటిక్ అరెస్టులు జరగకూడదని, ముందుగా ప్రిలిమినరీ ఎంక్వైరీ అవసరమని స్పష్టం చేశారు. చట్టం ఎక్కడైతే దుర్వినియోగం జరుగుతుందో అక్కడ

అడ్డుకునే దిశగా వారు తీర్పులివ్వడం జరిగింది. నేను ఎందుకు ఈ అంశాలను ప్రస్తావిస్తున్నానంటే ఈరోజు కమిషన్ ఇచ్చిన రిపోర్టులో ఏమైనా లోపాలుంటే ఆ లోపాలకు సంబంధించి ప్రస్తావిస్తే పరవాలేదు కానీ సభ్యులు సభలో అంత కీలకమైన బాధ్యతలు నిర్వహించిన సుదీర్ఘమైన అనుభవమున్న పినాకీ చంద్రఘోష్‌గారి గురించి తక్కువ చేసి మాట్లాడటం ఈ సభా గౌరవాన్ని పెంచదు, ఇది మంచి సాంప్రదాయం కాదు. జడ్జీలు ఇచ్చిన జడ్జిమెంట్లను పోస్టుమార్టం చేయొచ్చు, ఆ జడ్జిమెంట్లలో భిన్నాభిప్రాయలను మనం వ్యక్తం చేయొచ్చు కానీ జడ్జిమెంటు ఇచ్చిన వ్యక్తిని కించపర్చినట్లుగా అవమానించే విధంగా మాట్లాడకూడదనేది చట్టం, నేనేదో కొత్తగా చెప్పడం లేదు. అయినప్పటికీ సభ్యుడు ఆ రకంగా మాట్లాడారు.అది కూడా వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. వారి పద్ధతిని తెలంగాణ సమాజమంతా గమనిస్తున్నది.

నీళ్లు అనేవి మానవాళికి ప్రాణాధారం. ఈ నీళ్లు ఉన్నచోటనే నాగరికత పుట్టింది. నీళ్లు ఉంటేనే ప్రకృతి, ప్రగతి, మనిషికి మనుగడ, పంటలకు ప్రాణం, రైతుకు ఊపిరి. నీటి చుట్టే మన జీవన చక్రం పరిభ్రమిస్తుంది. తాగేందుకు మంచి నీళ్లు అయినా, ఆయకట్టుకు సాగునీళ్లు అయినా అందించాలంటే ఈ నీళ్లు ఉండి తీరాల్సిందే. అందుకే మనిషి చుట్టూ ఉన్న నదులు, చెరువులు, కుంటలు కాపాడుకున్నప్పుడే మన మనుగడ సాధిస్తామన్నది చరిత్ర చెబుతున్న సత్యం. అందుకే మన పురాణాలలో అపర భగీరథుడని, శివుడి తల మీద ఉన్న గంగను నేల మీదకు తెచ్చి ఈ మానవాళికి జీవనాధారం కల్పించిన అపర భగీరథుడు అని అందుకే మన పురాణాలలో పెద్దలు చర్చించుకున్నారు. అంటే నీటికున్న ప్రాధాన్యతను పురాణాల నుంచి మొదలు పెడితే రాజులు, రాజ్యాలు, ప్రజాస్వామిక దేశంలో ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు తీసుకున్న నిర్ణయాలు దీనికి సజీవ సాక్షి.

మనం ఈ తెలంగాణ ప్రాంతాన్ని ఒక చరిత్రగా చదవదల్చుకుంటే 12వ శతాబ్దంలో దాదాపుగా 800, 900 సంవత్సరాల క్రితం కాకతీయులు ఈ ప్రాంతాన్ని కాకతీయ సామ్రాజ్యంగా ఒక అద్భుతమైన రాజ్యంగా ఆనాడు పరిపాలన సాగించారు. 12వ శతాబ్దంలోనే కాకతీయులు చెరువులు, కుంటలు తవ్వడంతోబాటు గొలుసుకట్టు చెరువులను నిర్మించారు. రామప్ప చెరువు, హన్మకొండలోని పెద్ద చెరువు, పాకాల చెరువు ఒకటి కాదు, రెండు కాదు, కాకతీయుల యుగంలోనే 30వేల గొలుసుకట్టు చెరువులను నిర్మించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి ఈ ప్రాంతం వ్యవసాయ ఆధారితమైన ప్రాంతం, వ్యవసాయమే మన మన మనుగడ, మన జీవితమని కాకతీయులు నిరూపించారు. 800, 900 సంవత్సరాల క్రితం కట్టిన రామప్ప మందిరం నుంచి మొదలు పెడితే రామప్ప చెరువు, ఈరోజు హన్మకొండ పెద్ద చెరువు ఇవన్నీ కూడా ఇప్పటికీ మనుగడలో ఉన్నాయనేది మా సురేఖ అక్క, మా సీతక్క గార్లు చెప్పాలి. ఎందుకంటే వాళ్ల నియోజకవర్గాలలో ఈ ప్రాజెక్టులు ఇంకా మనుగడలో ఉన్నాయి.

ఇవే కాకుండా కాకతీయులు, రెడ్డి రాజుల యొక్క పరిపాలనలో నిర్మించిన చెరువులు వ్యవసాయానికి ఇచ్చిన ప్రాధాన్యత, నీటికున్న ప్రాధాన్యతను గుర్తించినందుకే మనం నిర్మించుకున్న కాలువలకు కాకతీయ కాలువలని మనం పేర్లు పెట్టుకోవడం జరిగింది. వెయ్యి సంవత్సరాల తరువాత కూడా ఈరోజు మనం వాళ్లను గుర్తుచేసుకుంటున్నామంటే ఆనాడు మనకు అందించిన సంస్కృతి, సాంప్రదాయాలు, వ్యవసాయం, వ్యవసాయానికి నీరు అవసరమని వాళ్లు వాటిని గుర్తించి ఆరోజు వాళ్లు ఆ ప్రాజెక్టులను నిర్మించారు. కాలువలకు బండలతో అడ్డం కట్టి పొలాలకు నీళ్లు అందించడమంటే....మనం ఇప్పుడు చెక్ డ్యాంలని కట్టుకుంటున్నాం, ఆనాడే కాలువలకు బండరాళ్లను అడ్డం పెట్టి చెక్‌డ్యాం కింద మార్చి పొలాలకు నీళ్లు అందించిన చరిత్రను కాకతీయుల చరిత్రలో మనం చూశాము. కాకతీయులు మనకు ఆదర్శంగా నిలబడ్డారు. అందుకే మనం నిర్మించుకున్న కెనాల్స్‌కి కాకతీయ కెనాల్ అని మనం పేరు పెట్టుకోవడం జరిగింది. అంతెందుకు నిజాం సర్కార్ నిజాం ఏలిన సందర్భంలో 220 సంవత్సరాలు ఈ

ప్రాంతాన్ని పరిపాలించిన నిజాం వ్యవసాయానికి నీటి యొక్క ప్రాధాన్యతను గుర్తించి ఈ ప్రాంతంలో నిజాం కట్టిన ప్రాజెక్టులు ఈరోజుకు కూడా 100, 120 సంవత్సరాల క్రిందట నిర్మించిన ప్రాజెక్టులు ఈనాడు కూడా మన రైతులకు, ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందిస్తున్నాయి. నిజాం నిర్మించిన ప్రాజెక్టు నిజాం సాగర్ కావచ్చు, ఉస్మాన్ సాగర్ కావచ్చు, హియాయత్ సాగర్ కావచ్చు, అప్పుడు కట్టినవే. ఇంత పెద్ద ప్రాజెక్టులతోబాటు వేల చెరువులను, కుంటలను ఆనాడు నిజాం సర్కార్ నిర్మించింది. అంతెందుకు నిన్న, మొన్న నేను, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఏరియల్ సర్వేకు వెళితే నిన్న, మొన్న కురిసిన 40 సెంటీమీటర్ల వర్షం అత్యధికంగా కురవడం వల్ల కామారెడ్డి, మెదక్ జిల్లాలను అతలాకుతలం చేశాయి. లక్షలాది ఎకరాల పంటలు నీటిమయమయ్యాయి, వందలాది ఎకరాల పంటలు నీటిలో కొట్టుకుపోయాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వారిని పరామర్శించడానికి అక్కడికి వెళితే వాతావరణం అనుకూలించకపోయినా ఏరియల్ సర్వేలో మేం వెళ్లి అక్కడి స్థితిగతులను, అక్కడి పరిస్థితులను మేం చూశాము. అవి చూస్తున్నప్పుడు అక్కడ ఒక ప్రాజెక్టు నిటారుగా నిలబడి కనిపించింది. ఆ ప్రాజెక్టు పేరు పోచారం ప్రాజెక్టు. 103సంవత్సరాల క్రితం 26లక్షల రూపాయలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు తెగిపోతుందేమో అని, నిండా నిండి ప్రాజెక్టు మీద నుంచి నీళ్ల ఎల్లబారినా ఆ ప్రాజెక్టు ఈ కాలమాన పరిస్థితులకు నిలబడి దాని క్రింద ఉన్న 14 గ్రామాలు వేలాది మంది ప్రజలను కాపాడడానికి 103సంవత్సరాల క్రితం నిజాం నిర్మించిన పోచారం ప్రాజెక్టు ఇంకా బలంగా నిలబడ్డది అంటే నిర్మాణంలో ఆనాడు తీసుకున్న నిర్ణయాలు, నాణ్యత..... వాటి నిర్మాణమేకాదు, నిర్వహణ కూడా నేడు చేపట్టడం వల్ల 103సంవత్సరాల తర్వాత వేలాది మంది ప్రజలను కాపాడడానికి పోచారం ప్రాజెక్టు నేడు మనకు తార్కాణం.

12.40 రా. అంటే ఒక ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో తీసుకుంటున్న ప్రాజెక్ట్ డిజైన్ కావచ్చు, ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్ కావచ్చు, ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కావచ్చు. వీటన్నింటిపట్ల ప్రత్యేకమైన శ్రద్ధతో నిర్మిస్తే ఏవిధంగా ఉంటుందో పోచారం ప్రాజెక్ట్ ఒక ఉదాహరణ అధ్యక్షా. మరి ఈరోజు మనం చర్చ చేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడం, కూలడం, లక్ష కోట్లు గోదావరి పాలవడం అంతా మూడున్నర, నాలుగు సంవత్సరాలల్లో జరిగిపోయింది. ఇంత దారుణమైన సంఘటనలు మన కళ్లముందే కట్టడం, మన కళ్లముందే కూలిపోవడం, ఆ గోదావరిలో లక్ష కోట్లు కొట్టుకపోవడాన్ని చూస్తే చర్చించుడొద్దు, కమిషన్ వేయద్దు, కమిషన్ రిపోర్టు ఇవ్వొద్దు అని ఈరోజు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వాళ్లని ఏ తెలంగాణ సమాజం ఏమనుకోవాల్నో మీరు ఒక్కసారి ఆలోచన చేయండి అధ్యక్షా.

అందుకే అధ్యక్షా, ఈరోజు ఈ సభలో ఈ అంశాలన్నింటినీ చర్చించడమే కాదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆనాటి మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు కరువు కాటకాలతో ప్రజలు అన్నమో రామచంద్ర అని మట్టి తిని బ్రతుకుతున్న రోజుల్లో, స్వాతంత్ర్యం వచ్చి చట్టాలు లేక ఆటవిక రాజ్యం ఈ దేశంలో ఏలుతున్నప్పుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు విజ్ఞతతో, వారి విశాలమైన అనుభవంతో Irrigation and Education is the priority అని చెప్పారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే ఎడ్యుకేషన్ అంటే విద్యను ఇవ్వాలి. అదేవిధంగా సాగునీటి ప్రాజెక్టులను నిర్మించాలని మొట్టమొదటి ప్రధానమంత్రి గారు పంచవర్ష ప్రణాళికలో Education and Irrigation is our priority అని చెప్పి నిర్ణయం తీసుకొని ఆనాడు దేశం మొత్తంలో భాక్రానంగల్ నుంచి మొదలుపెడితే శ్రీరాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం లాంటి ప్రాజెక్టులకు పునాదులు వేసి మొట్టమొదటి ప్రధానమంత్రి ఈ తెలంగాణ ప్రాంతంలో నిజాం సర్కారు తరువాత నిజాంసాగర్ తరువాత శ్రీరాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం లాంటి ప్రాజెక్టులను ప్రారంభించి ఈ ప్రజలను అన్నమో రామచంద్ర నుంచి ఈరోజు దేశంలోనే అత్యధికంగా వరి ధాన్యాన్ని పండించే రెండు కోట్ల ఎనభై

ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని పండించడానికి పునాదులు వేసింది మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని చెప్పి నేను అధికారికంగా ఈ సభలో చెప్పదలచుకున్నాను.

ఇది కాంగ్రెస్ పార్టీ విజ్ఞత. కాంగ్రెస్ పార్టీ విశాల ప్రయోజనాల కోసం ప్రజల్ని కరువు, కాటకాల నుండి కాపాడటమే కాకుండా ప్రపంచానికే ఆదర్శంగా నిలబడే వ్యవసాయ ప్రణాళికలను అందించిన పార్టీ ప్రభుత్వం కాంగ్రెస్. ఈరోజు ఆ ప్రాజెక్టులన్నీ కూడా మన కళ్లముందు నిలబడ్డాయి అధ్యక్షా. ఈరోజు మనం ఇలాంటి పరిస్థితుల్లో ఆ తరువాత తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రం తమిళనాడు నుంచి విడిపోయిన ఆంధ్రప్రదేశ్. ఈ రెండు రాష్ట్రాలను కలిపి 1956లో ఉమ్మడి రాష్ట్రంగా మార్చడం జరిగింది అధ్యక్షా. ఆ చరిత్ర గురించి నేను చెప్పాల్సిన అవసరం లేదు, ఇక్కడున్న ప్రతి ఒక్కరికీ తెలుసు. ఆ నెహ్రూ గారి వారసత్వాన్ని తీసుకొని ప్రాజెక్టుల యొక్క నిర్మాణాన్ని, అంతర్ రాష్ట్ర జల వివాదాలను పరిష్కరించుకొంటూ, అంతర్ రాష్ట్ర ముఖ్యమంత్రులు ఒప్పందాలు చేసుకొంటూ ప్రాజెక్టుల నిర్మాణానికి ముందుకు సాగింది ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.

1975లో మహారాష్ట్రముఖ్యమంత్రి ఎస్.బి. చవాన్ గారు, ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఖమ్మం బిడ్డ జలగం వెంగళరావు గారు 1975లో ఒప్పందం చేసుకున్నారు. గోదావరి నదికి సంబంధించిన జలాలు మహారాష్ట్రలో వార్ధా నది, వాన్‌గంగా నదీ కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆనాటి జిల్లా ఆదిలాబాద్‌లోకి ప్రవేశించినప్పుడు ప్రాణహితగా మారి తుమ్మిడిహట్టి ద్వారా మన ప్రాంతానికి ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లాలో ప్రవేశించబోతున్న ప్రాంతాన్ని ఆ ప్రాజెక్టును, ఆ నీళ్లను ప్రాణహిత ప్రాజెక్టు కింద గుర్తించారు. ఆ ప్రాణహిత మీద బ్యారేజీలు నిర్మించాలి, నీటిని మళ్లింపు చేపట్టాలి. తద్వారా రెండు రాష్ట్రాలు ప్రయోజనం పొందాలి, వ్యవసాయానికి, తాగునీటికి ఈ ప్రాజెక్టులు ఉపయోగపడాలి అని మొట్టమొదటి ఒప్పందం ఎస్.బి. చవాన్, వెంగళ్‌రావు గారి మధ్యలో జరిగింది. ఆనాడు పునాదిరాయి పడ్డది ఆ ప్రాజెక్టుకి. ఉమ్మడి రాష్ట్రంలో ఈ ప్రాజెక్టులు నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నారు.

అదేవిధంగా అధ్యక్షా, ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ తిరుగుబాటు పుడుతుంది. ఎక్కడ కాలే కడుపులు రగులుతాయో అక్కడ పోరాటాలు పురుడు పోసుకుంటాయి. దీనికి తెలంగాణ ప్రాంతం ఒక చారిత్రాత్మక నిదర్శనం. గలగలపారే జీవనదుల గడ్డ అయిన తెలంగాణ దశాబ్దాల పాటు బీడు భూములకు, బీద జీవితాలకు, కన్నీటి వలసలకు సజీవ సాక్ష్యంగా మిగిలింది. అందుకే ఇక్కడ నక్సల్బరి పోరాటాలు పురుడుపోసుకున్నాయి. మొదట భూమీ, ఆ భూమికి సాగునీరు లేకపోవడం వల్ల ప్రజల జీవితాలు దుర్భరమయ్యాయి. ఉమ్మడి పాలకుల నిర్లక్ష్యం నుండి ఉద్యమాలు పుట్టాయి. రైతుల ఆత్మహత్యల నుండి రణ నినాదాలు వెలువడ్డాయి. బీడు భూములను వదిలి బ్రతుకుదెరువు కోసం ప్రజలు ముంబాయి, దుబాయి వలసలు పోయారు అధ్యక్షా. ఈ వలసలు, ఈ పేదరికమే. ఈ ఆకలి కేకలే తెలంగాణ ఉద్యమానికి పునాదులైనాయి అధ్యక్షా. ఈ ఆకలి కేకల నుంచి పుట్టుకొచ్చిన తెలంగాణ ఉద్యమం ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీల నుంచి అక్కడి విద్యార్థినీ, విద్యార్థులు ప్రాణ త్యాగం చేసి అమరులై ఆకాశంలో నక్షత్రాలై వెలిగి ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది. ఈ ఆకాంక్షలకు, ఈ త్యాగాలకు, ఈ అమరవీరుల త్యాగాలకు ప్రధానమైన కారణం సాగునీరు ప్రధానమైన అంశం. ఈ తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తే తమ జీవితాల్లో వెలుగు వస్తుంది. తమ ప్రాంతం పసిడి పంటలతో విరాజిల్లుతుందని చెప్పి వందలాది మంది ఆత్మ బలిదానాలు చేసుకుని తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు జరుగుతున్న పరిణామాలను మీరొక్కసారి ఆలోచన చేయండి అధ్యక్షా.

ఆనాడు చేసుకున్న ఒప్పందాలు వెంగళరావు గారి ఒప్పందాల తరువాత మళ్ళీ 2004 సంవత్సరంలో కరువు, కాటకాల నుంచి పేలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, కాలిపోతున్న మోటర్లు, ఆత్మహత్యలకు పాల్పడుతున్న తెలంగాణ రైతాంగం యొక్క జీవితాలలో వెలుగులు నింపాలని శ్రీమతి సోనియా గాంధీగారి నేతృత్వంలో ఏర్పడ్డ యుపిఎ–1 ప్రభుత్వం డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో జలయజ్ఞాన్ని ప్రారంభించి ఆనాడు చేసుకున్న ప్రాణహిత ప్రాజెక్టు ఒప్పందాలను తిరిగి 2007–08లో మళ్ళీ పునరుజ్జీవనం పొందినవి. ఆ విధంగా ఈ ప్రాజెక్టుకు పునాదులు పడ్డాయి. ఆ ప్రాజెక్టుకి ఆనాడు తీసుకున్న నిర్ణయం, ప్రాజెక్టు యొక్క అంచనాలు.. ప్రాణహిత నుంచి మొదలుపెడితే చేవెళ్ళ అధ్యక్షా.. చేవెళ్ళ ప్రాంతానికి తమరికున్న అనుబంధం ఇక్కడున్న వాళ్లందరికీ తెలుసు. చేవెళ్ళనే కాదు, పరిగి, వికారాబాద్, తాండూరు వరకు నీటిని తరలించాలని ప్రాణహితలో ప్రాజెక్టులు తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజీ నిర్మించి తద్వారా నీటిని తరలించడం ద్వారా శ్రీపాద ఎల్లంపల్లికి తెచ్చి అక్కడ నుంచి మిడ్ మానేరు కానీ ఇతర ప్రాంతాలకు తెచ్చి మన చేవెళ్ళ– ప్రాణహిత వరకు తీసుకురావాలని ఆనాడు ప్రాజెక్టులను నిర్మించారు. ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టుకు వెంకటస్వామి గారి ఆలోచన, సూచన వల్ల డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి పేరు ఆనాడు మనం పెట్టుకోవడం జరిగింది. ఆ ప్రాజెక్టు యొక్క అంచనాలు, ఆలోచనలు 16 లక్షల 40 వేల ఎకరాలకు రూ.38 వేల కోట్ల రూపాయల అంచనాలతో ఆనాడు టెండర్లు పిలిచి, ఆ ప్రాజెక్టు పనులను ప్రారంభించి 2008లో టెండర్లై 2009లో పనులు ప్రారంభించి 2014లో తెలంగాణ రాష్ట్రం వచ్చేటప్పటికి దాదాపుగా రూ.6157 కోట్లను మనం ఖర్చు పెట్టాము. ఆ ప్రాజెక్టు యొక్క విధానము, ఆలోచన, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, నల్గొండ ఆరు జిల్లాలలో 16 లక్షల 40 వేల ఎకరాలకు సాగు నీరు అందించడమే కాదు, హైద్రాబాదు నగరానికి దాహార్తిని తీర్చడానికి ఆనాడు ప్రణాళికలు ఏసిండ్రు, 160 టిఎంసిల నీళ్లను తరలించాలని, తద్వారా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఉమ్మడి రాష్ట్రంలో జూన్ 2వ తేది 2014 కంటే ముందు రూ.6157 కోట్లను ఖర్చు పెట్టాము అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గారు ఆ ప్రాజెక్టును కొనసాగించడమే కాదు రూ.5523 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. దాదాపు 2015వ సంవత్సరం వరకు రూ.11,670 కోట్లు ఖర్చు పెట్టిన చంద్రశేఖర రావు గారు అప్పటికి పూర్తయిన తరువాత ఆయనకు అర్ధరాత్రి పూట ఎవరు ప్రత్యక్షం అయ్యారో, ఎవరు ఆలోచన చెప్పారో, ఎవరు ఆయనకి దుర్బుద్ధి కలిగించారో నాకు తెలవదు. దానికి కారణం కుటుంబ ఒత్తిడా, ఆయన ఆలోచనా, లేకపోతే కాంట్రాక్టర్లు పెట్టిన ప్రలోభమా నాకు తెలియదు అధ్యక్షా. అక్కడ బీజం పడ్డది. ఆ బీజం విష వృక్షమై తెలంగాణ ప్రాంతాన్ని కబళించింది. ఆ ఆలోచనతోని ఒక అందమైన ముసుగు, ఒక కొత్త పదాన్ని కనిపెట్టిండు. రీ డిజైనింగ్ అని. అంటే, పాత ప్రాజెక్టులను అన్నింటినీ కూడా రీ డిజైనింగ్ చేసి పునరుద్ధరిస్తము, వాటన్నింటినీ పునర్ నిర్మాణం చేస్తామని చెప్పి, ప్రాజెక్టుల రీడిజైనింగ్ అని ఒక పదం కనిపెట్టారు. ప్రాణహిత దగ్గర ప్రాజెక్టుకు సంబంధించి ఆనాడు వెంగళ్‌రావు గారు ఎస్.బి. చవాన్ గారు చేసిన ఒప్పందం.. ఆ తరువాత కిరణ్‌కుమార్ రెడ్డి గారు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారు చేసుకున్న ఒప్పందాల ప్రకారం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజీ నిర్మిస్తామని మనమంటే, 152మీటర్ల ఎత్తున మీరు ఈ ప్రాజెక్టును నిర్మిస్తే మా ప్రాంతం ఎక్కువ ముంపుకు గురవుతుంది 148మీటర్లలో నిర్మించుకోండి అని వాళ్లు చెప్పడం జరిగింది. ఏరోజు కూడా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడ ప్రాజెక్టు నిర్మించొద్దు అని అభ్యంతరాలు పెట్టలేదు. మహారాష్ట్ర ప్రభుత్వం యొక్క అభ్యంతరం అల్లా 152మీటర్ల ఎత్తున నిర్మిస్తే మా ప్రాంతం

ఎక్కువగా ముంపునకు గురవుతుంది. కాబట్టి, 148మీటర్ల ఎత్తున నిర్మించుకున్నా, ప్రాజెక్టులు చిన్న, చిన్న మార్పులు చేసుకుంటే మీకు కావాల్సిన 165టిఎంసిల నీళ్లు వస్తాయని సాంకేతిక నిపుణులు, సెంట్రల్ వాటర్ కమిషన్ నివేదికలు ఇవ్వడం జరిగింది.

12.50 రా. 2009లోనే..., నేను ఇంతకుముందే చెప్పినా. ఎక్కువ వివరాల జోలికి వెళ్ళదలచుకోలేదు. ఇంతకుముందే నేను మీముందు ప్రస్తావించాను. 2009లోనే సెంట్రల్ వాటర్ కమిషన్ స్పష్టంగా రాసింది, 235 టీ.ఎం.సి. నీటి లభ్యత ఉంది అని. 2014లో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 24.10.2014 నాడు తిరిగి 205 టీ.ఎం.సి. నీటి లభ్యత ఉంది, మీకు క్లియరెన్సులు ఇస్తున్నాము, మీరు ప్రాజెక్టులు నిర్మించుకోండి అనిచెప్పి సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియర్‌గా మనకు అనుమతులిచ్చినట్లు జలశక్తి మినిస్టర్ ఉమాభారతి గారు మనకు లేఖ రాయడం జరిగింది అధ్యక్షా.

అభ్యంతరమల్లా, చర్చలల్లా... నాటి విద్యాసాగర్ రావు గారు, తెలంగాణ ప్రాజెక్ట్స్ ఇన్‌ఛార్జ్ ఆరోజు ఇతర అధికారులతో కలిసి అధ్యక్షా, మహారాష్ట్రప్రభుత్వంతో కూర్చొని చర్చలు చేసిన్రు. చర్చలు చేసిన తరువాత వాళ్ళు తీసుకున్న నిర్ణయమేంది? అనంటే, నూట నలభై ఎనిమిదా? నూట యాభైయా? నూట యాభై రెండా? ఎక్కడ కడితే ఎంత మునుగుతుంది? దీనికి సంబంధించిన వివరాలను మనం చర్చించుకోవాలని పూణెకు సంబంధించిన సంస్థకు ఆరోజు ఆదేశాలివ్వడం జరిగింది. దీనివల్ల ముంపు ఎంత ఉంటుంది? నష్టం ఎంత ఉంటుంది? మహారాష్ట్రను ఒప్పించడానికి ఏమి కావాలి? అని తెలంగాణ రాష్ట్రము, అదేవిధంగా మహారాష్ట్రకు సంబంధించిన నిపుణులు కలిసి కూర్చొని పది నుంచి పదిహేను రోజులలో వాళ్ళు నివేదిక ఇవ్వాలి... ఆరోజు వాళ్ళు చేసుకున్న ఒప్పందం ప్రకారం... అధ్యక్షా, తుమ్మిడిహట్టి వద్ద నిర్మించే బ్యారేజ్ ఎత్తు, పారామీటర్లను ఖరారు చేసే బాధ్యతను ఒక టెక్నికల్ కమిటీకి అప్పగించారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 152 మీటర్ల ఎత్తు నిర్ణయించగా తమ ప్రాంతంలో ముంపు తగ్గించేందుకు 148 మీటర్లే ఉంచాలని మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. ముంపుపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని టెక్నికల్ కమిటీ పూణెలోని సి.డబ్ల్యూ.పి.ఆర్.ఎస్. అనే సంస్థకు అప్పగించింది. ఈ సంస్థ 10, 15 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని కూడా ఆరోజు చర్చించింది అధ్యక్షా.

ఒకపక్కన అన్ని రకాలుగా తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టుని నిర్మించుకొని, తుమ్మిడిహట్టి నుంచి నాలుగు ప్యాకేజీల క్రింద ఆదిలాబాద్ జిల్లాకు దాదాపుగా 1 లక్ష 60 వేల ఎకరాలకు నీళ్ళు అందించుకుంటూనే, శ్రీపాద ఎల్లంపల్లిలో నీటిని నింపుకొని అక్కడ్నుంచి తరలించుకుంటూపోతే 6 జిల్లాలకు 16 లక్షల 40 వేల ఎకరాలకు ఆయకట్టుకు ఇవ్వడమే కాదు, హైదరాబాదు దాహార్తిని తీర్చడానికి ప్రణాళికలుండె. ఆ లిఫ్ట్‌ల్లో..., తుమ్మిడిహట్టి నుంచి తెచ్చుకునే దానిలో ఒకే ఒక లిఫ్ట్, అది 19 మీటర్లు.... హరీష్‌రావు గారు 38 మీటర్లన్నారు. పోనీ వారనుకున్నట్లే..., శ్రీపాద ఎల్లంపల్లి గుండెకాయ ఫర్ గోదావరి వాటర్స్. గోదావరి ప్రాంతంలో ఎక్కడికి వెళ్ళాలన్నా, రక్త ప్రసరణ గుండెకొచ్చి, గుండె నుంచి ఇతర మానవ అవయవాలకు అన్నిటికీ ఏవిధంగానైతే రక్త ప్రసరణ జరుగుతుందో, గోదావరి నదీ జలాలు..., అవి ప్రాణహిత చేవెళ్ళ కావచ్చు, పెన్‌గంగా కావచ్చు, వార్ధా కావచ్చు, ఇతర ప్రాజెక్టులు ఏవున్నా ఈరోజు శ్రీపాద ఎల్లంపల్లి దగ్గరికి వచ్చిన తరువాత అక్కడ్నుంచి ఇతర ప్రాంతాలకు మనం తరలించాల్సిన అవసరముంది. తుమ్మిడిహట్టి నుంచి శ్రీపాద ఎల్లంపల్లికి రావాలంటే ఒకే ఒక లిఫ్ట్, చిన్న లిఫ్ట్ పెట్టుకుంటే, 160 టీ.ఎం.సీ.లు ఎత్తి పోసుకోవడానికి క్లియర్‌గా ఉన్న ప్రాజెక్టుల పనులు చేయడమే కాకుండా..., అక్కడ అవకాశముండె. కానీ, అట్ల చేయకుండా, పైనుంచి క్రిందకు ఒడిసి పట్టుకుంటా గ్రావిటీ ద్వారా నీళ్ళు తెచ్చుకునే అవకాశమున్నా, ఆ ప్రాజెక్టుని పూర్తిగా మొత్తం ఆపేసి చంద్రశేఖర్ రావు గారు క్రిందికెళ్ళిండు అధ్యక్షా. దానికి వ్యాప్కోస్ సంస్థ చెప్పింది అంటుండు. వ్యాప్కోస్ సంస్థ చెప్పలేదు అధ్యక్షా.

తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు కట్టడానికి కూడా కేంద్ర ప్రభుత్వరంగసంస్థ అయినవ్యాప్కోసే నివేదికఇచ్చింది. ఆనాటి కాంగ్రెస్ పార్టీ రాజశేఖర రెడ్డి గారు అడిగిన్రు మేము...., వ్యాప్కోస్‌ని మేము తుమ్మిడిహట్టి నుంచి చేవెళ్ళ వరకు 160 టీఎంసీలు నీళ్ళు తీసుకెళ్ళాలనుకుంటున్నాం, ఇక్కడ నీటి లభ్యత ఉన్నదా? లేదా? సాంకేతికంగా ఏవిధంగా ముందుకెళ్ళాలి అనడిగితే, దానిమీద వ్యాప్కోస్ సంస్థ సంపూర్ణంగా స్టడీ చేసి, నివేదిక ఇచ్చింది, ఇది సాధ్యమే, ఇక్కడ నిర్మించుకోవచ్చు, అన్ని రకాల అనుమతులు తెచ్చుకోవచ్చు అని వ్యాప్కోస్ ఆదేశాలిచ్చింది అధ్యక్షా.

చంద్రశేఖర్ రావు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత చంద్రశేఖర్ రావు గారు కూడా వ్యాప్కోస్‌నే పిలిచిండు. అక్కడ్నుంచి మారిస్తే ఎక్కడ కట్టాలి? ఎన్ని నీళ్ళు లభ్యత ఉన్నాయి? అని అడగలేదు. స్ట్రెయిట్‌గా ఆర్డర్ ఇచ్చిండు అధ్యక్షా. నేను మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టి, అక్కడి నుండి 3 లిఫ్ట్‌లు పెట్టి నింపుకుంటా పైకితెచ్చి శ్రీపాద ఎల్లంపల్లిలో నేను పోయదలచుకున్నా, దీని మీద నివేదిక ఇవ్వు అనంటే, అధ్యక్షా, నేనొక్క మాట అడుగుతున్నా. మనమెక్కడైనా ఒక హోటల్‌కెళ్తాం భోజనానికి. అక్కడ వంట వండే వాడికి అన్ని రకాల వంటలు వస్తాయి. ఆయనకు చికెన్ బిర్యాని వండడం వస్తది, మటన్ బిర్యాని వండడం వస్తది, ఎగ్ బిర్యాని వండడం వస్తది, వెజిటబుల్ బిర్యాని కూడా వండడం వస్తది, అదేవిధంగా రొయ్యల పులుసు కూడా చేయడమొస్తది. మనం ఆర్డర్ ఇచ్చేదాన్నిబట్టి ఆ చెఫ్ అనేటోడు వంట చేసి పెడతాడు. మనం చికెన్ బిర్యాని అడిగితే రొయ్యల బిర్యాని పెట్టడు అధ్యక్షా.

చంద్రశేఖర్‌రావు గారు వ్యాప్కోస్‌ని స్పష్టంగా మేడిగడ్డ దగ్గర నేను బ్యారేజి నిర్మించదలచుకున్నా, లిఫ్టులు పెట్టదలచుకున్నా, ఆ పైన అన్నారం దగ్గర, ఆపైన సుందిళ్ళ దగ్గర నేను బ్యారేజీలు నిర్మించదలచుకున్నా, నేను లిఫ్టులు పెట్టదలచుకున్నా, నేను పంపులు పెట్టదలచుకున్నా, దీనికి నివేదిక ఈయమనంటే.., దానిమీద కూడా స్టడీ చేసి, ఓకే ఫైన్, నువ్వీడ కట్టుకుంటానంటే ఓకే కట్టుకో అన్నడు. మీరు ఒక ఆర్కిటెక్ట్‌ని ఇల్లు కట్టడానికి వికారాబాద్‌లో స్థలం చూయించి ఇల్లు కట్టాలనుకుంటున్నానంటే ఆర్కిటెక్ట్ వికారాబాద్‌లో స్థలం ఉన్నదానినిబట్టి ఎట్లా కట్టుకోవాలో సలహా చెప్తాడు. ఒకవేళ మీరు జూబ్లీహిల్స్‌లో స్థలం చూపించి ఇక్కడ ఇల్లు కట్టుకోవాలనుకుంటున్నా ఎట్లా కట్టుకోవాలని ఆర్కిటెక్ట్‌ని అడిగితే జూబ్లీహిల్స్‌లో స్థలానికి సరిపోయేవిధంగా ప్రణాళికలిస్తాడు. దానికి స్టీల్ ఎక్కడ్నుంచి తెచ్చుకోవాలి? సిమెంట్ ఎక్కడ్నుంచి తెచ్చుకోవాలి? ఎట్లా కట్టుకోవాలి? ఏం చేయాలి? ఎత్తెంత? పొడుగెంత? విడ్తెంత? ఇస్తడు. ఇయాల చంద్రశేఖర్ రావు గారు కూడా వ్యాప్కోస్‌కి స్పష్టంగా ఆదేశాలిచ్చిండు. మేడిగడ్డ దగ్గర నేను నిర్మించాలనుకుంటున్నాను, దీనిమీద నాకు నివేదిక ఇవ్వండి.. నువ్వు అడిగింది ఒకటైతే, సాంకేతిక నిపుణుడు ఇంకొకటి ఇవ్వడు కదా! మరి నువ్వు అడిగిందానికి ఆయన నివేదికిస్తే, పోనీ ఆ నివేదికనన్నా నువ్వు యాజ్ ఇట్ యీజ్‌గా ఇంప్లిమెంట్ చేసినవా? లేదు. బ్యారేజ్‌ల స్థలాన్ని మార్చిండు, పంపుల స్థలాన్ని మార్చిండు, అన్నింటిని మార్చుకుంట పోయిండు.

మరి ఈరోజు సెంట్రల్ వాటర్ కమిషన్..... అక్కడ అందుబాటులో లేదు, పైన ప్రాజెక్టులు కట్టుకుంటే 63 టీఎంసీలు పైనవాళ్ళు వాడుకుంటారు కాబట్టి, 165 లో 63 టీఎంసీలు తగ్గితే, నీకు 102 టీఎంసీలే అందుబాటులో ఉంటాయి కాబట్టి, తుమ్మిడిహట్టి దగ్గర ఒద్దు అని నిర్ణయం తీసుకున్నా అంటుండు. ఆ తుమ్మిడిహట్టి దగ్గర ఉన్న నీళ్ళే కిందికి వచ్చుకుంటా వచ్చుకుంటా వచ్చి, మేడిగడ్డ దగ్గరికి వచ్చినయి అధ్యక్షా. మహారాష్ట్ర ప్రభుత్వం ఒకవేళ పైన ప్రాజెక్టులు నిర్మించుకుంటే, 63 టీఎంసీల నీళ్ళు అక్కడ వాడుకుంటే, మేడిగడ్డ దగ్గరైనా 63 టీఎంసీలు ఆపైన పట్టుకుంటే అటే ఎళ్ళిపోతాయి కదా అధ్యక్షా. మేడిగడ్డ దగ్గరకి కొత్తగా వచ్చే నీళ్ళెక్కడివి అధ్యక్షా. ఈరోజు పైనుంచి గ్రావిటీ ద్వారా తెచ్చుకుంటే లిఫ్టులు, పంపులు తగ్గుతయి. ప్రాజెక్టు కాస్ట్ తగ్గుతుంది. కానీ, కిందికి పాయి, పాతాళం నుంచి

పైకెత్తుకుంటూ వస్తే కాస్ట్ పెరుగుతుంది. కాంట్రాక్టులు పెరుగుతయి. ఈ కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తిపడి గ్రావిటీ ద్వారా రావలసిన 160 టీఎంసీల నీటిని సింగిల్ లిఫ్ట్‌తోని తెచ్చుకోవాల్సిన నీటిని, సింగిల్ లిఫ్ట్‌తోని తెచ్చుకోవాల్సిన నీటిని, శ్రీపాద ఎల్లంపల్లిలో నింపుకోవాల్సిన నీటిని అట్లా కాదని కిందికెల్లి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల దగ్గరి నుంచి, కింది నుంచి పైకి, మేడిగడ్డనుంచి అన్నారంలో ఎత్తిపోసి, అన్నారం నుంచి సుందిళ్లలో ఎత్తిపోసి, సుందిళ్ల నుంచి ఎత్తి శ్రీపాద ఎల్లంపల్లిలో పోసిండు అధ్యక్షా. అదే నీకు తుమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్టు నిర్మించి ఉంటే, 20 పంపులు, 3460 మెగావాట్ల విద్యుత్తు అవసరముంటుండె. పంపుల కెపాసిటీ పెంచి కిందికి పోవడం వల్ల 20 పంపులు కాస్తా 26 పంపులైనయి, 3460 మెగావాట్ల విద్యుత్తు నుండి 8450 మెగావాట్ల విద్యుత్తుకు అవసరం పెరిగింది అధ్యక్షా. ఏ కాంట్రాక్టర్లకోసం ఈ పంపులు, లిఫ్టులు పెంచినని ఈరోజు మేమడుగుతున్నమధ్యక్షా.

నీటి వినియోగం పెరగలేదు. అదే 160 టీఎంసీల మీదనే ప్రాజెక్టులు రిలే అయినయి. నీటి వినియోగం పెరగలేదు, నీటి లభ్యత మారలేదు. కానీ, ప్రాజెక్టుల అంచనాలు 38 వేల కోట్ల నుంచి ఈరోజు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చెప్పినట్లు 1 లక్షా 47 వేల కోట్ల రూపాయలకు పెరిగినాయి అధ్యక్షా ఇయాల. పోనీ అక్కడికైనా, తెలంగాణ ప్రజలు నమ్మినందుకు, నమ్మించి మోసం చేసినందుకు, నట్టేట ముంచినందుకు ఆ ప్రాజెక్టైనా సక్కగ కట్టుంటే ఇయాల ఈ చర్చ ఉండేది కాదు, కమిషన్ రిపోర్టు ఉండేది కాదు అధ్యక్షా. ఆ నిర్మాణంలో స్పష్టంగా National Dam Safety Authority said that design, construction, maintenance everything is lapsed. ప్రాజెక్టు యొక్క ప్రణాళిక, నిర్మాణము, నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది, ఇది ఏమాత్రం క్షమించరాని నేరము అనిచెప్పి ఈరోజు ఎన్.డి.ఎస్.ఏ. చెప్పింది అధ్యక్షా. Not Congress Party, Not P.C.Ghose or not any other person. NDSA is the Expert Committee for National Dam Safety

1.00 ఉ. అత్యంత నైపుణ్యమున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. మనందరికి పరిమితమైన అవగాహన ఉంటది, చూస్తే పగిలిందని, కూలితే కూలిందని, పొంగిపోతే పొంగిపోతదని అనిపిస్తది. కానీ, సాంకేతిక నైపుణ్యమున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ స్పష్టంగా చెప్పింది. ప్రభుత్వం ఈ విధంగా డిజైన్లు చేయడంగానీ, కన్‌స్ట్రక్షన్ చేయడంలోగానీ మెయింటెనెన్స్ చేయడంలో వైఫల్యం చెందింది కాబట్టి, ఈ ప్రాజెక్టులు కుంగిపోయినయి, దీనికి కారణం ప్రభుత్వమే. ఇందులో ఉన్న సాంకేతిక నిపుణులు తీసుకున్న సాంకేతికపరమైన అంశాలు టెక్నాలజీని change చేయడాన్ని, వీటన్నింటినీ కూడా తప్పు పట్టింది. ఈరోజు తప్పుబట్టిన NDSA రిపోర్టును NDA రిపోర్ట్ అంటాడాయన. ఆయనకున్న తెలివితేటలన్నీ ఉపయోగించి ఈరోజు వారీవిధంగా... దీనికంతా కారణం ఏంది? 2015లో ఆయనకు ఖచ్చితంగా ఎవరో కలలో వచ్చి ఉంటారు. ఒకప్పుడు ప్రపంచ దేశాలలో ఆగర్భ శ్రీమంతుడు నిజాం ప్రభువు, ఆయన కంటే శ్రీమంతుడు కావాలన్న కోరిక, 220 సంవత్సరాలు ఈ ప్రాంతాన్ని హైదరాబాద్ రాజ్యాన్ని పరిపాలించిన నిజాం నౌక చంద్రశేఖర్ రావు గారు ఆయన కొడుకు, ఆయన మనవడు, ఆయన తరువాతి తరాలు 200 సంవత్సరాలు ఈ ప్రాంతాన్ని పరిపాలించడానికి ప్రపంచంలో ఆగర్భ శ్రీమంతులు కావడానికి ఒక దురాశతోని, దుర్బుద్ధితోతుమ్మిడిహట్టి దగ్గర నిర్మించిన ప్రాజెక్టును మేడిగడ్డకు తీసుకువచ్చిండు. మేడిగడ్డకు తీసుకువచ్చి నిర్మించిన ప్రాజెక్టు నాణ్యతా లోపాల వల్ల, నిర్వాహణ వల్ల కుప్ప కూలిపోయింది. ఇవన్నీ కూడా మేము చెప్పింది కాదు. వారి ప్రభుత్వంలోనే, వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆనాడు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలన్నీ బయటపడ్డాయి. ఈ విషయాన్ని ఇంజనీరింగ్ అధికార్లు హెచ్చరించినా, ప్రభుత్వం దాచిపెట్టింది. మేడిగడ్డ బ్యారేజీ వద్ద సీసీ బ్లాక్ డ్యామేజ్‌లను వెంటనే సరిచేయాలని తారీకు చెబుతున్నా.. 18.05.2020 రోజున కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీవీ రమణా రెడ్డి, ఎల్ యండ్ టి ప్రాజెక్టు

మేనేజర్‌కు లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగిన తరువాత చంద్రశేఖర్ రావుగారు సాగునీటి పారుదల శాఖామంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టులో ఉన్న లోపాలను 18.05.2020 రోజున కాళేశ్వరం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీవీ రమణా రెడ్డి, ఎల్ యండ్ టి ప్రాజెక్టు మేనేజర్‌కు లేఖ రాసిండు. అప్పుడే బ్యారేజిలో లోపాలు బయటపడ్డాయి. కానీ, ఏజెన్సీలు కాంట్రాక్టర్ కంపెనీలతో కుమ్మక్కవడంతో అధికార్లకు అజమాయిషీ లేకుండా పోయింది. ఎందుకంటే, ఈ కాంట్రాక్టర్లు ఇచ్చిన కమీషన్‌లకు లొంగిపోయి కాంట్రాక్టర్లకి, ఆనాటి ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు అజవాయిషీ లేకపోవడం, వాళ్ళను నియంత్రించడము, లేకపోతే, ఇందులో జరిగిన లోపాలను సరిదిద్దడానికి, ఒత్తిడి చేసే శక్తి సన్నగిల్లడము, వీళ్ళు అవినీతికి పాల్పడడము వల్ల దెబ్బతిన్నది. నేనీరోజు తమ ద్వారా చంద్రశేఖర్ రావుగారిని, హరీష్‌రావుగారిని అడుగుతున్నాను. 2020 సంవత్సరంలో మేము అధికారంలో లేము కదా, 18.05.2020 నాడు మీ ప్రభుత్వం, మీ అధికారి, మీ డెప్యూటీ ఇంజనీర్ స్పష్టంగా మేడిగడ్డలో సమస్యలు ఉన్నాయి అని చెప్పి లేఖ రాస్తే మీరెందుకు చర్యలు తీసుకోలేపోయారు? అంటే, ఆరోజుకే బయటపడ్డ లోపాల మీద మాట్లాడకపోవడం వల్ల, ఆ నిర్వహణలో లోపం వల్ల జరిగిన నష్టాన్ని మీరు సరిదిద్దకపోవడం వల్ల, చివరికి కాళేశ్వరం కుంగిపోవడం, మొత్తం తెలంగాణకే అరిష్టంగా మారిన మాట వాస్తవం కాదా అధ్యక్ష? నిజాలు ఈ విధంగా మీ కళ్ళ ముందరే ఉంటే ఈరోజు మమ్మల్నందరినీ కూడా తప్పుపట్టే విధంగా, మమ్మల్ని ప్రశ్నించే విధంగా, మేమేదో తప్పు చేసినట్లు, మేమేదో కక్ష కట్టినట్లు, మేమేదో కక్షసాధింపులో భాగంగా ఈ కమిషన్‌ని నియమించినట్లు మాట్లడితే ఇది సమంజసమా? అదే విధంగా, వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడే, ఆనాడు స్పష్టంగా NDSA రిపోర్ట్ ఇచ్చింది. NDSA రిపోర్ట్ ఏమిచ్చింది? 21.06.2019న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించారు. నాలుగేండ్లకే 28 అక్టోబర్, 2023న మేడిగడ్డలో ఏడవ బ్లాక్ మునిగిపోయింది. మొత్తం ఆరు పీయర్లు కూలిపోయాయి. మరుసటి రోజున అక్టోబర్ 29న ప్రాజెక్ట్ ఏ.ఇ. మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో FIR నమోదు చేశారు. అప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కదా? మేమెవరం చేయలేదే? మీ ప్రభుత్వంలో కుంగిపోయిందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది మీరే కదా అధ్యక్ష? ఇందులో ఎవరి కుట్ర ఉంది? ఎవరి కుతంత్రముంది? ఎవరి ప్రమేయం ఉంది? ఎవరు ఈ రకమైన కార్యక్రమాలను చేపట్టినో జవాబు చెప్పవలసిన బాధ్యత వాళ్ళ మీద లేదా అధ్యక్ష? అదే విధంగా, 22.10.2023న NDSA ఒక కమిటీని నియమించింది. మేడిగడ్డ బ్యారేజిలో పియర్స్ పొంగిపోయేందుకు దారి తీసిన కారణాలపై విచారణ జరిపింది. బ్యారేజీని పరిశీలించింది. 2023 నవంబరు 1వ తేదీన NDSA తమ నివేదికను తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించింది. అప్పటి ప్రభుత్వం ఈ నివేదికను తొక్కిపెట్టింది, పట్టించుకోలేదు. 2023 నవంబరు 1 నాడు ఈ రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుగారే ముఖ్యమంత్రి కదా, మీరునప్పుడే, మీరే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మీరున్నప్పుడే NDSA నివేదిక ఇచ్చింది. లోపభూయిష్టంగా ఉన్నది, మీరు చేసిన డిజైన్ కానీ, కన్స్‌ట్రక్షన్‌గానీ, మెయింటెనెన్స్ లోపభూయిష్టంగా ఉందని చెప్పి ప్రాథమిక నివేదిక మీరు ముఖ్యమంత్రిగా ఉనప్పుడు ఇచ్చారు కదా అధ్యక్ష. మరి ఉత్తమ్ కుమార్ రెడ్డిగారి పాత్ర, భట్టి విక్రమార్క గారి పాత్ర ఆ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీధర్‌బాబు గారి పాత్ర, నా పాత్ర ఏముంది అధ్యక్ష ఇందులో? మీరున్నప్పుడు జరిగిన ఈ పరిణామాలన్నింటినీ సరిహద్దు వాగా బార్డర్‌లో ఏ విధంగానైతే పోలీసులు ఇండియా–పాకిస్థాన్ సరిహద్దులో భద్రతా దళాలు ఏ విధంగా ప్రహారా కాస్తాయో, ఈ మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోయిన ప్రాంతంలో చుట్టూత కొన్ని కిలోమీటర్ల పరిధిలో పిట్ట కూడా ఎగరకుండా, మనిషికూడా కదలకుండా, పోలీసులను అడ్డుపెట్టి నియంత్రించి, ఎవరినీ రానీయకుండా అడ్డుకున్న మాట వాస్తవం కాదా అధ్యక్షా? ఆనాడు నేను, రాహుల్ గాంధీ

గారు, శ్రీధర్‌బాబుగారు మేమందరం వెళ్తామంటే పర్మిషన్లు ఇవ్వకపోతే ఏదేమైనా వెళ్ళి తీరుతామని మేము ముందుకు వెళ్ళి ప్రజలకు వాస్తవాలను కళ్ళకు కట్టినట్లుగా చూపించి మాట వాస్తవం కాదా? ఆరోజే మేము చెప్పడం జరిగింది. ఖచ్చితంగా సిట్టింగ్ జడ్జి చేత విచారణకు ఆదేశిస్తామని. అధికారంలోకి వచ్చిన తరువాత సిట్టింగ్ జడ్జికోసం అడిగితే హైకోర్ట్ చెప్పింది, సిట్టింగ్ జడ్జిలు లేరు, జడ్జిలు మాకే తక్కువ ఉన్నారు. మీరు కావాలంటే రిటైర్డ్ జడ్జిను అపాయింట్ చేసుకోండని చెప్పారు. అందుకే రిటైర్డ్ సుప్రీం కోర్ట్ జడ్జ్ పి.సి.ఘోష్‌ని ఎన్‌క్వైరీ కమిషన్ క్రింద అపాయింట్ చేశారు, ఈరోజు నివేదిక తెచ్చిన్రు. నివేదికలో చాలా అంశాలున్నాయి. 665 పేజీల నివేదికనిచ్చారు. దానికి సంబంధించి short discussion కోసం ఒక నోట్.. మా ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు కొన్ని రోజుల నుండి నిద్రపోకుంటా ఈరోజు ఆ నివేదికను చేసి చర్చ కోసం ఇక్కడ పెట్టారు.

(హర్షధ్వానాలు)

ఒకటి..తుమ్మిడిహట్టి నుండి మేడిగడ్డకు మార్చడానికి ప్రధానమైన నిర్ణయాలు మొత్తం చంద్రశేఖర్ రావుగారే తీసుకున్నారు. దీనికి ప్రధానమైన కారణం చంద్రశేఖర్ రావుగారేనని నివేదిలో చెప్పింది. నేను స్థూలంగా చెప్పదలచుకున్నాను.

సాంకేతిక నిర్ణయాలు secant piles cut off technology కి Indian Standard అంటే ఇప్పుడేదైతే సాంకేతిక నైపుణ్యంతోని నిర్మించారో, Indian Standards లో దానికేమి recognition లేదు. Technology ని మార్చింది, హరీష్ రావుగారు. అంటే, ఒక విధంగా నిర్మించాల్సిన సాంకేతిక నైపుణ్యాన్ని ఇంకొక విధంగా మార్చడం ద్వారా ఈరోజు అది కుప్పకులడానికి కారణమైంది. అదే విధంగా, మనం ఇల్లు కట్టుకుంటే పునాది తీసుకుంటాం, భూమి గట్టిగా తగిలే వరకు కిందికిపోతాం. ఒక వేళ భూమి గట్టిగా తగలకపోతే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. ఆనాడు సర్ ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం మీద కట్టిన బ్యారేజు, అక్కడి నుంచి పైకి వాళ్ళు స్టడీ చేసుకుంటూ వచ్చి, ఇచ్చంపల్లి దగ్గర మళ్ళీ ప్రాజెక్టు కట్టాలి. ఎక్కడ కూడా భూమి సరైన విధంగా లేదు. భూమిలో లోపాలున్నాయి. ఇక్కడ ప్రాజెక్టులు కట్టవద్దని సర్ ఆర్థర్ కాటన్ ఆనాడు మనకు క్లియర్‌గా దీని మీద నివేదిక ఇచ్చిండి అప్పుడే. అప్పుడు కట్టాలనుకున్నాడు. ఆయన వచ్చినాక చాలా మంది చచ్చిపోవడం వల్ల ఆయన్ని తెలంగాణ ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టడానికి ఆనాడు వీలు లేకపోయింది.

ఈరోజు నేనొక మాట చెప్పదలచుకున్నా అధ్యక్ష. సర్ ఆర్థర్ కాటన్ మనందరికీ తెలుసు. వారు ఎవరు? బ్రిటీష్ అధికారి. ఈ దేశాన్ని దోచుకోడానికి, పాలించడానికి వచ్చిన ఈస్ట్ ఇండియా కంపెనీకి సంబంధించిన ప్రతినిధులు బ్రిటీషర్స్ వ్యాపార ముసుగులో వచ్చి ఈ దేశాన్ని ఆక్రమించుకొని ఈ దేశాన్ని దోచుకొని, ఈ దేశాన్ని పరిపాలించిన వారు. సర్ ఆర్థర్ కాటన్ బ్రిటీష్ హయాంలో అధికారి. ఈ ప్రాంత రైతుల కష్టాలని చూసి ఆయనే స్వయంగా గుర్రంపై రాజమండ్రి సమీపంలో అటవీ ప్రాంతంలో పర్యటించి, 1847లో ధవళేశ్వరం బ్యారేజును నిర్మించారు. గోదావరి నదికి అడ్డంగా ఆనకట్ట కట్టి నీళ్ళను డెల్టా ప్రాంతానికి మళ్లించి వేలాది ఎకరాలకు సాగునీటిని అందించారు. తెలుగు ప్రజలు కాటన్ దొరను..సర్ ఆర్థర్ కాటన్‌ను కాటన్ దొర అని ఒక గొప్ప బిరుదు ఇవ్వడమే కాదు, దేవుడిలాగా విగ్రహాలు పెట్టి ఆయనను పూజించిన, కొలిచిన సంస్కృతి మనకుంది అధ్యక్షా.

1.10 ఉ. త్రాగడానికి సాగునీరుని అందించిన బ్రిటిష్ ప్రతినిధి అయిన సర్ ఆర్థర్ కాటన్‌ని దొరా అని పిలవడమే కాకుండా దేవుడిలా ఆయన విగ్రహాలు పెట్టి పూజిస్తున్నాము. ఇప్పుడు కూడా ట్యాంక్‌బండ్ మీద సర్ ఆర్థర్ కాటన్ విగ్రహం కూడా ఉన్నది అధ్యక్షా. అంటే ఒక మేలు చేస్తే ఎన్ని తరాలైనా మరవని జాతి మనది. మన కోసం, మన సాగునీటి కోసం సహకరించిన వాళ్లను దేవుడిలా పూజించే సంస్కృతి ఉన్న మనం సర్ ఆర్థర్ కాటన్‌ని ఈరోజుకూ మనం కొలుస్తున్నాము.

మరి దోచుకోడానికి వచ్చిన బ్రిటిషర్స్‌ని, వారి ప్రతినిధిని మనకు నీళ్ళు అందించినందుకు దొరగా, దేవుడిలా భావిస్తే, దొరకి పుట్టిన అని గొప్పగా చెప్పుకునే చంద్రశేఖర రావు గారు, ఆ దొరలో ఒకింతైనా ఈ ప్రజలకు సేవ అందించాలని ఆలోచన చేసి ఉంటే ఇంత దుర్మార్గమైన కార్యక్రమాలకి పాల్పడుతుండెనా?

ఆనాడు ప్రజలకు సేవను అందించిన సర్ ఆర్థర్ కాటన్ 'దొర' అయితే, ఈనాడు పుట్టుకతోనే దొర అని చెప్పుకునే చంద్రశేఖర రావు గారు దోపిడీ దొంగగా మారి తెలంగాణా సొత్తును లక్ష కోట్లు కొల్లగొడితే, ఇది ప్రజాస్వామిక దేశం కాబట్టి ఆయన్ని నడి బజార్లో ఉరి తీయలేదు. రాళ్ళతోని కొట్టి చంపలేదు. దానిపై విచారణ చేసి, సహేతుకమైన అవకాశం కల్పించి, ఈరోజు సభలో ఆ నివేదిక పెట్టి మీరు కూడా మీ అభిప్రాయం చెప్పండి, మీ అందరి అభిప్రాయం విన్న తరువాత మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటదని మేమంటే, అది కూడా మా బలహీనతగా చర్చలు చేస్తే ఎట్లా అధ్యక్షా?

వాస్తవాలు ఈ విధంగా ఉండి, ఇన్ని ఉన్నా కానీ ఒక పద్ధతి ప్రకారం ఈరోజు ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్న మేము బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. భవిష్యత్తు తరాలు మమ్మలని తప్పు పట్టొద్దు, ఎక్కడైన కోపంతోనో, ఆవేశంతోనో లేకపోతే ఏదైనా తొందరపాటుతో నిర్ణయం తీసుకుంటే, తిరిగి వాటిని రీప్లేస్ చేయలేమనే ఆలోచనతోని ఇంత రాత్రైనా సభలో చర్చ చేసి, మీ అందరి అనుమతి తీసుకునే ఈరోజు ముందుకు వెళదామనే అనుకుంటున్నాను.

అధ్యక్షా, ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు, ప్రాజెక్టును మార్చడం వల్ల అంచనాలు పెరగడమే కాదు, పెంచిన అంచనాలతో కట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ కూలడమే కాకుండా, చంద్రశేఖర రావు గారు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదు. ఆనాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్పష్టంగా 'Modified Guidelines for the Accelerated Irrigation Benefits Programme (AIBP) effective from October, 2013 - Criteria for inclusion of projects under the Scheme'. ఎఐబిపి ప్రాజెక్టు క్రింద ఏవైనా ప్రాజెక్టులు కేంద్రప్రభుత్వం గుర్తిస్తే, ఆ ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం 75 శాతం నిధులు ఇస్తుంది. రాష్ట్రప్రభుత్వం 25 శాతం నిధులు ఖర్చు పెడితే సరిపోతుంది. అధ్యక్షా ఇందులో 2.1.2 sub-clause C at page No.4: For new projects in special areas of non-special categories States, the central assistance under AIBP will be 75% at the cost of the project work component for the eligible irrigation projects. చెప్పడమే కాకుండా ఏ ఏ ప్రాజెక్టులు ఈ ఎఐబిపి ప్రాజెక్టుల క్రిందకు వస్తాయో అని ఒక లిస్ట్ ఎన్‌క్లోజ్ చేశారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్.. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 25 ప్రాజెక్టులను తీసుకున్నారు. ఆ ప్రాజెక్టుల పేర్లు కూడా నేను చదవదలచుకున్నాను అధ్యక్షా. Flood Flow Canal from Sriram Sagar Project, Gundlakamma Reservoir, Sri Ram Sagar Project Stage-II, Palemvagu, Rollavagu, Mathadivagu, Gollavagu, Peddavagu, Rajiv Lift Irrigation, Bheema Lift Irrigation project, Veligonda project, Alisagar Lift Irrigation, Gupta Lift Irrigation, J. Chokka Rao Godavari Lift Irrigation, Nilwai project, Kinnerasani project, Dummugudem - Nagarjuna Sagar tail pond project, Sripada Sagar lift irrigation project, Rajiv Dummugudem lift irrigation project, Pranahita Chevella lift irrigation project, at Serial No.19, ఎఐబిపి ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వం 2013లోనే ఆమోదించింది. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టులో అప్పటికే 11 వేల 600 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన తరువాత, కేంద్రప్రభుత్వం వాటా 75 శాతం. ఒకవేళ 40 వేల కోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టు అంచనా అనుకుంటే 75 శాతం అంటే 35 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా

మనకు నిధులు ఇచ్చి పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును ఈనాడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు పేరు మార్చి, ఊరు మార్చి, అంచనాలు మార్చి రూ.1 లక్ష 50 వేల కోట్ల రూపాయల అప్పు మన నెత్తి మీద పెట్టారు. కేంద్ర ప్రభుత్వం నిర్మించాల్సిన ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు ఉసురు తీసి ఉరేసింది చంద్రశేఖర రావు గారు కాదా? వారిని ఈరోజు ప్రశ్నించాల్సిన అవసరం, శిక్షించాల్సిన అవసరం ఈ సభకు లేదా అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను అధ్యక్షా.

ఇది వ్యక్తిగతంగా ఎవరిమీదనో ద్వేషంతో నేను మాట్లాడటం లేదు. బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రశేఖర రావు గారి లోపభూయిష్టమైన నిర్ణయాల వల్ల ఆర్థిక భారమే కాదు, అన్యాయంగా ప్రజలను వంచించినందుకు వారిని, సాగునీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావుగారిని శిక్షించాల్సిన అవసరం లేదా అధ్యక్షా?

అదేవిధంగా సీరియల్ నెం. 20 కోయిల్‌సాగర్, సింగూర్ కెనాల్, ఇందిరాసాగర్, కొమరం భీం, చౌటుపల్లి, హన్మంతరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్, మూడీకుంత వాగు.. ఇలా 25 ప్రాజెక్టులను ఆనాడు యుపిఎ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీగారి నేతృత్వంలో మన్మోహన్ సింగ్ గారు మనకు 75 శాతం కేంద్రప్రభుత్వం నిధులిచ్చే ప్రాజెక్టులను ఇచ్చారు. అందులో మెజారిటీ ప్రాజెక్టులు మన తెలంగాణాలోనే ఉన్నాయి అధ్యక్షా. నేను ఎందుకు చదివి వినిపించినా అంటే ఇందులో మెజారిటీ ప్రాజెక్టులు తెలంగాణాలో ఉన్నాయి. 75 శాతం నిధులిస్తామని అంటే, అవి తీసుకోకుండా, ప్రాజెక్టులు మార్చి, డి.పి.ఆర్‌లు సబ్మిట్ చేయకుండా తప్పుద్రోవ పట్టించి చంద్రశేఖర రావు గారు తెలంగాణకు ఒక గుదిబండగా శాశ్వత మరణశాసనం రాసిన ప్రాజెక్టే కాళేశ్వరం ప్రాజెక్టు. అందుకే డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి మీద వారికున్న కోపంతోటి ఆ పేరును తొలగించడమే కాదు, వాటికి అంచనాలు పెంచి లక్ష కోట్ల దోపిడీకి పాల్పడ్డారు అధ్యక్షా.

అధ్యక్షా, మనందరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చాము. ఇక్కడున్న చాలా మంది ఆగర్భ శ్రీమంతులమేమీ కాదు. వ్యవసాయానికో, పంటలకొరకో, ఇంట్లో జరుపుకునే శుభకార్యాలకో ఎక్కడో ఒక దగ్గర అప్పు తెచ్చుకుంటూ ఉంటాము. తెలిసిన వారి దగ్గర చేబదులు తీసుకుంటూ ఉంటాము. వీలైనంత తక్కువ మిత్తి ఉండే విధంగా ఎక్కువ కాలం చెల్లించడానికి సమయాన్ని తీసుకుని మనం అప్పుచేస్తుంటాము. కానీ ఘనత వహించిన చంద్రశేఖర రావు గారు చేసిన అప్పు గురించి.. ఒక్కనిమిషం కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నేను చెప్పాల్సిన అవసరం ఉంది.

కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పోరేషన్ లిమిటెడ్ పేరుమీద ఒక కంపెనీని ఓపెన్ చేశారు. ఇందులో వారు తెచ్చిన అప్పులు, అంటే రాష్ట్రప్రభుత్వం మిత్తిలు అయితేనేమి, మిగతా బ్యాంకుల నుంచి తెచ్చినవి వదిలేస్తే 11.05 శాతం వడ్డీతో దాదాపు రూ.87 వేల 449 కోట్లు అప్పు తీసుకున్నారు. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ దగ్గర రూ. 25,737 కోట్లు పదకొండున్నర శాతం మిత్తీతో 14 సంవత్సరాల కాలానికి అప్పు తీసుకొచ్చారు.

ఇంకొకటి అధ్యక్షా from Rural Electrification Corporation Limited రూ.30 వేల 536 కోట్లు. 11.09 శాతం మిత్తి అంటే 12 శాతం వడ్డీతో అప్పు తీసుకొచ్చారు. అలాగే from UBI Consortium, NABARD, Punjab National Bank, Vijaya Bank రూ.85 వేల 449 కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చి ఈ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ప్రాజెక్టులు కట్టారు. ఈయన అప్పుల వల్ల వచ్చిన భారం ఇప్పటివరకు ఎంత చెల్లించాం అధ్యక్షా? ఈరోజు ఇప్పటివరకు మనం the principal amount paid was 19,879 crores and the interest paid was 29,956 crores, ఈ రెండు కలిపి ప్రిన్సిపల్ అమౌంట్ అండ్ ఇంట్రెస్ట్ కలిపి రూ. 49 వేల 835 కోట్లు ఇప్పటి వరకు కాళేశ్వరం ప్రాజెక్టు మీద మనం అప్పు కట్టాము. కాళేశ్వరం నుంచి వచ్చిన ఆదాయం సంగతి దేవుడెరుగు. ఇప్పటివరకు దాదాపుగా ఈ కాళేశ్వరం ప్రాజెక్టుకి 50 వేల కోట్ల రూపాయలు ప్రజలు కట్టిన

పన్నును బ్యాంకులకు చెల్లించడం జరిగింది. ఇంకా రూ.60 వేల 769 కోట్లు ఇప్పుడు మన మీద భారం ఉంది. ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టుకు లక్ష కోట్లకు పైగా చెల్లించాము. ఇప్పుడు ఈ ప్రాజెక్టును ఒక కొలిక్కి పట్టుకుని రావాలంటే ఇంకో 45 వేల కోట్ల రూపాయల అవసరం ఉంది. అక్కడ, అక్కడ, ప్రాజెక్టుల పనులు ప్రారంభించి పూర్తి చేయకపోవడం వల్ల వాటిని ఇప్పుడు వదిలేయలేము. దాన్ని పూర్తి చేయాలంటే అడ్డగోలుగా అప్పు తీసుకురావాలి. మీరు అడగొచ్చు అధ్యక్షా, ప్రతిపక్షం అడగొచ్చు..

My friend, Akbaruddin Owaisi saheb can ask me about my responsibility as a Chief Minister. He has got the right to ask me. Akbar saheb, I would like to tell as to what I have done. I am frequently paying visits to New Delhi and the opposition parties are counting my visits whenever I go to New Delhi. KTR is writing the same on a wall using a charcoal as 1,2,3,4,5, 50, 55 etc. I am not going to New Delhi to see the city. I am not going there to see any circus but to meet Smt. Nirmala Sitaraman, Sri Narendra Modi etc. KCR has caused destruction as a result of which I have requested and got sanction from the Central Government towards debt restructuring for the loan of Rs.26,540 crores at the rate of 11.90% interest for a period of 14 years and also at the rate of 7.25% for a period of 30 years of loan tenure. Every year, this 26,000 crores ...

1.20 ఉ. అధ్యక్షా, నేను ఢిల్లీకి పోయినప్పుడల్లా ఆయన తెలివితేటలు ఏమిటో, ఆయన చదువు అమెరికాలో చదివినా అనుకుంటాడు గానీ, మరి ఏం చదువో నాకైతే అర్థం కాలేదు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి పోయినప్పుడల్లా లెక్కలు గట్టి, ఢిల్లీకి పోతావు మోదీని కలుస్తావు, ఆయన బడా భాయ్, ఈయన ఛోటా భాయ్ అని అంటారు. ఈ దేశంలో ప్రధానమంత్రి ప్రతి ముఖ్యమంత్రికి బడా భాయినే. రాష్ట్ర ముఖ్యమంత్రుల సమూహానికి ప్రధానమంత్రి ఆయన. He is our big brother. He can do something for our Telangana State. Politically, we have our own platforms. మా ఎజెండా, జెండాలు వేరు. కానీ ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు, పరిపాలన చేసేటప్పుడు ప్రజలకు ఉపయోగపడేటప్పుడు విపక్షానికి సంబంధించిన ప్రధానమంత్రి ఉన్నప్పుడు ప్రధానమంత్రిని కలిసి తెలంగాణ రాష్ట్రానికి కావలసిన అనుమతులు గానీ, నిధులు గానీ తెచ్చుకునే బాధ్యత ప్రజలు నాకు ఇచ్చారు అధ్యక్షా. నాకు భేషజాలు ఎందుకు? ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారిని, నిర్మలా సీతారామన్ గారిని కలవడానికి, లేకపోతే ఇతర మంత్రులను కలవడానికి ఇతర దేశాలకు వెళుతున్నాము మా రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టమని.

ఈ రాష్ట్రంలో ఉన్న చిన్న చిన్న వాళ్లని కలుస్తున్నాము, మీరు పెట్టుబడులు పెట్టండి మేము ప్రోత్సహిస్తామని. బ్యాంకుల దగ్గరికి వెళుతున్నాము అయ్యా మాకు అప్పులు ఇవ్వండి, తక్కువ మిత్తికి ఇవ్వండి, మేము కష్టపడి ప్రాజెక్టులు కట్టి లాభాలు తెచ్చి మీకు చెల్లిస్తామని చెప్తున్నాము. ఒక భారత ప్రధానమంత్రిని కలిస్తే వచ్చిన తప్పేంది? నేను కలవడం వల్ల 26,540 కోట్ల రూపాయలను డెట్ రీ స్ట్రక్చర్ చేపించాను. 11.90 రేటు వడ్డీకి చంద్రశేఖర్ రావు తెస్తే, 7.25శాతానికి తగ్గించి 14 సంవత్సరాలలో కట్టాల్సిన అప్పును 30 సంవత్సరాలకు పొడిగించి ఈవేళ నేను ఈ డెట్ రీ-స్ట్రక్చర్ 26 వేల కోట్లు చేస్తేనే సంవత్సరానికి నాకు 4 వేల కోట్ల రూపాయలు ఆదా అవుతున్నాయి. 4 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం నాకు మిగులుతుంది. 30 సంవత్సరాలు మిగిలితే 1లక్షా 20 వేల కోట్ల రూపాయలు మిగులుతాయి నాకు మిత్తి అసలు రూపంలో.

ఈవేళ నేను కేంద్రప్రభుత్వాన్ని 2 లక్షల కోట్ల రూపాయలు, కేవలం కాళేశ్వరం మీదనే 87 వేల కోట్ల రూపాయలను తీసుకొచ్చిండు. ఈ కాళేశ్వరం డెట్ రీ-స్ట్రక్చర్ చేసుకుంటే కూడా దాదాపుగా నాకు సంవత్సరానికి 13 వేల కోట్ల రూపాయలు మిగులుతాయి. అంటే ప్రతి నెల వెయ్యి

కోట్ల పైన మిగిలితే హాస్టల్స్‌లో చదువుకునే పిల్లలకు మంచి భోజనం ఇవ్వవచ్చు, మంచి చదువు చెప్పించవచ్చు, వాళ్లకి బాత్‌రూమ్‌లు లేవని లేకపోతే ఫ్యాన్లు లేవని, వండుకోవడానికి, కప్పుకోవడానికి దుప్పట్లు లేవని, తినడానికి ప్లేట్లు లేవని రోజూ మనం చూస్తున్నాము కదా అధ్యక్షా. ప్రతినెలా వెయ్యి కోట్ల రూపాయలు, ఇక్కడ నువ్వు చేసిన దుర్మార్గం, దురాగతం వల్ల అత్యధికంగా చెల్లిస్తున్న వాటిని తగ్గించుకుంటే ప్రతి నెల వెయ్యి కోట్ల రూపాయలు సేవింగ్ చేయగల్గితే ఈ వెయ్యి కోట్ల రూపాయలు మా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్స్‌లోని పిల్లలకు క్వాలిటీ ఫుడ్, క్వాలిటీ ఎడ్యుకేషన్, క్వాలిటీ లైఫ్ ఇస్తే ఈ తెలంగాణ సమాజంలో ఉన్న 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నేను సేవలు అందించినవాడిని. వాళ్ల కుటుంబ సభ్యుడిగా నాకు గౌరవం దక్కుతుందా? లేదా? అధ్యక్షా. ఈవేళ నేను ఆ ప్రయత్నం చేస్తున్నాను .

అందుకే ఈరోజు బాధ్యతారహితంగా వ్యవహరించిన చంద్రశేఖర్ రావుగారిని, అదే విధంగా హరీష్ రావు గారిని.. దుర్మార్గాలు చేస్తుంటే పక్కన కూర్చొని చూస్తున్నవారిని మనం మహాభారతంలో చూసాము కదా అధ్యక్షా. ధృతరాష్ట్రుడు కళ్లకు గంతలు కట్టుకొని కొడుకులు చేసే దుర్మార్గాలను, కుటుంబం చేసే దుర్మార్గాలను నియంత్రించకపోవడం వల్ల కౌరవ సామ్రాజ్యం మొత్తం సర్వనాశమైపోయింది కదా అధ్యక్షా. చంద్రశేఖర్ రావుగారు, హరీష్‌రావుగారు చేస్తున్న అరాచకాలను, దుర్మార్గాలను ఈటల రాజేందర్ గారు చూసుకుంటూ కూర్చున్నారు, ఏరోజూ ఎక్కడ కూడా ఆపే ప్రయత్నం చేయలేదు. ఆర్థిక మంత్రిగా గానే నివేదికలు రాసారు. ఒక్కొక్కరు ఏం చేశారో, చంద్రశేఖర్ రావు ఏం చేశాడు, హరీష్ రావు ఏం చేశాడు, ఈటల రాజేందర్ ఏం చేయలేదు, వీళ్లేమో దుర్మార్గాలు చేశారు. ఈయనేమో దుర్మార్గాలు ఆపలేదు. ఇది అధ్యక్షా వీళ్ల గురించి. మిగతా అధికారుల పేర్లు నేను చదవదలుచుకోలేదు. చాలా మంది IAS అధికారులు, సాంకేతిక నిపుణులు అందరి గురించి నివేదికలో రాసారు. మరి ఈ నేపథ్యంలో ఈరోజు ఏమీ చేయవద్దు, చర్చనే చేయవద్దు, ఇంతకు ముందే మీకు చూపించాను.

విద్యుత్తుకు సంబంధించిన కమిషన్‌లో ఆనాటి జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డిగారు సెక్షన్ 8(B) & 8(C) క్రింద నోటీస్ ఇస్తే, మాకు నోటీస్ ఇవ్వడానికే లేదు, ఇది కొట్టేయమని కోర్టుకు పోయి జస్టిస్ నర్సింహారెడ్డికి ఎగనెస్ట్‌గా కోర్టులో కేసు వేశారు. ఈరోజు పినాకీ చంద్రఘోష్ సెక్షన్ 8(B) & 8(C) క్రింద నోటీస్ ఇవ్వలేదు కాబట్టి, ఇది కూడా కొట్టెయ్యండని కోర్టుకు పోయారు. కోర్టు అన్నది ఇప్పుడు కొట్టేసేంత అర్జంట్ ఏమీ లేదు, ప్రభుత్వం ఏం చేస్తుందో చూద్దామని. ఆ తరువాత నిన్న ఇంటరిమ్ అప్లికేషన్ వేశారు. అసెంబ్లీలో చర్చ చేసే చేశారు గానీ నన్ను నా మామని ఏమీ అనొద్దు, మేము దొంగతనాలు చేస్తూనే ఉంటాము, దోపిడీలు చేస్తూనే ఉంటాము. ఒకాయన ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో వెయ్యి ఎకరాలలో కట్టుకుంటాడు, ఒకాయన జన్వాడలో 25 ఎకరాలలో ఇంకొకాయన కట్టుకుంటాడు ఇంకొకాయన మొయినాబాద్‌లో కట్టుకుంటాడు, వాళ్ల ఆడబిడ్డ శంకర్ పల్లిలో కట్టుకుంటది, సంతోష్ రావు ఇంకెక్కడో కట్టుకుంటాడు. వందల ఎకరాల ఫామ్‌హౌజ్‌లు, వేల కోట్ల రూపాయల ఆస్తులు, పేపర్లు, టీవీలు పెట్టుబడులు ఎక్కడ నుండి వచ్చాయి? తెలంగాణ రాష్ట్రానికి 8 లక్షల 29 వేల కోట్ల రూపాయల అప్పు ఎక్కడ నుండి వస్తాయి 10 సంవత్సరాలలో ? దాదాపు లక్షకోట్ల రూపాయల ఆస్తి ఎక్కడ నుండి వస్తుంది మీకు? ఆ టెక్నిక్ ఏమిటో తెలంగాణలో 18 ఏళ్ల పైబడి 35 ఏళ్ల సంవత్సరాల లోపల ఉన్న వాళ్లు 65 శాతం జనాభా ఉన్నారు. ఆ యువకులకు కూడా ఆ విద్య నేర్పిస్తే తెలంగాణ రాష్ట్రం నిమిషాల మీద ట్రిలియన్ డాలర్ ఎకానమీకి రాదా అధ్యక్షా? మీ పిల్లలకే ఆ నైపుణ్యం ఉంది? మీ పిల్లలే ఇంత వేగంగా వేల కోట్ల రూపాయలు సంపాదించారు? వందల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లు వచ్చాయి? భవనాలు ఎక్కడ నుండి వచ్చాయి? బంజారాహిల్స్‌లో ఆస్తులు ఎక్కడ నుండి వచ్చాయి? ఈరోజు ఈ కమిషన్ రిపోర్ట్ మీద ఎంక్వైరీ జరిగితే.. ఇంతకు ముందు

పాల్వాయి హరీష్ బాబు అడిగారు మురళీధర్ రావుగారి ఆస్తి, పోతే సీఈ గారి ఆస్తి వందల కోట్లు ఉంది, సీఈ గారి ఆస్తే వందల కోట్లు ఉంటే సిఏం గారి ఆస్తి ఎంత ఉంటుందని వారు అడిగారు? ఆ ఎంత ఉంది తేల్చడానికే ఈరోజు విచారణ చేద్దామనుకుంటున్నాను. కొలచడానికి మా దగ్గర టేపు లేదు. తూకము వేయడానికి మాదగ్గర తూకాలు లేవు అధ్యక్షా. ఇవన్ని తూకము వెయ్యాలంటే ఎక్స్‌పర్టిజమ్ ఉండాలి. అందుకే ఈ సభలో సుదీర్ఘమైన చర్చ ద్వారా ప్రజలకు వాస్తవాలు వివరించడం ద్వారా ఆనాటి నుండి ఈనాటి వరకు కాకతీయుల నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు వరకు జరిగిన పరిణామాల మీద చర్చించడం ద్వారా ఈరోజు ఆయన మీకు ఏ మాత్రం అవగాహన లేదు. మీ అవగాహన గిట్ల ఉంటది, గట్ల ఉంటది మాట్లాడుతున్నారు.

నేను ఒక మాట సింపుల్‌గా చెప్పదలుచుకున్నాను. బ్యారేజిలు వేరు, డ్యామ్‌లు వేరు. బ్యారేజీ అనేది నీటిని మళ్లింపు చేయడానికి గానీ నీళ్లను ఎత్తిపోసుకోవడానికి గానీ కట్టేది బ్యారేజీ. నీటిని నిల్వ చేసుకోవడానికి కట్టేది డ్యామ్. డ్యామ్ అంటే శ్రీశైలం డ్యామ్, నాగార్జున సాగర్ డ్యామ్, శ్రీరాం సాగర్ డ్యామ్, శ్రీశైలం డ్యామ్‌లో 215 టియంసీల నీటిని నిల్వ చేయవచ్చు అధ్యక్షా. దాని సాంకేతిక నైపుణ్యం నీటిని నిల్వ చేయడానికి అవసరమైన ప్రణాళికతోని కట్టారు. నాగార్జున సాగర్ మనుషులు కట్టింది, పాలమూరు లేబర్ కట్టింది, చెమటని రక్తంగా మార్చి రక్తం చిందించి కట్టిన ప్రాజెక్ట్ నాగార్జున సాగర్‌లో 312 టియంసీల నీటిని నిల్వ చేయవచ్చు అధ్యక్షా. 2009–10లో మీకు తెలుసు ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో శ్రీశైలంలో నీరు ఉధృతంగా వచ్చి ప్రాజెక్ట్‌పై నుంచి దుమికి నీళ్ళు పోయాయి కానీ ఒక ఇంచు కట్టు కదలలేదు అధ్యక్షా. నాగార్జునసాగర్‌కు చిన్న డ్యామేజ్ జరగలేదు. ఇవ్వాలా నిజాం కట్టిన పోచారం ప్రాజెక్ట్ 106 సంవత్సరాల ప్రాజెక్టు కూడా నిటారుగా నిలబడింది. ఇవి డ్యామ్‌లు. ఫరక్కా బ్యారేజీ ఏదైతే ఉన్నదో దాన్ని నీటి మళ్ళింపు కోసం కట్టారు.

1.30 ఉ. అక్కడ సాయిల్ మొత్తం హార్డ్ రాక్ ఉంది. అక్కడ కుంచించుకుపోవడానికి, కుంగిపోవడానికి అక్కడ నైస్వర్గిక స్వరూపం దానికి అనుకూలంగా ఉంది కాబట్టి, వాటన్నింటిలో ఈరోజు అక్కడ నీళ్లు నిల్వ పెట్టారు. ఈరోజు వీరు కట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మేడిగడ్డ కట్టిన ప్రాజెక్టుకు కన్నెపల్లి దగ్గర పంప్‌హౌస్ ఉంది. సుందిళ్ల దగ్గర కట్టిన అన్నారం దగ్గర కట్టిన బ్యారేజీకి ఇంకొక పంప్‌హౌస్ ఉంది. సుందిళ్లదగ్గర కట్టిన పంప్‌హౌస్‌కి అదే బ్యారేజీకి ఇంకొక పంప్‌హౌస్ ఉంది. మేడిగడ్డనుండి ఎత్తి అన్నారంలో పోయాలి. అన్నారంలో పోసిన నీళ్లను అంతేవేగంగా ఎత్తుకొని సుందిళ్లలో పోయాలి. సుందిళ్లలో పోసిన నీళ్లను ఎత్తి శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. అక్కడి నుండి మీకు మల్లన్నసాగర్ కావచ్చు, కొండపోచమ్మ కావచ్చు రంగనాయక సాగర్ కావచ్చు ఇతర ప్రాంతాలకు నీళ్లు తరలించడానికి చేసుకున్న ఏర్పాట్లు. ఇవన్నీ సైమల్‌టేనియస్‌గా పనిచేయాలి. మేడిగడ్డ దగ్గర ఎత్తిపోస్తే అన్నారంలో పంపులు పనిచేయకపోతే 5 నిమిషాలల్లో ఎందుకు కాకుండా పోతుంది? అన్నారంలో నుండి ఎత్తి సుందిళ్లలో పోసిన నీళ్లు వెంటనే సుందిళ్ల దగ్గర ఉన్న పంప్‌హౌస్‌లో లిఫ్ట్ చేసి శ్రీపాద ఎల్లంపల్లిలో పోయకపోతే అది కూడా మొత్తం దెబ్బతింటది. 2018–19లో పూర్తి చేసిన ప్రాజెక్టు 5 సంవత్సరాలలో వీళ్లు ఒక 162 టిఎంసీలను లిఫ్ట్ చేశారు, మొత్తం 5 సంవత్సరాల కాలానికి.

అందులో 10–15 శాతం ఎవాపరేషన్‌కు పోతే నికరంగా మిగిలింది 100 టిఎంసీల ప్లస్. ఈరోజు ఆ 100 టిఎంసీలు 5 సంవత్సరాలలో ఎత్తితే కరెంటు బిల్లు 9,500 కోట్ల రూపాయలు అధ్యక్షా. ఇప్పుడు మీరు చెప్పండి అధ్యక్షా. 3,460 మెగావాట్లతోని నిర్మించి గ్రావిటీ ద్వారా తుమ్మిడిహట్టి నుండి శ్రీపాద ఎల్లంపల్లికి నీళ్లు తెచ్చుకొని అక్కడి నుంచి తెలంగాణ రాష్ట్రంలో 16లక్షల 40వేల ఎకరాలకు నీళ్ళిచ్చే ప్రాజెక్ట్ అవసరమా 8,450 మెగావాట్లతోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల దగ్గర లిఫ్టులు చేసి పంప్‌హౌస్‌లు పెంచి, కాంట్రాక్టులు పంచి, వేల కోట్లు కొల్లగొట్టి ఈ రోజు తెలంగాణ

సమాజానికి ఒక గుదిబండగా మార్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో మీరు చేసిన అవినీతి పట్ల విచారణ అనేది జరగబద్ధని ఈరోజు అడ్డుపడితే ఏ రకంగా తీసుకోవాలి అధ్యక్షా? అందుకే అధ్యక్షా, ఈ రోజు ఎవరేమన్నా, చులకన చేసి మాట్లాడినా, అవమానకరంగా మాట్లాడినా కూడా మేము ఓపికతో ఎందుకు ఉంటున్నామంటే మేము ప్రజలకు జవాబుదారీతనంగా ఉండదలచుకున్నాము అధ్యక్షా. ఇక్కడున్న సభ్యులు అవహేళన చేయవచ్చు, ఈ అవహేళన మాకే పరిమితమైంది కానీ మా నిర్ణయంలో లోపముంటే తెలంగాణ సమాజం మమ్మల్ని ఎప్పటికీక్షమించదు. శాశ్వతంగా దోషులుగా మేము నిలబడవలసి వస్తది.

ఈ రోజు ఈ దుర్మార్గాన్ని ప్రశ్నించడానికి దుర్మార్గం మీద విచారణ చేయడానికే ఈ రోజు అన్ని రకాలుగా మేము ప్రయత్నం చేశాము అధ్యక్షా. నేను వివరణ ఇచ్చే ముందే నీటి లభ్యత ఎట్లా ఉంది, నిధుల లభ్యత ఎట్లా ఉంది, ప్రాజెక్టులు పేరు మార్చి, ఊరు మార్చి అంచనాలు మార్చి పాల్పడ్డ అవినీతి మీద అన్ని రకాల వివరాలు నేనే కాదు, భట్టి విక్రమార్క గారు, శ్రీధర్ బాబు గారు, ముఖ్యంగా మా ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అన్ని వివరాలను సంపూర్ణంగా ఈ సభలో చెప్పారు. అదే విధంగా మా మిగతా మంత్రులు, సభ్యులందరూ కూడా మాట్లాడారు. చివరి సభ్యుడిగా మాట్లాడిన మా పాల్వాయి హరీష్‌బాబు గారు కూడా మొదటి సారి సభ్యుడైనా విజ్ఞతతో మాట్లాడారు.

మరి ఈ రోజు అందరికీ అనుమానాలు ఉన్నాయి అధ్యక్షా. NDSA Report ఇచ్చింది. ఆనాటి ప్రభుత్వాన్ని తప్పు పట్టింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదికి ఇచ్చింది ఆనాటి ప్రభుత్వాన్ని తప్పు పట్టింది. పెద్దలని తప్పు పట్టింది. కాగ్ నివేదిక ఇచ్చింది, ఆనాటి పెద్దలని, ఆనాటి ప్రభుత్వాన్ని తప్పు పట్టింది. మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినాక నియమించిన శ్రీ పినాకి చంద్ర ఘోష్ Inquiry Commission also they have submitted their Report. We have Tabled that Report. We are finding fault with Chandrasekhar Rao, Harish Rao garu and other Political Executives, Executive Officers and Engineers and other Agencies... ఇన్ని రకాల మల్టిపుల్ కాంప్లికేషన్స్ ఉన్నాయి అధ్యక్షా. అందుకే రాష్ట్ర ప్రభుత్వం మా పరిధిలో ఉన్న విచారణ సంస్థ ఏది చేసినా ప్రతి రోజు ఇదే చర్చ జరుగుతది. కోపంతోనో, క్షపూరితంగానో గతంలో మాకు, వాళ్ళకు ఉన్న వైరుధ్యాల వల్లనో కక్ష సాధింపు చర్యలలో భాగంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మా చిత్తశుద్ధిని అనుమానించే విధంగా అపోహలు కల్పించే విధంగా వాళ్లు మాట్లాడదలుచుకున్నారు. అందుకే ఈరోజు శపభిషలకు తావు లేకుండా ఒక స్పష్టమైన నిర్ధిష్టమైన కార్యాచరణతో ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్లాలనుకుంటుంది. ఇంత రాత్రి అయినా ఈ చర్చ చేశాము.

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలు, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం; అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సుప్రీమ్ కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శ్రీ పినాకి చంద్ర ఘోష్‌ను విచారణ కమిషన్‌ను నియమించడం జరిగింది. విచారణ కమిషన్ తన నివేదికను జూలై 31, 2025న ప్రభుత్వానికి సమర్పించింది. ఆగస్టు 4, 2025న జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ నివేదికను ప్రభుత్వం ఆమోదించింది. తదుపరి చర్చ జరిపేందుకు అసెంబ్లీలో ప్రవేశ పెట్టాలని మంత్రిమండలి చేసిన తీర్మానం ప్రకారం ఈరోజు ఈ నివేదికపై ఈరోజు ఈ శాసనసభలో చర్చ జరిగింది. నిన్న మొదలై, ఈరోజు వరకు చర్చ చేసినం అధ్యక్షా. నాకు తెలిసి చరిత్రలో చానా అరుదైన సందర్భం. ఒక తారీఖుతో మొదలై ఇంకొక తారీఖు వరకు చర్చ జరగడము ఒకే అంశం మీద అనేది. అందుకే, రిటైర్డ్ జస్టిస్ పి.సి.ఘోష్ విచారణ కమిషన్ తమ నివేదికలో క్రిమినల్ చర్యలకు అర్హమైన అనేక లోపాలు, అవకతవకలను గుర్తించింది. నిర్లక్ష్యం, దురుద్దేశం, ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను తొక్కిపెట్టడం, ఆర్థిక అవకతవకలు వంటి అంశాలను ప్రస్తావించింది. మూడు బ్యారేజీల నిర్మాణంలో తప్పు జరిగిందనీ, అసలు ప్లానింగ్ లేదని కమిషన్ తేల్చి చెప్పింది అధ్యక్షా. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ

(ఎన్.డి.ఎస్.ఏ.) నివేదిక ప్రకారం మేడిగడ్డ బ్యారేజ్ వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్ క్వాలిటీ కంట్రోల్ లోపాలు కారణమని తేలింది. నాణ్యత, నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల నిర్మాణంలో లోపాలు ఏర్పడ్డాయని ఎన్.డి.ఎస్.ఏ. గుర్తించింది. ఈ అంశాలన్నింటిపై లోతుగా, మరింత సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరాన్ని ఎన్.డి.ఎస్.ఏ., విచారణ కమిషన్ నివేదికలో స్పష్టం చేశాయి. ఈ ప్రాజెక్టులో అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలు, ఏజెన్సీలు పాలుపంచుకున్నాయి. ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం, ఫైనాన్సింగ్‌లో వ్యాప్కోస్ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, పి.ఎఫ్.సి., ఆర్.ఈ.సి. వంటి ఆర్థిక సంస్థలు పాలుపంచుకున్నందున ఈ కేసును...., అధ్యక్షా, ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కి అప్పగించడం సముచితము.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా హర్షం వ్యక్తం చేశారు)

అందుకే, ఈ కేసు దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌కు అప్పగించడానికి సభ నిర్ణయం తీసుకుంటున్నది తమరి అనుమతితో అధ్యక్షా. ఎన్నో రకాల అంశాలు, విచారణ అర్హమైన విషయాలు ఇందులో ఉండడం వల్ల సీబీఐ ఎంక్వైరీకి మా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయనైనది. ఈ సభ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించి, సీబీఐ ఎంక్వైరీలో ఊరూ, పేరూ, అంచనాలు మార్చి దోచుకున్న వాళ్ళందరినీ శిక్షించడానికి అవసరమైన నిజాయితీ కూడుకున్న విచారణ జరగాలని ఆశిస్తూ, తమరి దగ్గర సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

MR.SPEAKER:- Now, statistics...

The statistics for Sixth Session from 30-08-2025 to 01-09-2025

1.	Number of days for which the Assembly sat	3 days
2.	Number of hours for which the Assembly worked	13 Hours 40 Minutes
3.	Number of Speeches made by the Members	26
4.	Number of Bills Introduced and Passed	5
5.	Number of Short Discussions discussed	1

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 01-09-2025

1.	Indian National Congress	65
2.	Bharath Rashtra Samithi	37
3.	Bharatiya Janata Party	08
4.	All India Majlis-E-Ittehadul Muslimeen	07
5	Communist Party of India	01
6.	Vacant	01
	Total:	119

MR. SPEAKER:- Now, with the consent of the House, I adjourn the House ***sine die.***

(The House, then adjourned *sine die* at 1-39 A.M.)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."